శ్రీకృష్ణపరమగురుభ్యోనమః

శ్రీరంగరాయవిలాసముద్రాక్షరశాల

శ్రీ

* బొబ్బిలి సంస్థానము. *

యాత్రాచరిత్ర పూర్వభాగము.

(*ఇది*)

మహారాజరాజశ్రీ రాజా
శ్రీ వేంకటశ్వేతాచలపతి రంగారావు
బహదర్, మహారాజావారు,
దక్షిణాది యాత్రలకుం జనియుండినప్పుడు
తాముచేసినదానిం జెప్పఁగ.
సుజనోపయోగంబుగా,
తదాస్థానకవీశ్వరులగు
(బ్రహ్మశ్రీ.)
మండపాక పార్వతీశ్వరశాస్త్రులవారిచే
రచియింపఁబడినది.

BOBBILY, RANGARAYA VILASA PRESS.
Printed by K, Padmanabha Patnayak.

(౧)

ప్రకటన.

అల్పకాలంబున నధిక విశేషంబులను విని సంగ్రహించి యెట్టివారును సులభంబుగా గ్రహించుటకై గ్రామ్య పదంబులిందు బ్రయోగింపబడినవి-గావున లాక్షణికులాక్షేపించక దీనినంగీకరింతురని నమ్ముచుంటిమి.

(౧)



శ్రీ

శ్రీజగదీశ్వరాయనమః



శ్రీగణపతయేనమః

శ్రీరస్తు శ్రీః

యాత్రాచరిత్ర పూర్వభాగము.

శ్రీజగదీశ్వరుని యొక్క జగన్మూర్తి విలాసములో గొంత పరిశ్రమై నంత వరకు జూడవేడుక గలిగి ౧౮౮౬ సం॥ జనవరి ౨౪వ తేదికి సరియగు న పార్థివనామ సం॥ పుష్యబ ౫ ఆదివారమునాడు సుముహూర్తమున దు ప్రస్థాన లాంఛన పూర్వకముగా గొంత పరివారమును ముందుగా బంపి- తే౨౫వ దిని శ్రీ బొబ్బిలి వేణుగోపాలస్వామివారిని సేవించికొని పగలు ౧౦ గంటలకు బయలుదేరి ౮ గంటలకు విజయనగరము నొరసియు న్న కంటున్మెంటులో బస చేసినాము. నడుమనున్న మజిలీ గ్రామములు ౧. రామభద్రపురము. మైళ్ళు ౭॥ ౨. మరడాము. మై ౭॥ ౩. గజపతినగరము. మై౯. విజయనగరము మై౧౩. బస్తీపట్టణము సుందరముగా నున్నది, ఇది శ్రీ పూసపాటి యానందగజపతి రాజ మహారాజావారి రాజధానియైయున్న ది. ఇందు నాలుబురుజులుగల సాధారణమైన ప్రాతికోటయు సంస్థానపు విద్యాకాలేజియు- తంతి యాఫీసును పెక్కుండుమ్రి వర్తకులును- సాహు కారులును- ౮౹౫ శివకేశవ నివేశంబులును మేలైన పూలతోటయు మంచి కోనేటియు- పెక్కుంగళ్లును- మహారాణి వైద్యశాలలును- సంస్కృతపా ఠశాలయు నొక సత్రంబును గలవు.-

పూర్వభాగము.

౨౬౼౨ తేది మంగళవారము నాడిచ్చటనుండి బయలుదేరి ౫ గంటలకు విశాఖపట్టణములో ప్రవేశించితిమి. నడుమనున్న మజిలీలు. ౧. నీలయ్యసత్రము. మై ౯. ౨. తాళ్ళవలస సత్రము. మై ౮. ౩. మధురవాడ సత్రము. మై ౬॥౮. పాత్రేరు, మై ౧౦. నీలయ్యసత్రము దాటిన పైని చంపావతీనదీతీరమందు చిట్టివలసయను నూరున్నది. ఇచ్చట- గోనెలు- నీలిమందు- తయారు సేయదగిన ఫ్యాక్టోరీలున్నవి. ఆ పైని సముద్రతీరమందు భీమునిపట్టణమున్నది. ఇందులో మునసబు వగైరాల కచేరీలున్నవి- దొరలు సైతమున్నారు- రేవుస్థలమైనందున ఘనిక వర్తక భూయిష్ఠమైయున్నది. ఇది కొండచేరువనున్నందున నిమ్నోన్నతముగా నున్నది కొండమీద శ్రీనృసింహస్వామివారి గుడియున్నది- భోగరాగము లనుకూలముగానే జరుగుచున్నవి. సముద్రప్రాంతమునుండి విశాఖపట్టణమునకు బోవు త్రోవలో నడుమ ఋషికొండ దిగువ నొక దేవాలయంబును సత్రంబును గలవు.

వాల్తేరులో గొప్ప దొరలు పెక్కండ్రు నివసించియుండిరి- వేసవిలో సముద్రపు గాలికి దొరలును గొప్ప సావుకారులును వచ్చియుందురు.

విశాఖపట్టణము జిల్లాస్థలము, జడ్జీ, కలెక్టరు వగైరా కచేరీలున్నవి- హిందూస్కూలు- మిషన్‌స్కూలు. ఆస్పత్రులు- పెద్దమాహాడీలు- భవంతులు. శ్రీజగన్నాథాది దేవతా మందిరములు గలిగి ఘనిక వర్తక సంపన్నమై సుందరముగా నున్నది. ఇచ్చట పర్వములయందు సముద్రస్నానము సేయదగిన తీర్థపుణ్యాల తేవునకు ప్రశస్తముగా విశాఖ నామముగల కుమారస్వామి యొక్క మందిర మున్నందున దీనిని విశాఖపట్టణమనుటకు కారణమైనది.

ఇచ్చటికి ౮ మైళ్ళ దూరముగా వాయవ్య భాగమందు శ్రీసింహాచల క్షేత్రమున్నది.——౧౦౨౯ మెట్లు గలవు; కొండమీదినుండి గంగధా

ర కూడను ౧౫౮ మెట్లున్నవి- గంగధార ననుసరించి కొండమీద హను మ స్థట్టము వరకు- కూర్మధార- గోదావరీధార- ఆకాశధార- యనునట్టి నామములు గల యనేక ధారలున్నవి. దేవళము బహు సుందరముగా నున్నది. శ్రీకృష్ణదేవరాయలు మొదలైన పూర్వరాజులు చేసిన శాసనములు స్తంభములపై వ్రాయబడియున్నవి. ఆ దేవళమందు శ్రీవరాహనరసింహస్వామివారు స్వయం వ్యక్తముగా వేంచేసి యుండగా- ప్రహ్లాదుడు ప్రథమారాధన మొనరించినందున ప్రహ్లాద ప్రతిష్ఠ యందురు.

శ్లోకము.

గ్రాహోఽవ్యాహతంతః ప్రియసనిఘుసుతం ద్రాఘిమాకామోఽహహాస్యే।
విస్రస్తం పీతవస్త్రం నిజకటినికటే సవ్యహస్తేన గృహ్ణన్॥
వేగత్రస్తం సతాస్తం శిశుం ...మమృతం పాయయన్నగ్రపాణౌ।
సింహాద్రౌ శ్రీప్రతాతక్షీ ప్రహ్లాదపాః పాతుమాం నారసింహః॥

అని యీ చెప్పిన స్వామివారిని ధ్యానింతురు. అక్షయతృతీయ నాడు చందనము విప్పి యభిషేకింతురు గనుక నాడు మాత్రము నిజరూప దర్శనమగును. ఆపైని ప్రతిదినము సంవత్సరము పొడవు చందనము పూయుదురు గావున స్వామి రొమ్ము పొడవుగా పుల్లగుమ్మడి పండు వలె నుండును మునుపు విప్పిన చందనపు పెచ్చులు ప్రసాదముగా నిచ్చుచుందురు- దినము ౧కి ౩౧౧ బియ్యము వండి త్రికాలారాధనము చేయుచున్నారు.—అందులో బాలభోగమునకు ౩౦౧౦ రాజభోగమునకు ౩౧ రాత్రి భోగము ౩౦ ౦ ౧ ౦ వినియోగమగును- కొండమీదను, అడివారమనెడు దిగువ తిరుపతిలోను- పెద్దజీయరు వైష్ణవులున్నారు సువాసన గల గులాబీ జాతులనేకముగా గలవు కొండమీద మున్నాగు వారా సాను ల చెట్లు కరివేపచెట్లు అనాసపనాసచెట్లు- బద్దముడి మొదలైనవి మెండుగానున్నవి. యీకొండమీదనే తూర్పుగా ౪ మైళ్లలో

నొక బంగళా కట్టబడియున్నది- దిగువనుండి బంగళావఱకు పాముమెలికలుగా నొక రోడ్డున్నది తఱుచుగా విశాఖపట్టణమునుండి కొందఱు దొరలు వచ్చుచు బోవుచుందురు- సోపానపార్శ్వమందున్న బట్టెగుండా ప్రవహింపుచున్న యాకాశధారా నీరమాధారముగా కొండదిగువ శ్రీ విజయనగరపు మహారాజావారి బంగళా వెనుక గొప్పపుష్పవనమున్నది జలయంత్రములవల్ల నుల్లసిల్లుచు నుల్లమునకు జల్లనము వెదచల్లుచున్నది. ఈ క్షేత్రము విజయనగరము వారిది, ప్రభుత్వసంబంధోద్యోగస్థులయొక్క యేర్పాటువలన గుత్తలో నున్నందున పూర్వముకన్న నిప్పుడు పూజామర్యాదలు వగైరాలు నానాటికి దరగుచున్నట్లు జనులు ప్రశంసింపుచున్నారు.

కాళ్లవలసనుండి శొంతేము సవారీములోగాని పైగాగాని బసచేసికొని కొండటీ సింహాచలమునకుంజనుదురు.

రోడ్డు రమ్యముగానేయున్నది. ౨౭వ తేది విశాఖపట్టణములోనే నివసించితిమి.

౨౮.వ తేది గురు॥ రాత్రికి ౨౦ మైళ్లదూరములో నున్న యనకాపల్లి బంగళాలో ప్రవేశించినారము, శొంతేమునుండియు, విశాఖపట్టణము నుండియు నిక్కడికి రెండురోడ్లున్నవి, ఇదిగాక వడ్డాది మాడుగులకు బోవురోడ్డునుగలదు, యీయనకాపల్లి గొప్పగ్రామము, గొప్పగొప్ప సాహుకారులు గలరు- సప్తపురుషాంతరములనుండి యాహితాగ్నులు గాని వేదులవారీ యూరిలో లేరు- ఇచ్చట లేని కూరలు పయిని లేవన వచ్చును. రు ౩౦౦౦౦౦ల రాబడిగల పంటభూమి గలదు- దీనికి బడమరగా శారదానది యున్నది- వర్తకుల దరఖాస్తు పైని వారివల్ల కొంత ధనము వసూలుచేసి తక్కిన లోటు పూర్తిచేసి గవర్న్మెంటువారు తంతీ యాఫీసుంపించినారు. స్కూలు, చిన్నయాసుపత్రి, సత్రము- కల

వు హరిహరుల మందిరంబులు రెండున్నవి- యిందులో నొక మందిరమం దున్న విష్ణు ప్రతిమ పూర్వమందు సంద్రములోనే యుండి తన మీదుగా బోవుచున్న విశాఖపట్టణపు కోమటి యోడను పోకుండఁజేసి- తన్ను బ్రార్థించుచున్న యా కోమటికి స్వప్నగోచర మయ్యెనట- అటుపైన కోమటి యీ యనకాపల్లిలో నీ గుడి కట్టించి ప్రతిష్ఠించి భోగరాగంబుల నురాగంబున ననుకూలంబుగా జేయింపుచున్నట్టు స్థలజ్ఞులనిరి.

ఈ రాత్రి యిచ్చట నివసించి మరునాడు.

౨౯.వ తేది శుక్రవారము మై ౧౫. దూరమందున్న యలమంచిలి బంగళాలో దిగితిమి. ఇది కొండ చేర్వన నిషుపుగా నున్నది- మునసబుఖచేరీ- కొన్ని బంగాళాలు బ్రాహ్మణ గృహములు సత్రము- దేవాలయములు గలవు. మార్గస్థులకు గొంత సదుపాయము గానే యున్నది.

౩౦వ తేది శని॥ నాఁడు ౧౦ గంటలకు బయలుదేరి యిక్కడికి ౧౩. మైళ్లలోనున్న నక్కపల్లి చేరితిమి, ఇచ్చట మార్గస్థులకు సదుపాయంబుగా మూఁడు భవంతులు గల యొక సత్రంబున్నది బ్రాహ్మణులకు భోజనంబు దొరుకును-చతురంగబలంబులు-లక్క బరిణాలు కూజాలు. సీసాలు- దొండపండ్లు పొన్నచెక్కలు కిరాటములు పాలవెల్లి కాయలు- వగైరాలు కఱ్ఱలలోనే నిర్మించి పెక్కు రంగులుగల లక్క పూతపూరింది తగిన వెలకు విక్రయించుచున్న పనివాండ్రిచ్చట గలరు యంగళ్లున్నవి.

ఈ యూరికి దక్షిణము గానున్న చెరువు గట్టుగుండా ౧ మైలు దూరము పోగా సుప్రసిద్ధమైన యుపమాక యనెడు క్షేత్రంబున్నది. పూర్వమందు వేటమార్గంబుగా వచ్చిన శ్రీ వేంకటేశ్వరులకు పాలు సమర్పింపుచు యదువనెడు గొల్లవాడు ప్రార్థించగా స్వామివారు.

(శ్లో) ఏకేన శంఖమితరేణ కరేణచక్ర। మన్యేన ఖడ్గమపరేణ ధను

పూర్వభాగము.

స్వబాణమ్। వామేశ్రియంపరిదధత్తురగాధిరూఢః। పాయాత్సమాం ఖగధరస్థితవేంకటేశః॥

అనునట్లు రేఖాకారంబుగా వేంచేసిన యవసరము గానున్నారు. కొన్ని నృసింహాది సాలగ్రామ శిలలు స్వామివారి సన్నిధిలోనున్నవి. యీ స్వామివారి గుడి చిన్నగుహ వలెనున్నది- యీ గుడియున్న కొండకు 30 మెట్లున్నవి. కొండదిగువ స్వామిపుష్కరిణికి నైఋతి భాగమందు శ్రీ వేంకటేశ్వర విగ్రహ మొకపాటి మందిరములో బ్రతిష్ఠింపబడి యథోచిత పూజారాగములు గలిగి ప్రకాశింపుచున్నది- దీనికీశాన్యము గా నొక శివాలయము గ్రామమునకు నుత్తర పార్శ్వమందున్నది. బ్రాహ్మణులు వైష్ణవులు పెక్కండ్రు గలరు. యీ స్థలము గోడేవారిదై యున్నది యీ స్వామివారిని యథావిధిగా సేవించి యీ రాత్రి బయలుదేరి.

3 ०వ తేది ఆది- 13 మైళ్లు మారమందున్న యన్నవరపు సత్రమందు బసచేసితిమి, యీ సత్రమునకు కిర్లంపూడి యినుగంటి నృసింహరాయనంగారు కట్టించినారు- శ్లాఘింపతగియున్నది- బ్రాహ్మణుల కాదరించి పదార్థోపేతంబుగా నన్నము పెట్టుటయే కాదు సోపస్కరంబుగా నభ్యంగస్నానంబు సేయింతురు. వండికొను వారికి సమృద్ధిగా స్వయంపాకంబు లిచ్చుచుందురు. దీనికి బడమరగా నొక గడ్డయున్నది.

ఈ దినమిచ్చట నవసించి యీ రాత్రి బయలుదేరి.

ఫిబ్రివరి ०వ తేది సో- పీఠికాపురంబు మీదుగా మైళ్లర. చామర్లకోటలో ప్రవేశించితిమి, గడచిన రాత్రి నడచిన త్రోవలో నడవి గలదు- చోరభీతి యుంగలదు- యీ పిఠాపురము శ్రీ గంగాధర రామారావు బహదరు గారి రాజధాని- దీనిలో శిథిలమైన మంటికోట గలదు- పట్టణ మొక మైలు వరకు నిడుపుగలిగి యున్నది తగినయంగళ్లున్నవి- ఉత్తరభాగమందొక సత్రమున్నది. దక్షిణభాగమందున్న పాదగయాక్షేత్రములో నొక

యాత్రా చరిత్ర

[illegible]ంది పుష్కరిణియు- శ్రీ కుక్కుటేశ్వరాలయంబును గలవు- స్వామి లింగము కుక్కుటాకారముగా నున్నది, పాద [illegible] గయ [illegible] శిరస్సనం గలవు- నిమ్నమైన లింగో[illegible]భాగము నుండి నదు [illegible] ముక్కు [illegible] గనుక [illegible] యున్నందుకిది [illegible] చెప్పుదురు [illegible] శ్రీ రాజరాజేశ్వరి- భోగ [illegible] [illegible]గానే జరుగుచున్నవి- యీ గుడి యావరణములోనే యీశాన్య భాగమందు శ్రీ విష్ణు పాదములున్నవి- యిచ్చటనే పిండ ప్రదానము గావించి పుష్కరిణిలో [illegible] విష్ణుపాదము లీపు [illegible] యున్నవి- [illegible] యీ పాదములయందు గాని- [illegible] గాని పిండ [illegible] పుష్కరిణిలో [illegible] యాచారమని కొందరనిరి—— ప్రస్తుతమందు శ్రీ రాజాగారు [illegible] నున్నందున [illegible] వారి [illegible]నే ప్రవేశించి [illegible] భీమావరముతో [illegible] యీ యాత్ర [illegible]

[illegible] [illegible] పగలు [illegible] బయలుదేరి [illegible] [illegible] రెండు [illegible] [illegible] యీ [illegible] [illegible] గొప్ప యంత్రపు తల్పులు [illegible] రెండు కోనలను [illegible] దొడ్డి రెండు [illegible] [illegible] కట్టి [illegible] [illegible] [illegible] ముప్పు [illegible] [illegible] వేడుకగా నుండును.

[illegible] గోదావరి స్నానాదులు గావించి భోజనానంతరమందు [illegible] పూట [illegible] బోటు [illegible] దాని [illegible]

లను మూరెండు పడవల నంటగట్టించి శీఘ్రముగా శ్రీ గోదావరీ నదిని దాటినారము- స్టీంబోటు యున్నప్పు చమత్కారము చూచి సంతసించవలె గాని వ్రాయశక్యముగాదు- ఈ ధవళేశ్వరము మొదలు సిద్ధేశ్వరమువరకు శ్రీ గోదావరి కానకట్టు కట్టినారు, నీటిలో సన్న బురదను తీగి యదగిన [illegible]యంత్రములు- భారములు తూచు తులా యంత్రములు స్నానములంగోటు క్రకచారి యంత్రములు- [illegible]గానున్నవి- కాలువ బహువిశాలముగానున్నది- యాతాయాత [illegible] వ్రాయనలవిగాదు ఊరు [illegible] విశేష- అంగళ్లు గలవు- దేవస్థలము గనుక యెగువ దిగువ [illegible] చు గానుండును- గొప్ప వర్తకులున్నారు- చాలామంది దొరలు- ఇండ్లు లే [illegible] కొండలు [illegible] గలవు. ధవళగిరి- [illegible]గిరి- శేష గిరి [illegible]గిరి- మొదలైన పంచగిరులు ౫ మైళ్ళలోనే యున్నవి- వీనిలో ధవళ గిరిమీద శ్రీ జనార్దన స్వామివారున్నారు- స్వామి పాదములు గోదావరి [illegible]లో మునిగియున్నవి- గోదావరీనది మూడు నిల్వులుండవచ్చునని తోచినది.

[illegible]

[illegible]

[illegible] బట్టమైన [illegible] ఇచ్చట [illegible] (తీర్థాదులు) [illegible]ములు- జంబుఖానాలు- [illegible] గేడ ముల [illegible] సాధారణముగా తురకలే ఈ పని [illegible] చున్నారు, [illegible] దొరకు [illegible] నానా [illegible] ములు [illegible] యున్నవి. రెండు [illegible] నకరా [illegible] లు కష్టముగా నిలవచేసి యున్నారు. [illegible] వం

కాయలు వలెనుపయోగించుటయె కాక, యారుగాయ సైతము పెట్టబడు చున్నది, పిఠాపురకటముగానున్నందున బహుజనసమ్మర్దము గలిగియుండును. కాలువ కుస్తరముగానున్న [illegible] రస్తా [illegible] చేర్చిన భద్రాచల పర్యంతము వ్యాపించియున్నది.

౨వ తేదికి సరియైన [illegible] బెజవాడకు ప్రవేశించి మధ్యాహ్నపుకాలములో శ్రీ కృష్ణా[illegible] [illegible] ర్థ్యాదర్శన మొనరించి కృష్ణానది [illegible] కాలువ [illegible] వంట చేయించుకొని భుజించినారము. [illegible] ము తపస్సు చేసిన యింద్రకీలపర్వతము బెజవాడ [illegible] మిచ్చిన మల్లికార్జునస్వామి భ్రమరాంబా [illegible] యుండెను, ఇది [illegible] కొండయును, [illegible] బెజవాడ [illegible] కడ్డి [illegible] దూరముట, కొండమీదనే [illegible] యాత్ర నున్నది, ఇక్కడ [illegible] ములో వలెనే యంత్రాలు గలవు. ఉభయతీరముల [illegible] కలున్నవి, యీ కృష్ణానది యొక్క దక్షిణతీరము మొదలుకొని [illegible] వరకు రియలు త్రోవ [illegible] యారు చేయుచున్నారు. [illegible] డు గిరులపైన [illegible] స్తంభములు రెండు నిల్పి వానిపయిన వారధి లోహ మార్గములు నిల్పిరి. [illegible] కాలువ [illegible] సంపన్న [illegible] నడుచున్నది—కృష్ణా లూను నీతాసాగరము మొదలుకొని గుంటూరు కంబముమీదుగా రైలు వేసి బళ్ళారి రయిలుకు కల్పుచున్నారు.

౩వ తేది [illegible] కాలువ [illegible] చేసినారము. ౪వ. తేది [illegible] కొనినారము. [illegible] కాలువ [illegible]- కా

టుచ జిసవసున్న గ్రామ సమీప భూములయందు జలాశయములుండగా ఖోదనాది కృత్యములు నిర్వర్తింపబడినవి- యీ గ్రామ పడమటను ఒడ్డు మీదిగబండ్లమీద సామగ్రిని తరలింపబడును [illegible] పోయింది గా వ తేది [illegible] లో [illegible] గిరి సంస్థానాధిపతులు [illegible] స్తూరాది తాలూకాలలో [illegible] పెద్దలిరోయిలో ప్రవేశించినారు [illegible] పెద్దలు కోటను శ్రీ [illegible] మహారాజా వారి పూర్వులు వరాంగ్రాము [illegible] పెద్దలు [illegible] పెద్దలుగారు తా [illegible] బడిగలవు- యీ ప్రాకారపుకోట [illegible] అంగుల వెడల్పు గలగోడలును- [illegible] గలిగి యున్నది- దీనిలో నొకనగరు తా [illegible] వ్వారాల [illegible] రెండు శివ దేవాలయంబులును గలవు- పూర్వమందొక [illegible] యుండగా నాగేశ్వర [illegible] లింగ [illegible] స్వరపడి [illegible] [illegible] గాా వారు నో [illegible] పాంటి [illegible] గుడి కట్టించి త్రిపురసుందరీ సహిత ముగా [illegible] లింగమును మూలస్థానేశ్వరుడను పేరుగా ప్ర [illegible] యు- దీనికి దక్షిణముగాను కోటలో నాగ్నేయముగాను తొంటి గుడి [illegible] కట్టించి దానిలో రుక్మిణీ సత్యభామా సమేతముగా వేణు గోపాల స్వామిని గూడ ప్రతిష్ఠింపజేయుటను [illegible] సేవించి నారము- ఉ త్సవ [illegible] లనేక [illegible] పోతగా బోసి సుందరముగా తయారు చేసినారు! ఇట్టి [illegible] పని మరియొక్కట [illegible] గ్రామ [illegible] గనుక [illegible] కనంబడినది. నగరివారే పూజోత్సవాదు లు చేయించుచున్నారు- గ్రామ పశ్చిమ భాగమందు గొప్ప చెరువొకటి గలదు. దానితో గట్టబడిన [illegible] బావులు రెండున్నవి పాంథులకు సను కూలముగా నొక ధర్మశాలయున్నది. [illegible] సామగ్రి [illegible]

యాత్రాచరిత్ర.

మాత వసతిగానే యున్నది.

౧౬వ తేది. బుధ౹౹ సింగరాయకొండలో ప్రవేశించితిమి- ఇది సాధారణ గ్రామమైనను వంటచేసికొనుటకు వైనయొక సత్రంబును- రాదారి బంగళాయును గలిగియున్నవి- ౧౫౦ శిల్పాలు ౩౫ మెట్లు- గల కొండపైని ఖరదూషణాది విధ్వంసకుండగు శ్రీరాములవారు ప్రతిష్ఠించిన శ్రీవరాహనృసింహస్వామివారి మందిరమున్నది- దీని దక్షిణపార్శ్వమందే యిందిరామందిరంబును గలదు- ౭ అంతస్తులములుగల గోపురమున్నది- యీగుడివెనుక ౩౦ మెట్లుదిగితే- భవనాశియనెడు పుష్కరిణియొకటిగలదు- కొండపైనాగ్నేయభాగమందు కరాటి నృసింహస్వామిగుడి మిద్దెవలెనే కురుచగానున్నది ఇందులో నొక గుహ కలదు. గుహ ద్వారమందున్నవారి విగ్రహమున్నది- యీగుహ యిక్కడికి పశ్చిమముగా నున్న వేదగిరి నృసింహస్వామివారి మందిరము వరకున్నదట- ఇది గాక యీమందిరము లోనే దక్షిణ శిరస్సుగా శ్రీరంగవిగ్రహముప్రాగభిముఖముగా శయనించినట్లున్నది కరాటి నృసింహస్వామియొక్క శిలావిగ్రహము కూర్చున్న యవసరముగా సుందరముగానున్నది గాని యించుకంత భీకరముగా గనుపట్టుచున్నది- యీస్వామిని పూర్వమందు శరాసురుడు పూజించుచుండెనట- ఇక్కటికి తూర్పున ౫ మైళ్ల దూరములో సముద్రము నారసి యొక కొండసన్నిధిని ౨౦ మైళ్ల చదరము గలిగి కరాటి పోటనెడు పేరు కలిగి యుండెనట అది ఖరాసురుని రాజధాని యట- ఖరాసంతతి యంతయు నృసింహస్వామి యొక్క తీక్ష్ణదృష్టిచేత జలయానములకు హాని గలుగుచుండగా నారదుడు లోకోపకారార్థమై తన తపోమహిమచేత శాంతమూర్తిగా గావించి యీపర్వతము మీద ప్రతిష్ఠించగా- దీని చెప్పిన శ్రీరాముల వారుంగూడ వరాహనృసింహస్వామిని ప్రతిష్ఠించినట్లు స్థలజ్ఞులు చెప్పినారు కరాటి (కరేటి) నెంబలు కడపజిల్లా వలసి ఖరదూషణా

దల రాజ్యమనియు- నిచ్చటికి పశ్చిమముగా క్రోసెడు దూరములో నున్న సేనంపాలెము ఖరాసుమని సేనాపతి యొక్క నివాసస్థలమనియు దానికి సమీపమందున్న ముష్టేరు సవారావి చత్వర్ధ స్నానమొనరించిన స్థలమనియు నిదర్శనముగా చెప్పుచున్నారు- పెళ్లూరు మొదలుకొని సింగరాయకొండ వరకు రోడ్డు మిక్కిలి యిరుకటముగాను మిట్టపల్లములు (బహుదూరము) గానున్నందున బండ్లకిబ్బందిగా నున్నది గనుక గవర్నమెంటువారు రిపేరు చేయుంచి వర్షాకాలమందు బహులోకోపకారముగా నుంచుట ఉచితము. రోడ్డు పక్కలను చిన్నయడవి గలిగి యున్నది. కొంతపర్యంతము సింగరాయకొండ వద్ద రాగిమానుల యొక్క సస్య సంపన్నమైన పొలమున్నది యీ సింగరాయకొండపల్లెను- మైళరాములన్నను- స్వామివారికి సాలుకు ౧౦౦౦ల రాబడి గలిగి యున్నదని విన్నారము శిథిలమైన వున్న యొక కోటయున్నది- యథావిధిగా స్వామికి పూజాదులు జరుగుచున్నవి.

౧౧వ తేది గు| కావలిలో నివసించినాము- కావలి సంపన్నస్థలముల గొప్ప గ్రామము- మైలు (నిడుప) గలిగి యున్నది- అగ్రహారములనూరు లు- రాదారి బంగళా ౨|౩ శివకేశవుల మందిరములు- గ్రామ మధ్యమున నొక సత్రము- గ్రామ దక్షిణ భాగమందు గవర్నమెంటువారు సుందరముగా కట్టించిన సత్రము దానియెదుట మంచినీరుగల రాతినుయ్యి ముసాఫర్ ఖానా ౧|౨ చెరువులు మునసబు వద్దరాల ఖచేరీలున్నుండి యందొక్కట్లు- సంపన్నులైన ప్రజలు గలిగియున్నది సింగరాయకొండ మొదలు- కొంత మేర యిసుక కొంత మేర తాటిచెట్లు- కొంత మేర గంగరావి మొదలైన చెట్లు పార్శ్వభాగములయందు గలిగి రోడ్డు విరివిగాను రమ్యముగాను సంతోషజనకమై యున్నది- అచ్చుపడిన రాసకోటి పుస్తకములు పెక్కుగా నిక్కడ నొక్కరి దగ్గర నుండగా చూచినారము.

౧౨వ తేది శు॥ రాజుల పాలెము సత్రములో బసచేసితిమి రోడ్డు నిన్నటి రోడ్డువలెనున్నది ఈసత్రము చేర్వునపచ్చిపాలనుబోసిన మంచి నీరు నిలువు లోతున నేకల రెండు మూళ్లున్నవి రాత్రి కోనేరున్నదిగా ని యుపయోగించను పడమరగా నరమైలు దూరములో పెన్నకాలువతో నిండి యున్న యొక చెర్వు యొకటి కాలువ యున్నది యీ చెర్వు యొకటి కాలువవల్ల ౬౦ గ్రామములు ఫలించునట యీ యూరిలో సకల పదార్థములు దొరకును యీ రాజుల పాలెమునకు తూర్పున ౧౦ మైళ్లలో సముద్రతీరమందున్న రామతీర్థము మొదలు కడపరోడ్డువరకు పడమరగా నొక రోడ్డున్నది యీ సత్రమునకు ప్రక్కనే యున్న భిన్నిరెడ్డి పాలెము తాలూకు జామితోటలు వగైరా తోటలు సింగారముగా నున్నవి - రామతీర్థములో మునుపొక బ్రాహ్మణుడు మందప్రాప పశువులనుంచుకొని వున్నండి వేలకొని పాలుపితుకుకోనగా పావులులో నొక చుక్కైనను లేక యొక యావు వట్టిపోయినట్టుండగా రిచ్చపడి మరునాడు రాత్రి కాచియుండి మోగన్నాగా నున్న సమయమందు భూమిలోనుండి జగదీశ్వరుడు లింగాకారముగా నావిర్భవించి తల్లి చంటిపాలను పిల్లవలె గుటుకు గుటుకుమని పండికొన్న యీ యావు పాలను త్రాగుచున్న చప్పుడు విని చప్పున లేచి చూచి జగదీశ్వర విలాసమునకుల్లాసము నొంది యీవింత మనసంబున యోలికదెలిగింపగా నకొందరు నమ్మికపడి గుడి కట్టించి రామలింగస్వామి యను పేరు పెట్టి యాలింగమును ప్రతిష్ఠించినట్లును- దివ్యములైన యుత్సవములు జరుగుచున్నట్లును గ్రామస్థులు తెలిపిరి- కావలికి నెల్లూరికి నడుమనే ఉలవపాడు మజిలీ గ్రామమై యున్నది- సింగరాయకొండ మొదలు నెల్లూరివరకు నడుమను గొప్ప గొప్ప చెరువులున్నవి -

౧౩వ తేది శ॥ నెల్లూరిలో శ్రీరంగనాయకుల వారి చిత్రకూటములో ప్రవేశించి నారము శ్రీ సరళముగానే యున్నది యీ నెల్లూరు. జిల్లాస్థలమై

సంఘమునకు పేరులన్నియును గొప్పదొరలున్నారు ఈయూరు. సుందరము గాను, విశాలముగాను, పెక్కు మహలులు, మంచియంగళ్లు, సంపన్నులైన వర్తకులు, చెలికాని సముద్రమువంటి గొప్పచెరువు, పెక్కు పేటలు సత్రములు, ముద్రాశాలలు, జిల్లా వైద్యశాలయు ఒ సూక్ష్మహనాంగ్లభాషా పాఠశాలయు, గలదిగాను, కనుబడుచున్నది- ఇచ్చటినుండి రేణిగుంటవరకు రయిలు మార్గము తయారగుచున్నందున పదనుకాల లోపలిది సామగ్రియు, పెక్కుండ్రు పనివాండ్లను గలిగియున్నది- దీని పశ్చిమోత్తరభాగముల చేరనీ సుప్రసిద్ధమైన పినాకినీనది (పెన్న) ప్రవహించుచున్నది- అది ప్రకృతివలన కళ్లు కట్టబడియున్నది- సాధారణముగ బళ్లు రావచ్చును- ఇచ్చటికి పశ్చిమ వాయువ్యమున ౧౦ మైళ్ల దూరమందున్న వేదగిరి యనెడు కొండ మొదలుకొని నెల్లూరివరకు పెన్నలోబడిన యెముకలు శిలలగునని యు, దహించినను కపాలమోక్షము కాదుగనుకను పగులగొడుదురనియు దీనిలోనే కలిదెబోయ బడిన యెముకలు శిలలు కానే కావనియు- వేదగిరి కుత్తరముగ ౧౨ మైలు దూరమున ఉత్తరవాహినియైయున్న జొన్నాడయనెడు గ్రామమున మల్లికార్జునస్వామియు- ప్రత్యక్ష దేవతయైన కామాక్షియు వెంచేసియుండెదరనియు పెక్కుండ్రు భక్తులచ్చటనె తపస్సులు చేసి ఫలసిద్ధి నొందుచున్నారనియు క్షీరాపేరుగలిగిన పెన్న- బొగ్గేరు జెఱ్ఱేరు సంగమైనచోట సంగమేశ్వరస్వామి గుడిగల సంగమనెడు మహాస్థలము జొన్నాడకు సమీపముగ నుత్తరమందున్నదనియు- పెన్నకు దక్షిణతీరమందున్న యీరంగనాయకులవారిని- వేదగిరి నృసింహస్వామిని- జొన్నాడ కామాక్షీ మల్లికార్జునలను- నెల్లూరి మూలస్థానేశ్వరుని- కశ్యపబ్రహ్మ యిచ్చట యజ్ఞము చేసి ప్రతిష్ఠించెననియు- శ్రీరాములవారు సీతాన్వేషణకాలమందు సింగరాయకొండనుండి వచ్చి యీదేవతలను సేవించిరనియు- స్థలపురాణములోనిది యంతయు వ్రాయబడియున్నదనియు క్షేత్రవాసులు

చెప్పినారు నెల్లూరి రంగనాయకులవారిని వేదగిరి నృసింహస్వామివారిని మాత్రము సేవించితిమి యీ శ్రీరంగనాయకులవారి మందిరము సుందరముగా నేయున్నది. పంచభూమికాగోపుర మొకటి గలదు- నిత్యోత్సవాద్యుత్సవములనుకూలముగానే జరుగుచున్నవి. రంగనాయకులవారు దక్షిణ శిరస్సుగాను, పశ్చిమాభిముఖముగాను, శయనించిన లీలగానున్నారు. వేదగిరి నృసింహస్వామి వారికి గొప్ప తేరున్నది కొండకు పరుపైన మెట్లున్నవి యథోచిత పూజోత్సవములు జరుగుచున్నవి.

౧౪వ తేది ఆది॥ మనుబోలు సత్రములో నివసించినారము ఇది శ్రీ వెంకటగిరి సంస్థానాధిపతులయొక్క దక్షిణాది తాలూకాలలో నొకటినై యున్నది గొప్ప చెరువున్నది. సత్రములున్నవి ౨ దేవాలయములు గలవు గ్రామములోనున్న సత్రములో తాలూకా ఆమీను ఖచేరీ యున్నది. చూతవనమువలెనున్న వేప తోపులోనె మేము ప్రవేశించినారము. దీనిసమీపమంచి మంచి కోనేరున్నది, ఇచ్చట పెద్ద చెరువు నడుమనే దిన్నెలు కట్టి రయిలు రోడ్డు వేయుటకు శాసనమైనదని వినబడుచున్నది, ఇచ్చటి భూములు సస్య సంపన్నములై యున్నవి.

పిబ్రవరి ౧౫వ తేదికి సరియైన పార్థివసం॥మాఘ శు౧౧ సోమవారమున గొల్లపల్లి మకాము దాటి శ్రీ వేంకటగిరి మహా రాజధానిలో క్షేమముగా బ్రవేశించినారము యీ వేంకటగిరి పట్టణము రేచర్ల గోత్రోద్భవులైన శ్రీ వెలుగోటివారికి జిరకాలమునుండి రాజధానియై యుంచున్నది మహారాజరాజశ్రీ వెలిగోటి సర్వజ్ఞ కుమారయాచేంద్ర మహారాజా బహాదరువారు ౪౨ సంవత్సరములు ధర్మముగా రాజ్యము పరిపాలించి పెక్కు కీర్తులు సంపాదించి బహుధాన్యసం॥ఫాల్గుణశు౧౦ సోమవారమునాడు తమకు ప్రథమ పుత్రులును తమ వంశము నందిరువది యొనిమిదవ పురుషులు నగు మహా రాజరాజశ్రీ రాజారాజ గోపాలకృష్ణయాచేంద్ర

మహారాజావారికి పట్టాభిషేకము గావించి యావద్రాజ్యభారము వారియందుంచి తాము శ్రీ కాశ్యాది దివ్యక్షేత్రములు సేవింపుచు వచ్చుచు భగవధ్ధ్యాన నిష్ఠాగరిష్ఠులై పండిత గోష్ఠి సేయుచు నిత్యానంద పరిపూర్ణులగుచు విరాజమానులగుచున్నవారు సకల శాస్త్రతల స్పర్శియైన పాండిత్యంబు వలన వీరు తమ సర్వజ్ఞబిరుదమును సార్థకంబు గావించి కొనిరి. దీనికి నిదర్శనముగా- గీతార్థసారసంగ్రహము- రాజనీతి సూత్రములు మనస్సాత్త్వ్యము మొదలైన యపూర్వ గ్రంథములు రచియించి మనస్సాత్త్వ్య కూటమానెడు సభనేర్పరచి సామాజికులజీతములకును- జిజ్ఞాసువులై వచ్చువారి కశనవసనాది సంరక్షణమునకును- తదుపయోగింబులైన గ్రంథములను దెప్పించుచుండుటకును, తగినంత వృద్ధిరాదగిన ధనము చెన్నపురి బ్యాంకిలో నిలవచేసి తనయుద్దేశము నెరవేర్చుకొనుచుండుటయేకాదు- వారింతకుముందే తమదీనరక్షకత్వమునకు సూచనముగా దీనసత్రము (పూర్ హౌసు) సంస్థాపించి శాశ్వతంబుగా జరుగుటకు తగినంత ధనము చెన్నపురి బ్యాంకిలో నిలవచేసి యుండిరి. వీరే శ్రీకాశీక్షేత్రములోను- బొంబైలోను- చెన్నపురిలోను, తిరువళ్లికేణి, కాళహస్తి, నెల్లూరు, మొదలైన స్థలములలోను, మంచిమంచి మహళ్లు కొనియుండిరి గావున వలయునప్పుడప్పుడచ్చటికి దయసేయుచుందురు, మహారాజులలో సత్కీర్తి యదృష్టవంతులను దరుచుగా గాన్పము—మఱియునిమ్మహారాజావారికి ౭రు కుమారులును, ౨రు కుమారికలును, గలిగిరి, వారిలో౧వ కుమారులు, శ్రీ వేంకటగిరి సంస్థానాధిపతులు ౨వ కుమారులు శ్రీ పిఠాపురపు మహారాజావారికిని ౩వ కుమారులు శ్రీ బొబ్బిలి మహారాణీవారికిని ౪వ కుమారులు శ్రీ జటప్రోల్మహారాజావారికిని,దత్తులునైతక్కినముగ్గురు కుమారులు తగిన స్థితికులతో తమ సంనిధిలోనే యుంచుండిరి, ప్రథమ కుమారికకొక కుమారియు నొక కుమారుండును జనియించి వారును తమ సంని

ధిలోనే వర్ధిల్లుచుండిరి, ప్రథమ పుత్రునకు పుత్రికాపుత్రులిద్దరును ద్వితీయ పుత్రునకు పుత్రులిరువురు పుత్రికలిరువురును, తృతీయపుత్రునకిద్దరు కుమారులు నుదయించి వర్ధమానులగుచున్నవారు—ఇట్టి శ్రీ సర్వజ్ఞ కుమారయాచేంద్ర మహారాజావారును, వీరియర్ధాంగలక్ష్మియు వీరిపుత్రులును తత్పౌత్రులును సేవింపుచుండగా నిరుపమాన నిరతిశయానందము గలిగి ముసలమ్మగా రిప్పటికిని దృఢ శరీరము గలిగి యీశ్వర కటాక్షపాత్రమై జీవించి యున్నవారు, ఆహా వీరి పుణ్య మేమనవచ్చును ఇదిగాక మూర్ధాభిషిక్తులైన శ్రీ రాజగోపాల కృష్ణయాచేంద్ర మహారాజావారు తీర్థ యాత్రా సమయమందు బొంబై రాజధానీ చరిత్రయు వైదిక వినోదినియు ననెడు రెండు గ్రంథములను చమత్కారముగా నిప్పటకిరచియించిరి వీరి పట్టాభిషేక మహోత్సవమునే వీరి రెండవ సోదరులైన మహారాజరాజశ్రీ వెంకట శ్వేతాచలపతి రంగారావు బహద్దరు బొబ్బిలి సంస్థానము వద్దగా మహా రాజావారు నిజాస్థానకవియైన నాచేత శ్రీ రాధాకృష్ణ సంవాదమను పేర నొక గ్రంథము జేయించి పిదప నాచేతనే సమర్పణము జేయుగా సంతసించి వీరు రెండు వేయి నూట పదియారులు నాకు సత్కరించిరి యీ సత్కారమునకు సంతసించి సదరు శ్రీబొబ్బిలి మహా రాజావారు తమతో సకల యాత్రలుం జేయించి యీ యాత్రాచరిత్ర నాచేత రూపించి వేయి నూట పదియారు రూపాయీలు సత్కరించి దివ్యమైన పెంకుటిల్లు కొనిదయచేయించినారు. శ్రీ రాజగోపాల కృష్ణయాచేంద్ర మహారాజావారు తమ తండ్రిగారేర్పరచిన జ్ఞానసమాజమనెడు సభ నభివృద్ధి బొందించి కోటకు ప్రాగ్భాగమందు దీనికిగా నొక రమ్యమైన మీటింగు మహలు కట్టించి దానియందు ప్రతి శుక్రవాసరంబున లోకహితార్థమై సామాజిక సహితముగా ధర్మాధర్మ విచారము జేయుచున్నవారు. గడచిన గౌర్నరు గారి

భార్య కోరినందున రాణివాసస్త్రీలకుగా నొక వైద్యశాల చెన్నపురిలో గట్టించుట కిప్పటికి లక్ష ధనమిచ్చియుండిరి. వీరి ధైర్యస్థైర్యశౌర్యౌదార్య గాంభీర్య సౌజన్య సౌహార్ద సౌభ్రాత్ర సౌముఖ్యముఖ్య సద్గుణ సంపద నిరుపమానమై ప్రకాశింపుచున్నయది.

ఈ వేంకటగిరి కౌను దక్షిణోత్తరములకు మైలు నిడుపును. తగిన వెడల్పును, తగుపాటి మహాడీలును, పెక్కు భవంతులును, మంచి యంగళ్లును, ఆస్థాన జ్యౌతిషికులైన బ్రహ్మశ్రీ కురువాడ రాఘవయ్యగారుంచిన సంస్కృత పాఠశాలయు, హూణ భాషాపాఠశాలయు, హూణ వైద్యశాలయు, నగరివారుంపించిన సంత్రంబులును, దక్షిణమందు శ్రీ కాశీవిశ్వనాథస్వామి వారి మందిరంబు నుత్తరమందు శ్రీ వరదరాజస్వామి వారి మందిరంబును, నడుమ శ్రీ హనుమన్మందిరంబును, తత్తద్దేవతోత్సవార్థమై రాజమార్గకోణములయందు గొప్ప మంటపంబులును, వినయసంపన్నులైన పురజనులును గలిగి, ప్రాగ్దక్షిణోత్తరములయందు శ్రీ కైవల్యాతరంగిణియును, పశ్చిమమందు మధురోదక సంపూర్ణమైన జలాశయంబును గడ్తలుగా గలదై రమ్యముగా బ్రకాశింపుచున్నది —యీ సంస్థానాధిపతులయొక్క కోటను నగరుగా వ్యవహరింతురు, యీ నగరులో మీటింగు మహాలు, అద్దాలమహాలు, ఫూలమహాలు, బారాదరీమహాలు, ఇంద్రమహాలు, అనెడు పెక్కు మహాళ్లున్నవి, యీ నగరు వాస్తుశాస్త్రోక్త సులక్షణములకు బ్రధానలక్ష్యమై యున్నది- గావుననే కుటుంబాభివృద్ధియు ధనకనక వస్తువాహనాద్యైశ్వర్యాభివృద్ధియు గలిగియున్నది- పైనుదాహరించిన మహళ్లలో నద్దాలమహలులో రక్తచందనపు సరంబీకిగల శిల్పచాతుర్యంబును మఱియొక మహలులో సన్నగారతో జేయబడిన లతాకారమైన పనియొక్క చక్కదనంబును- ఇంద్రమహలుయొక్క మహోన్నత్యమైతగన గృహస్వరూపములును నిరుపమానములని నమ్మవలయును—ఇవిగాకవట్టు

యాత్రాచరిత్ర.

ఈ పాళెగాని కస్తకభాగములు యుండగ నతకూరు కుగా ఒకటి ౧౦౪ కోశము నని ము, లంగ్గా నా తోటలో నొక మహలున్ను, దీనికి దక్షిణముగా రోడ్డు ప్రక్కను గొప్ప దొరలకు విడిదికిగా కట్టించిన మహలును, బహుసుందరంబుగానున్నవి—మాననీయులైన రాజులును గౌర్నరాది మహాధికారులును వచ్చినప్పుడిచ్చటనే ముందుగా విడియుంచి చతురంగబలసహితమైన మహోత్సవముతో నగరికి తోడ్కొనిపోవుట యిక్కడనియతముగా జరుగుచున్నయది—సాలుకి ౬౦ దినములు తక్కతక్కిన ౩౦౦ దినములలో జూడదగిన దేవతామహోత్సవములు గలిగి నిత్యకళ్యాణము పచ్చతోరణములై యుండును—అందులో శ్రీ కాశీవిశ్వనాథస్వామివారి కళ్యాణ మహోత్సవము ప్రతి సంవత్సర జ్యేష్ఠశు ౧౧ మొదలు పున్నమ వరకు లోకోత్తరంబుగా జరుగును- తక్కిన దేవతా కళ్యాణంబులును- దత్తన్నియత కాలంబులలో దక్కల్పముగానే జరుగును—గొప్ప తేర్లు నాలుగున్నవి- ౧ బంగారు నంది ౨ బంగారం బాకి ౩ వెండియేనుగు ౪ వెండి నెమలి ౫ వెండి వ్యాళి ౬ వెండి గుఱ్ఱము ౭ వెండి గరుత్మంతుడు ౮ వెండి సింహము ౯ వెండి యంబారీ ౧౦ యిత్తడి శేషవాహనము ౧౧ యిత్తడి యొరుగునంది వాహనము యివిగాక బచ్చన పనిగల ౧౨ సర్వభూపాలము ౧౩ ఇంద్రవిమానము ౧౪ సూర్యప్రభ ౧౫ చంద్రప్రభ ౧౬ రావణవాహనము ౧౭ పూతకి వాహనము ౧౮ గజవాహనము ౧౯ సింహవాహనము ౨౦ మకరవాహనము- ఇవిమొదలైన యనేక వాహనములున్నవి- బంగారు నందివాహనము రు ౧౦౦ లు వెలగల వృషభము పాటిదిగానున్నది యీనంది సేవా మహోత్సవము కంచి గరుడసేవంటిదిగాను రథోత్సవము జగన్నాథ రథోత్సవము వంటిదిగాను చెప్పవచ్చును ఉత్సవ సమయములయందు వేన వేల ప్రజ వచ్చును శివాలయములో గంగాన్నపూర్ణా కుమార గణపతి చండికేశ్వరాద్యనేక దేవతాము

దిరములున్నవి విష్ణు దేవాలయములో శ్రీ కోదండరామస్వామి ప్రభృతి దేవతామందిరములున్నవి తత్తద్దేవతామహోత్సవ సమయములయందు ౭౦। ౮౦। తాషామేళములు వచ్చి రెండు పక్షములు దీర్చి యాడుట చూడ వేడుకగా నుండును నగరు వారికి ౧౨ యేనుగులు ౧౦। ౧౫ రథములు ౨౦౦ గుర్రములు ౪। ౫ ఒంటెలు గజరథములు బంగారంబారీలు బంగారు పాలకీ బంగారు సింహాసనము వెండి సింహాసనము పెక్కు వెండి యాజాలు గలవు గజాశ్వాదిశృంగారాలంకారములు లోకోత్తరముగా నున్నవి ఇట్టివి మఱి యొక చోట లేవచ్చును ఉత్సవములలో సవారీ సక్ తన్ చమత్కారము- దేవాలయోత్పత్తి క్రమము- సంస్థానాధిపతులకు గలది వాడీపికాదిరాజలాంఛనంబులు- ౭౮ తరములనుండి యనన్య రాజన్య సామాన్యంబుగా సంపాదింపబడిన పంచహజార్ మన్ సబ్ దాక్ రాజవేశ్యాభుజంగేత్యాద్యనేక బిరుదావళులు- శ్రీరాధాకృష్ణసంవాదమనెడు ప్రబంధములో విశేషించి వర్ణింపబడియున్నవి-గావున వలయువారందేచూచునది- శివాలయములో ప్రాకారము ౧కి ౧ గజము- ౫ అంగుళములు వెడల్పును- ౬౦ అడుగులు నిడుపును గలదియు- శిఖరమందు నంది గలదియునగు నేకాండీచౌకపు నీల శిలా ధ్వజస్తంభ మత్యద్భుతముగానున్నది- సంస్థానాధిపతులకు ౧౨ తాలూకాలవల్ల సాలు ౧కి ౯ లక్షల రాబడి గలదు- యీ రాజధానికి పడమరగా ౧౦। ౧౨ మైళ్ళదూరములోనున్న యున్నత శ్వేత పర్వత శిఖరమందు వీరిపూర్వులు కట్టించిన దుర్గమున్నది- యీ పేటకు తూర్పున మైలులోగా రేణుగుంటనుండి నెల్లూరికి బోవు రయిలున్నది- ప్రజలకు విశేషించి రాజభక్తి గలదు- పురస్త్రీపురుషులు నాజూకుగానుందురు- లాలాలనెడు మహారా[illegible] చాణూర ముష్టిక వంశోత్పన్నులైన జెట్టీలనెడు మల్లులు- త[illegible] సాములయందు సంపూర్ణ సామర్థ్యంబు గలిగి చిరకాలమునుండి నగరివా

శి కొలువులోనె యున్నారు- పెక్కు సాము గరిడీలు- పెక్కుంత్రవస్త్రా మలు- సంగీత సాహిత్య సంపన్నులైన బహుదసజ్ఞులు- ౮౦। ౫౦ రామ భజన మందిరంబులు గలిగి- శ్రీరామనవమికి, శ్రీకృష్ణాష్టమికి, విజయదశి మికి బహూత్సవములతో నిండియుండును- ఇంతవఱకు సంక్షేపముగా వ్రాసినారము గాని యీ స్థలమన్నివిధములచేతను నిరుపమానంబుగానే యున్నది—ఇట్టి యీ వేంకటగిరి మహారాజధానిలో ఫిబ్రవరి తే౧౮వది మొదలు తే౨౦వది రాత్రి వరకు నిలిచినారము.

ఫిబ్రవరి తే౨. వది. ఆది- శ్రీవేంకటగిరి మహారాజధానినుండి బయలుదేరి యారాత్రికి ౨॥ ఆమడ దూరములోనున్న రేణుగుంటయను గ్రామము జేరినారము—ఇచ్చట నొక యన్నసంత్రింబు నొక ధర్మసత్రంబును గలవు—అన్ని వస్తువులుగల బాజారున్నది- దుకాణదారులందరును ప్రాయికంబుగా లబ్బిజాతి తురకలుగానున్నారు- ౧ సూకులు- ౧౨ ఖచేరీలు గలవు- ముసాఫరులు జాగరూకులైయుండదగిన స్థలము- దీనినే తిరుపతిస్టేషనందురు—ఇచ్చటికి తిరుమల ౫।౬ మైళ్లలో కించిద్వాయవ్యముగా నున్నది- దక్షిణ కైలాసమను ప్రసిద్ధిగల కాళహస్తీశ్వర క్షేత్రము కించిదీశాన్యంబుగా ౩౦ మైళ్లలోనున్నది. తద్విశేషంబులు ముందు వ్రాయగలము—యీ రేణుగుంటలో రయల్ స్టేషనున్నందున సదా యెగుమతీ దిగుమతీలు గలిగి యుండును—ఇచ్చటనుండి నెల్లూరు వరకు లోహ మార్గము వేయుచున్నందున దానికిగా తెప్పించిన యినుప సరంజామా నిలువగానున్నది- పడమరను దక్షిణమునను బోదగిన లోహమార్గములిచ్చటను గలవు—ఇచ్చటనుండి చెన్నపురికి జనము ౧కి రుం౧॥౽ ॥ మణుగు ౧కి రుం౧॥౽చా॥ రయల్ చార్జి పుచ్చుకొందురు- జన ౧కి ౨౦ కాసుల భారము తిగియగా మిగిలినదానికే యీ చా॥ చార్జి జమ చేతురు—ఈ యూరికి పడమర ప్రక్కనే చక్కని కోనేరున్నది- దాని

తూర్పు గట్టున బ్రాహ్మముఖముగానున్న గజముఖము వలన నిర్గమింపుచున్న జలధార కాధారంబుగా నొక కుండిక యున్నది- దానిలో స్నానముచేసి- కోనేటి నీరు పానము సేయవలయునన్న కట్టడి గలదు—జలధారా జనకంబైన యీ గజముఖ వ్యక్తింజూచి (అప ఏవ ససర్జాదౌ) వన్నట్టు పంచదేవతాత్మకుండైన పరమేశ్వరుండు తన గజముఖావతారంబుననే ముందుగా జలసృష్టింగావించెనన్న రహస్యము నవశ్యముగా బ్రత్యక్షంబుగావించెనని తలంచి సంతసించితిమి—ఇట్టి రేణుగుంటలో నీరాత్రి 3 గంటలకు ధూమశకటారూఢులమై.

తే౨౨వ తే॥ సోమ॥ ఉదయమందు శ్రీమదిందిరా సుందరీ మందిరాయమానంబగు చెన్నపురీ మహారాజధానిలో మవుంటురోడ్డులో శ్రీ వేంకటగిరి మహారాజావారి మోతీ మహలునకు సమీపమందున్న తదీయపువ్వక మహలులో బ్రవేశించితిమి—ఈ ప్రెసిడెన్సీ క్రింద ౨౩ జిల్లాలు గలవు—ఇందు సముద్రప్రాంతమందత్యద్భుతమైన యొక కోట గలదు- గవర్నరుదొరవారిని వాసస్థలము బహు విశాలమై సుందరముగా నున్నది—బోర్డాఫీసు వగైరా దరోబస్తు ఖచేరీలు బహుసుందరములుగాను, విశాలములుగాను, సుమతరుపుంజసమంజ రంజితములుగాను- బహూన్నత స్థితిగలిగి ప్రకాశింపుచున్నవి, రాజమార్గములు పరిశుద్ధంబులును విశాలంబులునై యొప్పుచున్నవి- దొరలు- దొరసానులు- ధనికులు- ఉద్యోగస్థులు- రాజులు- చల్లగాలి నిమిత్తము ప్రతిదినమందు వందలకొలందిగా చిత్రవిచిత్ర స్యందనంబు లెక్కి వచ్చి యిక్కడికడలి ప్రక్కను మిక్కిలియగు మక్కువచే ముచ్చటింపుచు విచ్చలవిడిగా విహరింపుచుందురు—ఏకామ్రేశ్వర- కచ్ఛాలేశ్వర- కపాలేశ్వర- నృశింహ- పార్థసారథి ప్రభృతి దేవాలయములు పెక్కులున్నవి- సభక్తికముగా భోగరాగము జరుగుచున్నవి- అందులో తిరువల్లిక్కేణిలో సుందరగోపుర ప్రాకార

మంటపాలంకృతమైన మందిరంబులో శ్రీపార్థసారథిస్వామివారు- సా
ష్ఠాపించి భక్తకృతోత్సవ సంతుష్టులై, వరప్రసన్నులై విరాజమానులగు
చున్నారు ఇచ్చటికి పయిప్రజలకు- సారథ్యచాతుర్యము గలిగించుటకవ
తరించి రన్నందున నిది శాశ్వతముగా శ్రీపార్థసారథి నామము చాలును
లేనిచో నిచ్చట సారథులకట్టి చాతుర్యము గలుగునా యన్నట్లు ప్రతిక్షణ
యాతాయాత రథసహస్రములకు స్ఖలనాది ప్రతిబంధకములు లేనట్లు
దివారాత్రములయందు రథములు గడపుచుండ సు- సాయంకాలాది ప్రా
తఃకాలము వరకు వీథివీథి వెలుగుచు వీనిని లెక్కింప నలవిగాని స్థూలస్తం
భదీపములు- తోరణదీపములు పురవైభవదిదృక్షుచే వచ్చిన నక్షత్రముల
నడుమున వెలుగుచుండెను ఇచ్చటలేని పదార్థమే లేదనవచ్చును- సుమా
రు ౧౦౦ [illegible] గలిగియుండెను- మేము చేరిన
దినములలోనే- మ, రా, రా, కలకత్తా గవర్నరుజనరల్ గారు విజయంచే
సినందున జరిగిన యుత్సవము, పది సప్రజ, యింతింత యనరానిదిగానుం
డె వీరదర్శనార్థమై మ, గా, శ్రీ హైదరాబాద్ నైజాంవారు, మ, రా,
శ్రీ ఆర్కాట్ నబాబువారు, మ, రా, శ్రీ వేంకటగిరి మహారాజావారు-
మ- రా- శ్రీ విజయనగరపు మహారాజావారు- మొదలైన ప్రభువులు- పె
క్కండ్రు- తమతమ వైభవంబుల కొలంది వచ్చిరి-గుప్తక్షీరనదియనునొక
నది పట్టణము చుట్టును గడ్తవలె బొంగడ్త కెక్కి పెక్కు దిక్కులయందు ది
ట్టంబుగా గట్టబడియున్నది. నుంగంబాకమునకు సమీపమందున్న మియూ
జియమను పేరుగల సకలవస్తుసందర్శనసభలో ననేక జలజంతువులయొ
క్కయు నానావిధ స్థలజంతువులయొక్కయు, మృతకళేబరంబులు ద్రా
వకంబులవలన నిర్వాసనములు గావించి దారుమయపేటికలయందు వరు
సగానుంచి దర్పణ కవాటములతో మూసియుంచుటయే కాక, ధాన్యజా
తులు, గ్రంథధ్యాణ జాతులు, లవణజాతులు, క్షార జాతులు, దారుజాతులు,

త్రామ్రాది శాసన ఫలకములు, నాడింధములు, దేవాంగులు మొదలగువా డకుపయోగించు పనిముట్లు సరుకులు, తరతరములైన యాయుధములు లోహమయదారుమయ మృణ్మయ దేవతాదిప్రతిమలు మొదలైన పదార్థములు భద్రపరచి యుంచినందున బ్రతిదినమందు బెక్కండ్రు వచ్చిచూచి పోవుచుందురు—మఱియు, నానాభాషలతో జేయబడిన నానాగ్రంథములు బీరువాలలో నిలవచేసి యుంచినందున వలయువారు సెలవుపొంది వచ్చి చూచుచుందురు. మనమెఱుంగని వస్తువుల నెఱుంగుటకును, చూడని వస్తువులను జూచుటకును, వానివానియందు విలాసములు వ్రాసియుంచబడియున్నవి యీ సభయొక్క చమత్కారము చూచి సంతసింపవలెగాని వ్రాయనలవిగాదు ఇంకొకతావున నానావిధజీవజంతువులను జేర్చి పోషింపుచున్నవారు—మఱియొకచోట నక్షత్రయంత్రశాలను స్థాపించి కాలచక్రము తిరుగుచుండుటయు గ్రహణ గ్రహయుద్ధాదులు జరుగుచుండుటయుం గనంబడ జేయుచుండిరి.

యావత్ప్రపంచమందున్న యెల్లపదార్థముల నొకచో జేర్చి యీ సభను బ్రహ్మాండ ప్రతినిధిగా గనపరచుచున్న గవర్నమెంటువారియొక్క ప్రభుత్వసామర్థ్యము నెన్నదరముగాదుగదా.

మార్చి ౯ తేది సో॥ చెన్నపురిలో ఫస్టుక్లాసురు ౭ థర్డుక్లాసురుం ౦౹౨ చొ॥ చార్జీయిచ్చి రయిలెక్కి రేణుగుంటలో విడిచి బండ్లమీద గాతిరుపతిలో బ్రవేశించి తిరునాడుకొండయెక్కి నారము- గాలిగోపురము వరకు దిగువ సుమారు 3 వేలు మెగువ గుడివరకు 3 వేలు, వెరసి ౬౦౦౦ ఆఱువేల మెట్లున్నవి- కోవెలకెదుట ౧ వేయుగాళ్ల మంటపమున్నది- కోవెల ప్రాకారము చుట్టు ననేక జలయంత్రములున్నవి- స్వామి పుష్కరిణీస్నానము- శ్రీనివాసమూర్తిదర్శనము సేసికొని- బహుజనులు ప్రార్థనలు చెల్లించి కృతా[illegible] లగుచున్నవారు. ఉపనయన వివాహోత్సవములు- క్లుప్తపరచి మొ[illegible]దినములోనే జరిగించుట యిచ్చట సదాచారమైన మొక్కుబడిగానున్నయది.

కొందరు కాశీ ఖండ కాళహస్తి మాహాత్మ్య కాంచిమహాత్మ్యాది గ్రంథ ములాధారంబుగా శ్రీవేంకటేశ్వరులను- కుమారస్వామిని గాను- వరా హస్వామిని క్షేత్రపాలకునిగాను- పుష్కరిణిని- స్వామి పుష్కరిణినిగాను- స్థలపురాణము చెప్పుచున్నదిః యు- పూర్వమీ శేషగిరియందు- దక్షిణమున బ్రహ్మయు- నడుమున పెరుంబల నృసింహస్వామియు- నుత్తరమున మల్లికా ర్జునస్వామియు- నివసించి యుండగా, శివదర్శనార్థులైవచ్చిన బ్రహ్మ తో నీవెవ్వరని కుమారస్వామి- ప్రశంసించగా, సకలవిద్యల నెఱింగిన బ్రహ్మ ను నేనని బ్రహ్మయనగా, కోపించి, కుమారస్వామి బ్రహ్మను- చెరసాలలో నుంచినపైని- కొంత కాలంబునకు నందికేశ్వరుడు వచ్చి- సృష్టికర్తయైన బ్రహ్మను చెరసాలలో నుంచదగునాయని పల్కగా, కుమారస్వామికోపిం చి- నందికేశ్వరా, నీవును బ్రహ్మయొద్దనే చేరవలసియున్నట్లున్నదని-ధర్షిం పగా, భయపడి మాటవాసిగింటినిగనిసి- నాకేల యీవ్యాప్తాంతమని నందికే శ్వరుడు తొలగిపోగా, సృష్టినేనే చేయుచున్నని భీష్మించి-కుమారస్వామి- బ్ర హ్మస్థానమైన యీ వేంకటాచలమందు బ్రవేశించియుండెననియు- మూర్తి కి- జటామండలంబును కుడిచేతక్రింద శివలింగంబు నున్నవిగావున యీవ చ్ఛరీరము పిడిచి కుడిచేతిలోనే ప్రాతఃకాలమందు- బిల్వపూజయు-నితర కాలములయందు- పుష్పాదిపూజయు- జరుగుచున్నవనియు, జనమేజయు ని కాలమందు, జంగములే పూజకులుగా నుండినందుకు స్వామివారి చిత్తా లేనిదర్శనమనియు, తల్లియైన పార్వతికి- బ్రీతికరమైన సింహవాహనము. శుక్రవారము నాడభ్యంజనాద్యుపచారములు జరుగుచున్నవనియు, రామా నుజులవారినాడు- స్థలవాసులకును వారికిని జరిగిన వివాదములో శంఖచ క్రములు డమరు త్రిశూలములు- కోవెలలోబెట్టి- యుభయకక్షిదారులు-బీ గములు వేసికొనిరాగా- రామానుజులవారు- శేషావతారము గనుక-సో మసూత్రముగుండా లోపలికి బ్రవేసించి- శంఖచక్రములు స్వామి కలంకరిం

చి- యెఱిగియెఱుగనట్టు రాత్రి బసకపోయి. వారు నాడుభయవాదులుచే
రి- బీగములు దిగిచిచూడగా- శంఖచక్రములు స్వామి ధరించినట్టుండగా.
నిది విష్ణుస్థలమని నమ్మించిరి గనుక- తదాదిగా- జంగములు సమాశ్రయణ
మైకొల్పుచుండిరనియు, స్వామివారి చేతిక్రింది- లింగము గనుపడకుండున
ట్లును- స్వామివారి పాదములు మునుగునట్లును రాకట్టుగా బీఠముగట్టించి
రనియు, విష్ణు విశేషనామంబుల నేకంబులుండినను, పాపహరుడను నర్థం
బు నెరిగింపుచున్న వేంకటేశ్వర నామము సర్వదేవ సాధారణంబుగా
నుంచిరనియు,

శ్లో॥ సర్వపాపాని వేం ప్రాహుః। కటస్తద్దాహఉచ్యతే। సర్వపా
పదాహాయస్మాత్తస్మా ద్వేంకట ఇష్యతే॥

యను వచనమునకు నిదర్శనమనియు, నిట్టి గాథలు పెక్కుగా జెప్పి, యీ వేంకటేశ్వరులవారు, కుమారస్వామి వారగుటకు సందియంబు లేదని, వక్కాణించి నొక్కి చెప్పుచున్నవారు, ప్రాచీనస్థల పురాణంబులో నిట్లనే యున్నదనియు నందురు.

మఱికొందఱు విష్ణుమతస్థులు, భృగుమహాముని తాపునకు సహింపక విష్ణు వక్షస్థల నివాసినియగు లక్ష్మి తిరుమల కాగ్నేయమందు సుమారు ౩।ర మైళ్లలో నున్న చిరుతానూరులో నలమేల్మంగ యను పేర బ్రవేశించి యుండగా, విరహమును సహింపజాలక, విష్ణుమూర్తి, తదన్వేషణతత్పరుడై, తత్తరంబుగా నిత్తిరుమలయందు దుముకగా, పాదంబులు మునిగి యున్నవనియు, లక్ష్మిని బ్రతిమాలిన పైని కొండమీద సకలవస్తువులున్నప్పటికిని, నల్లేరు, కరివేపచెట్లు లేవుగనుక నేను రానని చిరుతానూరులో నుండెనని పామరవ్యవహారము సైతము గలదనియు, నిత్యము స్వామి, యీ యమ్మవారి యొద్దకు పోవుచువచ్చుచుండుననియు, రాకపోకలవల్ల స్వామివారి యొక్క- శిథిలములైన, పాదరక్షలు మొదటి గోపురపు మంటపములోనే యుం

డనినియు వేంకటేశ్వరుల వారికన్న ముందు వరాహస్వామి యుండగా కొండను హత్తి యెడమరగానున్న వేదాచలముపైని స్వామివారు మొట్ట మొదట నిలిచి నిదానించి యీ వరాహస్వామి వారికి దక్షిణ పార్శ్వ మందు చేరుటను దుమికిరనియు వేదాచలము మీదనే యెండ కాలములో స్వామి వారికి ప్రీతిగా ఛత్రము కొన్ని దినములుంచి పూజింతురనియు వరాహస్వామి కెమరుగా వరాహ పుష్కరిణియు దానినిహత్తి యీ స్వామి యొక్క స్వామి పుష్కరిణియు నుంచుండగా నడుమనున్న గట్టు కొట్టి యిటీవల రెండు పుష్కరిణుల నొకటిగా జేసి రనియు కపిల తీర్థాద్యనేక దివ్యస్థలము లీకొండపై నుండెనదియు, నొక పురాణమందున్నదని చెప్పుటయే కాదు- బిల్వపూజ లేదని కొందఱును- కలదని కొందఱును- సందిగ్ధముగా కొందఱునందురు- చేతిక్రింద లింగ మెంతమాత్రము లేదనియునందురు- కొందఱు సమరస బుద్ధిగలవారు- శ్రీనివాసమూర్తి విష్ణువైనందుకు వక్షస్థలమందు లక్ష్మి యున్నదనియు- శివుడైనందుకు జటలు-బిల్వపూజ [illegible] యున్నవనియు- కుమారస్వామి యైనందుకు- స్వామి యనగా కుమార స్వామి గనుక- తన్నామ చిహ్నితమైన స్వామి పుష్కరిణి యున్నదనియు- ఆదిశక్తియైన పార్వతి యొక్క లీలావతారములలో (శ్లో) ఏకైవశక్తిః పరమేశ్వరస్య। భిన్నాచతుర్ధా వినియోగకాలే। భోగే భవానీ పురుషేషువిష్ణుః। కోపేచ కాళీసమరేచదుర్గా॥ అనియు- యూ ఉమాసాస్వయం విష్ణుః- అనియు నిత్యాది ప్రమాణములను బట్టి యొక లీలా పురుషావతారమైన యీ వేంకటేశ్వరుల వారికి శ్రీ దేవీచిహ్నములైన- సింహ వాహనము- విమాన శిఖరమందు కలశములు- శుక్రవార మంగళ వారముల యందు నభ్యంజన పురస్సరముగా- విశేష పూజలున్నవనియు- మొదట వారికి నిర్విఘ్నముగా- కోర్కెలీడేర్చుట వలన విఘ్నేశ్వరుడగుటకు సందియము లేదనియు- దివ్యప్రతాపము- త్రిమూ

ప్రాశస్త్యకత్వము మొదలైన మహత్వములున్నవిగావున- సూర్యుడనవచ్చున
నియు- నిట్లు సయుక్తికముగాను - సరసంబుగాను బ్రశంసింపుచున్న
వారు. జగదీశ్వరుడొకడే కాబట్టి- యెవ్వరెట్లు భావించి సేవించినను.
భావనానురూపగతి గల్గుటకు- సందేహంబులేదుగదా- దీనికేమి——ఈది
వ్యక్షేత్రములో- ధర్మకర్తను మహంతుగారనుచుందరు ఆయన-కొం.
డమీదను- దిగువను- చిరతానూరులోను- మంచిపనులు రమ్యంబుగా జరిగిం
పుచుండెను- సదావృత్తులిచ్చుచుండును- ఇట్టి ధర్మకార్యబులేకాదు-మ
ఱికొన్ని స్వంత కార్యములు గూడ స్వామిద్రవ్యమువల్లనే జరిగించునట-
కొండ మీద నేయుగాళ్ల మంటప మొకటియు- నూఱుగాళ్ల మంటపము-
లోనగు మఱికొన్ని మంటపములునున్నవి- ఇక యాచకులైతే వేలకొలంది
గలరు- అన్ని వస్తువులు గల యంగళ్లు గలవు- స్వామి సన్నిధిలో జేమెత్తు
పొడవుగా వస్త్రముతో డబ్బియను పేరుగ జోలె కట్టియున్నది- దానిలో
యాత్రికనాద్రవ్యము సమర్పింతురు. ఆభరణాది మహాద్రవ్యములు- శ్రీ
వేంకటగిరి మహారాజావారు మొదలైన గొప్పగొప్పవారు- స్వామి కైం
కర్యములకు- పుష్పఫలవనములను వేయించి- స్వామిభక్తులైన యాగంతుల
కు- వసతిగా సత్రములు కట్టించి యుంచిరి- కొండదిగువ దిగువతిరపతియ
ను నూఱు గలదు- ఇచట కొందఱు- యతులు- మహంతులు- ధనికులువ క్త
కులు నివసించియున్నారు. జనమేజయ ప్రతిష్ఠితమైన శ్రీ కోదండరామ
స్వామివారి మందిరము దివ్యముగా నున్నది. పూర్వపు మహంతుగారు-
బంగారు మలామాచేసిన ధ్వజస్తంభమును, ప్రతిష్ఠించిరి, వీధులు పెద్ద-
గలవు, నిర్మలంబులుగానే యుండును, గొప్పబాజాలుగ గలవు, యేపిక
ట్టులలోను, రక్తచందనములోను తయారుచేసి బొమ్మలు, స్వామి మూర్తు
లు, చెంబులు, ఆడలు, బరణులు, మొదలైన వస్తువులు, యిత్తడి రాగి మొ
దలైన లోహములలో చెంబులు మొదలైనవి విక్రయింతురు, యాత్రాది

నములలో పెక్కుమంది వర్తకులు, వస్త్రాలంకారాది చిత్రములైన బ హువస్తువులమ్మటకు తెత్తురు, ధర్మశాలలు, ధర్మసత్రంబులు, కలవు, మహంతు, సీదాలిప్పించునట, ఊరు గొప్పది, ఊరిలో శ్రీగోవిందరాజ స్వామివారి మందిరమున్నది, యీస్వామి కుంచము తలక్రింద నుంచికొని దక్షిణ శిరస్సుగాను ప్రాగభిముఖముగాను పవళించియున్న లీలగానున్న ది. శ్రీభూదేవులు పాదములొత్తుచున్న లీలయుఁగలదు, మందిరంబు సుం దరంబుగాను, విశాలముగాను కట్టబడియున్నది, గొప్ప గోపుర మొకటి గలదు, ఆ గోపురమునకు గుడికి నడుమ శ్రీపాదతీర్థమని యొకమడుగునిలు వులోతుగా నడుమ నొక స్తంభము గలిగి నీరుప్పొంగుచుండును, దానిలో నే స్నానపానములు సేయుచుందురు, గ్రామ ప్రాగ్భాగమందు మఱి యొక పాదతీర్థ మిట్లనేయున్నది, ౪। ౫ జలాశయంబులును, నృసింహా దిదేవాలయంబులును గలవు, స్వామియెడల లోకులు భక్తిశ్రద్ధలు గలిగి సంచరింతురు, అనేక మహారాజులతో బ్రాణస్నేహము సంపాదించి,బ హురసికత్వము గలిగి మెచ్చదగిన కొచ్చి శేషగిరిరావు పంతులవారి మిద్దె లో నివసించి శ్రీస్వామివారిని సేవించినారము.

శ్రీ వేంకటేశ్వరధ్యాన శ్లోకము.

దివ్యే శ్రీవేంకటాద్రౌజలజభవశచీప్రాణనాథాదిపూజ్యమ్।
భక్తానామిష్టదానేకరధృత విలసత్కంకణంశంకరార్చ్యమ్।
అలమేల్మంగాసనాథం స్థిరదినవిసరేపూజితం సర్వదాతమ్।
వందే శ్రీవేంకటేశం నిరుపమకరుణం కోటిసూర్యప్రకాశమ్॥

నీలమేఘశ్యామ తనుర్బిల్వపత్రార్చనప్రియః। జగద్వ్యాపీజగత్క ర్తాజగత్సాక్షీజగత్పతిః॥ ౨॥ శ్రియఃకాంతాయకల్యాణ। నిధయేని ధయేర్థినామ్। శ్రీవేంకటనివాసాయ శ్రీనివాసాయ మంగళమ్॥

అని యిత్యాదులు గలవు.

అలమేల్మంగాధ్యాన శ్లోకము.

శృంగారాంగీ మంగజ జననీం। మంగళ కలితామల మేల్మంగాం రంగద్వేంకట రాజవధూటీం। తుంగయశోధన సంగామీడే॥ అని యిత్యాదులు గలవు

శ్రీ వేంకటేశ్వరుల వారికి పచ్చ కర్పూరము మొదలగువానితోనే తిలకముం పమరు_అట్టినలుగు వెట్టిదానిని శ్రీపాద రేణు వందురు, అది పెక్కండ్రు సంపాదించి యనుభవింతురు— శ్రీ స్వామివారి హస్తముల యందద్దిన శ్రీ గంధపు బిళ్లల నభయ హస్తములని చెప్పి యాత్రాపరుల కొసంగుదురు, యీ దేశము సాధారణముగా పంటలు గలిగి యున్నది, కొండకు ౫। ౬ గోపురములు- అనేక మంటపములు, త్రోవలో గలవు, గాలి గోపురము వరకు దిగువ నెక్కుడుగాను, యెగువ కొంత వరకు సమభూమిగాను, ఆ పైని మోకాళ్ల పర్వత మున్నతముగాను నున్నది— ఈ మోకాళ్ల పర్వతమునకు పడమర నుండి యేనుగులు వచ్చు మార్గము గలదు, యేనుగులు మోకాళ్లు మోపి నడుచుచు గుడికి బోవును గనుక దీనిని మోకాళ్ల పర్వత మందురు, క్రింది నుండి మీదికీ యేడు కొండలు ౫।౬ మైళ్లున్నవి, కోనలలో గొప్ప యరణ్యము లున్నవి, యీ కొండ మీద రక్త చందన వృక్షములు, యేపి చెట్లు, విశేషించి కలవు, యీ కొండం యొక్క జాతి చేతనే గంధపు సానలు చేసి యమ్ముదురు, స్త్రీ పురుషులు కొంత నాజూకుగానే కనబడుదురు.

మార్చి ౯ తేది యైన ఫాల్గుణ శు ౫ బుధ॥ తిరుపతినుండి బయదేరి, చిరతానూరులో వేంచేసియున్న యలమేల్మంగను సేవించికొని- తిర్గి రేణుగుంటలో జన ౧కి రు౦॥౭ చొ॥ పరివారమునకును, రు౫-౭ ఫస్టుక్లాసునకును, టికెట్లు పుచ్చికొని, తే౧౧ది ౧ ఘంటలలో త్రికాళహస్తి క్షేత్రంబులో ప్రవేశించినారము. ఈ దేశము సుభిక్షముగా పండి యున్న

ది- త్రోవకిరుప్రక్కలను- సరుంతోటలు- అనగా సంగీతపు చెట్ల తోపు
లు- అరటి తోటలు- టెంకాయ తోపులు- విశేషించి గలవు- శ్రీ మదేకా
మ్రేశ్వర స్వామివారి గుడికి నాల్గు వైపులను- నాల్గు గోపురములు- చిత్ర
ముగాను- బహూన్నతము గాను ౧౧ ద్వారములతో ౧౧ అంతస్తులుగా
ను- విశాలముగాను- ప్రకాశింపుచున్నవి- వానిలో దక్షిణ గోపురమున
త్యున్నతముగానున్నది- కొంచ మించుమించులుగా గోపురము లిట్లనేప్ర
త్యాలయములకును గలవు- ఊరు బహు విశాలముగాను- పరిశుద్ధముగాను
నిరోగముగాను- కనంబడుచున్నది- ఇచ్చట ౭ తీర్థములు గలవు.

౧ ఆ॥ కచ్ఛపేశ్వర తీర్థములోను-
౨ సో॥ ఏకామ్రేశ్వర సన్నిధిలో శివగంగా తీర్థములోను.
౩ మం॥ రాజవీధి కుత్తరపు కొసనున్న సూంగళ్య తీర్థములోను.
౪ బు॥ రయల్ స్టేషనును సమీపమందున్న యింద్ర తీర్థములోను.
౫ గు॥ వేగవతీ నదిలోనున్న కాయారోద తీర్థములోను-
౬ శు॥ శ్రీ కామాక్షి సన్నిధిలోనున్న- పంచ తీర్థములోను.
౭॥ శ॥ శ్రీ మదుపనిషద్బ్రహ్మేంద్ర స్వాముల వారి- మఠమున కుత్తరము
గానున్న- సర్వతీర్థములోను- విశేషస్నానములు సేయువిధి గలదు, మే
ము చేరువఱకు, శ్రీమదేకామ్రేశ్వరుని బ్రహ్మోత్సవము గనుక- వృషభ
వాహనోత్సవమువఱకు నిలిచి యుత్సవములు దినదిన వర్థమానములుగాను
విచిత్రములుగాను, జరుగుచుండుటచూచి, సంతసించినారము, బాణవిద్యా
విజృంభణమిచ్చట మెచ్చదగియున్నది- యేకామ్రస్వామి మందిరములో ప
లాలు కాంబా గంగాది దేవీ ప్రతిమలు,విఘ్నేశ్వర కుమారాది పురుషప్రతిబిం
ములు- చిదంబరసభాపత్యాది లీలామూర్తులు, భక్తపరంపరావిగ్రహము
లు, శ్రీరామ ప్రతిష్ఠితాష్టోత్తర శతలింగ పజ్క్తులు, ౧౦౮ లింగములతోను
న్న పాటియొక లింగము, ౧౦౦౮ లింగ చిన్నములుగల యింకొకలింగము

ఇత్యాది బహులింగములున్నవి, నిత్యసేవలు, తీర్థప్రసాదాది వినియోగ ములు, చక్కగానే జరుగుచున్నవి, కంచిలో ౧౦౮ శివస్థలములు, ౧౮ విష్ణుస్థలములు, గలవట, వానితోమాకు దెలియబడినన్ని ప్రసిద్ధస్థలము లీక్రింద వ్రాయబడుచున్నవి—

దేవాలయ స్థలములు.

౧ శ్రీమదేకామ్రేశ్వర స్వామి-
అమ్మవారు కామాక్షి-
౨ కచ్ఛపేశ్వరుడు-
౩ పురందరేశ్వరుడు-
౪ మహాకాళేశ్వరుడు-
౫ ఫణామణీశ్వరుడు-
౬ ఫణాధరేశ్వరుడు.
౭ వ్యాసశాంతేశ్వరుడు-
౮ అనవరతేశ్వరుడు.
౯ కైలాసనాథేశ్వరుడు.
౧౦ అగస్త్యేశ్వరుడు-
౧౧ అనేకపతంగేశ్వరుడు-
౧౨ జ్వరహరేశ్వరుడు-
౧౩ ఉపమన్యేశ్వరుడు-
౧౪ మంగళేశ్వరుడు-
౧౫ సూర్యేశ్వరుడు-
౧౬ చంద్రకాళీశ్వరుడు-
౧౭ విశ్వేశ్వరుడు-
౧౮ మంగళమాధవేశ్వరుడు-
౧౯ శ్మశానేశ్వరుడు-
౨౦ వాలీశ్వరుడు-
౨౧ వృషభేశ్వరుడు-
౨౨ రామేశ్వరుడు-
౨౩ లక్ష్మణేశ్వరుడు.
౨౪ భరతేశ్వరుడు.
౨౫ శత్రుఘ్నేశ్వరుడు.
౨౬ సీతేశ్వరుడు.
౨౭ హనుమదీశ్వరుడు.
౨౮ గంగావరేశ్వరుడు.
౨౯ మన్మథేశ్వరుడు.
౩౦ హిరణ్యేశ్వరుడు.
౩౧ సహస్రాక్షేశ్వరుడు.
౩౨ బ్రహ్మేశ్వరుడు.
౩౩ వహ్నీశ్వరుడు.
౩౪ రుద్రకోటీశ్వరుడు.
౩౫ వీరాట్టహాసేశ్వరుడు.
౩౬ మార్కండేయేశ్వరుడు.

విష్ణుస్థలములు

౧. శ్రీవరదరాజస్వామి.

పెరుందేవితాయారు. అమ్మవారు.
౨ యథోక్తకారిస్వామి.
అమ్మవారుకోమలవల్లి.
౩ అష్టభుజస్వామి.
అమ్మవారుపుష్పవల్లి.
౪ దీపప్రకాశస్వామి.
అమ్మవారుమరకతవల్లి.
౫ పచ్చవణ్ణారుస్వామి.
౬ పళవణ్ణస్వామి.
౭ పాండవదూతస్వామి.
౮ ఊరగహాళ్ల పెరుమాళ్లు.
అనగా వామనమూర్తి.
౯ వైకుంఠస్వామి.
౧౦ ఊరఘుత్తాన్.
౧౧ కారఘుత్తాన్.
౧౨ పేరఘుత్తాన్.
౧౩ వెళ్ళికట్టపట్టర్.
౧౪ అళియసింగ్.
౧౫ విజయరాఘవస్వామి.
అనికొండఅనిరి.

వేదములు శాఖలుగా బహుశాఖా సంపన్నమై బహు విస్తీర్ణమై బహూన్నతమై బహు పురాతనమై నవ నవ లాడుచు నొక మామిడి చెట్టున్నది దాని క్రింద గౌరీస్తనాంకిత శరీరమై కౌగలింప బడిన యేకాంమ్రా లింగము-వేరొకటి మఱికొన్ని లింగములతో పరివేష్టితమై యున్నది- అనాదికాలము క్రిందట పార్వతి లీలర్థమై శివునకు కన్నులు మూయగా శివుడు నవ్వి-యో పార్వతీ- నీవు విలాసమునకు నా కన్నులు మూసితివి గాని- అవి సూర్య, చంద్ర, వహ్నులు—గావున లోకములకు సూర్యాది వ్యాప్తి లేక చీకటి యైనందున కర్మ కలాపము చెడి దేవతలకందరికి నుపవాసము సిద్ధించి యనేక యుగమ్ములైనది- యింత ఘోర పాపము చేసినదానవైతి విసుమీ- యని యానతియ్యగా, నాకీదోష మెట్లు పోవునని పార్వతి ప్రార్థింపగా, సత్యవ్రత క్షేత్రమందు తపస్సు చేసినయెడల నీపాపము బోవునని, శివుండవ గావిని భీతిల్లి పార్వతి యంతర్ధానమై యీ కంచిలో యీ యేకాంమ్రము క్రింద ఘోర తపస్సు చేయుచుండగా, పార్వతి యేమి చేయుచున్నదో చూతమని ప్రచ్ఛన్నముగా శివుడు వచ్చెనట అందువల్లను

రేశ్వరుడను నొక లింగమున్నదని చూపిరి, తర్వాత పార్వతికి ప్రత్యక్షము కాగా పార్వతి స్వామిని కుచములు గాజులు మోపి కౌగలించుకొని యుండగా మెచ్చి ప్రసన్నుడై నీ పాపము నశించినదని యానతిచ్చి వారిరువురు నాలీలగానే యా యేకాంమ్రముక్రిందనే యిట్లు వెలసిరి కాబట్టి యీ స్వామికే కామ్రేశ్వరుడనెడు పేరు వచ్చినదందురు, ౫౦ అధ్యాయములదిగాను ౧౦౦ అధ్యాయములదిగాను, స్థలపురాణములు రెండున్నవట॥ అందిట్లనే యున్నదట॥ యీ చూతము చతుర్వేదాత్మకము గనుక నాల్గుకొమ్మల ఫలము లు నాలుగు రుచులు కలిగి యుండుననియు శోధించినదిగాని మిథ్యావాదము గాదనియునందురు। యిది యేకామ్రేశ్వర స్వామి వృత్తాంతము.

ఈ స్వామివారి దేవళమున కాగ్నేయముగా నరమైలు దూరముగా శ్రీకంచిలోనె శ్రీకామాక్షీదేవిమందిరమున్నయది, దానికిని నాల్గు గొప్ప గోపురములున్నవి, గుడికి వెనుక శుక్రవారమునాడు విశేష స్నానము సేయదగిన పంచతీర్థ మొకటి కలదు, యిందుక భీకరంబుగాను, సుందరముగాను, శ్రీకామాక్షీ మూర్తి యున్నది, గర్భాలయ సన్నిధిలో శ్రీశంకరాచార్యులవారు స్థాపించిన శ్రీచక్రమందే వైదికాచార సంపత్తి పురస్సరముగా పూజాదికములు జరుగుచున్నవి, లక్ష్మీసరస్వతులు చామరములు వీచుచుండగా నడుమ విరాజిల్లుచున్న యేలాల కాంబయనెడు నుత్సవమూర్తి యొక స్థలములోనున్నది లలితా సహస్రనామముల యందున్న,

శ్లో॥ సచామరరమావాణీ సవ్యదక్షిణసేవితా। యను నామమున కీమూర్తి నిదర్శనంబుగానే యున్నది. దీని కుపష్టంభకమైన పూర్వవృత్తాంత మెట్లన్నను

పూర్వమందొకప్పుడు నాభర్త యే యెక్కువయని గౌరియు-నా భర్తయే యెక్కువయని లక్ష్మియు- సరస్వతి మధ్యవర్తినిగాని వాదపడి యొవ్వరికిని తెలియక పూర్వకథ నెవ్వరు చెప్పగలరో వారే యెక్కువ యనియు

సమయము జేసికొని- తమ భర్తల నడుగగా- నందు శివుండట్టి కథను- చెప్పగావిని పార్వతి సంకేతస్థలమునకు వచ్చునంతలో- నారాయణుండట్టి కథ నెఱుంగకున్నను- తన నిర్బంధమ్మున నైగమేయుడనెడు శివ సన్నిధాన వర్తిని రావించి కపటముగా వానివలన దత్కథనెఱింగి- తన కెఱింపగా విని లక్ష్మియును రాగా సరస్వతి సాక్షిగా- గౌరి యాకథ జెప్పుచుండగా లక్ష్మి యిది నే నెరుంగనా యని తదనంతర కథా పూర్తి సేయసాగె, నిట్లు, ౩౨ దినములు ముప్పది రెండు కథలు జరిగినపై నొకనాడు గౌరి కోపించి మంచి ప్రాచీన కథ జెప్పుమని బహుగా నిర్బంధించగా శివుండు, విష్ణుమాయా మగ్నుడైన నైగమేయుని వలన బయలు పడుచుండుట దివ్యదృష్టిచే గాంచి, వానినింకొక పనికై, దూరంబుగాబనిచి రహస్యంబుగా మునపటివలె, నొకయపూర్వకథ గౌరి కెఱిగింపగా విని, యా గౌరి యెప్పటి యట్ల సంకేత స్థలంబునకు వచ్చియుండగా, నారాయణునకు దత్కథ దెల్పువారు లేమిం జేసి, యీ దినంబున నీవు పరాభవంబగునని జెప్పగావిని దిగులు పడుచు లక్ష్మియును వచ్చి కథానభిజ్ఞత చేత గౌరీపరాజితయయ్యెననియు, విన్మట, గౌరియు శివుని వలన విష్ణు కపటవ్యాపార మెఱింగి, కినిసి- నైగమేయుండును- నారాయణుండును- మనుష్యులగుదురుగాకయని, శపింపగా- క్షేమకవియను పేర నైగమేయుండును, వేదవ్యాసుండను పేరున నారాయణుండును, మనుష్యులైరనియు, క్షేమకవి మున్ను- శివసన్నిధిలో వినిన ముప్పది రెండు కథలను బృహత్కథామంజరియను పేరుగల గ్రంథముగా రచియించెననియు, తద్గ్రంథ చమత్కారమునకు లోబడి జనులు, వ్యాసరూప నారాయణకృతాష్టాదశ పురాణములయందనాదరులు కాగా, నతండు శ్రీ కాశీవిశ్వేశ్వరునితో విన్నవించి, బృహత్కథామంజరిని మణికర్ణికలో బారవైతనియమింపించి తత్ప్రతినిధిగా ముప్పది రెండు శ్లోకములు గల మహాపుస్తకాని- క్షేమకవివలన నంగీకరించి స్వీకరించెననియు- నిట్లు స్కాందపురాణము నందలి కేదారఖండ

మునందుదాహరింపబడియున్నది. గావున, పరాజితయైన లక్ష్మీదేవియు సాక్షియయ్యెను కపటముగా నూరకున్న సరస్వతియు బూర్వోక్త సమయప్రకారము పార్వతి కిరుగెలంకుల నిలిచి చామరహస్తలై సేవింపుచుండుట సరిగానే యున్నది.

మఱియు శ్రీకామాక్షీ మందిరములో పరివారదేవతలనేకులు గలరు, గణపతికుమారులును స్థాపకులైన శ్రీశంకరభగవత్పాదాచార్యుల వారి విగ్రహంబును. గల్గుటయేగాక సౌందర్యగర్వముగల లక్ష్మికి గౌరీశాపమురాగా కురూపమునొంది తొంటి చక్కదనమును గురించి చిరకాలము తపస్సుచేయుచున్న లక్ష్మికి ప్రసన్నురాలై పార్వతివరమిచ్చెనట అట్టి లక్ష్మీకురూపమొక పార్శ్వమందున్నది. ఆలయము సుందరముగానే యున్నది పూజకుల శాస్త్రజ్ఞులు భయభక్తులుగలవారుగా నున్నారు పూర్వము శ్రీకామాక్షి నిశీథమందు యోగినీ పరివృతయై గుడినుండి బయలుదేరి కంచిలోనున్న పంచజనులను బలవంతముగా భక్షింపుచుండగా కొంతకాలమునకు శ్రీశంకరాచార్యులవారు వచ్చి యొకరాత్రి యావికారముజూచి స్వతపోమహిమచేత దేవీ కళాకర్షణ మొనరించినందున శాంతమూర్తియైన కామాక్షి సదాయీ చొప్పున శాంత మూర్తిగనే యుండునట్లుగావింపుమని కాంచీపురవాసులు చేసిన ప్రార్థనపైని శ్రీగురుస్వాములవారు సహస్రకలశావాహనముచేసి యుండగా కొందరు కర్మఠులు నిరాకరింపగా వారికి విశ్వాసము గలుగుటకొక కలశములోనున్న మంత్రపూతజల మొక మూకబాలున కభిషేకింపగా నాతడు సకలవిద్యాప్రవీణుడై మూకత్వముబోసి తత్క్షణమందే మూకపంచశతియనెడు స్తవముచే శ్రీకామాక్షీదేవిని ప్రార్థించెనట ఆగ్రంథమచ్చుపడి మెచ్చదగిన శైలితోనున్నది. ఆపైని పురజనులు నమ్మినందున సహస్రకలశాభిషేకము చేసితొంటి కళల నావేశింప జేసి యొక శ్రీచక్రమును శ్రీకామాక్షి కెదురుగా

స్థాపించి యుంచిరట ఆ చక్రమందే పూజలు జరుగుచున్నవిఅని యిట్లు స్థ
లజ్ఞులుచెప్పిరి పూర్వమందు శ్రీ మత్త్రిపదేంద్రగురు స్వాములవారు నిట్ల
నే యానతిచ్చి యుండిరి మఱియొక విశేషము వినియుంటి యెట్లన్నను—
ఏలాలకాంబ భోగశక్తి- కామాక్షి వీరశక్తి యీమె చతుర్భుజ- మనో
న్మఖియోగశక్తి యీమె ద్విభుజ-తంజావూరు మహారాజు పూర్వమందు
వరదరాజోత్సవ మూర్తిని కామాక్షిని జుల్మున గొంపోయి యుండగా
వైష్ణవులు వెంటనేపోయి యాచకక వేషంబున ప్రవేశించి వరదరాజమూ
ర్తిని పాడెపైని గట్టి శవమని యేడ్చుచు కోటపైకి తోడ్చుకొనివచ్చి యం
చలమీద మరల కంచిలో వేంచేపుచేసి యప్పటియట్ల పూజింపుచుండిరని
యీ పిమ్మట తంజావూరు మహారాజు కామాక్షిని గురించి దిట్టపరచినందు
న తోడ్చుకోరా శక్యముగాక భక్తులు లలితాదేవిని కామాక్షీ స్థానమందు
ప్రతిష్ఠించిరనియు నిదిగాక అయోధ్యాది సప్తపురములలో మూడు విష్ణు
స్థానములు, మూడు శివస్థానములు, కాంచి శివకేశవోభయ స్థానమై యర్ధ
నారీశ్వర రూపమైనందునను శివుడు కామాక్షీకఠినస్తనాంకితుడైనందునను
దీని నేకాంత క్షేత్రమనియు నందురు శ్రీకామాక్షి కాగ్నేయముగా గర్భా
లయములోనే రహస్యబిలమని యొక గుహాగలదు అది నాగలోకమువరకు
నున్నదట దానిలో క్షీరాభిషేకము సేయుచుందురు- యిట్టి కామాక్షీదే
విని సభక్తికముగా సేవించినారము— యేకామ్రేశ్వరధ్యాన శ్లోకము

మూలేచూతమహీరుహస్యనివసన్ మూలంజగత్సంపదామ్। మో
హోపాయరసాయనం ప్రణమతాం ముగ్ధేందుచూడామణిః॥ కా
మాక్ష్యాః కఠినస్తనాంకితవపుర్వ్యాఖ్యాతకామాగమః। శ్రేయాంసి
సతతంకరోతుభగవాన్ కాంచీపురీనాయకః॥ ౧॥

శ్రీ కామాక్షీ ధ్యానశ్లోకము.

క్వణత్కాంచీదామాకరికలభకుంభస్తనభరా। పరిక్షీణామధ్యేపరిణ

తశరచ్చంద్రవదనా। ధనుర్బాణాన్ పాశం సృణిమపిదధానాకర
తలైః। పురస్తాదాస్తాన్నః పురమథితురాహోపురుషికా॥ ౧॥
అరుణాం కరుణాతరంగితాక్షీం ధృతపాశాంకుశ పుష్పచాపబా
ణామ్। అణిమాదిభిరావృతాం మయూఖైరహమిత్యేవ విభావయే
భవానీమ్॥ ౨॥ చతుర్భుజే చంద్రకళావతంసే కుచోన్నతే కుంకు
మరాగశోణే। పుండ్రేక్షుచాపాంకుశ పుష్పబాణహస్తే నమస్తే జ
గదేకమాతః॥ ౩॥ ఆపదికింకరణీయం స్మరణీయం చరణయుగళ
మంబాయాః। తత్స్మరణంకింకురుతే బ్రహ్మాదీనపిచకింకరాన్ కురు
తే॥ అని దేవీమహిమగా జెప్పుదురు.

శ్రీ కామాక్షీ దేవతా స్థానాస్థానిక కంచి కృష్ణశాస్త్రిలవారి కొడుకు రామాశాస్త్రులవారు ప్రకృతపూజకులై మాకు దర్శనము చేయించినారు.

ఇచ్చటికి దక్షిణముగా ౨ మైళ్ల దూరములోనున్న చిన్న కంచిలో శ్రీ వరదరాజస్వామివారు వేంచేసియుండగా పోయి దర్శించినారము, పెద్ద కంచి కన్న చిన్న కంచి పరిశుద్ధముగాను సుందరంబుగాను గృహములయెదుట నారికేళ ఫలవృక్ష సంపన్నముగాను వైష్ణవభూయిష్ఠముగాను కనబడుచున్నది. దేవళము ప్రాకారము గోపురములు సుందరములుగానే యున్నవి. బంగరు గిల్టుచేసిన గరుడవాహనములు, రెండు గజవాహనములు, హనుమద్వాహనములు రెండు, బంగరు పల్లకియొకటి, యివి ౧౬ కాళ్ల మంటపములోనున్నవి, ౧౦౦ కాళ్లమంటప మొకటి—౧౦౦౦ కాళ్లమంటప మొకటి కలవు, అనంత సరస్సు, ఒక పుట్ట ఒక రావిచెట్టు గ్రంథోక్త రీతిగానున్నవి, పన్నిద్దాళ్వారు మొదలైన వారి ప్రతిమలు ప్రాకారానుస్యూతములుగానున్నవి, శ్రీ రామానుజాచార్యులవారు పన్నిద్దాళ్వారు నొక భాగమందున్న చిన్నమంటప తుల్యమందిరములో ప్రతిష్ఠింపబడి

యుండిరి, మఱికొందరు బ్రిహ్మాది పరివార దేవతలుండిరి, బ్రహ్మదేవుడు చిత్తస్థైర్యమును గురించి యీ సత్యవ్రతక్షేత్రమందశ్వమేధము సేయుచుండగా వపాభక్షణము సేయుచు నుదయించి వరము లిచ్చె గనుక—యీ స్వామికి వరదరాజస్వామియనెడు పేరు వచ్చినది. యిది కరిగిరిని గొట్టి సమీకరించి కట్టినందున కించిదున్నతము గానున్నది- వేరొక మందిరములో పెరుందేవి తాయారనెడు పేరు గలిగి యమ్మవారు ప్రకాశింపుచున్నారు. శ్లో॥ వపాపరిమిళోల్లాస వాసితాధరపల్లవమ్। ముఖంవరదరాజస్య ముగ్ధస్మితముపాస్మహే। యని ధ్యానశ్లోకము. ఇట్టి వరదరాజమూర్తిని సేవించి.

శ్లో॥ సత్యవ్రితేద్విరద భూభృతికాంచికాయాం బ్రిహ్మాశ్వమేధర చితోత్తర వేదికాయామ్। ఆవిర్బభూవవరదః ప్రిణతార్తిహర్తా యఃపూర్వమద్యతమహం శరణంప్రిపద్యే॥ యని స్వకృత శ్లోకప్రకారముగా ధ్యానించితిమి.

శ్రీవరదరాజస్వామివారి యావిర్భావమును గురించిన పురాణగాథ యెట్లన్నను.

పూర్వమందు లక్ష్మీభక్తులైన కొందరు మునులును- సరస్వతీభక్తులైన కొందరు మునులును తమతమ యుపాస్య దేవతలయొక్క యుత్కర్షాపకర్షములను గురించి వివాదపడి- తగవుదీర్చికొనుటకు సత్యలోకమునందున్న బ్రిహ్మదేవుని సన్నిధికి బోయి సభ్యులతో దమ వచ్చిన కారణం బెఱింగింపగా విని- వారేమియు ననజాలక యూరకయున్నం జూచి వాది ప్రితివాదులు దున్నడుగక యున్నను వారింగోరి పిలిచి బ్రహ్మ · యో మునులారా- సకల జగజ్జననీ జనకులై · ప్రికృతిపురుషులైన లక్ష్మీనారాయణులకన్న నధికత్వముగల స్త్రీపురుష జీవులు లేరు- గావున లక్ష్మికన్న సరస్వతి యధికురాలెట్లగుననెను. విని, సరస్వతి చిన్నవోయి నదులలోనైన

ను నాకు శ్రేష్ఠత్వము గలిగింపుమని ప్రార్థింపగా- విష్ణుపాదోద్భవయైయతిపా
వనియైనగంగానదికన్న- శ్రేష్ఠమునైననదులు లేనేలేవని బ్రహ్మయనగా నీయ
వమానంబునకు సిగ్గువడి దిగ్గున లేచి సరస్వతి నిజరూపాంతరమైన సరస్వ
తీ నది యందంతర్ధానమునొందె- నంతపై గొంతకాలమునకు- వాణీకాం
తుండు చంచలస్వాంతుండై ఖిన్నుడై యున్న సమయంబున నో విరించీ హ
రిని గురించి- సహస్రాశ్వమేధ యాగంబు లొనరించినంగాని నీకీచిత్తచాం
చల్యంబు సాకల్యంబునం బోనేరదనియు- నేనన్ని జన్నంబులొనరింపగలనా
యని విచారింపక- సత్యంబుగా సత్యవ్రత క్షేత్రంబున కరిగి, కరిగిరియం
దొక యశ్వమేధ యాగంబునా నియోగంబున గావించితివేని సహస్రా
శ్వమేధయాగ ఫలంబు సులభంబుగా సంభవించునని గంభీరస్వరంబున
నశరీరవాణి వాణీభర్తకు వినిపించినవిని డెందంబునంద మందానందంబు
వొంది సత్యసంధుండైన సత్యలోకేశ్వరుండు సత్యవ్రత క్షేత్రంబునకు వ
చ్చి యచ్చటికి విశ్వకర్మను రావించి యరణ్యచ్ఛేదన పూర్వకంబుగా హ
స్తిశైలంబంతయు సమీకరింపించి యందు సకలవస్తుసంపన్నంబైన యొక
పురంబు నిర్మింపించి యింద్రాది బృందారకులు శేషాద్యశేష నాగలోక
వాసులు, మానవులు, దానవులు, వసిష్ఠాది మునిశ్రేష్ఠులు మొదలుగా సక
ల సజ్జనులను బిలిపించి వారికి దగిన యుపచారంబులు గావించుటకు బ్రా
హ్మణులనో నియమించి సుముహూర్తంబున యాగసంకల్పం బొనరించు
నప్పుడు నిజమానస పుత్రుండైన వసిష్ఠ మహామునిం బిల్చి నా ధర్మపత్ని
యైన సరస్వతి యొకానొక కారణంబున నల్గి సరస్వతీ నదిలో నంతర్ధా
వించి యున్నది—గావున నీవిప్పుడచని యథోచిత సంభాషణంబుల బ్రస
న్నం గావించి కొని తోడ్కొని రమ్మనుడు నతం డట్లనే చని యెంత ప్రార్థిం
చినను వినక పూర్వోక్త స్వపరాభవంబుగ్గడించి సరస్వతి రాను పొమ్మనిన
మరల వచ్చి వసిష్ఠుడీ వృత్తాంతంబు పరమేష్ఠి కెరింగించిన నతండు భర్తన

తిక్రమించిన భార్యను విడుచుట పరమధర్మంబనియు సూర్యపుత్రియైనసా
విత్రిని ధర్మపత్నిగా సంగీకరించి శ్రద్ధాదులైన యుపభార్యలతోడంగూడి
సంకల్పించి యాగంబు గావింపుమనియు నంగీరసుండు మొదలైన సభికు
లు విన్నవించిన చందంబున హయోత్సర్జన పూర్వకంబుగా భగవత్ప్రీ
తి కరంబుగా యాగంబు గావింపుచుండంజూచి యింద్రాదిదేవతలులేచి
యోపితామహా మాపేరు లుగ్గడింపుచునే హోమంబు సేయుచున్నను
హవిర్భాగంబులు మాకు దొరకకున్నవి ధర్మంబు దప్పుట న్యాయమా
యని విన్నింపఁ బ్రసన్నవదనుండై యన్నలువ యిట్లనియె—ఓసురలారా
స్వర్గాది ఫలార్థులొసంగు హవిర్భాగంబులు మిమ్ము జెందునే కాని కే
వల మోక్షార్థులైన యస్మదాదులొసంగు హవిర్భాగంబులు భగవద
ర్పితంబులగుటం జేసి మిమ్ము జెందవని చెప్పుటయే కాక- కర్మజ్ఞానంబులతా
రతమ్యంబును పుణ్యాపుణ్యస్వరూపంబును తత్ఫలభూతంబులైన స్వర్గ
నరకంబుల తెరంగును భక్తిమార్గంబును సవిస్తరంబుగా నెఱింగించి
యెప్పటియట్ల జన్నం బొనరింపుచుండె నదియట్లుండ మున్ను పరిచారకులు
గా నియమింపంబడిన బ్రాహ్మణులు విశేషాదర పూర్వకంబుగా గీర్వాణుల
నారాధింపుచుఁ బూర్వసుపర్వులయెడ ననాదరంబుగా నుండుటచే గల్గిన
యవమానంబునకు సహింపక నిలింపవైరులు మునివేషంబున సరస్వతీనదీ
తీరంబున కేగి తోరంబుగా కైవారంబు సేయంజూచి ప్రసన్నయై సరస్వ
తీదేవి మీవచ్చిన కార్యం బెఱింగింపుడనిన విని యసురులమ్మా మిమ్ము వినాక
రించి మీభర్తగా తగులాట కత్తెలతోఁగూడి యశ్వమేధంబు గావింపుచుండ
గా మేము మీపక్షంబుగా వాదించినం గినిసి ఋత్విక్కులుం దానును మ
మ్ము నిరసించి యుచ్చాటనంబు గావించిరి గావున నియ్యుదంతం బంతయు
విన్నవింప వచ్చితిమి తగిన ప్రతీకారంబు శక్తిగల దేని చేసికొనుము. మావ
చ్చిన కార్యంబిదియ యనియుపాయంబునం బురుకొల్పి నిజనివాసంబు

లకు జనిరి సరస్వతియు నత్యంత కుపితయై సహ్యగిరి శిఖరం బెక్కి-యం దుండి-నదీ రూపంబున ప్రళయకాల సముద్రంబు వడువున ఘూర్ణిల్లుచు సత్యవ్రత క్షేత్రాభిముఖంబుగా ఘోరాకారంబున ప్రవహింపుచు వచ్చుచుండ యజమానుండగు చతురాననుండు దక్కి-తక్కి-న ఋత్విగాది సకలజనంబులు నందందడాగి యుండిరి పుండరీకాసనుండు బుండరీకాక్షైకశరణుండై యుండె-నంతలో బీతాంబరుండు దిగంబరుండై యథోక్తకారి నామంబున-దత్ప్రవాహంబున కడ్డంబుగా బవ్వళించి యుండ సరస్వతి సిగ్గువడినిల్చి ౧ స్రంప, ౨ కంప, ౩ పంప, ౪ అసమంజస, ౫ శుక్తిక ౬ కనక, ౭ చండవేగయను నామములచే సప్తప్రవాహములై యాయథోక్తకారి స్వామికిరుకెలంకులం బ్రవహించె మొదట తమకంబున వేగంబుగా వచ్చినదియే వేగవతియనం బ్రసిద్ధికెక్కె- నింతలో బరమేష్ఠి మరల వసిష్ఠుంబంపి భగవత్ప్రీతి పాత్రంబైన యీ సత్యవ్రత క్షేత్రంబున వేగవతియను పేరు గలనీవు సకల నదీశ్రేష్ఠవగునట్లు వరంబిచ్చితినని చెప్పించిరప్పించిన నప్పలుకుల వెలంది యానందించి వచ్చెనిట్లు వచ్చిన యచ్చపలాక్షింగూడియచ్చతుర్ముఖుండు యాగశేషంబు నిర్వర్తించి వపాహోమాదుము సేయుచుండ వపాభక్షణంబు గావింపుచు నుత్తర వేదిక యనెడు యజ్ఞకుండంబులో నుండి యావిర్భవించి వాణీవరునకు వరంబులొసగుటంజేసి యీ స్వామికి వరదరాజనామంబు వచ్చెననియు యథావిధిగా విధాతయవభృథస్నానంబు గావించిన యీయనంత సరోవరంబనంత నిమితంబనియు నయ్యనంతుండు రమాకాంత సేవనార్థియై యిచ్చటివల్మీకంబుననుండెననియు భగవంతుండు కకారవాచ్యుండైన బ్రహ్మచే నంచితుండయ్యెననగా నర్చితుండయ్యె గావున నిప్పురంబు కాంచియను పేరం బరగుచుండెననియు నిజదర్శనమాత్రంబున నరులకు గోటిపుణ్యంబులుగలుగుట గావున నీదేవళంబు పుణ్యకోటి యనం బ్రసిద్ధికెక్కెననియు మఱి

యు నిట్టివి శేషవంబులు సత్యవ్రత క్షేత్ర మాహాత్మ్య గ్రంథములో విస్తారం
గా వర్ణింపబడి యున్నవనియు క్షేత్రవాసులనరి-

ఇప్పటి సంకల్పము.

శ్రీశైలస్యాగ్నేయదిగ్భాగే కృష్ణాకావేర్యోర్మధ్యదేశే కాంచీపుర సత్యవ్రత భాస్కర పుణ్యక్షేత్రే కామకోటి పుణ్యకోటి పుణ్యక్షేత్రే యథాస్థానే కాంచీనాథ హస్తిగిరినాథ కామాక్షీ దేవీ కచ్ఛపేశ్వర లక్ష్మీ వరదరాజ స్వామి సన్నిధౌ సాగరాత్ కోటి తీర్థే (సీనగంగా) స్నానమహం కరిష్యే యని యీరీతిగా నిచ్చట సంకల్పము చెప్పుదురు.

సంక్రాంతి శ్రీకాంచి వరదరాజస్వామివారి బ్రహ్మోత్సవములలో నిత్యనానావాహన క్రమము వ్రీతిగ నుండు నట్టి మొదలు తొమ్మిది దిన ములవరకును.

పగలు.		రాత్రి.	
౧.	చప్పరము	౧.	సింహవాహనము
౨.	హంసవాహనము	౨.	సూర్యప్రభ
౩.	గరుడవాహనము	౩.	హనుమద్వాహనము.
౪.	శేషవాహనము	౪.	చంద్రప్రభ
౫.	మోహినీ వేషము	౫.	యాళీవాహనము. అనగా శరభమూట.
౬.	చప్పరము		
౭.	రథోత్సవము	౬.	గజవాహనము
౮.		౮.	అశ్వవాహనము
౯.	పల్లకీ	౯.	పుణ్యకోటివిమాన ప్రవేశము.

ఈ యుత్సవము దినదిన వర్ధమానముగా బహుజన భూయిష్ఠమై నా
నా విచిత్ర వస్త్రవాహన సంపన్నమై ...

ర ప్రత్యక్షమై పిలుస్తుచుండు। ఇందలి సత్రపాత్రము సం, రా, రా, శ్రీ వేంకటగిరి మహారాజా బహద్దరు వారి చేతనే చేయింపబడుచుండు.

దివ్య స్థలములు.


౧. శ్రీవరదరాజస్వామి— — —	౧౧. పాండవదూతస్వామి— —
౨. శార్ఙ్గపాణిస్వామి — —	౧౨. వైకుంఠనాథస్వామి — —
౩. దీపప్రకాశస్వామి— — —	౧౩. విజయరాఘవస్వామి— —
౪. అష్టభుజస్వామి— — —	౧౪. ప్రళయరోధకస్వామి — —
౫. యథోక్తకారిస్వామి — —	౧౫. సుధాకాంత-ప్రవాళాకార. హేమసువర్ణ-స్వాములు— —
౬. వేపాంకారస్వామి— — —	౧౬. శయనేశస్వామి— — —
౭. మేఘవర్ణస్వామి— — —	౧౭. నరసింహస్వామి— — —
౮. శ్రీత్రివిక్రమస్వామి— — —	౧౮. వీరరాఘవస్వామి— —
౯. వామనస్వామి— — — —	
౧౦. చంద్రఖండస్వామి— —	

ఈ పదునెనిమిది స్థలములకు అరవములో నామాంతరములు గలవు.

మఱియు నింకొకటి విశేషంబు గలదు శ్రీ వరదరాజస్వామివారిని సేవించి ప్రదక్షిణము సేయునప్పుడు దక్షిణాగ్నేయ భాగమందు పైనున్న గార చేసిన రాతిపలకకు క్రిందిభాగమందు రెండు బంగరు బల్లులు గనంబడును- వాని నెవ్వరైనను సంస్పృశించువారలకు బల్లిపాటువలని దోషంబులంటవని యభిప్రాయము వలన నీని యాత్రాపరులెల్లనె సేయుచుందురు దీని ప్రాశస్త్యము మెట్లన్నను- పూర్వకాలంబున నుపమన్యుడనెడు బ్రాహ్మణుండు కుటుంబంబుతో, దీర్ఘయాత్ర సేయుచు నొకనాడు గోదావరీ తీరంబునకు వచ్చి బియ్యము తెచ్చి వండికొని మూడు భాగంబులుగా నేర్పరచి యుండగా నొక యతిథికి యొక భాగంబు పెట్టి తాను భుజింప బోవుచుండగా నొక యతిథి వచ్చి ప్రార్థించినందున తన భాగంబతనికొసంగి యా

జేసి మహాసభాన్న యా బ్రాహ్మణుండు భార్యా సమేతుండయి సన్న భాగం
బొసంగిన [illegible] స్థలంబై యమ్మహర్షి చెంతను [illegible] యునను
వ్యాల తమ వృత్త పాత్రము బైట పైన నడ తమపైన బడిన పాత్రముననే
దంపతులైన రెండు బల్లులు వంకరు శిరంబులుగలవై వెడయు [illegible]
జ్ఞానము గలిగి యునన్న్యాసి జూచి స్వామీ మీరు మహానుభావులు [illegible]
మాన్మోరక్షించుడని వేడిన నాతండు వసి మీ రెవ్వరు మిక్కిలి [illegible] గెనసిన
దని మొగబల్లియిట్లనియెనో మహాత్మా నగరపు ప్రభుండైన యనసూయుండ
నేనే నవియు నప్పుడనేక బాలురం జంపి పిమ్మట భార్యాయుక్తుడనై వనంబున
[illegible] యుండు మీ మిరుపురము నేక పాపములం జేసె [illegible]
లొ [illegible] యిప్పుడు బల్లులమైతిమనియు [illegible] బ్రాహ్మణో
[illegible] నిరంబులు [illegible] యుంబు [illegible]
[illegible] బోధించిన [illegible]
[illegible] జేసినగ బల్లితో
[illegible] నంపలకి [illegible]
[illegible] యుండుమరు కాడిన
[illegible] నెఱింగించిన వి
ని [illegible]
[illegible] బల్లుల [illegible] నంబున స్నానంబు [illegible]
[illegible] దర్శనంబు [illegible] భాగంబున
[illegible] నవ్వల
[illegible] దివ్య దేహంబులం బొందలి వెన్నని మహిమ నెన్న
చు [illegible] పలెండు [illegible] మీకే మగావలెనని యనుగగా నవ్వ
వృదంపతులు మేము విడిచిన బల్లి దేహంబులు కరిగిరిపై మీయాలయపశ్చి
మంబున నాగ్నిపట్టి మస్తలాధో భాగంబునం బ్రకాశింపుచుండవలయు.

నరియు. మీరు పరిరక్షింపబు సేయునప్పుడు వానింజూచిన లోకులకు గృహ గోధికాపతన దోషంబే కాక సకల దోషంబులును నశించి లక్ష్మీకటాక్షం బునుం గూడ గలుగవలయుననియు వరంబు వేడ నవ్విధంబుగా యమరా జనుగ్రహంజేసె గావున నబ్బల్లులిప్పటికి నచ్చట బ్రకాశించుచుండె సుం దరు. శ్రీవరదరాజస్వామి వారి దేవళ మునకీశాన్య భాగమందున్న గొప్ప కల్యాణమండపమునందలి కోణశిలాస్తంభ శిరములనుండి వ్రేలాడుచున్న రాతి శిలాశృంఖలలు (రాతి గొలుసులు) చిత్రముగా నుంచబడి యున్నవి. శ్రీరామానుజులవారి యెదటి మండపమందున్న శిలాస్తంభముల పని బహు విచిత్రముగా నున్నది. అనగా—గుఱ్ఱపురౌతులు సైనికులు మృగము లను వధించుచున్నట్లు బహుసుందరముగా చెక్కబడియున్నవి. కొండ లు దొరలు సైతము వానింజూచి యచ్చెరువందిరి— ఇట్టి విచిత్ర కంచిలో నున్న శ్రీవరదరాజస్వామి వారిని సపరివారముగా మనస్ఫూర్తిగ దర్శించి సేవించి సంతసించితిమి..............................



మాఘ బహుళ ౧౪ తేది కంచి నుండి బయలుదేరి ౧౫ వ తేది ఫాల్గుణ శుద్ధ ౧౦ సో॥ మధురలో ప్రవేశించితిమి. రయిల్ చార్జీ ఫస్టుక్లాసు రు౹౦౼ థర్డుక్లాసు రు ౩ ॥౦ చా॥ మధుర జిల్లాస్థానము. ఇక్కడి వీధులు విశాలమై గొప్ప పట్టణము సుందరముగా విశాలముగా నున్నది శ్రీ మీనాక్షీ సుంద రులదేవాలయము మందిరములు బహుసుందరములుగా నున్నవి శిల్ప పని చాతుర్యము గోపుర సౌందర్యము చూచువారి కెంతయు నచ్చెరువు. సప్త ప్రాకారములలో వీధినిడేరి లోపల ప్రాకారములున్నవి. లోపల ౫ ప్రా కారములు గోపుర చతుష్టయములతో నొప్పుచున్నవి శ్రీ మీనాక్షి యమ్మ వారియొక్క ఉత్సవములకు నుపయోగించు పల్లకీలు రంగులతో నా ణ్యముగ గోపురముల మీదను చిత్రించబడి యున్నవి. పలువిధ రంగులతో నం

తః ప్రాకార భిత్తికల్పైని బహు సుందరముగా వ్రాసి యుంచిరి- నాటుకోటి సెట్లు బహిః ప్రాకారపుపని సేయింపుచున్నారు దానికి లోపు ప్రాకారములో హేమాబ్జినీ తీర్థమనెడు సరస్సు గలదు అచ్చటనే స్నానము సేయవలయును- దాని ప్రాక్తీరమందు నిలిచి చూడగా అమ్మవారియొక్కయు సోమసుందరుని యొక్కయు- స్వర్ణదళస్థాపిత మందిర శిఖరములు కనంబడును- దానికి లోని ప్రాకారములో అమ్మవారి కళ్యాణ మంటపమున్నది- ఎఱ్ఱ చిలుకలు- తెల్ల చిలుకలు- దేశవాళీ చిలుకలు- పంచరంగీ చిలుకలు- గల పంజరము లున్నవి- దానిలోపు ప్రాకారములో స్వర్ణధ్వజ స్తంభమున్నది- దానికి లోపు ప్రాకారములో శయన మందిరమున్నది- అందులో బంగరు తూగుటుయ్యెలలో అమ్మవారు వేంచేసి యుండిరి- దాని యెదుట పెక్కు రంగులుగల గ్లోబులు రెండు బారులుగా కట్టబడి యున్నవి- ఆ శయనమందిర ద్వారమునకు మీదుగాను. తదుభయ పార్శ్వమధ్య భాగములయందు కొంచము క్రిందుగాను ౩-౪ బారల నిడువున ౩ త్రాళ్ళు దక్షిణ దీర్ఘములుగా గట్టి యుండిరి- సాయంకాలమందు దీపములు వెలిగించి పూలమాలికలు జేన కొకటిగా మీది త్రాటిమీద వైచి ప్రక్క త్రాళ్ళు మీదికి కొనలుబడు నట్లు సంఘటింతురు- మూరెడేసి కొనలు తోరణములవలె నుండు నట్లుంతురు- ఆ యలంకారము సోపాగా చూడగోరి యుండును- ఇట్లలంకరించి సుమారు ౧౦ ఘంటల రాత్రికి సోత్సవముగా శ్రీ సోమసుందర స్వామివారిని వారి దేవళములో నుండి తోడ్కొనివచ్చి ధ్వజస్తంభ సమీపమందుండు వరకు- శ్రీ మీనాక్షీదేవి విభూతి ప్రసాద మెదురుగా బంపినపైని- శ్రీ స్వామివారు దక్షిణ ద్వారమార్గముగా పూలసోపాలోనుండి శయనాగారములో తూగుటుయ్యెలలో అమ్మవారి కుడిప్రక్కను వేంచేసి యుండునట్లుంతురు- ఆ కాలమునందు బహు జనములు సేవింతురు- దోసెలు- వేయించిన శనగలు. మొదలైన ప్రసాదములు భక్తులకిచ్చెదరు- ఆ

మ్మవారి మందిర సమీప స్థలమందు- మహాపాతక నాశన తీర్థంబును- సోమసుందర మందిర పార్శ్వమందు సర్వ తీర్థంబును- కలవు- కేవల భక్తిచేతనే మార్జనము చేసికొనవలెగాని సమీపమునకు పోరాని దుర్వాసన గలిగి యున్నవి- ఈ ప్రాకారములోనివే స్తంభాలు జూచినను- చిత్ర విచిత్రములైన గజసింహాది విగ్రహ విశిష్టములుగానే యున్నాయవి- మహోన్నతములుగాను- బహు విశాలములుగాను- బహు దీర్ఘములుగాను- బహు మనోహరములుగాను- ప్రాకారము లన్నియు నున్నవి- ప్రతిదినికి స్తంభములు రెంటిపైని కప్పులతో నడుమ నడుమ- నాకోరుకట్టు- పలక లేనివే సి సంధాన చేసిన లేక కొంచము వెల్తురు గలిగి యుండును- ఈ స్థలములో శ్రీ మీనాక్షి యమ్మవారి యాజమాన్యమును పురస్కరించుకొని శ్రీ స్వామివారి యుత్సవములు- శ్రీ విక్టోరియా యిండియా చక్రవర్తిని గారి యనుమతి ప్రకారము తద్ధర్మముగాను సంచరించినట్లు జరుగుచున్నయవి.

ఇందుకు కారణ మేమనగా.

పూర్వకాలమందు పాండ్యదేశాధిపుడైన మలయధ్వజ మహారాజు పుత్రకామేష్టి చేయుచుండగా యజ్ఞకుండములో నుండి ౩ చన్నులు గలిగి యీ యమ్మవారుదయించిరి ప్రాజ్ఞత వచ్చినపై నెవ్వని జూచినంతనే తనకొక చన్నంతరించి లోక సాధారణముగా రెండే చన్నులు నిలిచి యుండునో- వానినే పెండ్లాడుదు నన్న ప్రతిజ్ఞను బూని- దిగ్విజయ యాత్రగా పోయి- పోయి కైలాసమందు శివుని జూచిన వెంటనే తనకోరిక చొప్పున రెండే చన్నులు నిల్చియుండగా తానా స్వామినే పెండ్లాడుదునని భీష్మించి- స్వామి సన్నిధికి వినయపురస్సరముగా నేగి- సాష్టాంగముగా మ్రొక్కి- తనకోరిక దెల్పగా స్వామి యంగీకరించినపైని మాతండ్రి మహారాజు గావున బహు సామగ్రి సమకూర్చును గనుక- పెద్ద- పరివారముతో బహు విభవముగా ఫలానా నాటికి తరలిరమ్మని ప్రార్థించి తదనుజ్ఞనొం

ది యింటికివచ్చి యచ్చటకంటి తలిదండ్రులకు వృత్తాంతంబంతయు నెఱింగిం పగా వారు సంతసించి ముక్కోటిదేవతలతో నాగల శివునకు దగినంత సామగ్రి సమకూర్చి యెదురుజూచుచుండగా శివుడు రేపు పెండ్లియనగా నేటిరోజున సుందరోదరుడనెడు పరివారకునొక్కని వెంటబెట్టుకొని రాగా యీ మీనాక్షి చెలి యెదురుగాబోయి స్వామి మీరేమో బడాయిగా వచ్చెదరని నేను నా తలిదండ్రులతో చెప్పగా వారు బహు ప్రయత్నము జేయుచుండి యుండిరిగదా మీరింత పేదతనముతో వచ్చితిరి నాకు తలవంపు తెచ్చితిరి మీరేమో బహుపరివారము గలవారని శ్రమపడినాను సరే చెప్పగానే యున్నదని యిట్లు కొదలగా నిరాకరించి సంభాషింపగా శివుడు చిరునవ్వు నవ్వి ముహూర్తము దాటిపోవునని యీ చిన్నవాని మాత్రము నుంచుగా తోడ్కొని వచ్చినాను నా పరివారము వేగముగా నే రాగలరు- యీ చిన్నవాడాకొని యున్నవాడు గావున కొంచెమన్నము పెట్టించుమని- శిబ్బంపసగా- మీనాక్షి ఆ చిన్నవానికింత యన్నము పెట్టించవగా వాడొక్క- కడిగొని యింకను పెట్టుమనగా నా యింట యన్నము బెట్టగా నదియు దినియింకను తెమ్మనెను- యిట్లు క్రమక్రమంబుగా నంటవరకు చేసిన ప్రయత్నసంతయు భక్షించి నా కాకలి దీరలేదు- పెట్టిగొని యుండినని యేడ్వగా- నందుకు నివ్వెరపడి సప్తసాగరములను ప్రార్థింపగా నవి రాగా వానిని దాగి యింకను తృప్తిగలేదని యరవగా నేమియు జేయజాలక శివప్రభావమున కాశ్చర్యపడి తన యైశ్వర్యమదప్రయుక్త నిరాకారవచనంబులకు సిగ్గుపడి క్షమాపణ జెప్పుకొని సాష్టాంగముగా నమస్కరించి- మీనాక్షియు తజ్జననీ జనకులును ప్రార్థించగా శివుడు ప్రసన్నుడై గంగను స్మరింపగా గంగ బహువేగంబుగా రాగా నాగంగను కడుపునిండ దాగి సుందోదరుడు తృప్తిజెందెనట- తర్వాత మీనాక్షిని శివుడు పెండ్లియాడి యామెరాజపుత్రి యైనందున యారాజ్యాన్నియుంచెను

యందేయుంచి ఆమె పరమభక్తురాలు గావున తదనుమతంబుగా మేలం
గుమ సోమసుందరనామమును చేత విరాజమానుడగుచుండెనట. మలయధ్వ
జునకు పుత్రసంతతిలేనందున మీనాక్షికి పాండ్యదేశము దఖలుపడినందున
నామె యనుమతినొంది సోమసుందరుడు రాజ్యపరిపాలనము గావించుచు
నిటీవల గొంతకాలమునకు తిరుమలనాయడనెడు పాండ్యవంశ పరంపరా
ప్రభువైన తంజావూరు మహారాజును తనకు మంత్రిగా జేసికొనెనట. స
దరు తిరుమలనాయడు బహు వైభవముగలవాడును. విష్ణుభక్తిగలవాడు
నైనప్పటికిని శ్రీమీనాక్షియందు పరమభక్తిగలిగి తన యావద్వైభవమును
మీనాక్షి కర్పించి తానును తన యిద్దరు భార్యలును, మీనాక్షిలో నేకీభ
వింపగా, కళత్రద్వయసహితంబుగా తిరుమలనాయని శిలావిగ్రహములు
కోవెలలోనే ప్రతిష్ఠించి పూజింపుచుండిరి. తిరుమలనాయని యనంతర
మందిదివరకు గవరన్మెంటువారు పాండ్యదేశమును పరిపాలింపుచు భోగ
రాగోత్సవాదులనుకూలంబుగా జరుగునట్లు నగదిచ్చుచున్నవారని వింటిమి.

మీనాక్షీధ్యాన శ్లోకము-

శ్యామాం ద్వినేత్రాం ద్విభుజాం త్రిభంగీంసవ్యాపసవ్యస్థితకుంచి
తాంఘ్రిం। నవోత్పలంచారుఘనస్తనాఢ్యామ్।హస్తావలంబాంప
రమేశ్వరీంతామ్॥ఉద్యత్సూర్యసహస్రకోటిసదృశాం కేయూరహా
రోజ్జ్వలామ్।బింబోష్ఠీంసితదంతపఙ్క్తిరుచిరాంపీతాంబరాలంకృ
తామ్॥ విష్ణుబ్రహ్మమునీంద్రసేవితపదాం తత్త్వస్వరూపాంశివాం।
మీనాక్షీంప్రణతోస్మిసంతత మహంకారుణ్య వారాంనిధిమ్॥

సోమసుందర ధ్యానశ్లోకము-

వందేశంభు మిత్యాది- దేవీమహిమ॥ ఆపదికింకరణీయం స్మరణీ
యం శరణయుగళ మంబాయాః। తత్స్మరణంకింకురుతే బ్రహ్మాదీన
పిచకింకరీకురుతే ఇత్యాది.

లోవిడి వ్రాయబడిన సప్తసాగర తీర్థములోను- కుండోదరపిశాచా శాంత్యర్థమై వేగముగా వచ్చినందున వేగవతియను పేరుగలదై కుండోదర పీతమైనందున నంతర్వాహినియై యున్న గంగానదిలో, గయలో ఫల్గునియందువలె కాలువలుగా త్రవ్వి వానిలోను, స్నానము చేయుదురు. అందువలన సప్తసాగర గంగాస్నాన ఫలము నొందెదరని క్షేత్రమాహాత్మ్యములోనున్నదని స్థలజ్ఞులిట్లు వర్ణించిరి. ప్రాతఃకాల శయనాంతమువరకు ౬ కాలము లేర్పరించి మీనాక్షి దేవికి బాల్యాది రూపములు గనంబడునట్లుగా- నలంకరింతురు. యొక్కొక్కవేళల యందట్టి రూపముతోనే కనంబడును. యీ యమ్మవారిని సేవించినవారికితర దేవతా భక్తి సంకుచితమగు నంతభక్తి యుదయించక పోదు. లేదా సర్వదేవతా సమభక్తియైన నుదయించక పోదు. వేగవతి కుత్తరతీరమందు ప్రస్తుతమందు హెడ్కలెక్టరు నివసించియున్న యద్భుతమైన మిద్దెటిల్లు తిరుమలనాయుడు పుంబులువగైరాలను పోగ్లాడించి చూచుటకు కట్టించెనట, అదియును మహాలువలెనే నాదించి ౨।౩ అంతస్తులుగా కట్టబడియున్నది- క్రింది యంతస్తులో వ్యాఘ్రాది జంతువులుంచుండెనట. పైయంతస్తు శృంగారపు- పని చెప్పనలవిగాదు- యీ తిరుమలనాయనికి నిధులేవొరకెనో- బంగారము చేయునన్న వాడుకయే నిజమో తెలియదు- లేనియెడల సుమారు ౧।౨ లక్షల రాబడిగల దేశముగలయీయన యింతలేసి పనులు కోట్లు ఖర్చుచేసి చేయించగలడా- ఆహా యెంత సమ్యాసో చూడుడు. యీ మధురలోనేమి యీ జిల్లాలోనేమి బ్రాహ్మణ స్త్రీలు, మాత్రము కొంచము మంచి ఛాయగలిగి చూడదగి యుండిరి. యితర స్త్రీలు చామనచాయగాను నల్లగాను నుందురు. ఉన్నను మురీ దోపుటకు తగినంత లేసి రంధ్రములుగల చెవులుండుటచేత నున్నరూపము సైతము చెడి వికారముగానుందురు. తిరుమలనాయుడు దేవాలయమున కెదురుగా గట్టించిన యుద్యోగమంటపము దివ్యముగానున్నది. అందునడుమ సాలగ్రా

మ శిలవంటి శిలలతో ౭ స్తంభములును- యెదురుగానట్టివి- ౪ స్తంభము లునుగల మంటపము దివ్యముగానేయున్నవి. యీ స్థలమందు ప్రికృతము వర్తకులు వస్త్రభూషణాది పదార్థములమ్ముచుండిరి. చూడదగియున్న ది- అమ్మవారికి సర్వస్వము సమర్పించిన తిరుమలనాయని యొక్క వై భవమింతయని నిరూపింపదరము గాదన్నందుకు ప్రధానహేతువైనయొక మహాలు మధురలోనేయున్నది. దానిలో జిల్లాఖచేరీలన్నియునున్నవి. అయి నను గొప్ప భవంతిలో కొద్దిపాటి కుటుంబమున్నచో నెట్లుండునో యన్ని ఖచేరీలు నందులోనట్లున్నవి- వేసెడు కజ్జయైనను ముల్లంత యినపమేకై నను లేదు. దాని యావన్మత్యము ౩।౪ తాటిచెట్లంతదిగానున్నది. ఒకొ క్క స్తంభము ౧౧ మూళ్ల తోపుచుట్టుగలదిగాన్నది. అట్టి స్తంభములు పెక్కుగలవు- ఒకొక్క నావిననాదు గొప్పభవంతికన్న గొప్పదిగాగనం బడును. నాదుకు క్రిందినదరు భాగమందుగల గజసింహాది జంతువులతల లు వగైరా పనులు ప్రతినాదులయందును ప్రత్యేక ప్రత్యేక చిత్రవిచిత్ర ములుగా ౧౦ గజముల వెడల్పు ౨౦ గజముల పొడవు గలిగియున్నవి- అ ట్టినాదిన యండాలు ౧౦।౧౨ ఉన్నవి. యీ ౧౦।౧౨ నాదులొకటే నా దుగా జేసి మీదనొక యంతస్తు కట్టబడియున్నది. అచ్చటిపనిక్రింది పని కన్న ను విచిత్రముగా నున్నది- మీదినుండి క్రింది మనుష్యులను చూడగా గువ్వ పిట్టలవలె కనంబడుదురు. అంతఃపుర స్త్రీలుండు నాదులు కొన్నిగలవు- అవియు నిట్టివే- వానిలో గొన్ని కొంచెము శిథిలముగా నుండగా వేలకొ లంది ఖర్చు చేసి యిటీవల కొట్టించి వేసిరి. నాట్యమంటపము- విలాసమం టపము- ఉద్యోగమంటపము- భోజనమంటపము- అని యీ మొదలైన పేర్ల తో ననేక మంటపములున్నవి- సదరు మహాలు ౪,౫ కోట్ల రూపాయీ లు ఖర్చు చేసి ౧౦।౧౫ సం॥ రములకు తయారు చేసిరని తోచినది- సా ధారణముగా నొక యింటికిగల నాదునిమిత్తమై యెంతో ప్రయత్నముసే

యుచుందురు- యింతలేసి నాడు లెట్లునాదినారో తెలియదు- తుదకీ మహాలు నిర్మించిన పనివాడు విశ్వకర్మయొక్క యవతారమె యనవచ్చును- తిరుమలనాయని యనంతరమందు గవర్నమెంటువారీ మహాలును స్వాధీన పరచికొనిరి- యిటీవల వెళ్లి పోయిన గవర్నరుగారు జరూరు లేదని మొదట ౧॥ లక్ష రూపాయీలు కొట్టి వైచుటకు ఖర్చుగా నిర్ణయించి- తర్వాత- వానివల్లనే మరమ్మత్తు చేయించుమని నిర్ణయించగా నిప్పుడు లక్ష మరమ్మత్తు చేసిరి- మరి ౨।౩ లక్షలకు గాని మరమ్మత్తు కాదని తోచుచున్నది. పూర్వులు నాగరికులుగారనియును- మను లెఱుంగరనియు నభిప్రాయపడువారి యభిప్రాయము నిరర్థకముగా వించుటకై తగిన మహాలుగా భగవంతుడు నిర్మించినట్లు కానంద మొందితిమి- దీనిచక్కదనము పని చమత్కారము- చూచి తీరవలెగాని వ్రాయజాలము- యిదిగాక- శ్రీ మీనాక్షీదేవి యొక్క తెప్పతిరునాళ్లకుగా గ్రామమునకు ప్రాగ్భాగమందు నాలుగుబురుజులు గలిగి విచిత్రమై పుష్పఫలవృక్షపరివేష్టితమైనయొక గొప్ప విమానాకారమంటపము మధ్యభాగమందు గలిగి గొప్పకోనేలుగ నాలుగొకటిగా జేర్చినంత చదరముగల యొక పుష్కరిణి గలదు- అమృతోపమానజలభరితమై నిర్మలమై చుట్టును- నిర్మల శిలా సోపానసహితమై ప్రకాశించుచున్నది- ప్రతిపుష్య శు ౧౪ కి తెప్పతిరునాళ్ళ యుత్సవము లోకోత్తరంబుగా జరుగునట- యీ మధురలో శ్రీమినాక్షీదేవి మందిరముతోను- తిరుమలనాయని మహాలుతోను- యీనౌకా పుష్కరిణితోను- సమానములైన మందిరము- మహాలు. పుష్కరిణియు లేదనియే నమ్మవలెను- కంచినుండి మధురకు రయల్ చార్జీ జన ౧ కి రు ౩॥ మధురనుండి రామేశ్వర యాత్రికు బండ్లమీదను మేనాలమీదను పోవలెను- లేదా నడచిపోవలెను.

మార్చి ౧౭వ తేది బు॥ మధురకు ౨౩ మైళ్లదూరములోనున్న ముత్తునందల్ సత్రములలో బస యీసత్రములు ౨ శివగంగరాజావారివి- శివ

ంగ యిక్కడికి. ౨।౩ మైళ్ల దూరములోనున్నది- మధుర దాటినది మొ
ు త్రోవ యెుకుబారముగా నున్నది. జాతులవారి సంచారము తఱచు
ు లేనందునను వారిపాటి సమర్థులు మఱియొకరు లేనందునను రోడ్డు
ాడుపడియున్నది రోడ్డు ప్రక్కలను- గంగరావి- రావి- జువ్వి- వేము- మొ
దైన చెట్లు సాంద్రముగానే యున్నవి. తాటితోపులు తరుచుగా గలవు-
క్కటచ్చట టెంకాయ తోపులు నరటి తోపులును- నీరుగలచోట వరిపంట
ు గలవు. మత్సనండల్ ౨।౩ మైళ్ల దూరములో నున్నదనగా నొక
పవు ౧।౨ క్రోసుల నిడువుగలది సముద్రపు చెలక వంటిది కలదు-
ంహోర్కిరంపు వేళకు ౨।౩ మూర్లవరకు దాని నీరు పొంగుచుండును-
గవతికి పడమరగట్టు ననుసరించి యీరోడ్డున్నది- ఇచ్చట యేటికాలువ
ల్ల పక్కాగా ఫలించును- ౧౨ సత్రములలో బ్రాహ్మణులకు నన్నమును
ోగులకు సీదాలును దొరకును- ముసాఫరులకు వంట చేసికొనుటకు త
మంచి భవంతులు గలవు- ౨।౩ బ్రాహ్మణ గృహములును చిన్న దేవళ
మున్నవి గ్రామదేవతోత్సవము లనుకూలముగనే జరుగుచున్నవి.

మార్చి ౧౭వ తేది. గు॥ ఇక్కడికి ౨౨ మైళ్ల దూరమునందున్న
మగుడి సత్రములో బసచేసితిమి ఇదియు శివగంగ రాజావారి దేవస్థ-
స్థనంబల్ సత్రమువంటి దేనై యున్నది- వేగవతి చెలమనీరు స్నాన
నాహారాదులు- ౧౨ వరమగుడి బస్తీగ్రామము మునసబు ఖచేరివున్న గా రా
న్నవి. ౧- సత్రాలు- ౧- పోస్టాఫీసు- ౨।౩ అంగళ్లునుంగలవు- అన్ని
ప్పులు దొరకును- ఇక్కడ మునసబు చెన్నపురి కాపురస్థుడు ద్రావిడ
వచ్చును- మంచి ఖాయిదాగలవాడు ప్రజలు గడగడలాడుచు- న్యాయ
ాయుడని చెప్పుదురు. ౩।౪ దేవళములు గలవు ముత్యాలమ్మ యనెడు-
మదేవతకు చెుక్కగుడి చిన్న గోపురము తగుపాటి తేరువాహనములుగలి
మున్నవి. వాసన పూజలు బహుగా జరుగుచున్నది- గ్రామములో తి

ల తండుల న్యాయముగా బెంకుటిండ్లును, మిద్దెలునుంగలవు- త్రోవనిన్నటి వలెనున్నది- వేగవతి కాలువలవల్ల అన్నిపంటలు పండుచున్నవి- తమలపాకుల పందిళ్లు- ౪౹౫ కలవు అగిసెచెట్లు రాటలవలె సాంద్రముగా దగ్గిర దగ్గిర నూటివాటి చుట్టును తాటిమట్టల దళ్లుగట్టి చెట్లమీదనే తమలపాకు తీగెలు పాకింతురు ఆకు చిన్నదే గాని కొంచెము వాసన గలది-

మార్చి ౧౯వ తేది శు॥ రామనాథపురముతో జేరియున్న లక్ష్మీపురములో నున్న రామనాథపురపు రాజావారి యొక్క యెదుట టెంకాయ గున్నలు సాంద్రముగాగల మూడు భవంతుల సత్రములో దిగినారము ఈ మూడు సత్రములు తగుపాటి యగ్రహార శ్రేణిపాటివిగా నున్నవి రెండు భవంతులు బసలకు- నొక భవంతి యన్నదానమునకు- నేర్పరచబడి యున్నవి- మంచి బటువైన దారుస్తంభములతో జేరియున్నవి రామనాథపురపు రాజాగారు మరవకులజనితులట వీరికి సేతుపతి యనెడు బిరుదు వంశక్రమముగా వచ్చుచున్నది ౫౹౬ లక్షల రాజ్యమున్నది ఇప్పటి రాజాగారు మైనరైనందున జెన్నపురిలో బ్రవేశపెట్టి చదువు చెప్పించుచున్నారట- బహు బుద్ధిమంతులట వీరి తండ్రిగారికి ముగ్గురు భార్యలు గలరు వారికి నెల ౧కి జన ౧కి రు ౨౦౦ చొప్పున తబ్జీ యిచ్చెదరట ఈ రాజ్యములో రాజ్యాధికారుల తరపున ౩౬ సత్రములు ౩౬ దేవస్థానములు గలవట రామేశ్వర సేతుదర్భశయన నవపాషాణాది స్థలములు వీరివేనట మరవజాతి యనగా శూద్రజాతి యని యిక్కడి వారందురు మన దేశపు కొండదొరల వంటి వారని యిదివరలో విని యుంటిమి ఇదే నిజమని నమ్మదగిన నిదర్శనమేమనగా మరవజాతి బందిపోటు గొట్టి యడవి గాచి యుందురు గనుక పూర్వమందు రామేశ్వరాది సేతుపర్యంత భూములరణ్యప్రాయములై జనసంచార శూన్యములై యుంచుండగా భాస్కర మహారాజ నెడు మరవజాతి నాయకుడి య్యరణ్యమంతయు ఛేదించి జంతు భయము చోరభయము

[illegible] చేసి సామాన్యపు త్రోవ యేర్పరచి యచ్చటచ్చట సత్రములు నిలిపి సేతువునకు బోవువారికి సహాయము గల్గజేయుటచే సేతుపతి యను నెపము బిరుదు కులబిరుదుగా నిప్పటి సర్వాధికారు లిచ్చిరట కాబట్టి యడవులు గావియుండెడు జాతి నైనంగన మరవ జాతి గైతలజాతివంటిదని విన్నమా బ నజగుని నష్టదగి యున్నది- యీలక్ష్మీపురపు సత్రమున కెదురుగా శిల్పారి గుడియున్నది ఈ సత్రము నివాసయోగ్యమై రమ్యమైనచల్లగా నున్నది యిక్క-డినుండి దర్భశయనమునకు నవపాషాణములకును బోదగిన రెండురోడ్లున్నవి చిన్న చెరువున్నది సత్రమునకు వెనుక పెరటిలోనే జాకట్టుపుపుష్కరిణి యున్నది రామనాథపురముతో లక్ష్మీపురము చేరియున్నందున విశాల దీర్ఘముగా మంచి యిండ్లు గలిగి తనుపాటి రమ్యముగా నున్నది రామనాథపురము రాజధానిలో గజతురగాదులు గలవు మంచి మేడలు నగరులో గలవు టెంకాయ తోపులు అరటి తోటలు పూల బగీచాలు చాలగా కలవు ...శేషములున్నవి ఇది కలెక్టరు కాఫీసు స్థలమై యున్నది-

మార్చి ౨౦వ తేది శ॥ ౭ఘ మైళ్ల దూరములోనున్న ఉచ్చపల్లి సత్రము ... మిగినారము యీ సత్రమును వారిదేనట ఒక బంగళాయును ౨౹౩ దుకాణములు నున్నవి సామగ్రి కూరలు వగైరాలు దొరకును త్రోవ యిసుక గలది బాటకిరుప్రక్క-లను చెట్లు గలవు పూర్వ మిచ్చట నున్నతమైన చింత చెట్లున్నందున ఆరణ్యములో ఉచ్చపల్లియని యీగ్రామమునకు పేరువచ్చినది యీగాండ్లు వైపులయుండనన్న చింతచెట్లనాశ్రయించి అంబాళపు పురుగులున్నవి కండతీగల రామువంటి శాల్యం కగుచును గనుక మనుష్యులు పశువులు నూరేండుగా తొలగిపోవుటనరుదు బావులనీరు స్నాన పానములకు పనిరాం చును చెరువు గలదుగాని స్నాన పానార్హంబుగా నుండదు యీక కష్టముబు జేయుక తాటి తోటలు విస్తారముగా నున్నవి అక్క-డక్క-డ శ్రీ తాళములు గలవు-

సాం[illegible] ౯ తేది ఉ॥ పాంబంపలో బసచేసినారము. ఉప్పుపల్లి దాటిన కొంత దూరంబు పోయిన వెనుక రామనాథపురపు రాజావారి తా॥ అరమైళ్ల నిడువు రెండు మైళ్ల వెడల్పు గలిగి సముద్రసన్నిధి జెందిన టెంకాయ తోపు బహు రమ్యంబుగా నున్నది. నారింజ మొదలైన ఫలవృక్షంబులు నరికెళ్ళుం గూడా నచ్చట నున్న దానిలోనే యున్నవి, టెంకాయలు మిక్కిలి గొప్పవిగా నుండును. ౨౦౦ సంది మాలీలు గలరు, వానికి కూలి[illegible] రూ॥ జీతములు, ఖర్చులు పోగా సాలు ౧కి సాలు[illegible] ౨౦౦౦ రూ॥ రాబడి వచ్చునట, ఆతోటవారసుండి బంగ్లబాట గలిగి యున్నది, సేతు[illegible] సం॥ ఖర్చులు బ ౧ ఆ॥ నాటి రాత్రి యమా[illegible]ంబుగా నే పోయినందున వెన్నెలలో తోటయొక్క శోభితంబుగా గనబడినది. యీతోట దాటిన మీద ౪౺ మైళ్ళ[illegible] దొడ్డిల మంటపంబులో రాత్రి [illegible] గడిపి ప్రాతఃకాలమందు పయనలు కదిల్చికొని ౮ ఘంటలకైని పామునను చేరినారము. ఇచ్చట కొంతకాలంబు జయలుగాను కొంతకాలము మాను ష్ఠీగాను చేయబడి యిటీవల సత్రంబుగా నిర్మించబడిన యొక స్థలంలో దిగినారము. ఇది భైరవ క్షేత్రము ఇచ్చట కపిలతీర్థమని యొక సరస్సున్నది. దీనికీశాన భాగమందొక భైరవాలయమున్నది. రామేశ్వర యాత్రకు బోవువారు భైరవక్షేత్రములో సముద్రస్నానము చేసి కపిలతీర్థములో బ్రాంచి భైరవదర్శనము చేసి పోవుట సదాచారంబని యెరిగి[illegible] వారన్నందున నట్లనే జరిగించితిమి. రామేశ్వరక్షేత్రమున కిదేయారంభ స్థలము, సముద్రమిచ్చటనుండే యున్నది. శ్రీ వేంకటగిరివారి సత్రము సం[illegible], గ్రామము బహుచిన్నది, [illegible]లన్నియు గలవు. [illegible] యున్నవి. యిక్కడినుండి రామేశ్వరపు సముద్రము వరకు గొప్ప కాలువ త్రవ్వించి దీనిగుండా స్టీమరులు, సీమకు బోవుచున్నవట. [illegible] స్నానంబు జరుగుచున్నది. [illegible] (౮౦[illegible]) [illegible]

సీమకు చుట్టుగా బోవుటమాని యీ కాలువలోనుండి పోయినచో- నొక నాటి త్రోవ కలసి వచ్చునట. ఈపామలనే పాంబందనియు నందురు. ఇ క్కడి సముద్రముతో హిందూదేశముసరి. పాంబంపు మొదలు సింహ్వా ళద్వీపము వరకునున్న మధ్య ఖండము నెందులో జేర్చినదియు దెలియ బడలేదు. ముత్తనందల్ మొదలు రామేశ్వరమువరకు లబ్బిజాతియని యొ కతురకజాతి గలదు. అది క్రిష్టియనులలో జేరియున్నది.. అన్నిపనులు నా లబ్బిజాతి తురకలే సేయుదురు. ఒక దినుసుగానున్న యముకలు తెల్ల ని పసపు కొమ్ములవలె నుండగా- కొందలు సీతమ్మవారి పసపు కొంములని భ్రమించి సంగ్రహించి తెచ్చి పూజింతురట- శోధించగా నవి యముక లగుటకు సందేహములేదు- సగయెముకగాను- సగము పసపు కొంము చందముగాను కనంబడినవి, ఇచ్చట పగలు ౧ ఘంటలకు పైని తెల్లవారు వఱకు గాలియు తరంగాలియు మెండుగా నుండుగావున ఉదయాది ౩ ఘంటలలోపలనే వచ్చి పోవువారు పడవలెక్కవలెను. ఈ యెత్తిలిమంట పము చేపున నొక సత్రము నొక బంగళాయు నున్నవి- పూటకూళ్లు పె ట్టువారును గలరు. ఒక దిగుడుబావి యున్నది. సముద్రతీరమందు ౩౬ శి లాస్తంభముల నడుమనున్న ౧ స్తంభములలో మూరెడెత్తుగల యొకతి న్నియగల యొక మంటపమున్నది. పడవ లెక్కువారికిది మజిలీ స్థలము. పామలనుండి రెండవ పూటనే బయలుదేరి రాత్రి ౬ ఘంటలలో శ్రీ రామేశ్వర మహాక్షేత్రములో శ్రీ వేంకటగిరి సర్వజ్ఞ కుమారయాచేం ద్రులవారు కట్టించిన మఠములో బ్రవేశించినారము. వారి సత్రమునుం గలదు- మఠము బహు సుందరముగానున్నది. కాశీతంబురురాయనివంటి యొక సన్యాసి యీ మఠములో నుండెను- కృష్ణపూజ జరుగుచున్నది- యీ బావాజీగారికి ౫౫ సం॥ యీడుగలదు, విరాగి గనుక మంచి నడ వడిగలదు. ఈ మఠమీయన గురుపరంపర లోనివారికి దఖలుపరచినట్లు శా

సన పట్టాలున్నవి సత్రములలో రోజు ౧కి జన ౧-౨। ౧౪కి షడ్రసోపేతము
గ నన్నము పెట్టుచురు వేంకటగిరివారి తరఫు గుమాస్తా ధర్మకర్తగా నిచ్చ
ట నుండెను- ఈ రాత్రివేగినపైని బ్రహ్మశ్రీ కోదూరు రామశాస్త్రులవా
రు యోగ్యులని విని ఈయనగుండా తీర్థకృత్యములు జరిగించితిమి- తీర్థ
కృత్య క్రమమెట్లన్నను- యిక్కడికిముక్కాలు మైలు దూరములో పడమర
గా- త్రోవలోనేయున్న లక్ష్మణతీర్థములో వపనస్నానములు గావించి
లక్ష్మణేశ్వరస్వామిని సేవించి- శ్రీ రామలింగస్వామివారి దేవళములోని
కి వచ్చి- సర్వతీర్థములో స్నానముచేసి- తత్తీర మంటపమందామశ్రాద్ధ
మో- హిరణ్య శ్రాద్ధమో- బ్రాహ్మణ గృహములలో సన్నశ్రాద్ధమో.
వర్ణోచితంబుగా జరిగించి- యీలోగా నవకాశమైనప్పుడు శ్రీకాశీగం
గ తెచ్చినవారు కుప్పె ౧కి రు౧॥౽ చిన్నదిగాని పెద్దదిగానినైన గిండికి
రు ౧యులు అష్టోత్తర శతపూజకు రు౦।౦ సహస్రనామ పూజకు రు౧।
గర్భాలయద్వార సమీపంబునకు బోయిదర్శించుటకు రు ౧-౦ — టెం
కాయి సమర్పించుటకు రు౦-౦—చొ॥ చెల్లించి టిక్కట్లు పుచ్చుకొనిస్వా
మికి యథాశక్తిగా గంగాభిషేకాదికము చేయించి సేవించి తీర్థప్రసా
దములు స్వీకరించుట యాచారమై యున్నది ఆ గుడి ప్రాకారములలో
మూడు ప్రాకారము లించుమించుగా మధురలోని ప్రాకారములవలె
నున్నవి- నడుమనడుమ శృంగాటకముగా నాలుగు త్రోవలు గలసినచోట
బహురమ్యముగా నున్నది- యీ ప్రాకారములలో నంతర్భవించి గంగా
తీర్థ- యమునాతీర్థ- గాయత్రీ- సావిత్రీ- సరస్వతీ తీర్థ- బ్రహ్మహ
త్యామోచనతీర్థ- సూర్యచంద్రతీర్థ- గజ-గవయ- గవాక్ష- గంధమాద
న- తీర్థ- నీలతీర్థ- సాధ్యామృతతీర్థ- సర్వతీర్థాది చతుర్వింశతితీర్థ
ములు నూతులలోనున్నవి- యిందులో సాధ్యామృత తీర్థము మంచి రుచి
గలది సర్వతీర్థ జలము దేశములకు గంగనువలెనే తెచ్చి పూజించి సం

తర్పణ సేయునప్పుడు పెద్దల కభిషేకించి- శేషించినది బ్రాహ్మణులకు హస్తోదకముగా నిచ్చుట సంప్రదాయము గనుక సంగ్రహించి తెచ్చెదరు- రామలింగస్వామి- సీతాకృతసికతాలింగము- పానువట్టము మీద సుమారు మూడు జేనల పొడవుగా మూరెడు తోపుచుట్టు గలిగి యున్నది- యిసుకలో జేసిన లింగము గనుక యదియొక మాదిరిగా నుండెను- లంకనుండి పుష్పకారూఢులై శ్రీరాములవారు వచ్చుచుండగా బ్రహ్మహత్య పుష్పకము కదలకుండునట్లు నిరోధించినందున రాములవారిదేమని వసిష్ఠులవారి లోననగా- రావణవధవలన వచ్చిన బ్రహ్మహత్య నిరోధించినది—గనుక తచ్ఛాంతి నిమిత్తమై బాల్యములో శ్రీపార్వతి పూజించిన శివలింగము హిమత్పర్వతమునందున్నది। దానిందెచ్చి యిచ్చట ప్రతిష్ఠించినచో నప్పటిప్రతిబంధకము శాంతించునని విన్నవింపగా- రాములవారు మతంబెఱింగి జాంబవంతుండు మెచ్చినంగని హనుమంతుండుప్పొంగి చప్పున బైకెగసి ముహూర్తవేళ కాశివలింగంబును దేబోయెనట- యింతలో రాములవారు తందరపడి సీతాదేవి చేసిన యీసైకత లింగంబునకు ప్రాణప్రతిష్ఠగావించు వఱకు హనుమంతుండు లింగమును దెచ్చి రాములవారు ప్రతిష్ఠించిన లింగమునుచూచి కోపించి యలిగియుండగా రాములవారు హనుమంతుని లాలనచేసి విలాసార్థమై యీసికతాలింగము నుంచినారము దీని దొలగించితివేని నీ లింగమునే ప్రతిష్ఠింతుమనగా సంతసించి హనుమంతుండా సికతాలింగమును గదల్పలేక మూర్ఛితుండై లజ్జించియుండగా- రాములవారు సేదదీర్చి నీలింగమును దీని సమీపమందే ప్రతిష్ఠించెదము- దానిని సేవింపక నాలింగంబును సేవించిన వారికి ఫలము గలుగదని వరంబిచ్చి యట్లనే ప్రతిష్ఠింపించిరి గావున యాత్రాపరులు నేటికినదేరీతిగాబహూగ్రాకారుడై ప్రథమ ప్రాకారములోనున్న హనుమంతుని సేవించి తత్పార్శ్వస్థిత తదీయలింగదర్శనంబు జేసి పిమ్మట శ్రీరామేశ్వర లింగదర్శన

ము సేయుచుందురు- శ్రీ రామలింగస్వామివారి సన్నిధిలోనున్న సీతానిర్మిత సైకతనందిని బోలిన యున్నతమైన నందిని జగత్తులో నెవ్వరు నెచ్చటనైన జూడలేదనియే నమ్మవలెను. నూతన గంగాభిషేకములేని దిన మొకటియునుండదు- మధురలో సోమసుందరస్వామి మందిరప్రాకారములో సగముకల్పి శ్రీమీనాక్షి మందిరప్రాకారము లెంతనిడువు వెడల్పు గలిగి యుండునో యంతచదరము గలిగి యీ రామలింగస్వామివారి ప్రాకారములున్నవి॥ యించుమించుగా దానిపాటి పనిచమత్కారంబును రంగులును గలవు॥ దానిలో ౬౬ లీలలుగల మూర్తులున్నవి॥ దీనిలో ౧౨ శృంగాటకములున్నవి॥ ఇదిగాక॥ ఇందులో- తీర్థము లెక్కువగానున్నవి గనుక మొత్తముమీద మధురామందిరంబును- రామలింగస్వామి మందిరంబును తుల్యములనవచ్చును॥ ఈరీతినున్న స్వామిని- పర్వతవర్ధనియను నమ్మవారిని- శ్రీ కాశీవిశ్వేశ్వరాన్నపూర్ణాది పరివారదేవతులను సేవించి ధన్యులమైతిమి॥ ఆదిని శ్రీశంకరభగవత్పాదాచార్యులవారు పునహానుండి చిత్పావనుల నెడు మహారాష్ట్రబ్రాహ్మణులను పూజకులుగా నిర్ణయించిరి గనుక నేటికిని పునహావారే ౮|౪ దేసి ఇండ్లవారు వంతుల వరబడిని వచ్చి కొంతకాలము నివసించి శ్రీరామేశ్వరలింగము నారాధింపుచుందురు। ఆదినివచ్చిన యామహారాష్ట్ర బ్రాహ్మణులకును రామేశ్వరక్షేత్రము నందున్న శూద్రస్త్రీలకును బుట్టిన యొకజాతిమనుష్యులు పండాలమని పేరు బెట్టుకుని బ్రాహ్మణేతరులకు యాత్రలు చేయింపుచుందురు ఇక్కడివారికి సాధారణముగా ౫|౬ భాషలు ధారాళముగా దెలియబడియున్నవి ఊరు సుందరముగా నుండలేదుగాని విశాలముగానున్నది- యిండ్లచేర్పున తెంకాయచెట్లు గలిగి శోభాకరముగానేయున్నది- శంఖములు- తరుచుగా దొరకును- దక్షిణావర్త శంఖము లరుదుగా నూర్లకొలది వెలగలవిగానున్నవట। యీయూరునకు మార్పుగా గ్రామమునందొక దేవళమున్న

ది- దానినగ్నితీర్థమందురు- త్వరలో నిన్నితీర్థములలో స్నానముచేసి- తీర్థశ్రాద్ధమొనరించి శ్రీరామలింగస్వామివారికి గంగాభిషేకము జేయించి తరువాత- సేతుసమీపమునకేగితిమి- యిసుకలోనే త్రోవగా నున్నది- నడుమ నొక్కొక్కచోట పర్వతాకారముగా నిసుక దిన్నెలున్నవి॥ మార్గమధ్యమందు గోవిందరావు సత్రమొకటియు- శ్రీవెంకటగిరివారి సత్రమొకటియు జేరియున్నవి- సేతువు మైలుదూరమున్నదనగా బ్రహ్మశ్రీ కోదూరు రామశాస్త్రులవారి ధర్మసత్రము- నాటుకోటి సత్రసమీపమందున్నది- సేతుసమీపమందొక పందిరియున్నది- అక్కడ సంకల్పధనుః పూజాప్రార్థనా పూర్వకంబుగా సేతుస్నానముజేసి కొందఱు హిరణ్యశ్రాద్ధము- కొందఱామ శ్రాద్ధము జరిగించి తిల తర్పణముజేసి దానధర్మములొనరించి క్రమ్మరివచ్చి పైని వ్రాసిన సత్రములలో మాధ్యాహ్నిక కృత్యముల నిర్వర్తించి గోవిందరావు సత్రమునకో- రామేశ్వర క్షేత్రమునకో వచ్చుచుందురు- తూర్పు సముద్రమునకు- మహోదధియనియు- దక్షిణ సముద్రమునకు రత్నాకరమనియు సంజ్ఞ గలదు- ఆ రెండుంగలసినచోట జేసిన స్నానమే సేతుస్నానమందురు- అన్యోన్యాభిముఖముగా రెండు సముద్రముల యొక్క తరంగములు వ్యాపించుట చూడ వేడుకగా నుంచున్నది- తూర్పు సముద్రము నందలలు తక్కువగానున్నవి- నెమ్మదిగా స్నానము సేయవచ్చును- కొందఱు- ప్రతిదినము రామేశ్వరమునుండి వచ్చి సేతుస్నానముజేసి- వెంటనేబయలుదేరి- మరల- రామేశ్వరమునకువచ్చి సేతుమాధవస్వామి సన్నిధిలో స్నానఫలమర్పించి- యీచొ॥ ౧ మొదలు ౩౬ వఱకు యథాశక్తిగా స్నానములు దినమున కొక్కటిచొ॥ జరిగించుచుందురు. మఱిగొందఱు తీరమందే ప్రతిస్నానమునకు ప్రత్యేక సంకల్పము జెప్పియొకదినమే ౩౬ స్నానములు సేయుదురు- సుమారు యామమగును. ప్రతివారును తమతమ కుటుంబస్థులను- మిత్రులనుపకర్తల నుద్దేశించి స్నానము

చేయుదురు — కాబట్టి మేమొక్కదినమందే స్నానములన్నియుం జేసి పి
తృకార్యములొనర్చి తత్తీర్థాల పురోహితులైన కోడూరు రామశాస్త్రి
వారి సత్రములో వంట చేయించి భుజించి రాత్రికి రామేశ్వర క్షేత్రంబు
నకు చేరితిమి, రామేశ్వరపు స్థానికులు రు ౧॥ ౦ కు విక్రయింతురు - చిన్నపం
ములు అయినా మొత్తము రెండణాల వెలుప దొరకును- గారెబెస్తలప్పములు,
బ్రహ్మాయజ్ఞకుండ పిమ్మటి యిరంగుళపు దళసరి యచ్చులుగా ప్రసాదమును
యుభయువాస్తుగంధముతో బురోహితులిచ్చెదరు- శుభతిథౌ- ఉభయసాగ
రయోర్మధ్యే గంధమాదన పర్వతే- భాస్కర క్షేత్రే- శ్రీకాశీవిశ్వేశ్వర
సేతుమాధవ కాలభైరవ సీతాలక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్సమేత శ్రీ
రామచంద్ర స్వామి సన్నిధౌ పర్వతవర్ధని సమేత శ్రీరామనాథస్వామి
సన్నిధౌ సర్వతీర్థ స్నానమహం కరిష్యే యని- రామేశ్వరక్షేత్ర సంకల్ప
ము- రామేశ్వర క్షేత్రంబునకు వాయువ్యోత్తర భాగమందు - సింగరాయ
కొండపాటి ప్రాంతమునగల సికతామయగంధమాదన పర్వత శిఖరమందు - శ్రీ
హనుమత్పాద చిహ్నంబులున్నవి- పూర్వమందతడిచ్చట నిలిచియే కదా-
సముద్రోల్లంఘనము మొనచేసెనని శ్రీమద్రామాయణమందు చెప్పబడియు
న్నది — కాబట్టి పామలకపలమున్న సత్తరామేశ్వరాది స్థలములు దర్శించి
మార్గంబున కనకనూరంబుగా నుత్తరమందున్న యీగంధమాదనపర్వ
ధరాధరము నెక్కి- శ్రీహనుమత్పాద చిహ్నములను నమస్కరించి వచ్చు
టయుంగలదు, గావున మేమున్న సేవించితిమి. సేతువులో మహాపాపం
బులుండుట సదాచారమైనను మేము చూడవలసిన పోట్లు పెక్కు గలవు
గాన.—

మార్చి ౨౦వ తేది బు రెండవప్రాట రామేశ్వరమునుండి బయ
లుదేరి పాముస్ తీవున పడవలెక్కి రాత్రి ౭ గంటలకు మండపము చేరి కొంత
సేపు విశ్రమించి ౨౧వ తేది సు॥ ౧౦ గంటలకు మండపపు సత్రములో బసచేసినారము.

ఆ రాత్రి బయలుదేరి ౨౬వ తేది శు॥ నాడుదయంబునకు దర్భశయనము చేరి రామనాథపురపు రాజావారి సత్రములో బసచేసి- చక్రతీర్థ- రామతీర్థములయందు స్నానంబుజేసి- నిస్తరంగఘోషమై 3 మైళ్లదూరమందున్న రత్నాకరమందు స్నానదానాదికంబులొనరించి- వెంటనేవచ్చి దేవళంబులో వేంచేసియున్న క్షేత్రపాలకుడైన శ్రీజగన్నాథస్వామిని- లక్ష్మిని దర్భశాయియై నాభికమలమందు బ్రహ్మగల శ్రీరామమూర్తిని హనుమల్లక్ష్మణ సహిత శ్రీరామోత్సవ విగ్రహములను- సేవించికొని బసకు వచ్చి భుజించి- శంఖాదిపదార్థములనుకొని సంగ్రహించి- ౨ ఘంటలకు బయలుదేరి- రాత్రికి రామనాథపురపు దరినున్న లక్ష్మీపురపు సత్రములో బస చేసినారము.

౨౬వ తేది రాత్రి బయిలుదేరి- ౨౭వ తేది శ॥ నాటి ప్రాతఃకాలమందు నవపాషాణంబుల దీరి నున్నయొక గ్రామంబులోనున్న రామనాథపురపు రాజావారి సత్రంబులోదిగి- అక్కడి కరమైలుకులోగానున్న సముద్రతీరమందలి. మంటపంబుజేరి చక్రతీర్థస్నాన పూర్వకంబుగా- సంకల్పంబుజెప్పి- సేతువునొద్దవలెనే- ధనుఃపూజచేసి ప్రార్థించి సాధారణపు చర్వువలె నిస్తరంగమై క్రమనిమ్నమైన సముద్రములో మునుపటివలె స్నానము చేసుకుని సముద్రములో మూరెడు నీరున్నచోట శ్రీరాములవారు సేతుబంధనారంభమందిసుకతో స్థాపించి పూజించిన నవగ్రహసంజ్ఞగల నవపాషాణములను పూజించి గోధూమాది నవధాన్యములు గ్రహపీడాద్యనర్థపరిహారార్థమై నవగ్రహప్రీతిగా యథాశక్తి దక్షిణలతో దానములుచేసి ప్రదక్షిణ పూర్వకంబుగా నమస్కరించి తర్వాతహిరణ్యశ్రాద్ధాదికములు జరిగించి యచ్చటనేయున్న గణపతి హనుమంతులను దర్శించి యచ్చటికి పడమరగా సమీపమందున్న శ్రీజగన్నాథస్వామిని లక్ష్మణ హనుమత్సహితులైన శ్రీరాములవారిని సేవించుట విధియై

యున్నది- ఇటీవల కొంతకాలంబు క్రిందట- నొకచోట త్రవ్వుచుండగా- బంచలోహ మయమైన శ్రీ సీతావిగ్రహము దొరకినందున- దానినీజగన్నాథాలయములో శ్రీ రాములవారి పార్శ్వమందు- నూతనంబుగా బ్రతిష్ఠించిరని విన్నారము. తిలకేశ్వరుడని యొక శివలింగమున్న గుడి- సత్రంబునకెదురుగా నున్నది- అదియు సేవింతురు—గనుక మేమునట్లనే యీ యాత్ర జరిగించి భోజనానంతరమే బయలుదేరి రామనాథపురపు దరినున్న- లక్ష్మణపురపు సత్రంబున కారాత్రికే చేరి వెంటనే బయలుదేరి దినక్రమంబుగా- పరమగుడి, ఉచ్చపుల్లి, ముత్తనందల్ వీనిమీదుగా మార్చి ౩౦వ తేది మం॥ ఉదయంబునకు మదుల మధురలో బ్రవేశించినారము నవపాషాణంబులు దర్భశయనంబు, మొత్తైలమంటపంబు, యీ ౩ స్థలములలోపల నాటామాడ వలయునుగాగల ప్రదేశమును, ఫుల్లారణ్యమందురు. ఇచ్చటి సంకల్పంబులో ఫుల్లారణ్యేయనియుం జెప్పుదురు.

ఏప్రేల్ ౧వ తేదిరయల్ మీదుగా తామ్రపర్ణీ తీరమందున్న తిర్ణవెల్లి (తిరునల్వేలిలో) లోకల్ ఫండు యిలాకా సత్రపుమాడీలో ప్రవేశించినారము, యిది రయలాఫీసు దరినున్నది—గనుక అన్నిపదార్థములుగల మంచియంగళ్లున్నవి, యిక్కడికి దక్షిణభాగమందు, సమీపంబులో, తామ్రపర్ణీమహానది, ప్రాగ్వాహినిగానున్నది. ఆనదిలో, ౮।౫ మంటపములు,౫।౬ చప్టాలున్నవి. పూర్వకాలమందొక దూరదేశ భక్తుడు తన తలిదండ్రుల యస్థికలు, కాశీగంగలో వైచుటకుగా బయలుదేరి, దేహాశక్తతయు, ద్రవ్యాశక్తతయు గలిగి, పోజాలక చాలకించపడుచుండగా గంగ ప్రసన్నురాలై, ఓభక్తుడా నీవీతామ్రపర్ణీనదీతీరమందే నిల్వుము నేను వచ్చి, నీతెచ్చిన యస్థికలను స్వీకరింతునని స్వప్నమందు చెప్పగా, వాడట్లనే నిల్చి, నిరీక్షింపుచుండగా గంగ తామ్రపర్ణి లో మిళితమునుగావచ్చి, యీభక్తుడున్నచోట,ప్రవాహామధ్యమునుండి కంకణ ముద్రికాలంకృ

త్తమైన తనచేతితో వాడు తెచ్చిన, యస్థికలను స్వకీయముగాపిల్చి స్వీకరించి, నేటనుండియు నెవ్వరస్థికలనీ తామ్రపర్ణీలో వైతురో, వారిపితృదేవతలును, వారును, శాశ్వతపదవి నొందుదురనియు, నేనిందు సన్నిహితురాలనైయుందుననియు గంగ, యానతిచ్చెనట. కావుననే, నేటివరకును వేలేరునస్థికలవైచుచు-హిరణ్యాది శ్రాద్ధంబులను జేయుచుంట, సదాచారనైయున్నదనియు, స్థలపురాణములో నున్నున్నదనియు, నకలాడిపెద్దలనిరి, ఈని యుత్తరతీరమునందా నందివల్లీదేవీసహిత కైలాస నాథేశ్వర మందిర మొక గోపురముతో, నొక ప్రాకారములో సాధారణముగానున్నది. యిది బహుపురాతనమని చెప్పుదురు, గొప్ప తేరొకటియున్నది, తగుమాత్రపు వాహనములున్నవి- అప్పుడప్పుడుత్సవములు జరుగుచుండును, పటికదక్షిణ, నైఋతిగా, పాలెంకోటయని, యొక జిల్లా స్థలమున్నది-ఖచేరీలన్నియుంగలవు, పట్టణమొకతరబడిగా, గొప్పదిగానున్నది, అన్నియంగళ్లు గలవు, ప్రతిముల్లు, ప్రతిమిద్దె, ప్రతిమహాడీ, సమీపశ్రేణిగానున్నయప్పటికి నొకదానినొకటియంటియుండక ప్రత్యేకావరణములు గలిగి వీధులలో టెంకాయవగైరా చెట్లలోనున్నందున, సుందరముగానే కనబడుచున్నది, స్త్రీపురుషులు, మధురలోవలె నుందురు, గాని స్త్రీలకు మధురలోవలెవికారపు చెవిసట్టురంధ్రములు లేక యథోచితముగానున్నందునను, తగుమాత్రపు భూషణములున్నందునను, యించుకంత చూడదగియుందురు. కంచి మొదలుకొని యిది వఱకు చూచిన యావద్దేశములలోను స్త్రీలుగాని పురుషులుగాని, ఆబాలగోపాలముగా, స్నానము, భస్మధారణము, దైవభక్తి, తాంబూలము, లేనివారు లేనే లేరు, తఱచుగా స్త్రీలును, విరళంబుగా పురుషులును- రంగుబట్టలు కట్టుదురు, ఈప్రాంతములయందరటితోటలు, టెంకాయతోటలు, వగైరాలు బహుసాంద్రముగానున్నందు, టెంకాయలు, అరటిపండ్లు, అరటికాయలు, కొన్నికొన్నికూరలు, వలసినన్నియు

రలు, పలసీనన్ని యథోచితమైనవెలకు దొఱుకును, ప్రతిగొప్పస్థలములోను-
పాటుపాటు తెలుసువచ్చిన బ్రాహ్మణులు- వర్తకులును- గలరు- యిక్కడితో
దచ్చిణపు రయలుసరి-ఇక్కడినుండి- రోడ్డు మీదుగా- బండ్లు చేసుకొనిగాని,
నడచిగాని- యనంతశయనమైదుదినములకు- జేరుదురు- కొండత్రోవ- ఇ
ప్పుడు యెండలు మెండుగానున్నందున- త్రోవలో- బావులలో నైతము- నీ
రు దొఱకక మిగుల శ్రమమగుననియు ప్రకృతమందు రక్తభేదులు నొకటి
ప్రాత పుట్టుననియు- బహుజనులు చెప్పినందున తిరువనందపురముకు బ
యలుదేరలేను. అనంతశయనమునుండి సముద్రపు దోసిగుండా ౨౧ దిన
ములుపోగా అచ్చట ఖరాసురప్రతిష్ఠితములైన ౩ లింగములుగల ౩ దివ్య
స్థలములు. గొప్పమహిమ నేటికిని కనపరచుచున్నవని యిక్కడివారు చె
ప్పినారు. రెండు చేతులతోను రెండు లింగములు నోటితో నొక లింగము
నొకముహూర్తమందు ఖరాసురుడు ప్రతిష్ఠించెనట అందులో కుడిచే
తో ప్రతిష్ఠించినస్థలము వైక్కము- యెడమచేతితో ప్రతిష్ఠించిన స్థలము
యత్తుమానూరు-నోటితో ప్రతిష్ఠించిన స్థలము. కడిత్తురి- అని చెప్పుదురు. వాటి
మహిమలు ముందుచూచినపైని వ్రాయుచున్నాము. ఈ తిరునెల్వెల్లిస్టే
షను దగ్గరనున్న యూరికుత్తరముగా- సుమారు ౨ మయిళ్లదూరములో తి
రునల్వేలియని యొక- పాలెంకోటవంటి- బస్తీ పట్టణము గలదు. రమ్యము
గా నేయున్నది- (స్త్రీ) పురుషులు మధురలోకన్న కొంత సొగసుగా- నుం
దురు. ఇక్కడ నల్లేపారె- తిరునల్వేలీశ్వర్ శ్రీవేణువనేశ్వరుడు అని మూ
డు పేళ్లుగలస్వయంవ్యక్త శివునిస్థలము- ౮ గోపురములు- ౨౧ ప్రాకారము
లు- పెక్కుమంటపములు గలిగి- బహు విశదముగానున్నది- ఆ చెంతనే-
శ్రీకాంతిమతీదేవియొక్క- మందిరము- సుందరముగానున్నది- ఈ రెండు
ను- మధురమందిరములవలె కలసియున్నవి- అష్టనాతిగుంటక [illegible] ప్రా
కారంబులున్నవి- అందు ౧ ప్రాకారములో పుష్పవనములోనున్న [illegible]

తోత్సవమంటము విశాలరమణీయము. ఈ వనమందే ౩।౫।౭।౯. దళములుగల బిల్వవృక్షములున్నవి- ఆ దళములు చిన్నవిగాను- సుందముగాను కనబడినవి. అమ్మవారిగుడి ౨వ ప్రాకారములో స్వర్ణతీర్థమని చిత్రతీర్థమని౨ సరస్సులు- బహు నిర్మలముగానున్నవి- వీనిలో స్నానముజేసి తత్సమీప శత స్తంభమంటపమందున్న గణపతిని-కాంతిమతిని-కుమారస్వామిని-తత్పరివార దేవతలను- సేవించి తర్వాత స్వామివారిని సపరివారముగా సేవించుట యిక్కడి యాచారమట- మధురలోనిట్టి యాచారము గలదు. మేము శుక్రవారమునాడు సాయంకాలమందు దర్శనమునకు వెడలినప్పుడు బెక్కుగా గ్లోబులు- దీపములు- వెలిగించినందున- బహు మనోహరముగానున్నది. అమ్మవారి మూర్తియు నలంకారములును- రమ్యముగానేయున్నవి. అమ్మవారు మీనాక్షికన్న నించుకంత యున్నతంబుగా ఠాచఠీవిగా- ప్రౌఢముగా- నిలువంబడియున్నారు- తర్వాత స్వామి మందిరంబునకు వచ్చి యట్లనే యలంకరింపబడిన సన్నిధినిగాంచి సంతసించి- స్వామిని సేవించి ప్రదక్షిణ మొనర్చి వచ్చినారము- ముఖమంటపములో మణిమంటపమని యొకమంటపమున్నది- దానికి౧౨ స్తంభములున్నవి- అందులో ౧ంటికొక స్తంభములోయేకండిగా ౧౦।౧౨ జేసి చిన్న స్తంభములు మలచియున్నారు-తక్కిన రెండుమూలల స్తంభములయొక్క యేకండీ శిలలో ౬౪ గేసిపోకబోదెలవంటి చిన్న స్తంభములు వెదురుపొదవలెనే యున్నవి- ఈపనియింతగానే యున్నది- ఆ చిన్న స్తంభములు గోటితో మీటితే ౨౪ స్వరములు అనగా చతుర్వింశతి శ్రుతులు పలుకును. ఏకశిలయందు మలచినట్లు చెప్పుదురు గాని శిలకు ధ్వని యెచ్చటనైనను గానముగాన. లోహస్తంభములు మట్టుదిమ్మలో నాటినిలువబెట్టినట్టు నాదమునుబట్టియు- నాకారమును బట్టియు నూహింపదగియున్నది. గవర్నమెంటువారు రు౧౮౦౦౦ దేశపు శ్రోత్రియపు దస్తు రు౫౦౦౦ జుమలా రు౨౩౦౦౦ భక్ష్యంపల్లి సుమారు

రు౨౦౦౦ కలిపి రు౨౫౦౦౦ సాలుగకి రాబడి గలదట, యింతయు వినియోగపడునట, లక్షువలకు గుడిలో నిలవగా నున్నదట, ఆణి నెలలో (మిథున మాసములో) స్వామివారికిని- తులామాసములో అమ్మవారికిని- బ్రహ్మోత్సవములు- దివ్యంబుగా జరుగునట- స్వామిగుడికి పడమరగా పూర్వమందు స్వామియావిర్భవించిన చోటికి బహు సన్నిహితమైన వెదురుపొద యున్నతావున్నది. ఇప్పుడు పొద లేదుగాని వర్షాకాలములో మొలకలెత్తుచుండునట- యీ స్వామిమహిమ పాండ్య ప్రభుకాలములో నొకగొల్లవాడు రాజునకు రోజును పాలు తెచ్చి యిచ్చుచున్న కాలములలో నొక వెదురుపొద యెదుటకి వచ్చువరకు కాలికి దక్కా-తగిలి పాలొలికి పోవుచుండుట మూడుదినములు చూచి నాల్గవనాడు పదిలంబుగా వచ్చిన నల్లనే పాలొలికి పోవుటయే- గాక కాలి బొటవ్రేలికి దెబ్బతగిలి రక్తమువచ్చినందున శతెంచి వాడా తావున నేమున్నదోయని త్రవ్వుచుండగా రక్తమూరుచు లింగాకారముగా స్వామి యావిర్భవించినంగాంచి వెఱగంది యీ సంగతి పాండ్యరాజుతో విన్నవింపగా నతండు మిగుల నాశ్చర్యపడి భక్తుడు కనుగ యీ గోపుర ప్రాకార మంటపారామ పుష్కరిణీ సంపన్నములుగా నీమందిరములు కట్టించి వేణువనేశ్వరుడను పేర దానొక లింగమును, కాంతిమతీ దేవిని, పరివార దేవతలను, భక్తులను, ప్రతిష్ఠించి మంచిదైన యొకదేశము శ్రీస్వామివారికి నమ్మవారికిని సమర్పించెనని స్థలపురాణమందున్నట్టు క్షేత్రవాసులనిరి. ౫-౬ తేరులున్నవి- అందొక తేరు బహు చిత్రముగాను, బహున్నతంబుగాను, కనంబడినది—మరొకటి కొంచెము తక్కువైనను తత్తుల్యంబుగానే యున్నది. అమ్మవారి గుడిలో వేదత్రయపాఠము బహు శిష్యులకు జెప్పుచున్న యుపాధ్యాయులు పెక్కండ్రుగలరు.

ఏప్రిల్ ౩వ తేది ఆది॥ సముద్రతీరమందున్న తూత్తుకూరులో

ప్రవేశించి నారము. ఇది తిర్నవిల్లి జిల్లాతో సంబంధించిన షహరు గనుక సబ్ కలెక్టరు వగైరా దొరలు కొందరు గలరు. మధుర దాటిన ౨ స్టేషనుల వరకు, వరిపంట బహు యుక్తముగానే యున్నది. ఈ. వలగోయుచు నావల వెదచల్లుచుండిరి. తర్వాత తిర్నవిల్లివఱకు, ప్రత్తి పంటకన్న రెండవ పంట కనబడదు. ఒకొక్క తావున, మిరియపు తోటలు, కందిచేలు, ఆముదపుచేలును, గలవు. కాబట్టి ఈ తూతుకూరులో ప్రత్తివర్తకులు పెక్కండ్రు గలరు. యంత్రములతో నూది యేకుదురు. ప్రత్తివిత్తులు, మిక్కిలి చవకగా గరిసెలకొలంది దొరకును. గనుక, పశువులు బహు పుష్టిగానే యున్నవి ఈ యూరిలో గొప్పయంగళ్లు గలవు. ౪|౫ షాపులున్నవి. రోడ్డు ప్రక్కలను, గంగరావి చెట్లు సాంద్రముగా పఙ్క్తిగా మొలపించుటవల్ల చల్లగాను, రమ్యముగాను, కనబడును. సుమారు, మధురలోవలెనే యిండ్లున్నవి. పడమర సముద్రమున కిది సన్నిహితప్రదేశము. సముద్రమునకు, తరంగములులేవు. చెర్వువలెనున్నది గనుక. ౪|౫ దేసి వందల గజముల దూరము వరకు, వాళ్లుపాతి ౭|౮ వంతెనలుకట్టి యుంచిరి. దూదివగైరా యెగుమతి- దిగుమతి వంతెనలగుండా నడిపి పడవలమీద వైచుచు దిగియుచుందురు ఈ బస్తీలో నొక దొరయొక్క బంగళా రవునుగాను- సమున్నతముగాను- బహు సుందరముగాను- పుష్పవన పరివేష్టితముగాను- ప్రసిద్ధికెక్కిన దిగలదు- పిళ్లారిగుడి కెదుట నొక ఱాకట్టపు కొలను గలదు. అది బహు రమ్యముగా నున్నది. దానిలో నీరు కావేరీ జలతుల్యముగా నున్నది. నీరెత్తి పైని స్నానము సేయవలెను గాని దిగనవ్వరు. జలజంతువుల యొక్క యముకలు చిరకాలము సముద్రమందున్నందున చిన్న చిన్న రంధ్రములు గలిగి శిలలవలె నతికఠినముగా నుండును. పురజనులు వానిచేతనే గోడలు పెట్టుదురు. (భిత్తి(స్త్రీ) కుడ్యమేడూకంతదన్తర్న్యస్త కీకసం)అని యమరమందున్న యేడూక శబ్దమిచ్చటి గోడలకు రూఢిగానే చెల్లును. ఒక సెట్టికట్టి

ంచిన విశాలసత్రమొకటి గలదు- మేమువచ్చిన మరునాడు- పార్థివ సం॥ ఫాల్గుణ బ ౩ం ఆదివారమైనందున శంఖములు పుట్టునట్టి శంఖముఖమనెడు తీర్థమునకు సమీపమునందు సముద్రస్నానము చేసితిమి- అచ్చటనున్న చతురాదిబహుకోణములుగాను- క్రమోన్నత విశాలముఖములుగాను- తాటియాకు బుట్టలును చాపలును- సుందరముగా తయారుచేసి చవకగానే యమ్ముదురు. సముద్రపురోళ్లుతప్ప- తక్కిన రోళ్లు చూడదగియుండవు.

ఏప్రిల్ ౮వ తేది సో॥ రెండుజాములకు బయలుదేరి రయిల్మీదుగా తిరుచనాపల్లికి వచ్చి తెల్లవారినపైని- వ్యయ సం॥ చైత్ర శు ౧ నాడు తిరుచనాపల్లి నాల్గుమైళ్లుదూరము ౭ ఘంటలలోగా శ్రీరంగములో ౭వ ప్రాకారంబులో చిత్రవీధిలో ప్రవేశించి తీర్థప్రయుక్తపవనపురస్సరముగా శ్రీకావేరీస్నానంబుజేసి ౮ ఘంటలప్పుడు ప్రాకార ప్రదక్షిణంబుగా గుడికిబోయి వస్సరాప్యాన్నము- గనుక యొకటి మంటపంబులో పంచాంగ శ్రవణోత్సవమై వేంచేసియున్న యుత్సవులను సేవించి తరువాత మూలవిరాట్టును సప్తప్రాకారమధ్యయను శ్లోకములో జెప్పబడిన చందముగా వేంచేసియున్న శ్రీరంగనాయకులవారి దర్శనము సావధానంబుగా జేసి సేవించికొని బసకేగి భోజనశయనాదులొనరించి మరునాడు· దక్షిణకావేరీస్నానపూర్వకంబుగా యథావిధిగా గరుడాది పరివార సహితంబుగా శ్రీరంగనాయకులను ౫వ ప్రాకారంబులో నొక మందిరంబునందే వేంచేసియున్న శ్రీదేవీ,భూదేవీ,రంగనాయకీ-దేవీత్రయంబును సేవించినారము ఆ రెండవపూట తిరుచనాపల్లి మరలజూచి మరునాడు కావేరీ స్నాన పూర్వకముగా శ్రీరంగమున కాగ్నేయముగా సుమారు ౧॥ మైలు దూరమందున్న జంబుకేశ్వర క్షేత్రమునకు బోయి (అప్లింగమైన) శ్రీ జంబుకేశ్వర స్వామివారిని శ్రీ అఖిలాండేశ్వరీ దేవీదర్శనపూర్వకముగా సేవించినారము. ఆ రెండవపూట సాయంకాలమందు తిరుచనాపల్లి (త్రిశిరఃపుర

ము) లో ౩౬౦ మెట్లుగల కొండపైని త్రిశిరః ప్రతిష్ఠితులైన శ్రీగణపతిని-శ్రీమాతృభూతేశ్వరస్వామిని శ్రీసుగంధి కుంతలాంబను సేవించినారము. ఆనరునాడు తీర్థశ్రాద్ధసంతర్పణాదికములు జరిగించి శ్రీరంగనాయకుల ను సేవించి మేపేల్ ౧౨వ తేది రాత్రికి తంజావూరు చేరినారము.

శ్రీరంగమహిమ మెట్లన్నను.

శ్రీ మన్నారాయణమూర్తివలన సృష్ట్యాదియందు బ్రహ్మకును, బ్రహ్మవలన మనుచక్రవర్తికిని, మనువువలన నిక్ష్వాకునకును, త్రేతలో శ్రీరాములవలన విభీషణునకును, సంప్రాప్తమై విభీషణుడు లంకలోకి గొంపోవుచుండగా నుభయకావేరీ మధ్యభాగమందు విభీషణుడు మలమూత్ర విసర్జనార్థమై పోవునపుడు కపటబ్రాహ్మణవేషధారియైన గణపతి చేతి కివ్వగా, నతడు పరతుప్రకారము ముమ్మారు పిలిచి విభీషణుడు రానందున దిగువను దేవతాసంపుటము నిలిపిపోయిన వెంటనే, విభీషణుడు వచ్చి సజ్జాపైకెత్తి- అదికదలనందున భీతిల్లి ప్రార్థించగా, గంగకన్న నధికురాల నగుదుగాక యని తపస్సుచేసిన కావేరికి వరదానకాలమైనందున నేనిచ్చట నిలిచితి గావున- విషాదనుమాని నీవు లంకకుబోయి నిత్యమువచ్చి సేవింపు చుండుమని శ్రీస్వామివారానతిచ్చిరి—గనుక యీ విమానము యీస్వామి అప్రాకృతమూర్తులని స్థలపురాణమందున్నదని క్షేత్రవాసులనిరి.

శ్లో॥ సప్తప్రాకారమధ్యే సరసిజముకుళోద్భాసమానే విమానే కావేరీమధ్యదేశే మృదుతరఫణిరాడ్భోగపర్యంకభాగే। నిద్రాముద్రాభిరామం కటినికటశిరః పార్శ్వవిన్యస్తహస్తం। పద్మాధాత్రీకరాభ్యాం పరిచితచరణం రంగనాథం భజామి॥యను శ్లోకమునందుదాహరింపబడిన రీతిగానే దర్శనమగును.

శ్లో॥ కావేరీవిరజాతోయం వైకుంఠంరంగమందిరం। పరవాసుదేవోరంగేశః ప్రత్యక్షంపరమంపదమ్॥ ఇదంహిరంగంత్యజతామిహా

గ్రమ్। పునస్స్నాచాఙ్గమ్ యదిచాఙ్గమేతి। పాణౌరథాఙ్గం శయనేభుజఙ్గం యానే విహఙ్గం చరణే మ్బ్రుగాఙ్గమ్॥ అని యిట్లు పఠించి భావింపుచు జనులు స్వామి దర్శనము సేయుచుందురు.

౧ ప్రథమ ప్రాకారమధ్యమందే ఆజానుబాహువుగా-పశ్చిమశిరస్సుగా-శేషశాయిగా- సాలంకారముగా శ్రీరంగనాయకుల వారు కించిదున్నతమైన చతుఃకలశాలంకృతశిఖరమైన విమానములో లంకాభిముఖముగా శయనించి యుండిరి- ఉత్సవులు- విభీషణగరుడులు, సన్నిధిలోనుండిరి, తత్ప్రాకారభిత్తికలయందు ౧౦౮ దివ్యతిరుపతుల స్వామివార్ల విగ్రహములు రంగులతో లిఖింపబడి- సుందరముగా ప్రకాశింపుచున్నవి- గనుక-శ్రీరంగవిమాన ప్రదక్షిణకాలమందు దర్శనమగును.

౨ ద్వితీయప్రాకారమునకు ప్రదక్షిణప్రాకారమని యొక పేరుగలదు- అందులో శ్రీ విష్వక్సేనులు వేంచేసియున్నారు. ఈ ప్రాకారములో-తూర్పు శ్రేణియందిత్తడి పద్మమున్నచోట, నిలువంబడి, రంగనాథవిమానమును దర్శించునప్పుడు పరవాసుదేవుల దర్శనమగును— ముఖ్యముగా దర్శించవలెను, యిందులోనే యుత్తరవంపు వేసవిలో శ్రీస్వామివారికి శీతలోపచారములకై తీర్థము తోడితెచ్చు నుయ్యి యున్నది, దీనికిని ప్రదక్షిణముగానే పోవలెను— యీనూతికి ౪ బారలమేర యీశాన్యముగాపోయి యిత్తడి చక్రమున్నచోట నిలువంబడి చూచినచో- ౪ కలశములుగల శ్రీరంగనాయకమందిర శిఖరము కనంబడును- గనుక దర్శనముచేయువలెను- అప్పుడు—

శ్లో॥ విమానం ప్రణవాకారం వైకుంఠం రంగమందిరం। పరవాసుదేవో రంగేశః ప్రత్యక్షం పరమంపదం॥ అని- యిత్యాదిశ్లోకములు పఠింపుచు మ్రొక్కవలెను.

౩ తృతీయప్రాకారములో విజయరంగచొక్కనాథాదుల ప్రదక్షిణము

దీనినే మధ్వమతస్థులు వరాహప్రదక్షిణమందురు.

౪ చతుర్థప్రాకారములో గరుడమంటపమున్నది- స్వామి సేవరుగా చేతులు జోడించినట్లు గరుత్మంతుని గారతో తయారుచేసి నాగాభరణములుంచి- రంగుపూరించి ప్రతిష్ఠించిరి- గావున- వారిని సేవించవలెను. యిందులో కోటారికి ప్రదక్షిణము చేయవలెను, యిందులోనే చంద్రపుష్కరిణియు, విష్ణుపాదములుగల పొన్నచెట్లునుం గలవు. ఇక్కడ పిండ్యాది శ్రాద్ధములు సేయుదురు.

౫ పంచమప్రాకారములో-శ్రీరంగనాయకి యను నమ్మవారి మందిరము ఆళ్వారాముల సన్నిధియు వేయుగాళ్ల మంటపము-మహాబలిపీఠము-బిల్వవృక్షము- దక్షిణముగా శ్రీరామానుజులవారి సమాధిస్థలము. అచ్చటనే పిళ్లలోకాచార్యులవారి ప్రతిమయును, గలవు- రామానుజులవారి సన్నిధిమంటపమందున్న ప్రతిస్తంభమందు నేకశిలను గుఱ్ఱము- రౌతు- రౌతు చేతి యీటెచే బొడువబడుచున్న వ్యాఘ్రాది జంతువులు, మున్నగునవి పరస్థలములు కనబడునట్లు చెక్కబడి నాజూకుగానున్నవి. కొందఱు దొరలు సైతమీపని జూచి యాశ్చర్యపడి మెచ్చుచుందురట. ఈ యైదవ ప్రాకారమునే అయిదుగుంటల మూడువాకిలి యందురు. అందులోనే యమ్మవారొకప్పుడు తన యైదు వ్రేళ్లతో గుంటలు తీసిన పద్మాకారపు శిలయున్నది. ఆశిలకుత్తరసన్నిహితపార్శ్వమందు-అమ్మవారు దక్షిణముఖముగా నిలువంబడి-ఎక్కడికెదురుగా దక్షిణముగానున్న-(మోక్ష) పరమపదద్వారమందు వేంచేసియున్న శ్రీరంగనాయకులవారిని ముక్కోటియేకాదశినాడు తొంగిచూలురట, దానికి నిదర్శనంబుగా నయ్యమ్మవారి పాదములచ్చటనున్నవి- ముక్కోటియేకాదశి మొదలు పది దినంబులప్పరమపదద్వారము తెరవియుంచుచు తక్కిన కాలములలో మూసియుంతురు.

౬ ఉత్తరవీధి మనవాళ్లమహాముని ప్రదక్షిణమందురు. ఇదే యారవ ప్రాకారము.

౭ ఏడవ ప్రాకారమును చిత్రవీధి యందురు. దీని ప్రదక్షిణమును భూప్రదక్షిణమందురు.

౮ నూతనకల్పితమై యీ యెన్మిదవ బహిఃప్రాకారాములో శూద్రులుందురు. అడయవళంజానని దీనినందురు. వీనిలో నైదు ప్రాకారములలో శ్రీరంగనాయక సంబంధముగలిగి యున్నది. ఆఱవ ప్రాకారములో ద్రావిడలు- (అఱవలు) ౭ యేడవ ప్రాకారములో దేవాచర్కాదివైష్ణవులు.

౮ యెన్మిదవ ప్రాకారములో శూద్రగృహములు, అంగళ్లుగలిగి- శ్రీరంగక్షేత్రము వినుతిపాత్రమైయున్నది.

(ప్రతిదిన పూజాకాలములు.)

౧ ఉదయాది ౭ గంటలకు లోపల విశ్వరూపదర్శనమగును. అనగా శ్రీరంగనాయకులవారు శయనించి లేచువఱకొక వైణికుడు వీణవాయింపుచుండును. తరువాత వరబడి యాచర్కులుసోత్సవముగా శ్రీకావేరీతీర్థము దెచ్చి యుంచి గుడితలుపులు కొంచెము తెఱచి లోపలికేగి స్వామివారికి- దర్పణదర్శనము, దంతధావనము, ముఖప్రక్షాళనము, దీపారాధనము, నవనీతభోగము, చెల్లించి సన్నిధిమంటపములో కట్టియుంచిన లెఱలో వెనుక తిరిగియున్న గోవుయొక్క- పృష్ఠభాగము స్వామివారికి కనబడునట్లు సంఘటించి యుంచి తతాకాలమందారతి యిచ్చుచు- గుడితలుపులు తెఱచి యుండగా భక్తులు పజ్యుక్కలుదీర్చి చేతులుజోడించికొని నిలువంబడి ముందుగా గోపృష్ఠమును జూచి పవిత్రులై వెంటనే శ్రీరంగనాయక పాదదర్శనము చేయుచుందురు. ఈ దర్శనమునే విశ్వరూపదర్శనమందురు.

౨—౯ తొమ్మిది గంటలకు బాలభోగారాధనము. పాలు, రొట్టె, వెన్న, పప్పు. ఇవి నివేదింతురు.

౩—౧౦ గంటలకు పొంగలి, దోసెలు, అతిరసములు మొదలగునవి నివే

౪—గం॥ పన్నెండు గంటలకు పెద్ద యవసరమందురు- ఇదే రాజభో
గావసరము. ౧౫౦ పడుల బియ్యమన్నము వండి దానిలో ౯౦ పడులసా
దము స్వామివారికిని. ౬౦ పడుల సాద మమ్మవారికిని. ౨ వారలు పరమా
న్నము. భక్ష్యాములైన రసవర్గములతో నారగింపు చేయుచుందురు.
౫ సాయంకాలమందారు గంటలకు శ్రీరాన్నమారగింపు చేయుదురు.
౬—౧౦ గంటల రాత్రికి శలశంబాయనివట్టి ప్రసాదమారగింపు చేయుదురు.
౭—౧౧ గంటలరాత్రికి- అరకణి, అనగా పెసరపప్పు వేసిన పొంగలి,
మొకటి- తోటకూర- అమ్మవారిసన్నిధిలో నారగింపు చేయుదురు.
౮—౧౧ గంటలరాత్రికి పైనిశయనావసరములో పాలారగింపు చే
యుదురు.

శ్రీరంగనాయకులవారి తాలూకు. ౯౬ గ్రామములు తిగిదికొని గవర
మ్మెంటువారు సాలు ౧కి.

రు ౩౬౦౦౦ లు స్వామివారికిచ్చుచుండిరి.
౨౦౦౨౦ భక్తులు సమర్పించు నగదు.
౫౦౦౦౦ చిల్లరరాబడి.

౧౦౬౦౦౦ వెరసి లక్షయారు వేలరూపాయీలు.

౧—నిత్యదీపారాధన నిమిత్తము ఘృత వినియోగమధికముగ నగుచుండును
౧—ప్రతిదినము స్వామికి కస్తూరీ తిలకమే యుంచుచుందురు.
౧—అమ్మవారు శ్రీరంగనాయకి- గుడిలో శ్రీదేవి- అమ్మవారి వెనుక భూ
దేవి. ఈ యిద్దరికి ముందు సదరు రంగనాయకి- యీ చొ॥ కలసి
యీ మువ్వురు నొక గుడిలోనే యుండిరి.

(ఇచ్చటి సంకల్పము.)

పాండ్యదేశే, శ్రీరంగక్షేత్రే- భాస్కరక్షేత్రే- రంగనాయకీస
మేత రంగనాయక సన్నిధౌ అఖిలాండేశ్వరీసమేత శ్రీజంబుకేశ్వరసన్ని

౦ కావేరీస్నానమహంకరిష్యే, యని చెప్పుదురు.

తిరుచనాపల్లి జిల్లాస్థలము- గనుక ఖచేరీలన్నియునున్నవి- గొప్ప గొప్ప దొరలుగలరు పట్టణము విశాలవీథులు గలది- రోడ్లు నిర్మలముగా నున్నవి- దొరల బంగాళాలు పుష్పలతోటలు మంచియంగళ్లు- పెక్కగ లపు ౭-౮ షాపులున్నవి. జయల్ ఖానాయును గలదు- తెనుగుపటాల ములు రెండున్నవి. ఉత్తరముగా పోగా, గొండకు సమీపమందొక విశా లమైన పుష్కరిణి గలదు- రమ్యముగానే యున్నది. అందులో కొండపై నున్న శ్రీమాతృభూతేశ్వరస్వామివారి తెప్పతిరునాళ్లు జరుగుచుండున ట- దాని యుత్తరపుగట్టున కుత్తరపార్శ్వమందున్న శ్రీశిలో కొండనె క్కెడు దర్వాజాగలదు- దానిగుండా కొండనెక్కి యక్కడనున్న శ్రీమా తృభూతేశ్వరస్వామి వారు మొదలైన దేవతలను దర్శింపవలెను. స్వామి సేవకు దిగువనున్న పుష్కరిణిలోని నీరే గొంపోవుచుందురు. ఇదిబహుకష్ట ముగా కనంబడినది.

(జంబుకేశ్వర మహిమ.)

ఏప్రేల్ ౭వ తేది బు॥ తృతీయనాడు- శ్రీరంగమునకు ప్రాగాగ్నే యముగా సుమారు రెండుమైళ్లదూరములోనున్న శ్రీజంబుకేశ్వరక్షేత్రము నకు బోయి శ్రీజంబుకేశ్వరస్వామివారికి భార్యయైన -శ్రీమదఖిలాండేశ్వ రియను నమ్మవారిని ముందుగా సేవించుట సంప్రదాయమని యచటగా దులన్నందున నదేరీతిగా ముందుగా అమ్మవారినే సేవించికొని తర్వాత- శ్రీజంబుకేశ్వర స్వామివారిని, సేవించినారము. ఈ జంబుకేశ్వరుడు పం చభూతలింగములలో అప్లింగమందురు. దానికి నిదర్శనముగా గర్భాల యములోను- వెలపలనుంగూడ- యెంతవేసవిలోనైనను. నీరూరుచుండు ను- వర్షాకాలములోనొకప్పుడు- లింగము మునుగు పాటినీరునిండియుండు నట- అప్పటిలో నీరు తోడి లింగము కనబడునట్లు చేసికొని పూజాదికము

జరిగింతురట. ౫ ప్రాకారములు. ౪ గోపురములు నున్నవి. వెలిప్రాకా రములో వేయుగాళ్లమంటపముకున్నది. ఫాల్గుణశు౧ మొదలు. చైత్రశుౌ౫ వఱకు- ౪౫ దినములవఱకు బ్రహ్మోత్సవమనియు- మండలోత్సవమనియు ధ్వజారోహణోత్సవమనియు- మూడుపేళ్లుగల మహోత్సవము జరు గుచుండునట. ఈ ౪౫ దినములలోనే పర్యాయాగతమై రథోత్సవము జ రుగునట- గొప్ప తేరులై దారున్నవి ప్రాకారభిత్తికలయందు రంగులు పూ రించిన యవతారలీలలున్నవి గ్రహ, దిక్పాలక, పంచపాండవ, పంచకన్యా ది, శిలావిగ్రహములు, ప్రాకారపార్శ్వవేదికా మండిరములయందు పూ జల నొందుచున్నవి.

౧ అగస్త్యతీర్థము- ౨ కాశీతీర్థము- ౩ బ్రహ్మతీర్థము.
౪ జంబూతీర్థము- ౫ సీమతీర్థము- ౬ రామతీర్థము.
౭ సూర్యపుష్కరిణి- ౮ చంద్రపుష్కరిణి- ౯ విష్ణుతీర్థము.

అని యీ ౯ తీర్థములున్నవి.

పూర్వమందు పార్వతీదేవి తపస్సు సేయుచుండగా గ్రీష్మకాలములో నీరు లేకపోయెనట అప్పుడు కావేరీసైకతమందు చెలమత్రవ్వి యా జలము తో స్వామికభిషేకించెరట. అదే సీమతీర్థమని యిప్పుడు ప్రసిద్ధముగా వ్య వహరింపబడుచున్నది. అది గుడిలో లింగము చుట్టును నిత్యమును జలముగా నూరు చుండును.

కైలాసపర్వతమునందు శివుడు తాండవము సేయుచుండగా పార్వ తీదేవి నిండుసభలో నవ్వెనట- దానికి శివుడు కోపించియీ నవ్వినయపరా ధము పోవుటకు భూలోకములో దండకారుణ్యమందు తపస్సు చేయుమని పార్వతికి శాపంబిచ్చెనట- పార్వతియు దండకారుణ్యములోనున్న యియ్యు భయకావేరిమధ్య ద్వీపమందుగల జంబూవనమందు మహోగ్రతపస్సు చేయుచు నిత్యారాధన నిమిత్త మొక సికతాలింగ మొనరించుకొని పూజిం

పుచుండగా మఱికొంతకాలమునకుభయకావేరులు గలసివచ్చినంత ప్రవాహము రాగా- స్వప్రతిష్ఠిత సికతాలింగమునకు భంగము వచ్చునన్నభీతిచేత లింగమును కౌగిలించుకొనిబోరగిలగావంగిపార్వతిధ్యానింపుచుండెనట అంతలో శివుడుపార్వతీభక్తికి మెచ్చి-యాసికతాలింగమునందే ప్రసన్నుడయ్యెనట. ఇటీవల కలియుగములో చోళ దేశాధీశ్వరుడు జంబూవనమందున్న-యీశివునకు జంబుకేశ్వరుడనియు పార్వతికి అఖిలాండేశ్వరియనియు- పేళ్లుపెట్టి పునఃప్రతిష్ఠగావించి వారిద్దరికిని గోపుర ప్రాకార మంటపమందిరాదులు కట్టించి భోగరాగములకు తగినదేశము సమర్పించెనట, ఇరకాలవియోగజనితపరస్పరప్రీతి విశేషముచే నీజంబుకేశ్వరుడనెడి శివుడియ్యఖిలాండేశ్వరియను నమ్మవారియందు యావద్యాజమాన్యము నిలిపె- పంచప్రాకార పరివేష్టితమైన, యీ దేవళమందు ప్రతిచైత్రమున నొకకి రూపవినియమము గలిగి- అనగా శివవేషము పార్వతియు పార్వతీవేషము శివుడు ధరించి విహరింతురు, గనుక తాదృశవేషములు-పార్వతీ పరమేశ్వరులకు తారుమారుగావేయించి మహోత్సవము జరిగింపుచుందురట, ఒకయేనుగు నిత్యము తుండముతో జలము తెచ్చి యీ శివునకభిషేకింపుచున్నందున శివుడనుగ్రహించి దానికిచ్చటనే ముక్తినిచ్చె, గనుక యీక్షేత్రమును గజారణ్యమందురు-

శునుపాక ముని తపస్సు సేయుచుండగా నతని చేతిలో నొక నేరేడుపండు పడెనట దానినతడు భగవదర్పితముచేసి తాను భక్షింపుచుండెనట నిత్యము నిట్లుజరుగుచుండగా, తానొక నాటిఫలమును శివునకర్పింపగా శివుడు ప్రత్యక్షముగా భక్షించి గింజను మింగనగని యిచ్చెను, యాగింజను క్రిందపడకుండ బట్టుకొని శివప్రసాదమని భక్షింప నుద్యుక్తుడగుచుండగా- వలదని శివుడు వాదించెనట వారించినను మానక ముని దానిని మ్రింగెనట శివుడను దానివలన నిగ్రహానుగ్రహములు రెండును గలిగి నాయాజ్ఞ నుల్లంఘిం

తవివి గావున నేరేడుచెట్టు నీకడుపులో బుట్టును. కాబట్టి- జాయమునకు దాని భారమును నీవు మోయుమనియు- తర్వాత తత్త్వాదాత్మ్యమునొందు-అని గా నేరేడుచెట్టువే నీవై నాలో నైక్యము నొందవలెనియు నానతిచ్చెను. అందువలన నీస్థలము జంబూవనమయ్యెననియు, జంబూవనమందు ఋషికి ప్రత్యక్షమై ఋషిని జంబూ వృక్షముగా నుండునట్లు - శాసించుట చేబట్టి- శివునకు జంబుకేశ్వర నామము వచ్చెననియు స్థలపురాణమందు స్థానిక పౌరాణజ్ఞులు చెప్పిరి.

౭౦ ఇళ్లు యర్చకులు గలరు. ౧౫ దినములకొకరుగా దేవుని పూజింతురు.

రు ౯౦౦౦ గవర్నమెంటువారి వలనను.

౩౦౦౦ భూముల వలనను, తోటలవలనను.

౧౨,౦౦౦ పన్నెండువేల రూపాయీలు ప్రతిసం॥ జమయగును.

వీనివలన శ్రీస్వామివారికి నమ్మవారికిని భోగరాగములు జరుగుచున్నవి. నిత్యమును వేదపారాయణ జరుగుచున్నది. ఇట్టి యఖిలాండేశ్వరిని జంబుకేశ్వరుని వ్యయసం॥ చైత్ర శు ౩ బుధవారమునాడు ౧౦ ఘంటలపైని సేవించి సంతసించి మరల శ్రీరంగములో భోజనముచేసి చెంబునేసితిమి. ఈ యఖిలాండేశ్వరీ దేవికి శ్రీశంకరాచార్యులవారు శ్రీచక్రములు రెండు రత్నతాటంకములుగా యంత్రరూపముగా చేయించి సమర్పించిరి. బహుసుందరముగానున్నది.

(అఖిలాండేశ్వరీ ధ్యానశ్లోకము.)

౧ శ్రీచక్రద్వయ మబ్జరాగమణిభిస్తాటంక యుగ్మాత్మనా। శ్రీమచ్ఛంకర దేశికేంద్రమణిభిర్విన్యస్య యత్పాదితమ్॥ యత్కర్ణద్వితయే చ కాస్త్రిజగతాం విశ్వప్రభావాన్వితా కిం కౌతుకప్రవర్తోర్థ్వ చిత్రవిభవాం వందే ఖిలాండేశ్వరీమ్॥

(జంబుకేశ్వర ధ్యానశ్లోకము.)

శ్లో॥ దృష్ట్వానర్తనమాత్మనస్స్మితముఖీభూతాప్యథశ్శస్త్రాసతీ। తద్దోషో పశమార్థినీ గిరిసుతాతత్త్వానుహ్యాగమ్యంతపః। కావేర్యంతరక ల్పితకూపకకృతం యల్లింగమారాధ్యసా। పూతాభూదతపవయో జలమయ స్తంబంబుకేశం భజే॥ అని యిట్లు స్వకృతశ్లోక ప్రకారంబుగా ధ్యానించి కృతార్థులమైతిమి.

(మాతృభూతేశ్వరమహిమ)

శ్లో॥ మాతృభూతేశ్వరో దేవో మాతృవత్పాలయేత్ప్రజాః। మాతృగర్భనివాసోస్తి నపునస్త స్యదర్శనాత్॥ అని ఇత్యాదిమహిమలు గలవట- ఈయన భార్యసుగంధికుంతలాంబ- ఈ యుభయులం బ్రతిష్ఠించి నిత్యము షట్కాలపూజలు గావింపుచు- త్రిశిరుడనెడు రాక్షసుడొక జన్మమందే తరించినాడట- త్రిశిరోవరదానార్థమై యావిర్భవించిన యీ మహాత్ములకితండు- పునః ప్రస్తుగావించెనని వింటిమి.

ఏప్రెల్ ౯వ తేది వ్యయసం॥ చైత్రశు ౯ గు॥ తంజావూరులో- రాదారిబంగళాలో రాత్రికి ప్రవేశించినారము- తంజావూరు చోళదేశ మహారాజుల రాజధాని- పహారుచుట్టు నగడ్త జలసంపన్నమైయున్నది- పెక్కుమంది యిందులోనే స్నానపానములు చేయుచున్నారు- నిలువు నీరుగలది- నిర్మలంబుగా నేయున్నది. కోటచుట్టునొకదానిపైనొకటిగా వలయాకారములై, విశాలములై, యొకొక్క వీథిలో ద్వారపార్శ్వంబుల యందు లయనుగా టెంకాయచెట్లుగలవై, నడుమనడుమ దేవాలయంబులుగలవై, అచ్చటచ్చట పుష్కరిణులుగలవై, పుష్పవనాక్రాంతంబులై తనుపోటి మహాడీలు గలవై, యథోచిత సౌందర్యశాలి స్త్రీపురుషాకీర్ణంబులై, ధనవిద్యాలకు సంపన్నంబులై సకలవస్తుసంభరిత విపణివిరాజమానములై, సమయోచితగాన ప్రవీణసంగీతశాస్త్రజ్ఞభూయిష్ఠములై నృత్తగీతవాద్య

చతురసుందరవార వనితాజనతా సహస్రసమన్వితంబులై - యొప్పుచున్న వీథులుత్రైమగలవు - కోట విశాలరమణీయముగా నున్నది. ౩౦ సం॥ల క్రిందట కాలము చేసిన- శివాజీ మహారాజపుత్రులైన శ్రీశరభోజీ మహారాజా వారికి- ౨-౩ వందలుమంది భార్యలట- వారికందరికిని ప్రత్యేకముగా కోటలోనే శ్రేణిగా దివ్యభవనములు కట్టించిరి- అందొక మహాలు ౭ అంతస్తులుగలిగి బహురమ్యముగాను, బహూన్నతముగాను, కనంబడుచున్నది. కోటకు నాల్గు దర్వాజాలుగలవు- రాజావారు కాలముచేసినపైని భార్యలందఱు వివాదపడుటచే దత్తతలేనందున గవర్నమెంటువారు కోటను రాజ్యమును స్వాధీనపరచికొని- యిప్పటికి జీవించియున్న ౧౦|౧౨గురు రాజభార్యలకు-నెల ౧కి రెండువేలు మొదలైదేసి వందలవరకు- వారివారి యోగ్యతలనుబట్టి తవిజీ యిచ్చుచున్నవారట, కోటలోనే ఖచేరీలుంచి యుండిరి- అయినను మహారాజు యొక్క మహావైభవము ప్రసిద్ధిపడుటకు సమున్నతదేవాలయసదృశాచ్ఛాదితాయుధశాల యొకటియు- విచిత్రతరమైన గివాన్ఖానా యొకటియు- రాజాలంకారపు మహాలొకటియు- రాజాస్థానమంటపగృహవిశేషములు రెండు- (అంబదసరా మహాలొకటి) జలక్రీడారసస్తుట పరిశోభిరాజమాన దివ్యభవనపరంపర యొకటియు సప్తభూమికా భవనాది కతిపయ ప్రాసాదములును- కాన్స్టేబిల్సులనుంచి నేకలతావుల భద్రపరుచుచు- చూడగోరువారికి వారివారి తాఖీదునుబట్టి చూపించుచు నిప్పటికిని- పరిపాలించుచుండిరి. అని చూచి తీరవలెగాని వ్రాయనలవిగాదు- అట్టిపనివారి యొకచోట నుండునని యోచదు- రాజులేని కాలమందే యింతరమ్యముగా నుండెగదా- రాజున్నచో మఱి యెంత రమ్యముగా నుండునో- యోచించి చూడుడు- దానికేమి- అంతన్న మఱికొన్ని విశేషములు వినుండు.

(అలంకారపు మహాలులో.)

అంబారి యొక్క నప్పుడు ధరింపదగి విచిత్రముగా జుట్టబడియున్న పాగా

లు కొన్నియు- ఆసన సవారిగా వేంచేయునప్పుడు ధరింపదగిన తరాదరీ పాగాలు కొన్నియు- అశ్వారోహణ సమయధరణీయబహుప్రకార శిరోవేష్టనములు కొన్నియు- ఆస్థానమందు సింహాసనారూఢులైనప్పుడుంచికొనదగిన కిరీటతుల్యంబులైన పాగాలు కొన్నియు- మఱికొన్ని సమయములయందు ధరింపదగిన పెక్కు-రూపులును గజముఖాలంకారాద్యలంకారములును గలిగియున్న పాగాలుకొన్నియు- జూలులును- అశ్వముఖాలంకార పల్యాణాద్యనేకాలంకారములును - తత్తత్పరివారాహార్యాయుధాది పరికరములును-తత్తద్వాహనారోహణ సమయధార్యడబ్బాడవాలేత్యాద్యనేకామూల్య స్వర్ణరత్నమయాలంకారములును- వరుసగా నద్దపుబీరువాలలో సంగ్రహించి భద్రపరచి ౪-౫ లయనులుగానుంచబడియున్నవి. ఇదిగాక మహాలులో వ్రాసిన చిత్తరువులను చెప్పనలవిగాదు.

(ప్రాచీన రాజాస్థాన మంటప గృహవిశేషములో)

పైని వ్రాసిన మహాలువలె విశాలరమణీయమై పెక్కు-చిత్తరువులు గలిగియున్న యీ మహాలులో సంగమర్మర్ శిలతో సీమాజా మాతరవారువగైరా పోషకసహితంబుగా- జీవకళ గలిగి బహుసుందరమైన రాజవిగ్రహమొకటి బీరువాలోనున్నది.

(దసరా మహాలు.)

ఇదే విజయదశమి మహాలందురు. ఇందులో నానా జాతిజంతుయుద్ధములు- బహుప్రకారములైన మల్లయుద్ధములు- వివిధపక్షియుద్ధములు - సర్కసు విద్యలు- వైదికసభ- పంచదేవతాద్యనేక దేవతావిగ్రహములు-సింహశార్దూలశరభాదిజంతు రూపములు- వృక్షలతాదిస్థావరాకారములు- మొదలైనవి జీవకళ గలుగునట్లుగా మంచిమంచి రంగులలో- గోడలమీదను- నాచులయొక్క- క్రిందిభాగములయందును చమత్కారముగా చిత్తరువులు వ్రాయబడియున్నవి- అడుగు చట్టాకచ్చుగడాగా గారచేసిరి

గాని- మేనుగదంతముతోనో- గొరకొమ్ములనో ఉట్టిరంగుగలరాళ్లతోనో కట్టినట్టు నిగనిగలాడుచు రమ్యముగానున్నది- ఇందులోనే సుందరముగా నవీనమువంటి తంబురాలు రెండు నిఖ్ఖాపాడవు గలిగియున్నవి- లోహమయ ములును- శిలామయములునగు కొన్నిదిమ్మలు జెట్టీలు కసరత్ సాధకము గాజించునవి- ౭-౮ తరహాలవి సాధారణ బలశాలు లెత్తరానివి- కదల్ప రానివి గలవు- మఱియు ననేక చిత్రాలంకారములున్నవి గాని వ్రాయనల విగాదు.

(పుస్తకాగారములో.)

సకలభాషామయానేక గ్రంథములును- విశేషించి సంగీతగ్రంథము లును గలవు. బీరువాలలోనున్నవి, యీ గృహము విశాలముగా విచిత్రము గా నిర్మింపబడి యున్నది. (దివాన్‌ఖానా.)

విచిత్రములైన కలష్టలును వస్త్రరాజానా విధాలంకారములు చిత్త రువులు, గలిగి కొన్ని మెట్లు గలిగి మొనటుందుమంత్రులకు నెనిమిది భాగ ములుగా విశాలముగాను, బహుసుందరముగాను, ప్రకాశింపుచున్నవి— ఈమహాలులే కాక మఱికొన్ని తత్తదవసరోచితంబుగా నిర్మింపబడిన జల క్రీడామహాలు మొదలైన పెక్కుమహాళ్లు మధురలోనున్న తిరుమలనాయ ని మహాలంత యున్నతములుగా కున్నను- తదనుకూలాలోన్నతిగన్పి తత్తుల్యము గాను- విశాలముగాను- నాదినవే కాని మంజ్జోకరీతిగా నుండలేదు-

(ఆయుధాగారము.)

ఇది శ్రీజగన్నాథాలయమువలె విశాలోన్నతమై నానావిధ విచిత్ర శిలావిగ్రహాలంకృతమై రంగులు వేయబడి మధురగోపురమువలె రమ్యతర ముగా గనంబడుచున్నది- ౧౦|౧౨ అంతస్తులున్నవి. ప్రత్యంతస్తులోను,అం తస్తుగకి, ఒకొక్కక రకముచొ॥ నానావిధాయుధములు లోపల వరుసగా నిల్పి యుంచిరట దానికి సమీపమందే మందుకొట్లున్నవి, దీనినిబాహ్యముగా నిల్చి చూచినారము, గనుక విశేషములు వక్కాణింది వ్రాయజాలము,

(దేవాలయములు.)

కోటలో శ్రీరాజావారు స్వయముగా నారాధింపుచున్నట్టియు బ్రాహ్మణులచే నారాధింప జేయబడుచున్నట్టియు, శివకేశవశక్తి హనుమ దాది మూర్తులుగలవి పెక్కుగానున్నవి. ఇప్పటికి నుత్సవములు నిత్యముగా జరుగుచున్నవి. (పురదేవాలయములు.)

అయోధ్యాది సప్తపురీ దేవతలును, శ్రీరంగాది దివ్యస్థలదేవలును, ప్రత్యేకాలయములలో ప్రతివీధిని ప్రతిష్ఠింపడి నిత్యోత్సవములవల్ల తృప్తి జెందుచు, భక్తాభీష్టములనొసంగుచు విరాజమానులగుచుండిరి. ఇట్టిదేవాలయములు. ౮౧। ౫౦ కెక్కువేగాని తక్కువగానుండవని తోచినది. అందులో — రాజపూజితులైన బృహన్నాయకీ బృహదీశ్వరుల దేవాలయమత్యున్నతమై, ౮ గోపురములు,౫ ప్రాకారములుగలిగి సుందరతరంబుగా విశాలంబుగానున్నది. ఈశివునకు ప్రకృతమందు బ్రహ్మోత్సవము గనుక, మేమొకనాటి రాత్రి సేవించి తదుత్సవమును జూచితిమి, పుష్పమయమైన పుష్పకాకారవాహనముపైని దేవీసహితముగా, స్వామిని గుడిచుట్టును ఊరుపీఘులేగించు చమత్కారము, పుష్పమయపుష్పక సౌందర్యము, వాద్యఘోషములహృద్యత్వము, ప్రజలభక్తి, అత్యున్నతములుగాను, సుందరములుగాను, వేసినపందిరుల సొగసు, తెచ్చినయంగళ్ల శృంగారము, స్వామివారు వేంచేసిన మంటపముయొక్క చక్కదనము, అక్కడ తెల్లవారువఱకు-భరతశాస్త్రరీతిగాను, రాజనిబంధన ప్రకారముగాను, ముందుగావచ్చి చమత్కరించిన నారదవేషముయొక్కయు, తరువాత వచ్చిన గణపతివేషముయొక్కయు, తదనంతరమందు ౧౫-౧౬ సం॥ల యీడుగలిగి, రమణీయరత్నాలంకారములు ధరించి, మహాతా బాలవలెనున్న కినాఱుపు చీరెలు గట్టి, దేశీయరీతిగా పువ్వు లలంకరించికొని, ముందుగా వచ్చి, సాభినయముగానటించుచు, గానము గావించిన నలుగురు గణికాబాలికా శిరోమణుల

లయొక్క, చక్కదనంబును వర్ణింపశక్యముగాదు. పిమ్మట జగన్మోహ నావతారమని వచ్చిన నడిగాలపు వేశ్యయొక్క గానమాధుర్యమాశ్చర్య ముగానేయున్నది. ఇట్టి ఈరైదుగురియొక్కయు, రూపములు, ఆటపాట లు, అభినయము, నాగస్వరశైలి, మృదంగభంగి, లోకోత్తరముగా నున్నం దున, వినికని సంతసింపవలెగాని వూనిచెప్పనలవిగాదు. ఓహో! రా జులేనప్పుడే యిట్లుండగా, రాజున్నప్పుడు మరెంతవింతగానుండెనో కదా!

(దీనికేమి యింకొక్కవింత గలదు.)

బృహదీశ్వరుని, నందికేశ్వరుని, ప్రతిష్ఠించిన వేళలెట్టివోకాని, వారు ప్రతిష్ఠాదినము మొదలుకొని నానాటికి గ్రమక్రమంబుగా పోల్పవగినంత పె రుగుదల గలిగి వృద్ధిబొందుచుండగా బుద్ధిమంతులు గనుక, రాజావారు సూం త్రికులతో నాలోచించి మరివృద్ధిబొందకుండునట్లుమో నిబంధనచేసి రట శిరసు భిన్నముచేసిరని కొందరును, దాక్షారామభీమేశ్వరునకువలె బంగ రుమేకు గొట్టిరని కొందరును, మంత్రబలమని కొందరును, రాజప్రార్థ నామహిమయని కొందఱును చెప్పిరి, లింగము ౨౦ మూరలతోపుచుట్టు ను నిల్వుపాడవును గల పీఠముమీద మఱినిల్వుపాడవు గలిగియున్నది, నంది శిరోభాగమందు రెండు నిలువులు వెన్కనొకటిన్నర నిల్వుపాడవును, సు మారు మూడు బారల సోగదనమ్మును గలిగియున్నది.

ఈ తంజావూరులోనే తిరుమలనాయడు కొంతకాలము రాజై యుండి చరమదశలో మధురకు జేరినట్టు వింటిమి, ఈయననాడే చోళదే శపాండ్యదేశములు రెండును స్వదేశములయ్యెననియుం గూడ వింటిమి, కారణము మాత్రము తెలియబడలేదు.

ఏప్రెల్ తేం౧ది చైత్రశు ౬ శ॥ నేడామంగళపు ష్టేషనుకు దక్షి ణముగా, ౮ | ౯ మైళ్లదూరములో, చంపకారణ్యమనియు. దక్షిణద్వారక యనియు, ప్రసిద్ధికెక్కిన రాజమన్నారుగుడియనెడు, మహాక్షేత్రము ౧౦

త్రములో దిగినారము. సత్రము విశాలముగానున్నది- వీథులుబహువిశాలములుగానున్నవి ౨।౩ మైళ్ళవిరివిగలిగి పెక్కులంగళ్లు గలిగి బ్రాహ్మణపై సబృందభూయిష్ఠమై గ్రామమున్నది- సత్రమునకుత్తరపార్శ్వమందే యమునాప్రసిద్ధమైన- హరిద్రాతీర్థమున్నది - దీనినడుమసుందరమైన మంటపమున్నది- ఆయాకాలములలో తెప్పతిరునాళ్ళనెడు ప్లవోత్సవములలో స్వామికి దీనిమీదికి వేంచేయజేయుదురు. ఈతీర్థము విశాలముగాను స్నానయోగ్యములుగాను తీరములయందు వైష్ణవాది గృహశ్రేణులును- అక్కడక్కడ స్నానఘట్టములును గలిగి చూడదగియున్నది.

౧ హరిద్రాతీర్థము. ౨ శంఖతీర్థము. ౩ చక్రతీర్థము.
౪ క్షీరాబ్ధితీర్థము. ౫ గోపీనాథతీర్థము. ౬ అగ్నితీర్థము.
౭ లక్ష్మీతీర్థము. ౮ కృష్ణతీర్థము. ౯ గజేంద్రమోక్షతీర్థము.

అని తొమ్మిది తీర్థములున్నవి- వీనిలో హరిద్రాతీర్థము ముఖ్యము- చోళదేశే చంపకారణ్యక్షేత్రే దక్షిణద్వారకాయాం- శ్రీరుక్మిణీసత్యభామా హేమాబ్జనాయికా సమేత శ్రీరాజగోపాలస్వామిసన్నిధౌ-హరిద్రాతటినీ స్నానమహం కరిష్యే అని యిచ్చట సంకల్పము చెప్పుదురు. ఈ మహాక్షేత్రములో గొప్పగోపురములుగల సుందరమైన దేవతామందిరము గలదు. అందులో ధ్రువులుగా శ్రీపరవాసుదేవులును- ఉత్సవులుగా రాజమన్నారు స్వామివారును- చంపకలక్ష్మియును నమ్మవారును- శేషపట్టపత్రశాయియైన సంతానగోపాలమూర్తియును - రజతధేనువును- పంచభైరవులును- వేంచేసియుండుటయే కాక యాళ్వారాదులునుం గలరు— గుడికి మూడు ప్రాకారములున్నవి. అమ్మవారిమందిరము దీనికి దక్షిణంబుగానున్నది. తకిరానవారు స్వామిసన్నిధిలోనేయున్నారు— స్వామికిరుపక్కలను- శ్రీదేవియు, భూదేవియు నుండిరి. ఇప్పుడు రథోత్సవము గనుక-

యుత్సవమూర్తియైన శ్రీరాజమన్నారు స్వామివారిని తేరుమీదనే దర్శించినార ము. ఈ తేరు బహూన్నతముగానున్నది- స్వామివారికి నమ్మవారికిని మం చి విలువగల యలంకారములు- పెక్కుగా నలంకరించియున్నారు- మూ ర్తులు బహుసుందరముగానున్నవి.

పూర్వమందు గోబిలమహర్షి బహుకాలము శ్రీకృష్ణుని గురించి యీచంపకారణ్యమందు తపంబు సేయగా- శ్రీకృష్ణుడు ప్రత్యక్షమై నీకే మికావలయునో వేడుమనిన- నతండు మీరిచ్చటవేంచేసి యుండవలయున నియు దక్షిణ ద్వారకయనియిది ప్రసిద్ధికెక్కి- ద్వారకిలో జరిగినన్ని లీలలు జరుగుచుండవలయుననియు- ప్రార్థింపగా- నట్లనే యనుగ్రహించెనని స్థలపురాణజ్ఞులు చెప్పిరి. ఇది మంచి పంటగలభూమి- గుడికి తూర్పుగాను సన్నిధికి తూర్పుమొగను- శ్రీమదప్పయ్య దీక్షితులవారికి సన్నిహితవం శోత్పన్నులై- సకలశాస్త్రపారంగతులై- యనేకక్రతుకర్తలై-యంత ర్ముఖులై- యశీతివర్షాధికవయస్కులై- ప్రకృతమందు పౌండరీకక్రతుసంక ల్పము చేయనుద్యుక్తులై- దీక్షితకృతయావద్గ్రంథ సంపన్నులై- ప్రామా ణికులై- యతులకైనను భాష్యముపదేశింపుచున్నవారునైన- బ్రహ్మశ్రీరా జశాస్త్రులవారు- లీలాశివావతార ప్రసిద్ధిగలిగియున్నవారు- గుడికివెనుక నుత్తరపార్శ్వమందును- రెండవప్రాకారమందును- చంపకవనమున్నది- అనగా- ౧౦౧౫ చెట్లు వరుసగానున్నది. రాజమన్నారనగా సుందర మూర్తియని యర్థము లో నర్థమట— నేడు రథోత్సవపూర్తిగనుక సో త్సవముగా బయలుదేరిన శ్రీస్వామివారితో హరిద్రాతీర్థమునకు బోయి రాత్రిస్నానముగావించి శ్రీస్వామివారిని సేవించితిమి. అర్చన బహుశా స్త్రీయముగానే జరుగుచున్నది.

(ఈ క్షేత్రమునుగురించిన సారశ్లోకములు)

శ్రీ చంపకవనంనామ ప్రసిద్ధంభువనత్రయే। అమృతోద్భవఔజేభ్యస్స

ముక్పన్నంవనంశుభం। నానాపక్షిసమాకీర్ణం। నానావృక్షనిషే
వితం। నానామునిజనాకీర్ణం నిర్వైరంలోకపూజితమ్॥కనకకమల
వల్లీ రాతో రాజగోప।స్సకలభువనరక్షాదీక్షితో వాసుదేవః।కనకపిపి
నమధ్యేదక్షిణద్వారకాయాం। వసతినతజనానాంకామితార్థప్ర
దాతా॥ సింజన్మాన్నపురరంజితాంఘ్రికమలం। జంఘాద్వయాలం
కృతం। జానుభ్యాంలసమానకాండమనవద్యావర్తనాభ్యుజ్వలం।
లక్ష్మ్యాధిష్ఠితవక్షసంకరలసద్వేత్రంప్రసన్నాననమ్॥ నానారత్నవి
రాజమానముకుటం శ్రీరాజగోపంభజే॥
గోపికాంసనిహితైకబాహవే। హేమవేత్రమితరేణబిభ్రతే। రాజ
గోపవపుషేనమోస్తుతే। చంపకాటవీనివాసినేహరే॥ భుక్తిముక్తి
మకరందపూరితం। భక్తచిత్తకలహంససేవితం। గోబిలాదిముని
బృందపూజితం। చంపకేశపదపంకజంభజే॥ నమశ్చంపవాసా
యనమశ్చంపకమాలినే। నమశ్చంపకనాథాయచంపకేశాయతేన
మః॥ శ్రీరంగం వేంకటాద్రిశ్చసాలగ్రామంచనైమిశం। తోదాద్రిః
పుష్కరంచైవ నరనారాయణమేవచ। దక్షిణద్వారకాభిఖ్యాచంప
కారణ్యమేవచ। అష్టౌమేమూర్తయస్సంతిస్వయంవ్యక్తామహీ
తలే॥

అని యిత్యాదులు గలవు- ఇదిగాక - యీ స్వామిసన్నిధిలోనున్న
బాలసంతాన గోపాలమూర్తిని పూజించి మెత్తికొని ధ్యానించువారికి సం
తానప్రాప్తి యగుటలో సంశయము లేదనియు- దీనికి నిదర్శనము- శ్రీశ్రీ
శ్రీ వెలుగోటి సర్వజ్ఞకుమార యాచేంద్ర మహారాజా వార్లిట్లుగావించినం
దున బహు పుత్రవంతులగుటయే యనియు- ప్రథమ పుత్రునకీ స్వామివారి
పేరుగా శ్రీరాజ గోపాలకృష్ణ నామమిడిరనియు- స్వామివారికి పెక్కు
ద్రవ్యము సమర్పించిరనియు- నిచ్చటివారు ముచ్చటగా జెప్పిరి.

(తద్ధ్యాన శ్లోకములు.)

కరారవిందేనపదారవిన్దం। ముఖారవిందే వినివేశయన్తం। వటస్య పత్రస్యపుటేశయానం। బాలంముకున్దం మనసాస్మరామి ॥అని

నేడామంగళములో మంచియడకత్తెర లమ్ముదురు. అట్టివిమరియొకచోట దొరకవు.

ఏప్రెల్ ౧౧వ తేది ఆ॥ నాడు నాగపట్టణములో ప్రవేశించితిమి. అది విశేషించి దొరలున్న స్థలము- ఒకమాత్రపు పహరుగానున్నది- స్త్రీ పురుషులు సాధారణ రూపముగలవారుగానున్నారు- ఈనాగపట్టణము- స్టీమరులకు ఆవుస్థలముగుటయేగాక- దక్షిణహిందూదేశపు రయల్ కంపినీవారి రయల్ పనులు సైతము సేయుబడుచుండుటకు దగినదియై యున్నది. ఇక్కడికి సమీపముందు మీరాసాహెబుయొక్క మసీదున్నది- గొప్ప ప్రాకారములు గలవు- వెండిరేకు తాచిన తలుపులు ద్వారబంధములుగలవు- చూడదగినపని గలిగియున్నది- శ్రీరంగాదులకు మనమువలె పెక్కుజనులిక్కడికిని వచ్చుచుందురు. మీరాసాహెబుయొక్కసామర్థ్యము చిత్రతరమని యిక్కడివారు చెప్పుచున్నారు. సమాధిస్థలపర్యంతము తెలుగువారిని తదితరమతస్థులను పోనియ్యరు- లోపలనేమో గొప్ప పనులు గలవని చెప్పుదురు. లోపలినుండి మొదవ దర్వాజాపర్యంతము మాత్రము పోనిచ్చెదరు. ఆర్కాడు నబాబుమొదలగువారు కట్టించిన మసీదులుంగూడ నయ్యావరణములోనే గలవు- మీరాసాహెబు గోరీయొద్ద నౌబత్తుకూడ వాయింపుచుందురు.

౧౨వ తేది చైత్ర శు॥ సో॥ నాడు శ్లో॥ దర్శనాదభ్రసదసిజన నాత్కమలాలయే। కాశ్యాంతుమరణాన్ముక్తి స్స్మరణాదరుణాచలే॥ ద్వికాశీకమలాలయ ఇత్యాదిమహిమాస్పదమై- హాటకక్షేత్రమనియు- కమలాలయమనే।తమనియు- వల్మీకక్షేత్రమనియు- శ్రీపురమనియు- చమత్కా

రపురమనియు- విజయపురమనియు- నిట్టినామములుగల తిరువాలూరనెడు పంచక్రోశాత్మకమైన దక్షిణకాశీలో శ్రీకమలాయ తీర్థమున కుత్తర పార్శ్వమందున్న సత్రములో ప్రవేశించినారము. ఈ తీర్థము విశాలముగాను- పెద్ద ఘట్టములు మంటపములు గలదిగాను- మధ్యభాగమందు సవృక్షుల తాకంబైన చిత్రమైన గొప్ప మంటపము గలదిగా నున్నయది. ఇ- 3 సత్రములుగలవు. ఊరు విశాలముగా నున్నది- వీధులలో నిసుక తరుచుగ నున్నది. ఇప్పుడు గ్రీష్మము గనుక- గుడిచుట్టునున్న వీధులలోనేమి, అంగళ్లు గల వీధులలోనేమి, మిక్కిలి పొడవుగాను, దీర్ఘతరముగాను, కొబ్బరి చాపలు వగైరాలతో పందిళ్లు వేయబడియున్నవి- సమస్త పదార్థములు సమృద్ధిగా దొరకును- పురుషులు సాధారణముగా నున్నారుగాని, స్త్రీలు విశేష సుందరులై యున్నారు- ఇచ్చటిప్రజలు మధుర ప్రజలకన్న నాజూకుగానుండిరి. సబుమేజస్ట్రేటు ఖచేరీయున్నది. అనేక బ్రాహ్మణగృహ శ్రేణులున్నవి- అనేక ఘట్టములు మంటపములు గుడిచుట్టునున్నవి- గుడిప్రాకారములో ౧౦౮ ఆలయములున్నవి - ప్రథమప్రాకారములో వేయికాళ్ల మంటపమున్నది- గుడికి 3 ప్రాకారములున్నవి.

పూర్వమందు దూర్వాసమహర్షి తపస్సు సేయగా- స్వామివారు పుట్టలోనుండి యావిర్భవించి ప్రత్యక్షమైరి గనుక వల్మీకేశ్వరులని స్వామివారికి పేరువచ్చినది- గుడికి ప్రాగ్భాగమందు సమీపముగా నేదూర్వాస సమాధిగుడి యున్నది- ఇది స్వయంవ్యక్తస్థలము గనుక శ్రీజగన్నాథక్షేత్రభువనేశ్వర క్షేత్రములలోవలె తీర్థప్రసాదములు పండితపామరసాధారణముగా స్వీకరింపుచుందురు- గుడిలో- ౨వ ప్రాకారములోనానావిధప్రసాదములు- అనగా వడలు- దోసెలు - పులిహోర - దధ్యోదనము- శర్కరపొంగలి వగైరాలమ్ముదురు. ఎవరికివారే కొని తెచ్చుకొందురు.

(ఇచ్చటి దేవతలపేళ్లు.)

శ్రీ వల్మీకేశ్వరస్వామివారు యీయన ప్రధానలింగము.

౧ ఈయన భార్య సోమకులాంబ.

౧ ఉత్సవులు- త్యాగరాయ స్వామివారు.

౧ ఈయన భార్య నీలోత్పలాంబ.

౧ కమలాంబ- ఈమె యాదిశక్తి.

సప్తఋషులు బ్రహ్మయొక్క చిత్తస్వాస్థ్యమును గురించి యిచ్చట తపస్సుచేయగా- కమలాలయ తీర్థములోనుండి ప్రత్యక్షమైన మూర్తి- ౨౮ మహాయుగములనుండి స్వామిని పెండ్లాడుటకిచ్చట తపస్సుచేయుచున్న కన్యకయట- ఈమె సమీపమందు సరస్వతీ తీర్థమని యొకబావిదక్షిణముగానున్నది.అందులోని నీరుద్రావినవారికి చిత్తచాంచల్యముపోవునట.ఈ దేవస్థానమునకు రూ ౫౦౦౦౦ లు, రాబడి గలదు- సర్కారువారియధీనముగానుండలేదు- ౫|౬ గురుమహాజనులు స్థానాధికారులుగానున్నారు. ఇప్పుడు బ్రహ్మోత్సవముగనుక స్వామివారు-అమ్మవారు- సపరివారముగా- తేర్లమీదనే వేంచేసియున్నారు.అక్కడనే సేవించినారము తేర్లపైనున్న వేల్పులు, ౧ త్యాగరాయస్వామివారు,౨ అమ్మవారు, (నీలోత్పలాంబ,) 3 గణపతి, ౪ కుమారస్వామి, ౫ చండికేశ్వరుడు- స్వామివారి తేరు గొప్పది- అమ్మవారి తేరంతకన్న కొంచెము చిన్నది, తక్కినవిక్రమక్రమంబుగా తరగతిగానున్నవి,స్వామివారి తేరులాగెడు ౪ మోకులు రెండు మూరల తోపుచుట్టుగలిగి, సుమారు క్రాసైలు నిడుపుగలవిగానున్నవి, ఇవిగాక.—

౧ ఈ తిరువాలూరు శ్రీకాశిక్షేత్రము.

౨ గయేకరే, యనెడు దక్షిణగయ దీనికి ౨ మైళ్ల తూర్పుగానున్నది.

3 తిరుకణ్ణమంగ, భక్తవత్సలస్వామి, విష్ణ్వాలయము, 3 మైళ్లు, పడమరగానున్నది.

ర దక్షిణభాగమందు, ౨ మైళ్లలో, వందోంబాలే గ్రామమున్నది. ఇది యుత్తర గోకర్ణమట, ఈ చొప్పుననిది, పంచక్రోశాత్మక మహాస్థలమని, ౨౮ అధ్యాయములుగల స్థలపురాణములో నున్నట్లిచ్చటివారనిరి.

పూర్వమందు ముచికుంద మహారాజు రాక్షసయుద్ధములో దేవేంద్రునకుసహాయుడై రాక్షసులను జయించినందున దేవేంద్రుడు సంతసించి స్వర్గాధిపత్యామృత పానాదికతిపయదేవధర్మములు వెలిగా మఱియేమి గోరిన నిచ్చెదననియెట, ముచికుందుండందున కానందించి యుద్ధశ్రమము గలిగియున్నవాడగా వున నేడు కోరను, రేపుకోరుదునని బసకువచ్చి నిద్రించియుండగా, దేవేంద్ర పూజితుడగుచున్న త్యాగరాయస్వామి, ముచికుందునకు బ్రత్యక్షమై, నీవు మహారాజువు గనుక సంపదలు గోరబని లేదు నన్ను గోరుకొంటి వేని, భూలోక ప్రజలను నిన్నును, దరింపజేయుచుందునని, యానతీయగా మేల్కొని లేచి సంతసించి, మరునాడింద్రుని పాలికేగి నీ పూజలోనున్న త్యాగరాయ స్వామివారి నిమ్మని ప్రార్థింపగా, దేవేంద్రుడీదేవుని నైతము మినహాయించుకోనని తన పొరపాటునకు తానే నిందించికొని యింటిలోని కేగి మఱి నాలుగైదు త్యాగరాయ మూర్తులను బహుసుందరంబుగా సంకల్పమాత్రంబుననే సృజించి,పాంకంబుగా నలంకరించి, దీనిలో తన త్యాగరాయమూర్తిని నిరలంకారంబుగాను, సంస్కారవిహీనముగాను, కనబడునట్లు చేర్చి సభలోనికి తెప్పించి, యిందులో నీయిష్టమైన మూర్తిని స్వీకరింపుమని తనతోననగా,ముచికుందుడు భ్రాంతిపడి కల్పితమూర్తులు సుందరంబుగానుండగా నందొకదాని గోరిస్వీకరించి బసకుపోయెనట- అటుపైనింద్రుడు తనపురాతనత్యాగరాయమూర్తి తనకు దక్కినందుకు సంతసించెనట, నాటి రాత్రి యాక్షత్రియము స్వామివారు ముచికుందున కెఱిగింపగా- మరునాడువచ్చి విధేయతగా, మునుపటి మూర్తి నింద్రునకిచ్చి వేసి పురాతనమూర్తినే నిర్బం

ధముచేసి కోరుకొనెనట, దానికింద్రుండు కటకటంబడి, తనకతడుచేసిన మే లునుబట్టి యేమియుననజాలక యిదిభగవత్తంత్రముగా గ్రహించి తనమూ ర్తినేగాక, యీనాల్గైదు కల్పితమూర్తులను సైతముముచికుందునకిచ్చి వేసెనట, అటపైని ముచికుందుడు, భూలోకమునకువచ్చి యిక్కమలాల యక్షేత్రము దివ్యంబుగానుండుటంబట్టియు, పురాణమువల్ల దీనిమహిమ ను వినుటంబట్టియు, సిచ్చట నుచ్చవులు లేకుండుటంబట్టియు, సిచ్చట నేయిం ద్రపూజితుడైన, త్యాగరాయస్వామిని ప్రతిష్ఠించెననియు.

౧ ఈ దిరువాలూరులో దేవేంద్రపూజిత ప్రథమమూర్తియు.

౨ ఇచ్చట కాగ్నేయముగా ౧ ఆమడలోనున్న తిరువాంబూరులోనొ క మూర్తియు.

౩ దక్షిణాగ్నేయముగా ౧౦ మైళ్లలోనున్న తిరుకోవిలలో నొక మూర్తియు.

౪ ఈశాన్యముగా ౩ ఆమడలోనున్న తిరునల్లూరులో నొకమూర్తియు.

౫ దక్షిణముగా ౮ మైళ్లలోనున్న తిరుక్కారాయనులో నొకమూర్తియు

౬ ఆగ్నేయము ౩ ఆమడలోనున్న తిరుమల్కాడులో నొకమూర్తియు. తిరుపట్టూరనికొందఱనిరి- ఇది చెన్నపురి కుత్తరముగా ౫ మైళ్లలో నున్నది.

౭ తిరువాలూరున కాగ్నేయముగా ౨౦ మైళ్లలోనున్న వేదారణ్యములో మూలస్థానేశ్వరుడైన శ్రీవేదగిరీశ్వరస్వామి సన్నిధిలో నొకమూర్తియు- ము చికుందుడు ప్రతిష్ఠించెననియు నిచ్చటిపెద్దలు ముచ్చటగా నెఱింగించిరి- ఈతిరువాలూరులోని మహాలింగము స్వయంభువు- యీయనకే వల్మీకే శ్వరుడనిపేరు- ఇందు ౩ ప్రాకారములు- ౪ గోపురములున్నవి-

ఈతిరువాలూరు మహాక్షేత్రమునకీ శాన్యముగా ౨ మైళ్ల దూర ముగా- (శ్లో) వాయుభక్షేణ యస్మిన్మే తాఽకాశ్య మద్వశతత్రయం। తత్ప ంఘటికార్థేన యాశ్రేతు దక్షిణే॥ క్షీరపుష్కరిణీస్నానం, రామపాదా

జ్ఞదర్శనం। యఃకుర్యాత్తర్పణంసోపికోటియజ్ఞఫలంలభేదిత్యాది మహాత్మ్యమునకాటపట్టై హాటకక్షేత్రాంతర్గతమై- సూతాశ్రమమనియు దక్షిణగయయనియు రామకేకరనియు ప్రసిద్ధికెక్కిన గయేకరనెడు శ్రీరామగయాక్షేత్రమొకటిగలదు, అచ్చట శ్రీరామపూజితులైన శ్రీ విశ్వనాథాన్నపూర్ణలును- గణపతికుమార చండికేశ్వరాదులు నున్నవారు ఇదిగాక శ్రీ రుద్రపాదములు- శ్రీ రామపాదములు- కోవెల మంటపమందున్నవి- ఇచ్చట గయలోవలెనే పిండదానాదులు చేయుచుందురు. కోవెలలు చిన్నవి- సాధారణముగా నున్నవి- దక్షులులేక శిథిలప్రాయములై కళ్మలములుగా నున్నవి- తూర్పు ప్రాకారము నొరసి క్షీరపుష్కరిణి యనెడు జలాశయ మొకటిగలదు- దీనినీరు నైర్మల్య రూపరుచులచేత పాలవంటిదెగానే యున్నది. ఊరు చిన్నది- సంపన్నులైన బ్రాహ్మణులు, లౌకికులు ౨౦ యిండ్లవారున్నారు- ఊరికి పడమరప్రక్కనే శ్రీరామ మందిరమున్నది- దానిలో హనుమత్సీతాలక్ష్మణ విగ్రహసహిత శ్రీరామవిగ్రహమున్నది- యీగుడియును- మిగుల శిథిలప్రాయముగానె యున్నది- అర్చకులకంతకన్న జీవనాధారములేదు గనుక మరమ్మతు నిమిత్తము యాత్రికులవలన చందా చేయుచున్నారు-

(ఈదక్షిణగయా మహిమ యెట్లన్నను.)

శ్రీరాములవారు సీతాలక్ష్మణసహితులై వనవాసము చేయుచు నిచ్చటికివచ్చి యున్నప్పుడొక నాటిరాత్రి దశరథాది పితృదేవతలా రాములవారికి కలలో గనపడగా రాములవారిచ్చటి శ్రీ విశ్వనాథాన్న పూర్ణలసన్నిధిలో శ్రీ రుద్రపాదముల యందు పిండప్రదానంబును- క్షీరపుష్కరిణిలో తర్పణంబును-చేసిరనియు- గయలోనైనను పోని దత్తాపహారణ కృతఘ్నత్వాది మహాపాతకములు సైతమిచ్చట నశించిపోవునని స్థలపురాణములో నున్నదనియు- నిచ్చటి పెద్దలు చెప్పిరి- ఇదిగాక యిచ్చటి క్షీరపుష్కరిణి పూ

ర్వమందు రక్తపుష్కరిణిగానే యుండెనట. యిటీవల చోళదేశ మహారాజుతా॥ పశువులకాపరియైన యొక గొల్లవాడు పశువులను మేపుటకై ప్రాంతమునకుతోలుకొనిరాగా నందొక యావుమందను విడిచియీస్థలమునకు వచ్చువరకు దానిపొదుగులోని పాలన్నియు- తనంతటతామే కారిపోయినందున వట్టియావుమాత్రమే మఱలమందలో గలసి రాజమందిరమునకు పోగా- వారు దానికి పాలు లేకుండుటచూచి కాపరి త్రాగివేసినాడని శిక్షించిరట-ఒకనాడా కాపరి శిక్షను సహింపలేక యీయావును వెంబడించిపోయి- యథాప్రకార మిచ్చటికదివచ్చి యెప్పటివలెనే పాలుకారి వట్టిపొదుగుతో వచ్చుచుండుట నిదానించిచూచి- యీసంగతి చోళమహారాజుతో వాడు విన్నవించినవిని యతండాశ్చర్యపడి యిచ్చటికి వచ్చిచూచి యీస్థలమందు భగవత్ప్రేరితుండై త్రవ్వింపగా- సదరు విశ్వనాథాన్నపూర్ణలు స్వయంభువులై ప్రత్యక్షమైనంగని-యపరాధక్షమాపణ పూర్వకంబుగా ప్రార్థించి వారికీ గుడికట్టించి- పూజారాగము లేర్పరించి- తనయావు పాలు కారిన స్థలమునకు క్షీరపుష్కరిణియని పేరు పెట్టిరనియు- క్షీరపుష్కరిణిలో నవగంగ లున్నవనియు, నవగంగ లనగా- ౧ గంగ- ౨ యమున- ౩ సరస్వతి- ౪ గోదావరి, ౫ కృష్ణ, ౬ తుంగభద్ర, ౭ కావేరి- ౮ తామ్రపర్ణి, ౯ సరయువు- గదాయనియు- మఱియు నిట్టిమహిమలు స్థలపురాణములోనున్నవనియుం జెప్పిరి- తిరువాలూరు క్షేత్రమహత్వ్యములో నాగరఖండమునందీ పంచక్రోశ మహిమగలదట. క్షీరపుష్కరిణీత్వరక్తపుష్కరిణీత్వకారణంబులును- తత్సన్నిరూపక కథావిశేషంబులు నందులోనే కలవట.

హాటక క్షేత్రే ప్లక్షవృక్ష చ్ఛాయాయాం గయాయాం శ్రీ విశ్వనాథాది దేవతా సంనిధౌ- అని యిచ్చట సంకల్పము చెప్పుచున్నారు- ఇచ్చటననావిగా, గయలో నక్షయవటము వలెనే ప్లక్షవృక్షము (మఱ్ఱిచెట్టున్నది) అందువలన ప్రక్షవృక్షచ్ఛాయాయాం, అని సంకల్పము చెప్పవలెనట, యీ

వివరము క్షేత్రమహాత్మ్యములోనే యున్నదట.

ఏప్రల్ ౧౩వ తేది చైత్రశు ౯ మం॥ శ్రీ కుంభఘోణము సత్రములో ప్రవేశించినారము-(శ్లో)అన్యక్షేత్రే కృతంపాపం। పుణ్యక్షేత్రేవినశ్యతి। పుణ్యక్షేత్రే కృతంపాపం। వారాణస్యాం వినశ్యతి। వారాణస్యాం కృతంపాపం। కుంభఘోణె వినశ్యతి। కుంభఘోణే కృతంపాపం। కుంభఘోణే వినశ్యతీత్యాది మహిమాస్పదమైన యీ కుంభఘోణక్షేత్రము-పంచక్రోశ భాస్కరక్షేత్రమట. చోళదేశములోనే చేరినది, తంజావూరుజిల్లా- కుంభఘోణము తాలూకా.

ఇచ్చట శ్రీశృంగేరీజగద్గురు మఠముతప్ప- తక్కిన కుట్టకుట్టమఠములు, అనగా, అన్నిమతములవారి కొద్దికొద్దిమఠము లున్నవట- ౧౨ వేల కధికముగానె బ్రాహ్మణగృహము లున్నవి- ఊరు బహుసుందరముగాను, విశాలముగాను, సంపన్నులు గలదిగాను, నానావిధములైన పెక్కంగళ్లు గలదిగాను, అనేక దేవాలయ తీర్థములు గలదిగాను- సర్వదా యాత్రాపర భూయిష్ఠమైనదగాను, ప్రకాశింపుచున్నది.

(ఇచ్చటి దేవస్థాన విశేషములు.)

దేవతలు.	వారిభార్యలు.	వారిరాబడి.
౧ కుంభఘోణేశ్వరుడు... ...	మంగళాంబిక... ...	రు ౧౨౦౦౦
౨ శ్రీరామస్వామివారు. సాలగ్రామశిల- హనుమదాదిసహితులు.	సీతాదేవి.	౫౦౦౦
౩ శార్ఙ్గపాణిస్వామి...	కోమలవల్లి.	౮౦౦౦
౪ చక్రపాణిస్వామి...	విజయవల్లి.	४౦౦౦
౫ నాగేశ్వరుడు, ...	జ్ఞానప్రసూనాంబ.	౬౦౦౦
౬ సోమేశ్వరుడు, ...	సోమసుందరి.	౩౦౦౦

౭	బాణపురీశ్వరుడు.	బాలాంబ.	౨౫౦౦
౮	అవిముక్తేశ్వరుడు.	అమృతకుచాంబ ఉరఫ్ అమృతవల్లి.	3000
౯	శ్రీకాశీవిశ్వేశ్వరుడు	అన్నపూర్ణాదేవి.	3000

వీరిగుడిలో- ౧ గంగ, ౨ యమున, 3 సరస్వతి, ౪ గోదావరి, ౫ కావేరి, ౬ కృష్ణ, ౭ తుంగభద్ర, ౮ తామ్రపర్ణి, ౯ సరయు) అనెడు నవ కన్యకల విగ్రహములున్నవి.

౧౦	ఐరావతేశ్వరుడు- ...	అభయాంబ.	౨౦౦౦
౧౧	గౌతమేశ్వరుడు.	త్రిపురసుందరి, ...	3000
౧౨	భూవరాహస్వామి.	అమ్మవారు లేరు.	౮౦౦౦

౮ శివాలయములు. — — — —	రాబడి రు 3౪౫౦౦
౪ విష్ణ్వాలయములు. — — — —	రాబడి రు ౨౫౦౦౦
౧౨ కి. ——————————	రు ౫౯౫౦౦

౧ కుంభఘోణేశ్వరునకు- బ్లాంసు వాద్యమున్నది. నేడు వెండి వృషభవాహనమందు వేంచేపుచేసి యుత్సవము చేసినారు. అమ్మవారు మంగళాంబ- యీమెకు నట్టివాహనమే- అమ్మవారు చతుర్భుజములుగలిగి నవ్వుచున్నట్టున్నారు.

౨ చక్రపాణిస్వామి- అష్టభుజుడు- త్రినేత్రుడు- జటామండలధారి. బ్రహ్మాగ్నిసూర్యసహితుడునై యుండెను. తొల్లి బ్రహ్మాగ్నిసూర్యులకు ప్రత్యక్షమయ్యెనట. అమ్మవారు విజయవల్లి- చతుర్భుజ- స్వామికి రత్నకవచాదులున్నవి.

3 శార్ఙ్గపాణిస్వామి- అమ్మవారు కోమలవల్లి- యీధ్రువమూర్తికి కన్ను, ముక్కు, నోరు, వీనివిభాగము కనబడదు. ఉత్సవమూర్తి- బహుసుందరముగానుండెను- స్వామివారి గుడి కుభయపార్శ్వములయందు నాల్గు నాళ్లేసి రాతిచక్రములును- నాల్గునాళ్లేసి రాతియేనుగులును గలిగి, ప్రాక్ష

నట్టుకనంబడుచున్నది. స్వామివారు దక్షిణశిరస్కులుగా శయనించియున్నారు. అయిదు రంగములలోనిది యొకరంగమట- ఉత్సవమూర్తికి యిరుప్రక్కలను శ్రీదేవియు భూదేవియునున్నారు- ధ్రువమూర్తికి నాభికమలమందు బ్రహ్మ యుండెను. ఈ స్వామివారు శ్రీరంగనాయకులవారువలె శేషశాయియై యున్నారు. ఆలయపులోని గోడలమీద తత్తద్దేవతలున్నారు. తంజావూరు తులసీమహారాజావారు సమర్పించిన రు ౭౦ వేలరూపాయీలు వెలగల రత్నఖచితశౌర్జమున్నది. చూచితిమి, సుందరముగానే యున్నది.

౪ పట్టాభిరామస్వామివారు—శ్రీహనుమత్సీతాలక్ష్మణభరతశత్రుఘ్నసహితులై సాలగ్రామశిలానిర్మితవిగ్రహనిత్యసన్నిహితులై- బహుసుందరముగానుండిరి. ఏకసింహాసనమందే సీతారాములిద్దరును వేంచేసియున్నందున- సీతమ్మవారికి వేరే మందిరము లేదు.

౫ నాగేశ్వరుడు- బాణలింగము- ప్రతి చైత్ర బ ౫ మొదలు ౧౦ దినముల వఱకు-(అనగా) అమావాస్య వఱకు సూర్యపూజ జరుగుచుండునట- (అనగా) సూర్యకిరణములు గుడిలోనున్న శ్రీ స్వామివారి శిరస్సుపైని తగులునందురు. ఇది చిత్రమహిమయని కొందఱును- చైత్రమాసము సమకాలము గనుక సూర్యోదయకాలమునకు కిరణములు స్వామిపైని వ్యాపించునట్లు సరిచూచి గుడి కట్టించిరని మతాంతరులు కొందఱు నందురు. అంమవారు బృహన్నాయకి యీమెనే జ్ఞానప్రసూనాంబయని చెప్పుదురు. నటేశ్వరద్వారమందు గొప్పజాతి యేనుగులున్నవి. ఈ గుడిలోనే దక్షిణమందు యముడున్నాడు. ఈ యముని సేవించిన వారికి యమలోక ప్రాప్తి యుండదట అనగా నరకప్రాప్తి లేదనుట.

౧	శ్రీరంగములో. —	కస్తూరిరంగనాయకులు.	ఇవే పంచరంగములు- వీరే పంచరంగనాయకులు- అని కొన్దఱు చెప్పిరి
౨	శ్రీరంగపట్టణములో —	కావేటిరంగనాయకులు.	
౩	కుంభఘోణములో —	శార్ఙ్గపాణిరంగనాయకులు	
౪	మాయవరములో. —	పరిమళరంగనాయకులు.	
౫	[illegible]లో. — —	వటరంగనాయకులు. —	

(ఇచ్చటి తీర్థములు.)

౧ ఉత్తరమంటున్న కావేరీనదిలో- ౮ ఘట్టములున్నవి- ఘట్టమునకొకటి-
చొ॥ ౬౬ షట్ షష్టికోటి తీర్థములున్నవట.

౨ సూర్యతీర్థము.

౩ సువర్ణతీర్థము.

౪ సింహతీర్థము.

౫ మామఘ తీర్థము- ఇదే ప్రధానతీర్థము- ౧౨ యేండ్లకొకసారె బృహస్పతి సింహాగతుడగుటయు- ఫాల్గుణ శుద్ధపూర్ణిమయు- శుక్రవారమును యీ మూడును గూడినప్పుడు- మామఘ తీర్థస్నానము విశేష ఫలప్రదమట- అప్పుడు- మూడు నెలలు గంగయిందులోనుండునట- సంవత్సరమున కొకమారు మాఘఫాల్గుణములలో గంగయీ తీర్థములలోకివచ్చునట- కావేరిలో- ౮ ఘట్టములు కలిపి- ౮౦౦౦౦౦౦౧౨ యెనిమిది కోట్లపన్నెండు తీర్థములున్నవట——సకలభాషలు తెలిసి- సకలక్షేత్రములు సేవించిన అష్టపుత్రి వైద్యనాథ శాస్త్రిగారి కుంభఘోణ విశేషములు చెప్పినారు. వీరి వంశచరిత్ర- పూర్వము పార్వతి కల్పవృక్షము కావలెనని కోరగా శివుడు స్వర్గస్థానీయ కల్పవృక్షమును తెచ్చియు- దేవేంద్ర ప్రార్థన వలన దానికి- నారికేళ వృక్షరూపమును కల్పించి- పార్వతికొసంగగా- శివమాయకు మెచ్చి దానిస్వీకరించి- పార్వతి తనయుద్దేశప్రకారము నిత్యదానపర్యాయములో- శివుడిచ్చిన యీ నారికేళవృక్షమును - తత్కాల సన్నిధి వర్తులైన ఈ యష్టపుత్రి వారికి దానముగా నిచ్చేనట- నాటనుండియు వీరి వంశస్థులకిచ్చటి గుడిలో ప్రథమ గౌరవ సత్కారము లిప్పటికిని- జరుగుచున్నవట——ధిగుళ్లు- మొగ్గలు- పువ్వులు- పిందెలు- కాయలు-పండ్లు- యెల్లప్పుడును గలిగియుండుటచేతను- కొబ్బరిచెట్టు భూలోక కల్పవృక్షమని శివుడు పార్వతికి బోధపరచెనట- అఘటితఘటనా సమర్థులగు పార్వతీపరమేశ్వరులకిది యొకలీలగదా——కావేరీతీరములయందు కొబ్బరితోటలు వగైరాలు తఱుచుగా సాంద్రముగా నున్నందున బహు నేత్రో

త్సవముగానుండును. మంచిపంటగల భూములు. స్త్రీపురుషులు తెలుచుగా సుందరులే కలరు- అందులో స్త్రీలు విశేషసుందరులు- తిరుచినాపల్లి మొదలు కుంభకోణము వరకు కొబ్బరి నూనెతోనే మిఠాయీలు చేయుదురు.

౧౮౩౬ సం॥ యేప్రేల్ ౧౩వ తేదికి సరియైన వ్యయసం॥ చైత్రశు ౧౧ బుధవారము ఉదయకాలమునకు మధ్యార్జున మహాక్షేత్రములో నాటుకోటి సత్రములో బసచేసినారము- యీసత్రము సుమారు ౫౦ వేల రూపాయీలు ఖర్చుచేసి కట్టించిరట- సుందరముగాను బటువుగాను విశాలముగానున్నది, ౧౦ నల్లశానపుజాతి స్తంభములు, పైవంచపాళీనున్నవి- ౨ ద్వారబంధములున్ను- యీజాతితోనే చేసినారు- చిత్రమైనపనిగలిగియున్నవి- సాలగ్రామ శిలలవలె మిక్కిలీ నునుపుగలిగియున్నవి- జాతి పలకతోనే డాబాలు కట్టినారు- యెంతమందికైనా యన్నము పెట్టుదురు- రాజులు మొదలైనవారికి దీనిని కలిసే వేరే వేరే సత్రపు భవంతులిట్టివేయున్నవి. గ్రామవీధులు విశాలముగానున్నవి. ద్వారముఖపార్శ్వములయందు కొబ్బరిచెల్ల శ్రేణులున్నవి. కావేరీతటములయందు విశేషముగా టెంకాయతోపులున్నవి. తంజావూరు మహారాజావారి జ్ఞాతియైన అమృతసింగమహారాజుయొక్క సుందరమైన నగరున్నది. ఆయన చనిపోయిన తర్వాత వారితాలూకు ౫।౬ లక్షలతాలూకా జాతులవారికి దఖలుపడినందున ఆయన భార్యకిప్పుడు నెల౧కి రు౫౦౦లు తఖ్జీయిచ్చుచున్నారట. ఆ యమృతసింగ మహారాజావారి శ్మశానముపైని మంచి సుందరమైన గుడి సప్రాకారముగా కట్టినారు. అదికావేరీ కుత్తరతీరమందున్నది. యెటుచూచినను గుడియొద్దనుండి యరమైలు దూరముగా గుడి చుట్టును గోపురములకెదురుగా వీధులు గలిగి గ్రామమొకపాటి సుందరముగానున్నది. యిసుకనేల- ఊరికుత్తరముగా కావేరియున్నది- యిట్టిమహాక్షేత్ర

[illegible] గా మధ్యమందు నాలుగు గోపురములు- అయిదు ప్రాకారము లు యేడు ద్వారములు కలిగి- గొప్పదియు సుందరమైనదియునగు గుడితొను కట్టగలదు. ఈ గుడిలో శ్రీమధ్యార్జునస్వామివారు వేంచేసియున్నారు. ఈ స్వామి పేరు మహాలింగేశ్వరుడు- యీయనగుడిచుట్టు ననేకదేవాల యములు తిరువాలూరిలోవలెనేయున్నవి- స్వామికి షట్కాలాగమపూజ యథావిధిగానే జరుగుచున్నది- లోమశౌషిమహర్షులిచ్చటనే తపస్సుచే సి తరించిరట- యీక్షేత్రములో మొట్టమొదటమూకాంబికయనేడుపరా శక్తి శివుని గురించి చిరకాలము తపస్సుచేయగా తేజోమయుడైమహాలిం గేశ్వరుడు ప్రత్యక్షమయ్యెనట- ఆ తేజస్సునకోర్వజాలక- అమ్మవారుప్రా ర్థించగా- తనయుగ్రతేజస్సు నుపసంహరించి- యీమహాలింగేశ్వరరూ పముగా శాంతమూర్తియై యావిర్భవించెనట.

ఇంద్రుడు బ్రహ్మహత్యావిమోచనము గోరి యిచ్చటనే తపస్సు సేయగా బ్రహ్మహత్య విడిచెనట- ఆ బ్రహ్మహత్యయొక్క మూర్తి- మోకాళ్లముడుకాల మీద శిరస్సుంచుకుని విచారింపుచున్నట్టు గుడితో॥ రెండవప్రాకారపుద్వా రదక్షిణభాగభిత్తికా కోణమందు డాగియున్నట్లున్నది - చోళదేశప్రభువు గోపురప్రాకారమంటపాదులు కట్టించెనట- వెలిప్రాకారప్రదక్షిణమును- అశ్వమేధప్రదక్షిణమందురు- కుంభఘోణములోవలెనే గుడియెదుటవి శాలమంటపమున్నది- కైలాసనాథనటేశ్వరాదులు రెండవప్రాకారము లోనున్నారు, సింహతీర్థమిచ్చటనేయున్నది-దీనికెదురుగా- శ్రీసుబ్రహ్మణ్యే శ్వరస్వామివారున్నారు. ఈ రెండవప్రాకారములోనే బృహత్కుచాంబ యనెడు (బృహదంబ) అనెడు పేరుగల అమ్మవారు స్వామికి దక్షిణపార్శ్వ మందున్న మందిరములోనున్నారు. ఈ యమ్మవారి సన్నిధి మంటపములో నాలుగు వేదముల పఠనపాఠనములు జరుగుచున్నవి. అమ్మవారుబహుసుం దరమూర్తిగానున్నారు. మంచిమంచి యలంకారములున్నవి. వేదవేత్త

లు పెక్కండ్రున్నారు. వాటుకోటిసెట్లు సంపూర్ణాధ్యాపకులనుమూడు వేదముల వారిని- శాస్త్రజ్ఞులను సమృద్ధిగాపోషింపుచు విద్యార్థులకు సమృద్ధిగా నన్నవస్త్రములిచ్చుచు- వేదాదివిద్యలను చెప్పించుచున్నారు- ౭౦-౮౦ మంది విద్యార్థులున్నారు. ఇచ్చట వాజిపేయాంతక్రతు కర్తలు పెక్కండ్రు గలరు. స్వామివారికి లక్ష పైకము రాబడిగల దేశమున్నదట- బహుద్రవ్యము నిలవగానున్నదట, యీ ద్రవ్యమే ఖర్చుచేసి స్థానాధికారి చప్టావగైరాల మరంమతులు చేయించుచున్నాడు- స్వామివారికి వెండి వృషభాదివాహనములనేకములున్నవి, గొప్ప తేరులైదున్నవి. పుష్యశు౧౫కి విశేషోత్సవమగునట- చైత్ర వైశాఖాశ్వయుజ కార్తీకాదులలో మంచి మంచి యుత్సవములును జరుగునట- శ్రీస్వామివారి గుడికి ప్రాగ్ద్వారపార్శ్వమందే కారుణ్యామృత తీర్థమున్నది. కావేరీదక్షిణతీరమందూరును కలసి చిరకాలబ్రాహ్మణప్రతిష్ఠితమైన శ్రీకాశీవిశ్వనాథాన్నపూర్ణాగణపతికుమారచండికేశ్వరభైరవాదులుగల సుందరమైనయొక చిన్నమందిరమున్నది- స్నానముచేసి వచ్చువారు దర్శనాభిషేక పూజాదులు చేయుటకుపయోగముగానున్నది. స్థాపకుడు సన్యసించినపైని యీ గుడికుత్తరపార్శ్వమందు తదీయ సమాధిస్థలమందు కట్టించిన గుడియు సుందరంబుగా నేయున్నది.

కావేరీతీరమందు ౩౬ స్తంభములును నాదుమీద సుందరమైన గుడియును నాలుగు మూలలను నాలుగు గుమ్మీలవంటి గుడులునుగలిగి- అభిషేకవారిమంటపమను పేరు గలదిగా నొక గొప్పమంటపముగల కల్యాణతీర్థమున్నది- పుష్యశు ౧౫ కిచ్చట దివ్యమైన యుత్సవము జరుగునట- కారుణ్యామృతతీర్థము- సింహతీర్థము- యివిగుడియావరణములోనే యున్నవి మఱియు ననేక తీర్థములు గ్రామముకు చుట్టునున్నవని కొందఱును- అనేకములనగా ౪౦ యిరువదియేయని కొందఱును చెప్పినారు- ఇట్టి

యీ మహాక్షేత్రములో దేవతలను సేవించికొని గ్రామస్థులవలన దేవతామహిమలువిని సంతసించి నాటుకోటి సత్రములో మధ్యాహ్నమందు వంటచేసికొని భుజించి యీ రాత్రికే మాయూరక్షేత్రమునకు పోయినారము. కుంభఘోణమునుండి మధ్యార్జునమునకు జన ౧కి రయల్ చార్జీ ౧క అణా మధ్యార్జునమునుండి మాయవరమునకు రయల్ చార్జీ అ-౨॥.

యేప్రెల్ తే ౧౮ది రాత్రికి మాయూరక్షేత్రములో నాటుకోటిసత్రములో బస- ఈ సత్రము మధ్యార్జునసత్రమువలెనున్నది- అయితేమానికంభములు సుందరముగానున్నవి-దిగువ పంచపాళీకిఱాతి స్తంభములును-ద్వారబంధపుపనియు బహు చిత్రంబుగానున్నవి- బంగళామాదిరిగా రంగులువేసియున్నారు- విశాలముగా నాలుగు భవంతులు గలిగియున్నది-వంట చేసికొనెడు సత్రమొక్కటియు. నీదాలిచ్చు సత్రమొక్కటియు- గలవు-మొదటి సత్రములో నెందరికైన నన్నము పెట్టుదురు- గ్రామమధ్యమందు కావేరీశాఖయున్నది గాని- నీరు లేదు - అయినను మంచియిటిక నూతులు గలవు బారెడు త్రాడు చాలును- స్నానపానములచ్చటనే చేయుదురు- తామర కొలనొకటియు- ౭।౼ కోనేళ్లును గలవు- గ్రామము గొప్పదే- పెక్కంగళ్లున్నవి- టెంకాయతోపులు - అరిటితోపులు - పుష్పవనములు- పెక్కు-గలవు- ఊరు మిక్కిలి గొప్పదిగాను- విశాలముగాను-సుందరముగాను- విశాలవీధులుగలదిగాను- మంచిరోడ్లు గలదిగాను, వాజూకు తక్కువమైన స్త్రీపురుషులు గలదిగాను, మూర్ఖభూయిష్ఠముగాను, ఉన్నది. ఇచ్చట సత్రములుండ బట్టిగాని లేనిచో బసలేదొరకవు, మరునాడు చైత్ర శు౧౧ బు॥ శివకేశవులను సేవించితిమి.

౧ కావేరీ శాఖకు దక్షిణభాగమందు మాయూరేశ్వర నామముగల స్వయంవ్యక్త శివస్థలమున్నది. అమ్మవారిపేరు అభయాంబిక - యీ యుభయులకు ప్రత్యేకాలయములే మంచి పనిగలిగి ప్రకాశింపుచున్నవి.

౩ ప్రాకారములు ౮ గోపురములు కలవు. అందులో ప్రాగ్గోపురమునకు ౧౧ అంతస్తులున్నవి ఆ గొప్ప తేరులున్నవి అనాదిస్థలము వైశాఖ మాసములో బ్రహ్మోత్సవమట. గణపతి, కుమారస్వామి, సభాపతి, మొదలైనయనేక దేవతలయొక్క మందిరములు మయూరనాథుని గుడిచుట్టు నున్నవి. తగుమాత్రపు వాహనములున్నవి బ్రహ్మతీర్థము అగస్త్యతీర్థము మొదలైన తీర్థములైదారున్నవి బహిఃప్రాకారములో కొన్నిచోట్ల మరమ్మతు చేయుచుండిరి కోవెలయావరణము విశాలముగానే యున్నది దేవతాప్రతిమలు సుందరముగానేయున్నవి పూజావినియోగములు భక్తి శ్రద్ధాపురస్సరముగానే జరుగుచున్నవి స్వామివారిగుడిపని బహుచమత్కారముగానున్నది.

ఆ కావేరీశాఖకుత్తర భాగమందున్న తిరువందళూరిలో శ్రీపరిమళరంగనాయకులవారి మందిరమున్నది. స్వామివారికి నాల్గుభుజములున్నవి శిరోభాగమందు సూర్యుడు నాభియందు బ్రహ్మ పాదములయందు చంద్రుడు గోడలమీదనుండిరి వామాంతర్ద్వారమందు గంగయు దక్షిణాంతర్ద్వారమందు కావేరియునున్నారు యీగంగాకావేరీ విగ్రహంబులును శ్రీభూసహితమైన స్వామివారియర్చా విగ్రహంబును సుందరముగానెయున్నవి. చోళదేశరాజప్రతిష్ఠయని కొందఱును స్వయంవ్యక్తమని కొందఱును చెప్పిరిగాని స్వయవ్యక్తమేయై పంచరంగములలో నొకటియై యుండుట నిజము అయితే చోళదేశరాజు మందిరగోపురప్రాకార మంటపాదులు కట్టించి నిత్యోత్సవాదిసకలోత్సవ నిబంధనములు చేసినందున తత్ప్రతిష్ఠగానే చెప్పుచున్నారని తోచుచున్నది.

౩ అమ్మవారు శ్రీరంగనాయకి స్వామిగుడికి కుడివైపున వేరేగుడిలోనున్నారు ఆండాళమ్మవారు స్వామికి వామభాగమందుండిరి నిత్యపూజలనుకూలముగానే జరుగుచున్నవి. శ్రీరంగనాయకియొక్క చక్కనిముఖమంటప

పాళము- స్తంభములకు మీదిభాగమందును- కప్పికి దిగువను (అడుగున) విచిత్రతరమైన పనియున్నది- నాలుగుస్తంభములను వ్రేలాడుచు ౫ అయిదేసిగుండీలుగల యేకాండపుఱాతి గొలుసులు నాలుగు విచిత్రముగానున్నవి-గుడికి. ౩ ప్రాకారములు- ౧ గోపురము- కలవు. రథమంటపము సుందరముగానున్నది.

౪ మాయూరనాధ రంగనాథమందిరములు సుమారు రెండు మైళ్ల దూరములోనున్నవి-

౫ ధర్మపురపు తంబూరురాయడు ప్రతిష్ఠించిన విశ్వేశ్వరుని మందిర మొకటి సుందరముగా. మధ్యప్రదేశమందున్నది- యజియు వైదారుమందిరములు గ్రామమందున్నవి-

దక్షిణోత్తరములకు రెండుమైళ్లును- ప్రాక్పశ్చిమములకు మూడు మైళ్లను- సుమారుగా గ్రామపరిమితిగలదు.

౬ ౬౦౦౦ మయూరేశ్వరునకుగల రాబడి- ఆరు వేల రూపాయీలట.

౫౦౦౦ రంగానాయకులకుగల రాబడి- అయిదు వేలరూపాయీలట.

౧ మయూనారనాథుని కార్యములు తంబూరునాయని యధీనములై యున్నవట.

౨ పరిమళ రంగనాయకుని కార్యములు సర్కారు నియమించినపంచాయతిదార్ల సెలవుమీద జరుగుచున్నవట.

౧౦౦౦ వేయి బ్రాహ్మణ గృహంబులును- ౪౦। ౫౦ నలుబది యేబది వైష్ణవగృహంబులున్నవి.

ఈ గ్రామము తంజావూరు జిల్లాలో చేరినదియు- తత్తుల్యమైనదియు- గనుక జెడ్జీవగైరా దొరలఖచేరీలున్నవి. ౧ ఆసుపత్రియొకటియు- మిటిక్లేషస్ వరకు చెప్పగల స్కూలొకటయు గలవు. వీధిమార్గములిసుకమన్ను కలసియున్నవి. కావేరీశాఖయొకపాటిదిగానున్నది. అది ప్రాలుగా కట్టి రోడ్డుపోసినారు ఊరిలో నచ్చటచ్చట మంచిమంచి మహాడీలు బంగళాలు- బవంతులు- పుష్పవనములు- తోటలు- వగైరాలు కలవు రయల్

స్టేషను మొదలు- నాటుకోటి సత్రమువరకు ౧॥ మైలున్నర దూరముగల దు- తిరువందళూరు సుమారు మైలుండవచ్చును - గుఱ్ఱపుబళ్లు, యెక్కాలు, కనబడలేదు- యెడ్లబండ్లు విరళముగా కనబడినవి- ఫలపుష్పవస్త్రభూషణాది సకలాభీష్ట పదార్థములు వలసినన్ని దొరుకుబజారులున్నవి.

మాయవరము మొదలు- వైద్యనాథమువఱకు రు ౦- ౦-—౬ ఒకటిన్నరయణా రయల్ చార్జీయిచ్చి-

యేప్రెల్ ౧౬వ తే॥ ఉదయానకు వైద్యనాథక్షేత్రములో నాటుకోటిసత్రములో ప్రవేశించినారము- ఇదియు పైనివ్రాయబడిన సత్రమువలె నవ్నుతముగాను విశాల రమణీయముగానున్నది. దీనివెనుక మందికోనేరున్నది- శ్రీవైద్యనాథస్వామి గుడికి 3 మూడు ప్రాకారములు- ౪ గోపురములు కలవు పడమరగోపురము తప్ప తక్కిన మూడుగోపురములు- సమీపముగానేయున్నవి. ప్రాక్పశ్చిమగోపురములు ౯ లొమ్మిదేసి ద్వారములు గలవిగానున్నవి గుడి మిక్కిలి గొప్పదికాదుగాని బహు రమణీయముగానున్నది. రెండవప్రాకారములో మందిరములు చుట్టునుగలవు,స్వామివారుపశ్చిమాభిముఖముగానున్నారు- సన్నిధిలోనున్న స్తంభములపని సుమారుగా మధురలోనున్న స్తంభముల కున్నట్టున్నదిగాని శిల్పవిశేషనుమాత్రమధికముగానున్నది. దక్షిణాభిముఖముగా బాలాంబిక సన్నిధిలోనున్న గర్భాలయములోనున్నది. స్వామిగుడి కొకభాగమందు చటనాథుడనెడు దండపాణి విగ్రహమున్నది. అక్కడనె ౧। ౨ మైళ్లెక్కగా దండనాథ ధ్రువమూర్తియున్నది. దానికెదురుగా శ్రీరాముల వారు జటాయువును దహనము చేసిన గుండమున్నది- ఇదే జటాయువు మృతిబొందిన చోటని కొందరనిరి. అమ్మవారి సన్నిధిలో ౧౦।౧౫ చిల్కలపంజరములున్నవి- సిద్ధామృతంభని యొక తీర్థమున్నది- కుమారస్వామిని ముద్దుకుమారుడందురు-కార్తికములో కృత్తికానక్షత్రమునాడు లోకోత్తరమైన యుత్సవము కుమార

స్వామికి జరుగును. అప్పుడు పెక్కు జనము వచ్చునట- ప్రార్థనలు చె ల్లింపుచుందురట. అభీష్టసిద్ధియనగుచుండునట. అందులో సంతానకాము లకవశ్యంబుగా సంతానప్రాప్తియగునట.

శ్లో॥ బాలేశవైద్యనాథేశ। మహాపాపహరేతిచ।
పఠేన్నామత్రయంనిత్యమ్। భవరోగనివారణమ్॥

అని యీస్వామిమహిమను చెప్పుదురు. యెట్టివారికైనను స్వామి సన్ని ధికి రాగానే- మనసు బ్రహ్మానందమగ్నమై పులకాంకురములుదయించక పో వు- ఇట్టి స్వామిని సేవించినారము- తులసిపుష్పాలు- పద్మములు మొదలైన వానితో జేర్చి విచిత్రతరములైన మాలికలు గూర్చి యమ్ముదురు. ఇదివరకి ట్టిచక్కనివి చూడలేము. ఊరు విశాలవీధులు గలదే గాని మిగుల సుంద రంబుగానుండలేదు. టెంకాయతోపులు- అరటితోటలు- విశేషించికలవు యీరోజున మాధ్యాహ్నికమిచ్చటనేచేసికొని జన౧కి రు౦-౦- అణా చొ॥ రయల్ చార్జీ యిచ్చికొని పగలు రెండు గంటలకు రయలెక్కి- ౧॥ రెం డున్నర గంటలోగానే చియ్యాళీ క్షేత్రములో ఉత్తర గోపురోత్తర వీధి లో దిగినాము-

చైత్ర శు౹౹౩ శు॥ సరియైన ఏప్రెల్ ౧౬వ తేది- సాయంకాలమం దు స్వామిని సేవించినారము- ౧ స్వామిపేరు బ్రహ్మపురీశ్వరుడు- ౧ అమ్మ వారిపేరు త్రిపురసుందరి- వీరుప్రత్యేకాలయములలో మధురలోవలె వు న్నారు. అమ్మవారి గుడికెదురుగా బ్రహ్మతీర్థమున్నది- అదిమనోహర మురుచ్యమునగు జలముగలిగి యున్నది- నిత్యము- వేదత్రయపారాయణజ రుగుచుండును- సుమారు ౧౦౦గురు వేదవేత్తలున్నారు. అమ్మవారికి ద క్షిణముగా ప్రాకారద్వయముగల స్వామివారి గుడిసభాపత్యాదివరివేష్టి తమై సుందరముగానే యున్నది- అనేక దారువాహనములు కొన్ని లోహ వాహనములును గలవు- గుడిచుట్టు ననేకదేవతామందిరములును- లింగము

లును- భక్తవిగ్రహశ్రేణులును- గలవు- పువ్వులు- వస్త్రు వగైరా యంగళ్లు గుడిలోపలనే యున్నవి.

ఈ బ్రహ్మపురీశ్వరస్వామివారి మందిరమువెనుక దానికన్న వడమాత్ర గాను కించిదున్నతముగాను వేరొక మందిరము సుందరమైనదున్నది- దీనికి దానికిని సంధిగోడ యొక్కటే- యీ యున్నతమందిరమునే కొండయనియు- కొండనే మందిరాకారముగా తీర్చికట్టిరనియు- కించిదున్నతమైన కొండమీద గుడి తీరుగా శిఖరము కట్టిరనియు- నిట్లు పరిపరివిధములుగా- చెప్పిరి- నామట్టుకు చూడగా- కొండమీదగుడిగా శిఖరము తీర్చికట్టినట్టే కనంబడుచున్నది—అడుగునుండి శిఖరము వరకు గొప్పదేవాలయము వంటి యౌన్నత్యవైశాల్యములుగలిగి యున్నది.

స్వామివారికి ప్రదక్షిణము సేయుచు నుత్తరపార్శ్వమునకు రాగా- పెద్దగుడికి మెట్లున్నవి- ఆ మెట్ల వెంబడిని- కొంతదూరము తూర్పుగాను- కొంత దూరము దక్షిణముగాను- యెక్కి పోగా- ప్రాఙ్ముఖముగా మహోన్నతములైన యుమామహేశ్వర విగ్రహములు రెండు తత్పరివారదేవతాసహితములై యున్నవి—యీయావద్విగ్రహంబులును- పైనినాదినట్లున్న చప్పరంబును- కొండ దొలిచి నిర్మించినట్టే కనబడినవి.

ఇట్టి శ్రీమదుమామహేశ్వరులను సభక్తికముగా సేవించికొని- తొంటి మెట్లగుండా దక్షిణాభిముఖముగా పోయిపోయి- పశ్చిమాభిముఖముగాను తీకొన్ని మెట్లెక్కిపోగా- నచ్చట దక్షిణాభిముఖముగానున్న(చట)శరభాఘుడనెడు దేవుని దర్శనమగును- శరభావతారము యొక్క మహోగ్రతను సహింపజాలక బ్రహ్మాదిదేవతలు ప్రార్థింపగా- దిగంబరముగా శాంతమై నిల్చిన శరభవిగ్రహమిదేయని స్థలజ్ఞులనిరి- ఇతనినే కాలభైరవుడనె కొందరనిరి- ఈయనకు ప్రతిశుక్రవారమునాడు పునుగుజవ్వాదితో నభిషేకించి పూజింతురు- దైవవశంబున మేము చేరినదియు శుక్రవారమైనం

ధ్వజ తదుత్సవమును ధృగుత్సవముగాజ్ఞాధి ధ్యేంతయు సంతసించితిమి.

ఇట్లు సాయంకాలమందు దర్శనము చేసి సేవించికొని- మఱల మును పెక్కిన మెట్లుదిగివచ్చి- అంతటినుండి కొంతవఱకు దక్షిణముగాను- కొంతవఱకు పడమరగాను ప్రదక్షిణముగా పోవుచుదిగి- తదుత్తరపార్శ్వమును చుట్టిక్రమ్మర బ్రహ్మపురీశ్వరుని సన్నిధికి చేరినారము.

ఈ శరభనాథుని దర్శనమునకు పెక్కండ్రు గుంపుగుంపులుగా వచ్చుచు పోవుచుండుటవలనను- సన్నిధి స్థలమిరకటముగా నుండుటవలనను- మిగుల శ్రమకరంబుగా నుండును— ఎక్కినది మొదలు దిగిన వఱకు ౨౦౦ మెట్లుండును. కొంతపర్యంతమిద్దగు సరిగా పోవచ్చును- కొంతవఱకు నొకక్కడుగానే పోవలయును. మూడవ ప్రాకారములో నున్న శ్రీత్రిపురసుందరీదేవి కెదురుగా బ్రహ్మతీర్థమున్నది. ఇప్పుడు బ్రహ్మోత్సవము గనుక యీ నాటియుత్సవము మేమును కన్నులార జూచితిమి-ఉత్సవమంటపము దక్షిణాభిముఖముగా విశాలమై యీమూడవ ప్రాకారములోనే స్వామి సన్నిధియున్నది-

౧- జ్ఞానసంబంధమూర్తి... ... పుష్పకము- రమ్యమైనదే....
౨- గణపతి. ... ... మూషకవాహనము-సొగసైనదే
౩- వల్లీదేవసేనాసహిత కుమారస్వామి. మయూర వాహనము మనోహరమైనదే.
౪- ఉమామహేశ్వరులు. .... నందివాహనము-సుందరమైనదే.
౫- త్రిపురసుందరి. ... ... సింహవాహనము-జగన్మోహనమైనదే.

వీరికి సాయంకాలము మొదలు ౧౦ గంటల రాత్రి వఱకు గుడిలోనే సోత్సుముగా తిరువీధు లేగించినారు. నాగస్వరము వాయించు విద్వాంసుల మేళములు పెక్కుగా నిక్కడనున్నవన్న ప్రసిద్ధి పీరియున్నందుకు నిదర్శనముగా నేటితిరువీధి సమయములో నిద్దరు విద్వాంసులొక మేళము

పూర్వభాగము.

ళో నాగస్వరము వాయించుటయు డోలు వాద్య చాతుర్యమును - చూచి మునుపు విన్న ప్రసిద్ధి చాలదని నిశ్చయించినారము. అనగా అంత లోకోత్తర్త ముగానున్నదని మాయభిప్రాయము. ఉత్సవములో పైని వ్రాసిన యుంక ల రీతిగా వారిని వరుసగా నడిపించి- ప్రాగాది పశ్చిమాంతముగా స్వామి సన్నిధిలో నిల్పిరి.

వాహనములు దారుమయములు- మంచిరంగుగలవి- త్రిపురసుందరికి మంచి విలువగల నగలలంకరించినారు- సువర్ణ విగ్రహము- బహుసుందరముగానున్నది. రేపు రథోత్సవముగాని ప్రాప్తించినదిగాదు.

ఏప్రేల్ ౧౭వ తేది చైత్ర శు౧ర శ॥ రు౦-౦-౨-౦ రెండణాలు- రైలు చార్జీయిచ్చి రైలెక్కి- శ్రీ చిదంబర క్షేత్రములో ప్రవేశించినాము- తద్విశేషము లెట్లన్నను—పుండరీక పురమనియు- తిల్వావనమనియు- వ్యాఘ్రపురమనియు- అభ్రసభయనియు- ఇత్యాది నామంబులుగల శ్రీచిదంబర మహాక్షేత్రము- విరాట్పురుషునకు దహరాకాశాఖ్య హృదయస్థానమని- యుపనిషత్ప్రసిద్ధమైయున్నది- శ్లో॥ శ్రీపర్వతంశిరస్థానే కేదారంతులలాటకే। అవిముక్తంభ్రువోర్మధ్యే హృదయేతు చిదంబరమిత్యాదిశ్రుత్యుక్తారీతిగా మహాయోగులు ధ్యానము సేయవలయునని యోగశాస్త్రరహస్యము- యీమహాక్షేత్రపు మహత్వము బహుపురాణములలోనున్నది. అందొకగ్రంథిప్రకృతమందు శ్రీచిదంబరస్థానాస్థానిక ధర్మకర్తృపూజాధికారులలో నొకరగు- బ్రహ్మశ్రీశల్వగణపతి దీక్షితులవారు ముద్రింపించుటయు కాక- వారు ద్రావిడుల య్యును తెనుగు- లిపిసహితంబుగా నేర్చిబహురహస్యములుజేర్చి- యొక తెలుగు వచనకావ్యమువ్రాసి సవరణనిమిత్తమది మాపరముగా నే యిచ్చియున్నారు- స్వల్పకాలములోనే సవరింపబడి ముద్రింపబడగలదు- గనుక దానిలోని సారాంశములనే ప్రకృతోపయోగముగా సంగ్రహించి వ్రాయుచున్నారము.

నాలుగు గోపురములున్నవి - అందులో ప్రాగ్గోపుర మత్యున్నతం బుగా నున్నది- ప్రాగ్గోపుర శిఖరమందు నిలువంబడి చూడగా కనుచూపు మేరచుట్టును దేవార్చక భూములుంచుండెనట- యిటీవల ౩౦౦౦ మూడు వేల గృహములవారై యర్చకులు బుద్ధిశాలులు గనుక- దేవాలయాధికార ము గవర్నమెంటువారికి స్వాధీనముగాకుండునట్లు భూములన్నియు తెగన మ్మి స్వామికిని-తమకునుజీవధనముగాదాచికొని-పరీక్షాకాలమందు సరాధా రముగా నీగుడియున్నది- దీనినికనిపెట్టుకుని యిదే జీవనముగా-లోకులుస్వా మికేమి సమర్పించెదరో- అదే ఆపూట కారగింపుచేసి మేమనుభవింపు చున్నారమని యూచా॥ ఉపాయముగా సమాధానపరచి- ఆయుపద్రవము ను తప్పించుకుని దేవాలయములో సర్వాధికారములుతామే వహించి అ -మాయిక భక్తితో స్వామిని యథావిధిగా షట్కాలములయందు దనమొ క్క యింటివారుగా పూజింపుచుండిరి. కారణాంతరమువల్ల మూడువేల యిండ్లవారిలో ౨౭౦౦ యిండ్లవారు దేవతాపరాధము జేసిననశింపగా-ప్రకృ తమందు ౩౦౦ మున్నూరిండ్లవారున్నారు. వీరు పురశ్చాదులు- సాంగ ఋగ్యజుర్వేదాధ్యయన సంపన్నులు- ఆగమ దీక్షగలవారై దీక్షితనామాంక తులునై యున్నారు- వీరిభక్తి శ్రద్ధలు చెప్పనలవిగాదు-

౫ ప్రాకారములు నిర్మల విశాలరమణీయములుగానున్నవి- ౧ ప్రథ మప్రాకారములో-అనగా గర్భప్రాకారములో జ్ఞానసభ- హేమసభ- యనినామాంతరములుగల- చిత్సభయొకటి గలదు- దీనికి.

౧ పంచాశద్వర్ణములు- అస్థిభారనుగా నడుగున చేర్చబడియు న్నవట-

౧ నాలుగు వేదములు నాలుగు పెద్దస్తంభములుగా నిల్పబడినవట.

౧ ఆరు శాస్త్రములు- ఆరు చిన్నస్తంభములుగా నుంచబడినవట.

౧-ఇరువదియెనిమిదిశివాగమములు క్రిందిపీఠముగా వేయబడినవట

౧- ౯౬ తొంబదియారు తత్త్వములు- తొంబదియారు గవాక్షులుగా నుంచబడినవట.

౧- శ్రీశివ పంచాక్షరీ మహామంత్రము సన్నిధియందైదు మెట్లుగానుండెనట.

౧- ౬౪ అరువదినాలుగు విద్యలు- అనగా చతుష్షష్టికళలు- ౬౪ కమ్ములుగానమర్చబడెనట.

౧- ౧౪ పదునాలుగు లోకములు- పదునాలుగు మీదిపలకలుగానుంచబడినవట.

౧- ౯ నవశక్తులు- తొమ్మిది కలశములుగా విమానోపరిభాగమందుంచబడినవట.

౧- ౭౨౦౦౦ డెబ్బదిరెండువేల నాడులు (నరములు) డెబ్బదిరెండువేల మేకులుగా ఓడుబిళ్లలకు తాచి యుంచబడినవట.

ఇట్టి యీచిత్సభలో- స్వర్ణమయంబును- పరుసవేదివలె నితరలోహములను స్వర్ణమయములుగా గావించునది యునగు- శ్రీచిదంబరపరమానందతాండవమూర్తి- దక్షిణాభిముఖముగా-

శ్లో॥ ప్రథమంవహ్నిహస్తంచ। ద్వితీయంచరణంతథా। తృతీయంలంబహస్తంచ।చతుర్థండమ్రుకంస్మరేత్।అభయంపఞ్చమంవిద్ధి। తాణ్డవంభావయేత్సదా॥అనునట్లు వేంచేసి విరాజమానమగుచుండె శ్రీశివ కామసుందరియను పేరుగల యమ్మవారు దక్షిణాభిముఖముగానేయుండి-శివతాండవమును క్రీగంటజూచుచున్నట్లున్నారు- ఈ యమ్మవారిమూర్తి సువర్ణమయము- అమ్మవారికి తూర్పున స్వర్ణభైరవుడున్నాడు, ఏకమందిరములోనే వీరందరునుండిరి, ఈ చిదంబర మూలమూర్తికి పడమరగానుత్తరము వైపుపరదాలో, గోడమీద, చిదంబర చక్రము మొదలైన సువర్ణమయములైన చిదంబర రహస్యములున్నవి, స్వామిసన్నిధిలో ప్రాఙ్ముఖముగా తిల్లగోవిందరాజస్వామివారును, పుండరీకవల్లియను పేరు

గళలక్ష్మీదేవియునున్నారు, ఈ మట్టుమూర్తులతో నున్నది, చిత్సభయం దురు, ఈ సభకుపైని సువర్ణమయములైన యోడుబిళ్లలు (పెంకులు) స్థాపించినవిమానము గృహాకారముగానున్నది—ఇది కలియుగము గనుక శాలాకారముగా గనంబడుచున్నదందురు. ఒకభాగమునకుబోయిచూచితే స్వామికి సరిగా మీదను సువర్ణమయములైన యోడు బిళ్లలుకనంబడును—ఈ స్వామితో తుల్యముగానే, అనాదికాలముబట్టి మూర్తీభవించినస్ఫటికలింగంబును, మరకతమణిమయమైన యానందనటేశమూర్తియును, కనక సభయనెడు సన్నిధి మంటపములో, నిత్యమును షట్కాలములయందు యథావిధిగా, వ్యాఘ్రపాదపతంజలి నిర్దిష్టసూత్రప్రకారముగా నారాధింపబడుచున్నవి, యీ యారాధనము చూడ వేడుకగానుండును—పాలు, పెరుగు, నేయి, శర్కర, తేనె, నూనె, చెరుకు పానకము, టెంకాయనీరు, గంజిపసలెనట్లు లెస్సగాసరంధ్రరజతపాత్రవిశేషములో వడిగిన కుంచెడన్నము, శుద్ధోదకము, మొదలైన సేరునకు తక్కువగాని ద్రవద్రవ్యములతో నభిషేకము గావింపుచుందురు, ప్రత్యభిషేకానంతరమందు శుద్ధోదకముతో నభిషేకింపుచు నేయుండుదురు, సహస్రనామపూజాదిశేషోపచారములు సభక్తికంబుగా నొనరింపుచుండుదురు, యీ పూజా సమయమందే, భక్తులు చేయించు పూజలుతదితరార్చనలు యథావిధిగా నిష్కపటముగా జేయుచుందురు.

దినము ౧కి నాలుగణాలచొ॥ సాలు౧కి రు౯౦ లిచ్చి కొందఱును పక్షిసోమవారపూజని॥ సాలు ౧కి రు౧౨ లిచ్చి కొందఱును- ప్రతిత్రయోదశీ ప్రదోషపూజని॥ రు౬ లిచ్చి కొందఱును- మఱియు నధికముగా తమతమ భక్తికి శక్తికి తగినట్లు ద్రవ్యము సమర్పించినానా విధపూజలు కొందఱును- చేయింపుచునే యుండుదురు. రు౧౨౦ల కొక కంచు బళ్లెరము చేయించి దానిలో నడుమను సేరన్నము పట్టదగిన గిన్నెయు- దానిచుట్టును- దానికన్న చిన్నగిన్నె లైదారును స్థాపింపబడియుండును- మఱియుదాని

బట్టికొనదగిన లగా మొకటియుండును- అట్టిపళ్లెరములో సంపూర్ణము గా పదార్థములన్నియు. (అనగా) అన్నము, కూరలు, నేయి, పులుసు, పెరుగు,క్షీరాన్నము,భక్ష్యయులు, నింపి, స్వామికి నివేదింతురు. ఇది భక్తకృతపూజానిబంధనము, స్వామివారికర్చకులు చేయుచున్న నిత్యభోగమింతని తెలియలేదుగాని విశేషముగానే జరుగుననివింటిమి. మున్నార్షియర్చకులలో దినమునకొకరుచొప్పున ప్రతిదినషట్కాలపూజ సేయుచుండుట యాచారమైయున్నది. పూజగకిరు౧౨లచొ॥పూజలు౬కిరు౭౬లగుచున్నవి,యెవరివంతునాడువారే స్వకీయద్రవ్యము వినియోగపఱచి యీపూజలు భక్తి శ్రద్ధలుగలిగి చేయుచుందురు లోకులుసంతసించి తమ తమకిచ్చినసొత్తు తాము తామే యనుభవింపుచు స్వామికని సమర్పించినద యెవరివశముగావచ్చినను వారుదానినపహరింపక స్వామిసొత్తులోనే చేర్చి విశేషోత్సవములక్రింద వినియోగపఱతురు. లోకులు స్వామికైనను, తమకైనను,ద్రవ్యాదిక మొసంగిన నొసంగకున్నను,సాదరముగా దర్శ్యదాతలకెట్లట్ల చిదంబరక్షేత్రవిశేషంబులన్నియు నెఱింగించి యాత్రచేయించి విడుచుచుందురు. లోకములో పెక్కు-దేవాలయంబులు పెక్కండ్రర్చకులు గలరు. గాని యీదేవాలయమునకు నిందలి యర్చకులకును సాటి యెందైనను గానగాదు- ఈ స్థలమునకు బోయి యీయర్చకులను జూచినవారికి మేము వ్రాసిన దంతయు నిజమేయని లోచుటకు సందియములేదని నమ్ముచున్నారము. ఈ పూజలన్నియు నేడు మేము కన్నులారజూచితిమి- గనుక యింత నిజముగా వ్రాసినారము.

ఈ చిదంబర సభానాయక మూల విగ్రహమునకు సంవత్సరములో ౬ ఆరుమార్లు జ్యేష్ఠాభిషేకము గనుక శ్రీ చిత్సభలోనుండి కనకసభలోనికమ్మవారితో స్వామివారిని వేంచేయజేసి యభిషేకించు కాలములు.

౧ చిత్రినెల (చైత్రము)లో శ్రవణ నక్షత్రము తటస్థించినప్పుడును. ౨-ఆవణినెల (శ్రావణము)లో శుద్ధచతుర్దశియైనప్పుడును. ౩- పెరటాసి నెల (భాద్రపదము)లో శు ౧౪శియైనప్పుడును. ౪- మాసి నెల (మాఘము)లో శు ౧౪శి యైనప్పుడును.

ఈ నాల్గు కాలముల యందు నాల్గభిషేకములు విశేషముగా జరుగుచుండు నట,

౫- ఆని నెల (జ్యేష్ఠమాసము)లో జరుగునట్టి ప్రథమబ్రహ్మోత్సవములో ౧౦౦౦ వేయిగాళ్లమంటపమనెడు రాజసభలో జ్యేష్ఠాభిషేకము జరుగును- అది జరిగిన పిమ్మట-అక్కడినుండి చిత్సభకు వచ్చునప్పుడు గొప్పయుత్సవముజరుగునట.

దీనికే ఆని యుత్సవ మని పేరు.

- మార్గళి నెల (మార్గశీర్షము) లో- పైని వ్రాసిన ద్వితీయబ్రహ్మోత్సవములో- ఆర్ద్రానక్షత్రము తటస్థించినప్పుడు- ౧౦౦౦ వేయిగాళ్లమంటపములో నభిషేకింతురు. అట్లభిషేకించినపైని- చిత్సభకు వేంచేయునప్పుడును గొప్ప యుత్సవము జరుగునట.

ఈ యుత్సవమునే ఆర్ద్రాదర్శనమని- చెప్పుచుందురు.

ఈ రెండు బ్రహ్మోత్సవములలో- చరమదినములైన పదియవదినములయందీచందముగా జరిగింతురు- పతంజలి వ్యాఘ్రపాదులకిర్వురకును దర్శనమిచ్చిన దినమైన తైనెల (పౌషమాసము) లో-పుష్యనక్షత్రము తటస్థించిననాడు- విశేషాభిషేకంబును- మహోత్సవంబును జరిగింతురు- మఱియు ననేకోత్సవములు జరుగునని వింటిమిగాని- వ్యవధిలేక- లెస్సగా తెలిసి వ్రాయలేదు.

చిత్సభాకనకసభామహిమలివి.

౧ చిత్సభ— ౨ కనకసభ— ౩ రాజసభ— ౪ నర్తనసభ— ౫ దేవసభ— అని యైదు సభలు గలవు- అందు- చిత్సభాకనకసభల సంగతి- పైని వ్రాయబడియున్నదిగదా—తక్కినమూడిటిలో.

౩ మూడవదియైన రాజసభ ౧౦౦౦ వేయిగాళ్ల మంటపములోనే యున్నది—అది స్వామికుత్తరపూర్వభాగము.

౪ నాల్గవదైన నర్తనసభ- స్వామికి దక్షిణభాగములోనున్నది- ఊర్ధ్వతాండవేశ్వరులున్నారు.

౫ అయిదవదైన దేవసభ- స్వామికి తూర్పుననున్నది- ౧ సోమాస్కందమూర్తి- ౨ శివానందనాయకి- ౩ సుబ్రహ్మణ్యస్వామి- ౪ వినాయకుడు- ౫ భిక్షాటనమూర్తి-౬ చండేశ్వరుడు-యీయార్గురుత్సవమూర్తులున్నారు.

౧ ప్రథమ ప్రాకారములో- (గర్భప్రాకారములో) నున్న విశేషములు మొదటనె వ్రాసితిమిగదా—

౨ ద్వితీయ ప్రాకారములో- శ్రీమూలనాథేశ్వరుడు, ఉమాపార్వతియన్నువారు, గలరు వీరిని వ్యాఘ్రపాదపతంజలు లిద్దరును పూజించినపైనే ఆనందతాండవమూర్తి దర్శనమైనది గనుక,ఆభక్తులిద్దరును, బ్రహ్మయు, చండికేశ్వరుడును, స్వామికి తూర్పుగానున్నారు—
యీప్రాకారములోనే పరమానంద తీర్థమున్నది—

౩ తృతీయ ప్రాకారములో- బృహద్వినాయకుల గుడియు- శ్రీశివకామసుందరీ మూలస్థానంబును- పాండవనాయకులనెడు పేరుగల షణ్ముఖస్వామిగుడియును- స్వామికి పశ్చిమోత్తరముగా నున్నవి—

౪ చతుర్థప్రాకారములో- అరుణాచలేశ్వరాది పంచలింగంబులును- మీనాక్షిప్రభృతి బహుదేవతా విగ్రహంబులును- మఱియు ననేకప్రతిమలు నున్నవి—

౫ పంచమప్రాకారములో- స్వామివారి పూజకైవచ్చిన శ్రీవిష్ణుని ప్రతిమలును- మఱియు ననేక దేవతా ప్రతిమలునున్నవి. గుడికుత్తరముగానియ్యైదవప్రాకారము లోపలనే శివగంగా తీర్థమున్నది.

(౧౦ పది తీర్థములు.)

౧ శివగంగాతీర్థము, ౨ పరమానందతీర్థము. ౩ కుయ్యాతీర్థము ౪ వ్యాఘ్రతీర్థము,—౫ యావనతీర్థము.—౬ ఆనందతీర్థము

౭ నాగతీర్థము.—　౮ శివతీర్థము.—　౯ క్షీరాబ్ధితీర్థము.
౧౦ బ్రహ్మతీర్థము.—　ఇవి బాహ్యాంతరములయందున్నవి.

(ఇదిగాక)

౧ వ్యాఘ్రపాదునిచే స్వార్థముగా బూజింపబడిన యావనేశ్వరస్వామిగుడి కాల్మైలు దూరముగా స్వామికి దక్షిణోత్తరముగానున్నది.

పతంజలిచే నాత్మార్థముగా నర్చింపబడిన యనంతేశ్వరుని గుడి. గుడికి పడమరగా నరమైలు దూరముగా గ్రామములోనే యున్నది.

౧ స్వామివారి గుడికి పశ్చిమోత్తరముగాసుందరమైశయనాగారమున్నది. దానిలో బంగరు తూగుటుయ్యేలయున్నది.

౧ స్వామివారి పీఠము సువర్ణమయము, వెండిరేకు తాపిన సోపానములైయున్నవి.

౧ శ్వేతవర్మచక్రవర్తి, టీపుసుల్తాను, ప్రతాపసింగు మహారాజు, నలచక్రవర్తి, మధురా, పాండ్య, చోళ, దేశాధీశులును, మళ్ళియాళపురామవర్మరాజు మొదలైనవారు, సమర్పించిన రత్నఖచితానేక సువర్ణాభరణములు, మౌక్తికాభరణములు, నేటివఱకునున్నవి. ఆజాబితానేటిదినమందు మేము వింటిమి.

౧ ఈ స్వామివారికొక తాలూకాగాని, భూమిగాని, లేదు. భక్తులు గావింపుచున్న యారాధనలవల్లనే సర్వోత్సవములు భోగరాగములు సర్వోన్నతముగా జరుగుచున్నవి.

౧ తిల్లగోవిందరాజస్వామివారి గుడిలో ౧ పవళించియున్న రంగనాయకులు, ౨ పార్థసారథి, గలరు.

౧ ఈ స్థలమందు కురువేర్ల యుత్పత్తి తఱచు, ఇవి దేవునకు వినియోగపడుచురు. ఇవి సవరములవలె సోగగా, కుంచెగట్టినట్టు మృదువుగానే యుండును.

అని యీచొప్పున, శ్రీ చిదంబరస్థానాస్థానిక ధర్మకర్తృపూజాధికారులలో నొకరైన శల్లగణపతి దీక్షితులవారు చెప్పినారు. పరీక్షించితిమి, సరిగానేయున్నది.

౧ మార్కండేయస్వామి దీక్షితులువారు, ౨ శల్లగణపతి దీక్షితులవారు, ౩ సుందరతాండవ దీక్షితులవారు, ఈ ముగ్గురు సోదరులు, మంచిసౌజన్యము గలవారు. ఊరు విశాలవీధులు గలిగి, ౪ మైళ్లచదరముగలిగి, కొబ్బరి చెట్లు ద్వారపార్శ్వములయందు గలిగి సాధారణ సౌందర్యశాలి ప్రజలు గలిగి మంచి పంటభూమిగలిగి, ౫౹౬ గుంటలు గలిగి, వెలగుచున్నది. ఇచ్చట- మద్దిచెట్లు విశేషించి కలిగియున్నందున- దీనినే తిల్వవనమందురు.

౧ చిదంబరమునుండి బండిత్రోవను పోయినచో ౩౦ మైళ్లలో శ్రీముష్ణ క్షేత్రమున్నది. అందు శ్రీ వరాహస్వామివారు వేంచేసియున్నారు—

౨ అక్కడినుండి ౧౫ మైళ్ల దూరములో వృద్ధాచలమున్నది- అందు వృద్ధపురీశ్వర స్వామివారు ప్రకాశింపుచున్నవారు-

౩ అచ్చటికి ౩౦ మైళ్లలో తిరుణామల-(అరుణాచలము) కలదు- అందు తేజోలింగమైన శ్రీమదరుణాచలేశ్వర స్వామివారు వెలయుచున్నారు. స్మరణాదరుణాచలేయని తన్మహిమను చెప్పుదురు-

౪ అక్కడికి ౮౦ మైళ్లలో శ్రీకాంచీ క్షేత్రమున్నది.

ఈ ౪ కి గల త్రోవచుట్టుగాను- గొప్పయడవి గలదిగాను- బయల్గాడి పోదగినదిగానున్నది.

(పంచభూత లింగములు.)

౧ కంచిలోని యేకామ్రేశ్వరస్వామి. ... ... పృథివీలింగము.
౨ జంబుకేశ్వర క్షేత్రములోని జంబుకేశ్వరస్వామి.. అబ్లింగము.
౩ తిరుణామలలోని యరుణాచలేశ్వరస్వామి. ... తేజోలింగము.
౪ కాళహస్తిలోని కాళహస్తీశ్వరస్వామి, ... వాయులింగము.
౫ చిదంబరములోని చిదంబరేశ్వరస్వామి. ... ఆకాశలింగము.

యాత్రాచరిత్ర.

మేనెల ౧-వ తేది- వ్యయాసం॥ చైత్రశు ౧౫ ఆ॥ చిదంబరమునుంచి ౭ గంటలకు పగలు బయలుదేరి ౪ గంటలకు- నాగపట్టణములో రయిలుదిగి- మెకార్ల మీదుగా సాయంకాలమునకు- పక్షితీర్థమనేవు బోయి సత్రములో బసచేసినారము. రయిలుచార్జీ జన ౧కి రు౨—౸ మెకార్ల ౧కి రు౦-౸. అయినది.

ఈ పక్షితీర్థమునకే వేదగిరియనియు- రుద్రకోటీశ్వర క్షేత్రమనియు- నామాంతరములు గలవు. ఇచ్చటి విశేషము లెట్లన్నను.

కృతయుగాది యందు మహాఘ్నులైన మందుగ్రు భోగేచ్ఛ గలిగి శివుని గురించి చిరకాలముగ్రు తపస్సు సేయగా- శివుడు ప్రత్యక్షమైనంతలో- వారు తమభోగేచ్ఛను విడిచి ముక్తినిమ్మని వరమడిగిరట- శివుడు సర్వజ్ఞుడు గనుక- వారి ప్రథమ సంకల్ప మెఱిగి- యోమునులారా మీరు తలంచిన దొకటియు- నన్నిప్పుడు కోరిన దొకటియు- నైయున్నది- కాబట్టి- మీలోయుగయుగమున కిద్దరిద్దరు చొప్పున నాలుగు యుగములకు మీరెనిమిదిపక్షులై ప్రతిదినమందు గంగా సేతుస్నానములు గావించి వచ్చి నా ప్రసాదమును భక్షింపుచు పవిత్రులైన పిమ్మట- మీ కోరినవరమిచ్చెదనని నిర్ణయించి చతుర్వేదాత్మకమైన యీ వేదగిరియందు లింగరూపముగా వేంచేసియుండెనట. తరువాతవారు.

౧ కృతయుగమందు- పూష- విధాత- అనెడు పేళ్లుగల పక్షులై.
౨ త్రేతాయుగమందు- సంపాతి, జటాయువు, అనెడు పేళ్లుగల పక్షులై-
౩ ద్వాపరయుగమందు- శంభుగుప్త, మహాగుప్తులనెడు పేళ్లుగల పక్షులై.
౪ ఇకలి యుగమందు- శంబర, శంబతారులనెడు పేళ్లుగల పక్షులై. నిత్యమును రెండు జాములకు గంగాసేతు స్నానము లొనరించి వచ్చి యిచ్చటనే స్వామి ప్రసాదమును భక్షించి- ఘృతపానముచేసి పోవుచుండిరనియు-

౧౨ పన్నెండేండ్లకొకనాడు కార్తీక- మార్గశీర్ష మాసములలో స్థానాధికారికి స్వప్నగోచరమై మరునాడతడు నిరీక్షింపుచుండగా- సుశబ్దంబుగా నొక మహాశంఖమిచ్చటి తీర్థములో మునింగి తిగియగా దొఱకుననియు-మహాత్మ్యపూర్వకముగా దానినూతేగించి బంగరు తొడ్లు కట్టించియలంకరించి వేదగిరిమీద వేంచేసియున్న శ్రీ వేదగిరీశ్వరస్వామి సంనిధిలో నునిచి పూజింపుచుందురనియు - మున్నిట్లుదయించిన శంఖముల నేకములున్నవనియు- నైదేండ్లక్రిందట నిట్లు జరిగినది గనుక మఱియెడేండ్లకు దయింపగదనియు- స్వామికి వేదపురీశ్వరస్వామియని నామాంతరము గలదనియు. ౧౨ పన్నెండేండ్ల కొకసారె ఫాల్గుణమాసములో నొకనాడు-డబ్బాటుగా- (ఆకస్మికంబుగా) నురిమి- యులాకా ప్రాయముగా- సశబ్దముగా నొక తేజఃపిండము (పిడుగు) ధ్వజస్తంభమునకు దక్షిణపార్శ్వమందుపడి- గుడిలోనికిపోయి- స్వామికి ప్రదక్షిణంబుగా మఱల ధ్వజస్తంభమున్నచోటికేవచ్చి యంతర్ధానమగుట గలదనియు - రేఖాచిహ్నమప్పుడు గనంబడుననియు-ఇదినికరమేయనియు- దీని నే యింద్రపూజయని చెప్పుదురనియు- నిట్లుస్థలపురాణజ్ఞులు చెప్పినారు పిడుగు పడునప్పుడు- గుడిలోనున్నయర్చకులు మూర్ఛనొంది- శీతలోపచారములవల్ల మఱి ౧౨ గడియలలో- తెప్పిర్లుమరు గాని వారపాయము నొందరట.

పైని వ్రాసిన ప్రకారము- శంఖముదయించినందున- శంఖ తీర్థమను పేరుగలదై యొకతీర్థము- గ్రామములోనే యున్నది- మఱియు-గ్రామములో- రుద్రకోటీశ్వర తీర్థంబును- గుడిలో- వృషభతీర్థంబును గలవు.

ఒక సెట్టి కూతురైన చొకమ్మయను కొన్నస్వామికి భక్తురాలై, తపస్సుచేసి స్వామి నేభర్తనుగా వరించినందున- తదిష్టప్రకారము స్వామి జరిగించగా త్రిపురిసుందరియను నన్మవారికి కనూయాకోపము లుదయించి వేదగిరి విడిచి దిగువనే నివసింపగా- శివుడన్మవారికి సహాయముగా నొక

భక్తుని పంపగా నతండామెతోవచ్చి తత్పార్శ్వమందుండెననియు- పదిది
నములకొకసారి కొండపైనుండి స్వామివారమ్మవారికడకు వచ్చుచుందుర
నియు- దిగువతిరుపతిలోనున్న పెద్దగుడిలో భక్తవత్సలేశ్వరుండను పేరవెం
చేసియుండెననియు- చొక్కమ్మ చొక్కనాయకియను పేరుగలిగి కొండమీ
దిగుడి కుత్తరభాగమందుండె గనుక యీ యావన్మూర్తులకు గోపురప్రా
కారమంటపాదులు చోళదేశాధీశ్వరుడు కట్టించెననియు- ౭౹౦ వేల రూ
పాయీలు స్వామివారికి రాబడి గలదనియు- కొందఱు చెప్పిరి- యిదిగా
క- యీక్షేత్రము- రుద్రకోటీశ్వర క్షేత్రమని వ్యవహరింపబడుచున్నందు
కునిదర్శనంబుగా, గ్రామములోనే యొక దేవళములో, రుద్రకోటీశ్వర
లింగమున్నది, పూజాభోగరాగములనుకూలంబుగానే జరుగుచున్నవి.
శ్రీరంగములో, రామానుజులవారి సమాధి యెదురుగానున్న మంటపమం
దుగల జాతి కంబముల పైనున్న పనికన్న వింతగాను, నాజూకుగాను, చే
యబడిన స్తంభములనేకములు, కొండదిగువనున్న గుడిలోనున్నవి, యే
కాండపు జాతిని, ౧౦౹౧౨ విగ్రహములు విస్పష్టముగా పరస్థలములు క
నపడునట్లు సుందరంబుగాను, నునుపుగాను, పనిచేయుటకష్టమే కదా, దీనికే
మి, బొటనవ్రేలు వలముగా, మూరెడు వెడల్పు, బారెడుపొడవుగల నా
గబంధము పరస్థలములు కనపడునట్లు సాఫుగా. నేకాండపు జాతిలోపని
చేసిన శిల్పకారుల నేర్పునకు మెచ్చవచ్చును, వినాయక, కుమార, నటరా
జాది మూర్తులు గుడిచుట్టునున్నవి, యీ వ్రాసినదంతయు దిగువతిరుప
తిలోనున్న గుడియందుగలదు.

ఈ దినమందు బ్రహ్మోత్సవాంతము గనుక, స్వామివారిని, అమ్మ
వారిని గణపతిని కుమారస్వామిని చండికేశ్వరుని, తగిన చప్పరముల పైని, సా
లంకారముగా నిల్పి వేదగిరికి ప్రదక్షిణంబుగా మేళతాళములతో స్వస్తి
వాచన పూర్వకంబుగా తిరువీధు లేగించినందున మేమును, గిరిప్రదక్షిణం

బుగా- తిరిగితిమి- అందులో గిరికి పడమరగా నొకచోట కొండపు దగ్గర గా బోయి కొంచము కొంచముగా మన్ను స్వీకరించి ధరించి- సంగ్రహించుట శిష్టాచారంబుగా నున్నది- దీనివలన కాయిక వాచిక మానసికదోష శాంతి యగునని కొందఱనిరి. ఇదిగాక- యీ కొండమీద సంజీవిని మొదలైన మహౌషధులున్నవి గనుక — వర్షాకాలములో నీటిగుండా నయ్యోషధులున్నచోటి మన్ను కరిగి కొట్టుకొని వచ్చును —కాబట్టి ఆమట్టిని ధరించిన పక్షమందు- బ్రహ్మహత్యాది పాపంబులును- మహాకుష్ఠాది రోగంబులును- పోవునని కొందఱనిరి- జనుల కర్మవశమున నయ్యోషధుల మొదటినున్న ప్రవాహవశముచేత రావచ్చునుగాని- ఆ వచ్చినమన్నె యీ మంటిలో గలసియున్న యెడల వీరన్నది నిజమేయని మేమూహించి వారివలెనే కొంత మన్ను ధరించి సంగ్రహించి తెచ్చినారము- పైని వ్రాసిన కారణమే కాదు. యావద్వేదములు పర్వతాకారముగా నిల్చిస్వామిని గోచరింపజేయుచున్నవి గనుక. ఈ మహిమ సహజమేయనియు నాకు తోచినది- గిరిప్రదక్షిణమార్గము రెండున్నర మైలు దూరమున్నది.

దిగువ తిరుపతిలోనున్న గుడికి ౧౧ అంతస్తులుగల గొప్ప గోపురములు నాలుగున్నవి. రెండవ ప్రాకారమునకొక గోపురమున్నది- గోపురద్వారములకు సరిగా నజరుగా విశాలవీధులు గలవు. ఇప్పుడు బ్రహ్మోత్సవము గనుక పెక్కుగా విచిత్రములైన వస్తువులు పాత్రసామగ్రి వస్త్రములు-నగలు- భక్ష్యభోజ్యములు- మొదలైనవి తెచ్చి- సాంద్రతరముగా నుంచిరిగనుక- గుడికి బోవుటకు మార్గమే దొరకినదిగాదు- తెలుగు తెలిసినవారు పెక్కండ్రుగలరు. ప్రజలు మిక్కిలీ నాజూకుగా నుండలేరుగాని కొందఱు స్త్రీలు జగన్మోహన మూర్తులుగా నున్నారు.

స్వామివారు గిరికి ప్రదక్షిణంబుగావచ్చి గిరికి దక్షిణపార్శ్వమున నున్న విశాలమంటపములో కొంతసేపు వేంచేసియుండి- భోగరాగా

ము చేయుకరస తెలిసి ప్రథమపక్షముగా భోగమునకిచ్చి మేముపక్షులారగిం చుటజూచి సంతసించి తత్ప్రసాదముగా శర్కరకొంత సంగ్రహించి ౧౨ గంటలకు కొండదిగి సత్రములో నింతకుముందే యొకబ్రాహ్మణుని చేత వండించినవంటకము భుజించి ౧ ఒంటిగంటకు ౯ అణాలకు ఝట్కా చేసుకుని రెండున్నర గంటకు చెంగల్పట్టుకు చేరి అక్కడ జన ౧కి ౭ అణాల చొ॥ చార్జీ యిచ్చి రాత్రి ౯ గంటలకరకోణమువచ్చి రయిలు విడిచి, వెంటనే జన ౧కి అణాలయెనిమిది పయసల చొ॥ చార్జీ యిచ్చి, రెండవ బండియెక్కి పదిగంటల రాత్రికిపైని రేణిగుంటలో రయిలు విడిచి వెంటనే బయ్యల్గాడీలు బాడిగకు కుదుర్చుకుని మే నెల ౨౦వ తేదికి సరియైన చైత్రబ ౨మం॥ పగలు ౯ గంటలకు శ్రీ వేంకటగిరి మహారాజధానిలో సుఖముగా ప్రవేశించినారము.

చెన్నపురినుండి వేంకటగిరి తవునుకు రయలెక్కి వచ్చునపుడు మార్గమధ్యమందు చిరుతనిగుడియున్నదిగాని దైవవశమువలన తద్దర్శనము ప్రాప్తించినకాదు.

అది శ్రీకుమారస్వామి వెలసిన దివ్యస్థలము, ప్రతికృత్తికకును, కార్తికమాసమునకును విశేషోత్సవములు కన్నులపండువుగా జరుగుచుండునని వింటిమి.

(ఇదిగాక.)

తిరుమలకు తూర్పుగాను, శ్రీవేంకటగిరి కాగ్నేయముగాను, సుమారు ౩౦ మైళ్లదూరమందు, దక్షిణకైలాసమనియు, శ్రీపురమనియు, పుష్పపురమనియు, మండలేశ్వరమనియు, కైలాసమనియు నిత్యాదిపురాణప్రసిద్ధనామములుగల శ్రీకాళహస్తి క్షేత్రము.

శ్లో॥ శ్రీమద్దక్షిణకైలాసం సర్వదేశోత్తమోత్తమం। పంచయోజనవిస్తీర్ణం దశయోజనమాయుతం। బ్రహ్మణాచ సరస్వత్యావ్యాస్తలయాపిచ। కాళేనహస్తినాచైవ దేవగంధర్వదానవైః॥ ముని

పూజితంస్థానంభుక్తిముక్తిఫలప్రదం॥ అవాపవస్మయాంవిష్ణుస్సహ
సర్వజగత్పతిరిత్యాదిమహిమాస్పదమై.
శ్లో॥ సువర్ణముఖరీలోకానాంభాగధేయావియన్నదీ। అగస్త్యేనభు
వంనీతాముఖరీకృతదిఙ్ముఖేత్యాది

నిత్యస్తుత్యప్రభావసంపన్నోత్తరవాహినీభూతసువర్ణముఖరీ పూర్వత
టమందు బహూన్నతగోపురము గలిగి మిగుల ప్రకాశింపుచున్నది- యీమ
హాక్షేత్రములో పశ్చిమాభిముఖముగా శ్రీకాళహస్తీశ్వర నామముగలస్వ
యంభూశివలింగముగలదు. ఇదివాయు లింగమందురు అందుకునిదర్శనం
బుగా స్వామివారి కెదురుగానున్న ద్వారమందిరు ప్రక్కల నుంచబడిన
దీప శ్రేణులు నిశ్చలములై యున్నపుడు నైత యొకదీపము మాత్రము సర్వ
దా చలింపుచునే యుండుట కన్నులార జూచితిమి. ఈ స్వామివారి భార్య
జ్ఞానప్రసూనాంబయను పేరు గలిగి- సుప్రసన్నముఖియై ప్రకాశింపుచుండె
కుమారగణపత్యాద్యనేక దేవతామూర్తులును- పెక్కులింగములును గు
డిచుట్టునున్నవి ఈ క్షేత్రముయొక్క మహాత్మ్యము శ్రుతిస్మృతీతిహాస పు
రాణములయందు బహుగా నిరూపింపబడియున్నది. గ్రంథవిస్తరవిభీతిచే
నిందు వ్రాయనైతిమి- శైవపురాణములో నెంబది యధ్యాయముల ప
రిమితిగలిగి భరద్వాజమహర్షికి రోమశమహర్షి యుపదేశించిన గ్రంథ
మందు దీనిమహిమ విశేషించి సప్రమాణంబుగా జెప్పంబడియున్నది-
వలయువారందే చూచునది. లేదా- తత్సారభూతమైన శ్రీకాళహస్తీశ్వ
రాపదానమనుదినమణియను గ్రంథముజూచినను జాలును-
ఈమహాక్షేత్రములో గోపురదక్షిణపార్శ్వమందే శ్రీవేంకటగిరి మ
హారాజావారి తా॥ సత్రమొకటియు- మహాలొకటియు గలవు- ఈ మహా
రాజావారే శ్రీశివరాత్రి మహోత్సవము విశేషద్రవ్యము వినియోగపఱచి
ప్రతిసంవత్సరము నియతముగా గొంతకాలమువఱకు జేయుంపుచువచ్చిరి-

ఈ స్వామివారి తాలూకా కల్పి ౫౹౬ లక్షలరూపాయిలు రాబడిగల దేశమునకధిపతులై - శ్రీదామెరవారు లెస్సగా వ్యవహరింపుచు- స్వామి వారికి భోగరాగములనుకూలముగానే జరిగింపుచు- శ్రీకాళహస్తియే రాజధానిగా జేసికొనియుండిరి- ఇదిగాక యీస్వామివారిమందిరము క్రింద మఱియంతమందిరంబును- దీనియావరణమంతటి యావరణంబును గలిగి- గుప్తశ్రీకాళహస్తియను పేరనొక రహస్యస్థలమున్నదట దానిలోవెల్తురు గనబడునట్లు పైని దేవళములు కట్టిరట- ఆస్థలములో శ్రీస్వామివారితా॥ జవాహీరీ విశేషించికలదట- పెక్కు౦డ్రుమహాపురుషులచ్చట నేతపస్సుచేసి తరించిరట- పట్టణము సాధారణముగానున్నది- దీనిసమీపమందున్న పర్వతమునే దక్షిణకైలాసపర్వతమందురు.

(శ్రీ కాళహస్తీశ్వరధ్యాన శ్లోకములు.)

౧ శరదిందుబింబ కలితాననంశివం। గిరిజార్ధభాగమఖిలామరాధిపం। పురశాసనంహృదిపిధాయేస్రవ। స్మరమామృతంనిజజనావనోత్సుకమ్॥

౨ యన్నామస్మరణం సమస్తజగతామైశ్వర్య సంపాదకం। యత్సందర్శన మాశుకోటి జననప్రాప్తాఘవిధ్వంసనం। దేవైశ్చాపి నశక్యతే నిగదితుంయత్స్వానుభూతేస్సుఖం। సోయంనఃపరిపాతు నిత్యకృపయా శ్రీకాళహస్తీశ్వరః॥

(శ్రీ జ్ఞానప్రసూనాంబా ధ్యానశ్లోకములు.)

౧- శ్రీమద్దక్షిణ కైలాసేసు వర్ణముఖరీతటే। విరాజమానాం జ్ఞానాంబాంవందేవాంఛితదాయినీం॥ ౨॥ గణేశగుహదుర్గాంబాభైరవప్రమథావృతాం। శ్రీకాళహస్తిశైలేశ। శివానంద ప్రదాంనుమః॥ ౩ నమోనాది సంసార మూల ప్రకృత్యై। నమో భానువహ్న్యం॥

మైన ఫ్రెన్చి సెటిల్ మేంట్లులో పాండిచేరి లేక పుదుచ్చేరి యనునది మిగుల సొగసైనదియు- మంచిదియు- ఫ్రెన్చిగవర్నరుగారి యొక్క హెడ్ క్వార్టర్సునై యున్నది—పాండిచేరియును తంజావూరి జిల్లాలోనున్న కారికాలును- గోదావరి జిల్లాలోనుండెడు యానామును- మలవార్ జిల్లాలోనుండెడు మాహియును- బంగాళ్లోనుండెడు చంద్రనాగోరును- మీదనుదాహరించినవైన ఫ్రెన్చి సెటిల్ మేంట్లయియున్నవి—ఈపుదుచ్చేరి సముద్రపు తేవు తాపు- దానిగుండా కాలువయొకటి ప్రవహించుచున్నది- అదియూరోపియనులుండెడు భాగమును- స్వదేశస్థులుండెడు- భాగమును- వేరుసేయుచున్నది- యూరోపియనులుండెడు భాగముమాత్రము విశాలములును నిర్మలములును- దృఢనిర్మితములునగు వీధులు గలిగి మిక్కిలి చక్కగా గనంబడినది. ఈ భాగము చిన్నదైనప్పటికిని మేమిదివరలో చూచిన పట్టణములన్నిటిలోను బహుసుందరమై ప్రకాశింపుచున్నది. ఈ భాగమందే ఫ్రెన్చి గవర్నరుగారును- బ్రిటిష్ రెసిడెంటును- తక్కిన యూరోపియనుద్యోగస్థులును నివసించియుండిరి- ఇందులో పెక్కిండ్లకు ౨౹౩౹ ౪౹ అంతస్థులు గలవు—ఇట్టి యీ పుదుచ్చేరిని చూచి- తే ౧౭ దిని బయిలుదేరి శ్రీవేంకటగిరి మహారాజధానిలో బ్రవేశించితిమి.

---

౮౬ సం॥ మే నె॥ తే ౧ దిని పగలు ౫ గంటలకు- మెడ్రాసులో రయిలెక్కి నీలగిరికి దిగువనున్న మెట్టుపాలెములో మఱునాడు పగలు ౧౧ గంటలకైని ప్రవేశించినారము. అంతవఱకు మాత్రము రయిలున్నది. జన ౧కి మొదటి తరగతి రు ౨౦ పైచిల్లర॥ మూడవతరగతి రేటు రు ౩-..-చొ॥ రయిలుచార్జీతగులును.

ఈ మెట్టుపాలెమునకు వచ్చుచుండగా - అఱకోణము- జాలరుపేట- ఈరోడు- పోదనూరు జంక్షను స్టేషనులు తగులును. పోదనూరు

దువిద్యుత్ప్రభాయై। నమఃకాళహస్త్యద్రిజాలంధ[illegible]స్మై। నమస్తేపున స్తేశివజ్ఞానదేవ్యై॥

(తత్ప్రభావ సూచకశ్లోకములు.)

పశ్చిమాభిముఖంలింగం కాళహస్తీశ్వరంముదా। స్మృత్వాపిసర్వ పాపేభ్యోముక్తోభవతి సర్వదా॥ ౧॥ నదృష్టంయేనతల్లింగంతస్య జన్మనిరర్థకం। నార్చితంయేన తల్లింగంజీవన్నపిమృతోహిసః॥ ౨॥ యంయంకామయతేకామం। ప్రాణవిశ్లేషణక్షణే। తత్తత్క్షేత్ర మానకోణేతు। తంతంకామంసవిందతే॥ ౩॥ తస్మాత్శుభంకామదం చ। తత్తుక్షేత్రమనుత్తమమిత్యాది.

(మఱియొకట విశేషముగల దెట్లన్నను.

శ్లో॥ అరుణద్రోణప్రభృతికుసుమైరర్చనంతే విధేయం। ప్రాప్యంతే నస్మరహరమహామోక్షసామ్రాజ్యలక్ష్మీః॥ ఏతజ్జానన్నపిశివశివవ్యర్థ యన్ కాలమాత్మ। న్నాత్మద్రోహీకరణ వివశోభూయసాధఃపతామి॥ యని శ్రీ మదప్పయ దీక్షితుల వారాత్మార్పణస్తుతిలో జెప్పిన చొప్పున శ్రీశివప్రీతికరమ్ములైన ద్రోణపుష్పములు (తుమ్మిపువ్వులు) సర్వ కాలములయందు సమృద్ధిగాగంపలకొలంది కోసితెచ్చినను పొచ్చెములేక యిచ్చటి కైలాస శిలోచ్చయంబున దట్టముగా బుట్టుచుండును- వింతవిం తలైన దొంతరబంతులు గలుగునట్లు తేలికలైన మాలికలు గట్టిగాగట్టి-గట్టు రాపట్టికిని గట్టువిలుజట్టికిని దర్పకారిసుతులకు నర్పించుటయే కాక- లోకుల జగ్రసముబతిభుగ్రసమునంజేయు సహస్రనామపూజాదులకు సైతమువాని నుపయోగపఱతురు- ఆహాయిట్టిచిట్టలెప్పట్టునసైనంగను పట్టవుగదా.

---

౧౬ సం॥ ఏప్రిల్ తే ౧౬ ది॥ గూడలూరినుండి బయిలుదేరి పగలు గంటలకు పుదుచ్చేరికి చేరితిమి. ఇండియాఖండములో నుండియున్న

జంతుసన్యాసిసభలయొక్క రయిలుదిగి- కోయంబత్తూరుమార్గముగుండా మె
ట్టుపాలెమునకుబోవు రయిలెక్కినారము- యీరయిలుకు సౌతులెస్ట్రైను
(నైఋతీమూలరయిలు) అనిపేరు— యీమెట్టుపాలెములో బాటసారుల
కొరకు గట్టబడిన నాలుగిళ్లభవంతిగలసత్రమొకటియు- నీశ్వరాలయసమీ
పమందున్న మార్గములో నిల్లుకొన్నియునున్నవి- ఈ అసాధారణముగా
నున్నదిగాని బస్తీకాదు- అయినా నీలగిరిలో సకలపదార్థములు చవకగా
దొరకవుగనుక యిక్కడనేకొని సంగ్రహించి పట్టికొనిపోదురు- నీలగిరియ
నుకొండ నెక్కుటకు దిగువనుండి ఉదకమండలమువఱకు ౩౪ మైళ్లదూ
రము రోడ్డుగలదు- మెట్టుపాలెమునుండి ఉదకమండలము చేరుటకు యె
డ్లబండ్లు- టాంగాలనెడు గుఱ్ఱపుబండ్లు- కావడినమనుష్యులు దొరకుటగల
దు కొండమీదరోడ్డు మిక్కిలిగా పెక్కుమెలికలుగలిగి యున్నది- అక్కొం
డప్రక్కలను నానాదేశ్యవృక్షశ్రేణులుగల తోటలును- కాఫీ- టీ- ఇంగిలీ
షుదేశపుకూరగాయలుగల వ్యవసాయములున్నవి జాజికాయచెట్లు- లవంగ
పుచెట్లు,పనసపండ్లచెట్లు, దాక్షిణీచెక్కచెట్లు, మొదలైనపింతపింతచెట్లుగ
ల యింగ్లీషువారితోట మొట్టమొదట మెట్టుపాలెమునకు ౧ మైళ్లదూరము
లో బల్లియనెడు స్థలములోనున్నది— పైనుదాహరించినచెట్లు పూచి కా
చి యుంచుండగా జూచి యెంతయు సంతసించితిమి- పరివారజనులు కొంద
రు మెట్టుపాలెమునుండి పగలారుగంటలకు బయల్దాడీలెక్కి మైలుచేరి
మరునాటి పగటియొంటిగంటవేళకు ఉదకమండలమునకు వచ్చిచేరిరి—కొ
న్ని మైళ్లదూరము కొండనెక్కువఱకును మిక్కిలి యుక్కగానుండును- పి
మ్మట క్రమక్రమముగా చలి యభివృద్ధిగలిగి కూనూరనెడు స్థలమునకు బో
వువఱకు పరిమితిలేనిదై పీడించుచుండును— నడుమనడుమ ముసాఫర్లు ది
గుటకు తగనబంగళాలును- దుకాణములునుగలవు- కూనూరనునది బస్తీస్థ
లము, అందు పెక్కుమంది దొరలుందురు— మంచిమంచియంగళ్లున్న

ఈ రోడ్డుత్రోవగాక ప్రత్యేకముగా మెట్టుపాలెమునుండి కూనూరున
నుదకమండలమునకును బోదగిన కాలిత్రోవగలదు- ఉదకమండలము స
ముద్రతలమునకు ౭౫౦౦ అడుగులయెత్తుగల ప్రదేశమందున్నది- వైశాఖ
మాసములో మేమక్కడికి వెళ్లియుంటిమి, గంజాం విశాఖపట్టణపుజిల్లాల
లో శీతకాలములో విశేషించి యెంతచలిగానుండునో అంతకన్న నెక్కు
వగా శీతబాధగలిగినది అక్కడనున్న యన్నికొండలపైని పెద్ద బంగళా
లున్నవి- ప్రతిబంగళాకు గచ్చులేక గారచుబ్బలుగా అడుగున, అరగజము
లోతున గోతులుత్రవ్వి వానిపైని బల్లలుపేర్చి ఆబల్లలపయిని రత్నకంబళ
ములు పఱచియుంచెదరు- తఱచుగా దినమునకు ౩।౪ సారెలు మేఘము
లావరించివర్షించును- కాబట్టి చలిగానుండునుగనుక యిండ్లలో తలుపులు
మూసికొనియుండవలయును, అందువలన ప్రతిమందిరమునకు నిద్దపుటద్దపు
టెక్కుతలుపులుగల ద్వారబంధములు- గవాక్షులు (తనాబీలు) గల్గియున్నవి
అక్కడ పెక్కండ్రుదొరలు గ్రీష్మకాలమందువచ్చి నివసించియుందురు- మ
ద్రాసుగౌర్నరుగారు సర్వసేనాధిపతి మొదలగు గొప్పదొరలు వేసవికా
లమందువచ్చి రమారమీ ౬ నెలలవఱకు నచ్చటనే నివసించియుందురు—
అచ్చటిరోడ్లు- బహుపరిశుద్ధములై దర్శనీయములై యున్నవి. సముత్కృష్ట
ముగా వర్షించుచున్నప్పుడుసైతము రోడ్లపై నడచువారిపాదముల కడు
సులేశమైననంటదు- ఇట్టిరోడ్లు మఱియెందైన నుండలేదు- ప్రతిబంగళా
యావరణములోను. పెక్కుచందముల యింగ్లీషు చెట్లును- వింతవింత పు
వ్వుల మొక్కలును- గలిగి తెల్లగులాబీ- యెఱ్ఱగులాబీ- మఱియు వింతలగు
పువ్వుల మొక్కలును- పైయావరణము (వెలుగు) గానుంచున్నవి —
నీలగిరిలోనుండు కొండలలో కొన్ని మంటితిన్నియలుగానున్నవి- ఆమన్ను
బహుసారవత్తరముగానుండును- కొన్నిమన్ను ఱాయి కలసియున్నవి—
అక్కడ ఓక్సుసాపుమొక్క బాగించియొకటియు- ఆసైలము పెరిస్సాకటి

యు-మఱికొన్ని కంపినీలునున్నవి- బజారుని॥ ప్రశస్తములైన కొన్ని సోపాలు న్నవి- వానికెపురుగా దొరలు దొరసానులు గుఱ్ఱములెక్కి- బంతులాడెడు స్థలంబును- దానికావలిప్రక్కను లాంటెనిస్ బాడుమింటన్ ఆడెడుస్థలంబును గలవు- దొరలు దొరసానులు ప్రతిసాయంకాలమందు వచ్చియచ్చటను చ్చటగా పైనుదాహరించిన యాటలాడుచుందురు- మున్నచ్చటనేయున్న కోమటులను వారప్ప కొండలపైనుండనియమించి వాండ్రున్న పూర్వస్థలంబున నిప్పులంబున గం పట్టణముకట్టినారు- కొందఱు బ్రాహ్మణులును కొందఱు ఇతరవర్ణస్థులును- చేరి యాపురమున గాపురమున్నారు పైకముపుచ్చికొని యన్నముపెట్టెడు బ్రాహ్మణసత్రమొకటిగలదు- దానిలో బాటసారులకు భోజనమునకు (బాడిగకు- అనగా- అద్దెకు) చోటిచ్చెదరు- గుఱ్ఱపుసార్లు హెచ్చువెలకచ్చట దొరకును జెట్కాలుమొదలైనవి దొరకవు అక్కడ నొకగజములోతున త్రవ్వినచో సగ్గజముగా నీరూరుచుండును పెక్కు సెలయేరులున్నవి పరిబింగళ్ళాలోనునూతులున్నవి ఈసులేనిమాడుగులు వాడిగల బాడిగను దొరకుచుండును ఉదయముకాలమందు ౭ గంటలవరకును సూర్యదర్శనము దొరకదు దొరకినను చుఱుకనిపేసి మిగలిగి యుండును అక్కడినుండి కొంచెదవ్వారుగగా పూర్వమందు సుగ్రీవుడు నివసించియున్న ఋష్యమూకపర్వతంబును శ్రీరాములవారున్న పుణ్యస్థలంబును కలవనియు కొందఱుబైరాగులు గోసాయీలుపోయి చూచుచుందురనియు చలియింతకన్ననధికముగా నుండుననియు కొందఱు చెప్పిరి ఇట్టినీలగిరిలో మేము సపరివారముగా వారముదినములుండి మఱల నచ్చటినుండి బైలుదేరి మెట్టుపాలెమునకువచ్చి ౧॥ గంటకు పగలు రయలెక్కి కోయంబుత్తూరు చేరినారము మెట్టుపాలెమునుండి కూనూరువఱకు రయలువేయుటకు శాంక్షనైనదని వింటిమి — టాంగాలచార్జి రాకపోకలకు రు ౯౦ ఒకమనుష్యునకైతే పోవుటకు రు ౨౦-తగులును.

(కోయంబుత్తూరువృత్తాంతము)

మే నెల ౮ వ తేది- సూర్యోదయకాలమునకు మెట్టుపాళెమునకుప
౧ గంటపైని రయలెక్కి ౩ గంటలకు కోయంబుత్తూరు చేరినారము
న ౧కి రయల్ చార్జీరు ౦-౩-౮ అయినది. కోయంబుత్తూరులో నొ
త్రమున్నది దానిలో నొకభాగమందొక మేడగలదు ఆసత్రములో పథిక
పండుకొనుటకును దాని రెండుప్రక్కలనున్న రెండు శ్రేణులలో నొక
నిలో బ్రాహ్మణులును తక్కినదానిలో కోమట్లు శూద్రులు మొదలైన
రునుండుటకును విభజింపబడియున్నది అందు నాల్గువర్ణముల వారికి స
ము పెట్టుదురు వండికొను వారికి తగినగదులు సైతము ప్రత్యేకముగా ను
వి అచ్చటి రోడ్లు స్వచ్ఛతరముగానున్నవి మంచిబాజారులుగలవు వలసి
న్నిపదార్థములు దొరకును దొరలు పెక్కండ్రుండిరి సత్రమునకెదుట
మన్ కాతలిక్ పాదిరిగుడి యున్నది మేమున్నదినములలోనే సదరుగుడి
మహోత్సవ ప్రొసెషను జరిగినది అప్పుడు మన తెలుగుదేశపురీతిగానే
విగ్రహములను పైకితీసి గుడిచుట్టునుత్సవముతో త్రిప్పినారు
ఇచ్చటమనుష్యుల దీర్ఘనొకదినుసుకత్తులును బెత్తులును వెలకు దొరకును.
కడికి ౨ మైళ్లదూరమందు పేరూరు లేక మేలుచిదంబరము అనగా
దిచిదంబరము అనునొకదివ్యక్షేత్రముగలదు అందు రెండుదేవళములున్న
వి అవి బహుపురాతనములైనందున శిథిలప్రాయముగా నుండగా మరమ్మ
తుసేయుచున్నారు అందొకమందిరములో కోటీశ్వరస్వామివారున్నారు
అమ్మవారిపేరు పచ్చనాయకమ్మ అనగా మరకతాంబ ఆగుడియెదుట
సింహతీర్థమను నొకగుండికయున్నది దానిలోనికి దిగిపోవుటకు సింహాక
రద్వారంబును సోపానంబులును గలవు ఆగుండిక కోవెలకొక క్రిందిప్ర
క్క నున్నది ప్రాకారప్రదక్షిణము సేయునప్పుడొకభాగమే కనంబడుచు
ండును దానిలో స్నానము సేయునీరు మంచినీరుగలతటాకము సోపాన

రంపరాపరివేష్టితమై గుడికెదురుగానున్నది దానిలో ప్రాతఃకాలమున స్నానముసేయుచుందురు ఆకోవెలప్రాకారములో నటేశ్వరాలయము ప్రత్యేకముగానున్నది దానిమొదటనున్న దావాలోని శిలాస్తంభముల పైని, నటేశ్వరుడు, గజాంతకుడు, భిక్షాండేశ్వరుడు, కుండోదరుడు, వీరభద్రుడు, అఘోరవీరభద్రుడు, కాళీ, విఘ్నేశ్వరుడు, మొదలైన దేవతలవిగ్రహములు బహూన్నతములుగాను సుందరములుగాను చక్కనిపనితో చెక్కబడియున్నవి దారుమయములైనభూతవాహనగజ వాహనాది వాహనములున్నవి అప్పరమేశ్వరస్థలమునకు అప్పామొదలియారధికారిగా నుండెను దేవతాభోగరాగములకు రు ౭౦౦౦లురాగల భూములుగలవనియు నిది యనాదిక్షేత్రమనియు క్షేత్రవాసులనిరి ఆకోవెలకావల సమీపమునందే యొకజీవనదయున్నది. కోయంబుత్తూరిలో కోనమ్మయనుపేరుగల యమ్మవారిగుడియును మరిరెండుచిన్నగుళ్లును కలవు కోనమ్మవారిగుడిలో ప్రతిదినమందు నుత్సవములు జరుగుచుండును కోయంబుత్తూరుజిల్లాస్థలమైనందున జడ్జికోర్టు- కలెక్టరుకోర్టు, స్కూళ్లు, మొదలైనవి కలిగియున్నవి మెడమొదలుకొని మూతివరకు నలుపుగాను తక్కినదేహమంతయు తెలుపుగాను పావుపులగుగోత్తెరకపక్షులు పెచ్చుమీరనిబొచ్చు గలిగి యీప్రాంతమందు వింతగాగనంబడినవి.

(వేప్పూరుసమాచారము)

మేనెల ౧౦ వ తేది పగలు ౯ గంటలకు రయిలునుండా నచ్చటినుండిబైలుదేరి వేప్పూరుచేరినారము రయల్చార్జి మూడవతరగతి జన ౧ కి రు ౧-౨ తగులును కోయంబుత్తూరినుండి పుదనూరిజంక్షనువరకు బోయి అక్కడనే యారయిలుదిగి మరియొకరయిలెక్కి సదరు వేప్పూరునకు చేరవలయును వేప్పూరుబస్తీపట్టణముకాదు సముద్రప్రాంతమందున్నది ౨-౩ యిల్లబ్రాహ్మణులున్నారు రయల్ స్టేషను మీదియం

త్తునన్నాకొ చాలా ఉలున్నది అచ్చట దొరలు మొదలగు తగుమనుష్యులు ని రుగుము అందన్నివస్తువులుకొరకును స్టేషనువెనుక గల [illegible] బజారు గా చేపూరున్నది అందు కొందఱుసూద్రులును విశేషించి [illegible] తురక లును గలరు వారిలో టియ్యర్ నాయర్ లనుజాతివారలలో [illegible] కు పయ్యాదలు(పసు) వారు మొలకునూలతోము గుండాపుబోయుచారు అది యాదేశాచారమట రయిలులో పాలఘాటనెడుచోట [illegible] బొబ్బటులు కనబడిరి స్టేటనేనిబోటులు రయిలెక్కరాదని నౌపూ ఎక్కగలగింపుదుర వర్నమెంటువారు ఉత్తరవుచేసినందున కొందరు సందరుణం సగ్నమలును ను కొందరు కలుపకొంటురు [illegible] తప్పెదిప్పుకొనుచుండిరి అక్కడికి ౧ మైళ్ళదూరముగలచోట కల్లికోటయున్నది రయిల్వేసమీపమం దుప్పుటేరున్నది పడవలగుండా నవ్యోటనివాటన[illegible]ని దానికవ్వలవాకదు వ్వంపుటిల్లున్నది అక్కడదొరలు మొదలైన తగుమనుష్యులు కొందరోపు విహరింతురు జట్కాలవంటిబండ్లు కొన్నియు మంచిగుర్రపుబండ్లు కొన్ని యు దొరకును గనుక వానిగుండా కల్లికోటకు వెళ్లిపోవలయును గనుక మేమట్లనేచేసినారము కల్లికోట రాజధానిగానున్నది. ఉప్పగాళ్ళు వీధు లు విశాలముగాను [illegible] సంధియంగళ్లును పాపులును గలవు మంచినీరు గలకోనేరున్నది అక్కడ [illegible]ము నుచ్చకంటులు పయ్యంట లేకనేకనంబడి రి నాలుగు వస్త్రములవారు సంప్యూర్ణనున్నవారు ఇట్టికల్లికోటను జూచి మజిల సాయంకాలమునకు చేపూరు చేరినారము, కల్లికోటనుండి చేపూ రువఱకు నిర్గమించుటకు లోహమార్గము గల్గించనూహించియున్నట్టు వి న్నారము, దానికి నిదర్శనముగా పనులు దర్శనగోచరములైనవి, చేపూరు చేరుటకు దారిలోనున్న షోరునూరు రయల్ స్టేషన్ కు ౧౦ మైళ్లదూర ములో తిరుచ్చనారు (అడమగియాశేను) అనుస్థలమున్నది అందలి మం దయానను పెండ్లిలేకనే యుండారు ఇంతయు కాడుఖ్యంతః [illegible]వంతు

నివరింతురో యాతెండాతలోదరులకు వరుడుగా వలలుచు వారువధూవ తులుగా నాపురమున గాపురము సేయుదురు అందు వెలందుల యధికారమే తోరమై మీరుచుండును. అబోటులు పైటలేకనే బైట సంచరింతురు మఱియునందు నిరతిశయమైన యొక జలాశయమున్నది తత్తీరమ్మునకు స్త్రీకాశినులు మొత్తములై వచ్చి వలువలు విచ్చి గట్టునంబెట్టి యెట్టిమగవారుగనుపట్టుచున్నను సిగ్గువడక దిగ్గున లేచి కలుకమీర జలకమాడుచుందురు. ఇదిగాక యాకములాత్రులు బ్రహ్మక్షత్రవైశ్యులనుదక్క తక్కిన వారినిక్కకు చేరనీరు. ఆమఠయాత్రస్థలము గొప్పబస్తీకాదు అక్కడనొక శివాలయమున్నది అచ్చటికచ్చటులనయనలు ప్రతిదినంబునంబోయి దేవుని సేవింపుచుందురని వింటిమి.

(సేలముజిల్లాశేలము)

మే నెల ౧౨వ తేది నాటిపగటివేళ ౯గంటలకు సేలముజూడగోరి రైలుచేరి ప్రవేశకాలమునను సేలమునకు రైల్వేస్టేషనులోనున్న సురక్షాంగణమును స్టేషనుసమీపమందున్న సత్రములో బ్రవేశించితిమి దొరలు మొదలైన గొప్పవారు దిగుటకు దగిన కొన్నిబంగళాలునుం గలవు అచ్చటినుండి బండ్లమీదుగా సేలము చేరవలయును రయిలులేదు ఆసురనంగళములో సకలపదార్థములు దొరకును ఇక్కడినుండి యేర్కాడుకు, షివరాయిపాల్లుకు, పోవలసినవారు పోవుచుందురు పర్వతసమీపమువఱకు బండ్లతో వెళ్లెదరు పర్వతముపైకి టాంగినలపైనిగాని, పల్లకీమీదగాని యెక్కి పోవలయును అచ్చటనుండి సేలముచెల్లిచూచి నారము పకెలపీఠులున్నరమ్యముగానే యున్నది అది జిల్లాస్థలము, కలెక్టరాఫీసు, జెడ్జికోర్టు, జెయిల్ఖానా మొదలైనవి గలవు అచ్చట మునుపారెవాంపుల్ పెరుమాండ్రు నివసించి యుండిరి విచిత్రములైన వస్త్రములను నేయుచుందురు సే

లముబట్టలు సందివసని వించున్నమాట నిజమ్మని నమ్మితిమి అక్కడ నెక్కడ జూచినందరకాలే మెండుగానుండిరి- కాబట్టి పట్టుసాలెవాండ్రను తురకవాండ్రను పీర్లపండుగలో దండిగా కలహము పొసగినదట సేలము జేరుటకు జెటకాబండ్లు మొదలైనవి దొరకును సేలములో చిన్న దేవాలయములున్నవిగాని ప్రసిద్ధికెక్కినవిలేవు సేలములో రసాలములు మొదలైన వనములు గలవు ఇట్టి సేలము గనుంగొని మఱల తేది౧౩ది రాత్రి ౮ గంటలకు రయలెక్కి మఱునాడుదయకాలమునకు చెన్నగు చెన్నపురిలో బ్రవేశించినారము థర్డుక్లాసు టికెటు ౧ కి రు ౨- ౨-౬ చార్జి తగులును-

(కంచి గరుడ సేవ సంగతి.)

వ్యయసం॥వైశాఖ శు౧౩ మొదలు ౯దినములు జరిగిన కంచి గరుడసేవామహోత్సవము నేత్రోత్సవముగా జూచుటకు శ్రీ వేంకటగిరి మహారాజావారైన మ, రా, రా, శ్రీ రాజ గోపాలకృష్ణయాచేంద్రమహారాజా బహదరువారును వారితమ్ములును, శ్రీ బొబ్బిలిమహారాజావారైన, మ, రా, రా, శ్రీ రాజా వెంకటశ్వేతాచలపతిరంగారావు బహదరు మహారాజావారును మేమును సపరివారముగా బోయి చూచితిమి నిరుపమానముగానున్నది. ఇందలియ శేషవిశేషములు సంగ్రహముగా ర౩వపుటములలో వ్రాసియుంటిమి గావున మఱల నిందు వ్రాయమైతిమి వలయువారందే చూచునది.

(వేంకటగిరి నందిసేవసంగతి.)

వ్యయసం॥జ్యేష్ఠశు౧౧ మొదలు పున్నమవఱకు జరిగిన శ్రీవెంకటగిరి తిరునాళ్లమహోత్సవము సముత్సుకులమై కనుగొంటిమి. ఈ పూర్వభాగమందలి ౧౫వపుటము మొదలు ౨౧వపుటమువఱకు కనుంగొ౹ న.లో నింద

లి సకలవిశేషములు దెలియబడుననియు, లేదా, శ్రీరాధాకృష్ణసంవాదం బనెడు మత్కృతగ్రంథము జూచినం జాలుననియు గ్రంథవిస్తరభీతిచే మ అల నిందు వ్రాయమైతిమి ఇదిగాక మ, రా, రా, శ్రీ వెలుగోటిసర్వ జ్ఞసమారయాచెంద్రమహారాజావారికి నాల్గవకుమారులును మ, రా, రా శ్రీజటప్రోల్ సురభిలక్ష్మీ[illegible]ధరాయమహారాజా బహదరు వారికి ద త్తులునగు మ, రా, రా, రాజాసురభి వేంకటలక్ష్మారావుబహదరు రాజా ఆఫ్ జటప్రోల్ సంస్థానమువారికి,(వీరే శ్రీనవనీతకృష్ణయాచెంద్రులవారు) వేంకటగిరి మహారాజధానిలోనే వివాహమహూత్సవమైనది. అదియు గ న్నులారజూచి సంతసించితిమి యీయుత్సవపు చమత్కారము శ్రీరాధా కృష్ణ సంవాదములోని పట్టాభిషేకమహూత్సవపు చమత్కారముతో దులదూగుచున్నది- కాబట్టి సవారీసల్తన్ వగైరా చమత్కారము జూడ గోరువారందె చూచినంజాలునని యిందులో బొందుపరచి వ్రాయమైతిమి.

(బెంగుళూరుసంగతి.)

౧౮౮౬సం॥ ౮౦ ఆగస్టు నెం౨౭దికి సరియైన వ్యయసం॥ర శ్రావణబ ౫ గు॥ ఉదయకాలమునకు బెంగుళూరు కంటన్మేంటులో నొక బంగళాలో ప్రవేశించితిమి—— రేణుగుంటనుండి బెంగుళూరు వఱకు రయల్ చార్జీ జన ౧కి రు ౨-౪-౪ చా॥ తగులును.

ఈ బెంగుళూరు మహిసూరు రాజ్యములోనే చేరినది. యిక్కడపటాలము లున్నవి దొరలు చాలామందియున్నారు శ్రీమహిసూరు మహారాజావా రిలోగిలి విశాలరమణీయమైనదొకటిగలదు వీథులు విశాలములుగాను బ హునిర్మలములుగాను, పెక్కింగిల్లు గలవిగాను, నిమ్నోన్నతముగా నూ రున్నందున చూచుటకు సుందరములుగాను, విశేషించి పాదరుగుల్లుగలది గాను బహుప్రజాసహితములైనదిగాను, అక్కడక్కడ చిత్రితరములైన

టమునలుగలవిగాను, చూడదగియున్నవి. యిరిచుమించుగా చెన్నపురిపాటిదిగా కంటన్మెంటు ప్రకాశింపుచున్నది- ఇచ్చటిభూమి భూమండలమునందుగల భూములలోకన్నను మంచిపంటగలదిగా హరిద్రారుణవర్ణముగలిగి సారవత్తరమ్మై యొప్పుచున్నది యిక్కడికి నీలగిరి ౧౦ ఆమడదూరముగానున్నందున బహుశీతలముగానుండును- గనుక జాతిదొరలు సుఖస్థితి గోరుచున్న యితరరాజులు మొదలైనవారు గ్రీష్మకాలమందు తఱచుగా నిచ్చటనివసింతురు- నీలగిరిలోపాటిచలి లేదుగాని యిల్లుదాటితే బహువస్త్రాచ్ఛాదితులై యుండకతీరదు తరుచుగా వానలు గురియుచుండును సూర్యదర్శనము అపురూపముగా నుండును గాలిజాస్తిగానుండును సకలపదార్థములు సరేకదా గొప్పజామిపళ్లు దాలిమ్మపళ్లు ద్రాక్షాఫలజాతులు పెక్కురకములవి చవకగానే దొరుకును కంబళీలు, తివాచీలు, జంఖానాలు, రత్నకంబళీలు, తెల్లకంబళీలు, నారసంబంధమైనవి, రోమసంబంధమైనవి, అయినగోనెలు యెంతవానలో తిరిగినా తడియని రంగుతో దొంగను చేసినవియు పైకినేరేడుబండు రంగుగలిగి లోపలస్వరూపస్థితి గలిగియేయున్న నారకోట్లు, మొదలైనవియు రంగురంగులబూర్నీసులును వలసినన్ని యథోచితమూల్యమునకు దొరుకును రయిలుస్టేషనుదగ్గర దిగినవెంటనే ప్రతివారిమూటలు తనిఖీచేసి తమలపాకులున్నయడల లైసన్సునిర్ణయించి పుచ్చుకుందురు- బెంగుళూరాకులు కొని పైకి పట్టుకపోవుట కాతంకముసేయరు యెటుచూచినా ౭ మైళ్లవైశాల్యముగలిగి షహరున్నది ఫరంగీలు, అఱవమాలలు, తురకలు, సోజన్లు, వగైరాలు క్రిక్కిరిసి యున్నారు. గనుకనే మాంసపుదుకాణములు శతాధికముగానున్నవి. అందులో గోమాంసపుదుకాణములే జాస్తిగానున్నట్టుతోచినది రోజు ౧కిసుమారు ౭-౮ వేల జీవములను చంపుదురనవచ్చును నేటీబులు సాధారణరూపము గలవారు గాకనంబడుచున్నారు సూళ్లు, అచ్చుకూటములు, ఆస్పత్రులు అనేక

7

ములున్నవి- సారట్లు, ఝట్కాలు, దొడ్డబండ్లు, పెక్కాగానున్నవి. ఇంగ్లీషు
అరవము, కన్నడము, హిందుస్తాని, తెలుగు, మళయాళము, ...
లు సాధారణముగానున్నవి. చెన్నపురిలోవలెనే గుజరీయొకటియు, ౪ | గ
మారకట్టున్నవి- ఎంత వానకురిసిన నంతలో వేయారిపోవును- గనుక
రోడ్లు పరిశుద్ధముగానుండును- బురదవిశేషించియుండదు- ఇచ్చట ప్రతి
సం॥ గుఱ్ఱపుపందెములు జరుగుచుండును- గనుక అప్పుడు చాలామంది
రాజులు, దొరలు, ఉద్యోగస్థులు వచ్చుచుందురు. గుఱ్ఱపు పందెము వేయు
రోడ్డు ౧। మైలుదూరముగా వలయాకారముగా నున్నది. నింపపందెము
అరపందెము, వీనికి తగినట్లు ఆవాంతరమార్గంబును, దీనిలోనే సంబంధి
చియున్నది- రౌతులనుతూచి సరిగాచూచి పందెము వేయుచుందురు- ప
దెపుస్థలములో నొకచోట మొగనొకమేడ యెత్తుగా, సుందరముగా క
ట్టించబడియున్నది- గొప్పవారు దానిమీదికిచేరి చూచుచుందురు- ఆవేడు
క చూడవచ్చిన యితరులసారట్లు, బండ్లు, ఝట్కాలు, ఇన్నియని లెక్కించ
నలవిగాదు- పందెపురోడ్డుచుట్టును రాటలుపాతి, యినుపతీగ రెండు మూ
డువరసలుగా తగిలించియున్నందున తీగలకీవలనే నిల్చిచూడవలెను- రె
క్కండు) క్లాసుస్టేషనులు- షటాలపువాండ్లు)వచ్చి పడిబారలకిద్దరునా॥ క
వలాగా నుందురు. గేటునొద్ద- (అనగా పందెపు చోటికి బోవుదు మె
గను- జన ౧కి రెండణాలకు తక్కువగాని సుంకము తీసికొని టిక్కట్లిచ్చు
చుందురు—సారటుకింత- బండికింత అని నిర్ణయించియును పుచ్చికొం
రు—సాపుగా జోడుజోడుగా- సాక్షి గుఱ్ఱములతో దిప్పుట యొక వ
హా పందెము—నడుమనడుమ తడకలు దాటించుట యొక పందెము. ఈ
చొ॥ కొన్ని తరహాలుగా పందెములు జరుగుచుండును- పందెము గె
రు ౫౦౦ లకు తక్కువ కాకుండ యెన్నైంతవఱకైనను పణము ...
జరుగుచుండును. ఈ పందెము కనిపెట్టి పరీక్షించు దొరలొక ...

న చప్పరము నిల్పి యుంచబడియున్నది- వేలకొలంధిగా ప్రజలు వచ్చుట చేతను- సార్జన్లు సాంద్రముగా తిరుగుచుండుట చేతను బహు సమ్మర్దమై ప్రమాదములేక తిరిగి వచ్చుట కష్టము.

(ఇది బెంగుళూరు గుఱ్ఱపు పందెముల సంగతి.)

ఈ గుఱ్ఱపు పందెముల చోటికి సమీపమందే పూర్వపు నబాబు కోట యున్నది. గాని మిగుల శిథిల ప్రాయముగానున్నది. ఆ కోటలో నొక మహాలు చిత్రమైన పని గల్గి 3 అంతస్తులుగా నున్నది. అందు రెండవ యంతస్తులో శిల్పచాతుర్యము విశేషించి కలదు. బంగరు- వెండి చాయలు గలుగునట్టి రోగన్ చేసియుండగా పాతబడినందున మరల మరమ్మతు సేయుచున్నారు. ఆ కోటకు తూర్పున శ్రీ శంకర వేంకటేశ్వర హనుమదాది దేవస్థానములున్నవి. పైని వ్రాసిన మహాలు ప్రస్తుతపు మైసూరు మహారాజావారిదే గనుక- వారి ని॥ చకర్గా మరమ్మతు చేయించి రంగులు వేయించి చిత్తరువులు భర్తీ చేయింపుచున్నారు.

ఆ కోటకు కొంచెపు దూరములో తమాషా బంగళాయని యొక- చిత్రవస్తుప్రదర్శనశాల యున్నది. దాని రెండంతస్తులలోను- నిర్జీవములైన పక్షులు- మృగములు- మనమెన్నడును చూడని వింతలైన మఱికొన్ని జంతువులు- ఆయుధములు- నానాదేశ ధాన్యాది సకల పదార్థములు- నిర్మలములైన యద్దపు గదులలో సంగ్రహించి వాని వాని పేళ్లు వ్రాసిన కాకితములతో సంగ్రహించి యుంచినారు. చెన్నపురి మ్యూజియము వంటి భారీదియు నన్నివస్తువులు గలదియు కాదుగాని- అయినా, ఉన్న మట్టుకు పరిశుద్ధముగాను- అచ్చట లేని వింతవస్తువులు గలదిగాను- కనబడినది. ఇదిగాక- పరుసవేదియను నొకానొక పదార్థము- లోహప్రాయముగానున్నది. అదియు సంగ్రహించి యుంచబడినది- ఈ పరుసవేది

పోయిన దంతయు బంగారగునని ప్రసిద్ధి గలదుగదా— ఇది యున్నచోటనే ఉల్క- (అనగా) ఉరుకు తునక- నలుపలకలుగా నొక గుండు రీతిగానున్న దియు గలదు. ఇది పూర్వమందు ౧౧-౧౨ సంవత్సరముల క్రిందట వొచ్చ్చ టనో మంటతో మింటిమీదినుండి గొప్ప చప్పుడుతో పడి భూమిలో నాటి కొనిపోగా- పరీక్షించి త్రవ్వించగా బయలుదేరెనట- ఆనాటి గవరన్మెంట్టు వారి సామర్థ్యమేమనవచ్చును- అసాధ్యములైనను సాధించి తెచ్చి జను లకందరికిని కనబడ జేయుచున్నారు. ఇట్లే పూర్వరాజుల కాలమందైన నున్నట్టు కనిపించి యుండలేదు గదా— వీరు పాదుషా జగదీశ్వర పరిపూర్ణ కటాక్షమునకు ముఖ్యపాత్రములై యున్నారు- గనుకనే యిట్టిలోకోత్తర కార్యములవల్ల ప్రసిద్ధికెక్కి యేకచక్రముగా నఖండ భూమండలాధిపత్య ము గలిగి యధా న్యాయముగా పరిపాలింపుచున్నారు- లేని పక్షమందు వారి యొక్కరిట్టి సామర్థ్యము గలవారుండరా- లేరు గనుకనే యింతగా వ్రా సినారము. ఇది యధార్థమే కాని యిచ్చకపు వ్రాత గాదు. ఇందుకు నిద ర్శనముగా నింకొకటి యద్భుత కార్యము వ్రాయుచున్నారము చూడుడు.

ఇక్కడికి సుమారు ౨ మైళ్ల దూరముగా లాల్ బాగనెడు- వనరాజము కటిగలదు. ఇంద్రుని నందనవనము- కుబేరుని చైత్రరథము- లోకోత్తరము గానున్నవని గ్రంథములలో వ్రాసిన వ్యాసాది మహాకవులకాలమందీలాల్ బాగున్న పక్షమందు వారు దీని గన్నులార జూచి రేని తమ యభివర్ణన మునను మిగుల అర్జించకపోరు. ఇట్టి యాలాల్ బాగు యొక్క పరిమితి చు ట్టును- ౨ మైళ్లకుపైగానుండునని లోచినది- దానికొక భాగమందు లోకో త్తరమైన చెరువు నిత్యజలసమృద్ధమై యీ తోటకాధారమై నిండియుండి నప్పుడు సముద్ర సంతానము వలెనుండును. ఈ వనమందున్న రోడ్లసా గసు- పూలచమనుల తీరు- స్థలపారిశుద్ధ్యము- అచ్చటచ్చట గల దొంతనము ల వక్కడనము- అందమందైన తరు గుల్మలతాజాతుల యొక్క సంక్షేపి

కొక్కొకొ జాతిలోనున్న భేదములు పరంపరలు- ప్రతిదానిక్రిందను దాని దాని పేరును స్వరూపస్వభావములు నెఱింగించు మాటలును గల్గినాటియుంచబడిన లోహాపట్టములయొక్క చమత్కార నిర్మాణము. మందమారుతప్రసారమైనచో బుష్ప వృష్టిని గురియుచు నత్యాశ్చర్యములై యత్యున్నతములై యతివిశాలములై-యతిశీతలములై-ప్రకాశింపుచున్న పూబొదలు చప్పరములు- మొనలైన లతాగృహములు- భూస్పర్శనము లేకయె లోహాలతో బద్ధంబులై- లోహ నిక్షిప్తంబులై యున్న కొన్ని యోషధుల పరంపరలు గలిగి బాహ్య హిమ పరాగంబు సోకకుండుటకును- సూర్యకిరణ ప్రసారంబువలన లోపంబు లేకుండుటకును- నిర్మాణంపబడిన దర్పణభవంతిగా గృహంబుల వైశాల్యంబును- అష్టదళ పర్యంత పద్మాకారవర్తులాకార కుట్టిమాల నాలి విరాజమాన జగదేక మనోహరదర్శనీయ నానావర్ణపర్ణ పుష్పనిష్పత్తి సంపన్నలతాగుల్మసమీప ద్వీపికంతభేరుండాది తత్తదాకృతిపాసమూహ మార్గపార్శ్వస్థిత దూర్వాకాంప్వల బహురూప చమత్కార రచనా చాతుర్యంబును గన్నులార గనుంగొని సంతసింపవలయునే కాని వివరించి వ్రాయదరంబుగాదు- ఒకవ్వుడు సాహసించి వ్రాయబూనిసను గ్రంథ పరిమితికవకాశంబు దొరకదని సంశయించి యింతతో ముగించితిమి.

ఇదిగాక నానాదేశనీతానేక జీవజంతు సంతాన పరితానంబులు నిందు గలవు- మఱియు నిమ్నసంబు నడుమనుడు మండలమధ్య విరాజమాన ద్విజరాజమండలంబు వడువున గడు పింకగ్గమై బెడగడరెడు మంగళాకారంబుగల బంగళా యొకటి గలదు- శతాధిక సంఖ్యగల తోట కాపరులును- నియామకుడగు నొక దొరయును- చేతనదగు వేతనంబు గలిగి దృష్టిదృష్టి సముత్పాదకంబగు వనదోహదంబు గావింపుచునే యుందురు-

(శ్రీ) మహీసూరు మహారాజావారి తా॥ అతారా ఖచేరీ యొకటి భారీగాను- మహోన్నతముగాను- సుందరముగాను- ప్రకాశింపుచు-

దీని కనతిదూరంబుగానున్నది- మఱియు ననేక శిఖరములు గలిగి యింగ్లీషు మోస్తరుగానున్న శ్రీమహిసూరు మహారాజావారి నగరు- కంటన్మెంటు బ్లా హౌస చోట కోటవలెనున్నది.

(ఇది బెంగుళూరి సంక్షేపసమాచారము.)

మైసూరు వృత్తాంతము.

ఆగష్టు ౧౭ తేదికి సరియైన వ్యయ సం॥ శ్రావణ బ ౨ సోమవారమునాడు బెంగుళూరినుండి బయలుదేరి రయలెక్కి మైసూరులో నరసయ్యా సత్రములో రాత్రి శయనించినారము. రయల్ చార్జీ జన ౧కి రు ౧—౫—౭లు అయినది. ఈ మైసూరు శాలివాహనవంశోద్భవులైన శ్రీశామరాయవడయరనెడు కర్ణాట దేశాధీశ్వరుని రాజధానియైయున్నది గొప్ప బురుజులుగల విశాలమైన కోటగలదు- చాలామట్టుకు శిథిలప్రాయముగా నున్నది. రెండగడ్తలున్నవి- ప్రాక్పశ్చిమభిత్తికలు మిక్కిలిగా చెడలేదు- దక్షిణప్రాకారము చాలామట్టుకు కొట్టి రోడ్లు పోసియున్నారు- ఉత్తరపుదండీ సగమునకు జాస్తిగా కొట్టివేసి ఆమట్టీచేతనే అచ్చటి యగడ్తను పూడ్చివేయుచున్నారు. ఇదేమని యడుగగా- గోడమీద యినపజూాలు నిల్పుదురనియు- అగడ్త పూడ్చి రోడ్లుపోసి క్లీనుగా నుంతురనియు చెప్పసాగిరి. కోటలోనికి పోదగిన సింహద్వారము- శ్రీరంగోత్తర ద్వారమువలెనున్నది. దానికొకబాజున తూర్పున జిరునాగణపతి విగ్రహమున్నది. తత్సన్నిధిలో రోజు ౧కి సుమారు ౨౹౩ వందల టెంకాయలు లోకులు కొట్టి పిల్లారికారగింపు సేయుచుందురు. బహుప్రత్యక్షఫలప్రదుడని విశ్వసించికొనియాడుదురు. ఆగణపతి కెదురుగా తూర్పున నుత్తరాభిముఖమైన హనుమద్విగ్రహమున్నది. అచ్చట సైతము యథోచిత పూజలు జరుగుచుండును. కో

టలో ప్రాగ్భాగమందు శ్రీవరాహస్వామి- శ్రీకృష్ణస్వామి మొదలైన శివకేశవాది దేవతలయొక్క మంచికోవెలలున్నవి. చిత్రములైన తగుపాటి తేర్లున్నవి. రాజబంధువులు వర్తకుల మహాడీలు గొప్పగొప్పవి గలవు- దక్షిణభాగమందు గూడ కొంతవఱకు రాజబంధువుల మహాడీలు బహుసుందరములైనవే యున్నవి. కొంతవఱకు కార్ఖానా యున్నది. ఆ కార్ఖానా యొద్దనే పులులున్నవి. పడమర దండీని- ఉత్తరపు దండీని సాంద్రముగా రాజాశ్రితులైన పండితులు- వైదికులు- లౌకికులు నౌకరులు వర్తకుల మిద్దెలు- భవంతులు- బంగళాలు- వర్తకాలున్నవి- సింహద్వారము మొదలు నగరువఱకు, మంచిమంచి బాజారులున్నవి- సకలపదార్థములు దొరుకును. అందులో అగరు వత్తులు, అత్తరువులు- మంచిగంధము- ఊదువత్తులు- పునుగు- జవ్వాది- పువ్వులు మొదలైన పరిమళ ద్రవ్యములకు నిధిగానున్నవి. ఇక్కడి పువ్వుల దండలు కొప్పులో నొకరాత్రి యుంచుకున్న పక్షమందు- ౧౨ సారెలభ్యంగస్నానము చేసినను వాసన విడువదని చాలామంది చెప్పినారు- వస్త్రవిశేషములు - పుస్తకములు- అలంకారములు మొదలైనవి గల యంగళ్లున్నవి- తములపాకులలో మిక్కిలి కవటాకుల మ్మెదరు. అవి కొంచెము వాసనగలిగి బెంగుళూరాకులవలె నుండును- ప్రజలు వినయ సంపన్నులు- పురుషులు సాధారణముగాను- కొంచెము మోట తరహాగాను- కనబడుదురు- స్త్రీలు ముప్పాతికమంది లోకోత్తర సౌందర్య సంపత్తిగలవారైయున్నారు. పాఠశాలలకేగెడు నాగరిక బాలికలుకొందఱు సుందరులై భూలోకము చూడవచ్చిన యచ్చరమచ్చెకంటుల వంటివారై చెలువారుచుండిరి. వీధులు విశాల రమణీయ నిర్మలములైయున్నవి. మంచిమంచి యంగళ్లు పెక్కుగలవు- లక్ష ద్రవ్యమైనం జాలని సకల పదార్థములు దొరుకును. ఇచ్చటి వీధులు పేర్లు.

౧ శివరాంపేట—౨ లష్కరుపేట—౩ అగ్రహారపుపేట—౪ నజ

రుబాదుపేట—౫ మండీపేట—౬ సంతపేట- అనియిట్టి పేళ్లుగలవి పె
క్కున్నవి. 3 సత్రములున్నవి.

(దేవతలు.)

౧ త్రినయనేశ్వరుడు—౨ వరాహస్వామి—3 శ్రీకృష్ణస్వామి—
౪ లక్ష్మీరమణస్వామి—౫ సుబ్రహ్మణ్యేశ్వరుడు—౬ ప్రసన్నసంజుడేశ్వ
రుడు- (అనగా గరళకంఠుడు) ఇట్టి దేవతలు నిత్యారాధ్యమానులగుచు
న్నారు. పర్వతముపైని శ్రీరాజావారి యిష్టదేవతయగు చాముండేశ్వ
రియున్నది. పర్వతము క్రింద చాముండాపాదములున్నవి. ఇచ్చటనే తా
మస పూజలు జరుగును. ఇప్పటికి హాజరుగానున్న యేనికగున్నలు ౧౦౫
ఔయు- రాజయోగ్యములైన గుఱ్ఱములు 3౦౦ మున్నూఱును- ౪-౫ వంద
లు సాధారణ హయములును గలవు.

(గృహ విశేషములు.)

౧. జగన్మోహనబంగళా. (మహాలు) ఇది సార్థకనామధేయమైయు
న్నది. దీని చమత్కార మీక్రింద వ్రాయుచున్నారము చూడుడు.
౨. అంబావిలాసము. ఇది పండితగోష్ఠి సేయునప్పుడుండునది.
3. శిలాల్ ఖానా- అనగా- ఆయుధశాల- సకలాయుధములిందున్నవి.
౪. సరస్వతీ భండారము. సకలగ్రంథములు నిందున్నవి.
౫. బాలాఖానా- స్త్రీలు సంచరింపదగి యున్నవి.
౬. దర్బారుఖానా. ఖచేరీ చేయదగిన స్థలము.
౭. చాముండేశ్వరి తొట్టి- పూజా స్థలము. ఇందులో సకల దేవతా
లోకములున్నవి.
౮. ఆత్మవిలాసము- ఇది శృంగార స్థానము- సకలదేవతా యంత్రము
లు మూర్తులు నిందున్నవి.

ఇదిగాక- నిత్యము గోపూజ- గజపూజ- అశ్వపూజ- సింహాసనపూజ చ

శ్రీపూజ, చామరపూజ, దేవతాపూజ, ఆయుధపూజ, సరస్వతీపూజ విశేషించి చాముండాపూజ, మొదలైన పూజలు శ్రద్ధాభక్తిపురస్సరంబుగా షోడశోపచారసంపన్నముగా కొన్ని స్వయముగాను కొన్ని బ్రాహ్మణులచేతను, జరిగింపుచుందురు. రత్నఖచిత సువర్ణ సింహాసనమొయున్నది. గాని అది పరదావేసి కొటారములో నుంపించి తలుపులు సీలుచేసి యుంచినందున చూడశక్యమైనది కాదు. తక్కినవన్నియు జూచినారము. వానివాని విశేషములు జూచి సంతసించవలెగాని వ్రాయశక్యము కాదు, అయినా కొన్నికొన్ని విశేషములు సంక్షేపముగా వ్రాయుచున్నారము.

౧. జగన్మోహన బంగళా యావరణములో చిత్రతరములైన పూలవెమానులు లయనులు తీర్చియుంచబడి పెక్కుతోరివలు గలిగి క్లీనుగా జా సొంపుచున్నవి—బంగళా మంగళాస్పదమై, పింగళాది వర్ణప్రాజ్ఞగ శ్రేష్ఠచిత్ర ప్రతిమాకీర్ణమై౩।ర అంతస్తులు గలిగి నిస్తులమై ప్రకాశింపుచున్నది—దానిలోని హాలు నడుమగోడమీద మేదినీపతివంశవృక్షమున్నది, దానికి ఫలప్రాయముగా వారి కూటస్థ పురుషుడు మొదలు శ్రీకృష్ణరాయవడయరు గారి దత్తులగు వర్తమాన శ్రీచామరాయవడయరువారి వఱకు వారివారి విగ్రహములు వారివారి రూపముల కనురూపముగా రంగులు పూరించి తత్తచ్చరిత్రములు దాని క్రిందనే వ్రాసియుంచబడినవి. ఇట్లనే నబాబులయొక్కయు, వారివజీరులయొక్కయు, తమమంత్రులయొక్కయు విగ్రహములు వ్రాయబడియున్నవి. ఇదిగాక తక్కిన మూడు గోడలపైని, శ్రీకృష్ణరాయవడయరు గారి దసరా సవారీ సల్‌తను చమత్కారము నెఱింగించు మూర్తులును—అంబారీ సవారీగా పోయి వేటాడిన పులివేట చమత్కృతిం దెలుపు రూపులును గలవు. ఈ చెప్పబడిన విగ్రహములెవ్వరెవ్వరివో వారివారి నెఱింగిన వారున్నచో ఫలానావారు వీరు, ఫలానావారు వారునని పోల్పదగిన పోల్పు గలిగి వెలుగొందుచున్నవి-దీనికేమి, దాని

దక్షిణపు గదిలో శ్రీకృష్ణరాయవడయరుగారి యొక్క పట్టాభిషేకమైన నాటి రూపము మొదలు- వారి శరీరపతన మప్పటి రూపమువఱకు- వయోభేదము తద్దేశోచిత వేషభేదము నెఱింగించుచూ రంగురంగులుగల విగ్రహములే కాక- వారి వసంత క్రీడామహోత్సవపు తెరంగు లెఱింగించు జగన్మోహన విగ్రహములు వ్రాయబడియున్నవి— ఓహో శిల్పకారులయనల్పకల్పనాకల్పవల్లికయగు సంకల్పచాతురీమతల్లిక- భావిశిల్పకల్పనాకలంకరహితకైన యట్లు సిల్లుచు- కొమ్మలపై నమ్మనుజపతియు- నమ్మనుజపతిపై నమ్మన్మథుగమ్మలును చిమ్మనగ్రోవులంబట్టి యొక్కమ్మడి ముమ్మరమ్ముగా జిమ్ముచు గుమ్మరించు వసంత జలమ్ముల తుంపఱుల పరంపఱలు రతిమన్మథుల పాణిగ్రహణ మహోత్సవంబు నాటి బాణ సంచుల ప్రాబోదల చెన్నున బొదలుచున్న యట్లు గనంబడజేయుచున్నయది— మఱియునిట్టి చిత్రంబులు పెక్కుగలవు గనుకనే జగన్మోహన మహలను పేరు సార్థకముగానున్నది. ఇంతయేలా భూలోక స్వర్గమని శ్రీకృష్ణరాయ వడయరుగారు తమ చిత్తరువు చేస్పున వ్రాసినది నిజమ్మనే నమ్మవచ్చును.

౨. అంబావిలాసము లోకోత్తరము గానున్నది- గాని శ్రీకృష్ణరాయవడయరునాడు సర్వదా పండితగోష్ఠి జరుగుచున్నట్లు లిప్పుడు జరగలేదట- దానిలో బంగరు వరఖుపనిగల ప్రకృతోపయోగానేక ముద్రితపటపత్రపుస్తకము లద్దపు బీరువాజారులలో నిండుగ నుంచబడియున్నవి.

3. శిలాఖానాలో సకలాయుధ మండలము గండభేరుండ పుండరీకాది రూపభేదంబులు గలుగునట్లు తీర్చి పేర్చబడియున్నవి. ఇట్టి చమత్కారమెందైనగనలేము. ఆయుధపూజ నిత్యమును జరిగింపుచుందురు.

౪. సరస్వతీ భండారములో సకలభాషా గ్రంథములున్న తాళపత్రపుస్తకములు సింహాసనాకృతిగా- తరగతిగా పేర్చి యుంచబడిన కట్టలు శిలాఫలకముగా, నిలువునిలువెత్తు జల్లలపై నిజముగా పలుకుముద్దియ గద్దియ

లచందము ననంద మొందుచున్నయవి- దేని పేరు దానిబల్లపై నాటిన తెల్ల నిదంతపు బిళ్లలో లక్క మాడ్చిన యక్కరంబులతో చెక్కబడి యున్నది- గావున దేని యక్కరగలవారు దానిపై చక్కగా దృక్కులు పఱపి సదో నదియ చేజిక్కును- నిక్కమైన యక్కజమిది యొక్కటి గంటిమి. ఇది గాక- జేనెడు పొడవు- బెత్తెడు వెడల్పుగల ౧౦౦ దంతపు పత్రములపుస్త కములో చాముండాస్తుతి నల్ల లక్కరంగు వేసిన యక్షరములతో వ్రాసి యుంచి పూజింపుచుండిరి.

౫. బాలాఖానాయనునది యంతఃపురము- దక్షిణ శ్రేణిలో గొంత మొదలుకొని పడమటి శ్రేణియంతయు పరదాకట్టబడియున్నది. గావున నందున్న విశేషంబులు వ్రాయజాలను.

౬. దర్బారుఖానాలో చిత్రవిచిత్రములైన కుర్చీలు రకంవారీగా నుంచ బడియున్నవి- నవమి దసరా మొదలైన యుత్సవదినములలోచి రత్నరత్నఖ చిత సువర్ణ సింహాసనము నిల్పియుంచురట- దానిపై భూజాని కూర్చుండి నిండోలగంబుండునట—యీ దర్బారుఖానా వీథికి నజరుగానే సుందరత రముగా ప్రకాశింపుచున్నది.

౭. చాముండేశ్వరి తొట్టియనెడు పూజాస్థలములో బ్రహ్మవిష్ణుమ హేశ్వరాష్టదిక్పాలకాది లోకములు యథాశాస్త్రముగా వ్రాయబడిరం గులు పూరింపబడి స్వస్వనామాక్షరములును చరిత్రయును సూచింపుచు న్నవి- ప్రతిలోక పార్శ్వమందును శ్రీకృష్ణరాయ వడయరువారి దివ్యసుం దర విగ్రహము వ్రాయబడి యున్నది- ఫుటోగ్రాఫులకన్న నాజూకుగాక ళగట్టునట్లు చిత్తరువు వ్రాయునేర్పు లోకోత్తరముగా నిచ్చటి శిల్పకారు లకే కలదనవచ్చును.

౮. ఆత్మవిలాసమనెడు శృంగారగృహ విశేషమందశేష దేవతాయం త్రములు మూర్తులు వ్రాయబడియున్నవి- యెట్టిమాంత్రికులకైన నుద్ధరింప

దరంబుగాని యంత్రోద్ధారములు యథాశాస్త్రంబుగా నుద్ధరించిన సద్ధరిణీశుని పేశలమైన బుద్ధికౌశలము నెంతవినుతింతుము.

౯. శ్రీ చాముండా దయాపాత్ర- చామరాజ తనూభవా- రచితా కృష్ణభూపేన- వక్త్రికాశ్వగతి శ్యుభేత్యాది శ్లోకపురస్సరముగా సంఖ్యాగణ్యకోశాది పరిపూర్ణమైన చతురంగ చక్రమనెడు గ్రంథంబును- సూర్యచంద్ర వంశానుక్రమ సంగ్రహమనెడు గ్రంథంబును- మఱియునిట్టియనేక గ్రంథములు రచియించి ముద్రింపించుటయే కాక- త్ర్యంబకశాస్త్రులవారు రామాశాస్త్రులవారు మొదలైన జగదేశపండితులతో నిత్యము బరివేష్టింపబడి- సద్గోష్ఠి సేయుచు- సకలవ్రతములుచేసి చేయించి మహోదాత, మహాభోగి, యనుప్రసిద్ధిగల శ్రీకృష్ణరాయ వడయరుగారి చిత్రచరిత్రను శ్రోత్రానందముగా పౌరబృందమువలన వినుచు మరునాడచ్చటనే నివసించి- పచ్చియగురు- కృష్ణాగురుదారుఖండములు కొని సంగ్రహించితిమి.

(ఇదిగాక)

౧. మయూరీ ౨- పిశంగీ 3- పతంగీ అని మూడు చందములుగా- చందన వృక్షములు- గలవట- అందు- ౧- మయూరియనునది దివ్యమైన పరిమళము గలిగి- కోసిన భాగమందు నెమలిపురివంటి రేఖలుగలిగి యుండునట- అది సీమకే రవానా సేయబడునట.

౨. పిశంగి యనునదియు నలభ్య సౌరభ్యము గలిగి చాది గంధము తిగి యనపుడు పచ్చనిదై యుండునట- అది మహారాజావారికి వారిముఖ్యబంధువులకు మాత్రమే వినియోగపడునట.

3. పతంగి యనునది సర్వసాధారణముగా నానాదేశములకు వర్తకులవలన వచ్చుచునేయున్నది- మనమెఱింగినదే కదా.

ఇదిగాక- ఈదేశములయందు రాగులపిండితో జేసిన సంకటియనెడు చోడిపిండి తోప బలారోగ్యహేతువని యోజనచేసి భోజనాదియందా బా

లగోళాలముగా భక్షింపుచుండుట నియతంబుగానున్నది గావున- ప్రతివ
ర్తక గృహమందు చోళ్లు నిలువచేసి తగినవెల కమ్ముచుందురు—. మఱి
యిది నిచ్చట పొగాకు ముక్కుపొడి వాడుక సేయుచున్నారు- రు ౧ కి శే ౧
ముక్కునకు॥ వెలదీర్చి పెక్కు దేశములకు దినము ౧ కిరు ౨౦ - ౨౫ కు తగ్గని
ముక్కు పొడి బంగీగా పంపుచుందురు. ఈ ముక్కుపొడి సేయుక్రమము వా
రిని సేయుక్రమంబు నెట్లన్నను- మంచి పొగాకు తెచ్చి కాడలు నఱుము
లు లేకుండునట్లు రెలిచి ముక్కముక్కలుగా చిక్కపెట్టి- తీసినకాడలు న
ఱుములు కషాయముగా మఱిగించి యీ కషాయముతో లెస్సగా తడిపి ము
ద్దపాటముగా రోటబదంచి- ఆదంచిన ముద్ద ఆముదపుటాకులతో పొట్లము
చుట్టి ౭౹౮ దినములు ధాన్య మధ్యమందు మక్కబెట్టి తరువాత నల్లసే
నపుటాకులపై నుంచి యినుపదిమ్మలతో కొట్టికొట్టి కాటుకముద్దవలె మెత్త
బడనిచ్చి మంచివెన్న తగుమాత్రము తగిలించి తిరిగి కొట్టి మైనపుముద్దవ
లె నుండగా దాని పాకముగని తీసి గాజుగోలెములో దాచిపెట్టి దబ్బుడికి
గచ్చకాయంత చొప్పున పదను నిల్పుటకు పచ్చి రావియాకులతో పొదిగియు
ముచుందురు- టిన్ రేకు కరాటము నడుమ రేకు బిగించి రెండువైపుల మూ
తలకు రెండు మూతలు చేసి యమ్ముదురు గనుక- దానిలో నొక భాగమందు
సున్నమును రెండవభాగమందీ ముక్కుపొడియు సంగ్రహించి యుంచికొని, వ
లయునప్పుడు సున్నము తగుమాత్ర మఱచేతిలో రాచి ఆరేవఱకు దానికి
తగిన ముక్కుపొడి దానిలో పెట్టి రెండవచేతి బొటవ్రేలితో మర్దింపగా కొంత
సేపటికి పొడియగును. అది మంచి ఘాటు సువాసన గలిగి యుండును- గను
క వలసినంత పీర్చి మిగిలిది వ్రేళ్లతో మెదిపినొక్క మాత్రలుగా చేసియుంచు
కొని ౪ జాములవఱకు కారము రంగుచెడక నిల్చియుండును- మాత్రలు
నలుపుగను గట్టిగానున్నను- పట్టుబట్టి వ్రేళ్లతో రాయునంతనే పొడియగు
చున్నదను. అది పీల్చినపైని జాము వఱకు మఱి పీర్చబని లేదు.

ఆగష్టు తే౧౯వ శ్రావణబ౧౪- ఉదయపు రయలెక్క ౧౦ గంటలకు శ్రీరంగపట్టణములో ప్రవేశించితిమి- ఊరు సాధారణముగానున్నది- అంగడివీధి యథోచితముగానున్నది. విద్వాంసులు, ఆహితాగ్నులు, వేదపాఠకులు, సంగీతపాఠకులు, సగుపాటి వర్తకులునుగలరు- ఇది పూర్వమండ టీపుసుల్తానుయొక్క రాజధానిగానుండెను- ఇటీవల మైసూరు మహారాజులకు క్రమలబ్ధమైనందున. టీపుసుల్తానుయొక్క విశాలమైనకోటను బొత్తిగా కొట్టివేసి తదీయాంతఃపుర ప్రాకారము మాత్రము నిల్పి దానిలోమిటారమ్మైన కొటారములు దట్టముగా కట్టించి పతాకమునకు పెక్కుగా మంచిగంధపుకట్టెలు నిలవచేసి మణుగులకొలందిగా నమ్ముచున్నారు- మణుగుకు ౫పైగానే కాని తక్కువగా వెలకు దొరకదు- టీపుసుల్తాను కోటకు మూడువైపులను కావేరినది పొగడ్తకెక్కిన యగడ్తవలెనున్నది- కోట యావరణములోనే నృసింహాలయము, రంగనాయక మందిరము, పూర్ణయ్యాగారి సత్రము గలవు- నృసింహాలయము సాధారణముగా నున్నదిగాని శిథిలమగుచున్నది- యీ గుడిలోనే పూర్ణయ్యగారి సత్రములో ౭౦ జనులకొక పూట సన్నము పెట్టుదురు- కోటకు పడమటిగోడ శిథిలమైన బురుజులతోనున్నది- దానినొరసి కావేరిశాఖ యొకటి బహు వేగముగా ప్రవహింపుచున్నది- ఆగోడను గర్భగృహములుగా మందుకొట్లువగైరాలు మునుపు కట్టబడెనట- ఇప్పుడవి పాడుపడినవిగాని వానిలో గొన్నిమాత్రము చక్కపఱచి శ్రీరంగనాయక స్థానాచార్యులు నివసించియుండెను- కావేరికి కొన్ని ఘట్టములున్నవి- కొన్ని లింగములు చిన్న చిన్న మంటపతుల్య మందిరములలోనున్నవి- ఒక చోట ప్రాతిగోడ దొలచి ౫౹౬ మూరల నిడువుగల యొకగది యేర్పరింపబడి యున్నది- దానిలో మార్గస్థులు యాత్రికులును వంట చేసి కొందురు- యీ తీరమం దెల్లప్పుడును గొప్ప గాలిగలిగి యుండును.

(శ్లో) తస్మింశ్చగౌతమక్షేత్రే ద్వీపమధ్యే మనుద్భుథాం। సేతెరం


గేశ్వరస్సాక్షాత్పంతో సాక్షిణాశిరాః॥ స్వయంవ్యక్తంచ దివ్యం చార్షం సైద్ధమేవచ మానుషం చేతిపంచై తేస్థానభేదాః ప్రకీర్తి తాః॥

అన్నట్టు- శ్రీరంగపట్టణము గౌతమ క్షేత్రము- ఇదే మధ్యరంగమట- అంత్యరంగ మనంతశయనమట- ఆదిరంగము శ్రీరంగమట- యీ మధ్యరంగము కావేరీమధ్యమందే యున్నది- కోవెలగొప్పది- యేడంతస్తులు గల యొక గోపురము, రెండు ప్రాకారములు, నూలుగాళ్ల మంటపమొకటి యు నున్నవి- కొన్నిచోట్ల మరమ్మతు చేయుచున్నారు- అమ్మవారు శ్రీ రంగనాయకి- యీమెకు మంచి యలంకారము లున్నవట- గచ్చకాయంత ము త్తెమొకటి మాత్రము ముక్కుపుడక నుంచగా జూచినారము- అది బహు పురాతనమైనది- గనుక మిగుల నలిగి తలిగి యున్నదనరి. శ్రీవేంకటే శ్వరు లొకభాగమందున్నారు- పూజాదికములు యథావిధిగానే జరుగు చున్నవి- రాత్రి పవళింపు సేవ చూచినారము నాచురంగు పీఠావాహనము స్వస్తివాచనము మహిమను దెల్పుచు చోప్రదాస్లు పరాకుదెల్పుట- నాల్గు వేదములు పైకైవారము సేయుట - మొదలైన యుపచారములు మనోహర ముగానే భక్తిపురస్సరముగా జరుగుచున్నవి- ఆళ్వారాదులున్నారు స్వా మివారికి గోయానరథ మొకటిగలదు. ఇదిగాక టీపుసుల్తాను తనరాచరిక ములో శ్రీమైసూరుచామరాయ వడయనుగారిని చాలాకాలము కారా గృహములో నిల్పియుంచెనట - ఆకాలమందు టీపుసుల్తానుకు మంత్రిగా పూర్ణయ్యయనునొక బ్రాహ్మణుడుండెనట- కొందరు తురకలతనయందు కిట్టక మోసపుచ్చవలెనని రంధ్రాన్వేషణముసేయుచు పూర్ణవయస్కురా లైన పూర్ణయ్యగారికూతురిని బలాత్కారముగా చెరబట్టగా నతడు టీపు సుల్తానుతో నీ దుష్కృత్యము ప్రశంసించెనట సుల్తాను విమర్శించి దుష్టా గ్రేసరులను శిక్షించకపోవుటయేకాక నీ కూతురు జాతి చెడనేచెడినది గనుక

విడిపిప్పిస్తుననియు మును పెవ్వఁడు చెరచెనో! వాఁడేయుంచికొనుననియుం గూఁడ పట్టుదలగా విధించెనట-టీపుసుల్తాను సర్వాధికారి-గనుక పూర్ణయ్య యేమియుననజాలక యది యొక విరోధబీజముగా కాదియుండి మఱి కొన్నాళ్లకు తగినసమయముచూచి చెరసాలలోనున్న చామరాయవడయరు గారిని పురస్కరించుకుని టీపుసుల్తానును సకుటుంబసపరివారముగా జంపి యతని రాజ్యమీచామరాయవడయరుగారికి దఖలుపరచి టీపుసుల్తాను యొక్క పాతికోటకొట్టి మైసూరులో కోటగట్టించెనట- ఇదిగాక టీపుసుల్తానుయొక్క కోటలోగలయావద్గృహములు మంచిగంధపు కట్టెలతోనెకట్టబడియుండగా నవికొట్టించి యమ్మించెనట- యీదేశములో చందనవనములు పెక్కగానున్నందున తద్వర్తకము సర్వదాకలిగియుంచున్నదని యిక్కడివారు చెప్పినారు శ్రీ చామరాయవడయరుగారు చెరసాలలోనున్నప్పుడు లింగబలిజీలే సకలోపచారములు సేయుచుండుటంబట్టి నాటనుండి నేటివరకును మైసూరు మహారాజులకు లింగబలిజీలే సకలోపచారములు సేయుచుందురు-వారి మతము నదేయనికొందరు చెప్పినారు.

ఇచ్చటి రయిలాఫీసున కీశాన్యోత్తరముగా ౧౦౦౦ గజముల దూరమునందు యఘోముఖ సజ్యధనురాకారముగా నిటికెలతో గట్టబడి రెండుమూరల వెడల్పు రెండడుగుల దళసరిగల యొక దేవిడీమాదిరి కట్టుగలదు అది యెందుకు కట్టించిరో తెలియదు-దానిమీదినుండి ౫,౬గురు జనులు నడిచిన పక్షమందు సుమారు మూరెడువరకు వంగునని తెలిసి యెక్కి పరీక్షించినారముగాని విన్నది నిజమని తోచలేదు. అయితె యుద్దరము మాత్రమె యెక్కుటచేత భారము చాలకనని సమాధానపరచిరి గాని నిరవలంబనముగార నిల్వుల మీదినుండి నడుచుచు మధ్యభాగమునకు వచ్చునప్పుడు పడియెదమన్న భయముగలిగి గడగడలాడవలసి వచ్చును గనుక కట్టువంగునన్న భ్రాంతియే కల్లునని తోచినది- యీ రయల్ ష్టేషనుకు దక్షిణముగా నరమైలు

తోపునే మఱియొక స్టేషనున్నది-కొండఅచ్చట నేదిగి యీశ్రీరంగపట్టణమునకురోడ్డుగుండా చేరుదురు-బెంగుళూరు మొదలు మైసూరువఱకు త్రోవ పర్వతభూయిష్ఠమై పాము జాడగానున్నది. ఇట్టి శ్రీరంగపట్టణమునుండి మరునాడు రెండవఝాముననే బైలుదేరి మరల బెంగుళూరు చేరి యారాత్రి బయలుదేరి క్రమముగా శ్రీవేంకటగిరి మహారాజధానిలో ప్రవేశించి-౮౬ సం॥ అక్టోబరు ౧౨వ తేది మంగళవారము వేంకటగిరినుండి బైలుదేరి ౧౩వ తేది గొల్లపల్లెలో మకాము చేసితిమి. అతివర్షములవల్ల నపుమనడుమ తటస్థించిన యేళ్లు- గడ్డలు- బళ్లు దాటించుటకు మనుష్యులను మద్దత్తు సేయవలసివచ్చినది. ౧౫వ తేదికి నెల్లూరు చేరినారము- అప్పటికి పెన్న ౧౯ అడుగులు ౧౬వ తేదికి ౧౭ అడుగులు. ౧౭ తేదికి ౧౮॥ అడుగులు- లోతుగా ప్రవహించినందున ౧౮వ తేదిని పడవలగుండా దాటి కోవూరి బళ్లు కుదుర్చుకొని ౨౨వ తేదిని పెళ్లూరు చేరి ౨౩వ తేదిని క్రొత్తపట్టణపు రేవున పడవలలో ప్రవేశించి ౨౯వ తేదికి చామర్లకోటకు చేరి పిఠాపురము దరిని రాత్రి శేషము వెడలించి తెల్లవారినపైని విశేషజనమును మద్దత్తుచేసి కత్తిపిడి సత్రము వఱకు విశేషముగా ప్రవాహమువల్ల కొట్టపడిన త్రోవను దాటించి క్రమప్రయాణముగా ౧౮౮౬సం॥నవంబరు ౫వ తేది శుక్రవారమునాడు సురక్షితముగా శ్రీ బొబ్బిలి రాజధానిలో ప్రవేశించినారము.— మహారాజావారికి చామర్లకోటవఱకు ఖాసుబోయీలు వచ్చియున్నందున వారు చతురంత యానారూఢులమై దయచేసినారు. ....





శ్రీజగదీశ్వరాయనమోనమః.

శ్రీరస్తు శ్రీః



యాత్రాచరిత్ర ఉత్తర భాగము.



౧౮౩౭ సం॥ డిశంబరు తేది ౧౨ కి సరియైన సర్వజిత్సం॥ మార్గశీర్ష బ॥ ౧౦ మంగళవారమునాటి సుముహూర్తమందు శ్రీ బొబ్బిలి వేణుగోపాలస్వామి వారియనుమతిం బ్రార్థించి బయలుదేరి తేది ౨౦ వరకు విశాఖపట్టణములో వాల్తేరులో స్వకీయమైనబంగళాలో నివసించి రు ౧౫౦౦-౦-౦ లను కంట్రాక్టు చేసినకోపినమూర నెవిష్టీమరుసుందాసవరివారముగా తేది ౨౫ ది ప్రభాతకాలమునను శ్రీమచ్చెన్నపురిలలామంబున మౌంటురోడ్డులో రాక్ తాణావరనున్న శ్రీ వేంకటగిరిమహారాజావారి మోకాముహాలులో బ్రవేశించితిమి సముద్రప్రయాణము చూచి సంతసించవలెగాని వ్రాయదగ్గరముగాను చెన్నపురిప్రయాణము ముద్రిత పుస్తకంబులవలననే తేటతెల్లమగుననియు పూర్వభాగంబున కొంతవ్రాయబడియున్నదనియు మఱల నందువ్రాయమైతిమి స్టీమరుదిగి బసకు వచ్చువరకు శ్రీబొబ్బిలి మహారాజావారికెవరుగా నున్నతవహించిన లార్డు కెనమూరగారినెసు మెడ్రాసుగార్నరువారు తనయేడీకాముమ తనబండితో యెదురుపసవార్ణసహితముగా బంపిరి సదరురాజావారు వారిని దర్శించినపిమ్మట గవర్నరుగారు శ్రీరాజావారిబసకు విచ్చేసిరి యోగ్యరవ సత్కారములను మేవాంతో

ము మిక్కిలిగా సంతోషమునొందితిమి. కొన్నిదినములు మోతీమహాలులో ని ల్చి తరువాత యెగుమూరిలో నొకబంగాళాలో దిగి గిండీలో ౪ రోజులు జరిగిన గుఱ్ఱప్పందెములు చూచితిమి. వినోదకరముగానే యుండెను. తరువాత ౧౮౮౯ సం॥ జనవరి నెల ౨౭ తేదికి సరియైన సర్వజిత్పుష్య బ౧ ఆదివారమునాడు పూర్వోక్తసత్కారపూర్వకంబుగా బసనుండి రయిల్వే స్టేషనుకు దయచేసి, ప్రత్యేక బండ్ల రయిలెక్కి తే ౨౭ ది సా॥ ౧౨ గంటలకు రాయచూరులో కొంత పరివారమును భోజనార్థమై నిల్పి తే ౨౮ ది ఉదయం॥ సూర్యోదయమునకు పునహాకు శ్రీమహారాజావారు ప్రవేశించిరి. చెన్నపురి మొదలు రాయచూరు వరకు రయిలు చార్జీ రు ౩॥౭౬ ఫస్టుక్లాసు జనంకి రు ౭౪౯ చెన్నపురినుండి పునహావరకు ఫస్టుక్లాసు జనంకి రు ౫౩౧౦ చెన్నపురినుండి పునహావరకు ఫస్టుక్లాసు జనంకి యాం సో॥ అయినది.

చెన్నపురి మొదలు రేణిగుంట దాటిన కొంతవరకు యథోచిత సస్యసంపన్నముగాను, ఆపైని చిన్నచిన్న కొండలు నడుమనడుమ ప్రత్తిచేలు, కందచేలు, జొన్నచేలు, మిరియపు తోటలు నీరుగల యొకొక్క తావున వరిచేలు గలదిగాను కించిదరణ్యప్రాయముగాను మార్గము కనంబడినది. రాయచూరు స్టేషనులగాయితు పోనుపోను మంటియిసుకలో గట్టిన ఱాగోడలపైని కురుచగా మంటకఱ్ఱలు వేసికొని పైనేతలేకనే యిండ్లు కట్టబడియున్నవి, ప్రతిసంవత్సరమును వానవలన నవి పడిపోయినయ్యెడల మరమ్మతు చేసికొనుచుందురు. ఇక్కడ నేతగడ్డి లేనేలేదు. యీతచెట్లు, తాటిచెట్లు, గల తావులలోనైనను వానికమ్మలు కోసి వేసికొనుట యెఱుంగరు. జనులు నెరుచుగా మనదేశపు కోచవాండ్రవలె నున్నారు. స్త్రీలు మనదేశపు శూద్రస్త్రీలవలె నుండినను బట్టకట్టువలన వేఱుగా గనంబడుదురు. రాయచూరు మొదలు పైపైని తెలుగు, ఉరవము, కన్నడము

హింపస్థాని, తెలిసినవారేకరు ఇది మహారాష్ట్రప్రాంతదేశము గనుక
మహారాష్ట్రభాషయు గలదు- యీదేశపు తొడుపులు వాజూకుగా నుండ
వన్నందుకు నిదర్శనముగా రాయచూరుస్టేషనులో నొక బ్రాహ్మణస్త్రీ
ధరించిన వెండియొడ్డాణము సుమారు ౬।౭ వేసెళ్ల వెడల్పు గలిగి బహువి
కారముగా గనంబడెను రాయచూరులో సగము హైదరాబాదు నైజా
ంవారిదియు సగము గవర్నమెంటువారిదియునైయుండెనట ఇది జిల్లాస్థల
మైనందున కలెక్టరువద్ద రాఖచేరీలు నొకజయల్ ఖానాయుంగలవు ఇచ్చ
టనొకకొండను చుట్టును ౪।౫ ప్రాకారములును, గొప్పయగడ్తయు, పె
ద్దబురుజులును గొప్పదర్వాజాలును కొండమీదనొకగొప్పమసీదును దా
నికెదుటనొకబావియు కొండచేర్పున నొకగొప్పచెరువును గలప్రాతికోట
యొకటిబహుగాశిథిలమైయున్నది ఇది పూర్వమందొక నవాబుకట్టించిన
దట రాయచూరులోని యిప్పు వెంకటపూరికోటయొద్దనున్న యిండ్లను
బోలియున్నవి ఖచేరీయిండ్లు దొరలబంగళాలు నాజూకుగానేయున్నవి ఒ
కహైరోడ్డును దానిననుసరించి చిన్నయంగళ్లు రెండునుగలవు అన్నివ
స్తువులును దొరకును పెంకుటిండ్లున్నచోట బాదగోడలమీని తాటికలపతో
నేకట్టబడియున్నవి కాశీ రామేశ్వరాది యాత్రలకు బోవువారు తరుచు
గాగలరు స్టేషనుకు సమీపమందు బొంబైకాపురస్థుడైన గుజరాతీబ్రా
హ్మణుడుకట్టించిన ధర్మసత్రమొకటి విశాలముగానున్నది. రాయచూరు
దాటినపైని ౧। స్టేషనులనవతల రెండుశాఖలుగానున్న తుంగభద్రా
నదయొక్కమైలు వెడల్పుగా కొంచెపునీరుగలిగి యున్నది ౩౩ జాడిదిమ్మల
మీని వందిలిపాటుగా లోహమార్గమేర్పరపబడి యున్నది. చెన్నపురినుం
డి రాయచూరువరకు ౩౫౦ మైళ్లున్నవి— బొంబైనుండి రాయచూరు
వరకు ౪౪౦ మైళ్లున్నవి— రాయచూరునుండి బొంబైకిపోవు త్రోవలో
రెండవస్టేషనుదరిని కృష్ణానదికి గట్టినయానకట్టు ౩౭ స్తంభములు తుంగ

ఉత్తర భాగము.

భాగిరిసవలె నున్నదిగాని ఉత్తరపార్శ్వమునందు మనుష్యులు నిలువబడినగ ట్టులును రెండువైపులను పొడవుగా సోపానములును కట్టబడియున్నది కృష్ణానది సాధారణముగానె ప్రవహించుచున్నది మొలపాటి నీరు గలిగెంత పాయలు గలదిగానున్నది యీనదిలో నిచ్చట శిలలు విశేషించి కలవు రాయచూరునుండి బొంబైకిబోవు రయిలుమీద ప్రతిబండికి కొక్కొక్కటిగా పాయఖానాలున్నవి ఇది ప్రజలకు బహుసౌఖ్యహేతువుగా నున్నది. ఈరయిలు కర్ణాటకపురయిలుకన్న ౨ బెత్తెలనిడుపు ౩ బెత్తెల వెడల్పుగా స్తిగ్గి దానికన్న వేగము గలదిగానున్నది రాయచూరు దాటినది మొదలు కొండలు విరళముగానున్నవి జొన్నవర్గిరా మెట్టుపంటలు గలవు యీదగిరిస్టేషనుకు పడమటిపార్శ్వమందు గల చిన్నమెట్టుచుట్టును రాయచూరు కోటవంటకోటయును కొండక్రింది నొకపాటగొప్పయూరును గలవు ఇచ్చటకొండలు కొంతతెరుచుగానేయున్నవి అచ్చటచ్చట చెరువులును రాకట్టునది కూపబావులును గలవు ఇచ్చటప్రతిగ్రామము చాగోడలమీద వంటిమిద్దెలుగురచగాకట్టబడి నేతలేనందు మనదేశములో కాలినవంటిమిద్దెలు నేయకమునుపు బరదరాచి పెట్టినట్లుండును. ఇచ్చటియుద్యోగస్థులయిండ్లు సుందరముగా నేయున్నవి. ఈ దేశములో తెరుచుగా ఓడారువాంధ్రులుగలరు కలిగినను- స్త్రీలనుబట్టిపోల్చవలెగాని పురుషులనుబట్టి పోల్చదరముగాదు-మరికొన్నిస్టేషనులు దాటినపైని గుల్బర్గాస్టేషనుచెంతతో వను తూర్పుగా గుల్బర్ అనేషహరు దూరదృష్టికి సుందరముగాను బారీగాను కనబడినది- ఇదినైజాంవారిదివానుదటు ఇచ్చట పెక గోళ్లున్నవి ఇచ్చటనుండి వాయవ్యోత్తరముగా రయిలుబోవును ౨౧ కోసులు దాటినపైని పడమరగాబోవును- ఖాన్దాపూర్ స్టేషనుచెంత మామిడిచెట్లుకొన్నిగలవు పూదియున్నవి ఏ దస్టేషనుకు నిచ్చుకరెకు పాయఖాలమైనది. రాయచూరుస్టేషను మొదలుకొని యీఖాన్దాపూరు స్టేషను

కను- జొన్నచేలే తరచుగాను- పల్లపుచేలు విరళముగాను - కనంబడినవి-
ఒకొ్కకచోట- కుసుంబాచేలు- కందిచేలు- గలవు.

ఉదయమున్నొక్క గంటలకు పునహాల స్టేషన్ బయలుదేరినది మొదలు ౩౨ కొండలు దొలిచి యేర్పరచిన గుహాలలోనుండి రయిలు బండినడుచుట యత్యాశ్చర్యమైనది- వానిలో నాలుగు గుహాలు గొప్పవి- వీనిలో రెండు గుహాలు సొచ్చువరకు పట్టపగలే దట్టమైన చీకటి గలిగియుండెను- ప్రథమ గుహ దాటువరకు రయలుత్తరముగా బోయి - తదాదిగా యంత్రపుబండిమార్చి వెనుక దగిలించినందున తూర్పు పడమర పడమర తూర్పు వైనట్లు భ్రాంతి పుట్టించినది- కొన్నికొండలు రెండు ఖండములుగా ద్రుంచి లోహమార్గమేర్పరచబడియున్నది. ఈరీతిగా బెక్కుకొండలుదొలిచి మనోహరముగా లోహమార్గమేర్పరచిన మహాపురుషుడు కుమారస్వామికళావతారమని నమ్మవచ్చును-ప్రతిగుహకు రెండేసి లోహమార్గములున్నవి- రాయచూరు మొదలుక్రమక్రమముగాచలి వర్షమానమగుచునే యున్నది.

బొంబాయి వృత్తాంతము.

ఇట్లనేక పర్వతములు దాటి ఫిబ్రెవరి ౧వ తేది ౧౧ గంటలకు బొంబైలో- మజగామ నేడు వీధిలో శ్రీ వేంకటగిరి మహారాజావారి బంగళాలో బ్రవేశించినారము.

కళ్యాణ్‌స్టేషనులో శుక్కేలీయనెడు పేరుగల యెండనటిపళ్లు - అంజూరాపండ్లు- మొదలైన ఫలజాతులమ్మచుందురు. ఈ శుక్కేలీ పండ్లు ఇవి పదనెటిగి యెండింపుచు దాచినచో పైదాటు నెలలవఱకును రుచి చెడక నిల్చును- గొలిమిడివిత్తులవంటి విత్తులుగల యెండిన యంజూరాపండ్లలో బొడ్డపండ్లు కలిపి యమ్ముచుందురు- సమానరూపముగా నున్నను- రుచి భేదము గలదు.

ముంబై యనునొక దేవతయొక్క పేరుగా గట్టబడినందున నీ పురీల లామంబునకు ముంబై యనియు- గాౕిమ్యరీతిచేత బొంబై యనియు నామద్వయము గలిగినది- ఆ ముంబై దేవతను- దర్శించితిమి- సభక్తికముగా సకలోత్సవంబులు జరుగుచున్నవి - మూర్తియు బహు సుందరముగానున్నది. ఈశ్వరుడు- కాళికాదేవి- గోపాలస్వామి- మొదలైన దేవతలయొక్క చక్కని మందిరంబులనేకములున్నవి- తద్దర్శనార్థమై వచ్చిపోవుచున్నజనులయొక్క సంఖ్య చెప్పనలవిగాదు- వస్త్రబట్టలు మొదలైనవి నేయుటకు- నానాలోహవస్తు నిర్మాణమునకు నుపయోగించిన పెక్కుయంత్రశాలలున్నవి- సాధారణముగా దారుమయములైన సప్తభూమికాభవనంబులే కలవు- (స్త్రీ) పురుషుల సాధారణ రూపసంపన్నులై చెన్నుమీరుచున్నవారు. ఇట్టి రూపసంపద యింకొకచోటనున్నవారికి లేనే లేదని నమ్మవచ్చును- ఇప్పటి జనసంఖ్య ౯ల౹౫౦ వేలకధికముగానుండవచ్చును కాలీకాలని మనిబొగ్గుల నెగ్గులాడుచు కురుచనై ఖడ్గమృగముఖములబోలు ముఖములును కుక్కలకన్న నెక్కువైన విశ్వాసమును గలసిద్దీలుపారదృష్టి దోషపరిహారార్థమై నిల్పినట్లు వేపురికొకడుగా నిండుగనంబడుచున్నవారు. మనద్వీపములో జేరక సముద్రములో నీ బొంబై పురరాజము ప్రత్యేకద్వీపమువలె సముద్రములోజొచ్చి యుండుటయు లోకోత్తరసంపత్తి గలిగియుండుటయు విశ్వాతిశాయి సౌందర్యఖనులైన పురజనులు గలిగి వెలుగుచుండుటయు నిజాకార వికారప్రకారమువల్ల నుద్దిలేని సిద్దీలు మితముగాగలిగి యుండుటయు విశ్రుతాశ్రుతదృష్టానను భూతపూర్వ సర్వ చిత్రవస్తునిర్మాణప్రవీణతాలంకర్మణులగు హూణు లుగలిగియుండుటయు .పరికించిచూడగా మురవైరి మున్ను మూడవ యవతారంబున మున్నీటినీటిలో మునుంగుచున్న సవతియైన భూయువతి నుద్ధరించిన నుద్ధరించుంగాక తదేకలోలుండై లీలావిహారంబు సలుపుచు [illegible] దానా

మంబునకు బ్రతిగా భూదారనామంబు దాల్చి - సోదారమోదారంభంబుగా కేదారభేదారణ్యాములయందొంటరి తనంబున గంటబడకుండెడదగు నాయని యలిగి సముద్రతనయయైన శ్రీదేవి తెలిదీవియైన లండన్మహారాజధానియ నెఱు పుట్టినింట నెలకొని శ్రీవిక్టోరియా యిండియా చక్రవర్తినినామంబున బ్రసిద్ధి కెక్కి-భూసూక్తంబున విష్ణుపత్నియని పేరొక్క నంబడినభూరూపసపత్నిం బ్రయత్నపూర్వకంబుగా బట్టి తనకట్టడిలో జేర్చికొని తదీయరక్షణార్థంబుగా నేర్పున నేర్పరచికొనినహృద్యంబగునుద్యోగస్థలంబై యీ బొంబైయనియు- దత్సహచరులగు నచ్చరలే యీ పురస్త్రీలనియు- దత్పరివారదేవతలే యిందలి పురుషులనియు - బ్రహ్మేంద్రాదితదాజ్ఞాకరణధురీణగీర్వాణులే యిచ్చటి హూణులనియు-నిర్వికల్పానల్పతత్కల్పకవనంబులే యిక్కడి యుపవనంబులనియు- నిట్లు బహుప్రకారంబుల నూహింపదగి యున్నది.

ఈ పట్టణ శ్రేష్ఠంబు సుమారు ౬ మైళ్ల నిడువును- ౪ మైళ్ల వెడల్పునుగలిగియున్నది- ప్ర ప్రథమములో ౩।౪ అంతస్తులుగా గట్టబడియుండెగానియిటీవల క్రమక్రమముగా జనసంఘము చేరుచున్నకొలది పట్టుజాలకను-విరివిసేయుటకు మఱి తావు లేకను. పూర్వసౌధములు కొట్టివైచి యాపట్టిన నె ౭। ౮॥ అంతస్తులుగా దృఢదారుమయహర్మ్యములు బహువిచిత్రముగా కట్టినందున నిప్పటికి ౯ లక్షలపై చిల్లరసంఖ్యగల జనులు దొంతరగా నిమిడియుంచుండిరి- ఏ వీధియందైనను స్పర్శదోషంబు గలిగి యుండును. దానికేమి మార్కెట్లున్న యంగళ్లలోను- విశేషించి రాణీ మార్కెట్టున్న చోటను- సంతలో నెట్టట్ల జనసమ్మర్దము గలిగి యుండును- ఫలజాతులు పుష్పజాతులు- ఆకుకూరలు- కాయగూరలు- దుంపకూరలు- మేజావస్తువులు- జలస్థలజంతుమాంసభేదములు- మొదలైనభోగ్యవస్తువులు-తదితరయోగ్యవస్తువులు వలసినన్ని సర్వదా దొరకును నవరత్నములు- విచిత్రమ్ములైన పట్టుబట్టలు-

చీనీచీనాంబరములు మొదలైన యధికమూల్యవస్తువులు మనదేశపు దుకా
ణములలో నల్లబూసలు నూలుబట్టలున్నట్లున్నవి ప్రాయికముగా ఘూర్జ
రగభాషయు మహారాష్ట్ర పారసీకహూణాది తదితరభాషలను హిందు
స్తానీభాషయును జేరి కలగలుపుగా నిచ్చటిజనులు సంభాషించుచుందురు
దొరలు మొదలైన సుకుమారులు చల్లగాలికి వాలుకేశ్వరమను పేరుగల
మలబారుకొండయందు విహరింపుచుందురు యేకాక చిత్రములైన సౌధములు
కట్టి వానియందు నివసించియున్నారు ఇచ్చటి గృహనిర్మాణచాతుర్యము, శిల్ప
నైపుణ్యము, విశ్వకర్మనైనను బేదపెట్టును రాజమార్గములయందు లోహ
మార్గములలో ౪౦|౬౦ మందియెక్కునంత పొడుగైన ట్రాంవేలనెడు యంత్రనియ
మమైనబండ్లకు ౧|౨గుర్రములు పూన్చి నడిపింపుచుందురు ఇందుకు గుర్రపుబ
గ్గీలు సాధారణముగా సుందరములైన పేటలవుగాని చెన్నపురిలోవలె నిర
సపుత్తాట్టీలుగల తుకాడియెక్కాలు వెలికినాలేవు కొళాయీలనెడి జలయ
ంత్రములు విచిత్రములైనవి పెక్కుగలవు రాజమార్గముల యందొక్కొక
చోట నర్ధచంద్రాకారముగా కట్టబడిన యింటిగోడను ౪౦|౫౦ విచిత్ర
నాళములుగల జలయంత్రములు పాయుదోసిలనెడు పేరుగలిగి ప్రకాశిం
పుచున్నవి శ్రీరాణీగారి పేరుగా కట్టించిన పెద్దరయిల్వేస్టేషనువంటి ర
యిల్వేస్టేషనులును మారుకట్టునుబోలు మారుకట్టులును మఱియెందైనను
లేవనవచ్చునన్నంత సుందరములుగానున్నవి.

ఇదిగాక మేమున్న మజగాము నెడు వీధికి సమీపముందే లక్షలకొలందిధ
నము వినియోగపరచి సంగమర్మరుశిలలతో సుందరముగా కట్టబడిన మసీదు
లో గోలీపైని రస్తంభములతో తయారుసేయబడి యొప్పు సుస్వరిగం
బోలిన జాలిచప్పరమునకు శిఖరమందును నాల్గుమూలలయందును బంగ
రుదొంతరకలశలు నిల్పిననాడు చేసినయుత్సవంబును పులావులు మొదలై
నపక్వాన్నములలో జేసి విందులారగించుటకు వింతవింతసార్లనేకులువచ్చి

పోయిన మహమ్మదీయుల సంఖ్యయు- వారివారిజలోచనలయొక్క లోచనాసేచనకంబగు చక్కదనంబును- వక్కాణింపశక్యముగాదు —బెంగుళూరిపూదోటపాటి చమత్కారములేకున్నను మేమిదివరలోజూచిన పూదోటలలో నింతపంతమైన పూదోటలేదనవచ్చునని మెచ్చదగి బహుజంతుఘటాయుక్తమై విశాలమై మిగులపరిశుద్ధమై ప్రసిద్ధి కెక్కిన యొక్కపూదోటకలదు- ఇందే- మియూజయమను సర్వచిత్రవస్తుప్రదర్శన శాలయున్నది- శ్రీ కృష్ణప్రసాదలబ్ధ దినదినప్రవర్ధమానని రుపమానసంపత్సంపన్నులైన కుచేలునినివాసస్థలంబీ బొంబైరాజధానియని యితిహాసజ్ఞులవనవిన్నియిదేనిజంబనియెంచి సంతసించితిమి.

ఫిబ్రవరి తే ౫ వది మాఘబ ౯ ఆ॥ బొంబైనుండి స్టీంబోటుగుండా తూర్పుగా ౫-౬ మైళ్లు సముద్రశాఖను దాటిపోయి దిగి పడవనెక్కి- నీటిలో మునిగియున్నవిగాక పైకికనుపట్టుచున్న ౧౦౦కి పైగానున్న దిమ్మలుదాటి ౧౧౬ మెట్లెక్కిపోయి- తర్వాత పర్వతముఖద్వారమందొక బంగళాలో సపరివారముగానివసించి యున్నదొరకు జన౧కి ౪ అణాలుచొ॥ సుంకమిచ్చి యాదొరతో దక్షిణాభిముఖముగా గొంచెపుమేరబోయి పర్వతమందొక వింతగనుగొంటిమి— దీనియానుపూర్విక దొర పుస్తకమును జూచి చెప్పెను.

(అదియెట్లనగా)

చిరకాలముక్రిందట మహాపురుషులెవ్వరో సముద్రప్రాంతమందున్నయికొండను దొలచి యందనేక దేవస్థానములు సుందరవిగ్రహములు నిర్మించిరి-

౧ ఉత్తరాభిముఖముగానున్న త్రిమూర్తీశ్వరస్వామివారి సన్నిధిమంటపము ౭-౯ గిదుల చౌకముగలిగి ౭ నజరు స్తంభములలోను- ౫-౬ రేసి పాంశ్వ స్తంభములతోను- ప్రకాశింపుచున్నది- నాయకవిగ్రహము త్రిమూ

శ్రీత్రిశ్వరుడు- యీమూర్తికి బ్రహ్మ విష్ణు మహేశ్వరులనేడు త్రిమూర్తులయొక్క- చిహ్నములువి స్పష్టముగానున్నవి- యీవిగ్రహము రెండునిలువుల పొడవుగా- తగిన పుష్టికలిగియున్నది.

౨ దీనికి దక్షిణపార్శ్వమందు- తత్తుల్యప్రమాణముగల యర్ధనారీశ్వర విగ్రహమున్నది.

౩ వామభాగమందు పార్వతీ పరమేశ్వరులును- గణపతియు నుండిరి.

౪. వీరికి వాయవ్యభాగముగా మఱియొకచోట నొకగొప్ప శివలింగమున్నది. దాని పశ్చిమ పార్శ్వమందు తూర్పునజరుగా బ్రహ్మదేవుడు పార్వతీ పరమేశ్వరులకు వివాహము జేయింపుచున్న లీలను గనంబఁబడజేయుచున్న పెక్కు మూర్తులున్నవి.

౫. వీరికి దక్షిణ పార్శ్వమందుత్తరాభి ముఖముగా దేవామృతతీర్థమను పేరుగలయొక సరస్సున్నది—లోతులేదు, గుంటవలెనున్నది. దీనిలోని జలము మధురమై చల్లనిదై యెన్నటికి నింకనిదియునై యుండునట.

౬. మఱియొకచోట నడుమ శివలింగము పార్శ్వములయందు శివమూర్తులు- వీరభద్రుడునుండిరి. ఈ వీరభద్రుని కెనిమిది భుజములున్నవి. తాండవమూర్తి సపరివారముగా ద్వారపార్శ్వమునందుండెను-

౭. ఇంకొక తావున కైలాసోద్ధరణ రావణ విగ్రహమున్నది.

౮. వేఱొక మూల కైలాసముమీద పార్వతీ పరమేశ్వరులు కుమారస్వామిని గన్నట్టు కొన్నివిగ్రహములున్నవి.

౯, ఇంకొకచోట నందియుండు మండపము మాత్రమున్నది గాని నంది లేదు.

౧౦. మఱియొకచోట గణపతి మొదలైన ప్రమథగణములలో జేరిన- శివసభ తత్తన్మూర్తియుక్తమై ప్రకాశింపుచున్నది.

౧౧. త్రిమూర్తీశ్వరునకు తూర్పుగా నింకొక యుంగని సరస్సుతోంటి

సరస్సువంటిదే కలదు-

౧౭- శివలింగ ప్రదక్షిణ గుహయొకటి కలదు.— ఈ లీలలన్నియు-నుత్తర పార్శ్వమందే యున్నవి. వీనికి ప్రదక్షిణముగా నరమైలు దూరము పోగా నచ్చట దక్షిణాభిముఖముగా పంచలవంటి కొన్ని గుహలు గలవు- వానిలో శివలింగములు కొన్ని మూర్తులు కొన్నికలవు అందొక పంచలో ౭౹ ౮ గదుల నిడుపుగల గుహలో మూర్తులు లేవు- శిధిలముగా నున్నది- ఇంకొకచోట శివలింగాదులు గలిగి మంచి పార్శ్వ స్తంభములు గల వసారమువంటి గుహ మట్టిచె గప్పబడియున్నది. ఈ దక్షిణభాగమందలి పంచలను కొంచెపు కాలము క్రిందటను- అనగా- ౧౮ నెలలక్రిందట కనిపెట్టి మట్టితీని వేసినారు గాని మూర్తులన్నియు పోయి యున్నవి- దక్షిణోత్తరములకు పోదగిన గుహగలదుగాని పాడుపడియున్నది- దీనికితూర్పు లోవలో మంచిచోటున్నదట గాని యడవి బలసియున్నందున మేముచూడలేదు. ఇందలి యీ గుహలన్నియు చినదిన్నవిగానే యున్నవి- మూర్తులున్న పంచలు కొండదొలచి యేకాండముగా స్తంభములు మూర్తులు గల యట్లుతయారుచేసినారు. ఈ మూర్తులును స్తంభములును మరాటీలవల్ల కొట్టబడియున్నవి- ఇట్టిచమత్కారమును జూచిమరల బొంబైలో ప్రవేశించితిమి.

(పునహా వృత్తాంతము) దీనినే పుణ్యపురమని చెప్పుదురు.

శ్రీ మహారాజావారు సెలవిప్పించిన సంగతులు మద్రాసు బైలుదేరినపైని మా మొదటి మకాముస్థలము పునహాయై యున్నది. ఆపట్టణము- ౩౧వ తేది ఉదయము ౮ ౹౹ గంటకు చేరి రయిల్వేస్టేషనుకు సమీపమందున్నయొక బంగళాలో బసచేసితిమి. ఈ పట్టణము పాతయూరు— ౧ పటాలముతో క్రొత్తయూరు కలసియున్నవి- పాతయూరు పూర్వపుతరవాగానున్నదిగాని యందముగా నుండలేదు. ఆనడుమ బాజీరావుగా

రి కోటగలదు- పార్శ్వము ౧కి. ౩ బురుజులు గలవు- అందులోని నగరు కొట్టి వేయబడినది- పటాలమున్న కంటోన్మెంటు విశాల వీధులుగలదిగాను చాలా షాపులుగలదిగాను చూడదగి యున్నది. పునహాలో ముఖ్యముగా చూడతగ్గది- బొంబై గౌనరుగారి బసయిల్లైయున్నది. ఇదిమదరాసు, గిండీ, నీలగిరి, బొంబైలలోని గౌనర్లు నివసించే యిండ్లకంటెనిండా తారీఫుగానున్నది. ఆ యింటి వెలిభాగము సున్నము లేకుండా రాయికనబడునట్లే కట్టబడియున్న- లోపలి రూములు మొదలగునవి నిండా శ్లాఘనీయములుగా నున్నవి- ఈ యిల్లుపునహాకు ౩ మైళ్లదూరములోనున్నది- ఈ యూరికి పశ్చిమభాగమందు ౧॥ మైలు దూరములోనొక చిన్న కొండపై నొకశివాలయము గలదు- అందులో సువర్ణముతో చేయబడిన అష్టవారెడమ భాగమందును- అట్టిగణపతియే కుడిభాగమందును గలిగి నడుమ రజతమయమైన శివవిగ్రహము గలదు- ఆ కొండనే మఱియొక శిఖరమందు విష్ణ్వాలయము- కార్తికేయాలయమును గలవు- పునహాలో ౩ జాతి పటాలములు- ౩ తెనుగు పటాలములు గలవు- ఇది బొంబై రాజధాని-సర్వసేనాధిపతినివసించుచోటై యున్నది ఇప్పటి యిచ్చటికాలస్థితి పగలు నిండాయెండ తీక్షణముగాను- రాత్రి మిక్కిలి చలిగాను కనబడినది- ఫిబ్రవరి ౧వ తేది బొంబై సేనాధిపతిగా రగుఘునతవహించిన శ్రీఫిక్టోరియాచక్రవర్తినిగారి తృతీయపుత్రులచ్చోటికి విజయంచేసిరి- అంతకుముందు దినము చూడబడిన పటాలపెలాకాయొక జనరల్ ద్వారా రైలుష్టేషనులోనే మాకు ములాకత్తు చేయబడినది. ఈపునహాలో మదాసు గుఱ్ఱపుపందెపు రౌనుకంటే ప్రశస్తతరమైన పందెపురౌను గలదు- దీనికొలత ౧॥ మైలు ౧౪ గజాలు చుట్టుకొలతగలదై యున్నది- నాటిసాయంకాలము కొద్దిపాటి గుఱ్ఱపుపందెములు జరిగినవి- ౨వ తేది యుదయము ౪ గంటలకు పునహానుండి బయలుదేరి- ౩వ తేది యుదయము ౧౧ గంటలకు కొనియాడదగిన

బొంబై రాజధానిలో బ్రవేశించితిమి- అనియూచొప్పున సెలవిచ్చిరి.

---

౬ వ. తేది రాత్రి ౮ గంటల ముప్పావుకు రయిల్ గుండా బొంబై నుండి బయిలుదేరి పిబ్రవరి ౭వ. తేది మం- ఉదయము ౬॥ గంటకు బరోడాం చేరితిమి- దీనినే బడోదాయని కొందలును- బడోద్రాయని కొందలును చెప్పిరి. రాత్రి ౪ గంటలప్పుడు శ్రీనర్మదానది దాటినారము మందాంధకారముగానున్నందున దాని స్వరూపము మిక్కిలి విశదముగా కనబడదు. గాని బహువిశాలముగాను గంభీరముగాను- పార్శ్వములయందు దీర్ఘతర సైకతములు గలదిగాను కొంతకనబడినది- దీనిమీద కట్టినలోహమార్గము మైలుకు జాస్తిగానున్నది. ఇరుప్రక్కలను నిలువు పొడపుగా నినుపజాలలుగా నిలుపబడి చిత్రతరముగా కనబడినది-సుమారు ౨౦౦ఖానా లుండవచ్చును. బొంబై దాటినది మొదలు చాలాదూరమచ్చటచ్చట సముద్రశాఖలు దీర్ఘతరములుగాను సాంద్రములుగాను తటస్థించినవి. వానియందు సైతమిదేరీతిగా లోహమార్గ మేర్పఱుపబడియున్నది. గాని ప్రక్కలను జాలకులు లేవు॥ బరోడా స్టేషను మొదలు పట్టములోని బసవఱకు శ్రీమహిసూరు మహారాజావారు శ్రీకాశీక్షేత్రమునుండి విచ్చేయుదురని చేసిన యలంకారము పతాకాతోరణములతో బహుచిత్రముగానున్నది. శ్రీమహిసూరు మహారాజావారి కైమరుగా- రయలు స్టేషను వఱకుపంపబడిన సేన.

౮. చిత్రాలంకార సహితములైన యేనుగులెన్మిది.

౧. గుఱ్ఱపు పటాలమొకటి.

౧. వెండి ఫిరంగుగల యిత్తడిబండి.

౧. బంగరు ఫిరంగుగల వెండిబండి-

౩. నాలుగేసి యెడ్లు పూన్చిన ఫిరంగీబండ్లు.

౧. వెండిగొడుగు నాల్గుస్తంభములుగల యెడ్లబండి.

౧. నాలుగు బంగరు శిఖరములు వెండిచప్పలముగల యెడ్లబండి.

౧. సాదాయాజాగల యెడ్లబండి.

ఈ మూడు బండ్లకుగల యెడ్లకు వెండికొమ్ములు కీనాకుపుజాలులు- చిత్రములైన ముఖాలంకారములు గలిగియున్నవి- ఈ యెడ్లు తెల్లనిరంగుగలిగి యున్నతములై సుందరముగానున్నవి.

౧. రైలుమొదలు కోటవఱకు ౪౧౫ రంగులుగల గుడ్డలు చిత్రతరముగా గూర్చి కట్టిన చేరువ్రాళ్లవంటి తోరణములకు మితిలేదు- అనగా గరుపక్షికలను గ్రిక్కిరిసియున్నవి.

౧౦౧౫ ఎడ్లు పూన్చిన సవారీబండ్లు.

౧. సర్కారువారు గౌరవార్థమై సెల్యూలుచేయుటకు బ్యాండుసహితముగా బంపిన సిఫాయిగుంపు.

౧౦౧౫ తత్తదుద్యోగస్థుల సారట్లు- అందులోకొన్ని రెండు గుఱ్ఱములు పూంచినవియు కొన్ని యొక గుఱ్ఱము పూంచినవియునైయున్నవి.

౧. శ్రీబరోడా మహారాజావారితా॥ తుర్పుసవాలుఁ రెండుబార్లగా మొగను నిల్చియుండిరి.

౧. సర్కారుతరపు తుపుసవాలుఁ విచ్చుకత్తులతో నిరుగెలంకులను రెండేసి బారల కొక్కొకటిగా రయల్ స్టేషను మొదలుకొని కోటవఱకు నిల్చిరి.

౧. జల్తారు జాలుగల యేనుగకు పసపురంగు వేసిరి. దీనిపైని నాలుగు కుఱచని బంగరు కంబములనడుమ కీనాకుపు గద్దియున్నది,

౧. కినాకుపుజాలు గలమఱియొనుగ మీదబంగారౌజా- కీనాకుపుటాపుగలిగి యున్నది.

౧. మఱియొక యేనుగకు పచ్చబనాతు గోటుగల యెఱ్ఱబనాతుజాలున్నది.

ఈ యేనుగుల కన్నిటికి చెంపలను వ్రేలాడుచున్న పట్టుకుచ్చులు గలవు.

౧. ఇంకొక యేనుగపైని బంగరు తొట్టియున్నది.

౧. పదేసి బారలకొక్కొక్క యెఱ్ఱరంగుగల దారుస్తంభంబును- దానికిముక్కోణముగా శిఖరమందు తెల్లని యెఱ్ఱని గుడ్డలు చుట్టిన నానారంగుల జెండాలున్నవి.

౧. రసీడెంటు- సేనాధిపతి- వగైరాల నేతులు రథములెక్కివచ్చిరి.

౧. చూపఱుల సంఖ్యకు మితిలేదు.

౨౧. శ్రీ మహిసూరు మహారాజావారు రయల్ దిగేవఱకు ౨౧ ఫిరంగులేసిరి.

౫. జుల్మతీ గుఱ్ఱములైదు బహుసుందరముగానున్నవి.

౧. బంగారంబారీగల జుల్మతీయేనుగొకటి.

మఱియు నిట్టిసవారీసత్తనులో శ్రీమహిసూరు మహారాజావారిని వారిదివానులు మొదలైనవారిని రయలుస్టేషను మొదలు మహోత్సవపూర్వకముగా తోడ్కొనివచ్చి వారివారికి తగినబసలలో ప్రవేశపెట్టుటకన్నుల పండువుగా కనిపెట్టి బిట్టుసంతసించితిమి.

ఈ దినమందు రెండవపూట శ్రీమహిసూరు మహారాజావారు మితపరివారముతో రథారూఢులై పురమునందలి గజాశ్వాది విశేషములను పరికించుటకు బయలుదేరియుండగా మేమును తదేకోద్దేశముచేతనే బయలుదేరి పోవునపుడు ౩।। ర సారెల్లు వారికిని మాకును సంమేళము గలుగువచ్చి పరస్పరావలోకనమాత్రపర్యవసన్నమైనది.

శ్రీబరోడా మహారాజావారి పూల్బాగులోనున్న సింహవ్యాఘ్రాది జంతు సంతతులంగనుంగొని చిత్రములైన యాఖానాల నరసి- మఱియొకతావుననున్న మ॥ సర్టీమాధవరావుగారి విచిత్రమైన మహలును ప

రికించి- యింకొకవైపుననున్న గుఱ్ఱపు పందెములచోటు నీక్షించి. సంత సించితిమి.

ఈబరోడాలో- చిన్నబురుజులతోను. కుఱచగోడలతోను కోటక ట్టబడియున్నది. బహుపురాతనపు పనియైనందున ప్రహరివలెనున్నది. పట్ట ణమునకు నాల్గువైపులను నాలుగశ్వశాలలున్నవి. ౧౹౨ వేల గుఱ్ఱములుహా జరుగానున్నవి.

శ్రీమహారాజావారిపేరు సహాజీరావుగారట

౮౫౭౦ బరోడాదేశమునకు చదరపుమైళ్లు.

౨౧౹౮౫౦౦౫ జనసంఖ్య.

రు ౧-౧౧-౮౨-౩౨౦ రాబడి- అనగా- ౧౧- ౧౮- ౨౩౧ పౌను ఋ అని వింటిమి.

ఈ బరోడాకు దక్షిణముగా ౩ మైళ్లదూరములో మక్షిఃఫూర్- అనె డు పేరుగల యొకయూరున్నది. నాసిలో ౨౹౩ బంగళాలున్నవి. ౩ అం తస్తులుగా తయారగుచున్నలోకోత్తరమైన మహలొకటిగలదు. జూనాఫే లస్- నవాఫేలస్- అనెడు మహల్లు రెండును చిత్రవిచిత్రములైన పనులు గలిగి మయనిర్మిత ధర్మరాజసభవలెనే ప్రకాశింపుచున్నవి.

శ్రీరాజావారి పుష్పవనమునకు మోతీభాగ్- రాజభాగ్ అని రెం డు పేరులు గలవు.

సేనాధిపతి ఖచేరీ రెండంతస్తులు గలిగిచూడదగియున్నది.

శ్రీరాజావారు. ఖచేరీ చేయుండు దానినే నజరుభాగందురు- దీని మీదనొక పైరివేటుతోవయున్నది. ౨ సోపాలు సువహారు ౧౦౦ ఖుచీఁ లునున్నవి- కొన్నిటిని కీనాఁపులోను- కొన్నిటిని పట్టులోను-తయారుచేసిరి

ఈ నజరుబాగు మహలునకు ౫ అంతస్తులుగలవు. ౧ తొఖానా యున్నది.

పురములోని బాలికాపాఠశాలకు పైని ౪ అండాలున్నవి. గొప్ప యండాలు ౪। ౫ గలస్కూలొకటి- అట్టిదేయైన యాస్పత్రి మఱియొక పానాస్కూలు- ౧ ఖచేరీ- శివసాగరమనెడు కోనేరు- కోటకు చిత్రమైన యుత్తరపు నజగుదర్వాజా- ప్రశస్తమైన కాళికాలయము ౧। ౨। ౩। ౪। ౫। అంతస్తులుగల మేడలు- మొదలైన విశేషములు పెక్కుగలవు.

శ్రీ మహీసూరు మహారాజా వారి బసకు చుట్టును- దాని సమీపమందున్న రాజమార్గమునందు రుప్రక్కలను- రాటలకు లోహసూత్రములు ౨। ౩। తరగతులుగాగట్టి వానికి దగ్గిరదగ్గిరగా స్థాపించియున్న యినుపకడియములలో గాజుగిన్నెలలో కొబ్బరినూనెనింపి నిల్వఖడ్డీవత్తులకు వెలిగించిన దీపమాలికా పరంపరలును- గోలకొండ దర్వాజామాదిరిగా వెదురుబద్దలతో తయారుచేసిన గేటుపైని వేలకొలందిగా వెలిగించిన దీపమాలికా పరంపరలును రాజదర్శనార్థమై భూలోకమునకు దిగివచ్చిన నక్షత్రలోకమోయన్నట్టు బహు మనోహరముగా గనంబడినవి— ఆరాత్రి వారు విందులారగించి ౭ వేలరూపాయీల విలువగల బాణవిద్యా విజృంభణ చమత్కారము నేత్రానందకరమై యద్భుతముగా బ్రకాశింపగాజూచి మరునాడు దయకాలమందు సిఫాయీలగుంపు చేసినకవాయతు ఖులాసాల డాయీ చిత్తగించి సంతసించిరి.

మఱియు నాటిపగలు ౩ గంటలప్పుడు మొదలుకొని ౫ గంటలవరకు శ్రీ బరోడా మహారాజా వారి కోటలో శ్రీ మహీసూరు మహారాజా వారికి బ్రీతికరముగా నొక విచిత్రవినోదము జరిగింపబడినది- యెట్లన్నను.

నగరు యొక్క పూర్వ భాగమందు మూడంతస్తులుగల విశాలమైన మహాలొకటియు- దాని యుత్తరపు దండీని సాధారణమైన సోపాపంచపాళీ యొకటియు గలవు— వీనియెదుట దక్షిణోత్తరములకు సుమారు ౨౦౦ గజముల నిడువును- ప్రాక్పశ్చిమములకు రమారమీ ౧౦౦ గజము

ల వెడలుపును- నాలుగేసిబారల కొకొ్కకటిగా మనుష్యులు పోదగిన ద్వారములవంటి సందులును- దక్షిణోత్తరములకు గొప్పదర్వాజాలును తన్మధ్య భాగమందెనిమిదేసి ఖానాలుగల ౨౹ ౩౹ మిద్దెలవంటి దిమ్మలును - కల్గి దీప్రాకారమై మీరుచున్న పాకారముతో బ్రకాశింపుచున్న యొక వాకిలిగలదు.

మహలులో శ్రీమహిసూరు మహారాజావారుచిత పరివారముతో ఖుర్చీలపైని గూర్చుండిరి. మఱియుందగినవారనేకులువచ్చిరి- యీ వినోదము జూచుటకు మేమును సారట్లెక్కిపోవునపుడు- యాతాయాతనర తురగరథాది సంమర్దమువలన జొరశక్యముగాకుండె నైననెట్లనోపోయినపైని- మహిసూరివారి సంబంధులని బరోడావారును బరోడావారి సంబంధులమని మహిసూరువారు మమ్మనందఱిని గౌరవపూర్వకముగా పైయంతస్తునకు దోడ్కొనిపోయి మాయిచ్ఛవచ్చినచోట బ్రవేశపెట్టిరి. యిట్లు ప్రవేశించి సానందముగా మేమందఱము జూచుచుండగా.

మునుమున్నుగా మనుబోతులు పూన్చిన రథంబును.

తమవాతపాంకమైన జింకలయరదంబును- వచ్చిపోయినవి.

౩. ఆపైని చిలుకలు- బాణాలు త్రిప్పియు- బాణము లెగసియు- డింకీమొగ్గలు వేసియు- పిస్తోళీకాల్చియు- వినోదపరచినవి.

౪. ఆపిమ్మట సర్కసు మాదిరిగా కొందఱు తరాదరీ మొగ్గలువేసిరి.

౫. అనంతర మందొకయేనికగున్న- తిన్నగా సలాముచేసి- బోర్లించిన కఱ్ఱతొట్టిమీద నాలుగుపాదములుంచి మేకవలెనిల్చి తిరుగుచు-వంశవాద్యమును హృద్యముగా- తనతుండముతో నూదినది.

౬. అటమీదట- మఱియొక గున్నయేనుగ- తుండముతోను- కుడికాలుతోను- సలాముచేసి- హస్తముతో- పిస్తోళీ కాల్చినది.

౭. ఆ వెంటనే- ౩౹౪ జంటలజెట్టీలు దంటతనము- బంటుతనము-కంట

కంటబడునట్లు పోట్లాడిరి- యీలడాయీబహు చమత్కారముగా నుండెను- పూర్వమందీజెట్టీలు జట్టీలుపడునప్పుడు కత్తులు తొడిగిన పంజాలతో పోట్లాడుట కలదట.

౯. ఆ తోడనే- కాలెనుబోతులజద కొంతదడవు వింతగాపోట్లాడినవి. యీ జాత్యగ్రేసరములైన కాసరములు ధూసరాక్షములై వాసరాధ్య క్షకుమార వాహనంబులైనను భయిసాగరావగాహనం బొనర్చింపదగి న దర్పంబు గలిగి కాటుక కొండల చెన్నుగ నిగన్నిగలాడుచున్నయవి.

౧౦. కొట్టకొసకు దిట్టతనంబుగల మదగజంబులగ్గజంబుగా నరులతోను మదకరులతోను- గుఱ్ఱపురౌతులతోను- పెక్కురీతులుగా లడాయిసే యుట బడాయిగా నేయున్నది. యెట్లన్నను.

ముందుగానొక మత్తగజమును తగినబందోబస్తుతో కొందఱుత్తర ద్వారముగుండా తోడ్తెచ్చి యుద్ధరంగమునందు నిల్పి వెనకటికాలికి కత్తులకత్తెర తగిలించి పిల్లత్రాడుపట్టుకుని వెనుక వెనుకకులాగివట్టి ముందువారి సినగోడసందువఱకు తరమికొనిపోయి యాసందులో నొకడునిలిచి కత్తుల కత్తెరను వదిలించి విడిచిపుచ్చును- అప్పుడు దానికనతిదూరముగా సిల్లుజూ పుచున్న యొకమనుష్యునిపైకి- నిదానించి కాచికాచి కొంతవఱకు వింతగా దంతి తరుముచుండును- వాడుదానిని తప్పించుకుని మరలు సిల్లుచూపుచుం డును. మరలనది దుమికి తరుముచుండును- గోడచేర్పయి వాటము తప్పి నప్పుడు గోడసందులలోగాని- దిమ్మలసందులలోగాని డాగియుంచుండు ను. యిట్లు కొంతసేపు పోట్లాడినపైని తొంటివలె కత్తులకత్తెర వెనకకా లికి నేర్పున దవిలించి దానికిగట్టిన పిల్లత్రాటితో వెనుక వెనుకకులాగి మ ఱలనుత్తరద్వారముగుండా తోడ్చుకొనిపోయి- మఱియొక మదకరినట్లనే దోడ్తెచ్చి తొంటివలెనొక బంటుగాని- గుఱ్ఱపురౌతుగాని కొంతవఱకు పో ట్లాడి మునపటివలె తొలగించుచుందురు- యిట్లుమస్తులోనున్న హస్తులతో

విహస్తులుగాకుండ రిక్తహస్తులై కొందఱు గృహస్థులు సమస్తప్రజలు ప్రశ్న తించునట్లు ప్రశస్తముగా బోట్లాడి-ప్రస్తారాహార్యమైన విస్తారానందమును సభాస్తారులకు గలిగించిరి.

తర్వాత సర్వాతిశాయి గర్వాతిరేకంబు గలిగి జోకమీరుచుండు శుండాలంబులు రెండు సముద్దండంబులగు తుండంబులతోను కుంతంబులంబోలు దంతంబులతోను కొంతదడవు వింతగా పోట్లాడి కాయంబుల గాయంబులు వడునంతలో జెంతనున్నవారపాయంబు వచ్చునని యుపాయంబుగా దొంటివలె జంటనెడబాపి తోడ్కొని పోయిరి-

యిది బహు వినోదంబుగా నుండుటవలన నింకొకజతను పోట్లాడించుమని శ్రీమహిసూరు మహారాజావా రుత్తరవుసేయిగా-నట్లనే పోట్లాడించునప్పుడు క్రొవ్వినయవ్వేదండబులంతకంతకు రెట్టించిన తమకంబుతో దుమికిదుమికి నెత్తురుగారుచుండు నట్లుపోరుచుండుటచే విడదీయుటకు డుము లేక- రెంటినడుమను తద్రక్షకులు తత్క్షణంబ దట్టంబుగామందు దట్టించినయొకబాణా కాల్చినతోడనే యవిజోడువీడి దూరముగా దొలంగునంతలో వారుమునుపటితీరుననాగారులను వేర్వేరదోడ్కొనిపోయిరి.

ఇట్లు ౫ గంటలు మొదలు ౫౹ గంటలవఱకు జరిగిన యీవినోదంబులన్నియు జిత్తగించి యారాత్రి విందులారగించి శ్రీమహిసూరు మహారాజావారు ౯ గంటల రాత్రివేళ స్పెషల్‌రైలు గుండా బొంబై మహారాజధానికి దయచేసిరి. అప్పుడువారి బస మొదలు రోడ్డుకిరుప్రక్క లయందేమి రైలాఫీసు వొద్దనేమి తోటివలె వెలిగించిన దీపమాలికాపరంపర నేత్రానందకరమై ప్రకాశించినది.

ఇట్టి చమత్కారములు కన్నులార జూచియారాత్రి కొంతపరివారమును ముందుగాబంపి యుదయమందాఱుగంటలకు శ్రీ మహారాజావారు దయలుగుండా బయలుదేరి యహమదాబాదను నూరిలో నభ్యవహారాదు

నిర్వతించెంది ౧౦ గంటలకు రయిలెక్కి మరునాడు ౧౦వ తేది మహాని రాత్రికి ౯ గంటలకు జయపూరుతో సపరివారముగా ప్రవేశించిరి

అహమదాబాదు దాటినవెంటనే నర్మదానది మఱలదటస్థమైనది- ౯ దిస్సులు- ౭ ఖానాలునున్నవి- మఱికొంతదూరము పోయినపైని ౭ బురుజులుగల చిన్నకోటయొకటి కనంబడినది- అది యెవ్వరిదో తెలియదు- ఒంటెలకదుపులు విశేషించికలవు- బరోడా మొదలు గోదుములపంట తఱుచుగానున్నది- బొంబై దాటినప్పటినుండి నానాజాతిస్త్రీలు పావడ- రవిక- ధరించియుండిరి- తురకలుమాత్రము స్త్రీలు పురుషులు సాధారణముగా నీమాజావ్రాధరించియే యుంచుండిరి- యేజాతివాండ్లిలోనైనను శిరోవేష్టనములేనివాండ్రు- గోచికట్టినవాండ్రు- కనబడలేదు- అచ్చటచ్చట నదులు గడ్డలు గలవుగాని లోతునూతులుతప్ప వేరే జలాధారములు లేవు— భూములు మనదేశపుభూములవంటివిగానే యున్నవి- అపురూపముగా నొక్కొక్కచోట పాడుపడిటోటలుగలవు- మౌంటాబూస్టేషనువఱకు వెనుక చినచిన్నకొండగుంపులు- రేగులు- మోదుగులు- ఇవే తఱుచుగాగలయడవులు- కోతులు- మనుబోతులు- వగైరాజంతువులు కనంబడినవి- యీస్టేషనుగొప్పది- పెక్కు లోహమార్గములున్నవి- అహమదాబాదు మొదలు గుజరాతీదేశము- ఆవాలు- గోదుములు- ఆముదాలు- వగైరా మొట్టుపంటలే కలవు- నూతినీటివల్లనే పంటలన్నియుం బండింపుచుందురు- యీప్రాంతమందలి యిండ్లు కోతులబాధచేతనో మఱియేహేతువుచేతనో- మనీమలవలెనేపైనందాలువిప్పి యుంచబడియున్నవి- యీ ప్రాంతములయందు కొంతనటిపండ్లు విశేషించికలవు- ఎఱ్ఱచెఱుకుపంట తఱుచు- అహమదాబాదుస్టేషను మొదలు రయిలు ప్రాగిశానాగ్నేయములుగా నడచును— అహమదాబాదుస్టేషను దాటినపైని ౭౹౺ కోసులలో సరస్వతీనది దాటినార

ము- అచ్చట చిత్పావనమనెడు మహాస్థలములో మాతృగయ యున్నదట- అచ్చటినదినే కన్యాకుమారియని కొందఱందురు- సాయంకాలమువఱకు కొండలు, నడవులును, దాటితిమి- ఆరాత్రి తోవ యెట్లున్నదియు నెఱుంగము— తెల్లవారినది మొదలు మార్గప్రాంతములయందు యవగోధూమాదులు నూతినీటినే పండింపుచుండుట కనంబడుచువచ్చినది.—

(జయపూరు సమాచారము.)

జయపూరనెడు మంచిపట్నము శ్రీమాధవసింగ్ మహారాజావారి రాజధానియైయున్నది— దీనినే జేపూరనియు నందురు- దీనికర మైలుపడమరగానున్న బాడిగయింటిలోబసచేసి భోజనానంతరమందు పురసందర్శనోత్సుకులమైపోయి చూచి సంతసించితిమి- ఊరిచుట్టును కోటయున్నది- దీనికి ౭ దర్వాజాలు గలవు- మంచియిండ్లు- మంచిషాపులు- వస్త్రాలుగలవు- ౮౧౨ అశ్వశాలలున్నవి- ౨౧౩ పందల గుఱ్ఱములుండవచ్చును- గజసంఖ్య తెలియబడలేదు- కొండమీద నొకఖిల్లా మంచిదేయున్నది- వీధులు విశాలముగాను- రమణీయముగాను- బాజులయందు పండ్లునమ్ముటకు ఉంకొప్పుతో ఆపలు గలదిగాను- నడుమనడుమనున్న గల్లీలతో కలులు పరస్పరాభిముఖములుగా నుండునట్లుగాను- పట్టణమునకు నెట్టిరిగనుక నెటుచూచినను సమసూత్రముగానున్నది- ఇదిగాక- యంత్రము మొగ్గ సరంగులు వేయబడి ౩౧౮ అంతస్తులుగల మహాడేలు గలిగియు వీధివీధికి విచిత్రములైన కొళాయీలుగలిగియు- ప్రకాశించుచుండుట వలన దీనిని చిన్నబొంబైయని వాడుచుండిరి.—

బెంగుళూరిలోనున్న లాల్బాగుకన్న చిత్రమైయుసేకావృతమై శకుంతసంతాన సమాక్రాంతంబై రామనివాస బాగని పేరుగల యొక పూదోటయున్నది.—

శ్రీ మహారాజావారి తా॥ యేనుగుల హాల్లు చూచిన నంబాకీ మహాగ

యనేక సువర్ణకలశములు శిఖరములయందుగలవై చెన్నుమీరుచున్నవి— రాజ్యాజ్ఞాపరిశుద్ధి విశేషించికలదు- రు ౪౯-౫౮-౭౬౦ల రాబడియు— ౧౪ ౬౫ చదరపుమైళ్లును- ౨౫-౩౪-౩౫౭ జనసంఖ్యయునుగల రాజ్యమును మహారాజు స్వతంత్రరాజై వ్యవహరింపుచుండెను- రు ౭౦ లక్షుల రాబడిగలదని వాడుకగలదు- వెలిపాగ్రకారము శ్రేణికి ౧౪౪ మైలు నిడుపు గలదిగా కనంబడినది.—

(నగరి వృత్తాంతము.)

ఖాసుదివాన్ ఖాసులో రోజుంకి ౨ దఫాలను కచేరీ జరుగుచుండునట- సర్వదా దివాణఖానాలో ౪౫ అప్పీళ్లు దర్బారు జరుగుచుండెనట- ఆ శేరీలో చుట్టును మరికొన్ని మహాళ్లును- ఆమహాళ్లనడుమ తోట్ల [illegible]యు దానిలో బుష్పవనంబును అత్యంత సుందరతరమైన శ్రీ మహారాజా వారి చంద్రమహాలును దాని వెనుకనే పుష్పవనములోనే జలాశయిన హమాములనబడు శ్రేష్టమైన స్నాన స్థానాలు గలవు.—

[illegible] ద్వారబంధములు సంగమర్మరు [illegible] యున్నవి- [illegible] ములు [illegible] సంగమర్మరు [illegible] కాంచన [illegible] దానికెదురు [illegible] యున్నది. [illegible] ఇతర కాలములయందు [illegible] దానికి [illegible] ద్వారా [illegible] దానికిరు [illegible] దానికి పైనట్టిదే మరియొక చిన్న [illegible] మహాలు దానికి ద్వారముగా [illegible] గలవు- [illegible] గానున్నది [illegible] మొదలు నగరి మహాలు [illegible] యి

కి/- డను ఖ్యాతము పట్టణములోవలెనే యేపనిలోను యేలైనుచూచినా సరి గానేయున్నవి- యీ వ్రాసినదంతయు సొగటాసాళీవలెనున్నది- మొదటి గుండికకు చుట్టును ౮ గుమ్మీలున్నవి- నడుమనున్న గుమ్మీలు జువాలాగా నున్నవి — — — — — — — — — — — —

౭ అంతస్తులుగల చంద్రమహాలుమీద నంజారీమాదిరిగా౩ అంగా లు- ౭ సువర్ణకలశలదొంతులు- జండా- గలవు—ఆచెంతనేకవాల బురుజ నెడు గుండికయున్నది- దాని పార్శ్వభిత్తికయందున్న గుమ్మీచేర్పున కే సవాలుగానున్న ఱాతిపలక ౪ మూరల వెడల్పుగల్గి యున్నదట- దానిమీది నుండి దిగజారి నీటిలో మునుకుదురు- వినోదార్థమై యిట్టిదే మఱియొకటి నిర్మింపబడినదట— దీనికిని పైదానికిట్ల ౮ గుమ్మీలుగలవు- దీనిచేరువను చెంబుకుతోటయునుంగలదు- చంద్రమహాలులో ప్రస్తుతపు మహారాజావా రైన శ్రీమాధవసింగ్ మహారాజావారి పటాగా వ్రాపుసుందరముగా నేయు న్నది— అంతఃపురములోను- బాహ్యపురములోను పొగదీపస్తంభములె కలవు- ప్రతిపీధిని- ప్రతిగోడను- యొక్కరంగు- తెల్లచిత్తరువులేకలవు—

మఱియొకచోటనున్న యంత్రస్థలములో- అర్ధమండలాకారమై యంతర్గత రేఖాకార ద్వాదశ శిలాఖండమై క్రమోన్నతమైన సోపాన శ్రేణి యొకటిగలదు- ఇది ౧౨ నెలల కాలభేదము నెఱింగించును.—

ఇంకొకచోట దక్షిణ గోళయంత్రము- మఱియొకతరహా పాతాళ యంత్రము- ఇంకొకతావున గ్రహణదర్శనార్థమై నిర్మింపబడి బహూన్న త శిఖరముగా నున్న సోపానశ్రేణి యొకటి- మఱియు గొన్ని యంత్రములు నున్నవిగాని- వానిలో గొన్ని శిథిలములైపోయి యున్నవి. — — —

ఒకయస్తబులో నిరుపమానములైన ఖాసాగుఱ్ఱములు ౧౦౦ నూ రున్నవి- అందొకటొంగణా రెండుమూర్లజేనడెత్తు గలిగియున్నవి.— —

ఈపట్టణములో నొక్కొక దుకాణముపై నొక్కొక వస్తువేయు

న్నందువలనను అంగడి వీధులు బహుబారీగానున్నందువలనను మాగాణ స్థు లు వంటసామానుకొని తెచ్చి కొనుటకు ౨౹౩ గంటలకాలము పట్టును- ఈ స దేశములోవలె నన్నివస్తువులు నొక దుకాణముపైనే దొరకవు- చిటకాటయనగా సంత అది యిచ్చట శనివారమునాడు జరుగును

శ్రీ రాజావారి చిత్రవస్తుప్రదర్శనశాల (తమాషా బంగళా) యొ క్క పని లోకోత్తరముగావున్నది- దీనిలోని పదార్థములును పీపిల్ సిపా ర్క్ (జీవజంతుసమూహము) చెన్నపురి- బెంగుళూరు- బొంబైలలోన ఉంతము లేనిదిగాను- అచ్చటికన్న నెక్కువైనదిగాను- వింతయైనదిగా ను- పరిశుద్ధముగాను- కనంబడినది-

దీనిపేరే రామనివాసబాగని చెప్పిరి. ఇది శ్రీరాజావారి తం డ్రిగారిపేర పుట్టబడి కొరతపని పూరింపబడుచున్నది. దీనిచుట్టును బహు ప్రశస్తములైనరస్తాలును జలాధారములునుమంటపములును-రోనురోడ్లు ను తత్తత్పార్శ్వములయందు వేయించిన ఫలపుష్పాది వృక్షములునున్ను లపండుగు గానున్నవి- అనేక దేశములనుండి తెప్పించిన జీవజంతువులు (జా గా) చిలుకలు- గోరలు- మొదలైన పక్షిభేదములును- భల్లూక మొద ది మృగజాతి భేదంబులును- పెక్కుగాగలవు. ఇవి యడవిలో నున్నట్లు పుష్టికరముగా మేపబడుచున్నందున క్రిక్కిరిసిన దేహములుగలిగి ప్రకా శించునట్లు పెంచబడియున్నవి.

మన దేశములో కందిపొడతాయివలెనే యిక్కడ సన్నమురాతి శిల సాధారణముగానున్నది. ఈ పువ్వవనమెటుచూచినను మైలుకు జాస్తి గానున్నది- వ్రాలిన యొక యాకైనను రోడ్డుమీద కనబడకుండునట్లు- వెంటనే తుడిచివేయుదురు-తోటమాలీలు పెక్కండ్రుగలరు యీబగే వా రు ౪ లక్షలకు తయారైనదట- యిప్పటికి పైతము దేశదేశములనుంచి త మాషా జంతువులు తరుగుల్మలతాదులు తెప్పించుచునే యున్నారు.

ఈ మహారాజావారికింకొక మెండైనకోట కొండమీద గలదు- పురబాహ్యభాగమందు మందుగుండు వగైరా సామానులకు కాపుగా శిఫాయీలుండుటకు తగిన మట్టియొక్క కోటను బోలిన చోటున్నది- సన్నిహిత బంధువుల యిండ్లు సైతము కోటలమాదిరిగానేయున్నవి. పెక్కండ్రు గొప్పగొప్పదొరలు సైతమీపట్టణపు చమత్కారమును జూడవచ్చెదరట.

ఈ పురములోనేమి యీప్రాంతములయందేమి భూమి యిసుకపాష్ణయు గలసినదిగానున్నది- ఇచ్చట చలి విశేషించికలదు. వేసవిలో గ్రీష్మబాధయు నధికముగానే యుండునట- బొంబై దాటినది మొదలు జలాధారములైన చెరువులు- కోనేలు- కుంటలు కనబడలేదు-అచ్చటచ్చట నదులు- గడ్డలు గలవుగాని బట్టెలు పుట్టదగినసీరు లేదు- మాతులకు మోటాలుకట్టి యెడ్లవల్లనే నీరుతోడి పంటలుపండింతురు- గోదుములు- సెనగలు ఆవాలు- కందులు అక్కడక్కడ ప్రత్తి- యీపంటలే తఱచు.

ఈ జేపూరులో మనదేశపు రూపాయి మొదలు కానివఱకు చెల్లునుగాని దమ్మిడీలు చెల్లవు- ఇచ్చటి రూపాయీలు చిన్నచిన్నలవలె నుండును. శ్రీ రాజావారి ముద్ర దానిపైనుండును. డబ్బులు గయ డబ్బులవంటివే- మన రూపాయీ పైనిమటి ముక్కాని యిచ్చినంగాని యీదేశపురూపాయలు యియ్యరు. యిచ్చటి వెండి యీూదిన వెండివలెనె తేటగాగనంబడును.

ఈప్రాంతములయందొక్కొక స్త్రీ కట్టినపావడకుచ్చులు విచ్చికొఱిదిన పక్షమందు ౨౦ మూరలకు జాస్తిగానుండును- అనగా నొకపూరాటాను పట్టును- కొందరు- స్త్రీలు మేలుముసుగులోనుండియే చూచి నడుచుచుందురు సుందరస్త్రీలు కలగలుపుగానున్నారు.

ఈ రాజావారికి పితృవ్యసంతతివారును సరదారులును బహుగానున్నందున జనంకి వారివారియోగ్యతనుబట్టి ౧౦। ౨౦। ౩౦। ౪౦। ౫౦

వేలచొప్పున రాబడిగల స్థిరవసతు లిచ్చియుండిరట యీ వసతులక్రింది ౧॥ కోటి రాజ్యంబుగాక తమ యేలుబడిలో ౧॥ కోటి రాజ్యంబుంచికొనినట్టును మొత్తముమీద మూడు కోట్లరాజ్యమనియు నీ దేశపు సర్వజనులు చెప్పుచున్నారుగాని నిజముగా ౫౦ లక్షలకు పైగా రాబడిగల రాజ్యమున్నట్టు వ్రాయబడియున్నదని కొందఱన్నారు.

ఇట్టి జేపూరునుండి ఫిబ్రవరి ౧౨వ తేదీకి సరియైన సర్వజిత్సంవత్సర ఫాల్గుణ శు౧ ఆ॥ ఉదయము ౬ గంటలకు బైలుదేరి ఆరాత్రి ౯గంటలకు డిల్లీ రాజధానిలో ప్రవేశించినారము.

జయపూరు దాటినదిమొదలు కొండలు మెండుగానున్నవి. దోస్తా స్టేషను బాందీకు ఈ స్టేషను వీనినడుమ కొన్ని పహారులున్నవి. వానిలోనొకటి గొప్పది. అది కలరామ్ అనెడు రాజుదట- ఒంటెలు విశేషించికలవు జయపూరు లగాయతు డిలీవరకు సమభూమి రాగారాగా ఇటీవలనే పంటలు జాస్తిగానున్నవి. గోదుములు వగైరా కొన్నిచేలు పొట్టతగిలి సుందరముగా జూపట్టినవి.

—(డిల్లీ విశేషములు).—

జయపూరులోకన్నను డిల్లీలో చలి విశేషము. డిల్లీ స్టేషను బహువిశాలముగాను- విచిత్రముగాను ప్రాకట్టముగలదిగాను- వింతయైన పాతిపనిగలదిగాను- కట్టబడియున్నది. యీ డిల్లీ చెంతనే (అనగా) మేము దిగిన గవర్నమేంటు సత్రమున కనతిదూరముగా- శ్రీయమునానది ప్రవహించుచున్నది—గనుక మేమంచు స్నానపానాదులొనర్చి వఱాగరదోష విముక్తవ మైలమి- జయపూరు లగాయతు డిల్లీవరకు రెయిలు చార్జీ తర్డుక్లాసుకు రు ౨-ఙలు.

డిల్లీ ఖిల్లా దేవిడీ నాదులు రెండును బారీగానున్నవి. బాజులలోనే యంగళ్లున్నవి. అగడ్త సాధారణముగానున్నది. అందొక బంగళాను

ా అంతస్తులున్నవి. ఖచేరీసావడి సొగసుగానే యున్నది కోట చెన్నపురి కోటవలె నుండలేదుగాని విశాలముగానున్నది. కోటలో తూర్పువైపున దివాణ్ఖాస్ (దివాణ్ఖానా) యున్నది. ౘ౹౬ వరుసను ౩౬ రాళ్ల స్తంభములున్నవి. చిత్తరువులలో సువర్ణరేఖలు గలిగి మీది సజ్జ భాగము సువర్ణరేఖామయమై యున్నది. యెందుజూచినను సంగమర్మరు శిలలతో తయారైన పనులే కనబడినవి. అవర్‌ఖానా (స్నానమందిరము) నాటి నదే దానికి పడమరను స్త్రీల యొక్క స్నానశాలయున్నది. అందులో సుందరతర చిత్రలతాకారమైన పనిగలదు. ఉదుకునీళ్లతొట్టికి చల్లనీళ్ల తొట్టికిని పైనున్న యండాలు రేకులుగా తీర్చి పూరింపబడియున్నవి. నడిమ నీటిబిలమున్నది. వలయునప్పుడు యమునా జలముతోనే పూరించుచుండు దివాణ్ఖాసు నామమీద నాల్గుమూలలను నాల్గు గుమ్మలున్నవి. దానికి దక్షిణముగా చమక్ బురుజున్నది. అందులో సంగమర్మరు శిల పనిచి రంధ్రములుగలదిగా జాలుగా కట్టిరి. ఉపరిభాగము గోపురము మెరుగు నకుతో లతాదిచిత్రాకారములు కనబడునట్లు పనియున్నది. నాల్గుస్తంభాలు పెడలను గంధులును గలదిగానున్నది. దని దక్షిణపుపంచపాళిలో పైతము బంగరు మలామాయున్నది. న్యాయవిచారము తాసును జూచినట్లు సరిగా చేసెదమన్న ప్రతిజ్ఞ తెలియుటకు గురుతుగా దీనిద్వారశిఖరమందు బంగరుత్రాసు తాచి యుంచిరి. రంగుల చిత్రరేఖలుగా సంగమర్మరులో యమునాజాల్లు వగైరాలు తాచినందున రత్నఖచితముగా నున్నట్టున్నది. మరియొకచోట మోంధీమహాలున్నది. మూడు మూ రేని పెద్దయండా కలశములు సువర్ణరేఖాన్వితములుగానున్నవి. దీనిలో పలను పైగోడలను సంగమమరుతో జేసిన సన్నపుచిత్తరువు లద్భుతముగానున్నవి. వీనికి నజరుగా నొకపూదోటయున్నది. కొన్ని చెట్లును గలవు చమకు బురుజుక్రింద యమునకు బోదగిన గొప్ప దర్వాజా యున్నది.

శార్వపు జనానామహలొకటి దానికి దక్షిణముగా నున్నది- మఱికొన్ని మహల్లుండెనుగాని యిటీవల యీ గవర్న్మెంటు వారు కొట్టించి వేసిరట- వీనికి పడమరగా పర్షీకు ఖచేరీలోనొకటిన్నర నిలువెత్తునుంటపంబును- రానుగానాల్గు శమేనానాములును- గలసింహాసనపు దిమ్మలున్నవి- ౧౦౪ ఎరుసలను స్తంభములున్నవి॥ ౪౦ నజరు స్తంభములు రెండేసి మూల స్తంభములు- గలవు- ఇది షహాజహాను నాడు (అనగా) అక్బర్ షాదుషా తండ్రి నాడు పుట్టబడ్డకోటయట.—

సోజర్ ఖానాయెదుట కంచుఫిరంగులు ౧౦।౧౫ బండ్లమీదనున్నవి. రెండవ దర్వాజా తలుపు లిత్తడివి- మొదటి దర్వాజావి యినుప తలుపులు- బురుజులు బాజు ౧ కి ౬ కనబడినవి.

౧. ఈ కోటయొక్క పడమటి దర్వాజాను లాహురీ దర్వాజాయందురు.

౨. ఉత్తరమందు దూరము పోగా కాశ్మీర దర్వాజాయున్నది- దీనిలో వ్రాయదగిన చిత్రవిశేషములు లేవు.
ఈ దర్వాజా సాధారణముగానున్నది-

౩. దక్షిణపు దర్వాజాను ఢిల్లీ దర్వాజాయందరు.

౪. తక్కిన దర్వాజాను అజమేరి దర్వాజా యందురు.

ఈ నాలుగు దర్వాజాలలోనే యావత్తు షహరున్నది-

షేరోజుషా షాదుషా తాలూకు పురాతనపుకోట యమునాతీరమందు మిక్కిలి శిథిలమైయున్నది- షేరోజ్షాకులాట్ అని యొక స్తంభము ... విలువులదిమ్మమీదనున్నది- ఇది యెవరిదో జయస్తంభమైయుండవచ్చునని ఇక్ష్వాకువంశజు యమకులోద్భవుని యొక్క జయస్తంభమని కొందఱును- దిలీపమహారాజు యొక్క జయస్తంభమని కొందఱును చెప్పిరి-

దీని మీద నానాభాషలను జయవార్తలు వ్రాయబడియున్నవి.

కాని స్పష్టముగా వర్ణములు కనబడవు- చాలా సేపు పరిశీలించగా-విక్ర మశకములో ౨౦౦ సంవత్సములు కాగా వైశాఖశు ౧౫ కి శ్రీపతియనె మహాకవి కొన్ని శ్లోకములు రచియించినట్టు కనబడినవి-

(అనగా) ఆవింధ్యాదాహిమాద్రేః అనియు- శ్రీమాణ విద్యతరాజపవ విజయీసంతానజా నాత్మనః- అనియు- నృపతిషు వినమత్కంపి తేషు ప్రసన్నః- అనియు నింతమట్టుకు మాత్రము చూడజూడ దెలిసినది.

ఈ జయస్తంభ మెవ్వరెత్తినట్టును తెలియదు.

ఢిల్లీలోనున్న జుమ్మామసీదులో (అనగా) శుక్రవారమునాడు పాదుషా నమాజు సేయుమసీదులో.—

౧. జహరత్ అల్లీ వ్రాసిన హాసర్న.

౨- జహరత్ హిమామేహాసన.

౩- [illegible] మహమ్మదుయొక్క- సంగమమర్మరుతో తయారుచేసి పాదుకలు.—

౪. ఖురాన్—

౫- మహమ్మదుతా- పాతజూతీ.—

ఇవి యొకచోటనున్న మందిరపు చౌకులోనున్నవి.

ఈ జుమ్మామసీదులో సంగమమర్మరు శిలలో నీలి రంగుగల జాతితో మేరేబాగాతీర్చిన నిడుపు చౌకముగల రేఖలుగా కుస్తగిరీపనిచేతతయారుచేసినారు. ఈ మసీదు బహుభారీగానున్నది. మూడండాలలో నడుమనున్నది గొప్పది. పైని సువర్ణకలశలదొంతి తరగతిగానిల్పిరి- ఈశాన్యాగ్నికోణ స్తంభములు పొడవుగానుండుటచేత వానిపై కెక్కినవారికి ఢిల్లీతమాషాగా కనంబడును- ఈ మసీదుయొక్క యెదటియావరణమునకునడుమ పదిగజముల చౌకముగలిగి చుట్టును మూరెడెత్తు సంగమమర్మరు గోడగలిగిన జలాశయమున్నది. ఈ యావరణమునకు నడుమ కుట్టిమస్థలమంద

గి జాతిపలకలు చౌకముగానున్నందున యెటుచూచినను కొలశ్రేణిగా క
నబడి రమ్యముగానున్నది.

ప్రాగ్ద్వారము నవాబు చనిపోయిన తరువాత మూసివేసినారట-
కాబట్టి యెన్నడును తెరచి యుంచరు. దక్షిణపు దర్వాజాగుండాలోపలి
కి పోవలెను. ఈ దర్వాజాయొక్క యండాలలోపల దళాకారముగాను,
చిత్రతరముగాను. తరగణిగాను. రేఖాపరంపర తీర్చిరి.—మసీదు యొక్క
పడమటి గోడకు నజునమున్న నున్నని సంగమర్మరు శిలలనుగాంచినప
క్షమందు మెరుగుచేసిన వెండిరేకు తలుపులవలెనే కనంబడును —దక్షి
ణపు దర్వాజా యెదటిచెడీకొలకె౩౨. దిగువ చెడీలు ౫౦ గజములు— మీ
దిచెడీకొల ౧౦ గజములు—గానున్నట్టున్నది—రోడ్డువారనున్నసోపా
నముమీద పాలమీగడ రొట్టెలు పూరీలు పులావులు వగైరా భక్ష్యములు
తురకలే యమ్ముచుందురు- తురకలేకొని అచ్చటనే- ఒకరు తిన్నదానిలో
వొకరు తినిపోవుచుందురు. ఈ జాతిలో- యెంగిలిపట్టింపు లేదుగదా.—
ఇదిగాక, కోడిగ్రుడ్లు- పిట్టలువగైరా జీవజంతువులు- మాంసములు. సైత
మమ్ముదురు పయంగట్లో చూచినను జాతీలకుమితిలేదు- ఈ డిల్లీలో చాం
దినీ బజారనియొక బజారుగలదు. ఇది హైరోడ్డుననుసరించియున్నది. సక
లపదార్థములు దొరకును- వీనినడుమను మనుష్యులరస్తా- దానికిరుప్రక్క
లను బళ్లరస్తా- ఈ మూడును కలిపి ౪౦।౫౦ గజముల వెడల్పుగానుండు
ను.—యమున దీనిచెంతనే యుండినను కొళాయీలు లేవు- నూతినీరే ప్ర
జలకాధారముగాన్నది. తురకలు మూడువంతులుగాను- తక్కినజాతులొ
కవంతుగాను- కలరు- పురాతనపురమైనను. సుందరముగాను- విశాలము
గాను- కనంబడినది- ఇచ్చటిరయల్ స్టేషను గొప్పదియు-జాకట్టముగలది
యు- చిత్రమైనదియునై- విశాలలంబముగా నున్నది. యమున రెండు శా
యలుగా ప్రవహింపుచున్నది. అందొకటి గ్రామపార్శ్వమందేయున్నది

అక్కడ చిన్న చిన్న ఘట్టములున్నవి హిందువులు యమునా పూజ చేసి స్నానము సేయ దురు- మేము చేరినది ఫాల్గుననామము గనుక మిక్కిలి చలిగానే యున్నందున స్నానము చేసిన తోడనే శరీరము జడీభూతమైనది- వడగలి కన్న చల్లనైనందున నీరునోటబోయ శక్యముగాదు- ఇచ్చట ప్రయాగలో నున్నంతలోతు కనబడదు- రెండవపాయ యెంతలోతుండునో చూడలేదు- ఈ డిల్లీలో పెక్కుమసీదులున్నవి- బికారీల సంఖ్యకు మితిలేదు. నాల సానులు ప్రతివీధినాడి పాడి యాచింతురు. చింతపండు బహుదుర్లభము లభించినను వెలపాడవు- తురకలకు పనికివచ్చునట్టి గుడాకు, చిలుములు, బురుకులు వగైరలును- పరిమళద్రవ్యములును ఒంటె పాలు ఒంటె పెరుగు- ఒంటె నెయ్యి తరాదరి వస్త్రములును- టోపీలును షరాయీలును- చలిగలచోటు గనుక నూదివేసి కుట్టిన రజాయీలును- కంబళ్లు- జంబుఖానాలు వగైరాలును- పెక్కుగాదొరకును- ఇత్తడిపాత్రలున్నవిగాని మంచివి లేవు. రాగిపాత్రలె తఱచు- వానికి కళాయీ వేసియుంతురు- అవి తురకలు వాడుక చేయుట తరచు. స్త్రీల యలంకారములు తజ్జాతి యోగ్యముల యేయున్నవి. మూడు వంతులు ఘోషాయీ లేని స్త్రీలు కురూపులే....

౧. వంతు స్త్రీలు సుందరులుగానుండిరి.

పురుషులు తిలతండుల న్యాయముగానున్నారు. ఇచ్చటి పుష్పవనము సాధారణముగానున్నది. జంతువులు విశేషించిలేవు- రోడ్లలో తెల్లమట్టిధూళి క్రమ్ముచుండును. అయినను రోజుకి ౧౹౨ సారెలు తోలుసంచీలతో నీళ్లు తెచ్చి మనుష్యులు తడుపుచునేయుందురు. గల్లీతోవలుకొన్ని మెతుబారముగానున్నవి. దక్షిణపు దర్వాజాయైన అజమేరీ దర్వాజాదాటి- ౧౧ మైళ్లదూరముపోగా అచ్చట కుదబ్ మినారాఅనెడు స్తంభమున్నది-కుదబ్ అనెడు నబాబు చక్రవర్తి యొక్క మినారా అనగా. జయస్తంభమని దానియర్థమట, అక్కడికిపోయిచూచితిమి. దానికి ౩౭౯ మెట్లున్నవి. శిఖ

ి మెక్కి చూచినారము. కనుచూపుమేర చుట్టునున్న భూమి చమత్కారముగా కనబడినది. దీనికుత్తరముగా నొక పురాతన దేవాలయమును కొట్టివేసి దానిమీద తురకలు మసీదు కట్టినారు. కాని నాటియునుపధ్వజస్తంభమొకమాత్రము నిల్పిరి. దానిమీద నానాభాషలను యేమేమో వ్రాసిరి. అక్షరములు తెలియవు. పృథురాజుదని స్థలవాసులనిరి. హుమాయు నిజామనెడు నవాబుయొక్క గోరీగొప్పదే. యీయన పెదీనుగోరీ సాధారణముగానున్నది. నిజామద్దీ అవులియాయనెడు ఫకీరుయొక్క గోరీ సంగమర్మరు రాతితో తయారుచేయబడియున్నది. గతించిన యేగ్నరునవాబులు నీయన శిష్యులట.—ఈయన బ్రహ్మచారి. అక్బాదీగా నింకొక గొప్పమసీదు గలదు.

పాత ఢిల్లీకోటను బురుజులు శిథిలమైపోవుచున్నవి. ౧౦౹ ౮౹ ౧౦౹ ౮ గొప్పన ౫౦ బురుజులున్నవి.

ఇట్టి ఢిల్లీపట్టణమును కన్నులారజూచి పిమ్మట ౧౫వ తేదికి సరియైన ఫాల్గుణ శు ౩ బు॥ శ్రీమద్యమునా మహాక్షేత్రములో యమునానదిలోనస్నానంగ ళ్లా స్నానములో బసచేసినారము. ఢిల్లీనుండి మథురపట్టణముకయసుట్ వాజీ.

గు ౫-౧౨ సెకండ్ [illegible].—

రు ౧- ౯ అణాలు [illegible].—

---

(౨౦) మథురాపట్టణము

మథుర చెంతనే శ్రీగంగాగ్నియ వాహినిగా శ్రీయమునానది ప్రవహించుచున్నది. సాధారణ నమలనువలె దీనికి సైతము కట్టిరయల్వే యేర్పరచిరి. సర్వవాజనులు సైతము దానిగుండానే నడుచుచుందురు. అయోధ్యలో సరయూనదికివలెనే దీనికిని పెద్ద ఘట్టములున్నవి. మొసళ్లు తెలుచుగానున్నవిగాని యేహేతువుచేతనో ఘట్టములయందు మానవులవలన ప్రజలను బాధలేదు. ఈ మథురలో ఢిల్లీలో కన్నను విశాలముగా గలరు.

ఇదియును పంచక్రోశమేయని కొందరందురు గాని—ఒక నాటికే చుట్టి రావచ్చును.

ఆదివరాహ పురాణములో ౩౭ అధ్యాయముల పరిమితిగల మధురామాహాత్మ్యములో ౨౧ ఆమడ వలయాకారముగా మధురా మహాక్షేత్రము వ్యాపించియున్నదనియు. కంసవధాది శ్రీకృష్ణలీలలు సవిస్తరముగా వ్రాయబడియున్నవనియు- విని మే మొకపుస్తకముకొని సంగ్రహించి చూచితిమి- సరిగానేయున్నది.

౧।౨।౩।౪ అంతస్థులవరకు మహాడీలు రాతివి కట్టబడి యున్నవి. రాతిపైని శిల్పచమత్కారమిచ్చటనే చూడవలెను.

కాశిలోవలెనే వీధులు మెలికలుగానుండును. పట్టణమంతటను రాకట్టమే కాబట్టి నిర్మలముగానే యున్నది-

కంసుని కోట దిబ్బలు మంటివిగాను- సమున్నతములుగాను ఉన్నవి గనుక—ఊరు నిమ్నోన్నతముగా నున్నందున పైకికొన్ని మహాడీలు. ౬।౭ అంతస్థులు గలవిగానున్నట్లు కనబడును. (౮౪) చతురశీతి క్రోశపరిమిత క్షేత్రప్రదక్షిణములోనె గోకులము. (పేర్లి) బృందావనము తాళవనము- మధువనము- వేణువనము. కుమారవనము- భాండీరవనము- ఉపవనము- గోవర్ధనము- మానససరస్సు మొదలైన మహాస్థలములున్నవి- శ్రీకృష్ణలీలలన్నియు (౪౦) ప్రకారములుగా నేర్పరచి ముద్రించిన పటంబును- గోకుల బృందావనాది పటంబులును- అణాలోపు వెలకే యమ్ముచుందురు,

మధురలో యమునా-

ఘట్టములు ౨౪.

౧. విశ్రామఘట్టము- ఇదియిచ్చట కాశిలో మణికర్ణికవలెనే ముఖ్యమై మధ్యస్థమైయున్నది. కంసునివధియించి- శ్రీకృష్ణుడు శ్రమాపనోదార్థమై విశ్రమించిన చోటగనుక దీనికి విశ్రామఘట్టమని పేరు వచ్చినది

దీనికి సమీపమందే శ్రీకృష్ణపాదములు శిలామయములుగా నున్న మంటపము న్నది. స్నానానంతరమందు యాత్రికులు వానిని పూజించి నమస్కరింపు చుండుట సంప్రదాయమై యున్నందున మేమున్నట్లే పూజించితిమి.

దీనికి దక్షిణమందు.	ఉత్తరమందు.
౨. కంసహారి ఘట్టము.	౧౫. దశాశ్వమేధ ఘట్టము.
౩. యోగతీర్థ ఘట్టము.	౧౬. సరస్వతీసంగమ ఘట్టము.
౪. ప్రయాగ ఘట్టము.	౧౭. చక్రతీర్థ ఘట్టము.
౫. శ్యామ ఘట్టము.	౧౮. సోమతీర్థ ఘట్టము.
౬. రామ ఘట్టము.	౧౯. కృష్ణగంగాతీర్థ ఘట్టము.
౭. శృంగార ఘట్టము.	౨౦. వైకుంఠ ఘట్టము.
౮. కనఖల క్షేత్ర ఘట్టము.	౨౧. ధారాపతన ఘట్టము.
౯. గోవింద ఘట్టము.	౨౨. వసుదేవ ఘట్టము.
౧౦ సూర్య ఘట్టము.	౨౩. నారాయణ ఘట్టము.
౧౧ ధ్రువ ఘట్టము యిచ్చటనే పిండప్రదానము లాచరింపుచుందురు.	౨౪. వసుకుండ ఘట్టము.
	౨౫. నాకేశ్వరదేవ ఘట్టము.
౧౨. బుద్ధతీర్థ ఘట్టము.	
౧౩. మానసతీర్థ ఘట్టము.	
౧౪. కోటితీర్థ ఘట్టము.	

—(*)—

ఈ మధురలో ద్వారకానాథాది మందిరములు పెక్కున్నవి. అందులో ద్వారకానాథ స్వామి మందిరము ప్రధానము. దానిలో ద్వారకానాథుడు ప్రధానదేవుడుగాను - మధురానాథుడు శ్రీకృష్ణుడు సన్నిధిలో నున్నారు - మేడభాగమందు గొంచె మెడముగా శ్రీరుక్మిణీమూర్తి యున్నది. అన్ని మూర్తులు సుందరముగానే యున్నవి. అలంకరించి తత్తదవసరములయందు పంచభోగములు చెల్లించుటయే కాని. మనదేశమందువలె నిచ్చటియర్చకులర్పించుట కనబడదు- టోపి. అంగరఖా. మేజోడు. వారికి సర్వదాకట్టి యుండును. స్వామిసన్నిధిలో మంటపము బహు సుందరముగానున్నది-

ఈ మండప [illegible] నిల్పను నేపాలుగా మహాశిలు కట్టబ[illegible] సుందరము గానున్నది. [illegible] రాఘ[illegible] [illegible]యు నేను కోటిశ్వరి [illegible] వర్తక[illegible] [illegible] [illegible] ముఖ్య[illegible] [illegible] [illegible] [illegible] గోవర్ధన రంగాచార్యులు [illegible] యునుదేశ [illegible] గొప్ప కార్యములన [illegible] సంగతి బృందావనప్రత్యేకముగా వ్రాయబడినది.

మథురా గోకుల బృందావన గోవర్ధనాది స్థలములలో [illegible] బ్రాహ్మణులు గలరు [illegible] (అనగా) [illegible] [illegible] [illegible] మండలి. వీరే అనేకులు [illegible] [illegible] [illegible] చాలరు. నాల్గుకొట్లవారిలోను వీరే [illegible] [illegible] చోబేలు గలరు. [illegible] [illegible] ని తోచుచున్నది. [illegible] [illegible] [illegible] చతుర్వేదులని చెప్పబడుచున్నది. [illegible] [illegible] డిరి. [illegible] [illegible] [illegible] [illegible].

౧- [illegible] సగోత్రులు [illegible] [illegible] లు [illegible] భారద్వాజ సగోత్రులు [illegible] [illegible] సగోత్రులు [illegible] సగోత్రులు [illegible] [illegible] లవారై యున్నారు- వీరికి [illegible] [illegible] ౩ పర్యాయములు బంగ్గుదాపుమంపరు- అందుకుగా నొక [illegible] కోటి గుణితముగా సంతసింతురు- ఇచ్చట చెవి గురిమిణియు కాయస్థులు విశేషించి కలరు- ఇందరు మందయానలును పురుషులును- సాధారణ సౌందర్యముగలవారుగానున్నారు సకలవస్తు సంపన్నములైనయంగళ్లు ప్రతివీధినిగలవు- అనేక జలంతకేసి మొదలు [illegible] కములైన కులని ష్ఫాసల [illegible] సులభముగా [illegible] [illegible] యనగా [illegible]

నైన తులసియే కాదు- తమాల వృక్షములకు సైతము వనతులసి యన్నవా డుక కలదు. తదీయములే యీ తావళములు, పాలు- పాలతో చేసిన రమిడీ మొదలైన మిఠాయీవస్తువులు పెరుగు మంచివి విరివిగలిగి యుండును-విశేషించి కూరలు గలవు. వానిలో గాజరిదుంపలు చవకగా దొరకును-అవిమధురముగా నుండుటయే కాక వీర్యవృద్ధికరములని తరచుగా వాడుక చేయుచుందురు. ఇదిగాక. సింగాణీయని యొకజాతి దుంపలవంటి బీజములు తరచుగా గలవు. అవినుండూ కాకారముగా నుండును. మాధుర్యధుర్యములై వీర్యపుష్టి సేయును. వానిని గాని వానిపిండిని గాని కొన్ని శర్కరతో పక్వాపక్వరీతిగా ఫలాహారముగా నుపయోగించుచుందురు. వీథులిరుకటముగా నున్నందున ప్రజాసమ్మర్దము చేత మిక్కిలి తొక్కుతొక్కిడుగా నుండును. సమశీతోష్ణప్రాయమైన యీ ఫాల్గున మాసములోనే విశేషించి చలిగలిగియుండగా శీతకాలములో నెంతచలిగా నైననుండుననుటకు సందియము లేదు- ఇచ్చటి వారికిని పరిపాటి గనుక — స్నానసంకోచము మిక్కిలిగా లేదు గాని- యాత్రికులు తరచుగా- యొక్కొక్క స్నానమే కాని ప్రాతఃకాలమందు యమునా స్నానము సేయజాలరు- యమునాస్నానమైద్యమున నుపయోగించు వస్తువులు విశేషించి కలవు.

భాగవతాది గ్రంథములలో శ్రీబలరామకృష్ణాది మూర్తులలో గనుపరచిన లీలలన్నియును యథార్థములేయని నమ్మింపదగిన మార్గములలో- పెక్కు మందిరములున్నవి. తత్తత్కాలములయందు దేశోచితరీతిగా మహోత్సవములు సేయబడుచుండును. ఇచ్చట బలరామునకు దావోజీయని వ్రజభాషానామము గలదు యీ యుత్సవములలో హోళీమహోత్సవము బహుచిత్రముగా జరుగును- అది కన్నులారజూచి పరమానంద భరితులమైతిమి, యీ యుత్సవములో వినియోగపడిన మోదుగుపువ్వుల వసంతము-లాల్బుక్కు-(బుక్కుండ) యింతింతయని చెప్పనలవిగాదు.

యాత్రాచరిత్ర.

శ్రీ కాశిలో గంగా స్నానోత్సవము మాత్రమధికముగాని తక్కిన మహా క్షేత్ర మహాత్మ్యము పరిశాటిదిగా నుండదని నమ్మదగియున్నది- ఇప్పట్లో పరిచిత జనులను మాత్రము బూతులు జూతే దెబ్బలు తప్పవు- యాత్రికులు విధేయులయిన పక్షమందు పడిని పెట్టుదురు గాని విధేయులు కానివారిని వసంతము జల్లి త్రికమకలు పెట్టుదురు- వసంతము జల్లుటకు చిమ్మ గ్రోవి లును- కోసిన తలములు నాటివిగా స్తోపుగా కత్తిరించిన ముఖములుగల మూ రెడేసి గొట్టములు వ్రైగా లును- దండ చెయ్యవలముగా టిక్కా రేకుతోను ప త్తలి రేకుతోను చమత్కారముగా తయారుచేసి వేలకొలంది యమ్ముచుం దురు. —

మోదుగుపూల వసంతములో తడిసిన బట్టలు గాఢమైన గులాబీరం గు బట్టలవలెనుండును. అరంగు నాలాకాలము నిల్చియుండును. —

మధురా సంకల్పము.

ఆర్యావర్తాంతర్గత మధ్యదేశే- ఆదివరాహ భూతేశ్వరక్షేత్రే మధురామండలే- కేశవదేవసన్నిధౌ- అని యిచ్చట సంకల్పము చెప్పుదురు పూర్వోత్తర ఖండములు మామూలుగానే చెప్పవలెను. —

(శ్లో) కేశవేన సమోదేవో। మాధురేణ సమోద్విజః। భూతేశ్వర సమంక్షేత్రం। నభూతో నభవిష్యతి। నవిశ్రాంతి సమంతీర్థం। సత్యం సత్యం వసుంధరే॥ అని దీనిమహిమను పురాణమందున్నది. — ఇవిగాక॥ (శ్లో) వింశతిర్యోజనానాంచ। మధురామండలం మహత్। యత్రకుత్రనరస్నాత్వా ముచ్యతే సర్వపాతకైః॥ అని మధురా మహాత్మ్యములోనున్నది కావున యీ మధురామండలములో పుణ్యతీర్థములు, పుణ్యస్థలములు, మెండుగానున్నవి- ఇవిగాక- మహర్షులు దేవతలు- తపస్సులు చేసి ఫలసిద్ధి బొందిన పుణ్యస్థలములు వేనవేలు గలవు-—

దర్శనస్పర్శనదాన ధర్మకరుణాకాలవలను మనోభీష్టసిద్ధిప్రదములగు చేయుటకై తత్పర్యులైన వారికి ముక్తిమునగునని స్థలపురాణము లో వర్ణింపబడి యున్నది. —

మఱియు- (శ్లో॥) దర్శనాదభ్రసదసి। జననాత్ కమలాలయే। కాశ్యాంతు మరణాన్ముక్తిః। స్మరణాదరుణాచలే। అయోధ్యా మథురా మాయా కాశీ కాంచీ అవంతికా। పురీ ద్వారావతీచైవ। సప్తైతే మోక్షదాయకాః॥ అని ముక్తిస్థలములుగా నేర్పడిన కాశీకాంచ్యాది మహాక్షేత్రములలో మధురామహాక్షేత్రమును మహాత్తమమని సంక్షేపముగా దాని మాహాత్మ్యమును పరిశంసించుటలో- (శ్లో॥) కాశ్యాదిపుర్యో యదిసంతిలోకే తాసాంతు మధ్యే మధురైవధన్యా। యజ్జన్మమౌంజీవ్రతమృత్యుదాహైః నృణాంచతుర్థాపి దదాతి మోక్షం॥ అనియు చెప్పబడని రూపింపంబడియున్నది. అనగా- మధురలో జనించినను- బ్రహ్మోపదేశమైనను (ఉపనయనమైనను) మృతిబొందినను- దహింపబడినను- ముక్తిపొందునని దాని తాత్పర్యము. —

ఇప్పటి (శ్లో॥) భూతేశ్వరంచ వారాహం। కేశవంభాస్కరంతథా। వం। ఓర్ఘ పిణ్డంచపక్రాంతం। దృష్ట్వా పాపవినాశనం॥ అని యీప్రకారము గా నిత్య యాత్రచేయుచుందురు.

భూతేశ్వరమందిరము మధురనకు నైఋతిభాగమందు - గోవర్ధనమునకు బోవుపోవు త్రోవను యమునకు మైలు దూరముగా నున్నది- ఆలయాధి భూతేశ్వరస్వామివారి లింగము తెల్లగానున్నది. లింగమునకొక ముఖమున్నది. ఆ లింగము చిరకాలమునుండి మహామునులచేతను. ఇంద్రాదుల దేవతలచేతను- యమ ప్రభృతులచేతను. భక్తిశ్రద్ధాపురస్సరముగా సేవింపబడుచుండునదిగా పురాణవేత్తలైన స్థలజ్ఞులనిరి.

ఈ భూతేశ్వరస్వామివారి భార్య పాతాళసిద్ధేశ్వరియను పేర- తో

ద్వారణములోనే శ్రీకృష్ణాలయములో పరిశోభింపుచుండెను. ౧౨ శిల్పా లు దిగి దినకాలమంతట దర్శింపవలసియుండును. ఈ స్థలమున కీశాన్యభాగమందు నాతిదూరముగా శ్రీకృష్ణజన్మస్థలమున్నది. అదేకదా, వసుదేవ కారాగృహము- ఈ మధురామండలమునకెల్ల ముఖ్యస్థలమిదే యగుటచే తత్పూర్వమందు తురకలు స్వాధికారమును బట్టి శ్రీకృష్ణమందిరమును కొట్టివేసి గొప్పమసీదు కట్టిరి. ఇప్పటికిని నాటి మసీదు నిలిచియే యున్నది. కాబట్టి యాత్రికులు తద్దావరణ బహిఃప్రదేశమందే నిల్చి నమస్కరింపుచుందురు. తక్కిన వరాహాది దేవతామహిమలు గ్రంథవిస్తరభీతిచే నిందు వ్రాయబడవయ్యె- వలయువారు మధురామాహాత్మ్యమును జూచుచునది.

గోకులవృత్తాంతము.

ఇట్టి మధురా మహాక్షేత్రములో యమునాస్నానద్వారకానాథాది దేవతాదర్శనాది కృత్యములు నిర్వర్తించి ఇక్కడికి దక్షిణముగా 3 కోసులలో యమునా దక్షిణతీరమునందున్న గోకులము (వ్రేపల్లె) లో ప్రవేశించి కొన్ని విశేషములు కన్నులారజూచి- కృతార్థుల మైతిమి- ఈ గోకులమునందలి విశేషము లెట్లన్నను.

౧. గ్రామపూర్వభాగమందు గోవిందకుండము నేడు పూతనాకుండ మున్నది శ్రీకృష్ణుడచ్చటనే పూతనను జంపెనట — దీనిలో స్నానమార్జనాదు లొనరించుట యాచారమై యున్నది.

౨. మదనమోహనమూర్తిస్థలములో లోహమయములైన గోవులుపరివేష్టింపగా శ్రీకృష్ణమూర్తి వేంచేసియున్న లీలగనంబడినది- ఇచ్చట విశేషించి నెమళ్లున్నవి.

3. నందకవాటమనియమున తేవొకటి కలదు. ఇదే పురద్వారమనియుం చెప్పుదురు.—దీనిగుండానే వసుదేవుడు శ్రీకృష్ణుని తోడ్తెచ్చి యు

శోద పత్రికలలో నడిచెనట.—ఇదియమునాతీరమందే యున్నది.

౪. మఱియొకచోట యశోదానందుల నడుమ బాలకృష్ణమూర్తి యు బలరామమూర్తియు నుండిరి. యీ బలరామకృష్ణుల నుయ్యాల తొట్లె లోనుంచియున్న లీల మనోహరముగానే యున్నది.

౫. ఇంకొకతావున దేవకీవసుదేవుల సన్నిధిలో బలరామకృష్ణులును యోగమాయయు నున్న లీలను గనుపరచుచున్న సుందర విగ్రహము లున్నవి.

౬. మృత్తికాభక్షణ మొనర్చిన బాలగోపాలమూర్తి యున్నస్థలమొకటి రమ్యముగా నున్నది.

౭. ఇంకొకచోట శ్రీకృష్ణుడు యమళార్జున భంజన మొనరించిన లీలం జూపుశిలయున్నది.

౮. వేరొకచోట గోవర్ధనగిరి యెత్తిన లీలంగనుగొంటిమి.

౯. మఱియొకచోట ప్రత్యేకముగా సుందరమైన బలరామ విగ్రహము ప్రకాశించుచున్నది.

౧౦. యమునా సైకతమందు రోమనరేతీ (రోమనరేతీ) (రమణరేతీ) అనగా- కాళిందీ పులినమందు బాలక్రీడగా పొర్లిగిల్లుట— ఇవి సంప్రదాయములు యాత్రికుల చేత చేయించి- అనగా- యమునయొక్క యిసుక తిన్నెలయందు ముస్సారు పొరలుమని చెప్పి, తాము ను వారితో పొరలి- తరువాత గృహాకార రేఖను వ్రాసి దానిలో దేవతావాహనము చేసి యభిమంత్రించి యాశీర్వదించి- దానిలోని కొంత యిసుకయును- శ్రీకృష్ణభక్షిత మృత్తిక యు నిచ్చెదరు. అది సంగ్రహించి యింటికి తెచ్చి స్వజనులకిచ్చి శేషము ను పూజించుచుండుట సదాచారమని విని మేమట్లనె యాచరించితిమి. ఇచ్చటి మృత్తిక బహుమృదుతరముగాను- శ్వేతవర్ణములో భేదముగాను- రుచిగలదిగాను ప్రకాశించుచుండును. ఇట్టి లీలలుగల యీ యూరునవీ

న్నమైనదనియు- దీనికి నైరుతిగా ఆగ్నేయముగా ౨ మైళ్ళలో నిజమైన గోకులము న్నదనియు విని యచ్చటికిపోయి చూడ యీవారికిని లీలలనే కాక- నవ నిభత్తుగా దధిమథన విద్యాగ్రహణాది లీలలంగూడ గనుగొంటిమి అందొక ఏలవారి యదగియున్నందున వారిసెదము.

గోకులము నొరసి యాగ్నేయభాగమందు కించిదున్నత స్థలమందు దక్షిణాభిముఖముగా బహుపురాతనమైనట్టుకనంబడుచున్నందున శ్రీకృష్ణావతార కాలమునందు నందునిచేత గట్టింపబడినదేయని నమ్మదగినదై గలదిగాను పూర్వపశ్చిమములకు ౭౹ా గదులు గలదిగాను నలుపలకలుగా చెక్కబడి సత్యకాలపుపనిగల రాతి కంబములు నజరు హాలులో ౧౬ గలదిగాను చూపట్టుచున్న యొక నాదిన సోపానగలదు—దానిలో బలరామకృష్ణులను య్యాలలో నిడిన లాంఛనములుగల రెండుచోట్లు రమ్యముగా నున్నవి.—

ఈతొట్లలలో వారి నిర్వురను పన్నెండబెట్టి యశోద తన్నామీపమునందు దధిమథనము సేయుచున్నట్లొక లీలగనంబడినది. అనగా- పెరుగుకుండ_ నిటారికు- తాడు- కవ్వము- నిల్పియుండిరి- పూర్వమందు యశోద పెరుగు ద్రచ్చి వెన్నదిగియుచున్న సమయములో చిన్నికృష్ణుడు వెన్నదిన్నసంగతి బలరామునివలన నెఱింగి- వెన్నదిగియుట దిగనాడి- వెన్న చేతులొక్క శిలాస్తంభమున రాచి తుడిచికొని శ్రీకృష్ణునిబట్టికొనుటకు పోవునంతలో నతండెవ్వరై యశోదకు పట్టువడకుండ నందలి శిలాస్తంభములలో బహురీతిగా మెలికలుగా తిరిగితిరిగి కొనకు పిసికించి దొరకినచోటదేయని పండాలు చెప్పుటయే కాక- యాత్రికులచేత శ్రీకృష్ణుల యుయ్యెలలూపించి-శిలాస్తంభములలో మెలికలుగా-చేతులు తట్టుచు పరుగు లెత్తించుచు- వెన్నరాచిననీల శిలాస్తంభమును చూపుచునుందురు.

ఆస్తంభము నిజముగా నిప్పటికిని వెన్నరాచినట్లు నున్నగా నిగనిగలాడుచున్నయది- ఈ సోపానములోనే నారద విగ్రహము- శ్రీకృష్ణ పాదములు

ఊాతిరోలు వగైరాలునున్నవి మఱియు సీగోకులములో.

౧. బ్రిహ్మాండఘట్టము- ఇది చింతాహరణదేవస్థలములోనున్నది.

౨. రమణరేతీ. (అనగా) శ్రీకృష్ణుడు గోపకులతో యమునా సైకతమం దు పొర్లిగిల్లిన స్థలము- ఇది యమునలోనేయున్నది.

౩. ఊఖర్ (అనగా) ఉలూఖల బంధనస్థలము ఇది గ్రామములోనేయున్నది-

౪. దేవకీ వసుదేవస్థలము- ఇది హనుమంతుడు ప్రార్థించిన చోటు.

౫. నందయశోదా స్థలము....
౬. యోగమాయా స్థలము. } ఇవి గ్రామములోనే యున్నవి.
౭. చౌరాసీఖమ్భ.........

౮. వృద్ధ్భక్షణ స్థలము- ఇది గ్రామమునకు పడమరగా మైలుదూరమందున్న వనములో నున్నది.

ఇత్యాది స్థలములు పెక్కుగానున్నవి ౧ సంగ్రామము, ౨ గోకులము ౩ బృహద్వనము, రమహావనము, ౫ బలదేవవనము. అనిదీనికైదునామములు గలవు.

ఇచ్చటికి మఱి రెండుమైళ్లలో ప్రాగ్నేయముగాబలరాముడున్నస్థలమున్నది గాని చీకటిపడినందున పోయిచూడలేదు

యిట్టిగోకులమును కన్నులారజూచి మరల రాత్రికి పడవలతో గట్టినయమునను బండితోనేదాటి శ్రీమథురా మహాక్షేత్రమునకు వచ్చితిమి.

ఇంతకుతొలినాడే శ్రీవారుగోకులమునకు దయచేసియీలీలన్నియు జిత్తగించిసంతసించిరి.

చతురశీతి(౮౪) క్రోశపరిమితమైన శ్రీమథురా మండలములోని కతిపయవిశేషములు.

౧.౨. (వనములు.) (ఫలములు.)

౧. మధువనము సర్వకామప్రదము.

౨. తాళవనము స్నానమాత్రకృతకృత్యతాహేతువు.

౩. కుముదవనము ప్రతి భాద్రపద బ ౧౧కి స్నానమొనర్చిన వారికిరుద్రలోకమునిచ్చును.

౪. కామ్యకవనము విష్ణులోకప్రాపకము.

౫. బహులావనము అగ్నిలోకప్రదము.

౬. భద్రవనము- ఇది యమునాపర పారమందున్నది. నాగలోక ప్రదము.

౭. ఖాదిరవనము- నాగలోక ప్రదము.

౮. మహావనము- విష్ణుప్రియము- నాగలోక ప్రదము.

౯. బిల్వవనము- ఇంద్రలోక ప్రదము.

౧౦. లోహ జంఘవనము- బ్రహ్మలోక ప్రదము.

౧౧. భాండీరవనము- ఇందున్నవాసుదేవుని దర్శించిన మాత్రమునను- తీర్థప్రభావము వలనను మరల జన్మించరు.

౧౨. బృందావనము. ఇది బృందాదేవిచేత రక్షింపబడినది- విష్ణుమూర్తి కతి ప్రీతికరముగావున సదరు బృందావనమును- దానియందున్న గోవిందుని నరసి సేవించినవారు యమలోకము నవలోకింపరు.

మఱియు ననేక తీర్థములు గలవు- అంను.

౧. ధారాపతనకతీర్థము. స్వర్గప్రదము.

౨. నాగతీర్థము. డిటో.

౩. ఘంటాభరణతీర్థము. సూర్యలోకప్రదము.

౪. యమునాతీర్థము. బ్రహ్మావిష్ణ్వాదిలోక ప్రదము.

౫. సోమతీర్థము. ఇదియమునలోనేయున్నది. సోమలోకప్రదము. మున్ను సోముడిందు నిల్చి వెన్నుంగన్నులారదర్శించి కృతార్థుండయ్యెనట.

౬. సరస్వతీతీర్థము- నీచమైనను ఘనుం జేయును.

౭. దశాశ్వమేధతీర్థము- స్వర్గదము,

౮ మానసతీర్థము- ఇది యమునాపశ్చిమ పార్శ్వమందున్నది, సృష్ట్యాదియందు బ్రహ్మ మనోనిర్మితము- స్వర్గదము,

౯ విఘ్నరాజతీర్థము- విఘ్నహరము— చవితి- అష్టమి- చతుర్దశి- విశేషస్నాన తిథులు,

౧౦ కోటితీర్థము- కోటితీర్థసేవా ఫలప్రదము,

౧౧ దీనికి అకోసు దూరముగా శివక్షేత్రమున్నది- అందలి శివుడు భూతేశ్వరుడు- ఇతడే మథురాక్షేత్రపాలకుడు— ఆక్షేత్రమందలి తీర్థములో మ్రుంగినవారికి యాత్రాసాఫల్యమగును,

౧౨ అనంతతీర్థము. ఇందు లోకహితార్థమైతత్సంనిహితుండైన విష్ణుమూర్తిని దర్శించి స్నానమొనర్చువారికి విష్ణులోకమునిచ్చును,

౧౩. అక్రూరతీర్థము- గ్రహణస్నానము సేయువారికి రాజసూయాశ్వమేధ ఫలమిచ్చును- ఇది తీర్థరాజము గావున సకలతీర్థ స్నాన ఫలప్రదము.

౧౪. వత్సక్రీడనకతీర్థము- వాయులోక ప్రదము.

౧౫. భాండీరక తీర్థము- ఇంద్రలోక ప్రదము.

౧౬. బృందావన క్షేత్రము- మథురకు 3 కోసులున్నది ఇది శ్రీకృష్ణ లీలాస్పదము అందలి తీర్థంబున మ్రుంగువారు గంధర్వాప్సరసేవితులై మోదింపుచుందురు.

౧౭. ఆబృందావనమందే శ్రీకృష్ణుడు కేశియనువాని వధించిన గోటు కేశిఘట్టమని ప్రసిద్ధికెక్కియున్నది. ఇది మథురలో విశ్రాంతి ఘట్టము వలె- కాశిలో మణికర్ణికవలె- చతుర్విధ పురుషార్థ ప్రదాయకము- పిండదానంబున గయవలెనే పితృముక్తి హేతువు.

౧౮. ద్వాదశాదిత్య తీర్థము- ఇందు శ్రీకృష్ణుడు చలిచే సూర్యదర్శనం

22

బుగావించె—మఱియు నదే కాళియోతకనున్న చోటు- తపశ్శ్రసన్నుడైన భగవంతుని ప్రార్థించి ద్వాదశాదిత్యులందు సన్నిహితులై యుండిరి. స్నానమాత్రమున నాదిత్యలోకప్రదము.

౧౯. ప్రస్కందన తీర్థము- సర్వపాపహరము.

౨౦. కాళియ హ్రదము- క్రీడాస్నానములచే కృతకృత్యులంజేయును.

౨౧. మథుర యందున్న శ్రీహరి కుత్తరమును- కాళియ హ్రదమునకు దక్షిణము నైన భూమియందు మృతులైనవారు ముక్తులగుదురు.

౨౨. యమునా పారమందున్న మహావనములో యమలార్జునక తీర్థంబును.

౨౩. శకట భంజనక తీర్థంబును.

౨౪. భిన్నభాండకుటీఘటకతీర్థంబును. ఈ 3 తీర్థములయందు జ్యేష్ఠ శుక్ల ద్వాదశి యందుపవాస పూర్వక స్నానదాన జాగరణములొనర్చిన వారిక నంత ఫలప్రాప్తియు గృతకృత్యతయు జేకురును.

౨౫. అచ్చటనే వకుళ తీర్థము చైత్ర శు ౧౪ కి స్నానదానాముల వలన శివలోక ప్రాపకమగును.

౨౬. యమునా పూర్వపారమందు భాండహ్రదతీర్థమున్నది- ప్రసిదిన సేవవలన సూర్యలోక ప్రాపకము.

౨౭. అచ్చటనే యున్న యరక్తీర్థ మట్టిదే.

౨౮. తత్సమీపమందే విమలోదకమను నామాంతరముగల సప్తసాముద్రిక తీర్థమున్నది- అది స్వఛందగతి ప్రదము.

౨౯. అచ్చటనే వీరస్థలక్షేత్రమున్నది- వీరలోక ప్రదము.

౩౦. కుశస్థల తీర్థము బ్రహ్మలోక ప్రదము.

౩౧. పుష్పస్థల తీర్థము విష్ణులోక ప్రదము.

౩౨. మహాస్థలమనెడు శివక్షేత్రము శివాదిలోక ప్రదము.

33 గోపీశ్వర క్షేత్రము- ౧౬ వేల గోపికలతో శ్రీకృష్ణుడు క్రీడింపు చుండగా దేవతలపంపున మాతలి వచ్చినందున నతనికి గోపీరూపం బున శ్రీకృష్ణుడు దర్శనమిచ్చినపైని మాతలి సప్తసాగరతీర్థము లచేత గోపీరూప కృష్ణు నభిషేకించి గోపీశ్వరనామంబున దేవస్థా పనంబు చేసినచోటు సర్వకామనా ఫలప్రాపకము అమావాస్యా సోమవారము నాడు పిండదానమనంత ఫలప్రదము గయా పిండ సదృశ ము సంశయము లేదు.

మఱియునిట్టి విశేషంబులు వేనవేలుగలవు వలయువారు శ్రీమథురా మాహాత్మ్యమునందు చూచిసంతసించునది.

(బృందావన వృత్తాంతము.)

పిదప శ్రీవరి తేం౧౭దికి సరియైన ఫాల్గుణశు ౫ శుక్రవారమునాటి ప్రా తఃకాలమందు మొకాఱవగెరాల నెక్కి, యీమథురకు దక్షిణముగా 3 క్రోశముల దూరమందున్న శ్రీ బృందావన మహాక్షేత్రమునకు శ్రీవారితో నేగి కన్నులార శ్రీకృష్ణప్రతినిధులంగాంచి ధన్యుల మైతిమి. అందున్న విశే షములు—

౧. రాధాకృష్ణ సేఠ్జీ- 3 కోట్లరూపాయీలు దత్తపరచి కంది రంగా చార్యులవారిచేత కట్టించిన శ్రీ రంగనాథస్వామివారి మందిరము సుందర ముగానున్నది- మూర్తులు బహురమ్యముగాను, బారీగాను, ప్రకాశింపుచు న్నవి- ౭౹౮ బంగరు వాహనములున్నవి— గోపురప్రాకారములు చమ త్కారముగా నేయున్నవి — స్వామిసన్నిధినున్న మంటపము తెలుపు న లుపు రంగుగల సంగమర్మరు పలకలతో కచ్చుగడాపనిగా కట్టబడి మనో జ్ఞముగానున్నది.— యావద్వైనియోగములు పాంచరాత్రవిధానముగా ద క్షిణదేశపు వైష్ణవులచేతనే చేయింపుచుండుటవలన మనదేశములో శ్రీరం గమందువలె నిచ్చట నింములో మాత్రమే వైదికాచారసంపద సొంపుమీరి

యింపుగా గనంబడినది. వెలిప్రాకారములోపల దక్షిణోత్తరవీథులు రమ్యముగా కట్టబడినవి- ఉత్సవములలో పాంకముగా నలంకరింపుచుందురు విశేషించి రాజభోగము జరుగుచుండుటవలన నిత్యులకే కాదు- నానావర్ణములవారికి ప్రసాదములు సమృద్ధిగా నిచ్చుచుందురు- వలయువారికి సీదాలిచ్చుచుందురు— యమునలోనుండి జలనాళముగుండా అర్చకులయిళ్లు మొదలు వంటయింటివఱకు నీరు వచ్చునట్లు కొళాయీ యేర్పరచినందువల్ల స్నానపానములకు సదుపాయముగానే యున్నది— దుందుభిసంవత్సరములో మహారాజరాజశ్రీ శ్రీవెలుగోటి సర్వజ్ఞకుమారయాచేంద్రమహారాజా బహద్దరువారు తీర్థయాత్రావశంబున నిచ్చటి యీ శ్రీరంగనాథస్వామివారి మందిరమునకు వాయవ్యకోణమందున్న శ్రీరంగమన్నారుకృష్ణస్వామివారిని సేవించిబసకువచ్చినవెంట నేమూడవకుమారుడుదయించినట్టి శుభవార్త తంతీమూలముగా వచ్చినందున సంతసించి పుత్రులందరును చిరంజీవులై నెమ్మదిగా నుండునట్లు కటాక్షింపుమనియు నిప్పటి తృతీయ పుత్రునకు మీ పేరే పెట్టెద మనియుం బ్రార్థించి స్వామికివిశేషద్రవ్యము సమర్పించి సమగ్రముగా భోగరాగములు చేయించిరట, ఆమూడవపుత్రులేమా, మహారాజశ్రీబహద్దరు వారుగావున వీరారంగమన్నారు స్వామిని మూలస్వామిని తద్దక్షిణావరణములోనున్న శ్రీలక్ష్మీదేవిని సందర్శించి భోగరాగములను కూలముగా జేయించిరి— యీ స్వామివారికి లక్ష రాబడి గల గ్రామములున్నవి- జవాహిరీ విశేషించికలదు- పుష్పవనములు, పెక్కుగలవు- ఆయాదేశస్థులకు తగినబసలకు మంచిమంచి యిళ్లు కట్టబడియున్నవి- శ్రీకృష్ణుడు గోపికలకు గోపకులకు వేదాంతోపదేశము చేసిన స్థలము దీనికి తూర్పుగా సమీపమందే యున్నది— ఇప్పటికిని కొందఱు ప్రాజ్ఞులచ్చటి మంటపములో సత్కాలక్షేపము సేయుచుందురు— స్వామివారి పూలతోట యరమైలుదూరముగా నాగ్నేయముగానున్నది- దానిలో సీమనుండి బదరీనారాయణమునుండి తెప్పించిన పొట్టిగులాబీచెట్లు గొప్పపువ్వులు

నిం౯ారబూది మనోహరముగా గనంబడినవి. ఇట్టి యనేక పుష్పజాతులు గలవు- యీ వనమందొక సిద్ధుడుండెను. ఇచటనున్న స్వామి వారి మంటపము సుందరముగా సంగమర్మరు శిలతో గట్టబడియున్నది. ఈ ప్రాంతము లయిందిట్టి దేవళములు లేనందున నీ దేవళము బహుప్రసిద్ధికెక్కినది. — దీని యావద్వృత్తాంతము బృందావన వృత్తాంతము వ్రాసినపైని వ్రాయుచున్నారము.

(బృందావనము.)

ప్రాగ్వాహినియైన యమునకు దక్షిణ తీరమందే బృందావనమున్నది. మధురలోవలెనే పెక్కు ఘట్టములున్నవి. వానిలో- కాశీలో మణికర్ణికాఘట్టము- మధురలో విశ్రామఘట్టమువలె బృందావనములో కేశిఘట్టము ముఖ్యమైనదట. ఈ ఘట్టమందే కేశియనురాక్షసుని శ్రీకృష్ణుడు సంహారించెనట. తదీయమూర్తులించున్నవి.

౨ హనుమద్ఘట్టము, హనుమంతుడు శ్రీకృష్ణుని దర్శించి సేవించిన లీలలించున్నవి.

3 భ్రమరఘట్టము, తుమ్మెదలతో శ్రీకృష్ణుడు క్రీడించిన చోటిదేయట. దీనినే భోరాఘాటని చెప్పుదురు.

౪ గోపీవస్త్రాపహరణఘట్టము, దీనినే చేలాఘాటందురు, గోపికలుయమునలోనగ్నలై స్నానము సేయుచుండగా శ్రీకృష్ణుడువారి చీరెలను దొంగిలించి పొన్నచెట్టెక్కిన చోటు.

సమయ విశేషములయందే యీ రేవున నిప్పటికిని స్త్రీలు నగ్నలయే మగవారలున్నను నిస్సంకోచనముగా స్నానము సేయుచుండుట గలదట- యీ తీరమందున్న పొన్నచెట్లను బోలిన కడిమిచెట్టుకొమ్మలకు కొన్నివస్త్రములు కట్టి యాత్రికులకు చూపుచు పండాలు యాచించి జీవింపుచున్నారు

ఆకదంబవృక్షముక్రింద శ్రీకృష్ణ పాదచిహ్నములున్నవి.

౫. రాసక్రీడా ఘట్టము- శ్రీకృష్ణుడు రాసక్రీడానంతర మందు గోపికలతో స్నానముచేసిన చోటిదేయుట.

దీనికి దక్షిణపార్శ్వమందే దక్షిణాభిముఖముగా—శ్రీరాధామందిరమున్నది—యీ కాండపుసంగమర్మరపు శిలాస్తంభములు లేడులోన్నాయుపలె చిత్రమైన లోలంపుగల్గి నాలుగు జతలుగా దీని పంచపాళీయున్నవి. మందిరభిత్తికలయందు గొల్లబిత్తరుల చిత్తరువులు చిత్రతరముగా నున్నవి—ఈ మందిరములో శ్రీకృష్ణుడు రాధతో గ్రీడించెనని వింటిమి.

౬. దీనికి పశ్చిమముగా కొంచెపు దూరములో ముఖదర్శనమను స్థలమున్నది. శ్రీకృష్ణుడొకప్పుడు గోపికలను మూర్తిదర్శనమొసంగక ముఖనేత్రములు మాత్రము చూపిన చోటదియందురు. లతలున్నవి.

౭. కాళీయమర్దనఘట్టము. ఈ ఘట్టమునకు పార్శ్వమందు తొంప రవలేనున్న హ్రదములో శ్రీకృష్ణుడు కాళీయుడను- సర్పరాజును గెంపెనట—దీనితీరమందున్న గుళ్ళలో యశోదానంద విగ్రహంబులును ఇంకొక తావున శ్రీకృష్ణ విగ్రహమునున్నవి. కాళీయాకారముగా నొక నలుపు బుట్టివంటి సర్పాకారంబును—దానికిచుట్టు పడగలునున్నవి. యీతీరమందున్న మందిరము నవీనముగా కట్టబడినదని వింటిమి.

౮. దానికి ఉత్తరముగా వంశీనాదము చేసిన బలరామకృష్ణులపాదములుకదంబ వృక్షము క్రిందనున్న ఘట్టమున్నది దీనినే వంశీవట ఘాటని చెప్పుదురు.

౯. మఱియొక ఘట్టమునకు దక్షిణముగా బాలకృష్ణమందిరము సుందరముగా నేయున్నది—దానిలో వేణుగోపాలమూర్తి, ప్రసన్నమూర్తి కలిగియుండెను.

౧౦. మఱియొక తావున సేవాకుంజమనెడు పుణ్యస్థలమున్నది. దీనికే బనసేవయని నామాంతరము గలదు.

ఈ స్థలము విశాలముగానున్నది. ఇందు శ్యామతమాల వృక్షముల-పొదరిళ్లు సాంద్రముగా- చతురంగ చక్రమువలె లయనులుగానున్న కుండీలలోనున్నవి. వీనినే శౌతమాల్- బనతుళసీ- అని యిచ్చటివారందురు.

నిదానించి చూడగా మనదేశపు పరిమితుప్పలవలె గనంబడుచున్నవి ఈ జాతి కట్టెలతోనే పూసలుగాగోస్వాములని ... యున్నారు. దీని యుత్తరపార్శ్వమందున్న సోపాలో శ్రీరాధాకృష్ణపటమును ... వారులు పూజింపుచున్నారు. ఇదే నిజమైన బృందావనమనియు నిదేయాక్షేత్రములో ముఖ్యస్థలమనియు- స్థలజ్ఞులనిరి. ఈ స్థలమందును మథురయందును- గోకులమందును- కోతులు హెచ్చుగానున్నవి. ఇవిగాక- కాళీదేవీఘాట్- బాంకేబిహారీ- గోపీశ్వర మహాదేవఘాట్- రాసమండల్- జానుగూదడీ. మానీదాసు కాటట్టీ- ఇత్యాది నామములుగల మఱికొన్నిస్థలములున్నవని వింటిమి.

ఈ ఘట్టములయందున్న- కదంబవృక్షములు అశ్వత్థవృక్షములు- తమాలవృక్షములు పున్నాగవృక్షములు మొదలైన వృక్షములు శ్రీకృష్ణావతారకాలమునాటివే యని నమ్మదగినంత వృద్ధిగలిగి యత్యంత మనోహరములై ప్రకాశింపుచున్నవి.

ఊరు విశాలముగానే యున్నది, గాని మిక్కిలినాజూకుగా నుండలేదు. స్త్రీలు సాధారణ సౌందర్యము గలిగియుండిరి. పురుషులు తిలతండులన్యాయముగానున్నారు. అన్నిపదార్థములు దొరకదగిన యంగళ్లున్నవి. పాలు- పాలతోజేసిన పేడా మొదలైన మిఠాయీలు శ్లాఘనీయ రుచిగలిగియున్నవి. శ్రీకృష్ణసంచార పాత్రములైన మథురా, గోకులబృందావన, గోవర్ధనాది స్థలములలో పాడిపంటలు సమృద్ధిగా నుండుట యాశ్చర్య

ముగాదు. ఈ స్థలములలో గొల్లవారిపల్లవాధరులకు జారత్వ సంకోచము లేదని కొందరనిరి.

ఈ బృందావనములో రాగితోను యిత్తడితోను- వలయువారికి రజత సువర్ణములతోను శ్రీరాధాకృష్ణపాదములు యథాశాస్త్రముగా- పోసితయారుచేసి కాలోచిత క్రియమున కమ్ముచుందురు.— గోపీచందనము వగైరాలిచ్చట విశేషించి అమ్ముదురు. యమునకుత్తర తీరమందు బృందావనమున కీశాన్యభాగమందు రాసక్రీడాస్థలమున్నదని చెప్పిరి. శ్రీకృష్ణ భక్తులు విరక్తులు- బికారీలు పెక్కండ్రుగలరు. ఇట్టిబృందావనమును వశమైనంతవఱకు గనుంగొని తత్తల్లీలాసూచకములైన శ్రీకృష్ణవిగ్రహములను గొన్నిటిని సేవించి మఱల ౨॥౩ గంటలకు లోపలనే మధురకువచ్చితిమి. మధురాబృందావన మధ్యమార్గమందు యమునకుత్తరతీరమంద కూర్మరమంది రమున్నది- మధురకుత్తరమంద నతిదూరముగా నొక వనమందు భైరవాలయమున్నది.

ఫాల్గుణశు ౬ స్థిరవారమునాడు ప్రాతఃకాలమందే భుజించి గోవర్ధనగిరికి దయచేసి చిత్తగించి యారాత్రికే మధురకువచ్చి మరునాడు॥శ్రీ రాధాకృష్ణపాదలాంఛనములు శ్రీసీతారామపాదలాంఛనములు సువర్ణముతో తయారుచేయించి బృందావనములో ప్రాణప్రతిష్ఠచేయించి రక్షునును ని॥ నన్ను అవళ్లూరి చెంచురామయ్యను తగినద్రవ్యమిచ్చి రాధాకృష్ణ సెట్జీ కుమారుని కొప్పగించి మా మహారాజశ్రీ బహదరువారు సపరివారముగా శు ౭ ఆ॥ మధురనుండి రయలుగుండా బయలుదేరి- లకునూరు- ఆగరా- ప్రయాగ- చిత్తగించి హోలీపండుగు చిత్తగించుటకు శ్రీ కాశీక్షేత్రము లో సుఖముగా ప్రవేశించిరి.

వారి సెలవుప్రకారము రాధాకృష్ణ సెట్జీ కుమారుని దివానైన మంగాలాలు కృతముగా తుగర బంగారముకొని ౩।౮ తులాల చొప్పున

నాలుగుజతల పాదలాంఛనములు యథా శాస్త్రముగా తయారు చేయింపుచు- మే మొకనాడు గోవర్ధనగిరికిబోయి- గోవర్ధనగిరిధారియైన శ్రీబాలకృష్ణుడు మొదలైన దేవతలను సేవించితిమి.

(గోవర్ధనగిరి విశేషములు.)

గోవర్ధనగిరి- మధురకు పడమరగా ౧౮ మైళ్లదూరమందున్నది- నడుమ- ౨౩ పల్లెలున్నవి. గోవర్ధనగిరి కించిదున్నతముగానున్నట్టు లూహింపబడదగి యున్నది- దానిననుసరించి గ్రామము సాధారణముగా నున్నది- అంగళ్లుగలవు- భరతపురపు రాజావారి సత్రమొకటి సుందరముగానున్నది- ఈ యూరును వికారులకు పుట్టినిల్లైయే యున్నది- గ్రామ మధ్యమందు బ్రహ్మతీర్థము మానస గంగయనెడు జలాశయమునుగలవు. ఈ జలాశయము రెండు భాగములుగానున్నది. ఈ రెండుభాగములనడుమ నిలువు పొడవుగా పోగగానొక శిలాపరంపరాక్రాంతమై సేతురూపమైన గిరిగలదు- ఇదే గోవర్ధనగిరియని స్థలవాసులనిరి- ఆ సేతువునకు తూర్పుమొగను చిన్నమిద్దెలవంటి మందిరములున్నవి- వానిలోనలుపలకలుగా రెండుశిలలు లింగాకారముగానున్నవి- వానిలోపడమరవైపుననున్న చిన్నశిలను శ్రీకృష్ణునిగాను- తూర్పువైపుననున్న శిలనునందునిగాను చెప్పిరి- అచ్చటి పండాలా చిన్నశిలకే క్షీరాద్యభిషేక పూర్వకముగా పూజగావించిగానికై యాదించి జీవింపుచుండిరి- రెండణాలలో సంతపూజయునగును- ధనికులు చిత్తానుసారముగాను- సాధారణులు విత్తానుసారముగాను వినియోగము సేయుచుందురు. ఈమందిరమునకు పశ్చిమముగా నూరిలో మఱికొన్ని మందిరంబులును- వానిలో శ్రీకృష్ణలీలావిగ్రహంబులును గలవు- విష్ణుభాగవతములోని గోవర్ధనగిరి వృత్తాంతము కనివిని యున్నపక్షమందు సకలచర్యలు తెలియంబడును గనుక ప్రత్యేకమిందులో నుదాహరింపమైతిమి- సకలేశ్వరమహాదేవుడు- హరదేవుడు- మానసదేవి- మొదలైనదేవతలమంది

గములు పెరుగున్నవి- ఈ యావన్మూర్తులలోను గోవర్ధనగిరిధారియైన శ్రీబాలకృష్ణమూర్తి ముఖ్యమైనది.

ఈ చొప్పున సర్వజిత్సంవత్సర ఫాల్గుణ శుద్ధ ౧౦॥ గోవర్ధనగిరియాత్రచేసికొని మరలరాత్రికి మధురకు వచ్చితిమి- మధురనుండి గోవర్ధనగిరికి బోవుత్రోవలో మధురకును డిల్లీకిని తిన్ననియమున కాలువకలదు దీనిసీటివల్ల లెస్సగా భూములు ఫలింపుచున్నందున సర్కారువారికి విశేషించి నీటిపన్నువచ్చుచున్నదట- ఈ ప్రాంతములయందెచ్చట జూచినను యవలు- గోదుములు ఆవాలు- కందులు- సెనగలు- విశేషించి పండుచుండును.

భగవత్స్వర్ణపాదలాంఛన ప్రతిష్ఠా వృత్తాంతము.

ఫాల్గుణ శు ౧౨ ఆ॥ రాత్రికి భగవత్స్వర్ణపాదలాంఛనములు తయారుచేయించి- మంగూలాలు మొదలైన వారిచే పరీక్షాపూర్వకముగానివాడాచేయించి రసీదుపుచ్చుకుని శు ౧౫ సో॥ ఉదయమందు మరలబృందావనమునకుబోయి- శ్రీరంగనాథమందిర బహిఃప్రాకారములో బసచేసుకుని స్థానాచార్యులతో మేమువచ్చిన సంగతి ప్రశంసించి- నాటిసాయంకాలమువరకు- దివ్యస్థలములను సందర్శించి- మాకునుమా మిత్రులకును భగవత్పాదచిహ్నములనుకొని- యీభగవత్పాద చిహ్నములను దేనినిబట్టి చేయుచుందురని మేమచ్చటివారినడుగగా- వారొక శ్లోకమును కలతగొట్టుగా చదివిరిగాని లెస్సగా తెలిసినదికాదు-అయినను- అపన్నదే యిందు వ్రాయబడును.

(శ్లో) ఛత్రారిధ్వజపుష్పవల్లి వలయాఃపద్మోర్ధ్వ రేఖాంకుశా। అర్ధేందుశ్చ యవాశ్చవామమనుజాశ క్తి గదాస్యందనమ్॥ వేదీకుండల మత్స్యపర్వతదరమ్। అని యింతమట్టుకే చదివినారు- యావద్దేవతామూర్తి లక్షణధ్యాన శ్లోకాదులుగలయొక గ్రంథమువారియొద్దనున్నదిగాని యెంత వెలయిచ్చెదమన్నను మాకిదేజీవన సాధనమనియు- ప్రత్యంతరము లేదనియు నిచ్చినారు

కారు — తరువాత బసకువచ్చి మేమూరాత్రి కోవెలయిలాకా జవానులను వెం బెట్టుకుని శ్రీరాధావల్లభస్వామి వారిసన్నిధిలో నచ్చటిసంప్రదాయముగా నొప్పున సువర్ణపాదచిహ్నములకును- మేముకొనిసంగ్రహించినపాద చిహ్నములకును పాణప్రతిష్ఠాది సంస్కారములు చేయించి- యిచ్చటికం తటికిని ముఖ్యమై శ్రీరాధాకృష్ణలీలావిహారపాత్రమై ప్రసిద్ధికెక్కిన సేవాకుంజస్థలమునకుంబోయి అచ్చట సైతము శ్రీరాధాకృష్ణపాదస్పర్శనరూప సంస్కారము వీనికిగల్లజేయించి మఱలబసకువచ్చియుండగా నాటి రాత్రిగోష్ఠీవశంబున నొకవృత్తాంతము వింటిమి- అది యెట్లనగా.

శ్రీకాంచీపురపు గోవర్ధన రంగాచార్యులనెడువారు శ్రీకాశిలో చిరకాలము శాస్త్రములంజదివి- యాత్రావశంబున శ్రీమధురామహాక్షేత్రములో ప్రవేశించి- అచ్చట జైనమతస్థుడుగాను- కోటీశ్వరుడుగాను ప్రసిద్ధికెక్కిన రాధాకృష్ణ సేఠ్జీయనెడు గొప్పవర్తకు నాశ్రయించి- తమపాండిత్యచాతుర్యముచేత నతనిశిష్యునిగా జేసికొని- అతనియన్నకు తెలియకుండునట్లు కొల్లకొలది ద్రవ్యమతనిచేత వినియోగముచేయించి శ్రీరంగములోవలెనే యీబృందావనములో ౫ ప్రాకారముల మందిరము సుందరముగాకట్టించి రెండుగోపురములు తత్తుల్యములైన రెండుదేవిడీలు ౧- పుష్కరిణి. మందిపుష్పవనము, దానిలోనొక మహలు, మఱియు మంటపాదులునునాజూకుగా కట్టించి శిఖరమందు సువర్ణకలశములుగల మందిరములో, శ్రీరంగనాయకులను, శ్రీభూదేవులను, ఒక పార్శ్వమందు తాయారును-మఱియొక పార్శ్వమందు రంగమన్నారుస్వామిని, ఆళ్వారాదులను, తామే ప్రతిష్ఠించి సువర్ణమయమైన ధ్వజస్తంభమెత్తించి రు౧,౭౦,౦౦౦ రాబడికలగ్రామములుకొని ౨,౩ లక్షలపైకము బ్యాంకీలోనిలువచేసి, స్వామివారికి దివ్యాభరణములు చేయించి సమర్పించి విస్తారభోగము అనగా నిత్యము శర్కరతో రెండుపుట్లపాలతిరువీసము, రెండుపుట్లసాదము తదను

కూల వ్యంజనములతోను. పొంగలి, పులిహోర, మొదలైన చిత్రాన్నముల తోను, ఆరగింపు సేయుచుండునట్లు నిర్ణయించి, భరతపూర్, జోతిపూర్ ఉదయపూర్, మహారాజులు మొదలైన వారివల్ల విశేషద్రవ్యము సంపాదించి తమచరమకాలమునకు తమకుమారుని నడువడి తమ నడువడివంటిది కానందున పంచాయతి చేసి నెలకి రు౨౫౦లు తమకుమారునికిచ్చుచుండునట్లును యాజమాన్యము కలిగీకలుగనట్లతనియందుంచునట్లునుపంచాయతి దారుల సలహాచొ॥ధర్మవినియోగములు భోగరాగోత్సవాదులు. జీతములు మొదలైనవి జరుగుచుండునట్లును, నిర్వివాదముగా నేర్పరచి పరంపదించిరట, అప్పటి కాయనగారి కుమారుడాగరాలో నున్నందున మంగూలాలు మొదలైనవారుసదరు రంగాచార్యులవారితాలూకుకోట్లకు చెందిగానున్న యావద్ద్రవ్యము నపహరించిరట, ఆపైని రంగాచార్యులవారి కుమారుడు వచ్చి పితృమేధానంతరమందు నయభయములచేత మంగూలాలు మొదలైనవారి నడుగగా, మీద్రవ్యమేమయ్యెనో మేమెఱుగము పొమ్మనిరట, అంతట ప్రకృతమందు బెంగుళూరిలో గుడికట్టించుచున్న గోపాలాచార్యులుగారు పూర్వమందు చెన్నపురి జడ్జీకోర్టులో ప్లీడరుగా నున్నప్పుడు సతీవియోగమైనందున విరక్తులై యాత్రావశంబున నచ్చటికివచ్చి పూర్వోక్తవృత్తాంతమాలకించి రంగాచార్యులవారి కుమారులైన శ్రీనివాసాచార్యులు గారిని బోధపఱచి కలకత్తాలో ధనికుడైన వకీలుకృతముగా పేపరుదావా తెప్పించి గ్రంథము జరిగించి ముఖ్యాయీల పాతిర్థనపైనెప్పటివలె కోవెలతాలూకు సర్వస్వాతంత్ర్యమును కొంతద్రవ్యముతో దఖలుపరచికొని రాజీపడి బృందావనమునకువచ్చి తండ్రిగారు నిర్ణయించిన ప్రకారము శ్రీనివాసాచార్యులగారు యాజమాన్యము వహించియుండునట్లు మంచిపురస్కారము చేసిరట.

తరువాత పదిపది నెలలు జీవించి యీశ్రీనివాసాచార్యులుగారును పరం

వచించిరట- యిప్పుడీయనకొడుకు ౭ సంవత్సరముల యీడుగలవాడై అను
వంశీకుడుగానుండెను- అయినను పంచాయితీదారులే నిర్ణయప్రకారము జ
రిగింపుచున్నారు.

రాధాకృష్ణ సేట్జీ చనిపోయినతరువాత రంగాచార్యులవారు ప్రియ
శిష్యవియోగమును సహించలేక ౨౭ దినములు భోజనముమాని ప్రాయో
ప వేశముగానుండగా సేట్జీసంతతివారు బతిమాలి వారినిప్రసన్నులనుజేసి
కొని తండ్రివలెనే వారును- వీరిపట్ల విధేయులైయుండి వీరుకోరినప్రకార
ము జరుపుచువచ్చిరట- యింకొకప్పుడు సేట్జీ రంగాచార్యులవారిపట్ల తప్పు
నడిచినందున- (కోవెలని॥ కోట్లకొలది ద్రవ్యమిచ్చితినని గర్వించినందున) కో
పించి రంగాచార్యులవారు భరతపూరులోప్రవేశించి విశేషధనము చందా
మీదసంపాదించి యీబృందావన దేవాలయముకన్నను మిక్కుటమైన దే
వాలయము కట్టించుటకు ప్రయత్నము సేయుచుండుట తెలిసి భయపడి సే
ట్జీ వెంటనే వారిదర్శనమునకుబోయి బహువినయముగలిగి ప్రార్థించగా
ప్రసన్నులై రంగాచార్యులువారు భరతపూరులో సంపాదించినద్రవ్యము
విడిచిపెట్టి మరలనిచ్చుటికిరాగావారు సదరుద్రవ్యమును-మరల రంగాచా
ర్యులవారికే పంపించివేసిరట- అట్టిమహానుభావులైన రంగాచార్యులవారు
పరంపదించినపైని నానాటికిని ధర్మము తగ్గుచునేయున్నదట- యెంతతగ్గుచు
న్నను లోకోత్తరముగానే యున్నదని యిట్లు గోష్టివశంబునవిని సంతసిం
చితిమి- మఱియును రంగాచార్యులవారు స్వదేశాభిమానముచేత కాంచీ
శ్రీరంగాది స్థలమునుండి పాంచరాత్రవేత్తలైన వైష్ణవులను- మెప్పించిన
మేళతాళగాండ్రు మొదలైనవారినిరప్పించి సమృద్ధిగాజీతములుచేసియుం
చినందున బహురమ్యముగా సకలోత్సవములు జరుగుచున్నవి ... ...'

ఇట్లు బృందావనమునుండి ఫాల్గుణబ౧ మం॥ బయలుదేరి మధురకు
వచ్చి- భోజనాంతరమందు పలుమువస్తువులుకొని సంగ్రహించికొని (రు౨

౧౦బసఖాడిగ యిచ్చివేసి) బంకీ(వీరన్న) చౌబేయను పేరుగల ఠాకురవం శాను కొంచము సత్కరించి — బంకీచౌబే ఠికాణా- నగరాపాయిసా మహల్లా- మధురా దేకేపాస్, అని జాబులు వ్రాయు క్రమ మాతనివల ననెఱింగి- సాయంకాలమందాఱుగంటలకు జనంకి రు ౦-౬-౬ చొ॥ చా ర్జీయిచ్చి రయలెక్కి- రాత్రి ౧౦ గంటలకు సుఖముగా ఆగరాలో ప్రవే శించితిమి.

—(*)—

(ఆగరావృత్తాంతము.)

ఆగరాఢిల్లీ మాదిరిగానున్నది- ఖిల్లాయును ఢిల్లీఖిల్లావలె యము నా తీరమందేయున్నది- పెక్కు రంగులుగల సంగమర్మరు శిలలతో తయా రుచేసిన చెల్వములైన ఖల్వములు పెల్లరములైన పల్లెరములు వగైరాలు సు లభక్రయమునకు వలసినన్ని దొరకును- ముఖ్యముగా చూడదగినతాజుమహ లనెడు మసీదు ౨ మైళ్లలో నాగ్నేయభాగమందుండగా రెండవపూట నే రు౧ కి బండిజేసుకుని పోయిచూచితిమి. మున్నువిన్నకన్న- కన్నులార గన్న పైనెన్నగలచెన్నుగలిగి వెలుగుచున్నది ఎట్లన్నను- తాజుమహలుయొక్క మొదటిదర్వాజా బహూన్నమై బహువిశాలముగానున్నది- ఆపైనిమంచి పుష్పవనమున్నది- దానిలోప్రతిలయనలో నౌఖానాలున్నవి. ఈ పుష్పవ నములోనే క్వయర్ చెట్లుమొదలైన వింతవింత చెట్లున్నవి—ఆపైని సూ మారునిలువెత్తున విశాలతరమైన మంటపమున్నది- తాజుమహలునకుప్రా గ్భాగమందు సదరుమంటపము పైని తొకట్టపు జలాశయమున్నది- దాని చుట్టును లోహమయములు శిలామయములునైన తరాదరీఖుర్చీలున్నవి ఈమంటపమున కీశానాగ్నేయకోణములయందు ౧౦౹౧౫ నిలువులపొడ వుగలస్తంభములున్నవి లోపలిమెట్లగుండా వానిశిఖరములవఱకు పోయి చూచినచో వీటగలకోటపేటలు- తోటలు- తేటగానూటిగాగనంబడును ఈ మంటపమునకుత్తరపు గోడనొరసియమున ప్రాగ్వాహినియై ప్రవహించు

చున్నది—తాజుమహాలునకు పశ్చిమభాగమందు తదావరణములోనే వజీరువగైరాల మసీదులును చిత్రముగానున్నవి- ఈమంటపముయొక్క దిమ్మట- తెలుపు నలుపుగల సంగమర్మరు చౌకపుపలకలతో దిట్టముగా గట్టబడియున్నందునబహు సుందరముగా గనంబడినది. తాజుమహాలుయొక్క తూర్పుదర్వాజామూసియున్నందున దక్షిణపుదర్వాజాగుండా-క్రమనిమ్నముగాదిగి లోపలికిపోయి రావలయును- దానిలోనున్న సంగమర్మరు శిలలపై నున్ననున్నని పనిచూచి సంతసించవలెగాని వ్రాయనలవిగాదు.

నబాబుయొక్క- తద్భార్యయొక్క- రెండుగోళీలకు చుట్టును సుమారు మూడుమూళ్లయెత్తు- రెండంగుళములదళముగలగోడ తెల్లసంగమర్మరు శిలలతో వలయాకారముగాకట్టబడియున్నది పరస్థలములు కనబడునట్లును. చిత్రతరములైన లతలువగైరాలు కనంబడునట్లును దొలవబడియున్నది- గోళీలను సువర్ణలతారేఖలు నడుమనడుమ విశేషించికలవు. లెస్సగా మెరుగు వెట్టిన కరడు వెండికైననిట్టి తాళతళ్యధాళధళ్యములు లేవనవచ్చును. సదరు రెండు గోళీలపైని ఖురాన్‌లోనున్న భగవన్నామములు ౯౯యు వ్రాయబడియున్నవి- ఈతాజుమహాలు కట్టినశిల్పకారులు భూలోకవిశ్వకర్మలనవచ్చు ఈమహాలు యొక్క గోడల వెలిప్రక్కలను సైతము చిత్రమైనలతలపనియేకలదు—లతలు దళములు- పువ్వులు- పిందెలు- కాయలు పండ్లు- తత్తచ్చిత్రవర్ణములు కలిగియుండునట్లు నిర్మింపబడియున్నవి- చూచినతోడ నేరంగులు పూరించిరని భ్రాంతిగలిగినదిగాని- నిదానించి చూడగానొకచోట- కొంతపని శిథిలముగా నున్నందున లతాద్యాకారముగా దొలిచి ఆయారంగులుగల శిలలతో తయారుచేసినట్లు విస్పష్టముగా కనంబడినది- ఎంతజిలుగుపని గలిగియున్నను ఏకశిలవలెనున్నదిగాది- అతుకుపనిగా- కనంబడ లేదు.

పూర్వమందు షాజహాన్ అను పేరుగలయొక నబాబు తనయావ

నమందే నిరుపమానసౌందర్యవతియైన తనయువతి- కాలముచేసినందున-వైరాగ్యము గలిగి విశేషధనము వినియోగపరచి యామెకును తనకును సదరు మహలుకట్టించెనని కొందఱును- ౯ తొమ్మిదికోట్లధనముఖర్చుపెట్టి కట్టించెనని కొందఱును చెప్పిరి. ౨౨ సంవత్సరములు- ౨౦,౦౦౦ మందిచేత పనిచేయించి కట్టింపబడినదిగనుక- వెండిరేకులపైని బంగరురేకులపైని చిత్రమైనపనిచేసినట్లు శిలపైనింతవింతపని చేసినప్పుడెంతరద్దయ్యెనో కదా— కాలుట్టియెంతసొమ్ము వినియోగమైనదన్నను నమ్మదగియున్నది. ఈతాజమహలు చూచినపైనికోట, పూదోట, చూడకపోతిమన్నవిచారము కల్గను.

ఆగరాలో గొప్పషాపులు- అన్నిపదార్థములుగల మంచియంగళ్లు కలవు- స్త్రీపురుషులు సాధారణరూపముగలవారుగానుండిరి- ఏవీధిచూచినను బహుజనసమ్మర్దము గలిగియుండెను- యూనానీవైద్యమునకుపచరించు కిరాణాదినుసులు విశేషించికలవు- రయలుస్టేషనుకుత్తరముగానున్నవీధిలోనే మార్గస్థులకు మంచిబసలు ఖాడిగకొలంది దొరకును. ఇక్కడికి తూర్పుగాయమున అనతిదూరముగానున్నది.

ఇట్టియాగరా విశేషములు కన్నులార గనుంగొనిసంతసించి ఫిబ్రవరి తే౨౯ ది ఫాల్గుణబ౨ బు॥సాయంకాలమందు జన౧కి రు౩-౧౦-౩చార్జీయిచ్చి, ఆగరానుండి రయలుగుండా బయలుదేరి. మార్చి తే౧ దిబ౩ గు॥ ఉదయమందు ౭॥ గంటకు అలహాబాదులో రయలుదిగి, రు౦-౬-౦ యిచ్చి ఖాడిగబండియెక్కి- ధారాగంజనెడు నావహాంతరము గలశ్రీప్రయాగమహాక్షేత్రములో హరిభైగవశాస్త్రిలుగారియింట బసచేసి వెంటనేత్రివేణికిబోయి, క్షౌరస్నానత్రివేణీపూజాది కార్యములు నిర్వర్తించి. బసకువచ్చి భోజనానంతరమందు గిండీలు, గాంగామృత్తిక మొదలైన పదార్థములుకొని సంగ్రహించికొని, ప్రయాగకోటలోని యక్షయవటమునుగనుంగొని, మఱునాడు మాఱల త్రివేణీస్నానము, తీర్థశ్రాద్ధము జరిగించి శుద్ధగంగా

సంగ్రహమొనరించి యీరెండవప్రాట భరద్వాజాశ్రమదర్శనాది యాత్రగావించి జన ౧కి, రు ౨ - ౧౨ - ౦ - చార్జీయిచ్చి రయలెక్క రాత్రిబయలుదేరి- తే ౨ది, యుదయమునకు శ్రీకాశీమహాక్షేత్రములో దశాశ్వమేధఘట్టములో శ్రీ వేంకటగిరిమహారాజావారి మహలులో వేంచేసియున్న శ్రీబొబ్బిలిమహారాజావారి దర్శించి-మాచేసినపనులన్నియు విన్నవించి వారినెంతయు సంతసింపజేసితిమి.

ప్రయాగ వృత్తాంతము.

అలహాబాదు కొంత సుందరముగానే యున్నది- సమస్తవస్తువులు గల యంగళ్లుగలవు దీపములు వెలిగించినపైని శృంగాటకముల (నాలుగు త్రోవలు గలసినతావుల) యందునిల్చియంగళ్ల శృంగారము తమిపొంగారజూచినచో- లోచనాసేచనమై నలుమొగంబులం గానంబడుచుండును.

ఇచ్చట కొన్నిపటాలములున్నవి - రయలుస్టేషను విశాలముగానున్నది- దీనికి ౨౹ ౩ మైళ్లలో తూర్పుగా శ్రీగంగాపశ్చిమతీరమందు ధారాగంజనెడుపేరుగల ప్రయాగయున్నది. ఇందలికోటలోనే భోజమహారాజుండెనని యు. నాటిధారాపట్టణమేయిదియనియు పెక్కండ్రువక్కాణించి చెప్పిరి.

ఇచ్చటి జాలకోటకు నాల్గుబురుజులును- మంచియగడ్తయు నుప్రాగడ్తకెక్కదగియున్నవి. ఇందులోకొందఱు హూణాధికారులుండిరి తాటిపండ్లంతలేసి మొదలు నిమ్మపండ్లంతలేసి వఱకు ఫిరంగుండ్లు విస్తారాగుండ్లు రకమువారీగా తమాషాగావరుసాగా పేర్చియుంచబడియున్నవి. తదర్హములైన ఫిరంగులువిస్తారాలు సైతమున్నవి.

కోటపుట్టినప్పటి లోగిళ్లు చాలామట్టుకు కొట్టివేచి యెత్తుచేసిక్రొత్తగా నడుమఖచేరీయిండ్లును- ప్రాక్పశ్చిమ దక్షిణప్రాకారముల నొరసి- ౨౹ ౩ అంతస్తులుగా కొన్నియిండ్లును- కట్టబడియున్నవి- దానినడుమను త

గినదియెత్తుగా పోసినభూమికి సమముగా నాదినదొకచోట జనంకి అరయ
నాచా॥ సుంకమిచ్చి గంగాపుత్ర సహితముగా కొన్నిమెట్లుదిగి దీపపు వై
యుగున ౧౦౹ ౧౨ బారల దూరము తూర్పుగా బోయిచూడగా నచ్చట, తి
నిల్వులపొడవుగలదొక పురాతన వటవృక్షము శిఖరము కొట్టివేయబడి మొ
రడువలెనున్నది. ఇదే యక్షయవటమని చెప్పుదురు. దానిచుట్టును శిలావి
గ్రహములు గలవు. అవి దేవతలనియు ఋషులనియుంజెప్పి గంగాపుత్రులు-
యాచించి పీడింతురు.

యాత్రికులక్షయ వటమూలమందు యథాశక్తిగా నాల్గణాలు మొ
దలు సమర్పించి ప్రదక్షిణపూర్వకముగా నమస్కరించి పోవుచుండుట-
యాచారముగనుక మేమునట్లనే చేసితిమి. కొందఱు షోడశోపచారపూజ
గావింపుచుండుటయుగలదు.

త్రివేణీ వృత్తాంతము.

బదరీనారాయణ మహాక్షేత్రమునకు వాయవ్యమందున్న హిమవ
త్పర్వతశాఖలలో జనించి వసుధారయను పేరుగా ప్రాగ్వాహినియైకొంత
వఱకు ప్రవహింపుచువచ్చి- చీనాదేశపు రస్తాకుపడమరగా దేవ ప్రయాగ
యనుచోట బ్రహ్మసరోజనిత హిమవత్పర్వతాగత సరస్వతీనదిలో సంగ
మించి బ్రహ్మకపాలమునకు తూర్పుగా వచ్చినది మొదలు. అలకనందయనె
డుపేరుగలిగి- హరిద్వారములో కనఖలమున్నప్రసిద్ధిగన్న త్రిలోకపావనియై
న శ్రీగంగానది, భగీరథ ప్రార్థనవలన సుప్రసన్నుడై శ్రీజగదీశ్వరుడుత
న జటాజూటమునుండియిచ్చిన బిందుమాత్రమైన గంగబదరీకేదారములో
గంగోత్తరి యనుచోట నుత్పన్నమై ప్రవహింపుచువచ్చి కలసినది మొదలు,
భాగీరథియను పేరుగలిగి హస్తినాపురంబైన ప్రాతఢిల్లీనొరసి క్రమక్రమ
ముగా సదరుప్రయాగకోటకు ప్రాగ్భాగమందుప్రవహింపుచుంబోయిమీర్జా

పూర్వాభిముఖముగా శ్రీకాశీక్షేత్రములో నుత్తరవాహినియై కలికాతా పైని సముద్రములో గలసినది.

శ్రీయమునానదియు గంగోత్తరికి పశ్చిమవాయవ్యముగా కళిందగిరినుండి యమునోత్తరియనుచోట నుదయించి యింద్రప్రస్థపురంబైన కొత్తఢిల్లి- గోవర్ధనము- బృందావనము- మధుర- గోకులము- ఆగ్రా మొదలైనవానినొరసి యీ ప్రయాగకోటయొక్క దక్షిణ ప్రాకారము నొరసి ప్రవహించుచు- భాగిరథితో సంగమించినది.

ఇట్లు గంగా, యమునా, సరస్వతులు, మూడును కలసినందున దీనిని త్రివేణియందురు-సదరు త్రివేణీమహిమ ప్రయాగ మహాత్మ్యాదిగ్రంథములయందు విశేషించి చెప్పబడియున్నది. ఇదిగాక—కోటకట్టకమునుపు పైనుదాహరింపబడిన యక్షయవటశాఖలు త్రివేణిలోనికి వ్యాపించియుంచుండగా భక్తులైన వారెవ్వరైనను నొకటికోరికొని యక్షయవటశాఖలమీదినుండి త్రివేణిలోనికి దుమికి ప్రాణత్యాగముగావించి యవ్వవహితోత్తర జన్మమునందే వాంఛితసిద్ధినిబొందుదురన్న క్షేత్రమహత్త్వ లోకప్రసిద్ధులను విని యెవ్వరో ముగ్గురు పడుచువ్వానులవ్వటశాఖ నెక్కి- మహారాజు తనకుభర్తగావలెనని యొకతెయు- విద్యారసికుడు తనకు భర్తగావలయునని యొకతెయు, మహాకవితనకు భర్తగావలెనని యొకతెయును, సంకల్పించి త్రివేణిలోనికి దుమికి మృతిబొందుట చూచి- తదుత్తరక్షణమందే, క్షురకర్మసేయుచున్న యొక మంగలి తనపొదిన మట్టిబొట్టిలోదాచి భద్రపఱచియీ భద్రగజయానలకు ముగ్గురికి నేను భర్తనుగావలయునని సంకల్పించితానునయ్యక్షయవటశాఖ నెక్కి- త్రివేణిలోపడి మృతుండై భోజమహారాజై పుట్టెననియు వారుముగ్గురు నతనికి భార్యలైరనియు భోజకాళిదాససంవాదములో నీమంగలి గుణము మానవని కాళిదాసెకసక్కెము సేయగా- భోజుడునవ్వి కాళిదాసుయొక్క సర్వజ్ఞత్వమును శ్లాఘించితానుపూర్వ

జన్మమందు గుఱ్ఱిబొఱ్ఱలో దాచిపెట్టిన పొదినిచూపించి వేశ్యల మొకర్ఱియు- తనయొకర్ఱియు- పూర్వజన్మ సంకల్పములును త్రివేణీసుపి మయు నప్పడించి- సంతసించిరన్న ప్రసిద్ధినిబట్టియో- మాటిమే హేతువును ? ట్టియో యిటీవలనయ్యక్షయవటమును నిర్విటపముగా కొట్టి మొరడు చేసిన కొందఱు చెప్పిరి.

ముప్పది నాలుగు సంవత్సరముల క్రిందటి యానంద సంవత్సరములో మా తల్లిదండ్రులతో నిచ్చటికి వచ్చినప్పుడు సదరు ప్రయాగకోట కాగ్నేయపు బురుజునొరసి త్రివేణి ప్రవహింపుచుండెను. విక్రమ సం॥రములో సకుటుంబముగా నిచ్చటికి వచ్చినప్పుడు సదరు కోటకు కా మైలు దూరముగా తూర్పున త్రివేణీ సంగమమైయుండెను- ఈ సర్వజిత్సం॥ లో సుమారు మైలు దూరముగా ప్రవహింపుచుండెను- కాబట్టియాత్రికులు బసలోనుండి వచ్చుటకు రెండుమైళ్లుండవచ్చును- గనుక. రాకపోకలయందు శీతకాలములో హిమవత్పర్వత సంచారప్రాయముగను గ్రీష్మకాలములో తప్తవాలుకా సంచారప్రాయముగనుండును.

ఇట్టి త్రివేణీ తీరమందు పెక్కండ్రు గంగాపుత్రులు తమతమప్రాపకులైన యజమానుల పాదాలనుబట్టి చిత్రవిచిత్రములైన జెండాలలో పైని చప్పరములు గట్టియున్న బల్లలపైనివసించి, యాత్రికులచేత త్రివేణీ పూజయు సువాసినీ స్త్రీలచేత వేణి సమర్పణంబును మొదలైన తిర్థవిహితకృత్యంబులు చేయింపుచుందురు- ఇటీవలసర్కారాధికారుల శాసనంబునలైసెనుసు పుట్టినది మొదలుశాసనప్రకారంబున నిరోధించినాస్థా రాబట్టుచుండిరి.

ప్రయాగేముండనంకార్యం। అన్నవచనమునుబట్టి సదాచారముగాన దియిచ్చట జరుగుచున్నది. సువాసినీ స్త్రీలలో కొంచెపు రోజులలో విధవలుకాబోవువారు సమర్పించిన వేణిత్రివేణిలో తేలిపోవునట.

ఈతీరమునందు పెట్టుకొని తపోవృత్తిగాను యాచ్ఞావృత్తిగాను, జీవించుచు నివసించియున్నారు.

ప్రయాగమువల్లగాని, సంకల్పప్రాధాన్యముగాగాని, యెవ్వరైనను త్రివేణిలో పడుమపర్వ కాపుగా ౧౨ జడవలువదియున్నారు- యిచ్చటిజనులు కొందఱు హితోపదేశము చేయునట్లు ప్రోత్సాహపరచి యాత్రికులు త్రివేణిలోపడవైచిన ద్రవ్యమును నిదానముగామున్గి సంపాదించికొని జీవింపుచున్నారు త్రివేణివారు(డ)కెంత బాకీయున్నదో కాని- లేపక్షమునందు ప్రపంచాపత్రమైన పదార్థము తప్పకుండ దియ్యబడు కేవలశక్యము ఇదిమిక్కిలి నేర్పుగా గనంబడినది. మాఘమాసమునకును, పుష్యమునకును, పెద్ద జనమిచ్చటికి వచ్చుచుందురు. ఇదిగాక.—

(శ్లో) దశతీర్థ సహస్రాణి। తిస్రః కోట్య స్తథాపరాః॥ సమాగచ్ఛంతి మాఘ్యాంతు। ప్రయాగే భరతర్షభ॥ ౩౭॥ మాఘమాసే ప్రయాగస్తు నియతస్సంశితవ్రతః। స్నాత్వాతు భరతశ్రేష్ఠ నిర్మలస్స్వర్గమాప్నుయాత్॥ ౩౮॥ అని శ్రీభారతానుశాసనిక పర్వములో, ౨౫ వ, యధ్యాయములో జెప్పబడియున్న చొప్పున ప్రతి మాఘమాసమునందున, విశేషించి మకరము గలసిన మాఘమాసమునందును వేనవేల్లజ ప్రయాగకు వచ్చుచుందురు.

—(*)—

(ప్రయాగసంకల్పము.)

ఆర్యావర్తాంతర్గత బ్రహ్మావర్తైక దేశే- విష్ణుప్రజాపతిక్షేత్రే- షట్కూల మధ్యే- అంతర్వేద్యామ్। భాగీరథ్యాః పశ్చిమతీరే- కాళింద్యా ఉత్తరతీరే- వటస్య పూర్వదిగ్భాగే- విక్రమశకే బౌద్ధావతారే త్రయ,— సన్నిధౌ- శ్రీవేణీస్నానమహం కరిష్యే॥ అనియిచ్చట సంకల్పము చెప్పుదురు.

పెన్నగల్ల నెల్లూరికి సాయము రాకుండునట్లు బహుయత్నముగా గట్టాపేసి దిగ... యినట్టు- భాగీరథివల్ల ధారాగంగున కపాయము రాకుండ

బడి అలహాబాదు దాటుకొనుటకు నత్యున్నతముగా కట్టుపోసి దిట్టపఱచిరి.

ప్రయాగకు పశ్చిమవాయవ్యముగా సుమారు రెండు మైళ్ల దూరములో భరద్వాజాశ్రమమున్నది.

శ్రావణవధానంతరమందు సపరివారముగా వేంచేసిన శ్రీరామునకు భరద్వాజమహాముని విందుచేసిన స్థలమిదియయట— ఇచ్చట శ్రీరామ భరద్వాజాది ప్రతిమా లింగములుగల చిన చిన్న దేవళములు పెకన్నవి. కొన్నిస్థలములలో లోతుగా దిగిపోవలయును అట్టివోట్ల నొంటరిగా పోయియుండుగల పురుషులుపోయిన మొదల కొందఱు స్త్రీలు మోసపడు దురట.

ఇట్టి భరద్వాజాశ్రమమును సేవించివచ్చునప్పుడొక త్రోవలో దాగా గంజునకు వాయవ్యకోణమందొక చిత్రమైన దేవాలయమున్నది.—దాని ప్రాకారము చుట్టును నాదనాథామైన ౧౧ డేనిబారలకొకొకటిగా నిజముగా సిఫాయీలే నిలిచియుండిరన్న భ్రాంతిని గలిగించుచున్న వింతలైన విగ్రహములు కొలువు గొలుచుచున్నట్లున్నవి. ఆవరణమధ్య భాగమందున్న సుందరమైనమందిరములో లింగమునుచుట్టికొని పైకిపడగయెత్తియొక పామునిజముగా పాము వేయనున్నట్లున్నది. ఇదేవాసుకిలింగమనకొందఱనిరి.

ఇదిగాక భరద్వాజాశ్రమమునకీశాన్యోత్తరముగా ౧౩ మైళ్లదూరములో మక్కాయను నూరిమొక్క మైదానమందు గంగాదక్షిణతీరమున కనటీనూరముగా శ్రీత్రిభువనేశ్వరాలయమువలెనే బహూన్నతమైన గోపురాకారమైనయొక దేవాలయమున్నది. యాత్రలో జనసంమర్దము వలన పెక్కు ప్రకపాయము గల్గుచుండుటంబట్టి తొంటి చిన్నగుడిని కొట్టివై చి వాళ్లచాతికంబములమీద నిదియిట్లుకట్టబడినదట.

ఇందులో శ్రీకోటీశ్వరస్వామివారను పేరుగల లింగమున్నది. ప్రతి శ్రావణశు ౭ మినాటిరాత్రి చతుర్థయామము మొదలుకుని అష్టమి తెల్లవారువఱకును లోకోత్తరమైన మహోత్సవము జరుగుచుండునట. ఇచ

టిగంగలో మునింగి- యీస్వామివారిని సేవించినవారికి సకలతీర్థస్నాన ఫలము కోటిగుణితముగా గల్గునన్న మాహాత్మ్యము ననుసరించి పురిటిపిల్లలను సైతము తోడ్కొని వచ్చి సేవింతురట.— కాశీవాసస్త్రీలు సైతము హారాళముగా వత్తురట.— ఇదిగాక, శ్రీశివరాత్రి మొదలైన విశేషదినములయందు పెక్కు వేలజనము యాత్రకై వచ్చుచుందురట.— ఇట్లు జనముగుంపుగూడివచ్చుటకే మేళాయందురు. ఇట్టిమేళాలో సంమర్దము వలనను. అహామికవలనను పెక్కు ప్రాయములు కలుగుచుండునట.

ఉత్సవదినములలో చేగునంగళ్లను పదార్థరాసులకును మితిలేకుగను కయుండెడి రోడ్లు బహువిశాలముగాను పరిశుద్ధముగాను నిర్మింపబడినది.

సదరు శ్రీకోటీశ్వరస్వామి- శ్రీప్రయాగమాధవస్వామికి సరదారుడట. అనగా క్షేత్రపాలకుడని పిలిచిరి.

ప్రయాగకోటకు చేర్చిన తూర్పున- అతి పారలెక్కువుచేసి దక్షిణకృతనిమ్నముగా దిట్టమైనయొక దాటిగోడపెట్టి యీగోడకును కోటగోడకును నడుమ నుత్తరక్రమోన్నతముగా సోపానము లేర్పరింపబడియున్నవి- మీదమెట్టువఱకు రెండుసిల్వులకు జాస్తిగానడిచిపోగానచ్చట తూర్పునకుగానొక దర్వాజాగలదు- సిఫాయీలచ్చట జోడా జోడాగానుందురు యాత్రికులొకరిద్దరైనచో లోపలికి పోనీయరు. రెండురు మొదలుగా యాత్రికులెందఱు వచ్చినను జనమొకిరి అయినా చొ॥ సుంకము తీసికొని ఒకసిఫాయీ తయనాతగానుంచి- అక్షయవటదర్శనమునకు తోడ్కొనిపోయి- ఆవశ్యమైనవెంటనే- పడమటిదర్వాజాగుండా కోటవెలుపటికి సాగనంపును- తగినవారు కోరినపక్షమందు సిఫాయీలు వారికి మఱికొన్నివిశేషములను చూపించుటయును కలదు.

ఇచ్చట పడమటి దర్వాజామీద నాదినమూడండాల మాదిరిగాని విజయనగరపు కోటదర్వాజా కట్టబడినది ఇచ్చటియగడ్తలోవలయునప్పుడు

యమునలోనుండి నీరు ప్రవహించు మార్గమున్నది ఇది దిట్ట కోటయే కాని బహు సుందరముగాను- ఖాయిదా చేత పటిష్ఠముగాను కనబడిన ది. యమునలో ప్రవేశించి మొగల్లు కలవు జనులను తగమగ వానవలె నియమాగ్రహము తెలస్థి పుమంచును. అని వింటిమి ఈయమునానదిని యాత్రికులు యత్నే యేమరాటించిరి. ఇప్పటినుండి శ్రీకాశికి బోవునప్పుడీ లాహావన్ర ము తెంస్థమగును.

ఈ ధారాగంజు (ప్రయాగ) సాధారణముగానున్నది. గంగాతీర మునను సమోన్నతముగానుండును. పాలతో జేసిన ఫేడా మొదలైనమి ఠాయిలిచ్చట రుచిగలిగియున్నట్లింకొకచోట లేకనవచ్చును మధురాగో కులబృందావనములలోనచ్చటి మిఠాయీలకన్న రుచిగల మిఠాయీలు దొరకను.

(శ్లో) త్రివేణీంమాధవం సోమం భారద్వాజంచ వాసుకిమ్। వందే౽క్షయ
వటం శేషం ప్రయాగం తీర్థనాయకమ్। అని చెప్పినచొప్పున ప్రయాగ లో నిత్యయాత్ర సేయుచుందురు.

గంగమట్టియు- యమునమట్టియు- వేరువేరుగా. ఘుటికలుగాను-కట్టికలుగాను, వాలికలుగాను జేసి యాత్రికులు అమ్ముచుందురు. అవి తెచ్చి తిలకముగా ధరింపకలరు. ఇదిగాక- గాజుబుడ్లలో శుద్ధగంగ నింపి ఆబుడ్లకు గంగమట్టిచుట్టినగా కట్టి. ఆ బరువులో కట్ట పేటికలుత జేసి పెట్టెగా యుంచిన పైని కావళ్లలో నిడికొని దేశములకు గొనిపోయి కాలక్షేప సంతర్పణ పూర్వకముగా గంగాపూజగావించి స్వవర్ణము వారికి బంధువర్గులను ప్రయాగనుండి తెచ్చిన యిసుకపైని కూర్చుండబెట్టి వారికి స్నానము చేయించి భోజనకాలమునందు శ్రీరామేశ్వర యాత్రకుగానుంచి నదిగాక మిగిలిన గంగతో హస్తోదకము లిచ్చుట సంప్రదాయము- కొందరు రాగి యిత్తడివగైరా పాత్రలకు సీల్పులు వేయించి వానితో గంగస్వయముగానైనను బండ్లగుండానైనను తెచ్చుటయును కలదు.

ప్రయాగమహిమ విశేషించి వ్రాయుటకు గ్రంథవిస్తరభీతి- నిరోధికయగుటంబట్టి యింతతో ముగింపంబడినది- వలయువారు ప్రయాగమహాత్మ్యబ్రహ్మవైవర్తపురాణాదులంజూచి యానందించునది-

కాశీ ప్రయాగలనడుమనున్న రస్తాకు కించిద్దక్షిణముగా ప్రవహింపుచున్న భాగీరథికి దక్షిణతీరమందున్న మీర్జాపూరు దాటినపైని వింధ్యశిఖరమందు శ్రీకృష్ణావతారమునాటి యోగమాయవింధ్యవాసినియను పేరవెలసి భక్తులకు ప్రత్యక్షఫలదాయినియై యుండెనట- తత్సేవమాకులభించినది కాదు.

ఇట్టి ప్రయాగనుండి మార్చి తే౨దీని జన౧కి రు ౧- ౬ చొ॥చార్జియిచ్చి రయలుగుండా బయలుదేరి- శ్రీకాశిలో రాజఘాటులో రయలువిడిచి- రు౦-౮-కు బాడిగబండికుదర్చుకుని దశాశ్వమేధఘట్టములో శ్రీవేంకటగిరి మహారాజా బహాదరువారి మహలులో దయచేసియున్న శ్రీ బొబ్బిలి మహారాజా బహదరువారి సంనిధికిచేరి- దర్శించి- తదనుజ్ఞనొంది- చిత్రాంగేశ్వరమఠములో సభార్యులుగానున్న శ్రీమాయన్నగారైనమండపాక రామస్వామి శాస్త్రిలవారి బసలోనే బసచేసి నిత్యయాత్రాదిక్షేత్రకృత్యములు నిర్వర్తించికొని భోజనానంతరమందు శ్రీవారి సమ్ముఖమునకువచ్చి మధురలో వారి సెలవు ప్రకారము మేమొనరించిన కార్యములన్నియు విన్నవింపగా సంతసించివారు లక్నూరునుగురించి సెలవిచ్చినసంగతులు వ్రాయుచున్నారము- యెట్లన్నను.

(లక్నూరు సమాచారము.)

లక్నూరు. ఉదయమాలుగింటలకు చేరితిమి- ఊరికిరైలుస్టేషనుకు మూరమంత్యమైయుండవచ్చును. ఇది పెద్దయూరైనను. అందమైనది కాదు- ఒక్క-వీధియే విశాలముగానున్నది ఇచ్చటకొన్ని మటాలములుగలవు- ఆభాగము రమ్యము[illegible]న్నది. ఈచోట చూడతగినది యేదనగా—కేసరబాగ్

యాత్రాచరిత్ర.

ఇదియీమధ్యకాలములో కలకత్తాలోనుండి గతించిన లక్నో నబాబుగారిదైయున్నది. ఈయనకోటలో నూనికిమాని యిచ్చట నేయుంచుండెను దీనిచుట్టును, 3 అంతస్తులు గలమేడ అండాలు గలిగియున్నది నడుమనొక బంగళా గలదు- దీనిచుట్టును, ఓఖ్యానాలు పుష్పాల చెట్లుగలిగి శృంగారముగానున్నది. ఈకోటకు సమీపమందే శిథిలమైనకోటగలదు. ఆనబాబును పట్టుకొనుటకై ఆంగ్లేయ సేనలువచ్చి కోటలో నబాబుండునని తలచిముట్టడించిపోరిరి. ఆలడాయిలో తగిలినపిరంగిగుండ్లదెబ్బ లిప్పటికిని కోట దర్వాజాలయొద్దను గోడలపైని. కానవచ్చుచున్నవి. కొన్నిఘంటలు లడాయిచేసి యిచ్చట నబాబును గానక- కేసరభాగ్ లోనున్నట్లు తెలిసివచ్చిను లభముగా నతనిపట్టుకొనిరని తెలియవచ్చినది. ఈయనకు 3౦౦ మండిభార్యలుండిరట- ఆతోటలో వారలకు సరిపడునట్లుగానే తోటచుట్టును కట్టడములు కట్టింపబడినవి. ఇంతేకాక, బడేయిమాంబారో అనిగాని, మచ్చిబహార్ అనిగాని, యొకటియు, చోటాయిమాంబారాయని యొకటియు, గోళీలుగలవు బడేయిమాంబారాయావత్తు కట్టుపని లేకనే దక్షిణములోనుండు మధురలోని తిరుమలనాయని వారిమహాలువలె నానవస్నగల్గి అతివిశాలమైన కట్టడము, ఎదుట నౌబత్ఖానా గలదు. ఒ త్రికోణ నవ సీసు గలదు. చోటాయిమాంబారా దీనికంటే పెద్దదిగాకపోయినను- అందము గానున్నది. ఇందులో ముకార్-లోని మసీదులోనుండు ప్రకారిగానున్నదని యొకగ్రడివారిచే వర్ణింపబడుచున్న యొకపిధమైన రత్నఖచిత పీఠము గలదు. అందుపైని ఖురాన్ మొదలగు మహమ్మదీయ మతగ్రంథములుంచబడియున్నవి. ఆయావరణలోని యొక కట్టడములో లక్నోరు నబాబుల యొక్క తస్వీరులుంచబడియున్నవి, ఇది సేనాసివాసస్థలములలో నొకటై యున్నందున గుఱ్ఱపుపందెము లిచ్చట జరుగుటయుగలదు. అక్కడ పావు చొప్పున నాగలిచ్చిరి.

—(*)—

ఉత్తర భాగము.

(శ్రీకాశీ ప్రశంస.)

శ్రీమద్వేదశాస్త్ర పురాణేతిహాసములయందు సాక్షాన్మోక్షప్రద మని ఘంటాఘోషముగా బేర్కొనంబడి శివరాజధానియై ప్రకాశింపుచున్న శ్రీకాశీక్షేత్రము ధనురాకారమై యుత్తరవాహినిగా బ్రవహించుచున్న భాగీరథికి పశ్చిమతీరమందు పంచక్రోశాత్మకమై - అసిఘట్టము మొదలు వరుణాఘట్టము వఱకు ౬౪ ఘట్టములు గలదై - శ్రీవిశ్వేశ్వర కేదారేశ్వర త్రిలోచనేశ్వరాద్యనేక విగ్రహాస్పదంబై - సకలవిద్యానిలయంబై చతుర్విధపురుషార్థ సులభప్రాపకంబై సుందరతరంబై యున్నది.

అట్టి యానందవనంబస్మదీయానేక పురాతనజన్మకోటి సంపాదిత పుణ్యపుంజ పరిపాకరూపంబైన శ్రీబొబ్బిలి మహారాజావారి పరిపూర్ణ కటాక్షమువలన నిప్పుడు మూడవసారి చూడబడినది. దీని మహత్త్వము వ్రాయ నితరంబుగాదు. ఐనను సంక్షేపముగా గొంత వఱకు సాహసించి వ్రాయంబూనుకొంటి గావున నీ యాత్రలో నందరు నానందింపుడు.

(ఇందున్న ఘట్టములు. ౬౪ దక్షిణాద్యుత్తరాంతముగా.)

౧ అసిసంగమ ఘట్టము.	౧౦ చింతామణిగణపతీశ్వరఘట్టము
౨ స్వప్నేశ్వర ఘట్టము.	౧౧ కేదారేశ్వర ఘట్టము... ...
౩ కుక్కుటేశ్వర ఘట్టము.	౧౨ ధర్మేశ్వర ఘట్టము. ... ...
౪ లోలార్కేశ్వర ఘట్టము. ...	౧౩ రుక్మాంగదేశ్వర ఘట్టము. ...
౫ మదనేశ్వర ఘట్టము.	౧౪ చిత్రాంగదేశ్వర ఘట్టము. ...
౬ హనుమదీశ్వర ఘట్టము... ...	౧౫ క్షేమేశ్వర ఘట్టము. ... ...
౭ సిద్ధేశ్వర ఘట్టము...	౧౬ మానసేశ్వర ఘట్టము. ...
౮ లంబోదరే[illegible] ఘట్టము. ...	౧౭ పాండవేశ్వర ఘట్టము. ...
౯ [illegible]ము.	౧౮ వైద్యనాథేశ్వర ఘట్టము. ...

౧౯ చతుష్షష్టి ఘట్టము. ... ...
౨౦ లక్ష్మణ ఘట్టము. ... ...
౨౧ దశాశ్వమేధ ఘట్టము. ...
౨౨ శూలటంకేశ్వర ఘట్టము. ...
౨౩ జరాసంధేశ్వర ఘట్టము. ...
౨౪ చంద్రాదిత్యేశ్వర ఘట్టము.
౨౫ త్రిపురాంతకేశ్వర ఘట్టము.
౨౬ అన్నపూర్ణా ఘట్టము. ...
౨౭ ఢుంఢిరాజ ఘట్టము. ... ..
౨౮ విఘ్నేశ్వర డిటో. ... ...
౨౯ విశాలాక్షీ డిటో. ... ...
౩౦ జ్ఞానేశ్వర డిటో. ... ...
౩౧ లలితా డిటో... ... ...
౩౨ శీతలా డిటో. .. ..
౩౩ తారకేశ్వర డిటో — —
౩౪ ఆదివిశ్వేశ్వర డిటో. — —
౩౫ స్వర్గద్వారేశ్వర డిటో. —
౩౬ మోక్షద్వారేశ్వర డిటో. —
౩౭ హరిశ్చంద్రేశ్వర డిటో. —
౩౮ మహాశ్మశానేశ్వర డిటో. —
౩౯ మణికర్ణికేశ్వర డిటో. —
౪౦ సిద్ధేశ్వర డిటో. —
౪౧ చంద్రేశ్వర డిటో. — —
౪౨ యమేశ్వర డిటో. — —
౪౩ రామేశ్వర డిటో. — —
౪౪ ఆత్మేశ్వర డిటో. — —
౪౫ గభస్తీశ్వర డిటో. — —
౪౬ మంగళాగౌరీశ్వర. — —
౪౭ దుర్గా డిటో. — — —
౪౮ కాలభైరవ డిటో. — —
౪౯ దండపాణి డిటో — — —
౫౦ బిందుమాధవ డిటో. — —
౫౧ బ్రహ్మేశ్వర డిటో. — —
౫౨ ప్రహ్లాదేశ్వర డిటో — —
౫౩ కామేశ్వర డిటో — — —
౫౪ రత్నేశ్వర డిటో. — — —
౫౫ కృత్తివాసఈశ్వర డిటో. —
౫౬ వృద్ధకాళేశ్వర డిటో. — —
౫౭ త్రిలోచనేశ్వర డిటో. — —
౫౮ భోగేశ్వర డిటో. — —
౫౯ గంగేశ్వర డిటో. — —
౬౦ వృషభేశ్వర డిటో. — —
౬౧ వ్యాఘ్రేశ్వర డిటో. — —
౬౨ ఆదికేశ్వర డిటో. — —
౬౩ వరణాసంగమ డిటో. — —
౬౪ కపిల ఘట్టము. — — —

౬౪ అని అరువదినాల్గుఘట్టములు.

ఇటీవల గంగా ప్రవాహవేగము వలనను- మఱికొన్ని కారణములవలనను- కొన్ని ఘట్టములు పోగా మఱల గట్టించినవారి పేరుగా, తోఁటపేర్లు పూర్వపేర్లుగాను, ఇనాదిగా నుండు ఘట్టములివేయని వింటిమి.

ఉత్తరభాగము.

ఇకాశీక్షేత్రము వ్యాసకాశిలోనుండు శ్రీకాశీమహారాజావారి దేశములోనిదై యున్నది,

వారి సంస్థానపు కొలతవగైరాలు.

౯౯౮ చదరపు మైళ్లు.

౧-౯౨-౬౯౮ జన సంఖ్య.

౧౭-౨౯-౫౦౦ రాబడి, కలదన్నప్రసిద్ధికలదు.

(శ్రీ కాశీసంకల్పము.)

ఆర్యావర్తైకదేశే, అవిముక్తవారణాశీక్షేత్రే, ఆసీవరణయోర్మధ్యే, ఆనందవనే మహాశ్మశానే, గౌరీముఖే, త్రికంటకవిరాజితే, భాగీరథ్యాః పశ్చిమతీరే, ఉత్తరవాహిన్యాం, బ్రహ్మనాళయోర్మధ్యే, మణికర్ణికాక్షేత్రే, పిత్రమశకే, బౌద్ధాతారే త్రయస్త్రింశత్కోటిదేవతా బ్రాహ్మణ హరిహరగురుచరణసంనిధౌ, శ్రీగంగాస్నాన మహంకరిష్యే. అని యిట్లు సంకల్పము చెప్పుదురు.

ఇందలి విశేషణంబుల కర్థవిశేషంబులెట్లన్నను.

౧—ఆర్యావర్త్యైకదేశే, అనగా, ఆర్యావర్తః పుణ్యభూమిర్మధ్యం వింధ్యహిమాగయోః- అని నామలింగాను శాసనమునందును- ఆసముద్రాత్తువై - పూర్వాదాసముద్రాత్తు పశ్చిమాత్ - హిమవద్వింధ్యయోర్మధ్యమార్యావర్తం ప్రచక్షతే- అని మనుస్మృతియందునున్నది. గావున ఆర్యాఃసత్యాదిసజ్జనాః ఆ సమంతాత్ - వర్తంతే తిష్ఠంతి- అనెడువ్యుత్పత్తిచేత.—

(శ్లో) కర్తవ్యమాచరన్ కామ। మకర్తవ్యమనాచరన్ । తిష్ఠతిప్రవృత్తాచారే। సవాఆర్యఇతి స్మృత ఇత్యుక్తలక్షణసంపన్నులైన సజ్జనులిందుగలరు గావున నిట్టిపుణ్యదేశంబులలోనిది ముఖ్యదేశంబగుటంబట్టి- ఆర్యావర్తైకదేశమయ్యెనని యర్థము.

౨—అవి[illegible]రణాశీక్షేత్రే- అనగా (శ్లో) నవిముక్తంశివాభ్యాంయదవిముక్తంతతోవిదుః। అనియున్నది. గావున ప్రళయాంతమందైనను పార్వ

శీపరమేశ్వరులచేత విడువబడనిదిగావుననే- ఇంద్రియకృతపాపములనువారించునట్టిదియు- ముక్తిప్రతిబంధకాఘములను నశింపజేయు నట్టిదియునగుటంబట్టి- అవిముక్తవారణాశీక్షేత్రమయ్యెనని యర్థము.

౩—అసీవరణయోర్మధ్యే—అనగా, దక్షిణాగ్రమందున్న యసీనదికిని, ఉత్తరాగ్రమందున్న వరణానదికిని నడుమనున్నదని యర్థము.

౪—ఆనందకాననే- అనగా, మోక్షస్థానంబుగావుననే యానందమయంబైనదని యర్థము.

౫—మహాశ్మశానే- అనగా, సమూలకర్మసహితజీవులకును పునరనుత్పాదనంబునకై- అనగా, పునరావృత్తిరహితశాశ్వతకైవల్యమునకై నాశాధారమైనది గావున మహాశ్మశానమయ్యెనని యర్థము.

౬—గౌరీముఖే- అనగా, సతీదేవియొక్క ముఖమైనదని యర్థము అనగా పూర్వకాలమందు దక్షకృత శివావమానమును సహింపక యంతర్ధానమునొందిన సతీదేవియొక్క మృతకళేబరమును వహించి- జగదుద్ధరణార్థమై శివుండు భ్రాంతుండువలె నెల్లెడల దిరుగుచుండగా. సతీకళేబరము వలన- కళ్లితుళ్లినయవయవంబులు పడినచోటులెల్లనొక్కొక్క మహాక్షేత్రమగుచువచ్చె- వానిలోనిది ముఖంబుపడిన తావుగావున గౌరీముఖంబని చెప్పబడినదని యర్థము.

క్షేత్రములు.	పీఠములు.	అధిదేవతలు.
౧—శ్రీకాశి.	ముఖపీఠము.	విశాలాక్షి.
౨—మణిపూర్.	కేశపీఠము.	కేశిక.
౩—పంజాబు.	జిహ్వాపీఠము.	జ్వాలాముఖి (జ్వాలాజీ)
౪—పంజాబు.	౧ నయనపీఠము.	నయనాదేవి.
౫—మధుర.	౨ నయనపీఠము.	మీనాక్షి

క్షేత్రములు.	పీఠములు.	అధిదేవతలు.
౬ —శ్రీజగన్నాథము.	స్తనపీఠము.	విమలాదేవి.
౭ —నగరకుస్రాకు నైఋతిని.	ఉదరపీఠము.	హింగుళాదేవి.
౮ —ద్వారక	యోగపీఠము.	యోగదేవి.
౯ —ఆదినాథక్షేత్రము- కలకత్తాకు, ౩౫౦కోసులలోసముద్రప్రాంతమందున్నది.	సుగంధపీఠము.	సుందరీదేవి.
౧౦—ఆసాముకు ౪ మైళ్లలో గువాటీపహారులో	నాభిపీఠముయిచ్ఛాఉపీఠపూజ	తారాదేవి.
౧౧—శిలహట్టు, ఇదియే నుగులను పట్టుచోటు.	పృష్ఠపీఠము.	యోగనిద్రాదేవి.
౧౨—ఆసామ్, కామరూపదేశము.	యోనిపీఠము	కామాఖ్యాదేవి. ఆషాఢబ౧౩ మొదలు నాల్గుదినములు ఋతుకాలమని స్త్రీలేపూజింతురట అప్పట్లో పురుషులుసన్నిధికిపోతే కొన్నిప్రతిబంధకములు వెంటనే కనబడునట, నవయోనిముద్రలకిదేవినియోగస్థలమట.
౧౩—నేపాళము.	గుహ్యపీఠము.	గుహ్యకాళీదేవి.
౧౪—ఆసామ్ములుఖలోగోలపాడబస్తిలో	అంగుష్ఠపీఠము	టికేశ్వరీదేవి.
౧౫—కలకత్తాలో.	గుల్ఫపీఠము.	కాళీదేవి.
౧౬—రామటేకు-	పీఠము తెలియలేదు-	రమణాదేవి.
౧౭—ద్వారక-	పీఠము తెలియలేదు.	రుక్మిణీదేవి.

ఇట్లా, ఇంకయిత్యాసులైన ప్రత్యవయవ పీఠస్థానము లున్నవి.

యాత్రాచరిత్ర.

౭- త్రికంటక విరాజితే- అనగా, త్రికంటకమనగా త్రిశూలముగా వున॥ దానియందు ప్రకాశింపుచున్నదని యర్థము, అనగా, ప్రళయంబులయందు సముద్రమందు మునుగకుండునట్లు శివునిచే త్రిశూలాగ్రమందు ధరింపబడి విలసిల్లుచుండునని తాత్పర్యము.

౮- భాగీరథ్యాఃపశ్చిమతీరే- } అర్థము సులభము.
౯- ఉత్తరవాహిన్యామ్. }

౧౦- బ్రహ్మనాళయోర్మధ్యే- అనగా, ప్రకృతమందు అంతర్గుప్తములై మణికర్ణికా సమీపమందున్న బ్రహ్మనాళముల నెడు తీర్థవిశేషములకు నడుమనున్నదని యర్థము.

౧౧- మణికర్ణికాక్షేత్రే-అనగాతన్నుగురించివిష్ణువొనరించుతపశ్చర్యకాశ్చర్యపడి శివుండు తలయూచి మెచ్చునప్పుడు మణిమయమైన శివామకర్ణభూషణము పడినందున- దానిగురించి విష్ణువు తనచక్రముతో త్రవ్వినఘాతమే మణికర్ణికయనియు- చక్రఘాతమనియు నొకముఖ్యతీర్థమయ్యె, తాదృశమహాతీర్థమీక్షేత్రమందున్నది. గావున మణికర్ణికాక్షేత్రమని చెప్పబడినదని తాత్పర్యము-

శివునిగురించి విష్ణువుతపతంబు సేయునప్పుడు తనచక్రముచే దొవ్విన ఘాతములో తదీయస్వేదముపడి నిండినందున చక్రఘాతమయ్యెననియు, తాదృశ చక్రఘాతతీర్థములో పూర్వోక్తరీతిగా మెచ్చు శివుని మణిమయ కర్ణకుండల మిందుబడినందున నిది మణికర్ణిక యయ్యెననియుం జెప్పుదురు.

అని యీసంకల్పమునకు తాత్పర్యమని పెద్దలవలనవింటిమి.

బ్రహ్మవేత్తలైనయోగులు అవిముక్తంభ్రువోర్మధ్యే అన్నట్టు- కాశీభ్రూమధ్యమనియు,జ్యోతిర్లింగంభ్రువోర్మధ్యేనిత్యంధ్యాయంతియోగినః।అన్నట్టు విశ్వేశ్వరుడు జ్యోతిర్లింగమనియు- గంగాసుషుమ్నావిఖ్యాతా । అన్నట్టు గంగానది సుషుమ్నయనియు, కావుననేయిది ముక్తిస్థానమనియుంజెప్పుదురు-

బ్రహ్మాణ్యాదైన సాంఖ్యాలు కాశిని విరాట్పురుషనకు భూర్గన్ధస్థానము గా జెప్పుదురు ఉపనిషద్వాక్యములయందు పూర్వోక్త రీతిగా నేయున్నది.

అవిఖండిత గద్యములు ఇదిఖండితపాపుర సాధారణగాఫున సులభముగా కైవల్యమిచ్చుననుటకు సందియము లేదు,—(ఇదిగాక) — —

(శ్లో) లంకాయాం శాంకరీ దేవీ। కామాక్షీ కాంచి కాపురే। ప్రద్యుమ్నే శృంఖలా దేవీ। చాముండా క్రౌంచపట్టణే। అలంపుర్యాం జోగులాంబా। శ్రీశైలే భ్రమరాంబికా॥ కొల్హాపుర్యాం మహాలక్ష్మీ। మాహుర్యామేకవీరికా॥ ఉజ్జయిన్యాం మహాకాళీ। పీఠికాయాం పురుహూతికా॥ ఓఢ్యాణ్యాం గిరిజాదేవీ। మాణిక్యా దక్షవాటికా। హరిక్షేత్రే కామరూపీ ప్రయాగే మాధవేశ్వరీ॥ జ్వాలాయాం వైష్ణవీదేవీ। గయామాంగల్యగౌరికా॥ వారాణస్యాం విశాలాక్షీ। కాశ్మీరేతు సరస్వతీ॥ అష్టాదశసుపీఠాని। యోగినీనాం దేవనిర్మితా॥ తా సాంస్మరణమాత్రేణ। సర్వదారిద్ర్యనాశనం॥

ఇట్లు చెప్పబడిన యష్టాదశపీఠములలో శ్రీ కాశీక్షేత్రము- అన్నపూర్ణాయని నామాంతరముగల శ్రీవిశాలాక్షీమహాదేవి కొక పీఠమై యున్నది.

ఈ మహాక్షేత్ర రాజంబునకు రాజువిశ్వేశ్వరుడు- మంత్రి బిందుమాధవస్వామి- క్షేత్రపాలకుడు భైరవుడు ఏబదియారుగురు గణనాయకులు, సప్తావరణ దేవతలు. ౬౪ అరువది నాల్గురు యోగినులు పురపాలికలు. మఱియు నిట్లు సకలదేవతలు లెక్కకు మీరి యుంచున్నవారు.—ఇంకను లేని దేవతలును ఇంకను లేని తీర్థంబులును. ఇందుండిభోపని ఫలంబులును, మఱింకను లేవనే నమ్మవచ్చును.

—(శ్లో యాత్రాక్రమము.)—

(శ్లో) విశ్వేశం మాధవం ఢుంఢిం। దండపాణించ భైరవం। వందేకాశీంగుహాంగంగాం। భవానీం మణికర్ణికాం। ఇతి యాత్రాక్రమునందు జెప్పి

న క్రమంబు దప్పకుండ యాత్రికులిచ్చట నిత్యయాత్ర సేయుచుండ గు. ఉదయాది మధ్యాహ్నము వఱకు నీయాత్ర సేవించిరావచ్చును.

ఈ నిత్యయాత్ర రెండు తెరంగులుగా జేయుట యాచారమై యున్నది. అందు సర్వసాధారణముగా జనులు పూర్వశ్లోక క్రమంబుననే - విశ్వేశ్వరాది మణికర్ణికాంత దేవతలను సేవించి వత్తురు.

—(తత్క్రమము.)—

౧—ప్రొద్దుటనే గంగాస్నానాది నిత్యకృత్యములు నిర్వర్తించి ముందుగా- శ్రీవిశ్వేశ్వరుని సేవింపవలయును—ఈస్థలము ప్రసిద్ధమేకదా—

౨—అచటనుండి నిచ్చటికుత్తరముగా నించుమించు రెండుమైళ్లలో పంచగంగా ఘట్టములోనున్న శ్రీబిందుమాధవస్వామిని సేవింపవలయును.

౩—పిమ్మట- విశ్వేశ్వరమందిర సమీపమందున్న ఢుంఢిరాజగణపతి యొద్దకువచ్చి యతని సేవింపవలయును-

౪—ఢుంఢిరాజగణపతి యొద్దనుండి యిచ్చటికుత్తరముగా ౩ మైళ్లకులోపుగానేయున్న దండపాణిని సేవింపవలయును.

౫—దండపాణికి కొన్నిమైలు దూరముగా వాయవ్యభాగమందున్న కాలభైరవుని సేవింపవలయును.

౬—కాలభైరవుని గుడికి పడమరగా, ౨ మైళ్లలోనున్న కాశీమూర్తిని దర్శించి సేవింపవలయును.

౭—అక్కడికి వాయవ్యముగా మైలున్నర దూరములోనున్న గుహను చూడవలెను. ఇది పాండవులు పోయినదట.

౮—ఇచ్చటినుండి కొన్నిమైలు దూరములోనున్న గంగా పుష్కరిణిని, సేవించి తజ్జలముచే మార్జనంబుగావింపవలయును. సర్వాధికారుల శాసనమువలన స్నానము సేయరాదు.

౯—అచ్చటినుండి బయలుదేరి శ్రీవిశ్వేశ్వరమందిరమునకు సమీపమందు

న్నయన్నపూర్ణా సంనిధికివచ్చి యాజగదంబను సేవింపవలయును.

౧౦—అక్కడికి మైలు నకధిముగానున్న మణికర్ణికకు బోయిమణిక ర్ణికామూర్తిని సేవించిమణికర్ణికలో స్నానముచేసి మఱలవిశ్వేశ్వరు ని దర్శించి అభిషేకించి సేవించి బసకుచేరవలయును. ఈయాత్రాయాత్ ములవల్ల మధ్యాహ్నమగును. ఇదియొక ప్రకారము.

—(నిత్యయాత్రకు ప్రకారాంతరము.)

(శ్లో) ఆదిత్యం ద్రౌపదీంవిష్ణుం। దండపాణింమహేశ్వరం। ధుంఢి రాజంజ్ఞానవాపీం। నందికేశంచతారకం। మహాకాళేశ్వరందండ। పాణిం విశ్వేశ్వరంతతః॥ అన్నపూర్ణాంచసేవేత। నిత్యయాత్రాదికీర్షవః॥

అన్నట్లు కొందఱు విశేషజ్ఞులు నిత్యయాత్ర సేయుదురు.

—(తత్క్రమమెట్లన్నను.)—

౧ ఆదిత్యాయనమః .. విశ్వేశ్వరసన్నిధినున్నయక్షయవటస్థలములో.
౨- ద్రౌపద్యైనమః ... అచ్చటనే.
౩- విష్ణవేనమః... ... విశ్వేశ్వరసమీపమందే.
౪- దండపాణయేనమః. - జ్ఞానవాపీసమీపమందు.
౫- మహేశ్వరాయనమః. అచ్చటనే నైఋతి కోణమందు.
౬- ధుంఢిరాజాయనమః.. అన్నపూర్ణాలయసమీపందు.
౭- జ్ఞానవాప్యైనమః.... విశ్వేశ్వరోత్తరమునందు.
౮- నందికేశ్వరాయనమః.... జ్ఞానవాపీ పూర్వభాగమందు.
౯- తారకేశ్వరాయనమః. ... అచ్చటనే.
౧౦- మహాకాళేశ్వరాయనమః. అచ్చటనేయాగ్నేయకోణమందు.
౧౧- పునర్దండపాణయేనమః- జ్ఞానవాపీపశ్చిమమందు.
౧౨- విశ్వేశ్వరాయనమః.... ప్రసిద్ధము.
౧౩- అన్నపూర్ణాయైనమః ... ప్రసిద్ధము.

అని యిట్లు చతుర్థీ నమోంతములైన నామమంత్రములచే నమస్కరింపుచు సేవింపవలయును.

ఇది రెండవ ప్రకారము.

(ఇట్టి యాత్రలిందు పెక్కు గలవు.)

౧- అంతర్గృహయాత్ర.	౧౦ ఏకాదశలింగయాత్ర.
౨- పంచక్రోశయాత్ర.	౧౧ అష్టభైరవయాత్ర.
౩- పురప్రదక్షిణయాత్ర.	౧౨ సప్తపురీయాత్ర.
౪- నవదుర్గాయాత్ర-	౧౩ ప్రణవేశాదిచతుర్దశలింగయాత్ర
౫- షట్పంచాశద్గణనాథయాత్ర.	౧౪ అష్టమహాలింగయాత్ర.
౬- ద్వాదశాదిత్యయాత్ర.	౧౫ చతుష్షష్టియోగినీయాత్ర-
౭- సప్తర్షియాత్ర.	౧౬ పంచతీర్థయాత్ర.
౮- శైలేశాది చతుర్దశలింగయాత్ర.	౧౭ నవగౌరీయాత్ర.
౯- అమృతేశాదిచతుర్దశలింగయాత్ర	౧౮ సర్వకాల సాధారణయాత్ర.

మొదలుగాగలవి అందు-

—(అంతర్గృహయాత్రాక్రమము.)—

(శ్లో) అంతర్గృహస్యయాత్రేయం. కర్తవ్యాప్రతివాసరమ్। ప్రాతస్స్నానం విధాయాదౌనత్వాపంచవినాయకాన్॥ నమస్కృత్వాథవిశ్వేశం, స్థిత్వానిర్వాణమండపే। గృహీత్వానియమంచేతి। గత్వాథమణికర్ణికాం॥ స్నాత్వామౌనేనచాగత్య। మణికర్ణేశమర్చయేత్॥ అని కాశీఖండములోనున్నది గావున నామమంత్రోచ్చారణ పూర్వకముగా దేవతలను సేవించు క్రమంబును- స్థాననిర్దేశంబును వ్రాయుచున్నారము.

దేవతానామములు,	తదీయస్థలములు.
౧ మణికర్ణికాయైనమః,	ప్రసిద్ధమే.
౨ సిద్ధివినాయకాయనమః.	మణికర్ణికాఘాట్.
౩ మణికర్ణికేశ్వరాయనమః.	మహల్లా- గోమఠ్.
౪ కంబళాశ్వతరాభ్యాంనమః.	మ॥ అచ్చుటసే-

దేవతా నామములు,	తదీయస్థలములు.
౫ వాసుకీశ్వరాయనమః. — —	మ॥ సంకటాఘాట్. — —
౬ పర్వతేశ్వరాయనమః. — —	మ॥ అచ్చటనే. — — —
౭ గంగాకేశవాయనమః. — —	మ॥ లలితాఘాట్. — —
౮ లలితాదేవ్యైనమః. — — —	అచ్చటనే. — — —
౯ జరాసంధేశ్వరాయనమః. —	మ॥ మీరఘాట్.... ... ...
౧౦ సోమేశ్వరాయనమః. — —	మ॥ మానమందిర్.... .....
౧౧ దాలభ్యేశ్వరాయనమః. - —	అచ్చటనే. ... ...
౧౨ శూలటంకేశ్వరాయనమః —	దశాశ్వమేధఘట్టము. ... ...
౧౩ వారాహేశ్వరాయనమః. —	అచ్చటనే. ... ...
౧౪ బ్రహ్మేశ్వరాయనమః. — —	చౌహట్టా. బాలముకుంద్- ...
౧౫ అగస్త్యేశ్వరాయనమః. — —	మ॥ అగస్త్యకుండము. ... ...
౧౬ కశ్యపేశ్వరాయనమః.— —	మ॥ జంగంబాడీ.... ... ...
౧౭ హరికేశవాయనమః. — —	అచ్చటనే. ... ...
౧౮ వైద్యనాథాయనమః. — —	మ॥ కుదైకీచౌకీ. ... ...
౧౯ ధ్రువేశ్వరాయనమః. — —	ప్రసిద్ధము. ... ...
౨౦ గోకర్ణేశ్వరాయనమః- —	మ॥ కోదైకీచౌకీ. ... ...
౨౧ హాటకేశ్వరాయనమః — —	హాఫుహౌ. ... ...
౨౨ కీకసేశ్వరాయనమః— —	అచ్చటనే. ... ...
౨౩ భారభూతేశ్వరాయనమః —	మ॥ రాజద్వార్.... ... ...
౨౪ చిత్రగుప్తేశ్వరాయనమః. —	మచ్ఛరహట్టా. ... ...
౨౫ చిత్రఘంటాయై [illegible] — —	మ॥ చందూనాయకగల్లీ- —
౨౬ పశుపతీశ్వరాయనమః......	మ॥ పశుపతేశ్వర్- — —
౨౭ [illegible]హేశ్వరాయనమః ...	మ॥ శీతలాగల్లీ. — —
౨౮ కలశేశ్వరాయనమః	మ॥ అచ్చటనే — — —
౨౯ [illegible]శ్వరాయనమః	మ॥ సిద్ధేశ్వరి — —
౩౦ [illegible]యనమః	మ॥ అచ్చటనే॥ — — —

దేవతానామములు	తదియస్థలములు
౩౧ [illegible]గాయనమః — — ..	వ॥ సంకటా[illegible] — —
౩౨ [illegible]శ్వరాయనమః — —	వ॥ సీతా[illegible] —
౩౩ [illegible]శ్వరాయనమః	వ॥ అ[illegible] — —
౩౪ నా[illegible]శ్వరాయనమః	వ॥ ఘా[illegible] — —
౩౫ హరిశ్చంద్రేశ్వరాయ	వ॥ సంకటా[illegible]. — —
౩౬ చింతామణి వినాయకాయ	వ॥ అచ్చా[illegible]నే — — —
౩౭ సేనావినాయకాయనమః	వ॥ అచ్చ[illegible]నే. — — —
౩౮ సి[illegible]వినాయకాయ.	వ॥ ఆచ[illegible]నే. — — —
౩౯ [illegible]యనమః.	వ॥ ఆ[illegible]. — — —
౪౦ [illegible]దేవాభ్యాం.	వ — — —
౪౧ త్రిసం[illegible]శ్వరాయ.	వ॥ [illegible]. — — —
౪౨ విశాలాక్షీగౌర్యైనమః	వ॥ మీరఘా[illegible]. — — —
౪౩ ధ[illegible]శ్వరాయనమః.	వ॥ అ[illegible]. — — —
౪౪ విశ్వబాహుకాయైనమః.	వ॥ అచ[illegible]. — — —
౪౫ [illegible]నాయకాయ.	వ॥ మీర[illegible]. — — —
౪౬ వృద్ధా[illegible]నమః.	వ॥ మీర[illegible] — — —
౪౭ చతు[illegible]శ్వరాయ.	వ॥ సంక[illegible]. — —
౪౮ బ్ర[illegible]శ్వరాయనమః.	వ॥ [illegible] — — —
౪౯ నవ[illegible]కామేశ్వరాయ.	వ॥ పా[illegible]నాయ[illegible] — —
౫౦ ఈశానేశ్వరాయనమః.	వ॥ కో[illegible] — —
౫౧ చండీ[illegible]శ్వరాభ్యాం.	వ॥ కాశీ[illegible] — —
౫౨ భవానీశంకరాభ్యాంనమః.	వ॥ [illegible]కూప [illegible] —
౫౩ అన్నపూర్ణాయైనమః.	ప్రస్థము — —
౫౪ ఢుం[illegible]నమః.	ప్రస్థము — — —
౫౫ రా[illegible]య.	వ॥ యమునానాయిని వద్ద యొద్ద —.
౫౬ లాం[illegible]శ్వరాయ.	వ॥ ఖో[illegible]. —

దేవతానామములు-	తదీయస్థలములు-
౫౭ నకులీశ్వరాయనమః.	వ॥ హనుమాన్‌జీకేమందిర్-
౫౮ పరాన్నేశ్వరాయనమః.	వ॥ జ్ఞానవాపీ-
౫౯ పరద్రవ్యేశ్వరాయ.	అచ్చటనే- — — —
౬౦ ప్రతిగ్రహేశ్వరాయ-	అచ్చటనే — — —
౬౧ నిష్కళంకేశ్వరాయ-	అచ్చటనే- — — —
౬౨ మార్కండేయేశ్వరాయ-	అచ్చటనే- — — (టల్-
౬౩ అప్సరసేశ్వరాయ-	అచ్చటనే జ్ఞానవాపీకే ఉత్తరపా
౬౪ గంగేశ్వరాయనమః-	జ్ఞానవాపీకె పూర్వపీపలతలే—
౬౫ జ్ఞానవాప్యైనమః-	ప్రసిద్ధము- — — —
౬౬ నందికేశ్వరాయ-	జ్ఞానవాపీసమీప్- — — —
౬౭ తారకేశ్వరాయ-	అచ్చటనే- — — —
౬౮ మహాకాళేశ్వరాయ-	అచ్చటనే. — — —
౬౯ దండపాణయే-	అచ్చటనే పడమరను- — —
౭౦ మహేశ్వరాయ-	అచ్చటనే నైఋతిపీపల్ తల్.
౭౧ మోక్షేశ్వరాయ-	అచ్చటనే నైఋతికోణమందు-
౭౨ వీరభద్రేశ్వరాయ-	అచ్చటనే వాయుకోణమందు-
౭౩ అవిముక్తేశ్వరాయ-	అచ్చటనే ఉత్తరద్వారమందు-
౭౪ మోదాయనమః-	జ్ఞానవాపియొక్క- —
౭౫ ప్రమోదాయ-	అచ్చటనే-
౭౬ సుముఖాయ-	అచ్చటనే దక్షిణమందు-
౭౭ దుర్ముఖాయ-	అచ్చటనే నైఋతిని-
౭౮ గణనాథాయ-	అచ్చటనే పశ్చిమమందు-
౭౯ శ్రీపర్వతేశ్వరాయనమః-	ప్రసిద్ధము
౮౦ అన్నపూర్ణాయైనమః-	ప్రసిద్ధము-

అనియిట్లు సేవింపుచువచ్చి.



(శ్లో) తతోమానం విసృజ్యాథ। మంత్రమేతముదీరయేత్ అంతర్గృహస్య యాత్రేయంయథా వద్యాయయాకృతా। న్యూనాతిరిక్తయాశంభుః ప్రీయతామనయావిభుః॥ ఇతిమంత్రంసముచ్చార్య। క్షణంవై ముక్తిమంటపే॥ విశ్రమ్యభవసంయాయాన్నిష్పాపః పుణ్యవాన్నరః॥ అన్నట్టు। మానమునువిడిచి। యథాశాస్త్రముగా నాచేత జేయబడిన యీయంతర్గృహయాత్రయందెక్కువ తక్కువలున్నను శ్రీవిశ్వేశ్వరుడు సంతోషించుగాక యను నర్థముగలదైన మంత్రమునుచ్చరించుచు- ముక్తిమంటపములో క్షణమాత్రము విశ్రమించి- పాపరహితుండును పుణ్యసహితుండునై బయలువెడలవలయును- ఇది యంతర్గృహయాత్రాక్రమము-

పంచక్రోశయాత్రనుగురించి బ్రహ్మవైవర్తపురాణవచనములు-

౧ కాశ్యాంతిష్ఠతియోనిత్యం। స్నాత్వాభాగీరథీజలే। కుర్యాత్సాంవత్సరీంయాత్రాం। పంచక్రోశస్యసుందరి॥

౨ కాశీప్రదక్షిణాయేన కృతాత్రైలోక్యపావనీ। సప్తద్వీపాసాబ్ధిశైలా। కృతాతేనప్రదక్షిణా॥

౩ అన్యక్షేత్రే కృతంపాపం। పుణ్యక్షేత్రేవినశ్యతి। పుణ్యక్షేత్రేకృతంపాపం। [illegible] నశ్యతి॥

౪ గంగాతీరే కృతంపాపం। కాశీంప్రాప్యవినశ్యతి। కాశ్యాంతుయత్కృతంపాపం। వారాణస్యాంవినశ్యతి॥

౫ వారాణస్యాంకృతం [illegible] మవిముక్తేవినశ్యతి। అవిముక్తేకృతంపాప। మంతర్గేహేవినశ్యతి॥

౬ అంతర్గేహేకృతంపాపం। వజ్రలేపోభవిష్యతి। వజ్రలేపవినాశార్థం [illegible] త్పంచక్రోశప్రదక్షిణమ్॥

౭ తస్మాత్సర్వప్రయత్నేన కుర్యాత్క్షేత్రప్రదక్షిణం। యథావిధం

వేశి పంచక్రోశప్రదక్షిణమ్॥

౮ కుర్యాదేవసమాసాది। చింయేద్ధర్మకోవిదః।సప్తవర్షకృతః కాలో యస్మింశ్ఛుద్ధోదరవోభవేత్॥

౯ వారాణసీంసమాసాద్య। పరిమాదాద్యోబహిర్గతః। సద్దైవాత్పున రాగత్య। దక్షిణేనవిశుద్ధ్యతి॥ దక్షిణేన। పంచక్రోశప్రదక్షిణే నేత్యర్థః॥

అనియిట్లు పెక్కుచోటులంగుల వర్ణింపబడియున్నది గావున-పంచక్రోశయాత్ర ముఖ్యముగా జేయవలయును.

ఇందు ౪౧౫౨ శ్లోకములలో జెప్పబడిన- కాశీ వారణస్య విముక్తాంత ర్గేహాశబ్దము లేక క్షేత్రనామంబులయ్యు నొకదానిలోనొ కటిచొప్పున సూక్ష్మ భేదంబు గలిగియున్నట్టు కాశీఖండములోనున్నది- యెట్లన్నను.

(కాశీపరిమాణము.)

౧ మధ్యమేశ్వరమారభ్య। యావద్దేహాలివిష్ణుపం। సూత్రంసంస్థాప్య దిక్షు। భ్రామయెన్మండలాకృతి। తత్రయాజాయతే రేఖా। తన్మధ్యే క్షేత్రముత్తమం। కాశీతియద్వదుర్దేవా। స్తత్రముక్తిఃప్రతిష్ఠితా॥

ఇది పంచక్రోశాత్మకమైన కాశీస్థూలపరిమాణము-

(వారాణసీపరిమాణము.)

దక్షిణోత్తరదిగ్భాగే కృత్వాసింవరణాంసురాః। క్షేత్రస్యపశ్చిమే భాగే। తం దెహాలివినాయకం॥ పూర్వభాగేచగంగాస్యా। న్మధ్యేవారాణసీ పరా॥

అవిముక్తప్రమాణము.

అవిముక్తసమంక్షేత్రం నాస్తిబ్రహ్మాండమండలే। రక్షంతిసతతం యత్ర। క్షేత్రంపాశానిపాణయః। ప్రాగ్ద్వారమష్టహాసశ్చ। గణకోటిపరీవృతః। తద్దైవభూతిధాత్రీశః। క్షేత్రదక్షిణరక్షకః। గోకర్ణఃపశ్చిమద్వారం। షాటికోటిగణావృతః। ఉదగ్ద్వారంతథారక్షే ద్ఘంటాకర్ణోమహాగణః॥

అని యున్నదిగాఫున తన్మధ్యగతభాగము విముక్తమని యంతర్గృహవిముక్త పరిమాణమున్నది-

అంతర్గృహపరిమాణము పూర్వము

నిరూపింపబడి యున్నదిగదా

పంచక్రోశయాత్రాక్రమము.

పంచక్రోశయాత్రకు పూర్వదినమందు, ప్రాతఃకాలమందు గంగా స్నానపూర్వకముగా నిత్యయాత్రగావించి, ముక్తిమంటపంబునకు వచ్చి, సంకల్పముచెప్పికొని, ఢుంఢిరాజునర్చించి, పనువడినయెడల నద్దినమందే యంతర్గృహ యాత్రయొనర్చి, హవిష్యమొకమారే భుజించి, శయనించి, మరునాడు గంగాస్నానము నిత్యయాత్రయుగావించి- శ్రీవిశ్వేశ్వరాన్నపూర్ణలంబూజించి- ముక్తిమండపమునకువచ్చి, దేశకాలసంకీర్తనపూర్వకముగా మనోవాక్కాయకర్మభిర్జ్ఞానాజ్ఞానకృత సకలదురితక్షయార్థం సర్వదేవతాశ్రయ శ్రీకాశీక్షేత్ర ప్రదక్షిణంకరిష్యే (అని యిట్లుసంకల్పము చెప్పికొని- (శ్లో) పంచక్రోశస్య యాత్రేయం కరిష్యే విధిపూర్వకం। ప్రీత్యర్థం తవదేవేశ। సర్వాఘౌఘప్రశాంతయే (అని యీమంత్రముచ్చరింపుచు శ్రీమదన్నపూర్ణాసహిత విశ్వేశ్వరప్రార్థనంబుగావించి- మానపూర్వకముగా- ఢుంఢిరాజగణపతి సన్నిధికివచ్చి-

ఢుంఢిరాజగణేశాన। మహావిఘ్నౌఘనాశన। పంచక్రోశ

స్య యాత్రాయాం। ....ంకృపయాప్రభో॥

అనిప్రార్థించి- విశ్వేశ్వరునకు మూడు ప్రదక్షిణనమస్కారము లొనర్చి- తరువాత మోదాదిపంచవినాయకులను దండపాణిని- కాలభైరవునిభజించి- మణికర్ణికాస్నానముగావించి- యీదిగువ వ్రాయబడుప్రకారముగా తత్తద్దేవతలను సేవింపుచు పంచక్రోశప్రదక్షిణంబు గావింపవలయును.

దేవతలు	స్థలములు
౧ మణికర్ణికాయైనమః	ప్రసిద్ధము
౨ మణికర్ణికేశ్వరాయనమః	ప్రసిద్ధము
౩ సిద్ధివినాయకాయనమః	మహల్లా-మణికర్ణికాఘాట్
౪ గంగాకేశవాయనమః	మ-లలితాఘాట్
౫ లలితాదేవ్యైనమః	అచ్చటనే
౬ జరాసంధేశ్వరాయనమః	మ-మీరఘాట్
౭ సోమేశ్వరాయనమః	మ-మానమందిల్
౮ దాలభ్యేశ్వరాయనమః	అచ్చటనే
౯ శూలటంకేశ్వరాయనమః	దశాశ్వమేధఘాట్
౧౦ ఆదివరాహాయనమః	అచ్చటనే
౧౧ దశాశ్వమేధేశ్వరాయనమః	ప్రసిద్ధము
౧౨ వందీదేవ్యైనమః	అచ్చటనే
౧౩ సర్వేశ్వరాయనమః	పాండేఘాటిచెంత
౧౪ కేదారేశ్వరాయనమః	కేదారఘాట్
౧౫ హనుమదీశ్వరాయనమః	మ॥ హనుమాన్‌ఘాట్
౧౬ లోలార్కాయనమః	అచ్చటనే-మొగను-
౧౭ అర్కవినాయకాయనమః	అచ్చటనే-
౧౮ సంగమేశ్వరాయనమః	మ॥ అసీసంగమము-
౧౯ దుర్గాకుండాయనమః	

అని యాత్రా॥ సేవింపుచువచ్చునప్పుడు పంచక్రోశభూమి తిలమాత్రమైనను వామపార్శ్వమునకు- విడువగూడదు- యిట్లువచ్చి యీ దుర్గాకుండ సమీపమందు తొలి మజిలీ సేయవలయును-

అట్లునివచించి దుర్గాకుండములో స్నానమొనర్చి-

౨౦ దుర్గావినాయకాయనమః-

౨౧ దుర్గాదేవ్యైనమః-

... వారిని సేవించి సుఖార్థమై యచ్చట నే నివసించి- తే నే-
... లాడువులు- వీనితో తీర్థశ్రాద్ధము- బ్రాహ్మణసంత
ర్పణ ... యథాధికారముగా నొనర్చి పురాణశ్రవణాదులవలన రా
త్రి జాగరముగావించి-
ప్రాతఃకాలమందు దుర్గాకుండములో స్నానమొనరించి- నిత్య
కృత్యములు నిర్వర్తించివచ్చి.

జయదుర్గే మహాదేవి। జయకాశీనివాసిని।
క్షేత్రవిఘ్నహరే దేవి। పునర్దర్శనమస్తు తే॥

అనియిట్లు శ్రీదుర్గాదేవిని సభక్తికముగా సంప్రార్థించి బయ
లుదేరి-

౨౧ విష్వక్సేనేశ్వరాయనమః- — త్రోవలో- — — — — —
౨౨ కర్దమేశ్వరాయనమః — — రెండవమజిలీ- — — — —

అనియిట్లు సేవింపుచుబోయి యొకబసలో సామానుదాచికొని క
ర్దమతీర్థమునకుబోయి స్నానముచేసి పంచవ్రీహితిలలచే శ్రీకర్దమేశ్వ
రునిబూజించి- కర్దమకూపములో స్వకీయ ముఖదర్శనము గావించి-

౨౩ కర్దమతీర్థాయనమః — — అచ్చట నే- — — — — —
౨౪ కర్దమకూపాయ- — — — అచ్చట నే- — — — — —
౨౫ సోమనాథాయ- — — — అచ్చట నే- — — — — —
౨౬ విరూపాక్షాయనమః — — మొగ నే- — — — — —
౨౭ నీలకంఠాయనమః — — — మొగ నే- — — — — —

అనియిట్లు సేవింపుచువచ్చి ఆస్థలమందు ఆమశ్రాద్ధ బ్రాహ్మ
ణభోజన దానధర్మంబులు యథాశక్తిగా నొనర్చినచో ఋణత్రయ
విముక్తిగల్గును.
రాత్రి జాగరణమొనర్చి ప్రాతఃకాలమందు కర్దమతీర్థస్నానమొ
నరించివచ్చి.

కర్దమేశమహాదేవ। కాశీవాసిజనప్రియ! త్వత్పూజనాన్మహాదేవ। పునర్దర్శనమస్తుతే॥

అనియిట్లు కర్దమేశ్వరునిబ్రార్థించి బయలుదేరి త్రోవలో

౨౮ నాగనాథాయనమః ... ... మొగనే ... ...

౨౯ చాముండాయైనమః ... ... మొగనేరోడ్డులో... ... .

౩౦ మోక్షేశ్వరాయనమః ... ముందూరిలో ....

౩౧ కరుణేశ్వరాయనమః ...... అచ్చటనే ... ...

౩౨ వీరభద్రేశ్వరాయనమః ... ముందూరిలో ... ...

౩౩ వికటాక్షదుర్గాయైనమః ... అందే ... ...

౩౪ ఉన్మత్తభైరవాయనమః .. ముందూరిలో ... ... — — —

౩౫ నీలగణాయనమః— — — అందే — — — — — —

౩౬ కాలకూటగణాయనమః — అచ్చటనే — — — — —

౩౭ విమలదుర్గాయైనమః — — ముందు. — — — — —

౩౮ మహాదేవాయనమః — — ముందు. — — — — —

౩౯ నందికేశగణాయనమః — — ముందు. — — — — —

౪౦ భృంగిరిటిగణాయనమః — — ముందూరిలో — — — —

౪౧ గణప్రియాయనమః — — అందే — — — — —

౪౨ విరూపాక్షాయనమః — — గోరాగామ్‌లో — — — —

౪౩ యక్షేశ్వరాయనమః —
౪౪ విమలేశ్వరాయనమః —
౪౫ మోక్షదాయనమః — } త్రోవలో — — — — —
౪౬ జ్ఞానదేశ్వరాయనమః —
౪౭ అమృతేశ్వరాయనమః —

౪౮ గంధర్వసాగరాయనమః — భీమచండీగ్రామములో ఇది మూడవ మజిలీ. — — — — —

అనియిట్లు నమస్కరింపుచుంబోయి గంధర్వసాగరములో స్నానముచేసి- భీమచండికి పాయసము నివేదించి—

౪౯ భీమచండీదేవ్యైనమః — — }
౫౦ చండవినాయకాయనమః — — } అచ్చటనే. — — — —
౫౧ రవిరక్తాక్షగంధర్వాయనమః — }
౫౨ నరకార్ణవతారకశివాయనమః— }

అనియిట్లు వీరిసగొలిచి- అచ్చటననగా భీమచండిలోనివసించి- బ్రాహ్మణభోజన జాగరణంబులొనర్చి- ప్రాతఃకాలమందు గంధర్వసాగరతీర్థములోమునింగి- వచ్చి- — — — — — — —

భీమచండిప్రచండాని మమవిఘ్నానినాశయ। నమస్తేస్తుగమిష్యామి పునర్దర్శనమస్తుతే॥

అని యిట్లు భీమచండీదేవిని ప్రార్థించి బైలుదేరి- యేక పాదవినాయకస్థలంబునకుంబోయి-

౫౩ ఏకపాదగణాయనమః — — — — — — — — —

అని నమస్కరింపుచు - తిలతండులంబులు నూరినివేదన మొనర్చిన వారికి దివ్యాన్న సమృద్ధిలభించును గావున నట్లొనర్చి బైలుదేరి-

౫౪ మహాభీమాయనమః — — ముందుచెర్వుచెంత. — — —
౫౫ భైరవాయనమః — — — ముందున్న }
౫౬ భైరవ్యైనమః ... ... యూరిలో }
౫౭ భూతనాథాయనమః ... ... ముందుత్రోవలో
౫౮ సోమేశ్వరాయనమః... ... మార్గమందే
౫౯ సింధుసాగరాయనమః... ...ప్రసిద్ధము.
౬౦ కాల(మ)నాథాయనమః... ...ముందు ఝూసాగాన్.
౬౧ కపర్దీశ్వరాయనమః

౬౨ కామేశ్వరాయనమః ... మార్గమందే

౬౩ గణేశ్వరాయనమః

౬౪ వీరభద్రాయనమః ... చౌఖండీగామ్.

౬౫ చారుముఖాయనమః ... అచ్చటనే

౬౬ గణనాథాయనమః ... చౌఖండీగామ్

౬౭ దేహాళీవినాయకాయనమః...ప్రసిద్ధము.

౬౮ షోడశవినాయకేభ్యోన్నమః అక్కడనే

౬౯ ఉద్దండవినాయకాయనమః ..భుయిలీగామ్.

౭౦ ఉత్కలేశ్వరాయనమః .. అచ్చటనే

౭౧ రుద్రాణ్యైనమః — తోవలో

౭౨ తపోభూమ్యైనమః

౭౩ వరుణాతీర్థాయనమః — రామేశ్వరగ్రామము-

ఇది నాల్గవమజిలీ.

అనియిట్లు నమస్కరింపుచుంబోయి రామేశ్వరస్థలంబుననివసించి వరణానదిలోబ్రుంగి ధవళతిలబిల్వంబులచే

౭౪ శ్రీరామేశ్వరాయనమః అని మ్రొక్కుచు

శ్రీరామేశ్వరుంబూజించి- మఱియు తత్పూర్వ భాగంబునందున్న దేవతలను.

౭౫ సోమేశ్వరాయనమః

౭౬ భరతేశ్వరాయనమః

౭౭ లక్ష్మణేశ్వరాయనమః

౭౮ శత్రుఘ్నేశ్వరాయనమః

౭౯ ద్యావాభూమీశ్వరాయనమః

౮౦ నహుషేశ్వరాయనమః

అని యిట్లు నమస్కారపూర్వకంబుగా నర్చించి.

౮౧ అసంఖ్యాతతీర్థేభ్యోనమః. } వరణాపారమందు.
౮౨ అసంఖ్యాతలింగేభ్యోనమః. }

అనియిట్లు వరణానది కావలనున్న తీర్థలింగంబులకు నమస్కరించి బసకువచ్చి ఆదినమారామేశ్వరమునందు నివసి వితీర్థ కృత్యంబులు యథాపూర్వంబుగా నిర్వర్తించి రా, జాగరణంబు సేయవలయును.

శ్రీనుచండి మొదలు రామేశ్వరపర్యంతము ప్రాచీనమార్గము ఖణ్డముగుటంబట్టి యిటీవల వర్తమాన శ్రీకాశీమహారాజావారు పండిత సాహాయ్యకంబున శ్రీకాశీస్థలంబు తిలమాత్రమైనను విడువకుండ నవీనముగా బహుపరిశుద్ధమార్గమేర్పరించిరిగావున దీనిగుండానే పోవలయును.

మఱునాటిప్రాతఃకాలమందు వరణానదీస్నానమొనర్చి శ్రీరామేశ్వరదర్శనము గావించి కరంబులు మొగిడ్చి

శ్రీరామేశ్వరరామేణ పూజితస్త్వంసనాతన, ఆజ్ఞాందేహిమహాదేవ పునర్దర్శనమస్తుతే॥

అనియిట్లు తత్ప్రార్థనంబుగావించి- వచ్చి- వరణానదిందాటి- అందున్న యసంఖ్యాత శివలింగంబులంగొలిచి- అచ్చటనుండిక్రమంబుగా—

౮౩ దేవసంఘేశ్వరాయనమః— కమోరాగమ్.

అనినమస్కరించి యథాశక్తిదానంబొనర్చి.

౮౪ పాశపాణివినాయకాయనమః —రోడ్డునకు కొంచెము- లోపున

౮౫ పృథ్వీశ్వరాయనమః — ఖజురీగామ్.

అనిపృథ్వీశ్వరుని సేవింపవలయును—

పూర్వ...ండి... వే (అనగా, యి...క్షేత్రిబి...ప్రదేశమందు) వృష

చక్రవర్తియశ్వమేధయాగంబొనరించుటంబట్టి దీనికి నలుదిక్కుల యందును పాకొక్క యోజనము వఱకును స్వర్గభూమియనియును తన్మధ్యస్థ్యులకు స్వర్గంబును- క్షేత్రస్థులకపవర్గంబును సిద్ధించునని యును సంప్రదాయవేత్తలందురు—కాబట్టి.

౮౫- స్వర్గద్వారాయనమః—అని దానికి నమస్కరించి అందుండి బయలుదేరి.

౮౬ యూపసరోవరాయనమః— దిండపాలపురము.

౮౭ వృషభధ్వజ తీర్థాయనమః—కపిలధారాగ్రాం- ఇది మొదవమజిలీ అని యొకరు- యాతీర్థములో స్నానంబొనర్చి శ్రాద్ధతర్పణాదికృత్యంబులు నిర్వర్తించి వృషభధ్వజేశ్వరుంగీర్తించి యాదినంబందు వసియించి రాత్రిజాగరణంబు గావింపవలయునని యొకమతము.

దిండపాలపురములోని యూపసరోవరతీర్థములో బుంగి శ్రాద్ధాదితీర్థకృత్యంబులు నిర్వర్తించి యాదినంబందు నివసించి రాత్రిజాగరణంబుగావింపవలయునని యొకమతము.

ఎట్లైనను గావించినను నాటి ప్రాతఃకాలమందు కపిలధారలో బుంగి,

౮౮ వృషభధ్వజాయనమః. అని వృషభధ్వజేశ్వరుని భజియించి.

వృషభధ్వజ దేవేశ। కాశీవాసిజనప్రియ।
ప్రణతంపాహిమాందీనం। పునస్తర్శనమస్తు తే॥

అని యిట్లు ప్రార్థించి బయలుదేరి-

౯౦ జ్వాలానృసింహాయనమః.— — కోటువాగాం.

౯౧ వరణాసంగమాయనమః- — — ఇచ్చటవరణానదినుత్తరించి గంగావరణాసంగమము.

౯౨ ఖర్వవినాయకాయ-
౯౩ ఆదికేశవాయనమః
౯౪ సంగమేశ్వరాయనమః.

} అచ్చటనే.

అని భగవన్నామోచ్చారణ పూర్వకముగా దానినతిక్రమించి.

౯౫ ప్రహ్లాదేశ్వరాయనమః — — ప్రహ్లాదఘాట్.

౯౬ త్రిలోచనేశ్వరాయనమః.— — త్రిలోచనఘాట్.

౯౭ పంచగంగాయైనమః— — — ప్రసిద్ధము.

అని మొక్కుచు పంచగంగలో మునిగి.

౯౮ బిందుమాధవాయనమః — — ప్రసిద్ధము.

అని పూజానమస్కారంబులుగావించునది.

౯౯ గభస్తీశ్వరాయనమః.— — — మంగళాగౌరీసన్నిధి.

౧౦౦ మంగళాగౌర్యైనమః ... .. ప్రసిద్ధము.

అని యిట్లు నమస్కరింపుచు మణికర్ణికకు బోయి యచ్చట.

౧౦౧ వసిష్ఠ వామదేవాభ్యాంనమః } ప్రసిద్ధము.
౧౦౨ పర్వతేశ్వరాయనమః }

౧౦౩ మహేశ్వరాయనమః మణికర్ణిక దరిని.

౧౦౪ సప్తావరణ వినాయకాయనమః } బ్రహ్మనాళము చెంత.

౧౦౫ సిద్ధివినాయకాయనమః ప్రసిద్ధము.

౧౦౬ షట్పంచాశద్వినాయకేభ్యోనమః } అచ్చటనే.

౧౦౭ మణికర్ణికాయైనమః అని మొక్కి మణికర్ణికలో స్నానమొనర్చి— వచ్చి.

౧౦౮ శ్రీవిశ్వేశ్వరాయనమః } పునః పునర్నమస్కార పూర్వకము
౧౦౯ శ్రీ మదన్నపూర్ణాయైనమః } గా ముక్తిమంటపంబునకుం బోయి

౧౧౦ ముక్తిమండపాయనమః ప్రసిద్ధము.

౧౧౧ విఘ్నవేనమః ప్రసిద్ధము.

౧౧౧ దండపాణయేనమః
౧౧౨ ఢుంఢీరాజాయనమః
౧౧౩ భైరవాయనమః } ప్రసిద్ధము.
౧౧౪ ఆదివ్యాయనమః
౧౧౫ మోదాదిపంచవినాయకేభ్యోనమః

అనియిట్లు పంచక్రోశ ప్రదక్షిణాంతర్గత తత్తద్దేవ తానామస్మరణ నమస్కరణ పూర్వకంబుగా శ్రీ విశ్వేశ్వరస్వామివారిని ధ్యానింపుము-

జయవిశ్వేశవిశ్వాత్మన్। కాశీనాథజగద్గురో। త్వత్ప్రసాదాన్మహాదేవ। కృతంక్షేత్రప్రదక్షిణం॥అనేకజన్మపాపాని। కృతానిమమశంకర। గతానిపంచక్రోశాత్మ లింగసమ్యక్ప్రదక్షిణాత్॥ త్వద్భక్తిఃకాశివాసశ్చ। రాహిత్యంపాపకర్మణామ్॥ సత్సంగశ్శివణాద్వైశ్చకాలో గచ్ఛతునస్సదా॥ హరశంభోమహాదేవ। సర్వజ్ఞసుఖదాయకః॥ ప్రాయశ్చిత్తంసునిర్వృత్తం పాపానాంత్వత్ప్రసాదతః॥ ౪॥ పునః పాపరతిర్మాస్తు। ధర్మబుద్ధిస్సదాస్తుమే॥ పంచక్రోశస్యయాత్రేయం। యథావద్యామయాకృతా। న్యూనంసంపూర్ణతాం యాతు। త్వత్ప్రసాదాదుమాపతే॥

అని యిట్లుప్రార్థించి బసకు వచ్చి యథాశక్తిగా బ్రాహ్మణ సంతర్పణంబుగావించి భుజించునది

ఇది పంచక్రోశ యాత్రాక్రమము.



ఇదిగాక.

ఏకరాత్ర ప్రదక్షిణేచ్ఛ గలవారు రామేశ్వరములో రాత్రయు.

యాత్రాచరిత్ర.

౧—ద్విరాత్ర ప్రదక్షిణ దీక్షగలవారు భీమచండిలో నొకరాత్రియు.
రామేశ్వరములో నొకరాత్రియు.

3—త్రిరాత్ర దీక్షబూనువారు దుర్గాకుండ భీమచండీ - రామేశ్వరంబులలో వరుసగా మూడు రాత్రులును.

౪—చతూరాత్ర సంకల్పము గలవారు- కర్దమేశ్వర- భీమచండీ- రామేశ్వర- కపిలధారలలో నాలుగు రాత్రులును.

౫—సప్తరాత్ర దీక్షగలవారు- దుర్గాకుండ - కర్దమేశ్వర - భీమచండీ- దేహళీ వినాయక- రామేశ్వర- పాశపాణి వినాయక - కపిలధారలలో నొకొక్కచోట నొక్కొక్కరాత్రియును వసియించునది.
బ్రహ్మవైవర్తములో మొదటినాల్గు పక్షంబులును- శివరహస్యఖండములో సప్తరాత్రపక్షంబును- నిరూపింపబడియున్నవి.

మరియును.... ... ...

౬—రాజులు బాలురు- వృద్ధులు- రోగులు- అశక్తులు- తమకిచ్చ వచ్చినచోట నివసింపుచు పంచక్రోశయాత్ర యొనరింప వచ్చును.

౭—ఎట్లయినను ప్రదక్షిణంబు సేయుట యుత్తమము ఎట్లు ప్రదక్షిణంబు గావించినను శాస్త్రాభక్తుల ననుసరించి స్వర్గాపవర్గ ఫలప్రాప్తి యగును.

ఇది పంచక్రోశ యాత్రా ప్రకారము.

ఇందలి విశేష నియమములు గ్రంథవిస్తర భీతిచే నిందు వ్రాయబడలేదు

---

(౩౭) కాశీ క్షేత్రములో బార్హస్పత్యమానమును బట్టి చేయదగిన వార్షికయాత్రలు.

౧— చైత్ర బ౧ కి- చతుష్షష్టి యోగినీ యాత్ర సేయవలయును.
దీనివలన సకల విఘ్నశాంతియగును. చాంద్రమానఫాల్గుణ బహుళమే వరికి చైత్రమాసాదియగును, ఇట్లనే సర్వత్రగణించునది.

యోగినీనామములు.	వారున్నస్థలములు.
౧—గజాననాయైనమః.	... ... శ్రీరాణామహాల్ చౌసట్టీ.
౨—సింహముఖ్యైనమః.	అచ్చటనే.
౩—గృధ్రాస్యాయైనమః.	అచ్చటనే.
౪—కాకతుండికాయైన.	అచ్చటనే.
౫—ఉష్ట్రగ్రీవాయైనమః.	అచ్చటనే.
౬—హయగ్రీవాయైనమః.	అచ్చటనే.
౭—వారాహ్యైనమః.	... ... మానమందిల్ ఘాట్.
౮—శరభాననాయైనమః.	... ... శ్రీరాణామహాల్.
౯—ఉలూకికాయైనమః.	... అచ్చటనే.
౧౦—శివారావాయైనమః.	... అచ్చటనే.
౧౧—మయూర్యైనమః.	... లక్ష్మీకుండము.
౧౨—వికటాననాయైనమః.	... ... శ్రీరాణామహాల్.
౧౩—అష్టవక్త్రాయైనమః.	... అచ్చటనే.
౧౪—కోటరాక్ష్యైనమః.	... అచ్చటనే.
౧౫—కుబ్జాయైనమః.	... అచ్చటనే.
౧౬—వికటలోచనాయైన.	... అచ్చటనే.
౧౭—శుష్కోదర్యైనమః.	... అచ్చటనే,
౧౮—లలజ్జిహ్వాయైనమః.	... అచ్చటనే,
౧౯—శ్వదంష్ట్రాయైనమః.	... అచ్చటనే,
౨౦—వానరాననాయైనమః	... అచ్చటనే,
౨౧—ఋక్షాక్ష్యైనమః.	... అచ్చటనే,
౨౨—కేకరాక్ష్యైనమః.	... అచ్చటనే,
౨౩—బృహత్తుండ్యైనమః.	... అచ్చటనే,
౨౪—సురాప్రియాయైనమః.*	... అచ్చటనే,
౨౫—కపాలహస్తాయైనమః.	... అచ్చటనే,
౨౬—రక్తాక్ష్యైనమః.	... అచ్చటనే,

* చతుర్థ్యంతములయందచ్చటచ్చట బడిన ఐకారములు యైకారములుగా నుచ్చరించునది.

౨౭—గృధ్రాస్యైనమః. ... ... డాండియావీర్.

౨౮—క్రౌంచ్యైనమః. ... ...
౨౯—కపోతికాయైనమః. ...
౩౦—పాశహస్తాయైనమః. ...
౩౧—దండహస్తాయైనమః. .. ...
౩౨—ప్రచండాచండ విక్రమాఖ్యాంన
౩౩—శిశుఘ్న్యైనమః. ... ...
౩౪—పాపహంత్ర్యైనమః. ...
౩౫—కాళ్యైనమః. ... ... రాణామహల్.
౩౬—రుధిరపాయిన్యైనమః. ...
౩౭—వసాధయాయైనమః. ...
౩౮—గర్భభక్షాయైనమః. ...
౩౯—శవహస్తాయైనమః. ...
౪౦—ఆంత్రమాలిన్యైనమః. ......
౪౧—స్థూలకేశ్యైనమః. ... ...
౪౨—బృహత్కుక్ష్యైనమః. ... ...

౪౩—సర్పాస్యాయైనమః. ...
౪౪—ప్రేతవాహిన్యైనమః. ...
౪౫—త్రిశూలహస్తాయైనమః. ...
౪౬—క్రౌంచిన్యైనమః. ... ...
౪౭—మృగశీర్షాయైనమః-... ...
౪౮—వృషాననాయైనమః. ... ...
౪౯—వ్యాత్తాస్యాయైనమః. ... రాణామహల్.
౫౦—ధూమనిశ్వాసాయైనమః. —
౫౧—వ్యోమైకచరణోర్ధ్వదృశేనమః.
౫౨—తాపిన్యైనమః. — —
౫౩—శోషిణ్యైనమః. — —
౫౪—స్థూల(వృ)ష్ట్యైనమః. —

౫౫—కోటరాయేనమః. — —
౫౬—స్థూలనాసికాయేనమః. —
౫౭—విద్యుత్ప్రభాయేనమః.— —
౫౮—బలాకాస్యాయేనమః·— —
౫౯—మార్జార్యైనమః.— —
౬౦—కటపూతనాయేనమః.— — } రాణామహల్.
౬౧—అట్టాట్టహాసాయేనమః. —
౬౨—కామాక్ష్యైనమః. — —
౬౩—మృగాక్ష్యైనమః. — — —
౬౪—మృగవిలోచనాయేనమః. —

అని యిట్లు ప్రతికృష్ణ చతుర్దశియందు నియ్యాత్ర సేయవలయునని యొక మతము.

కాశీ ఖండములో ౪౫ అధ్యాయము.

—* ఇదిగాక *—

ఈ యోగినీ దేవతల నామ మంత్రములతో బూజించినను. నామస్మరణ మొనరించినను- ప్రేతబాధ- రోగబాధ- బాలగ్రహాదిబాధ- మొదలైన యుపద్రవములు శాంతించుటయే కాక- మనోరథసిద్ధియనగును.

ఈ నామమంత్రములతో ఘృతగుగ్గులు హోమ మొనరించినను పూర్వోక్తఫలసిద్ధియగును.

ఇది చతుష్షష్టియోగినీ యాత్ర.

౨. చైత్ర బ ౧౪ కి- శ్రీకేదారేశ్వరయాత్ర సేయవలయును.

సప్తజన్మపాపనివృత్తిఫలము.

కాశీఖండము ౭౭ అధ్యాయము.

ఉపవాస పూర్వకముగా కేదారకుండములోని జలము మూడు పుడిసిళ్లు త్రావినచో హృదయమందు కేదారేశ్వరుడు తేజోలింగరూ

పముగా వ్యాసునందు సాక్షాత్కరించునట.

చైత్ర [illegible] పశుపతీశ్వర యాత్రయు జేయవలయును. పశుపాశ [illegible] మూలాజ్ఞాన నివృత్తియగును.

3. చైత్ర [illegible] మంగళా గౌరీయాత్ర.

[illegible] పూజ- ఉపవాస జాగరణ పూర్వక పూజయు [illegible] కుమారీజనంబులకు యథాశక్తిగా సంతర్పణం బును గావింపవలయును. ఇందువలన. దారిద్ర్యనాశము పుత్రప్రాప్తి- స్త్రీలకు వైధవ్యదోష నాశమును గలుగును. పంచగంగాఘాట్- కా౮౯ అ-

ఈ దినమందే చిత్రఘంటా దేవీయాత్ర చేసినవారు మరణ కాలమందు యమరాజ మహిష కంఠగత ఘంటానాదమును వినరు. కా- ౭౦ అ.

౪. చైత్ర శు ౧- కి. శ్రీమదన్నపూర్ణాయాత్ర.

[illegible] ప్రదక్షిణము సేయువారికి సప్తద్వీపయుక్తభూ ప్రదక్షిణ ఫలప్రాప్తియగును. పంచక్రోశయాత్రకు ప్రతినిధిగా దీని జేయుటయును గలదు. కా- ౬౧ అ.

౨. మధ్యమేశ్వరయాత్ర- కా- ౯౭ అ- శోకనాశపూర్వకానంద ఫలసిద్ధియగును- గోరఖటిల్లా.

3. మధ్యమేశ్వర యాత్ర- కా- ౯౭ అ- ఏకవింశతికులోద్ధారణము ఫలమని యొకమతము- అశోకానంద ఫలమని యొక మతము- గోరఖటిల్లా.

౪. సుభద్రాదేవీ యాత్ర- చంద్రేశ్వరసన్నిధిలో అభద్రనాశము దీనికి ఫలము. నంది పురాణము.

౫. [illegible] ౯ కి- శ్రీరామతీర్థ యాత్ర- సర్వధర్మఫలసిద్ధియగును. కా-అ ౮౪ రామఘాట్.

౬. చైత్రశు ౧౩కి- కామేశ్వరయాత్ర సేయునది- సర్వకామఫలప్రదము. కా ౯ ౭ అ- రుద్రావాసక్షేత్ర దక్షిణ భాగమందు.

౭. చైత్రశు ౧౪కి- పశుపతీశ్వరయాత్ర- పశుయోనినివృత్తి దీనికి ఫలము. కా ౬౧ అ- మహల్లాబి ఖారీదాసు స్థలము.

౮. చైత్రశు ౧౫కి- కృత్తివాసేశ్వర యాత్ర స్కాందము.

౧. మోక్షప్రదము.

౨. చంద్రకూప చంద్రేశ్వరయాత్ర- సర్వధర్మఫలప్రదము- తారకజ్ఞాన ప్రదంబును- కా ౧౪ అ- మహల్లా సిద్ధేశ్వర స్థలములో.

౩. కేదారేశ్వరయాత్ర- భైరవీయాతనానివృత్తి దీనికి ఫలము- కా ౭౭ అ-

౪. హంసతీర్థ కృత్తివాసేశ్వరయాత్ర కాశీవాసఫలము-కా౬౦ అ- మహల్లా- వృద్ధకాళ స్థలములు.

౯. వైశాఖబ ౮కి పంచముద్రాయాత్ర,సుభద్రాయాత్ర-దారిద్ర్యనాశనము- ఫలము- నందిపురాణము.

౧౦. వైశాఖశు ౩కి త్రిలోచనేశ్వరయాత్ర సేయునది- కా ౭౫అ-త్రిలోచనఘాట్. అచ్చట నేయున్న పిలిప్పిలాతీర్థములో స్నానము, తర్పణము చేసి- శ్రాద్ధముజల కుంభదానంబును గావించి, త్రిలోచనేశ్వరుని బూజించువారికి సర్వపాప ప్రాయశ్చిత్తము ఫలమని చెప్పబడియున్నది. ప్రమాదకృత పాపనివృత్తి ఫలమునియుం జెప్పుదురు. ... ...

౧౧. వైశాఖశు ౩కు- పరశురామతీర్థయాత్ర- కా ౯ ౩అ- ఆయురారోగ్య ఫలప్రదము--- గ్రంథాంతరమందు విశేషవిధానమున్నదనియు వింటిమి. చందనసాహు మహల్లే .. ..

౧౨. వైశా ౧౪కి— ... ...

౧. మత్స్యోదరీ తీర్థయాత్ర సేయునది- సర్వతీర్థ యాత్రాఫలము- కా౭౩౫- — — — — — — — — —

౨. ఓంకారేశ్వరయాత్ర- ఇదే త్రిపురాంతకేశ్వరయాత్ర- భుక్తిముక్తిఫలప్రదము- మహల్లా మత్స్యోదర్యుత్తరమందు- కా౭౫- జ్ఞానప్రదమనియు వింటిమి. — — — — — — —

౩. నృసింహయాత్ర- సంసారభయ నివృత్తిఫలము- కా౬౧ మ- దుర్గాఘాట్. — — — — — — — — — —

౧౨. వైశాఖశు ౧౫కి- వీరతీర్థయాత్ర సుసంతాన ఫలప్రదము- కా౮౫ మ॥ సంకటాఘాట్. — — — — — — — — —

౧౩. జ్యేష్ఠబ ౮కి- శు ౮కి- జ్యేష్ఠాగౌరీయాత్ర- సౌభాగ్యఫలప్రదము, కా౬౩౫ ఇదే జ్యేష్ఠవాపీ జ్యేష్ఠాగౌరీయాత్రయని యనందురు- భూతభైరవ మహల్లా, — — — — — — — — — —

౧౪. జ్యేష్ఠశు ౧ మొ॥ శు ౧౦ వఱకు ౧౦ దినములు దశాశ్వమేధ యాత్ర సేయునది సర్వయజ్ఞ ఫలప్రదమగుటయే కాక ఆజన్మ పాపనివృత్తికరంబునగును— కా౫౨౫॥ — — — — — — — — —

౧౫. జ్యేష్ఠశు ౨కు- రుద్రసరోవరయాత్ర జన్మత్రయపాప నివృత్తి దీక్షఫలము, కా౫౨౫- మ॥ దశాశ్వమేధస్థలము.

౧౬. జ్యేష్ఠశు ౪కి— యాశు ౧౪కిని- జ్యేష్ఠవినాయకయాత్ర- సర్వవిఘ్న నివృత్తియు, శ్రీష్టత్వప్రాప్తియు, ఫలములు కా౫౭౫- భూతభైరవమహల్లా — — — — — — — — — — — —

౧౭ జ్యేష్ఠశు ౧౦కి— దశాశ్వమేధతీర్థ దశాశ్వమేధేశ్వరయాత్ర- దశజన్మపాపనివృత్తి ఫలము— కా౫౨౫ — — — — — —

౧౮. జ్యేష్ఠశు ౧౦కి— గంగేశ్వరయాత్ర- సహస్రజన్మకృత పాపనివృత్తి ఫలము- కా౯౧౫. రజానవాపికి తూర్పుననున్న రం ... కింద

౨ ఈదినమందే గంగా పూజ సేయువారికి భుక్తిముక్తి ఫలప్రాప్తి యగును. కా ౨౭ అ.

౧౯ జ్యేష్ఠ శు ౧౪ కి- జ్యేష్ఠేశ్వర యాత్ర శతజన్మపాపనివృత్తి ఫలము పునర్జన్మనివృత్తియు గలుగును- కా- ౬౩ అ- భూతభైరవసమీపాన్నా.

౨౦. జ్యేష్ఠ శు ౧౫ కి- గంగాసాగరయాత్ర సర్వతీర్థస్నానఫలప్రదము. కా ౬౯ అ.

౨ అసీసంగమమునందు త్రివిక్రమ పూజనము అసీ మాధవ పూజనము. అసురేశ్వర పూజనంబును గావించునది.

౨౧. ఆషాఢ శు ౧౪ । ౧౫ కి- ఆషాఢీశ్వర యాత్ర సర్వపాప నివృత్తి ఫలము. కా ౫౫ అ. మ॥ కాశీపురము.

౨౨. ఆషాఢ శు ౧౫ కి. ఘంటాకర్ణతీర్థయాత్రయు.

౨ వ్యాసకూపయాత్రయును. సప్తకోటి కులోద్ధార ఫలప్రదము. కా ౯౭ అ. సప్తసాగర సమీపమందు.

౨౩. శ్రావణ శు ౫ కి. వాసుకీతీర్థయాత్ర.

౧ వాసుకీశ్వరపూజ.

౨ కర్కోటక యాత్ర. కర్కోటక పూజ- సర్పాదిభయ నివృత్తియు- సర్వరోగ నివృత్తియు ఫలము- కా ౬౬ అ. శివరహస్య ఖండమందును గలదు గలదు. మ॥ నాగకూపమా.

౨౪. కర్కాటక సంక్రమణమందు- శంఖోద్ధారతీర్థయాత్ర. ద్వారవతీ తీర్థయాత్రా ఫలప్రదము. శివరహస్యే ౩ అ.

౨౫. శ్రావణ శుక్లసోమవారమందు- కేదారయాత్రయు రవివారమందు వృద్ధకాళయాత్రయు. భౌమవారమందు. కామాక్షీయాత్రయు. అభీష్ట సిద్ధిప్రదములు. అని కాశీకేదారమాహాత్మ్యమందున్నది.

౨౬.. శ్రావణ శు ౧౪ కి- ఆదిమహాదేవయాత్ర సేయునది. ఇదేపవిత్రార్పణము. త్రైలోక్యస్థిత శివలింగ పూజా ఫలప్రదము. పునర్జ

న్మని వృత్తిఫల ప్రదంబునగును. — — — — —

కా ౯ ౭. త్రిలోచన సమీపమందు.— — — — —

౨౭. భాద్రపద బ ౩ కు. విశాలతీర్థయాత్ర- విశాలాక్షీ పూజయు-కాశీవాస ఫలప్రదము- విశాలధనప్రాప్తి కారణంబునగు. కా ౭౦ అ మ॥ మీరఘాట్. — — — — — — —

౨౮ భాద్రపద బ ౮ కి. ఆదికేశవ సమీపస్థిత లక్ష్మీయాత్ర. సర్వరోగనాశన ఫలప్రదము. స్కాందపురాణము. — — — — —

౨౯. భాద్రపద బ ౩౦ కు. శిష్టాచారప్రాప్తమైన. ౧. పాపమోచన- ౨. ఋణమోచన- ౩. కపాలమోచన, ౪ కులస్తంభ, ౫ వైతరిణీనామక పంచతీర్థయాత్ర సేయునది. సర్వఫలప్రదము. అనగా. ... పాపవిముక్తి. ఋణవిముక్తి, బ్రహ్మహత్యా విముక్తి,కులస్తంభవిముక్తి, నరకవిముక్తి, మొదలైన యెల్లఫలముల నిచ్చుననుట.— —

ఇదే పంచపుష్కరిణీ యాత్రయనియు. దీనికి భైరవయాతనా భయ నివృత్తిఫలమనియు. కా ౯ ౭ అ. ఉన్నది. — —

లాట్ భైరవ సమీపమందు. — — — — —

౩౦. భాద్రపద శు ౪ కి. ఢుంఢిరాజాది సకలవినాయకయాత్ర. సకలవిఘ్న వినాశప్రదము శివరహస్యమందున్నది. — — —

౩౧. భాద్రపద శు ౬ కి. లోలార్కయాత్ర. కల్పాదియోగయుక్తమైనచో స్నానదాన పూజలాకల్ప కృతపుణ్య ఫలసిద్ధి కరములని గ్రంథాంతరమందున్నది. మ॥ భద్రైనీ. — — — —

౩౨ భాద్రపద శు ౮ కి. సూర్యకుండ సమీపస్థిత లక్ష్మీయాత్ర దారిద్ర్యనాశకరము. కాశీఖండము. — — — — — —

౩౩. భాద్రపద శు ౧౨ కి, శ్రీవిష్ణుపాదోదక తీర్థయాత్ర- వామనపూజ, ఆదకేశవపూజ, ఇష్టఫల ప్రదములు. — — — —

౩౪. భాద్రపదశు ౧౪కి—

౧. కులస్తంభయాత్ర- యీ యాత్రయును, అప్పుడన్నదానంబొనర్చుటయును, రుద్రపిశాచత్వ భైరవయాతనలను దొలగించుట యేకాక, పరలోకమందు క్షుద్బాధంగూడ నశింపజేయును.

కా౧౦౦౮- లాట్ భైరవసమీపమందు. ... ...

౨. పూర్వాభాద్రా నక్షత్రయుక్త పౌర్ణమి యయ్యేనేని అప్పుడు, అశ్వినేశ్వరయాత్ర సేయవలయును- అశ్వమేధయాగ ఫలసిద్ధి యగును, అని లింగపురాణమందున్నది. ... ...

౩౫. ఆశ్వయుజబ ౨౹౩లకు లలితాదేవీయాత్ర, సౌభాగ్యాది వాంఛిత ఫలప్రదము. కా ౭౦౮- మ॥ లలితాఘాట్. ... ...

౩౬. ఆశ్వయుజబ ౮కి సూర్యకుండసమీపస్థితలక్ష్మీయాత్ర సేయుటయు శిష్టాచారముగానున్నది. అది భాద్రపద శు ౮ మి మొదలు నేటితఅకు ౧౬ దినములును యాత్రాదినములే—పూర్వోక్త ఫలమే.

౩౭. పితృపక్షమందు. పితృకుండ మాతృకుండ యాత్రయు- పిత్రీశ్వర మాతృకాదేవీ యాత్రయు- పిత్రాది ఋణవిముక్తి ఫలప్రదంబులు- పితృకుండము- ప్రసిద్ధము. కా ౯౭౮. — — —

౩౮. ఆశ్వయుజ శు ౧ మొదలు ౯ మి వఱకు నవరాత్రములలో దుర్గా యాత్ర సేయునది. సుగతియు, విఘ్నశాంతియు, ఫలము.

౨ దుర్గాకుండ, దుర్గావినాయక యాత్రయు, నవదుర్గా యాత్రయు, నవజన్మకృతపాపనివృత్తి ఫలప్రదములు- కా ౭౨౮. మ॥ దుర్గాకుండ స్థలములో. — — — —

౩ మఱియు నీ నవరాత్రములలో నే, ధర్మేశ్వర సమీపస్థిత విశ్వబాహుకా (విశ్వభుజా) దేవీయాత్ర, సకల మనోరథ సిద్ధికరము కా ౭౦ ౮- మ॥ ధర్మకూపస్థలములు. —

౪ నవరాత్రములలోగాని- ప్రతిమాసకృష్ణచతుర్దశికి కాని- చతు

షష్టియోగీ నీయాత్ర ఆవర్షవిఘ్న నివృత్తిఫలప్రదము. కా-
౪౫ అ. శ్రీరాణామహల్. — — — —

౩౯. ఆశ్వయుజ శు ౫ కి. లలితాయాత్ర, శిష్టాచారప్రాప్తము. . . .

౪౦. ఆశ్వయుజ శు ౮ కి. శ్రీమదన్నపూర్ణా యాత్ర. ఇష్టసిద్ధిప్రదము.
కాశీఖండము. — — — —

౨ చతుస్సాగరకూపసమీపస్థితమహాముండా యాత్ర.లక్ష్మీకరము.

౩ ఈ దినమందే వృషభధ్వజసమీపస్థిత వ్యాఘ్రేశ్వరీయాత్ర. కా
శీవాసప్రాప్తి ప్రదము- కాశీఖండము. — — —

౪౧. కార్తీకములో- పంచగంగా తీర్థయాత్ర. బిందుమాధవ పూజ-
హేమదానము- శతవర్షకృతతపః పుణ్యఫలప్రదము. కా ౫౯ అ.
పంచగంగాఘాట్. — — — — —

౪౨. కార్తీక శు ౨కు- యమధర్మేశ్వర యాత్ర. శిష్టాచారప్రాప్తము.

౪౩. కార్తీక శు ౮ కి. ధర్మేశ్వరయాత్ర- సర్వధర్మకృత పుణ్యఫ
లప్రదము మోక్షప్రాపకంబును- కా ౭౮ అ. మ॥ మీరఘాట్.

౪౪. కార్తీక శు ౧౪ శ్రీవిశ్వేశ్వర యాత్ర. భుక్తి ముక్తి ఫలప్రదము.
ఈ దినమందు శ్రీవిశ్వేశ్వర ప్రతిష్ఠాదర్శనార్థమై వైకుంఠము
నుండి శ్రీవిష్ణుమూర్తి శ్రీ కాశీక్షేత్రమునకు వచ్చినందువలన దా
నికి వైకుంఠచతుర్దశియని పేరువచ్చినది- కా౨౧అ- మ॥ జ్ఞానవాపి

౪౫. మార్గశీర్షశు ౭। బ౮- ఆదివారయోగమైనప్పుడు, లేక- కేవలరవి
వారమందైనను, లోలార్కయాత్ర సేయవలయును, సర్వరోగ
నాశనమగును- అవశ్యకృతపాప నివృత్తియునగును, కా౪౬అ- భద్రై
నీమహల్లా.— — — — — — — —

౪౬. మార్గశీర్షబ ౮కి- కాలభైరవయాత్ర— ఆజన్మపాపనాశనమగు
ను, కలికాలదోష నివృత్తియునగును, ఇదే కాలకూప కాలభైరవ

యాత్రయనియు నందురు, కా ౩౧అ- కాలభైరవమహల్లా.

౪౭. మార్గశీర్షశు ౧౧కి- ఉపవాసజాగరణ పూర్వకముగా కాలమాధవయాత్ర సేయునది. కలికాలభయనివృత్తియేకాక- యమరాజదర్శనము కాకుండుటయు ఫలంబులగును- కా ౬౧అ కాలభైరవమహల్లా. — — — — — ... — ...

౪౮. మార్గశీర్షశు ౧౧ మొదలు ౧౫మిపర్యంతము వరణాసంగమ స్థలములోనున్న పాదోదకతీర్థయాత్ర, గంధర్వపదప్రాప్తికారణమని నందిపురాణమందున్నది. — — ... — — —

౪౯. మార్గశీర్షశు ౧౪కి- ... ...

౧. పిశాచమోచనతీర్థయాత్రయు, ...

౨. కపర్దీశ్వరయాత్రయు, ...

౩. జలాంతర్గతవృత్తికానిమ్మానసనంబును చేయువారికి పరలోకమందు తృషాబాధగలుగదనియు- తీర్థప్రతిగ్రహదోషనివృత్తియగుననియు, గ్రంథాంతరమందును- కా౫౪అ। ఉన్నది. మ॥ లోటాభంటాతలావ్. — — — — — —

౫౦. మార్గశీర్షశు ౧౫కి- భృగుకేశవయాత్ర సంసారరోగనివృత్తిఫలము- కా౬౧అ — — — — — — — —

౨ ఈ దినమందే నగర ప్రదక్షిణయాత్రయు జేయునది- అదేఫలము, కా౬౧అ— మ॥ గోలాఘాట్. — — — —

౫౧. పౌషమాసములో- రవివారమందు, నరనారాయణయాత్రయు- నరనారాయణ తీర్థస్నానంబును గావించినవారికి బదరికాశ్రమతీర్థ యాత్రాతుల్య ఫలసిద్ధియగును- కా౪౭అ- మ॥ అలయీపూర్

౫౨. పౌషమాసములోని నాలుగాదిత్యవారములయందున్ను కర్కోటకుండయాత్రయు-ఉత్తరార్కయాత్రయు- జేయవలయును- కాశీవాస

ప్రాప్తిఫలించును- అని కాశీఖండములోనున్నది. — — —

౫౩. పౌషశు ౭ శుక్రులకు- అగస్తికుండ సమీపమందు సవిధీశ్వరయాత్రసేయవలయును ఏకోనవింశతిజన్మసంఖ నివృత్తియగును- అని నందిపురాణములోనున్నది. — — — — —

౫౪. మాఘశు ౪కి- గభస్తీశ్వరసమీపమందు ముఖప్రేక్షణికాదేవీ యాత్ర, నిరాహారజాగరణపూర్వకముగా జేసినవారికి మహాసౌభాగ్య ప్రాప్తియగునని లింగపురాణమందున్నది. — — —

౫౫. మాఘశు ౪కి ఢుంఢిరాజగణపతి మహాయాత్రలో ధవళతిలలడ్డుకలతోనర్చించి తత్ప్రసాదమును భక్షింపవలయును- వాంఛితఫలసిద్ధియగును- కా౫౭అ— విశ్వేశ్వరమహల్లే. — — —

౫౬. మాఘశు ౭కి- లోలార్కయాత్ర, సప్తజన్మపాపనివృత్తి ఫలము నిచ్చును. — — — — — — —

౧. ఈదినమందే రవివాసరయోగము గల్గెనేని ఆదికేశవసమీపమందు- కేశవాదిత్యయాత్ర సేయునది- సప్తజన్మార్జితపాపనివృత్తియగును. — — — — — —

౨. ఈదినమందే ద్వాదశాదిత్యయాత్ర సేయునది. అదేఫలము- అని శివరహస్యమందున్నది. — — — — ... ...

౫౭. మాఘ మాసములో- ప్రయాగతీర్థ, ప్రయాగమాధవ, ప్రయాగేశ్వరయాత్రలు, ప్రయాగస్నానతుల్య ఫలప్రదములు కా౬౧అ-- మ॥ దశాశ్వమేధములో.... ... ...

౫౮. మాఘబ ౪కి- వక్రతుండయాత్ర, మోదకదానము, ఆపద్విఘ్ననివృత్తిఫలము- కా౧౦౦అ బడేగణేశమహల్లా. ... ...

౫౯. మాఘబ ౧౪కి- అవిముక్తేశ్వరయాత్ర- కాశీవాసఫలప్రదము- కా౩౯అ- విశ్వేశ్వరమహల్లే. ... ...

ఉత్తరభాగము.

ఫాల్గుణ బ ౧౪ కి. రత్నేశ్వరయాత్ర. స్త్రీరత్నాది ప్రాప్తికరము. కా ౬౭ అ. వృద్ధకాళేశ్వరమాహాత్మ్యం.

౧ ఈ శివరాత్రిదినమందె ప్రీతికేశవయాత్ర- అవిముక్తేశ్వరయాత్ర- కృత్తివాసేశ్వరయాత్ర- మోక్షప్రాప్తిహేతువులని కాశీఖండ నందివాణములయందున్నది.

౨ ఈ దినమందే హంస తీర్థ కృత్తివాసేశ్వరయాత్ర సర్వధర్మఫలప్రదము. కా ౬౮ అ.

ఫాల్గుణ శు ౧౫ కి. నైమిశారణ్య తీర్థ యాత్ర సేయవలయును. సర్వఫలప్రదము. కా ౬౫ అ ఢుంఢిరాజోత్తరస్థలము. — —

౧ ఈదినమందే. దాతభ్యేశ్వరయాత్ర, సహస్రజ్యోతిష్టోమ ఫలప్రాప్తిహేతువు అని సనత్కుమార సహితయిందున్నది.

ఇది వార్షికయాత్రాక్రమము.

(ఇదిగాక తిథివారయోగయాత్రలుంగూడగల వెల్లన్నను.)

౧ ప్రతిమాస శుక్లపక్షతికి చతుర్దశ మహాలింగయాత్ర, కృష్ణప్రతిపదాదిగా చతుర్దశీ పర్యంతము చేయవలయును. సర్వకామనాసిద్ధియగును. కా ౭౨ అ. — —

౨ ప్రతిమాస ద్వాదశియందు కాశీదేవీయాత్ర. కాశీవాస ఫలప్రదము. కా ౧౭ అ. మ॥ లలితాఘూర్ణ.

౩ ప్రతిమాసామావాస్యయందు నందికేశయాత్ర. భుక్తిముక్తి ఫలప్రదము. కా ౧౪ అ- సిద్ధేశ్వరీ మహాత్మ్య.

౪ ప్రతిమాస రవివారమందు లోలార్క యాత్ర సర్వరోగనివృత్తిఫలప్రదము. కా ౪౬ అ.

౫ ప్రతి రవివారమందు ఉత్తరార్క వినాయక యాత్ర ఆరోగ్యప్రదము.

కా ౭ అ

౬ ప్రతి రవివారమందును కరుణేశ్వరయాత్ర. కాశీవాస ఫలప్ర
దము కా ౯౪ అ. త్రిసంధ్యేశ్వర మహల్లా

౭ భౌమ చతుర్థియందు- అంగారేశ్వరయాత్ర. గ్రహబాధ ని
వృత్తి ఫలప్రదము. కా ౧౭ అ. ఆత్మవీరేశ్వరమహల్లా.

౮ బుధవారమందును. బుధాష్టమీ యోగమందును. బుధేశ్వర
యాత్ర- సుబుద్ధి ప్రదము. కా ౧౫ అ. సంకటామహల్లే.

౯ గురుపుష్య యోగమందు- బృహస్పతీశ్వరయాత్ర- మహాపా
తకనివృత్తిఫలప్రదము. కా ౧౪ అ— అచ్చటనే. — —

౧౦ శుక్రవారమందు- శుక్రేశ్వరయాత్ర సుసంతాన ఫలప్రదము.
కా ౧౬ అ- మ॥ కాలికాగల్లీ. — — — — —

౧౧ శనివారమందు శనైశ్చరేశ్వరయాత్ర. శనిబాధనివృత్తి ప్రద
ము- కా ౧౭ అ. విశ్వేశ్వర దక్షిణ దిక్కున. — —

౧౨ అసితాష్టమియందు- గురుపుష్య వ్యతీపాత యోగము సంభ
వించునప్పుడు జ్ఞానవాపీయాత్ర. సేయునది. కోటిగయాశ్రా
ద్ధ ఫలసిద్ధియగును. కా 33 అ.

౧౩ ఆర్ద్రాచతుర్దశీ యోగమందు- రుద్రావాసయాత్ర కోటి
లింగార్చన ఫలప్రదము. కా ౯౭ అ హంసతీర్థమహల్లా.

౧౪ అమావాస్య భౌమవార యోగమందు. కేదారతీర్థమందు
శ్రాద్ధము జరిగించునది. ఏకోత్తరకులోద్ధారఫలసిద్ధి. కా ౭౭ అ.

౧౫ భౌమచతుర్థియందు భరణీ నక్షత్రయోగము సంభవించిన
ప్పుడు యమతీర్థమందు శ్రాద్ధమొనరించునది. గయాశ్రాద్ధ
ఫలప్రదము కా ౫౧ అ. — — — — —

౧౬ భౌమాష్టమికి- భైరవతీర్థస్నానము. భైరవపూజనము. కలి
కాలభయనివృత్తి. ప్రాప్తిఫలము- కా ౫౪ అ- కాలభైరవమహల్లా

౧౭ అమా సోమవారమందు కపిలధారా తీర్థమందు శ్రాద్ధమొనరిం చిన వారికి గయాశ్రాద్ధ ఫలము గల్గును. కా ౬౨ అ. —

౧౮ అమాసోమవారమందు. చంద్ర కూపమందు శ్రాద్ధము జరిగించిన చో గయాశ్రాద్ధ ఫలమబ్బును. ఋణత్రయ మోచనమగును. ముక్తి చేకూరును. కా ౧౪ అ. — — — —

౧౯ శనిప్రదోషమందు. ద్వితీయ కామేశ్వరయాత్ర - కామకృత పాప నివృత్తిప్రదము. కా ౯౮ అ. మత్స్యోదరీమాహాత్మ్యం. — —

౨౦ సింహమందుగురుడుండగా. త్ర్యంబకేశ్వరయాత్ర, గోదావరీయా త్రాఫలసిద్ధిగను. కా ౬౯ అ. గ్రంథాంతరమందు విశేషము తెలుగల దు గుదౌలియామహాత్మ్యం. — — — — —

౨౧ ప్రతిమాసనవమియందు, శ్రీకాశిలో సేతుబంధనరామేశ్వరయా త్ర సేయవలయును. సర్వసిద్ధిప్రదము. కా ౬౯ అ. మహాల్లెమాన మంజిలమూలక్. — — — — — — —

ఇవి తిథి వారయోగ యాత్రలు.

ఇంతియ కాక శ్రీకాశిలో నుత్తరదిగ్యాత్రలు, దక్షిణదిగ్యాత్రలు, పెక్కులున్నవి. తత్తన్నామస్థల నిరూపణపూర్వకంబుగా వ్రాసినచో గ్రంథము విస్తరించునని సంశయించి యింతతో ముగింపబడినది. వలయు వారు, కాశీయాత్రాప్రకాశిక, కాశీదర్పణము, కాశీరహస్యము, మొదలైనగ్రంథములు చూచి యానందించెదరని నమ్మినారము.

(శ్రీకాశీధ్యానము.)

—* కాశీ ఖండామలయందు. *—

౧ భూమిష్ఠాపినయాత్ర భూస్త్రిదివతోప్యుచ్చైరధస్థాపియా।
యాబద్ధాభువిముక్తిదాస్యురమృతంయస్యాం మృతాజంతవః॥
యానిత్యంత్రిజగత్పవిత్రతటినీ తీరేసురైస్సేవ్యతే।
సా కాశీత్రిపురారి రాజనగరీ పాయాదపాయాజ్జగత్॥

౨ క్షేత్రాణాముత్తమానామి హాయమపమయకాపిలోకే ఎశ స్మి। శ్రీ
స్వదిశ్యమ్ముక్తయ మఖిలపతాంయాద్య గాపణ్యాదీ॥ సాధ్వి
శ్వేశ్వరస్య త్రిభువన మహితాయాఖ్యతా రాజధానీ। రమ్యా కాశీ సకా
శీ భవతుహితకరీ భుక్తయే ముక్తయేనః॥ — — — — —

౩ శ్యానా షోడశ వర్షీ సుకరుణమూర్తిర్ధా నావరం। హ స్తౌ
భయం దదతిపృజనాః సస్యా సాంగిచుతే॥ యస్యాస్తత్త్వరణం
యస్యాః సంస్మృతా। యస్యాస్తాన్యభిగాన్మత స్వానాలం
ద్యాద్ధ్రిణం కాః॥ కాశీరహస్యే ౧౦ అధ్యాయః. — — — —

— — —

శ్రీ గంగాధ్యానము॥ కా ౩౨ అ॥

౧ చతుర్భుజాం త్రినేత్రాంచ। నదీనదని షేవితాం। ... స్య
౨ స్య। సంశోలద్దా త్రయష్టికామ్॥ ౨౮॥ పూర్ణకుంభ సితాంభోజ।
వర దాభయసత్కరాం॥ తతోధ్యాయేత్సుసౌమ్యాం చ చంద్రాయు
౩ త సమప్రభాం॥౨౯॥ చామరైర్వీజ్యమానాం ... శ్వేత ...
౪ పశోభితాం। సుధాప్లావితభూపృష్ఠాం। దివ్యగంధానులేపనాం॥ ౩౦॥
త్రైలోక్యపూజితపదాం। దేవర్షిభిరభిష్టుతామ్॥

శ్రీ మణికర్ణికాధ్యానము॥ కా ౬౧ ౮.

౧ చక్రపుష్కరిణీసైవ। ఖ్యాతా భువిమణికర్ణికా। ... సప్తవర్షా
లలనారూపధారిణీ॥

౨ చతుర్భుజారూపిణీ తత్ర। మణికర్ణికా। తస్యారూపం ...
మి। భక్తానాంశుభదంపరం॥

౩ యదగ్రేపధ్యానతః పుంభిః। రామస్నానసంధ్యాతః। ...
దేవీ। దృశ్యతే మణికర్ణికా॥

౪ చతుర్భుజా విశాలాక్షీ స్ఫురదిందీవరలోచనా। ...
... ంపుటా॥

౫ ఇందీవరవతీంవామాలాం। దధతీదక్షిణేకరే । వరోద్యతకరేసవ్యే। మా తులుంగ ఫలంశుభమ్॥

౬ కుమారీరూపిణీ నిత్యం। నిత్యంద్వాదశవార్షికీ। శుద్ధస్ఫటికకాంతి శ్చ। సునీలస్నిగ్ధమూర్ధజా॥

౭ జీవప్రవాళమాణిక్య। రమణీయరదచ్ఛదా। ప్రత్యగ్రకేతకీ పుష్ప। లస ద్ధమ్మిల్లమస్తకా॥

౮ సర్వాంగముక్తాభరణా। చంద్రకాంత్యం శుకావృతా। పుండరీకమ యీంమాలాం। సశ్రీకాంబిభ్రతీహృది॥ — — — — —

౯ ధ్యాతవ్యానేనరూపేణ। ముముక్షుభిరహర్నిశం। నిర్వాణలక్ష్మీభవనం। శ్రీమతీమణికర్ణికా॥ — — — — — — — —

శ్రీవిశ్వేశ్వరలింగాత్మక స్వరూపధ్యానము. కా ౩౩౭.

౧ సర్వేషామేవలింగానాం। మౌళిత్వంకృత్తివాసనః। ఓంకారేశశ్శిఖా జ్ఞేయా। లోచనానిత్రిలోచనః॥ — — — — — —

౨ గోకర్ణభారభూతేశౌ। తత్కర్ణౌపరికీర్తితౌ। మధ్యేశమణికర్ణేశౌ। ద్వౌకరౌ దక్షిణేతరౌ. — — — —

౩ కాలేశ్వరకపర్దీశౌ। చరణావతి నిర్మలౌ। జ్యేష్ఠేశ్వరోనితంబశ్చ। నాభిర్వైమధ్యమేశ్వరః॥ — — —

౪ కపర్దోస్యమహాదేవ। శ్శిఖాభూషాశ్రుతీశ్వరః। చంద్రేశోహృదయంత స్య। ఆత్మావీరేశ్వరఃపరం॥ — — — —

౫ లింగంతస్యతుకేదార। శ్శుక్రంశుక్రేశ్వరంవిదుః। అన్యానియానిలింగా ని। పరఃకోటిశతానిచ॥ — — — —

౬ జ్ఞేయాన్యనినఖలోమాని। వపుషోభూషణాన్యపి। ద్వావేతౌ దక్షిణోహ స్తక్। నిత్యనిర్వాణదాహితౌ॥ — — —

౭ జంతూనామభయందత్వా। పతతాంమోహసాగరే॥ — —

—* కాశీమృతిమోక్షప్రమాణ వచనము. *—

కాశీ ఖండమునందు.

౧ బ్రహ్మజ్ఞానేనముచ్యంతే। నాన్యథాజంతవః క్వచిత్। బ్రహ్మజ్ఞానంతదేవాహం। కాశీసంస్థితి భాగినాం॥౧॥దిశామితారకంప్రాంతే। ముచ్యంతేతేన తత్క్షణాత్॥ — — — —

మత్స్యపురాణమందు.

౨ ఏకఏవ ప్రభావోస్తి। క్షేత్రస్యాస్యవరాననే। ఏకేన జన్మనాదేవి మోక్షంప్రాప్నుయ్యంత్యనుత్తమం॥ — — — —

పద్మపురాణమందు.

౩ తీర్థాంతరాణిక్షేత్రాణి।ముక్తిపుర్యశ్చనారద। అంతఃకరణసంశుద్ధిం। జనయంతిన సంశయః। వారాణస్యపిదేవర్షే। తాదృశ్యేవపరంతుసా। ప్రకాశయతి బ్రహ్మైక్యం। తారకస్యోపదేశతః॥ — —

తారకమనగా ప్రణవమనే యేర్పడినది.

కాశీ ఖండమందు.

౪ అనిలోమృగనాభిరేణుగంధై। రధికాశిప్రణవోపదేశకాలే।హరతేమరణశ్రమంనరాణాం। హరవామార్ధకుచోత్తరీయ జన్మా॥ —

కాశీ ఖండమందు.

౫ ఉత్తరందక్షిణంవాపి। అయనం నవిచారయేత్। సర్వోప్యస్య శుభఃకాలో। హ్యవిముక్తేమ్రియేతయః॥ — — —

సనత్కుమార సంహితయందు.

౬ రథ్యాంతరేమూత్రాపురీషమోర్వా। చండాలవేశ్మన్యథవాశ్మశానే। కృతప్రయత్నోప్యకృతప్రయత్నో। దేహావసానేలభతేచ మోక్షం॥—

పద్మపురాణమందు.

౭ భూమాజలేంతరిక్షేవా। యత్రక్వాపిమృతోద్విజ॥ బ్రహ్మాత్మైకత్వమాప్నోతి। కాశీశ కిరుదాహృతా॥ — — —

నాన్యత్రైవ మాత్రమపి నాస్తి మమాస్పదేస్మిన్। స్థానే సురేశ్వరి మృతస్య సయత్రముక్తిః। భూమౌ జలేవియతి వాశుచిమధ్యతో వా। సర్పాగ్నిద స్యుపశునిర్నిహతస్యజంతోః॥ ....

చతుర్విధమైన కాశిలో స్థలభేదమువలన ముక్తిభేద

ములనని పద్మపురాణమందున్నది యెట్లన్నను.

౮ చతుర్వేదవిశ్వేశ్వరక్షేత్రే। ప్రమీతో గర్భయాతనాం। నప్రాప్నోతి ముని శ్రేష్ఠా। శివేచ్ఛయా బ్రవీమివః॥ ... .

౧ కాశ్యాం మృతస్తు సాలోక్యం। సాక్షాత్ప్రాప్నోతి మానవః। తతస్సరూపతాం యాతి। తతస్సాన్నిధ్యమేవచ। తతో బ్రహ్మైకతాం యాతి। నపరావర్తతే పునః॥ ....

౨ వారాణస్యాం మృతో జంతుః। సాక్షాత్సారూప్యమశ్నుతే॥ తతస్సాన్నిధ్యమాయాతి। తతో బ్రహ్మైకతామియాత్॥ ....

౩ అవిముక్తే విపన్నస్తు। సాక్షాత్సాన్నిధ్యమాప్నుయాత్। తతశ్చిదానందమయే। బ్రహ్మణ్యేవ ప్రలీయతే॥ ....

౪ అంతర్గేహే విపన్నస్తు। సాక్షాద్బ్రహ్మాత్మకో భవేత్। సలోకతాం చ సారూప్యం। సాన్నిధ్యం చాపిసత్తమాః। కల్పంకల్పమవాప్నోతి। తతో బ్రహ్మాత్మకో భవేత్॥— — — —

కాశీఖండమందు.

౯ కాశీప్రాప్తిరయం యోగః। కాశీప్రాప్తిరిదం తపః॥ కాశీప్రాప్తిరిదం దానం। కాశీప్రాప్తిశ్శివైకతా॥ — — —

అని యిట్లు బహుగా నిరూపింపబడియున్నది. ఇందునుగురించి శ్రుతి వాక్యంబులును పెక్కు గలవుగాని యిది తెలుగుగావున నుదాహరింపమైతిమి.— — — — — —



కలియుగంబున గంగాతీర్థ మేతీర్థమని కూర్మ

పురాణ మందున్నది.

౧ కృతేసర్వత్రతీర్థాని। త్రేతాయాంపుష్కరంపరం। ద్వాపరేతుకు
రుక్షేత్రం। కలౌగంగైవకేవలం॥ — — — —

౨ జ్ఞానం కృతె మోక్షహేతు। స్త్రేతాయాంతచ్చవైతపః। ద్వాపరెతె
చయజ్ఞాశ్చ। కలౌగంగైవకేవలం॥ — — — — —

అన్యోద్దేశ కర్తవ్యగంగాది స్నానవిధి.

౩ మాతరంపితరంజాయాం। భ్రాతరంసుహృదంగురుం। యముద్దిశ్యని
మజ్జేత। పోష్టమాంశంలభేతవై॥ — — — — —

ప్రకారాంతరము.

౪ కుశప్రతికృతింకృత్వా। తీర్థవారిణిమజ్జయేత్। మజ్జయేచ్చయముద్దిశ్య।
పోష్టమాంశంలభేతవై॥ — — — — — —

(అందునుగురించిన పురాణమంత్రము.)

౫ కుశోసికుశపుత్రోసి। బ్రహ్మణానిర్మితఃపురా। త్వయిపూజితేసంజాతస్నా
తో। యస్యేదంగ్రంథిబంధనం। — — — — —

అహోరాత్రనివాస త్రిరాత్రనివాస

నిత్యనివాస- ఫలములు స్కాందపురాణమందు.

౬ అహోరాత్రంస్థిత్వాభవతి సుకృతీపాపరహితః। స్త్రిరాత్రంయస్తి
ష్ఠేత్సఖలుసుఖమోక్షైకనిలయః। నివాసంయొకుర్యార్వి తత విధి కారా
నుగుణితం। నవెత్యస్మాత్స్నానాత్పునరపి భవఖాన్తింతిసజుషః॥ — —

౭ మాసమేకంవసేద్యస్తు లబ్ధ్వాహోరోజి తేంద్రియః। స్నాతస్నాతవ్ర
తంచీర్ణం।దివ్యంపాశుపతంమహాతేజ స్త్వ మృత్యుభయంతీర్త్వా। గంగా
తపరమాంగతిం॥ — — — — — — —

౮ బహుకాలముషిత్వాపి। నియతేంద్రియమానసః। యద్యన్యత్రవిప

ద్యైః। దైవయోగాచ్చ్యుదిస్మితే। సోపిస్వర్గసుఖంభుక్త్వా। భూత్వా
క్షితిపతీశ్వరః॥ పునఃకాశీమవాప్యార్త్యై। విందేన్నిశ్రేయసం పరమ్॥
౯ లతాకాపితరుఃకోపి। కాశ్యాంనశ్చర్యదంపతీ। సాచాపన్నాసచస్థాణు
దదాతేవాంఛితంఫలమ్॥
౧౦ యస్తుపశ్యేశ్వరందృష్ట్వా। హత్యాస్త్రీత్యపివిపద్యతే। తస్యజన్మాంతరేమో
క్షో। భవత్యేవనసంశయః॥
౧౧ అన్యానిముక్తిక్షేత్రాణి। కాశీప్రాప్తికరాణిహి। కాశీంప్రాప్యవిము
చ్యంతే। నాన్యథాతీర్థకోటిభిః॥
౧౨ ప్రయాగాదప్యవిముక్తం। తీర్థరాజాద్విశిష్యతే। యథావిముక్తేని
ర్వాణం। నతథాక్వాప్యసంశయమ్॥
౧౩ తీర్థానిసర్వాణిపురశ్చసర్వా। స్తథాశివస్యాయతనానిషష్టిః। న
ద్యోనగాస్సరస్సాగరాశ్చ। దేవాస్సమస్తామునయశ్చసర్వే। వసంతి
కాశ్యాంసతతంస్వశుద్ధయే। విశ్వేశ్వరస్యాంఘ్రిభక్తిముక్తజన్మనః॥
౧౪ ప్రసంగతోపియన్నేత్రపథమానందకాననం। జాతంతేత్రనజాయం
తే। నేషోరగపితృకాననం॥

అని యిత్యాది మహిమలు పెక్కుగలవు.

శ్రీకాశిలో సర్వదా దొరకెడు పక్వాన్నముల పేళ్లు.

౧ పూరీ.	౭ మలాయిపూరీ.
౨ కచోరీ.	౮ మాల్ పువ్వా.
౩ మోయిన్దార్ కచోరీ.	౯ ఖీర్.
౪ కఢీ.	౧౦ కేసరంభాత్.
౫ ఫులోరీ.	౧౧ లడ్డూ.
౬ పూరణపూరీ.	౧౨ జిలేబీ

౧౩ ఇమ్రతీ.
౧౪ పేనీలడ్డూ.
౧౫ దల్ లడ్డూ.
౧౬ ముద్గక్ లడ్డూ.
౧౭ మోతీచూర్ లడ్డూ.
౧౮ మాలాములడ్డూ.
౧౯ కోవాలడ్డూ.
౨౦ పాంచమేవాలడ్డూ.
౨౧ ఫేనా.
౨౨ సందేశ్.
౨౩ చంద్రపురీ.
౨౪ లాల్ మోహన్.
౨౫ గులాబీజామ్
౨౬ ఖస్తాఖుస్తు.
౨౭ గుప్ చుప్.
౨౮ మోహన్ భోగ్.
౨౯ తాల్ మిస్రీ.
౩౦ రేవుడీ.
౩౧ కడాప్రసాద్.
౩౨ గట్టా.
౩౩ గులాబ్ గట్టా.
౩౪ కోహడాపాగ్.
౩౫ మొలాయిబీదానా.
౩౬ పోస్తాదానా.
౩౭ కోవాబర్ఫీ.
౩౮ గరీబర్ఫీ.
౩౯ మెయదార్ బర్ఫీ.

౪౦ రాబిడీ.
౪౧ బాసుందీ.
౪౨ లచ్ఛేదార్ కోవా.
౪౩ ఫేనాబరా.
౪౪ ఖాజా.
౪౫ ఖజలా.
౪౬ ఫేనీ.
౪౭ బాలూసాయ్.
౪౮ అక్ బరీ.
౪౯ టికియా.
౫౦ హల్వాసోహన్
౫౧ మైసూర్ పాక్.
౫౨ బుడియాకా కాతా
౫౩ నాన్ కాతాఈ.
౫౪ మీఠా సేవ్.
౫౫ ఖజూరి.
౫౬ ఖుర్మాన్.
౫౭ ఘీవర్.
౫౮ నిమ్కీన్ సేవ్.
౫౯ నిమ్కీన్ ఖుర్మా.
౬౦ నిమ్కీన్ బూందీ.
౬౧ దాల్ మోఠ్.
౬౨ పకోడీ.
౬౩ ఖురన్.
౬౪ నిమ్కీన్ పకుడీ.
౬౫ హల్వాసుసర్ టీ.
౬౬ దల్ దల్.

౬౭ బాదామీహల్వా.
౬౮ కకలీహల్వా.
౬౯ సూరణహల్వా.
౭౦ గా[illegible] రఖిద్దూహల్వా.
౭౧ [illegible]యీహల్వా.
౭౨ సకర రకందహల్వా.
౭౩ ఆలూహల్వా.
౭౪ ఓసగహల్వా.
౭౫ సింగాడాహల్వా.
౭౬ అదరక్ మురబ్బా.
౭౭ ఆమ్లామురబ్బా.
౭౮ హరా[illegible]మురబ్బా.
౭౯ కేవుగాముర‌బ్బా.
౮౦ నరంగీమురబ్బా.
౮౧ కోహలామురబ్బా.
౮౨ హర్పా రేవుడీమురబ్బా
౮౩ ఆమ్మురబ్బా.
౮౪ నింబూషర్బత్.
౮౫ నరంగిషర్బతు.
౮౬ కేవులాషర్బతు.
౮౭ ఖైతాషర్బతు.
౮౮ సహతూతుషర్బతు.
౮౯ అనారుషర్బతు.
౯౦ బేదానాషర్బతు.
౯౧ సుగంధీషర్బతు.
౯౨ రతుఫురుస్ షర్బతు.
౯౩ గులాబీషర్బతు.
౯౪ గుల్కండ్.
౯౫ అచారు.
౯౬ ఉమఅచారు.
౯౭ ఆమ్లాఅచారు.
౯౮ ఆమల్తాస్ అచారు.
౯౯ ఖైరుఅచారు.
౧౦౦ నీంబూఅచారు.
౧౦౧ నరంగీఅచారు.
౧౦౨ ఖీరాఅచారు.
౧౦౩ సతువా.
౧౦౪ గుడ్ధనియా.
౧౦౫ చబీనా.
౧౦౬ బిడువా.
౧౦౭ లాయీ.
౧౦౮ మాటమేను ఈ మొదలైన

పక్వాన్నములు, మిఠాయీలు, హల్వాలు, మురబ్బాలు, షర్బతులు, ఫలాహారములు, ఊరుగాయలు వగైరాలు ధనికులు మొదలు దరిద్రులవఱకు నెట్టివారికట్టి వెలగలవి వలసినన్ని యెప్పుడును దొరకుచుండును. గొప్ప గొప్ప తడలకు (సంతర్పణములకు) సైతమొక్కొక దుకాణదారుడే యిన్ని యియ్యగలడు.

యాత్రాచరిత్ర.

దశాశ్వమేధఘట్టము మొదలు బిందుమాధవఘట్టము దాటువఱకు పట్టణము బహు సుందరముగానున్నది. అందు రామఘాటు మొదలు హర్గాఘాటువఱకు ౫౦ ఘట్టములు లక్ష్మీస్థానములై సకలపదార్థసంపన్నములై యాత్రా యాత్రా జనసమ్మర్దము కలిగి కన్నులపండువుగా ప్రకాశించుచున్నవి. సప్తభూమికాభవనసంపత్తి (ఏడంతస్తుల మేడలసొంపు) ఇందే చూడవ- యును బొంబాయిలోని మేడలు దాసుమయములు, ఇందలి విశాలాలయములు ఇంతయు భేదము — అనేకయోగీశ్వరులు, అనేకగృహస్థులు, మొదలైన నాల్గువర్ణములవారు ముక్తికాములై యుండునివసించియున్నారు.

చిరకాలమునుండియు నిందుండెడుసిద్ధుడు (అవధూత) సిద్ధిబొందిన పైని తత్తుల్యముగా శిలావిగ్రహములు, చిత్రపటములు, ఫొటోగ్రాపులు, పుట్టినవి వెలకుదొరకును.

ఇప్పుడు లోలార్కఘట్టములో- శ్రీభాస్కరానందస్వామియను పేరుగల యొకయవధూత- దిగంబరుడుగానుంచుండగా- శ్రీవారితో మేమునుబోయి దర్శనము చేసినారము కొన్ని మహావాక్యములతో వారితో సంభాషణంబును జరిగినది- శ్రీవారు వారినారాధించిరి వారు శ్రీవారి యోగ్యతకు సంతసించి యాశీర్వదించిరి.

రాజఘాటుదరిని గంగానదిపైని కట్టినలోహమార్గము మిక్కిలి బలువుగాను, సుందరముగాను, కనంబడినట్లు మరియెందును కనబడలేదు.

ఉషఃకాలము మొదలు రాత్రిజాము వఱకు సందె ఘట్టములయందు జూచినను స్నానము నవకాశముగలుగనంత సమ్మర్దముగా నుండును.

ఇది ముక్తిస్థానముగనుక- మృతకళేబరములను- శ్మశానఘట్టమునకు గొంపోవునపుడు రామనామసత్యహై అనుచుందురు- అస్థిశవములు తటస్థములగునప్పుడు ప్రాజ్ఞులైనయతులుసైతము ముక్తిసాధక పరమశరీరము పవిత్రమని దిగ్గున లేచి నిలుచుండుటగలదు.

బలురాతిపలకలతో గుడిసెలెనొక పెట్టె తయారుచేసి సిద్ధిబొందిన

యతులశరీరములనట్టి పెట్టెలయందుంచి పైపలకదిబ్బవరకు- పరిగానిల్పిన రెండుపడవలసంధియందీ జాలిపెట్టెలనుంచి కట్టి- యుక్తకాలికవలకు గం గలోనుండిగొంపోయి ఆగంగలోసదరుపెట్టెలను దిగవాకుచురు అంతేగా ని ఖననము సేయుట కనంబడ లేదు.

పిపీలికాదిసమస్తప్రాణులకు శ్రీకాశిలో ప్రాణోత్క్రమణవేళను శ్రీవిశ్వేశ్వరుఁడు కుడిచెవిలో తారకోపదేశం బొనర్చుననియు అట్టియే ప్రాణియు న ముక్తినొందుననియు శ్రుతిస్మృతీతిహాస పురాణాదులయందున్న ది- ఇందునుగురించిన కొన్నిప్రమాణవచనంబులు మొదటనె వ్రాసియుంటి మిగదా. ... ...

కాశీగంగ, కాశీశివనిర్మాల్యము, కాశీభస్మము, కాశీమృత్తిక, కాశీబి ల్వము, ఈదేశమునకు తేగూడదనియు- అట్టిపి తెచ్చుట జ్ఞానాజ్ఞానకృతంబై నచో ప్రయాణసరోధాది ప్రత్యవాయంబులుగలుగుననియు ప్రసిద్ధినిబట్టి యాత్రికులు దేశములకు బైలుదేరునపుడు యిందుగానట్టి వితమయొక్క లేకుండ శోధించుకునియ్యే బయలుదేరుదురు. ... ...

బిందుమాధవఘట్టములో మహోన్నతములై చాలాయెత్తుగనుండెడు స్తంభములురెండును ఔరంగజేబ వెంటనవారు శ్రీబిందుమాధవస్వామి వారి దేవాలయమునుకొట్టి కట్టించినవి- వీని నేఘట్టమునుబట్టి బిందుమాధవ స్తంభములందురు. .. ..

బుడువామంగలిలో ప్లవోత్సవము తాడు సాయంకాలమందు శ్రీబొబ్బిలి మహారాజావారు, శ్రీవిజయనగరపు మహారాజావారు, పడవలెక్కి గంగలో విహరింపుచు గంగలో రాత్రి యనేకములైన పడవలలో సంమర్ద ముచేత తమపడవలురెండును కలసినందున శ్రీవిజయనగరపు మహారాజా వారు అప్పటికి శ్రీకాశిమహారాజావారి పడవమీదనుండియున్నను శ్రీబొబ్బిలి మహారాజావారిని చూచినతోడనే వీరిపడవమీదికి చప్పునవచ్చి వీరిక్షేత

41

మా పడవనీటికి తోడ్చుకొనిపోయి కూర్చుండి కొంతసేపు ముచ్చటించి- ఆ పిమ్మట యీవలిబాసకు వారువిచ్చేసిరి.—ఆ నాడు పడవయెక్కిన-నది మొదలు విడచువఱకును శ్రీవారు గంగాప్రీతిగా వెలిగించిన కర్పూరపుటారతులెన్ని న్నియనరానివై ప్రకాశించినవి. . ...

శ్రీకాశిలో- యిత్తడితోను రాగితోను- రాగియిత్తడి జోడించిన రేకులతోను- తయారుచేసిన పాత్రలు- అనగా గిండీలు- గగరాలు- అన్నపూర్ణలు భాగీరథులు విశ్వేశ్వరములు- గంగాజమునలు- గంగాసాగరములు మొదలైన పేళ్లపాత్రలు- తబుకలు- వగైరా మఱికొన్ని వింతవింత వస్తువులు, బనారసుబట్టలు, శాలువులు, రత్నాలంకారములు, పుస్తకములు, రుద్రాక్షలు, ఉత్తరయజ్ఞోపవీతములు, సాలగ్రామములు, దేవతాప్రతిమలు వగైరా బహుపదార్థములు వలసినన్ని తగిన వెలకు దొరకుచుండును.

కాశీయాత్రకుబోవువారు కాశిలో ప్రవేశించినది మొదలు దర్శనమునకుబోవువఱకు దినమునకొకటిచొ॥ గవ్వలుపట్టుకునిపోయి శ్రీవనదుర్గాప్రాంతమందున్న కొడీబాయీగుడిలో పడవేయుట యొక యాచారముగానున్నందున పెక్కండ్రట్లనే కావింపుచుందురు. ... ...

వనదుర్గాదర్శనమునకు బోవునప్పుడు- ఆచెంతనేయున్న యంగళ్లలో సెనగలు పటాణీగింజలు వగైరాలు కొని గుడిదర్వాజాయొద్ద పారబోసి లోపలికిపోయి రావలయునుగాని లేనిపక్షమందు కోతులు మిగుల నిరోధింపుచుండును

శ్రీకాశిలో శక్తికొలంది యాత్రలుగావించి యొకనాడు ఘడియ ఒకటుండగా బయలుదేరి వ్యాసకాశిలోనున్న శ్రీకాశీమహారాజావారికోటలప్రక్క గంగచెంతనున్న పడమరదర్వాజాగుండాపోయి లింగాకారముగానున్న శ్రీవ్యాసులవారి దర్శనముచేసివచ్చుటయు శిష్టాచారముగనుక మేమట్లనే చేసితిమి,

మణికర్ణిక మొదలు బ్రహ్మఘట్టమందున గంగాపుత్రులు విభూతి- గంధము- గోపీచందనము- వగైరాలును- బిల్వతులసీపుష్పాదులును- యాత్రికులకు యాచించకనే యిచ్చుచుందురు యాత్రికులున్నన్నిదినములు తప్పక యిచ్చుచుందురు వీరు దేశమునకు బోవునప్పుడు తమతమశక్తికొలంది అణా మొదలుగా నెంతయిచ్చినను కొసరక సంతసింతురుగాని నిర్బంధించరు.

ఘట్టములయందు గంగలోపలికి బల్లకట్లుకట్టి మీదను పందిళ్లు వేసియుంతురు గనుక స్నానముచేసి వలసినంతసేపు జపముచేసికొనుటకు బహుయుక్తముగానుండును.

ప్రతిసాయంకాలమందు సరేకదా- కార్తికాదివిశేషకాలములయందు గంగాతీరమందుగాని- చిన్నప్రమిదలతో గంగలోగాని వెలిగించు దీపపరంపరలు భూలోకాగత నక్షత్రపరంపరలవలె నేత్రోత్సవముగా ప్రకాశింపుచుండును.

వేసవిలో ఘట్టములయందును- అవి మొదలు కొంతవఱకు వీధులయందును పందిళ్లు వేసియుంతురు- అవి లేనియెడల శిలాసోపానములుగనుక యెండకాలి రాశక్యమేకాదు.

తురుష్కులు వగైరా కొందఱుతప్ప తక్కిన యావద్వర్ణములవారు శ్రీవిశ్వేశ్వర కేదారాదిలింగములను స్పృశించి యభిషేకించి పూజింపుచుందురు

(ఇందుకు ప్రమాణము.)

(శ్లో) బ్రాహ్మే ముహూర్తే మణికర్ణికాయాం స్నాత్వా
సమారాధయ స్వయమేవ॥ అస్పృశ్యసంస్పర్శ వి
శోధనాయ। కలౌ నరాణాం కృపయాహితాయ॥

అనియిట్లు బ్రహ్మవైవర్తపురాణమందున్నది.

(ఇదిగాక)

శ్లో॥ స్నాపయిత్వా విధానేన। యోలింగస్నపనోదకం। త్రిఃపిబేత్త్రివిధం పాపం। తస్యేహాశు నశ్యతి॥ ... ...

అని కాశీఖండములోనున్నది గావున శ్రీవిశ్వేశ్వరాభిషేక గంగాతీర్థము నిప్పుడువారు గోరినయెడల కాయికవాచికమానసికదోషశాంతి యగునని నమ్మి శిష్టులు పైతనట్లనే గావింపుచుందురు. —

మహాశ్మశానములో శవము కాలని దినంబును శ్రీవిష్ణుపాదముమీద పిండము పడని దినంబు నుండబోదని పెద్దలందురు.

శ్రీకాశిలో పెక్కండ్రు పెక్కుసత్రంబులుంచి యుండిరి. దానిలో నిప్పుడు నాటుకోటి సత్రము నేటుగానున్నదందురు. యీనాటుకోటి సత్రము లిచ్చట నేకాము. ఆసేతుహిమాచల మధ్యమందే క్షేత్రమందున్నాసిల్లనే యుండునని వింటిమి.

(మఱియును.)

శ్లో॥ శుక్లైత్వేతత్సుతమరుజంహి సార్వభౌమం। భాగాహిదిగ్దయితే
షట్ప్రయాతే। వస్వక్షిగ్రహశశిభిఃప్రమాణవర్షే। విశ్వేశోస్యపథ
ఇభిస్సమర్చితోభూత్॥

అని శ్రీవిశ్వేశాలయ బహిర్ద్వారవామభిత్తికయందు శిలాక్షరములుగా వ్రాయబడియున్న శ్లోకము కరీటాచర్చనాకాలము నెఱింగింపుచున్నది.

శ్లో॥ వర్షేచహేమలంబ్యాఖ్యే। మాసేశ్రీమతికార్తికే। శుక్లపక్షే
చతుర్దశ్యాం। మరుణాభ్యుదయంప్రతి। మహాదేవతిథౌబ్రాహ్మే। ము
హూర్తేమణికర్ణికే॥ నివాసస్థానతోభ్యేత్య।సాధర్మంవిశ్వనాథేశ్వరైః।
స్నాత్వావిశ్వేశ్వరోదేవ్యా। విశ్వేశ్వరమపూజయత్। తతఃప్రభాతేవి
మలే। స్నాత్వాపూజాంమహోత్సవాం। దండపాణేమహాధామ్ని। వ
నేస్మిన్ కృతపారణః॥

అని సనత్కుమార సంహితయందున్న శ్లోకంబులను బట్టిచూచినచో విక్రమశకము తెలియబడదుగాని హేమలంబిసం॥ కార్తికశు ౧౪

సోమవారమునాఁడు శ్రీవిశ్వేశ్వరప్రతిష్ఠ జరిగినట్టు కనంబడుచున్నది— కాబట్టియే ప్రతి కార్తికశు ౧౦ రకని- శివరాత్రియందువలెనే విశేషోత్సవములు జరుగుచుండును. — — — — — — — — — — —

ఫాల్గుణశు ౧౦కి- మహాపూజయని యొక విశేషోత్సవము జరుగును నాఁడు వేనవేల ప్రజమేళా కూడుదురు- నాఁడు శ్రీవిశ్వేశ్వరునకు నవరత్న ఖచితకవచము- పంచముఖములు- కోటికూపాయీలు విలువగల కిరీటము- అలంకరించి సన్నిధియందు విశేషాలంకారములుంచి యుందురు- ఆనాఁడు దివారాత్రములయందు బహుసమ్మర్దముగా నుండును. — — —

విక్రమసం॥ లో సదరు మహోత్సవము కన్నులారజూచి కృతార్థులమైతిమి గాని యిప్పుడది తెలుపఁబడలేము.— — — — — — —

శ్రీకేదారేశ్వరాలయములో కొన్ని వాహనములు- కొన్ని వాద్యములు నున్నందున- మనదేశమందువలెనే పూజాభోగములును సుడిమట్టు వాహనములతో నుత్సవంబులును జరుగుచుండును. — — — — —

ధనికులు- మహారాజులు మొదలైనవారు దేశాంతరములనుండివచ్చి- శాస్త్రప్రసంగములు- వేదపారాయణలు- మొదలైనవిచేయించి శాస్త్రజ్ఞులకు వైదికులకు- తుదకు బ్రాహ్మణమాత్రునకు- యథాధికారముగా సత్కారింపుచుందురు. — — — — — — — — — — —

(శ్లో) విప్రైశ్చ స్థాపితైః కాశ్యాం। త్రైలోక్యే స్థాపితం భవేత్। త్రైలోక్యే స్థాపితే విప్రాః ప్రీయే మహం సచరాచరః। తస్మాత్కాంచిద్యథాశక్త్యా కుర్యాద్విప్రో యథావసేత్। జ్ఞేతే కృతానాం పాపానాం। ప్రాయశ్చిత్తమిదం స్మృతం॥

(అని బ్రహ్మవైవర్తపురాణమందును)

(శ్లో) శివాయతనలక్షాణి। విష్ణోరాయతనానిచ। కృతాని తేనవిప్రేంద్రా। స్థాపితో బ్రాహ్మణోయది। వర్షాశనంతుయోదద్యాత్

యాత్రాచరిత్ర.

గృహంసీదతు కుటుంబినే। యావంత్యబ్దాని తద్వంశే। యుగాని ది
వి మోదతే॥

(అని కాశీరహస్యమునందును.)

(శ్లో) వస్తుకోటి గుణంపుణ్యం। కాశ్యాంవాసయితుః నృణాం। అత్రా
సంసారి ముద్దిస్యా। తౌద్వౌ వాసయితా యతేః॥

(అని సనత్కుమార సంహితయందును.)

(శ్లో) బ్రాహ్మణం క్షత్రియంవాపి। వైశ్యం శూద్రమథాపి వా। యం
వాకం వాపి వా బ్రహ్మన్। శివభక్తిపరాయణం। యో గత్వా మో
పదేశాద్వా నగర్యాం వాసయేదితియత్నతః। యావత్స్వవసతేత్రత్ర। తా
వత్తత్ఫలమాప్స్యవై॥

(అని కాశీదర్పణగ్రంథమందును.)

ఉన్నదిగావుననే- కొందఱుపుణ్యశీలురు- ముముక్షువులైనవారికి తగినజీవనమునొసగి శ్రీకాశిలో నివసింపజేయుచున్నవారు.

ఇటుగాక జీర్ణోద్ధారము- శివలింగాదిప్రతిష్ఠ- శ్రీకాశిలో జేయువారి సుకృతమింతింతయని చెప్పనలవిగాదుగదా.

బృహత్పంచక్రోశయాత్రా చిత్రపటములు- అంతర్గృహయాత్రా చిత్రపటములు మొదలైనపటములు ముద్రించియమ్ముచుందురు గావున మేమునుకొన్నికొని సంగ్రహించి తెచ్చితిమి.

దశాశ్వమేధము మొదలు రయిలుస్టేషనులవరకు విశాలములైన రోడ్లుంగలవు-- తక్కిన గల్లీలోవలు యథోచితముగా నున్నందున తొడుతొక్కుడు గానుండును.

కాశీదేశవాసులు గంగాదిపూజలు ముందుగాజేయక శుభకార్యములనుజేయరు— ఇదిగాక గంగాఘట్టమునకువచ్చి- జేగంగామాయికిజేఅని గంగకు నమస్కరించి గంగాజలము ముందుగా శిరసావహించి కష్టనష్టకొనత

ర్పాత స్నాన పానాషు లాసరింతురే కాని పామరులవలె సరాదరముగా ము నుండరు.

ప్రక్షిప్త గ్రంథపాఠాదిదోష దూషితములు గాని పురాణములు ధర్మశాస్త్రములు మొదలైన గ్రంథము లుత్తరదేశమునందును విశేషించి కాశియందును మాత్రము గలవనవచ్చును- అనాదివిద్యాస్థానము గనుక బహుపురాతనప్రతులు సంగ్రహించి యుంచుటం బట్టి పూర్వోక్త దోషదూషితములు కానేరవని యింతదృఢముగా వ్రాయుటకు కారణమైనది. — — — — —

ఎట్టి వారికి కట్టిసాంగత్యమే యుండుసంభవింపుచుండును గనుక వాసనానుగుణంబుగా యాత్రికులు సంచరింపుచుందురు. — — — — —

అహల్యాబాయి యనునొక భక్తురాలి యొక్క ద్రవ్యము బహుక్షేత్రములయందును తీర్థములయందును విశేషించి యీ మహాక్షేత్రమునందును సత్రములకు- సదావ్రతములకు- నానాకోన్ని ధర్మకార్యములకు-వినియోగపడుటయేకాక- శ్రీకాశీవిశ్వేశ్వరాలయమునకు నిలువెత్తునకుపైనుండి శిఖరమువరకు గుడియొక్క చిత్రపుపనులు కనబడి పొంగారునట్లు శృంగారముగా బంగారపు రేకు పొదుగుటక్రింద వినియోగపడినదనివింటిమి. — — —

—(౦)—

ఇట్టి మోక్షస్థానంబైన శ్రీకాశినుండి బైలుదేరి శ్రీవారు తమపాలకి జననిగారైన శ్రీబొబ్బిలి మహారాణీవారికి గయలో యథాశాస్త్రముగా శ్రీవిష్ణుపాదాబ్జములయందు పిండదానంబొనర్చుటయే కాక- తమ పరివారజనులచేతనైనను తత్తత్పితృప్రీతిగా పిండదానాదులు చేయించి శ్రీకలికాతా మహారాజధానికి దయచేసినారు. — — — — — — —

శ్రీవారిదివరలో నే పితృకార్యములు జరిగించినను యీదఫాలో మాతృశ్రాద్ధము శ్రీగయలో జరిగించుటకే దయచేసినారు. — — — —

శ్రీకాశినుండి వారు బైలుదేరినదినమందు వారి పంచక్రోశయాత్రాపూర్తికిగా వారుకోరినందున కృతజ్ఞుండనై నేను- వారికి పతిగా- ౧౦౦౦ నూట

మొదటిమూడును శ్రీమదన్నపూర్ణా ప్రదక్షిణములు చేసినాడను — —

అన్నపూర్ణా ప్రదక్షిణములు భూప్రదక్షిణతుల్యములనియు పెద్దలనిరి.

శ్రీవారింత ముందే శ్రీమదయోధ్యకు దయచేసిరిగావున వేము వారి సెలవునుపొంది యీదిగువ వ్రాసినప్రకారముగా నయోధ్యకు చేరితిమి.

మార్చి తే ౩ ది- కాశినుండి యయోధ్యకు. — — — — —

రు ౦ ౪-౦ బసనుండి రయిలుస్టేషనువరకు బండిబాడిగ- — — —

౧ ౮ ౯ జనంకి రయిలుచార్జి- — — — — — — — —

౦ ౩ ౦ రయిలుస్టేషనునుండి యయోధ్యలో బసవరకు బండిబాడిగ

౧-౯౨-౯

యీచో॥ యిచ్చిబయలుదేరి- శ్రీమద్రామావతారస్థలమై- విరాట్పురుషునకు మస్తకస్థానీయమై ముక్తిస్థానములైన సప్తపురములలో మొదటిదై- సరయూదక్షిణతీరమందు మీనాకృతిగా ప్రకాశింపుచున్న శ్రీమదయోధ్యామహాక్షేత్రములో ప్రవేశించి- తీర్థవిహితకృత్యములుతీర్చుకొని- శ్రీవారిసెలవుప్రకారము- జవాహిరిలాలాయనెడు పండాయింటికిబోయి తదీయులైన జవానులతో శ్రీరామలీలావిగ్రహములనన్నిటిని సేవించి - మరియు నాడు- ప్రధానమైన విష్ణుహరిమందిరమునకుబోయి- మహారాష్ట్రబ్రాహ్మణునిచేత యథావిధిగా శ్రీసీతారామసువర్ణ పాదలాంఛనములకు ప్రాణప్రతిష్ఠచేయించి- తగినపూజాసత్కారములు గావించి- శ్రీవిష్ణుహరివిగ్రహపాదస్పర్శనరూపసంస్కారసంపన్నములైన సదరు సువర్ణపాదలాంఛనములకు విక్రమార్కప్రతిష్ఠితసువర్ణశ్రీరామమందిరమునకుబోయి తదీయపాదస్పర్శముంగూడజేయించి తరువాత బసకువచ్చి షోడశోపచారపూజచేసి స్వర్గద్వారఘట్టమందు స్నానాదికృత్యములు మరలనొనర్చివచ్చి భోజనానంతరమందు రయిలుగుండా శ్రీకాశికిజేరినారము. — — —

శ్రీరాములవారినాటి యయోధ్య సరయూనదిలోని మగ్నమైనదట- దా

స్నానాలూను కొన్ని ఘట్టములు కొన్ని మందిరములు ప్రక్కనా యోధ్యకు పడమరగా ౨౧౩ నైశృంగోన్నవి- ఇచ్చటవలెనే అచ్చటమైతము యాత్రికులు తీర్థమును కృత్యములు జరిగింపుచుందురు. — — — — — —

(ప్రసిద్ధ అయోధ్యా సరయూఘట్టములు)

౧ గోప్రతారఘాట్. — — — ౬ స్వర్గద్వారఘాట్. — — —
౨ భరతఘాట్. — — — ౭ విభీషణఘాట్. — — —
౩ లక్ష్మణఘాట్. — — — ౮ వసిష్ఠఘాట్ — — — —
౪ శత్రుఘ్నఘాట్. — — — ౯ వాల్మీకిఘాట్. — — — —
౫ హనుమానఘాట్. — — ౧౦ సుగ్రీవఘాట్ — — —

అవి యుక్తి నామధేయములతో పెక్కుఘట్టములున్నవి. — — —

సరయూనదియందున్న పవిత్ర క్షేత్రము కొంచము సుందరముగానున్నది గాని శకునయూరు సాధారణముగానున్నది. — — — — —

నాగేశ్వర- చంద్రశేఖరాది శివమందిరములు పెక్కుగానున్నవి— ఇన్ని మందిరములును బహున్నతముగానున్నందున- చూడ వేడుకగానుండును.

వానిలో శ్రీహనుమన్మందిరము అయోధ్యకోటయొక్క యాగ్నేయపు బురుజన్న ప్రసిద్ధిగల యొక యున్నతస్థలమందున్నది- అందులో సువర్ణమయిమైన యొక హనుమద్విగ్రహమున్నది యీక్షేత్రములో శ్రీరామభక్తకన్న హనుమద్భక్తి యెక్కువగా ప్రజలకేమి తత్ప్రాంతదేశస్థులకేమి- తుదకు వారినిమాది యాత్రికులకేమి కలిగియున్నందున- నిరంతరము బహుసంమర్దముగానుండును అచ్చటనే కొన్ని యంగళ్లున్నవి భోగరాగములకు భోజనమునకు తగినపదార్థములు సమృద్ధిగాదొరకును అయోధ్యామాహాత్మ్యాది గ్రంథములు తులసీరామాయణాది భాషాగ్రంథములు- పటములు విగ్రహములు- వగైరాలు వెలకు దొరకును. — — — —

శ్రీరామ లక్ష్మణాది విగ్రహములు బహుసుందరముగా తయారుచేసి యమ్ముచుందరు. — — — — —

యాత్రా చరిత్ర.

ఈ యయోధ్యలో మిక్కిలి మహాత్మ్యము భక్తియు గలవై రాగుల మ ఠములు బెన్కగానున్నవి. — — వా —

పూర్వము విక్రమసంవత్సరములో సకుటుంబముగా నేను శ్రీ కాశీ యాత్రకువచ్చి - వృష సం॥ చైత్రశుద్ధ ౯ కి అనగా శ్రీరామనవమికి - యయోధ్యకు వచ్చినప్పుడు యాత్రార్థులైన కోటికధికముగా ప్రజవచ్చి క్షేత్రములో కిదంబ మెదిలవరకుగాకుండుటనుజూచి శ్రీసర్కారువారు నాల్గువైపుల నున్న రస్తాలు బందు చేసి - అంతకధిక ప్రజరాకుండునట్లు నిరోధించబట్టె యున్నారు జీవించుట కవకాశమైనది. అప్పుడు సరయూనదీ తీరమందున్న వైకుంఠస్థలము మేడలమీదినుండి చూచినవారికి కనుచూపుమేర ప్రజాభూయిష్ఠమై యిసుక కనబడలేదు - పడవలుబందు చేసినందున వారలయోధ్యకు రాజాలక - అక్కడనుండి యుక్షేత్రమునకు మొక్కి పోయిరి - ఇది కన్నులారా జూచి యుంటిని - కాబట్టి యాత్రాదినములు కాని యాదినములలోనే యింత సమ్మర్దము గలిగియుండగా యాత్రాదినములలో నెట్లుండవచ్చునో బుద్ధిమంతులూహింపుడు. — —

—*(ఇదిగాక)*—

శ్లో॥ విష్ణోఃపాదమవంతికాం। గుణవతీంకాంచీంచకాంచీంపురీం। నాభౌ ద్వారవతీంవదంతి। హృదయేమాయాపురీంయోగినః॥ గ్రీవామూలముదాహరంతి మధురాం। నాసాగ్రవారాణసీ। మేంద్ర్యస్తాం వదంవదంతి మునయో యోధ్యాపురీంమస్తకమ్॥

అని యిత్యాది మహిమ, రుద్రయామళమునందలి యయోధ్యా మాహాత్మ్యములో ౨వ యధ్యాయములో ౫౭వ శ్లోకము మొదలుగా చెప్పబడియున్నది. — డా — —

—(ఇచ్చటి సంకల్పము.)—

వింధ్యస్యోత్తరావర్తాంగత కోసలదేశే, ప్రమోదవనే। నంది

గామె॥ సారస్వతక్షేత్రే। బ్రహ్మమానససతీర్థే। అయోధ్యాయాం। సరయూదక్షిణాభిముఖే। పూర్వవాహిన్యాం। స్వర్గద్వారే। విక్రమశకే। బౌద్ధావతారే। త్రయ * సన్నిధౌ. సరయూమహానదీస్నానమహం కరిష్యే॥ అనియాచా॥ సంకల్పము చెప్పుచుందురు. — — — — —

శ్రీరాములవారు వనవాసమునకు వెడలినలీలలుమాత్రముతప్ప తక్కిన లీలలు అనగా- పుత్రకామేష్టి మొదలు అవతారసమాప్తివఱకు యావల్లీలలను సూచింపుచున్న విగ్రహములలో సుందరములైన మందిరములున్నవి-- అందులో కొన్ని సేవించితిమి. — — — — — — — —

సరయువులో తాబేళ్లు విశేషించికలవు. — — — — —

పంచద్రావిడులు పంచగౌడులు నివసించియున్నందున యాత్రికులు జరిగించు తీర్థశ్రాద్ధాదికార్యములు యథావిధిగా జరుగుచుండును. — —

యీచోట- కోతులు విశేషించికలవు గనుక యిళ్లు- మేడలు నాదినవే కాని పెంకుగాని- పూరిగాని వేసినవిలేనే లేవు. — — — —

మనదేశమందు విశాఖపట్టణాదిస్థలములలో బుడ్డలు బూరగాళ్లు తరుచైనట్లు యీప్రాంతమందును విశేషించి యిక్కడను లంబగళములుగలవారు తరుచుగాగలరు. ... ...

స్త్రీపురుషులు సాధారణసౌందర్యముగలవారైయున్నారు. — —

ఇట్టి యయోధ్యను సాధ్యమైనంతవఱకును కన్నులారా జూచి-మఱల శ్రీకాశికివచ్చి- నిత్యయాత్రాదికృత్యములు తీర్చికొని- కావలసిన సామానుకొని- సంగ్రహించికొని- శ్రీవారి సెలవు పరికారము బ్రహ్మశ్రీ అన్నగారిని శ్రీవదినగారిని తోడ్కొని జన ౧కి రు౨- ౮- ౧ చొ॥ రయిలు చార్జీయిచ్చి- మార్చి ౮ తేదికి సరియైన ఫాల్గుణబ ౧౩ శు॥ శ్రీగయాక్షేత్రములో ప్రవేశించినారము. ... ...

యాత్రాచరిత్ర.

రూ ౦ - ౧౦ - ౦ కాశీ బసనుండి రాజఘాటువఱకు బండి బాడిగ. ... ...

౦ - ౧౦ - ౭ రయిలు విడచి గయవఱకు బండి బాడిగ. .. ..

రు౧ - ౪ - ౭ అయినది. ... ...

(* గయావృత్తాంతము. *)

గయలో సాలగ్రామగయావళీపుత్రికయింటిలో ప్రవేశించి తదీయుల ద్వారా పితృకార్యములు నెరవేర్చుకొనినారము. ... ...

గయఫల్గునీనదికి పశ్చిమతీరమందున్నది- సదరునది- అంతర్వాహినియై యున్నది ... ...

శ్రీరాములవారు గయకువచ్చినప్పుడు ఋతుమతియైన సీతాదేవి ఫల్గునీ తీరమందు కూర్చుండియిసుకయుండలు జేసిపిండప్రాయముగానుంచినందున క్షేత్రపరిశ్రావము చేత దశరథాదిపితృదేవతలకు తృప్తియై శ్రీరాముడు పిండ ప్రదానము చేయునప్పుడు- నాటిసదాచారమునుబట్టి దశరథుడు ప్రత్యక్షముకా కుండెనట- కారణమేమని శ్రీరాములు చింతించి ప్రార్థింపగా- యిసుకపిండ ములతో దశరథుడు ప్రత్యక్షమయ్యెనట- అందుకు శ్రీరాములుకోపించి యీ పనియెవరిచేతజరిగెనోయనెడు జిజ్ఞాసచేత సీతనడుగగానే నేనుంచితినని సీతయనెనట తర్వాత ఫల్గునియొద్దకువచ్చి సీత యిసుకపిండములు పెట్టెనా లేదా నిజముచెప్పుమని శ్రీరాములడుగగా ఫల్గుని జరిగినది బుజువు పరచెనట- ఆపైని శ్రీరాములు క్షమాపణపూర్వకముగా ప్రార్థింపగా దశరథుడు శ్రీరామదత్తపిండములను ప్రత్యక్షముగాస్వీకరించి తృప్తిజెందెనట- ఇప్పటికి ఫల్గునీపూర్వతీరమందు సీతావిగ్రహంబును- సికతాపిండయుక్తమైన దశరథహస్తంబును- తగుపాటిమందరములోనున్నవి. ... .

నీవు స్త్రీవైయుండియును స్త్రీమర్మమును దాచక బైలుపెట్టితివిగనుక- అంతర్వాహినివౌదువుగాకయని సీతాదేవిశపింపగా సదరు ఫల్గునీనది నాటబట్టి అంతర్వాహినియయ్యెనని స్థలజ్ఞులవలనవిని యుంటిమి. ... ...

అంతర్వాహినియనగా- పైకిసుకదిబ్బగానేయుండి ౨।3 మూళ్లలోతు న నీరు ప్రవహింపుచుండును. — — — — — — —

వర్షాకాలములో వర్షములయొక్క యుత్కర్షాపకర్షములనుబట్టి తక్కు వగా- కొన్నిదినములే ప్రవహింపుచుండును- అట్లుప్రవహించుట వృష సంగ్రములో నిచ్చటికివచ్చినప్పుడు చూచియున్నారము. — — —

దీనికి పెక్కు ఘట్టములున్నవిగాని యొకటిబారముగానున్నందునను- వా నివినియోగము లేనందునను పేళ్లువ్రాయలేము. — — — — —

కాలువలుగా నేర్పఱచిన జలస్థలములిందు పెక్కుగానున్నవి- అందులో గదాధరఘాటునకు- తూర్పుగా సుమారు కామైలుదూరములోనున్న కా లువదరిని పందిళ్లు వేయబడియున్నవి- అచ్చటనే ఫల్గునీశ్రాద్ధముచేయుచుం దురు — — — — — — — — — — — —

ఫల్గునీనదియంతర్వాహినిగా- ప్రవహింపుచున్నందుకు నిదర్శనమేమ నియడుగగా- ఎగువనున్నకాలువలో పసపుకలిపితే- సికతాంతరితమై యె డముగానున్న దిగువకాలువలో పసపురంగునీరు ప్రవహించునుగనుక యి దే నదర్శనమని చెప్పుదురు. — — — — — — — —

యాత్రికులు తమతమశక్తిననుసరించి యీగయలో- అష్టగయలుకొం దఱు పంచగయలుకొందఱు ఏకోద్దిష్టము కొందఱు- చటకముకొందఱు- మాతృగయకొందఱు మఱికొందఱు మఱికొన్నిటిని జరిగింపుచుందురు.

ఇన్నిటిలోను శ్రీవిష్ణుపాదము ముఖ్యతమమైయున్నది- అదిగొప్పమందిర ములో గజన్నరచౌకము- అఱయడుగులోతుగల నలచదరమైన కుండము లో కించిదుత్తరభాగమందు- మెత్తని గట్టియిసుకలోనున్న పాదరేఖవలె నునుపుగా కుడిపాదము సుమారు మూరెడు పొడవుగానున్నది— దీనినే శ్రీవిష్ణుపాదమందురు- దీనిమీద పిండము పడనిదినము నేటివఱకునుండలే దట. — — — — — — — — — — — — —

ఈగుడి యావరణమంతయు గయుని శిరస్సని చెప్పుదురు- భూమికన్న నుసుమారు రెండునిలువుల యెత్తుగానున్నది. — — — — —

శ్రీవిష్ణుపాదమున్నగుడియొక్క సంనిధిమంటపములో ప్రాగ్దక్షిణాంతరాళకోణమందు- ఈశానాద్యష్టాదశపాదములున్నవి- అవి శ్రీవిష్ణుపాదమువలె స్ఫుటములుగాకనబడలేదు- ఎఱిగినవారు గుఱుతులుకనపరచి వానిపై సంకల్పదానములు చేయింపుచుందురు. — — — — — — —

శ్రీవిష్ణుపాదమునందు క్షీరాభిషేకము మొనర్చినపక్షమందు స్పష్టముగా పాదాకారముగా పాలు నిలుచుకొనినకనంబడును. — — — — —

(అష్టాదశపాదములు.)

౧ ఈశానపాదము- — —	౧౧ క్రౌంచపాదము- ... ...
౨ విష్ణుపాదము- — — —	౧౨ ఇంద్రపాదము- ... ...
౩ బ్రహ్మపాదము- — — —	౧౩ దధిపాదము- ... ...
౪ కుమారస్వామిపాదము- — —	౧౪ కణ్వపాదము- ... ...
౭ త్రేతాగ్నిపాదములు- — —	౧౫ మతంగపాదము-
౮ సూర్యపాదము- — — —	౧౬ సభ్యాపసభ్యపాదము-
౯ చంద్రపాదము- ... వా ..	౧౭ అగస్త్యపాదము-
౧౦ గణపతిపాదము-	౧౮ కశ్యపపాదము-

అనియెడు పేళ్లుగల యీయష్టాదశపాదములు గయునిశిరస్సునంపదినకారణము గయామాహాత్మ్యాదిగ్రంథములవలననే తెలిసికొనవలయును- గ్రంథవిస్తరభీతిచే నిందులో నుదాహరింపమైతిమి.

(గయాసంకల్పము.)

ఆర్యావర్తాంతర్గతమగధదేశే। చంపకారణ్యే। మధువనే। కోలాహలపర్వతే। గయాంగదాధరక్షేత్రే। విక్రమశకే। బౌద్ధావతారే। త్రయ* సన్నిధౌ। అని యిచ్చట సంకల్పము చెప్పుచున్నారు.

ఉత్తర భాగము.

గయకు పడమరగా- మైలుదూరములో- అక్షయవటమున్న స్థలమున్నది. అచ్చటి వటవృక్షములన్నియు బహుకోమలముగా ౧౦౹౧౫ సం॥ లోపున పుట్టినట్టున్నవి- అచ్చటనే కొన్ని దేవళంబులున్నవి- అక్షయవటము క్రిందపిండదానము చేయించి గయావళీలు పుష్పమాలికలతో హస్తబంధనము గావించి యాత్రికులను బహుగాపీడించి- యాచించి- నిస్సారులని తెలియనంతవఱకు దోచుకుని అనగా సర్వంధించి పుచ్చుకొన్నపైనిగాని సులభముగా సుఫలమియ్యరు- - వారు సుఫలమియ్యకపోయినయెడల పితృప్రీతకాదన్న వ్యవస్థకుకట్టుబడి యాత్రికులు వారిని బతిమాలికొని యిచ్చుకొని సుఫలమును చెందుదురు- సుఫలమును చెందివచ్చుట తల్లికడుపున పుట్టుటయే యని తలంచునది.

ఇప్పటిలో అష్టగయలు రు ౧౮ లలోనేజరుగును అటపైని యథాశక్తి ఏకోద్దిష్టచటకాదులకైనను తుదకు రూ ౭౹౮లు అగుచున్నవి. ప్రతిశ్రాద్ధమునకును గయావళీలే భోక్తలు- వారుదయమందు భోజనము చేసియే వచ్చెదరు యాత్రికులకొలది దినమునకు ౧౦౹౧౫చోట్ల భోక్తలగుచుందురు- కావుననే తుదకు- శుద్ధశ్రాద్ధమని పంచద్రావిళ్లు తమతమవారి నేని మంత్రించి పైతృకము జరిగించుచున్నారు.

యాత్రికులసామర్థ్యము- గుమస్తాలవల్లనెఱింగి- గయావళీలు సుఫలమిచ్చుటకు వచ్చునప్పుడు అమూల్యాలంకారభూషితులై విలువగల వస్త్రములు పాగాలు టోపీలుధరించి గజహయచతురంతయానాదుల నధిష్ఠించి వచ్చి మీబిడ్డలము మాకేమియు లేదు- ఆకలివేయుచున్నది. అని కడుపుకొట్టుకొని బహుదీనాలాపముగా యజమానులను బతిమాలునప్పుడు- వారిముస్తాబునుచూచి వారిదైన్యమునుచూచి పరమలోభి కేకాదు త్యాగికైనను మనసుకరగి యొకకాసను లేని సాహసముదయించి కట్టుబట్టతప్ప తక్కినయావద్ద్రవ్యము వారికిచ్చునంత తెంపు పుట్టకపోదు- తర్వాత యజమానుల స్థితిగ

తులనుబట్టి తత్తు పవిత్రముగా బంగారు- వెండి- రాగి శిలలు పీఠోపేసి
న విష్ణుపాదములు, బనారసుబట్టలు, పట్టుబట్టలు- సాదానూలు బట్టలు-
మొదలైనవి సుపారీ (పోకచెక్క) తోను. బియ్యముతోను, గయాళీలు
యాత్రికులకిచ్చి వీరుతమవల్లనే యాత్రజరిగించికొనినట్టు చిట్టామీద వ్రాయుం
చికొని, కాలాంతరమందు వారుగాని తత్సంబంధులుగాని వచ్చినప్పుడుస
దరు జాబితా చూపించి వారి కార్యములు నెరవేర్చుచుండుట యాచార
మైయున్నది.

అక్షయవట శ్రాద్ధానంతరమందు కావూర్యరివద్ద ఏదైనను-
అందొకదాన్నైనను- తత్ప్రీతిగా స్వాభీష్టపదార్థములలో శాకఫలముల
ను రెంటినైనను విడిచిపెట్టుమని చెప్పుదురు. యాత్రికులు తమయిష్టాను
సారముగా జరిగింపుచుందురు.

ఆమశ్రాద్ధము సేయువారికి మిక్కిలి శ్రమములేదుగాని అన్నశ్రాద్ధము
సేయువారికి చాలా శ్రమమగును.

(అష్టగయల వివరము,)

౧. తొలినాడు ఫల్గునీశ్రాద్ధము.

౨. మఱునాడు ప్రేతపర్వతశ్రాద్ధము. ౪ మైళ్లకుపైగానున్నది.

౩. ఓపిక గల్గినచో నాడే, లేనియెడల మూడవనాడు, రామపర్వతము
నందు శ్రాద్ధము జరిగించునది. అదియునంతే దూరము.

౪. ధర్మారణ్యము. అది ౩ మైళ్లకుపైని దక్షిణముందున్నది.

౫. బౌద్ధగయ- అదియు ౪॥ ౫ మైళ్లు దక్షిణముందున్నది.

౬. అష్టాదశపాదములు. ౧౮ మహాలములు జరిగించినంత బెడదయున్న
ది. ౧౮ పిడతలతో వండి పిండములు పెట్టవలయును. సాయంకా
లమగును.

౭. విష్ణుపాదము. ఒకప్పుడును సమయము దుర్లభము.

౮. అక్షయవటము. పడమరగా మైలు దూరములోనున్నది.

ఇచ్చటకొన్ని దేవళములు, ధర్మశాలలు, ఒకసరస్సు, గలవు.

ఈగయకు నైర్భతిగా గాయత్రీపర్వతమున్నది దాని శిఖరమందున్న గాయత్రీదేవిని దర్శించి ౧౦౮ మార్లు గాయత్రీమంత్రమును జపించినను పునశ్చరణకు ఫలమగును. వేయి మారులుగాని, లక్ష గాని, అరలక్షగాని, జపించినవారికి గలుగుఫలము చెప్పనలవిగాదందురు.

గయావళీలు బ్రహ్మచే సృష్టింపఁబడిన బ్రాహ్మణులనియు, బ్రహ్మయొక్క ఋత్విక్కులనియు, ప్రసిద్ధికెక్కియున్నారు— వీరు వంశవృద్ధికై సంతానములేనివారు కటకారకన్యలను (మేదరవాండ్లపడుచులను) కొని పెంచి పెండ్లియాడి యింపుడుకత్తెలు గానుంచికొని- వారియందు గన్నపిల్లలను వంశములో గలపికొందురని యీయెడనైనసంగతులు లిఖితములలోనివి యుండి నమ్మజాలకమతికొంతకాలమునకు వీరాసామిగారు చేసిన కాశీయాత్రాచరిత్ర చూచినపైని నమ్మినారము- ఆయనబహు శోధకుడు గనుక- అనేకస్థలములలోని విశేషకార్యములు వ్రాసియుండెను వలయువారందే చూచునది మేము కనినయున్నదే యిందు వ్రాయుచున్నారము.

గయ గొప్పపట్టణముగానున్నది. అందొకవీధిచాలా దూరముండిమంచి యిండ్లు చిత్రతరపదార్థములు గలిగియున్నవి. — — — —

౨,౩,౪ అంతస్తులుగల మహాడీలున్నవిగాని అన్నియు మిక్కిలి నాజూకుగానుండలేదు. ఈగలు దోమలు విశేషించికలవు ఫలపుష్పశాకమూలాదులు బహుసమృద్ధిగానున్నవి- ఇచ్చటిపాలు తత్కృతపదార్థములు మంచిరుచిగలిగి చవకగాదొరకును- గయలో నిత్యమును పడిన పిండములను గయావళీల పశువులుతినగా మిగిలినవుట్టుకు కౌరులకమ్మివేయుదురు- వారవితమతమ పశువులకు మేపుచుందురు- కాబట్టి పాడి విశేషముగాకలదు.

పితృకార్యానంతరమందొక పూటనైన నిచ్చట నివసించుటకు మనస్కు-

రించను- అప్పుడు అమంగళముగా గనంబడును- శ్రాద్ధమంత్రము లే వినబడు ట దానికి కారణమనితోచినది. — — — — — — — —

శిలాపాత్రలు- ఖల్వములు మెఱుగుతాళ్లు- ఇత్తడి రాగిపాత్రలు తరాదరి విష్ణుపాదములు- అమ్ముచుందురు. — —

విష్ణుపాదమున్నమందిరమునకు దక్షిణభాగమందు శ్రీగదాధరస్వామివారి మందిర మున్నది. దానికి పడమరదండను విష్ణుపాదమునకుబోవుత్రోవలో శిలారూపస్థైన గద పురుషోధప్రమాణముగలదిగా నాటబడియున్నవి.

గుడి ప్రాకారమందున్నవీధిలో నానాజాతిపుష్పములు- తులసి బిల్వము- అమ్ముచుందురు. — — — —

స్త్రీపురుషులు సాధారణసౌందర్యము గలిగియున్నారు. — —

(శ్లో) కీకటేషుగయాపుణ్యా। నదీపుణ్యాపునఃపునా।

అని వాయుపురాణములో జెప్పినచొప్పున కీకటదేశములనగా (దయాదాక్షిణ్యాది ధర్మశూన్యములైన) మగధదేశములయందు- గయపుణ్యస్థలమనియు పునఃపునానది పుణ్యస్వరూపిణియనియు-ప్రసిద్ధిగన్న గయకుత్తరముగా ౨।౩ కోసులలోనున్న పునఃపునానదియొక్క దిన్నెయూరున్నది- భోజనపదార్థములచ్చట వెలకు దొరకును. అది గయాక్షేత్రమున కాదు. అచ్చటనే రయిలు దిగి శిఖాక్షౌరము చేయించుకొని దీక్షవహించి- కొందరు రయిలుగుండానే నదిదాటియో, గయను చేరుట యాచారము గనుక యిక్కనే కొందరాచరింతురు. అచ్చటనైతెము గయావళీలున్నారు.— —

రయిలు దిగినపైని గాడీబండ్లలో గయలోకొన్ని వీథులవఱకే కాని బసదగ్గిరికి బండితో రాశక్యముకాదు. బండితోరావలేము.— — —

బజారున్నస్థలము బహుఇరుకుగానున్నది. గయలో- పలువిధరంగుల రంగులుగల బరణిపెట్టెలు చమత్కారముగా నరచుదు గనుక- యింతకంటను- ౧౦।౧౨ కి తక్కువగానుండవు- వీనిమర్మములు చిన్నవారు- మరము

గాను మధురముగాను వాయింపబడుచున్న వీణయొక్క ధ్వనినైనను విన గోరరు. అనగా అంతశ్రావ్యము గానుండును. — — —

గయావళీలు మంచి ధనికులై యున్నారు. గాని యెందువల్లనో చాలామంది నిస్పంతతిగా నే యున్నారు. — — —

ఇట్టి గయలో నేను రెండుమారును- అన్నగారు మూడవమారును, పైతృకములు జరిగించినారము. — — —

———(*)———

పాటలీ పుత్రపురము (అనగా)

పాటనాయనియునందురు.

సర్వధారి సం॥ అధిక చైత్ర శు౧ మం॥ రయలుగుండా బయలుదేరి రాత్రికి- గంగాతీరమందున్న పాటనాయనెడు పట్టణములో ప్రవేశించినారము. — — — —

మార్చి ౧౩ తేది గయనుండి ష్టేషను వఱకు బండిచాజీ- రు ౦ ౮ - ౩ అక్కడినుండి మిరాపూర్ వఱకు రయలు చాజీ- జన ౧కి రు ౦- ౧౨- ౦ మిరాపూరునుండి- పాటనావఱకు గాడీబండిబాడిగ రు ౧- ౦- ౦ రాత్రి పాటనాలో యింటి బాడిగ రు ౧. ౪. ౦ అయినది. — — —

ఈ పట్టణము గంగా దక్షిణ తీరమందు ౪౮ కోసుల నిడివి గలిగియు న్నది. అందు దక్షిణపు వీధిలో పాలింపే అనగా బాంకిపూరులోపల నే ౧౦ ౧౨ గు రాలు పూర్ణా ౪౦ జనులను తోడ్కొని పోదగినబండి యొక్క లోపాలుగా గల మున్నది. — — — —

ఆ వీధినే మంచి బజారులున్నవి. కాశికి కలకత్తాకు- మఱికొన్ని ష హరులకు- రవానా చేయదగిన పదార్థములు- అనగా- పప్పులు- ఉటుకు లు, మిఠాయిలు- అత్తరులు ఔషధములు, వఱకు రేకులు, వస్త్రాలకిది యుత్తమ స్థానమై యున్నది. ఇందు లేని వస్తువులింకొకచోట లేవనవచ్చును.

(...)

యాత్రాచరిత్ర.

ఈ బజారు సుందముగాను, సంమర్దముగలదిగాను ఖాయిదా గలదిగాను కనబడినది. — — —

అపుగడుగునను స్టేషనులు, కానిస్టేబులు గలరు. ఇంకొక పటాలమున్నదని వింటిమి. రయులు స్టేషను మొదలు పాటనావఱకు పెక్కాండ్రు దొరలు గలరు. — — — —

ఈ పాటనాలో కొన్ని దేవాలయములున్నవి- ౧ మొదలు ౫ వఱకు ముఖములుగల శివలింగములు పెక్కాగా స్థాపింపబడియున్నవి- అనుకూలముగా భోగరాగములు జరుగుచున్నవి, వీధులన్నియుండ్లు ౧॥ ౨ గజములయెత్తుగానున్నవి, గంగాప్రవాహము దేకించినప్పుడు వీధులలో సైతము ప్రవహించునని తోచుచున్నది, ఊరున్నంత వఱకు గంగాతీరమందు పడవలు స్టీంబోట్లు విశేషించికలవు. — — —

ప్రతి కార్తీక మాసమందును దీనికు త్తరతీరమందు ౨ మైళ్ళదూరములోగండకీ పశ్చిమతీరమందున్న శ్రీహరిహర క్షేత్రములో విశేషించియేనుగులసంతసాగును గనుక—యిచ్చటి ధనికులు మంచిమంచి యేనుగులను కొనియుంచి యమ్ముచుందురు. — — — —

స్త్రీపురుషులు సాధారణ రూపము గలిగియున్నారు అత్తరుపులు అరకులు, ఉంచుకొనదగిన చందుకు పెట్టెలు ముఖములు కుట్టిన గడులతో చిత్రతరముగా తయారుచేసి యమ్ముచుందురు. — — —

లేడీఫేర్ మాదిరిగా చిత్రములైన కాకిదపు విసనకఱ్ఱలు కానీ మొదలు అర్ధవఱకు వెలగలవి యిచ్చట వలసినన్ని దొరకును.— —

దక్షిణమందు రయలు, ఉత్తరమందు గంగయున్నందున వొగుమతిదిగుమతీలు వానిగుండా జరుగుచుండును గనుక—యే పదార్థములకును కొఱంత లేదు. — — — — —

—*(హరిహరక్షేత్రప్రశంస.)*—

మార్చి తే ౧౪ దీ బు॥ ఉదయమందు జనగకి అర్ధరూపాయిచ్చి॥ చార్జీ యిచ్చి స్టీంబోటుగుండాబయలుదేరి పడమరగా ౪।౫ కోసులు గంగకెదు రుగాబోయి. అక్కడినుండి వాయవ్యముగా కొంతవఱకును- ఉత్తరము గా కొంతవఱకును- ఈశాన్యముగా కొంతవఱకును పోయి- గంగాగండకీ సంగమస్థలముచెంత స్టీంబోటుదిగి స్నానాద్యాహ్నికములు తీర్చికొని- అ చ్చోటికి ౧ మైళ్లదూరములో నుత్తరముగానున్న శ్రీహరిహరక్షేత్రమునకు బోయి సేవించితిమి. — — — —

అందనేక దేవాలయములు మఠములునున్నవి- వీధిలో చెట్లు, తరుచు గానున్నవి- అందొకమందిరములో ప్రాఙ్ముఖముగా మందిరపశ్చిమభిత్తికను హత్తి చతుర్భుజములతో నొకమూర్తియున్నది ఈమూర్తికెదురుగా ౨।౩ మూరలమేర నొకశివలింగమున్నది- ఆయనహరి- ఈయనహరుడు- గనుక యిది హరిహరక్షేత్రమయ్యెనని కొందఱనిరి. — —

ఈరెండును బహుపురాతనములైనందున పూర్వాపరనిరూపణము సే యజాలముగాని- విగ్రహమే హరిహరేశ్వరుడని కొందఱనిరి. — —

ఈరెండుపక్షులలో నిజమెద్దియగునోయని నాలో నేను పరీక్షాపూర్వ కముగా నాలోచించిచూడగా- శ్రీహరిహరధ్యానశ్లోకోక్తలక్షణము విగ్ర హమునందు గానవచ్చుటంబట్టి ఈవిగ్రహమే హరిహరేశ్వరస్వరూపమని తలంచితిని. — — — — —

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య శ్రీమత్త్రిపదేంద్రసరస్వతీస్వా ములవారు నూటయెనిమిది యుపనిషత్తులు సాంగముగా నాకుపదేశించి నాయందు సుప్రసన్నులై యుపదేశించిన శ్రీహరిహరేశ్వరమంత్రమునక గభూతమైనధ్యాన శ్లోకములో. — — —

శ్లో॥ శూలంచక్రింపాంచజన్యం మభీతిందధతంకరైః। స్వస్వభూ
షాచ్ఛలీలాఢ్యదేహంహరిహరంభజే॥

అని చెప్పినలక్షణములు సదరు విగ్రహమందే కనబడినవి. బహు హాస్తీనమూర్తి గనుక — శివాకారమైన కుడివైపుననున్న యభయహస్త త్రిశూలహస్తములలో త్రిశూలము మిక్కిలి స్ఫుటముగానుండక యిది గదయో, త్రిశూలమో యన్నట్లుండుటంబట్టి యీమూర్తి హరిమూర్తి యుని కొందఱనుకొనుటకు కారణమైనదని తలంచితిని — — —

ఎవ్వరెట్లు భావించినను బాధకము లేదు. హరిహరులేకాలయమందుండుటంబట్టి యిది హరిహరక్షేత్రమనుటకు సందియమేమియును లేదుగదా.

ఇట్టి శ్రీహరేశ్వరస్వామివారిని యథాశక్తిగా పూజించి. శ్రీవారి నామగోత్రములతో ప్రత్యేకము. షోడశోపచారపూజ చేయించి వెంటనే బైలుదేరి. మఱలస్టీంబోటు దిగినచోటికి వచ్చువఱకు సుమారు రెండు జాములైనది. — — — — —

మొదట మన్మునచ్చుటడించి మఱికొందఱిని అచ్చటికి ౨౩ కోసులలో నున్న యొకయూరిలో దిగనాడి మఱలస్టీంబోటు వచ్చుట. మేము దేవుని సేవించివచ్చుట. సమకాలములైనందున మఱల మేమందుజేరి. పాటనాకు వచ్చువఱకును మారు రెండు గంటలైనది. అప్పుడు పరికరములు కూర్చుకొని వంటచేయించి. స్నానముచేసివచ్చి దేవతార్చన తీర్చుకొని భోజనము సేయు వఱకు సాయంకాలమైనందున. నాటిరాత్రి యచటనేవసియించితిమి హరిహరక్షేత్రమున్న యూరు సాధారణముగానున్నది. — —

కొండలు పట్నాలో పడవలెక్కి గంగదాటి మఱి మైలువఱకు గంగయొక్క యిసుకదిబ్బమీద నుత్తరముగా నడిచిపోయి. మఱలతటస్థమైన గంగాశాఖను. అక్కడనున్న పడవలుగుండాదాటి. మఱికొంతదూరము మునుపటివలె నడిచిపోయి తరువాత మఱల పడవలెక్కి గంగాగండకీసంగమశాఖనుదాటి కొంతదూరమునడిచి పూవలె గండకికాలువను దాటి శ్రీ హరిహరేశ్వరస్వామివారిని సేవించుటయుగలదు. — — —

అస్మత్కృత శ్రీహరిహరస్తుతి.

౧ సీ॥ శ్రీకమనీయవృషాకపా యీమనోహర విగ్రహాయతుభ్యంన మోస్తు॥ పుష్కరనేత్రాయ భూతేశ్వరాయ దివ్యాబ్జధరాయ తుభ్యంన మోస్తు॥ హరిదంతహారి సమాఖ్యాయ ఘనభాసితాఖిలాంగాయ తుభ్యం నమోస్తు॥ సాద్రాద్రసగజాసురక్షణనవ్యా ప్తభవ్య ప్రధాయతుభ్యం నమో స్తు॥ భవహార శివాభిధాయతుభ్యంనమోస్తు॥ పాహిమాం దేహిమాంగళ్య పదమటంచు॥ శాశ్వతానంద లబ్ధికైసన్నుతింతు। హరిహరేశ్వర దేవ- మ హానుభావ॥ ౧॥ —— —— —— ——

౨ సీ॥ అనిమిషని కరమత్యాశ్చర్యధుర్యతఙూనఁదేజోఘనమైన రూ ప। మూఁడుభువనరాశిలో నుప్పతిల్లి సోమకలాస్యహారిమై సకలదివ్య। నిగమ నందితపిధియగుచు- విరించికి హ'. . నను జూడనలవిగాని।రహిఁబూనివా రిచరస్థిరాత్మప్రభూత ప్రభుత్వప్రమదంబు దీర్చి। యలరునేడని గ్రహానుగ్రహ ములఁబేర్చి।కలితనవరసనిధిమై జగంబులేలు।చున్న నీదివ్యలింగంబు నెన్న నుద రమె। హరిహరేశ్వరదేవ మహానుభావ॥ ౨. —— —— ——

౩ సీ॥ కరిసకృత్యాకార ఘనకచ్ఛపాళిచెల్వొదరఁగ మఠము వెల్వడి సురౌఘు। మబ్ధిమథింప మహామందరాగంబుబూని నానాలోకములు దలిర్ప। గరమునురక్తిమైధరియించి శ్రీధరఖ్యాతిబూనుచు విబుధౌఘమునకు। మొగి జగన్మోహనమూర్తిమై వరుసగానమృతంబొసంగుచు నలరెనౌర। యిను చుసురు నస్సమూహము త్యాదరమున। మేదురముగనుతింపగామీరు నిన్ను జే రి సేవింతు నమృతసంసిద్ధిగోరి। హరిహరేశ్వరదేవ మహానుభావ॥ ౩॥

అని యిప్పుడీపద్యములను రచియించి యిట్లొక శతకంబుగూర్చ కు తుకంబుననుంటిని- భగవత్కటాక్షుంబున మత్సంకల్పంబు నెరవేరేనేని దాని కి టీకయేర్పరచి మాశ్రీవారి కటాక్షంబున ముద్రింపింపదలంచి యుంటిని- కాబట్టి యిప్పుడిపద్యత్రయంబునకు రెండర్థంబులు తెలుపబడవయ్యె. ఐన

న బుద్ధిమంతుల కసాధ్యంబు లేమ గావున వీనియర్థంబులరసి సంతసింతురని నమ్మియుంటిని — — — —

———(౦)———

మార్చి తే౧౫దీ గు॥ భోజనానంతరమందు—

రు ౦ ౮-౦ బసనుండి పట్టణారయలువఱకు బండిబాడిగ—

౧౬-౫-౦ పట్టణానుండి కలకత్తావఱకు రయల్ చార్జి- జన౧కి—

రు ౪-౫-౩ చొ॥ జనరకి—

౧-౪-౦ కలకత్తాలో శ్రీవారిబస తెలియక తిరిగినందున బండిబాడిగ.

౧౯-౧-౦ యీచొ॥ ఖర్చు చేసుకొని- మార్చి ౧౬దిశు॥ తెల్లవారు వఱకు కలికాతాలోను, ౨ యామములకు మ॥ వల్లూరిజగన్నాథరావుపంతులుగారు మన్నాదరింపగా వారు బసచేసియున్న మహాలులోను,ప్రవేశించి వంటచేయించి భోజనముసేయువఱకు సాయంకాలమైనది.

అవ్వెనుక ప్రయత్నముసేయగా శ్రీవారిబస తెలిసినందునపోయి వారిదర్శనముచేసి- అచ్చట బస విశాలముగా లేనందున తొంటిబసకే వచ్చియున్నన్నిదినములచ్చటనే యుంటిమి. — — —

———○———

(కలికాతా విశేషములు.)

శ్లో॥ ఏకైవశక్తిః పరమేశ్వరస్య। భిన్నాచతుర్ధావినియోగకాలే।
భోగేభవానీపురుషేషువిష్ణుః। కోపేచకాళీ సమరేచదుర్గా॥

అని చెప్పినచొప్పున శ్రీజగదీశ్వరునియొక్క క్రోధశక్తియైన కాళికి- ఆతా- అనగా- నివాసస్థలమైనందున యీమహారాజధానికి కాలీకాతాయని మొదట పేరువచ్చినది. — — — —

క్రమక్రమముగా నిప్పటి వ్యవహారములో కలికాతాయనియు- ఫామరవ్యవహారములో కలకత్తాయనియు ప్రసిద్ధికెక్కి- దక్షిణవాహినియైన

గంగానదికి ప్రాక్తీరమందు ౫౦ కోసుల విస్తీర్ణతగలిగి సంపన్నిధియై దక్షిణోత్తరదీర్ఘమై నానావిధవర్తకవ్యాపారభూయిష్ఠమై- రేవీధిజూచినసంచుమించుగా నొకటేఱుగలదై- విశాలములు పరిశుద్ధములు రమణీయములు యాతాయాతజనబృందస్యందనసందోహ సంకీర్ణసంకులంబులునై ప్రకాలయందు మనుష్యులునడచుటకును- నడుమ రథంబులునడచుటకు నేర్పరింపబడిన రస్తాలుగలదై ప్రతిరాజమార్గమందును- వీధివీధికి గల్లీగల్లీకి మొగను దానిదాని సంజ్ఞ నెఱింగించు వర్ణములుగల లోహఫలకములుగలదై- మహారాజధానియైనందున శ్రీ వైసరాయగారనెడు సంజ్ఞాంతరముగల ఘనతవహించిన జనరల్ గౌర్నరుగారు- జడ్జీగారు- మొదలైన మహాప్రభుశిఖామణులయొక్క నిరుపమానంబులగు ఖచేరీపరంపరలకాస్పదంబై- టంకసాల మొదలైన యనేకయంత్రశాలలుగలదై- అసంఖ్యాతవార్తాసూచకలోహతంతు సంతానసమాక్రాంతంబై- చిత్రతరములైన కొళాయీల నెడు జలయంత్రములుగలదై- చెన్నపురిలోనున్న కోటకన్న సోజరుపటాలములు లెక్కుడైకోటగలదై- బెంగుళూరిలాల్బాగు పాటిదిగాకున్ననుతదితర స్థలములయందున్న యుద్యానవనములకన్న హృద్యమైనదియు బహువిధ జీవజంతువులుగలదియు- శేటమైనదియునైన యొకతోటగలదై- ౭ లక్షలవిల్లర జనసంఖ్యగలదై- మఱియు వాఱియదరముగాని చమత్కారములుగలదియునై ప్రకాశింపుచున్నది. — — —

ఇచ్చటనున్న చిత్రవస్తుప్రదర్శనశాలకు జాదూఘర్ అని పేరుగలదు అది బహువిశాలముగానున్నది. దానిదేవడీలో కొందఱు జవానులుందురు చూడవచ్చినవారితా॥ గొడుగులువగైరాలను తమయొద్దనే యుంచిపెట్టి- ఒక నెంబరుగల లోహపుబిళ్లలలో చూపఱులచేతికొకటియిచ్చి- వారివస్తువుపై నొకటియుంచి అందఱిచిత్రములు సావకాశముగా చూచి వారువచ్చినపైని వారిచేతనున్న నంబరుబిళ్లనుతిగిచికొని దానికిసరియైన నంబరుగల

బిళ్లతగిల్చి యున్నవస్త్రమును మజిలవారికిచ్చుచుందురు— —

ఈజానాఘరులో శ్రీ చక్రవర్తినిగారియొక్క సంగమర్మరుశిలావిగ్రహమును నిలువబడియున్నట్లుంచిరి— మెదాసువగైరా స్థలములలో నున్న మ్యూజయములలోనికన్న నిందు హెచ్చుపదార్థములుగలవు ఇది వానికన్న శ్రేష్ఠముగానున్నది. — — — —

గంగాసాగరప్రాంతారణ్యమందో మరియెచ్చటనో సింహమొకటియు బెబ్బులి యొకటియు లడాయిచేసి దాని మెడయిది దీనిమెడయిది కఱచుకొని యేకాలమందే మృతిబొందగా యెవ్వరో వానిమృతకళేబరములను కనిపెట్టి తెచ్చి దాఖలుసేయగా కరచిపెట్టియున్నట్లే నిలిపి ద్రావకములవలన వానిని జీవజంతువులవలె భద్రపరచి యిందొకతావున నిల్పియుంచిరి- చూడచోద్యముగానున్నవి— — —

ఇదిగాక- యీద్వీపము మొదలు నానాద్వీపములయందుగల నానాదేశపు జనులనుబోలిన బచ్చెనవిగ్రహములను- వారివారి చాయనుస్తాబు వగైరాలతో ౨।౩ గజములదూరమున కొట్లుకొట్లుగాను బారుగాను గోడలచేర్పున నడుమనడుమ నిల్పియుంచిరి- ఆవిగ్రహములను చూచినతోడనే మనవలెనే వీరును చిత్రములను చూడవచ్చినవారేయని నమ్మెడిగయుండునుగాని ఒకరుచెప్పకనే యివి బొమ్మలని పోల్చదరముగాదు — —

కలకత్తాలో దక్షిణభాగమందు గుల్ఫపీఠాధిదేవతయైన శ్రీకాళీదేవియొక్క భయంకరమైన విగ్రహము దక్షిణాభిముఖముగా లంబమానదీర్ఘతరరక్తజిహ్వాగలదై తామసపూజలనొందుచు ప్రకాశింపుచున్నది-- గుడిసాధారణముగానున్నది— అమ్మవారి యెదుటిమంటపమునకు దక్షిణభాగమందు సూర్యోదయాది ౯।౧౦ గంటలవఱకు ప్రతిదినమందు ౨।౩ వందల మేకలువగైరా జీవజంతువులను భక్తులు బలియిచ్చుచుందురు— అట్టిసమయమందు బహుసంమర్దముగా నుండునుగనుక కాళీదర్శనము దొరకుట

కష్టతరముగానుండును. శరన్నవరాత్రాది విశేషకాలములయందు బంగాళీలందఱును బలియిచ్చు జంతువులకు సంఖ్యయింతని చెప్పదరము గాదని వేరెచెప్ప నేలా- పూర్వమందు శ్రీకాళిదాస మహాకవి- ఉజ్జయినీ మహాకాళిని గొల్చి సర్వవిద్యానిధియయ్యెనని వింటిమిగాని- ఆమహాకవి యిచ్చటి మహాకాళిని కొల్చియే సకలవిద్యాపారంగతుండయ్యెననియు నింతకన్న ప్రత్యక్షదేవత లేదనియు నిదేవరదేవతయనియు- బంగాళీలందఱు నమ్మి కొల్చుచుందురు. — — — —

ఈ గుడికీవలనే పూజోపయోగిపదార్థములన్నియు సమృద్ధిగాను వెలపొడవుగాను దొరకును.— — — —

ఆ ప్రాంతమందున్న యూరంతయు సాధారణముగానున్నది. పట్టణములోనుండి సదరు గుడికి పోవువారు కొంతవఱకు ట్రాంవైలనెడుయంత్రపుబండ్లెక్కి పోయి- అక్కడినుండి నడిచిపోవలయును. ఎక్కా వైన యెడల గుడియున్న వీధివఱకు పోవచ్చును. — — —

కోట, తోట, అచ్చటికి మైలునూరమున కధికముగానున్నవి. —

కోట మొదలు హైకోర్టున్నంతవఱకును. సుమారు గంగాతీరము మొదలు జానూఘర్ షాపులువగైరాలున్న వీధివఱకును నడుమనుబహు నిర్మలమైయున్న మైదానమునే తండేతలావ్- ధర్మతలావ్- అని చెప్పుచుందురు. సాయంప్రాతఃకాలములయందు దొరలు, దొరసానులు, కొందఱు పురజనులు చల్లగాలి యారగించుటకు రథారూఢులై వచ్చుచు పోవుచుందురు. ఈ స్థలము సుమారు ౨ చదరపు మైళ్ల విస్తీర్ణతగలిగి యుండవచ్చును. ఇచ్చట మిక్కిలి ఖాయిదాగానుండును. —

ఈ స్థలమందే నాటకములుగాని- సర్కసువిద్యలుగాని మఱికొన్ని వినోదములుగాని- తరుచుగా జరుగుచుండును- మేమిందున్న దినములలోనే కొందఱు దొరలు చేసిన సర్కసు విద్యలను- శ్రీవారితోపోయి చూ

చిత్తిమి. ఆ చమత్కారములు చూచి సంతసింపవలెగాని వ్రాయదగినవి గావు.—చూచినమట్టుకు వ్రాయుటకైనను యాత్రాచరిత్రలో ప్రసక్తి లేదుగదా. — — — —

మఱియు కలకత్తాలో చీనాబజారని యొక దీర్ఘతరమైన వీధి గలదు- దానికిరుప్రక్కల యిండ్లలో ద్రవ్యులువగైరాలను పెట్టియమ్ముచుండువారు చీనాదేశస్థులేనైయున్నారు. — — —

ఇంచుమించుగా వారందఱునొకటే పోలికగా నుంచున్నందున వారిలో నెవ్వనిజూచిన నొక్కడుగానే కనంబడుచువచ్చిరి. పాలిపోయిన నిమ్మపండు చాయగలిగి తరుచుగా వారందఱును కుఱుచగానే యుందురు. స్వదేశపు రీతిగానే జుత్తులుంచుకొని మోకాలువఱకు వ్రేలాడునట్లు జడలు వేసికొని కొందఱును ఈడుముదిరిన వారిలో టోపీలుంచుకొని కొందఱునుందురు. వీరుశిల్పవిద్యలో బహుబుద్ధి కౌశలముగలవారు గనుక—తరుచుగా స్టీమరులలోగాని, రయలుయంత్రశాలలోగాని, మిస్త్రీరుంచుండునట్లువింటిమి.— — — —

బంగాళీలందఱును యూరోపియనులవలె కుఱుచుగా కొప్పుకత్తిరించుకొనియుండిరి. — — — —

మనదేశపువారివలె పురుషులును ఓఢ్రస్త్రీలవలె స్త్రీలును బట్టకట్టుదురు. స్త్రీలుగాని పురుషులుగాని సాధారణ రూపముగలవారై యున్నారు.

వీరందఱును ప్రాతఃకాలమందు కొబ్బరినూనె నిండుగా నలముకొనియే తరుచుగా గంగలో మునుగుచుందురు. — — —

బ్రాహ్మణులుసైతము బంగాళీలలో వోఢ్రబ్రాహ్మణులవలె మత్స్యాదిమాంసములను తినియెదరట. — — — — —

సకల విద్యలు సంపూర్ణముగా తెలిసినవారు పెక్కండ్రుగలరు ఇందున్న తారానాథ తర్కవాచస్పతిభట్టాచార్యులు వాచస్పత్యమనెడు

నాకాంతరముగల బృహదభిధానము- శబ్దస్తోమ మహానిధి ఆశుబోధవ్యా
కరణము- ధాతురూపాదర్శము- మొదలైన పెక్కు గ్రంథములను రచియిం
చి- ముద్రింపించియుండగా తత్తుల్యుడైన తత్కుమారుడు షాపుపెట్టి య
న్నాఁడుండెను. ఇవిగాక యనేకగ్రంథములు అనగా శ్రుతిస్మృతీతిహాసపు
రాణసూత్రతర్కవ్యాఖ్య కావ్యనాటకాలంకార వైద్యజ్యోతిషాగమశాస్త్రా
దులు నాగరవర్ణములతోను- బంగాళావర్ణములతోను ముద్రింపించి యమ్ము
చుందురు పుస్తకములషాపులు ముద్రాశాలలు- పెక్కుగానున్నవి- దేశ
భాషాగ్రంథములు వలసినన్నిగలవు— — — — —

ఇదిగాక- నానాపదార్థములుగల పెక్కంగళ్లు పెక్కుషాపులుగలవు
వానిలోకొందరు సాధారణులు క్రింది యంతస్తులోను గొప్పగొప్ప వర్తకులు
రెండవయంతస్తులోను చీనిచీనాంబరములు దుకూలములు మొదలైనవస్త్ర
ములు నవరత్నములు-స్వర్ణాద్యలంకారములు- మొదలైనయావత్పదార్థము
లనమ్ముచుందరు—ఇట్టిబజారులలోగాని పెద్దబజారులలోగాని కూరలు-
ఫలములు జీవజంతువులు-మాంసములు- పరిమళద్రవ్యములు- మేవావస్తువు
లు- మిఠాయీలు వగైరాలుగల బజారులలోగాని గొడుగులు, మోజా
లు, తాసులు, గాజుసామాను, టీణరేకుపెట్టెలు వగైరాలుగల బజారుల
లోగాని బహుసమ్మర్దముగానుండును— — —

పెద్దబజారు చేర్పుననున్న యొకవీధిలో చిలుకలు, గోరలు, బరతు
పిట్టలు, మాట్లాడదగిన మఱికొన్నపక్షిజాతులు- మయూరములు వగైరా
పెంచదగిన పక్షిజాతులలో నొక్కొక్క జాతిలో ననేక భేదములుగలవి వా
నివానికి తగిన యినుపతీగెలపంజరముతో తగిన వెలకమ్ముచుందురు—

చెన్నపురి టీణరేకుపెట్టెలకన్న నిచ్చటి టీణరేకు (తంబిలేరు) పెట్టె
లు బందోబస్తుగను నాజూకుగాను కనంబడియె— — —

బొంబై- కలికాతా- చెన్నపురి- సకలవస్తూత్పత్తిస్థానంబులగు
చుండగా నిందు సర్వపదార్థంబులుగలవని వేరే వక్కాణింప నేలా- అది

యిట్లుండెనంత ౪।౫ అంతస్తులవఱకు మంచిమహాడీలు- పుష్పవనములు- చిత్రములైన జలయంత్రములు లేనిస్థలము ప్రాయకముగా లేదనవచ్చును.

వీధులన్నియును తరుచుగా రాజమార్గములేగనుక రోడ్డుప్రక్కలను బీగములువేసియున్న జలయంత్రములు సుమారునూఱేసి గజములవారమునందొక్కొక్కటిగానుండగా పనుగతుండమునుబోలినదీర్ఘాకారములైనతోలు గొట్టములను గాని రబ్బరుసంచులను గాని- జలయంత్రముల బీగములతోనే యీసంచీల మొదలనున్న కప్పులను వానికి తగిలించి మరలు త్రిప్పిన వెంటనే సంచీనిండుగా నీరు బయలుదేరును— అప్పుడాసంచీయొక్క వివరను చంకనుదగిలించుకొని చేతులతో బిగియబట్టిముతీ సడలించినకొలంది సరుచిమ్మనగోత్రిని చిమ్మినట్లు దండచేతివలముగా చిల్లునవొకధార ౧౦।౧౫ బారలదూరముగా ప్రసరించునుగనుక వరదపారినట్లు రోడ్డు రోజు ౧కి ౨సారెలు తడుపుచుందురు— యీజలయంత్రములులేని మఱికొన్ని గల్లీత్రోవలను- బహురంధ్రములుగల పీపాబండ్లవల్ల తడుపుచుందురు— యిట్లుతడుపుచున్నను యీతాయాతి రథజనసంమర్దముచేత మఱిజామునకే ధూళి గ్రమ్ముచుండును ఈసంచీ యెంతమీదికెత్తిపట్టితే అంతనూరము జలధార వ్యాపించును— — — —

వరగాభట్ల భీమశంకరశాస్త్రిలవారి యింటిసత్రము- సెట్టిసత్రము- వగైరా కొన్నిసత్రములు లభ్యగనుక మార్గస్థులైన బ్రాహ్మణులకు ౧౦।౧౫ దినములవఱకు భోజనము దొరకుచుండును— —

మన హిందూదేశములో యింతబారీపట్టణము లేదనియు- వేయేలా- జ్ఞానస్వరూపిణియై యుండున్న శ్రీకాళికాదేవికి చెలికత్తెలును- అత్తకోడండ్రైన లక్ష్మీసరస్వతులు పొత్తుగలిగి వర్తించుటకీపురంబు కాపురపుటూరై మిటారింపుచు మీరియున్నదనియు- నప్పవచ్చును— — —

ఇచ్చటి గంగాతీరమందు సుందరమైన యొక గొప్పమందిరముగల

ము- అది రెండుభాగములుగాను- రెండు త్రోవలుగలదిగాను సోపానాను కట్టబడియున్నది— అందొక త్రోవను స్త్రీలును- తక్కినత్రోవను పురుషులును- పోయి కొన్ని మెట్లుదిగి గంగాస్నానమొనర్చి గంగలోగాని, సదరు గృహములోగాని, జపాదికృత్యములు నిర్వర్తింపుచుందురు-- సముద్రము యొక్క పోటు పాటులవలన గంగ హెచ్చుతగ్గులుగా ప్రవహింపుచుండును రుచిభేదంబును గలిగియుండును— — —

ఈఘట్టమున కెడమప్రక్కనే గంగదాటి రయలుస్టేషనుకు పోవుటకు విచిత్రమైన గొప్పవ్రాలు (నీటిమీద తేలీవంతెన) కట్టబడియున్నది. దానియిరుప్రక్కలను చక్కనికటకటా (యినుపజాలు) జాలుకొనుచున్నది. నడుమ నిడుపుగా యంత్రస్తంభంబులును- పొగదీపపుకంబంబులు నున్నవి- యీస్తంభముల కిరుప్రక్కలను జెట్కాబండ్లు సరిగా నడువదగిన రస్తాలుగలవు— దాపటిరస్తా రయలుస్టేషనుకు పోదగినదియు- వలపటిరస్తా రాదగినదియునైయుండెను ఈరెండురస్తాలకు వెలియంచులను మనుష్యులయొక్క రాకపోకలకుగా కించిదున్నతములైన మార్గములట్టివేకలవు— —

గంగలో విశాలమైనంతవఱకు నుభయతీరములలోపున ఊతిఖానాలును లోతైన నడిమిని యినుపపడవలును కూర్చి వానిపైని సదరువంతెన కట్టబడినది.— — — — —

నౌకరులయొక్క రాకపోకలకు ప్రతిబంధకము లేనట్టు వలయునప్పుడు వ్రాలు తెరచి మూయదగిన యంత్రములున్నవి. అట్టిసమయములలో బండ్లుగాని ప్రజలుగాని సంచరింపకుండుటకు మొగనున్న పటకాలు వేయుచుందురు. — — — — —

ఇచ్చటి రయలాఫీసు బహువిశాలముగాను బహుసుందరముగాను బహుచమత్కారముగాను- ప్రకాశింపుచున్నది. — — —

ఎక్కాలు బండ్లు- పోర్ట్లు- వగైరాలు పురమార్గముల యందు

సాంద్రతరముగా సర్వ్ఫానవశాచుచున్నను నిరపాయముగా తప్పించి- నిరాతంకముగా వాసనడిపించు నేర్పు పరీక్షించియే కాని యెూరకి సామర్థ్య మున కనుజ్ఞయెూసంగరు- పరీక్షాదివ్యానుభైన యిత్తడిబిళ్లలు (నంబ్లరుగ లవి) గురుతుగా నిచ్చుచుందురు. — — —

బడేబజారు మొదలు కాళిఘడివరకు దక్షిణముగానున్న పట్టణము కొంతైనను చూచితిమి గాని ఉత్తరభాగమందున్న పట్టణపు చమత్కారము లను చూచుటకు తగినయవకాశము గలుగలేదు కావున నింతమాత్రమే వ్రాయబడినది. దీనినిబట్టి బుద్ధిమంతులు పురచమత్కారవైభవముల నూహించి సంతసింతురని యింతతో ముగించితిమి. — — —

——(o)——

ఇట్టి యిందిరానివాసంబగు హిందూదేశపు రాజధానిని కన్నులార తిలకించి మేనంబులకించి ఘనతవహించిన వైసరాయ నామాంతరము గల గవర్నర్ జనరల్ గారి దర్శనము బహుమర్యాదా పూర్వకముగా నొనర్చి మఱికొందరైన గొప్పగొప్పదొరలయొక్క ములాఖతు సంపాదించి సంతసింపుచున్న శ్రీబొబ్బిలి మహారాజా బాహదరు వారితో. —

మార్చి ౨౮ తేది సాయంకాలమందు స్టీమరెక్కి ౨౯ తేదిని స్టీమరులో నుండియే - తోడుకొని గంగాసాగర సంగమ జలస్నానము చేసి- బహువిస్తీర్ణముగాను తెంపుగాను సహస్రముఖములుగాను యమునా సరస్వతీ గండకీ సరయూప్రముఖానేకనదీరూప సఖీజనంబులతో గలసి మెలసి సాగరభర్తతో సంగమించిన గంగాతరంగిణి తెలియగనుంగొని యుప్పొంగి— — — —

౨౬ తేదీ యుదయమందు ౭౹ా గంటలలో చాంద్రబాలీ సమీప మందు వైతరిణీనదిలో లాకున్నచోట అనగా- ఆల్బాచెంత స్టీమరువిడిచి భోజనానంతరమందు రెండుపడవలతో కాలువత్రోవను బైలుదేరి —

౨౭ తేదికి సరియైన సర్వధారి సం॥ అధికచైత్రశు ౧౩ సో॥ ౭౹౮ గంటలకు మహానదిలో పడవలనువిడిచి- సంతోషము బకంబైన కటకంబనెడు మహాకటకంబునందు- శ్రీవారొకబంగళాలోను- మేమందఱము నందూరి వెంకటాచలంపంతులుగారి యింటిలోను బసచేసినారము— —

(కటకపుసంగతి)

కటకపునకు దక్షిణోత్తరభాగములనొరసి పార్థకనామముగల మహానది ప్రవహింపుచున్నది. — — —

గడచిన యానందసం॥రములో మేము నూవినప్పుడు దక్షిణభాగమునందలి మహానదీశాఖ పడవలులేక దాటదరంబుగానిదిగాను ఉత్తరభాగమున నాశాఖ సుప్రతరంబుగా దిగిపోదగినదిగాను- ఉండెను ఇప్పుడు కాలువ పుట్టినది మొదలుగా నుత్తరశాఖ బహుగంభీరముగా ప్రవహింపుచున్నది.

వేసవిలో బాటసారులకుగాని- పురజనులకుగాని యిసకదిబ్బలపైని యాతాయాతములకు బహుకష్టము గానుండును- ఇదే పడవలెక్కవలసిన తేవుగనుక తీరమందు పెక్కుపాలలుకట్టుకొని తగినవెలకు వంటసామాను తీరవాసులమ్ముచుందురు— — —

ఏభాగమందున్న వారాభాగమందున్న నదీశాఖలోనే స్నానాది కృత్యములు నిర్వర్తించుకొందురు— — — — —

ఉత్తరశాఖ కటకపురికి మైలుదూరముగానున్నది— —

కటకముజిల్లాస్థలముగనుక ఖచేరీలన్నియునున్నవి— అరపటాలమున్నది- కాబట్టి మిక్కిలి ఖాయిదాగలదిగానున్నది— అన్నిపదార్థములుగల యంగళ్లుగలపేటలు పెక్కుగలవు— — —

ఓఢ్రము, బంగాళము, తరుచుగాను- తెలుగు అరుదుగాను కలదు

కాశీప్రయాగలలోని పడవలెనే కటకపుపడవ గొప్పది— అనగా రు౧౦౦౧ మొత్తుగలదిగానున్నది— — — —

శ్రీ ప్రకృతులు యథోచితరూపములు గలవారుగానుండిరి—

సాయంకాలమైనది మొదలు లాంతరుదీపములేని బండ్లను బనాయించి జుల్మానావిధించి రాబట్టుదురు— — —

ఈ ప్రాంతముల యందు వరిపంట విశేషించికలదు గనుక తెల్లని సన్నపుబియ్యము చవకగా దొరకును— — — — —

నా మిత్రుడు వేంకటాచలము పంతులుగారు గతించినందున వారితల్లిగారు కొన్ని వస్త్రములను దానము చేయుచుండగా సంస్కృతభారతము ౧౮ పర్వములు సవ్యాఖ్యానసహిత రఘువంశము, నాగరపింగళోపదేశము, నాగరసారస్వత వ్యాకరణము మొదలగు కొన్ని సంస్కృతగ్రంథములు రూ౧౮లకు నేనుకొని సంగ్రహించికొంటిని— — — —

మరునాటికి బొబ్బిలినుండి శ్రీవారి యార్డరుప్రకారము సిఫాయీలు బోయీలు వచ్చియున్నందున బండికి రూ౧౦లచొ॥ సామానుల॥ పరివారమునకు॥ బండ్లుకుదిర్పించి యిప్పించగా— — — —

మార్చి ౧౭ తేదీ రాత్రి భోజనోత్తరమందు బైలుదేరి— —

మార్చి ౧౮ తేదీబు॥ ఉదయము ౭ గంటలకు శ్రీభువనేశ్వరనామ క్షేత్రములో ప్రవేశించి పండాలయిండ్లలో బసచేసి బిందుసరోవర (బిందుసాగర) తీర్థములో స్నానముచేసి శ్రీవారితో ప్రదక్షిణపూర్వకముగా శ్రీభువనేశ్వరస్వామివారి దర్శనమొనర్చి బసకువచ్చి ప్రసాదము భుజించివారము— — — — —

(శ్లో) బాణలింగే స్వయంభూతే। చంద్రకాంతే హృది
స్థితే। తత్ర క్రతుశతంపుణ్యం। శంభోర్నైవేద్యభక్ష
ణే॥ ౧ రసలింగే చ బాణే చ స్వయంవ్యక్తస్థలేపి
చ। నచండీశకృతో భాగ। స్తత్రిగ్రాహ్యం శివాత్మజ॥ ౨॥

అని యిత్యాది ప్రమాణ వచనంబులం గట్టియు

౩౭ జగన్నాథము లోవలె నిచ్చట ప్రసాదము సర్వవర్ణ సాధారణము గా ప్రసాదస్వీకారము జరుగుచుండుట సదాచారమగుటంజేసియు- శ్రీ భువనేశ్వరస్వామివారికి శ్రీవారు చేయించిన భోగములోనిది కొంతప్రసా దము నెలవుపైని పండాలు సంగా భుజించి- శ్రీవారొనరించిన సత్కా రమునకు సంతసింపుచున్న పండాలతో గోష్ఠి సేయుచున్నప్పుడు పండాలు చె ప్పి దేమనగా— — — —

(శ్రీ భువనేశ్వరప్రశంస)

ఈ భువనేశ్వరస్థలము పంచక్రోశాత్మకమైన మహాక్షేత్రము- ఇం దు కోటిలింగములున్నవి— వానిలో భువనేశ్వర స్వామివారి లింగము ప్ర ధానము- కనుకనే లింగరాజని ప్రసిద్ధికెక్కి యున్నది. ఇది స్వయంవ్యక్తము మహాగాంభీర్య దేవుడు దినపూజించెగావున బ్రహ్మప్రతిష్ఠితమై యున్నందు రు తెక్కిన లింగములు, దేవతలు, ఋషులు, ప్రతిష్ఠించినవి— వానిలో గొన్ని భక్తజనలోపమువలన నానాటికి భగ్నములై యున్నవి— — —

కొన్ని శిథిలమందిరములై పూజారాగములు లేకనే యున్నవి- కొ న్నిటికి మందిరములు గలిగియున్నను దర్శనమాత్రమే కలిగియున్నవి- కొన్ని గుడిపడి శిథిలప్రాయముగా నున్నవి— ఎన్ని యెట్లున్నను సహస్రాధిక లిం గములు యథోచిత భోగరాగములు గలిగి యున్నవి— —

ఇది కేదారగౌరీపీఠము- ఇందలి బిందుసాగరతీర్థము కాశీలోగంగ వంటిదిగా నున్నది— — — — — — — —

(శ్లో) ఖండాచలం సమాసాద్య। యత్రాస్తే చండలే
శ్వరః। వరాహం దేవమాసాద్య। బహిరంగేశ్వరా
వధి। ఏకామ్రికవనేరమ్యే। స్వర్ణకూటహరాశ్ర
మే। యే తిష్ఠంతి దినం తేషాం। కాశ్యాః కోట్యధికంఫలం॥

అని క్షేత్రమహాత్మ్యములో నున్నట్లు భుక్తిముక్తిప్రదమైన మహాక్షే

త్ర మిదివైయున్నది— — — — —

శ్రీభువనేశ్వరస్వామివారికి శాశ్వతభోగము జరుగుచుండుటకు సర్వమొఖాసాగా రు ౧౨,౫౦౦లు రాబడిగల గ్రామములు రఘూజీ మహారాజనెడు పేరుగల మహారాష్ట్ర దేశపు రాజు సమర్పించి యుండెను-- ఇదిగాక జమీందారువల్ల సాలుంకి రు ౫౦ వేల రాబడిగలదు— గనుక సర్వకాలములయందు మహోత్సవములతో భోగరాగములు యథేచ్ఛముగా జరుగుచున్నవి— — — —

(ప్రతిదిన వినియోగసంఖ్య)

రు ౨౫-౦-౦ ఉపామేలనెడు పేరుగల సదావృత్తులకు— —

౨౫-౦-౦ స్వామివారి భోగరాగములకు — — —

౬-౦-౦ పూజాద్రవ్యములకు— — — —

రు ౫౬-౦-౦లు ఛత్రీసు కార్ఖానాకర్చువారు- అనగా ౩౬వినియోగములు శ్రీస్వామివారిసంనిధిలో చెల్లింపుచుండు పండాలు ౩౬౦ మందికలరు— బిందుసరోవరాచార్య బ్రాహ్మణులు ౨౫కి పైగానున్నారు— — —

(ఇచ్చటిసంకల్పము- బార్హస్పత్యమానము)

ఉత్కళదేశే। విరజాపురుషోత్తమయోరంతరాళే। మేరోర్దక్షిణతః। మహానదీయుత్తరతః। గంధవతీనదిపశ్చిమతీరే। ఇహపృథివ్యాం। జంబూద్వీపే, భరతవర్షే। భరతఖండే। హరిశంకరయోర్మధ్యే। త్రయస్త్రింశత్కోటిదేవతాబ్రాహ్మణతీర్థసంనిధౌ। బిందుసరోవర మహాతీర్థస్నానమహంకరిష్యే॥

అని యీచొప్పున సంకల్పమిచ్చట చెప్పుదురు— —

(బిందుసరోవరస్నానకాల పఠనీయశ్లోకములు)

౧— వాసుదేవంనమస్కృత్య। అనంతంవిశ్వతోముఖం। స్నాతుమిచ్ఛామి దేవేశ। సమ్యక్సిద్ధింప్రయచ్ఛమే॥

౨— బిందుమాధవసంస్తుభ్యం। మహాదేవేనసంస్తుత। విశ్వబిందుజగద్బీజ। మ
జ్జయామితివాంభసి॥ — —

౩— ఏషవిశ్వేశ్వరోదేవ। ఏషైవమణికర్ణికా। కలావంతర్హితాకాశీ। ము
క్తిరత్రైవసంశయః॥ — —

౪— బిందుంబిందుంసమాహృత్య। నిర్మితస్త్వంపినాకినా। వృజినంహరమే
సర్వం। బిందుసాగరతేనమః॥ — —

౫—నవస్వోనపాతాళే లోకాలోకపరాయణే। బిందుమాధవసమంతీర్థం।
నాస్తిబ్రహ్మాండమండలే॥ — —

౬—అస్మిన్ బిందుమహాతీర్థే స్నాత్వా। యోయదిచ్ఛతిసర్వతత్। ఇయంశం
కరవాపీతు। పాతాళాద్భూలోకతారిణీ॥ — —

౭—త్వంరాజాసర్వతీర్థానాం। త్వమేవజగతఃపితా। యాచితందేహి
మేతీర్థం। సర్వపాపప్రణాశనమ్॥ — — —

౮— తీర్థరాజనమస్తుభ్యం। సర్వతీర్థాభివందిత। పశ్చాద్యంస్సృశామి
త్వాం। మపరాధాన్ క్షమస్వమే॥— — —

అని యిట్లు బిందుసాగర ప్రార్థనంబు సేయుటయే కాక-

౯—గోదావరిమహాపుణ్యే। త్రికోటిగుణపావని। పాపంనాశయమేదేవి। మ
జ్జయేతవవారిణి॥ — — — —

౧౦—త్రియంబకజటోద్భూతే। గౌతమస్యాఘనాశని। సప్తధాసాగరం
భిత్త్వా। గోదావరినమోస్తుతే॥ — —

అని యిటువంటి స్తోత్రములను పఠించుచు పద్మతీర్థాలు చెప్పిరి.

— ( ) —

ఇదిగాక, శ్రీ [illegible] గురించి

వారుచదివిన శ్లోకములు.

౧—అగ్రాహ్యంలింగవైవేద్యం। నలింగంభువనేశ్వరః। పత్రీభోనకర్త
వ్యః। కర్తాచేన్నరకంవ్రజేత్॥ — — —

౨—బ్రహ్మక్షత్రవిశశ్శూద్రా। స్సర్వేవర్ణాద్విజోత్తమాః। పఙ్క్తిభేదో
నకర్తవ్యో। భేదకృన్నరకంవ్రజేత్॥ — —

౩—అకాలేనయుమే హేమామే। వ్రతేచాంద్రాయణేపిచ। దృష్టమాత్రేణ
భోక్తవ్యం। నాత్రకార్యావిచారణా॥ — — —

౪—పతన్లింగంనదేవస్తు। నరుద్రోనచమాధవః। అర్ధమాత్రాపరంయస్తు।
తద్బ్రహ్మైవసనాతనం॥ — — — —

౫—మూలేస్ఫటికసంకాశం। మహానీలంచమధ్యమే। మాణిక్యాభంచపరా
ర్ధేచ। లింగంత్రిభువనేశ్వరమ్॥ — — —

౬—విమానాగ్రేనతచ్చక్రం। నశూలం నాపిచాపరం। పినాకపవనేనాత్ర।
ప్రసాదోనైవదృశ్యతే॥— — — —

౭—ఏకాదశీవ్రతేవాపి। ప్రసాదంభక్షయేద్బుధః। అకంఠభక్షణాన్ముక్తి
ర్వ్రతకోటి గుణంభవేత్॥ — — —

౮—శివాగ్రేకాశ్యపరా సరఘుళిపుళీ హంసకళికా। తథానాడీఝిల్లీత్రిపురి
ఫురికా...మధుకపి॥ కదాత...సద్ధాఖర మత్తవసంతేసురభ్యం।
సదా...తే భోగ...సరసగోరాది సహితమ్॥ — —

అని యిట్లు క్షేత్రమహాత్మ్యములోనున్నదనియు- చరమశ్లోకమునందు జె
ప్పబడిన పదార్థములు నిత్యము క...మగుననియు- పండాలనిరి.— —

— ఇది గాక, (౩౦) శివప్రసాదమును గురించి. —

౧—స్థావరేషుచసర్వేషు। శైవవైష్ణవకేష్వపి। యదిసాధారణోవిష్ణు।
స్తదాగ్రాహ్యంహితద్ద్వయం॥ — — — —

౨—అసాధారణతత్వేన। ...మహాత్మనాం। తదానగ్రాహ్యమేవ
...త్రోకం॥— — — —

౩—...గతర। స్స్వయందేవాధికప్రభుః। గాయత్రీవల్లభశ్శ్రీశో
బ్రహ్మణ్యోబ్రహ్మవర్ధనః॥ — — —

౪—నగ్రాహ్యం హరవిష్ణ్వోర్హి । నపు మేతి సమర్పితం । తేనస్వా స్వత్వసంత్యాగః । పరస్వత్వసమర్పణం ॥ — — —

౫—మహాత్మనోహి పరిత్యక్తం । నగ్రాహ్యం ధనమణ్వపి । నివేదితాన్నభోక్తౄణాం । విప్రాణాం దేవతార్చనే ॥ ... ...

౬—నశాపః ప్రత్యవాయోవా । నాపి దేవార్థహారితా । సంప్రోక్ష్యాన్నం వ్యాహృతిభిః । ప్రాణాపానాది పంచభిః ॥ ... ...

౭—నివేదయామి దేవేశ । మద్గృహాన్నం మహాత్మనే । భుక్త్వాయథేష్టం దేవేశ । ప్రసాదం కర్తుమర్హసి ॥ ... ...

౮—ఏవం నివేదయిత్వాన్నం । తదుచ్ఛిష్టం తతశ్చరేత్ । తదన్నం భుంజతాం నౄణాం । పాపం నశ్యతి తత్క్షణాత్ ॥ ... ...

౯—పవిత్రం భవతే వస్త్రం । మలినం పతితం చ యత్ । మహాపాతకసంయుక్తం । సంయుక్తముపపాతకైః ॥ ... ...

౧౦—జాతిభ్రంశకరైర్యుక్తం । మలినీకరణైరపి । సంకలీకరణైరన్యైః । ప్రకీర్ణపాతకైః ॥ ... — — ...

౧౧—రహస్యైశ్చాపి పాపౌఘైః । అగమ్యాగమనైరపి ॥ సర్వేషామపి పాపానాం । ప్రాయశ్చిత్తో హి నిశ్చితః ॥ ... ...

౧౨—శివతీర్థప్రసాదౌ హి । భక్తానామభయంకరౌ । తీర్థప్రసాదమాహాత్మ్యం । శంకరస్య మహాత్మనః ॥ ... ...

౧౩—నాలం వక్తుం విధిర్వ్యాసః । శివతత్త్వప్రకాశనాత్ ॥ ... ...
కిం పునస్త్వద్విధాస్తత్ర । కీటానాం కా గతిః పరా ॥ ... ...

౧౪—[illegible] । గఙ్గా త్రిపథగానదీ । పవిత్రయతి లోకాంస్త్రీన్ । [illegible] ॥ — — —

౧౫—[illegible] లోకాం[illegible] క్షుతిశాంభవః ॥ ఇత్యాది ॥ —

౧౬—అన్నం శివార్పితం నామ । పత్రం పుష్పం ఫలం జలం । యచ్ఛివాయ సమర్పితం వస్తు । [illegible] ॥ — — —

౧౭—శివపూజా శివధ్యానం। శివసంస్మరణంతథా। మహాదేవకథాస
క్తి। ర్నాల్పస్యతపసఃఫలం॥ — — —

౧౮—జన్మాంతరసహస్రేషు। తపోధ్యానసమాధిభిః। నరాణాంక్షీణపా
పానాం। శివేభక్తిఃప్రజాయతే॥ — —

౧౯—ముక్తిమిచ్ఛతిచేన్మర్త్య। శ్శివార్చనపరోభవేతు॥ శివార్చనంవినా
ముక్తి। ర్నలభ్యాజన్మకోటిభిః॥ — —

౨౦—నకారణసహస్రేణ। లభ్యంకైవల్యముత్తమం। ఈశ్వరానుగ్ర
హాదేవ। లభ్యంకైవల్యముత్తమం॥— — —

౨౧—ఈశ్వరానుగ్రహాదేవ। పుంసామద్వైతవాసనా। మహాభయా
పరిక్షీణ। సత్వానాంనోపజాయతే॥

౨౨—దేవతాంతరభక్తిర్హి। శివభక్తేర్హి కారణం। శివభక్త్యాజ్ఞానసిద్ధి
శ్శివోహంజ్ఞానదాయకః॥ —

౨౩—బ్రాహ్మణశ్శివభక్తస్సన్। ముచ్యతేకర్మబంధనైః। అతోన్యథావ
ర్తమానః। స్సంసారాబ్ధౌనిమజ్జతి॥

౨౪—యస్తుపాపీదురాచారీ। దేవబ్రాహ్మణనిందకః కథంతస్యశివేభక్తిః
కల్పకోటిశతైరపి॥ — — —

౨౫—తస్యైతాని వినశ్యంతి। పాపినః పాపకారణాతు। ఆయుశ్శ్రియో
యశోధైర్యం। లోకావృద్ధాశిషస్సుఖం॥ — —

౨౬—దేవతాంతరమాశ్రిత్య। యదిమాషయతేహరం। తస్యజన్మసహస్రే
షు। నరకేనియతాస్థితిః॥ —

౨౭—నాలంతద్రక్షణంకర్తుం। దేవతాంతరముత్తమం। రాజాపచారేభ్య
స్త్యానా। మాశ్రయస్త్వజనంయథా। ... ...

౨౮—నిత్యస్యపుణ్యాఫలం। మాషణాంగ్నిప్రహాతం। మాషకోనరకంయా
తి। యావచ్చంద్రతారకం॥ . ...

౨౯—వినింద్యశంకరం దేవం। దక్షో జానాతితత్ఫలం। తత్సంసర్గవశాత్స
ర్వే। దేవాఅపి వసంసదిశ్యా॥ — — —
౩౦—శ్రీవిణా గ్భవనిందాయా। దేవానాంగతిరీదృశీ। కింపునస్థానవాశ్యం
భుః నింవమహా శ్రవణేనచ॥ — — — —
౩౧—భృగుశ్శ్మసంప్రవత్యాహి। వినింద్యపరమేశ్వరం। దృష్టాదత్తశిరోభం
గం। స్వస్యశ్మశ్రువిలోపనం॥ — — —
౩౨—భయలజ్జాపరీతాంగో। దర్శనానహతాంగతః। శ్మశ్రుహీనము
ఖం దృష్ట్వా। విధవాయాశ్చపాపినః॥ — — —
౩౩—వంధ్యస్యాపిచపండస్య। సమః ఖ్యైః పరిభూయతే। శాపందద్యౌ
భృగుర్విప్రః। శివమాయా విమోహితః॥ — — —
౩౪—నజానాతిశివం దేవం। శివతత్వం దురాసదమ్। నష్టధీర్నష్టవిజ్ఞానః
పాపికృల్లోమానవోయథా॥ — — — —
నశాంభుంపరమేశస్య। నాధికోస్తి మహేశ్వరాత్॥— — —
౩౫—సచ కాళీంకానపస్థాంకా। నపజాళీంకాయతఃప్రజా। లింగాంకాశ
భగాంకాచ। తస్మాన్మాహేశ్వరీప్రజా॥ — — —
౩౬—అధిష్ఠానంచజగతా। ముపాదానంచ కారణమ్। నాన్యోధికోస్తి స
ర్వజ్ఞా। న్నియంతుఃపరమేశ్వరాత్॥ — — —

అని యిత్యాది శ్లోకపరంపరచే సవిస్తరంబుగా శ్రీశివప్రసాద మ
హిమాదికము, స్కాందధర్మఖండములో నిరూపింపబడియున్నది. — —

నిష్పక్షపాత దృష్టిగల వారికిన్నిర్వివాదమే దానికేమి
త్రికృతభువనేశ్వర సమాచారము వినుండు.

శ్రీభువనేశ్వరాలయము బహూన్నతము గాను- సుందరము గాను-
ప్రకాశింపుచున్నది. పురుషోత్తమక్షేత్రములోని శ్రీజగన్నాథాలయము
కీర్తిలో నిమిడి యుండవచ్చునని తోచుచున్నది. భూమిలో నొక భాగము

పైకి. మూడుభాగములుగా నున్నట్టుకనంబడినది. దానిశిఖరమందు త్రిశూలంబునుగాదు. చక్రంబునుగాదు- అదిపినాకమనెడు శివధనుస్సని పండాలు చెప్పిరి.

ఆలయము చుట్టును పెక్కు మందిరములున్నవి- వానిలో.—

౧- ఏకామ్రేశ్వరుడు. ౨- విశ్వేశ్వరుడు. ౩- ఉగ్రేశ్వరుడు- ౪- లడకేశ్వరుడు అనగా బాలేశ్వరుడు- ౫- లవణేశ్వరుడు. ౬ చిత్రగుప్తేశ్వరుడు. ౭- వైద్యనాథేశ్వరుడు- ౮- శబరేశ్వరుడు. ౯. జంబుకేశ్వరుడు. ౧౦ సోమేశ్వరుడు- ౧౧ ఉత్తరేశ్వరుడు- అని యేకాదశరుద్రులును.

౧- గణేశుడు॥ ౨- భువనేశ్వరి॥ ౩- కుమారస్వామి॥ ౪- వృషభము॥ ౫- చండరుద్రుడు॥ ౬- కల్పవృక్షము॥ ౭- సావిత్రి॥ ౮- లింగరాజు॥ ౯- పార్వతి॥— వీరందఱును యథోచితస్థానములయందుండిరి.— —

(గణేశ ప్రార్థన.)

౧—విఘ్నేశ్వరనమస్తుభ్యం। సర్వసిద్ధిప్రదాయక॥ అవిఘ్నంభువనేశస్య। దర్శనం దేహి మేప్రభో॥ — — —

(భువనేశ్వరీ ప్రార్థన.)

౨—గోపాలినినమస్తేస్తు। కృత్తివాసో నితంబిని। పుత్రాన్ పౌత్రాన్ శ్రియం కీర్తిం। దేహి మేభువనేశ్వరి॥— — — —

(కుమారస్వామి ప్రార్థన.)

౩—క్రౌంచహంత్రే నమస్తుభ్యం। పార్వతీప్రియవర్ధన॥ దేహి మే నాకసేనానీ। ర్వీర్యం తే జోబలంధృతిం॥ — — — —

(వృషభ ప్రార్థన.)

౪—నమస్తేపరమానంద। సర్వతీర్థఫలప్రద। యజ్ఞరోమన్నమస్తేస్తు। శివప్రీతింప్రయచ్ఛమే॥ — — — —

(చండరుద్ర ప్రార్థన.)

౫—చండరుద్ర నమస్తేస్తు! దేవానాంప్రీతివర్థన। దర్శనంతవమే దేహి। తేజోవీర్యంధృతింబలం॥ — — — —

(కల్పవృక్ష ప్రార్థన.)

౬—కల్పవృక్షనమస్తేస్తు। కల్పనాసిద్ధిదాయక। బ్రహ్మవిష్ణు శివధ్యేయ। దేహి మేవాంఛితంఫలం॥ — — — —

(సావిత్రీ ప్రార్థన.)

౭—వేదమాతర్నమస్తేస్తు। సావిత్రీరూపధారిణి। బ్రహ్మప్రజ్ఞాంచ మేధాంచ। దేహిసర్వవిభాగిని॥ — — —

(లింగరాజ ప్రార్థన.)

౮—కృత్తివాసోనమస్తేస్తు। లింగరాజమహేశ్వర। నమస్త్రిభువనేశాయ। నమస్తేకృత్తివాససే। త్వద్దర్శన ఫలందేహి। మోక్షసాధన మీశ్వర॥

(పార్వతీ ప్రార్థన.)

౯—అన్నపూర్ణే సదాపూర్ణే (పుణ్యే) శంకరప్రాణవల్లభే। జ్ఞానవైరాగ్యసిద్ధ్యర్థం। భిక్షాంమేదేహిపార్వతి॥ — —

శ్రీభువనేశ్వర దర్శనక్రమము.

౧ వినాయకం ప్రథమతో। దేవీంస్కందం వృషంతథా। గణచండం కల్పవృక్షం। గాయత్రీంసాంబమీశ్వరమ్॥— — — —

౨ అష్టమూర్తిః క్రమేణైవ। దర్శనంక్రియతేయది। అశ్వమేధసహస్రాణాం। ఫలంప్రాప్నోతిమానవః॥ — — —

అని యీప్రకారముగా. తత్తద్దేవతా దర్శనము సేయవలయును.

శ్రీభువనేశ్వరస్వామివారి దర్శనమునకు బోవునప్పుడు మందిరములో సోపానక్రమముగా చాలాలోతుగా దిగిపోవలయును. — —

శ్రీకాశీకేదారేశ్వర లింగమువలెనే, లింగరాజనెడు నామాంతరముగల యీభువనేశ్వరస్వామివారి లింగము బండతాతి రీతిగా- ఎటుచూచినను సుమారు బారెడు వెడల్పుగలిగి గుండ్రముగాను, ఎఱుపు, తెలుపు, నలుపు, కలగలుపుగా నున్నదిగాను, ప్రకాశింపుచున్నది. పండాలు సభక్తికముగానేపూజింపుచుందురు శ్రీవిశ్వేశ్వరకేదారేశ్వరాదిలింగములువలె నిదియును సర్వవర్ణసాధారణముగా దర్శనస్పర్శన యోగ్యమై యుంచున్నది. — — — — —

మా శ్రీవారు స్వయముగానే లోకోత్తరముగా సకలోపచారములతోను శ్రీభువనేశ్వరస్వామివారిని సభక్తికముగాను- సావధానముగాను పూజించి కృతార్థులైరి. — — —

ఊరు సాధారణముగానున్నది. తరుచుగా పూరికొంపలే కలవు- స్త్రీపురుషులు విశేష రూపసంపదగలవారుగా కనంబడలేదు. గ్రామమునకు తూర్పుగా మైలుదూరములో గంధవతీనది యున్నది. — —

గయ- శిరోగయయనియు- ఇక్కడికి సమీపమందున్న జాజిపూరు- నాభిగయయనియు- పిఠాపురము- (పీఠికాపురము) పాదగయయనియు- ప్రసిద్ధికెక్కియున్నవి. వీనిలో నాభిగయను మాత్రము చూచుట సంభవించినదికాదు బిందుసరస్తీరమందుబ్రహ్మాలయమున్నది. — —

—(o)—

అట్టి భువనేశ్వరమునుండి యారాత్రియే బైలుదేరి. — —

మార్చి ౨౯ తేది యుదయమందు ౭।౮ గంటలలో శ్రీపురుషోత్తమక్షేత్రమనెడు నామాంతరముగల శ్రీజగన్నాథ మహాక్షేత్రములో- దేవాలయమున కెదురుగానున్న వీధిలో బసచేసి. — — —

శ్లో॥ మార్కండేయవటేకృష్ణే। రోహిణ్యాంచ మహోదధౌ।
ఇంద్రద్యుమ్న హ్రదేస్నాత్వా। పునర్జన్మనవిద్యతే॥ — —

ఆ పండాలు చెప్పినచొప్పున నిత్యయాత్రగావించి శ్రీస్వామివారిని-

సేవించి- మధ్యాహ్నమందు ప్రసాదము భుజించి- మఱునాడుయథాశక్తిగా, శ్రీస్వామివారికి పూజాపుర:స్సరముగా శాశ్వతాది భోగములు జరిగించి. — — — — —

మార్చి ౩౦ తేది రాత్రి ప్రయాణమై బైలుదేరినారము.

———:(o):———

—*) శ్రీ జగన్నాథ ప్రశంస. (*—

శ్రీ పురుషోత్తమక్షేత్రము సముద్రతీరమందు యథోచితోన్నతమై మోక్షద్వారమనెడు పేరుగల నీలాచలమందు శ్రీసుభద్రా బలభద్రాన్వితులైన శ్రీ జగన్నాథస్వామివారి కాస్పదంబై- సుందరాత్యున్నత మందిరంబునకు చుట్టును గ్రామముగలదై, రథయాత్రలో శ్రీస్వామివారి తేరునడుచుటకు తగిన విశాలవీధిగలదై - తత్తదుత్సవ కాలములయందు శ్రీస్వామివారిని వేంచేయ జేయదగినయథోచితోన్నత మంటపములుగలదై శ్రీశంకరభగవత్పాదాచార్యులవారి శిష్యులైన పద్మపాదాచార్యులవారియొక్క భోగవర్ధన నామకమఠము మొదలైన యనేక మఠములుగలదై-సమస్తవస్తువులే కాక, రసగోరా వగైరా ప్రసాదములు, పతితపావన ముతెస్సంగ్రహణోచితకు హళ్లీపేటికలు; (పోకపాత్తి పెట్టెలు) మొదలైనవి వలసినన్ని దొరకజాలిన యింగళ్లుగలదై-నిరంతరయాతాయాతభక్తజనవాశ్రితసముపేతంబై- సకలసమయ సర్వవర్ణసాధారణనిశ్శంకభక్ష్యమాణ భగవత్ప్రసాదంబై- అనతిమార్గవానతి సౌందర్యపురజన సందోహసందీప్తంబై - నిత్యావహారాత్రయాత్రిక ప్రదత్తానేక విత్తసంపత్తిసమృద్ధండపండాపరనామక ముతెల ళావహానతెల ళావమతెల ళావిసనురభాసురంబై - నిష్పత్తీకాశంబై - ప్రకాశింపుచున్నది. మఱియునిందు- తంతీయాఫీసు- పోష్టాఫీసు- కొన్నికచ్చేరీలు గలవు-॥తిలతండులన్యాయముగా ౧।౨ అంతస్థులుగల మహాడీలు- పెంకుటిళ్లు- పూరియిండ్లు- గలవు—పూరి

కి తూర్పుగా సుమారు (౨) మైళ్లదూరములో రథయాత్రలో శ్రీస్వామి వారు నివసింపదగినట్టియు, నింద్రద్యుమ్న మహారాజ నిర్మాపితంబులగునట్టియు- మందిరంబులు గలవు.

శ్రీజగన్నాథస్వామివారికి శాశ్వతభోగము తమ నామగోత్రములతో జరుగుచుంటునట్లు ద్రవ్యము సమర్పింపదలంచినవారు రు ౧౨౦ కి, ప్రతిసాలున వచ్చువృద్ధివల్ల శేరు బియ్యము తగిన రసవర్గములతో నిత్యముభోగముజరుగుచుండుటకు- కోవెలవెలపట నొక భాగమందున్న యక్షయవట ము క్రింద గూర్చుండి- పండాలు చెప్పిన సంకల్పము చొప్పున ధారాదత్తము చేసి- నిత్యాన్నదాన సంకల్పము చెప్పి పండాలకు పట్టామూలము గాదఖలుపఱచుట యాచారమైయున్నది——నగదు హాజరు లేనియెడల- దక్షిణతో నుద్దిష్టధనము సదరుప్రకారమే జరిగించి మరతు ప్రకారము పండాలకు పంపుటయునుగలదు- నియతముగా పండాలట్లనే శ్రీస్వామివారికి వీరినామగోత్రములతో నిత్యమున్న భోగము జరిగించి తత్ప్రసాదము పండాలేయనుభవింతురు. — — — — —

జరిగించిన యజమాను లచ్చటనే నివసించియున్న పక్షమందు ప్రసాదములో సగము వారికి పండాలు పంపుచు తక్కిన సగము తాము ను భవింతురు.— — — — —

కాబట్టి మాలో కొందఱము యథాశక్తిగా నట్టిశాశ్వతభోగములు జరిగించినారము. — — — —

మామహారాజశ్రీవారు శాశ్వతభోగము నిమిత్తము శ్యామసుందరలోకనాథ పండాగారి కృతముగా జరుగుచుండుటకు, రు ౩౦౦ లు- శ్రీస్వామివారికి సమర్పించిరి.— — — —

కోవెల యావరణ బహువిశాలముగా తగినప్రాకారము- నొ సింహద్వారము.. గలిగి కోటవలె నూటిగాగనంబడును.— — —

వీధికన్న శ్రీస్వామివారి కోవెల సుమారు (౨) నిల్వులున్నతమైన నీలగిరియందు. బహూన్నతమై, బహు విచిత్ర శిల్పానల్పంబై- యాగ్నేయభాగమందు విచిత్రవిశాలపాకశాలగలదై. దాని నైరృతిగా నక్షయవటవృక్షము గలదై- వటవిటపికిబడమటి తటమందు జ్ఞానులు పండితవరిష్ఠులు నధిష్ఠింపదగిన ముక్తిమంటపము గలదై- దానికి బడమరగా, రోహిణీమంటప భగవత్స్నానమంటపంబులు గలదై - దక్షిణపశ్చిమ భాగములయందు మఱికొన్ని చిన్నచిన్నమందిరములును నివేదితప్రసాదసంభరితంబగు కొఠీలును - గలదై—దీనుత్తరసంనిధి మంటపానుబంధంబు గలదై-బహువిధభక్తజనభూయిష్ఠంబై- దర్శన మాత్రబ్రహ్మానంద జనకంబై - ప్రకాశింపుచున్నది. — — — — —

గర్భాలయమందులో నిరువకలను - వెనుకను - ప్రదక్షిణార్థమై కొంతయవకాశము గలుగునట్లు సుమారు (౩) మూరలయెత్తుగల మంటపముపైని కుడివైపు ధవళవర్ణుఁడై శ్రీబలభద్రస్వామియు నెడమవైపు నీలవర్ణుఁడైన శ్రీజగన్నాథస్వామియు- నడుమపీతాంగవర్ణయైన శ్రీసుభద్రాదేవియు దారుమయాకారచారుతరమూర్తులై ప్రకాశింపుచుండిరి.

గర్భాలయద్వారంబును. కొంతసన్నిధిస్థలంబును - విడివి. వెలుపట- పూజాదిసమయములయందు యాత్రికులు లోపలికి జొరబడకుండుటకై పొడవైనదారుఖండము మార్గనిరోధకంబుగా నడ్డముగా వైచియుంచుదురు- కాబట్టియట్టి సమయములలో దానికీవలనే నిల్చి ముందుగా, శ్రీజగన్నాథస్వామిని- తరువాత శ్రీసుభద్రాదేవిని కొనకు బలభద్రస్వామిని దర్శించుట యాచారమైయున్నది.—అది తప్పియుండగానే బలభద్రదర్శన మొనర్చిన పక్షమందు తదీయభయంకరముఖ దర్శనమాత్రంబున బెదరి పెక్కండ్రు జ్వరాది పీడలనొందుచుందురట.— — —

అట్టి దర్శనకాలమందు సమ్ముఖమెక్కుడైన కొంచెము స్వా

వారివారి వాకిటులు వేత్రాదిహస్తులై చూపఱను తాడనపూర్వకముగా నివారింపుచుందురు — ఇచ్చటనట్లు శిక్షనొందినవారికి యనుశిక్ష లేదన్న నమ్మకముచేత చేతనులుకొందఱు కోరికొట్టబడుచుందురు — —

పాత్రితరాదియామద్వయ మధ్యకాలములో మహాభక్తులును - మతస్థులును బైరాగులు - ఘుసాయీలు - సాధువులు - సంన్యాసులు - గుంపుసంపులుగా దర్శనార్థమైవచ్చుచుందురు - అప్పుడు పైవారికెవ్వరికీగాని శ్రీస్వామివారి దర్శనము సేయదగిన యవకాశము దిక్కుదు - స్వతంత్రులుగావున వారికెట్టిసమయమందైనను నిరోధము లేదు — — —

యెప్పుడును సంనిధిలో బహుసమ్మర్ధముగా నేయుండుచుండును - రథయాత్రాదికాలములయందు శ్రీస్వామివారిదర్శనము గుడిలోకానే కాదు బైటనైనను దూరదర్శనమే కాని సంనిధిదర్శనముసైతము దుర్లభమే యగునట — — — — — —

శ్రీవారితో మేముందఱమును దర్శనమునకేగినప్పుడు దర్శనపండాలుకొందఱు కడియముగట్టి నడుమును మమ్మునందఱిని నల్పి కష్టతరముగా లోపలికి తోడ్కొనిపోయి - మున్నాను ప్రదక్షిణము చేయించి శ్రీవారి నామగోత్రములతో సంకల్పముచెప్పి యథావిధిగా పూజజరిగించి - తీర్థప్రకారములు స్వీకరించి పైకివచ్చునంతవఱకును పరివేష్టించియుండినను మిక్కిలి తొడుతొక్కుడుగానే యుండెగదా - యాత్రాదినములలో సంగతి వేరే చెప్ప నేలా — — — —

అరుణోదయాది శయనాంతపర్యంతము (౭౬) వినియోగములు శ్రీస్వామివారిసన్నిధిలో చెల్లింపుచుందురట. —

భోగసమయములో - చొరరానివారు - అనగా తురకలు, పుష్పవతులు, వేశ్యలు, మొదలైనవారు తెలియక చొరబడి కోవెలలో సన్నిధికివచ్చినయెడల నదరు భోగము చెల్లనే చెల్లదట - అపదార్థములన్నియును కో

వెలయావరణములోనేయున్న పాడునూతిలో పారబోసి మఱిల నంతభోగము వచనముచేసి నివేదింతురట— నివేదన కాలమందు పూజాపండా-తనహస్తోదకములో శ్రీస్వామివారిని ధ్యానించునప్పుడు శ్రీస్వామివారా నీటిలో ప్రతిబింబించనినాడు కోవెలలోనిజనులను బరీక్షింపగానట్టి యస్పృశ్యులు దొరకుదురట. — — — —

పావుశేరు మొదలు కుంచెడువఱకు పచనముగా దగినబియ్యము మృణ్మయ పాత్రలతోనే వండుదురు ౧౨౦ కూరలును- ఉప్పుకాయలతోటి కలగలపు ముద్దపులుసును- రసగోరావగైరా భక్ష్యములును శ్రీస్వామివారి కారగింపుచేసి పండాలకు ఘోసాయీవగైరా మఠస్థులకు నాడు భోగము చేయించిన భక్తులకు- తదితరులైననిత్యులకు నిర్ణయప్రకారము సదరు ప్రసాదములు పంచివేయగా మిగిలినపుట్టుకు పండాల క్షయవటవృక్షసమక్షమంను చేర్చి అంగడిపెట్టి తాముతిని చూచుచు తినిపించి రుచుచూపుచు వలసినవారికి ప్రసాదము నేయమ్ముచుందురు. —

ఇచ్చట వర్ణభేదముల పట్టింపుగాని- యెంగిలి పట్టింపుగాని- లేనే లేదు. — — — —

ఒకహాండీ ప్రసాదముకొని జేజగన్నాథస్వామీయని యచ్చటనే పగులగొట్టినపక్షమందు దానియున్నడివాడు లెండదలో సరిగావచ్చి బెకరలుగా నది ప్రక్కల లనును గినర వారచ్చటనే భక్షించి మెతుకులు పారివైచి పోవుచుందురు— కొందఱు బసకే తెచ్చి తిందురు— అందఱుచు కొనగా మిగిలినయన్నము నెండిచి యన్న మహాప్రసాదమని యమ్ముచుందురు-- లోకులు దానినేకొని తెచ్చుకుని నిత్యము భోజనమునకు ముందుగా కణమాత్ర ప్రసాదమును నియతముగా ననుభవింపుచుందురు. — —

ఆరగింపైనవెంటనే సంనిధిలోగాని, అక్షయవటముక్రిందగాని, సర్వవర్ణసాధారణముగా పజ్క్తిగూడి యెంగిలి పట్టింపు లేకుండునట్లు ప్రసాద

స్వీకారము సేయుట శిష్టాచారముగా జరుగుచున్నదట— ఇటీవల చిరకాలమునుండియు భక్తిచేతగాని, రక్తిచేతగాని, చక్రదర్శనము కాదగినంతకూ గములోసైతము పైనివ్రాసిన వ్యవస్థచొప్పున ప్రసాదము భక్షించుట విచ్చలవిడిగా జరుగుచున్నది. — — —

౧ మూర్తిదర్శనగునమంతమూరములో ప్రసాదస్వీకారము సేయుట ప్రథమపక్షము — — —

౨ కోవెలవెలపట భక్షించుట రెండవపక్షము

౩ తకిర్నది మూడవపక్షము —

అనియిట్లు వృషసం॥రములో కలికాతాలో నొక మహాపండితుడు ప్రశంసింపుచు- సర్వవర్ణసాధారణముగా ప్రసాదమును భక్షించుటను గురించి.

(శ్లో) ప్రవృత్తే భైరవీయంత్రే। సర్వేవర్ణా ద్విజాతయః।

నివృత్తే భైరవీయంత్రే। సర్వేవర్ణాః పృథక్పృథక్॥

అనెడు మంత్రశాస్త్రవచనము ప్రమాణముచేసికొని శ్రీశంకరాచార్యస్వాములవారు యథావిధిగా భైరవీయంత్రస్థాపనచేసియుండిరిగనుకతదాదిగా నేటివఱకు నది సదాచారముగా జరుగుచున్నదనియు- సదరుయంత్రము స్థాపించునప్పుడు దారువులు ఫిరాయించు సమయము తటస్థించినందున దేవుని వక్షస్థలమందే స్థాపించిరనియు నిట్లు గోష్ఠీవశంబుననయుండె- ఆమాట మనసులోనిడుకొని యిటీవల యథార్థవక్తలైన జగన్నాథపండాలనడుగగా భైరవీచక్రము పీఠమందేకాని వక్షస్థలమందు శ్రీశంకరాచార్యులవారు స్థాపించలేదని నమ్మకముగానే చెప్పియుండిరి. —

కాబట్టి దానినిబట్టియో లేక- యీక్రిందనుదాహరింపబడచున్న బ్రహ్మాండపురాణస్థ ప్రసాదవైభవ ప్రతిపాదకశ్లోకపరంపర ప్రమాణముగానవలంబించుటంబట్టియో సర్వవర్ణసాధారణముగాను విచ్చలవిడిగాను భక్తులింక ప్రసాదభక్షణము సేయుచున్నారు. —

ఇది ముక్తిస్థలంబుగావునను ముక్తిదశలో వర్ణతారతమ్యంబు లే నేలేదు గావునను- ఇందున్నంతవరకుగాని, దీని సేవించినది మొదలుగాగా ని, భక్తులందఱును జీవన్ముక్తులేయగుదురు గావునను- తత్తద్విచ్ఛానుకూల ముగా శ్రీజగన్నాయకాన్నప్రసాదము భుజించుటకును-తద్ద్వారా తరించుట కును-సంశయింపనేలాయని యస్మదభిప్రాయమును సూచించుటకై శ్రీస్వా మివారిని ప్రార్థించిన స్వకృతపద్యములు కొన్ని వ్రాయబడుచున్నవి.

(అవి యెట్లన్నను)

౧ మ॥ వలదొక్కింతయునైన మానవులకున్ వర్ణాశ్రమాచారభే। దలవం బైననుస్వానుభూతి నిదిసత్యంబెంతచింతించినం। గలదే భేదము నీప్ర సాదమునకుం గైవల్యసంపత్తికిన్। బలభిన్నీలవినీలదేహరుచిసంప న్నాజగన్నాయకా॥ — —

౨ మ॥ నిగమంబన్నముబ్రహ్మమంచు। దెలుపున్ నీవారహస్యంబుధా। త్రి గతప్రాణులకెల్ల। దెల్పుటకుఁగా దేనీలశైలంబునం। దగితాదర్థ్యము నీప్రసాదమున సత్యంబంచునమ్మించితం। ద్రిగతింబోఁచుచునుంటివె ల్ల ప్రజలన్ దేవాజగన్నాయకా॥ — —

౩ మ॥ కరపాదాదులు లేకయైనఁబనులంగావింతువీవంతయు। ర్వరలోఁబ ర్వుటకై యఖర్వమగుశేవంబాణిపాదంబుల। స్థరితస్ఫూర్తులు గాఁగనుప్పతిలి। మెప్పుం జెందుచున్నాఁడవా। వరదానాదులచే బ్రి సాదగుణ సంపన్నా జగన్నాయకా॥ — —

౪ శా॥ నీసాంనిధ్యముచేతఁగాక కలదేనికింబుగాఁగాఢమం। దీసర్వేష్ట ఫలప్రదానమహిమంబెందైననైల్లైనని। స్వాంతభక్తిన్ భజియించువా రి నినుడాయంజేయ నూహింతువా। హాసామర్థ్యముపట్ల నీకుఁదు లలేదన్నా జగన్నాయకా॥ — — —

యాత్రాచరిత్ర.

(నాగబంధశ్లోకము)

శ్రీవత్సాంక, త్రిలోకీశమలహార, దరధ్వానహీనప్రభారే,। తత్త్వజ్ఞ ప్రాగభేదప్రకటకసుకవే, శేషశయ్యాశయాన। ధ్యాయిత్వా భావహేతుజ్ఞ పనఘనకథ, శ్రీదయాళో, దిశేష్టం। లక్ష్మీశ, జ్ఞానదాయి, న్నమదసురతరో, శ్రీజగన్నాథదేవ ॥౧॥ — — — —

(పుష్పమాలికాబంధశ్లోకము)

వందేహం దేవదేవం ప్రకృతికృతికృతోపి దాసదాసప్రసన్నం। జీవేశం వేదవేద్యం స్థిరచరశరణం త్వాంసదాసత్యసక్తం। నానాదీనావనావో కురు గురుకరుణాధారధీరక్ష రక్షో। వాతవాత్రిద్రుత ద్రుమధ్వజభుజగ జగన్నాథ మాంధన్యధన్యం॥౨॥ — — — —

శ్రీరామానుజాచార్యులవారి స్థలమును పాంచరాత్రరీతిచేత దివ్య తిరుపతిని జేయదలంచి యిచ్చటికివచ్చి రాత్రి శయనించియుండగా సర్వజ్ఞుడైన శ్రీజగన్నాథస్వామి తదీయసంకల్పముతనసంకల్పమునకు విరుద్ధముగా నుండుటంబట్టి తెల్లవారువఱకు శ్రీరామానుజాచార్యులవారిని శ్రీకూర్మక్షేత్రములో ప్రవేశపెట్టెననియు వినియుంటిమి. — — —

ఇదిగాక శ్రీజగన్నాథప్రసాదమహిమను దెలియుటకై బహుప్రయత్నముచేసి సంపాదింపబడినది గనుక గ్రంథవిస్తరభీతిచేనైనను సర్వజనులకు దెలియుటకు బ్రహ్మాండపురాణములోని ౨౦వ యధ్యాయమును సమగ్రముగా నీక్రింద వ్రాయుచున్నారము. — —

(శ్రీజగన్నాథసుభద్రాబలభద్రేభ్యోనమః)

(శౌనకఉవాచ)

౧ శ్రుతం వై క్షేత్రమాహాత్మ్యం। జగన్నాథస్యసువ్రత। మహాప్రసాదమాహాత్మ్యం। భవతాసూచితంపురా॥ — — —

౨ యస్యభక్షణమాత్రేణ।జీవన్ముక్తోభవేన్నరః। మహాప్రసాదమాహాత్మ్య।

శ్రోతుమిచ్ఛామి విస్తరాత్॥

(సూత ఉవాచ.)

౩. శృణుధ్వం మునిశార్దూలాః। ప్రసాదమహిమా హరేః। యథాశ్రుతం
ప్రవక్ష్యామి। సర్వలోకమలాపహం॥

౪. వక్తుంవర్షసహస్రైర్వా। సాకల్యాచ్ఛక్యతేనహి॥ నారదాయపు
రాప్రోక్తం। జగన్నాథేనయత్స్వయం॥

౫. ఏకదానారదోలోకాన్। పర్యటన్ పృథివీతలే। ఆససాదాశ్రమంకం
డోః। శ్రీమాన్మైన్యవసంకులం॥

౬. తత్రైవ కీర్తయన్ విష్ణోః। కీర్తనం కలిమలాపహం। శుశ్రావకండుము
నాప్రోక్తం। జగన్నాథస్యవైభవం॥

౭. తతోన్నైవేద్యమాహాత్మ్యం। శ్రుత్వావిస్మితమానసః। పురుషోత్తమం
జగామాశు। యత్రదారుమయోహరిః॥

౮. తత్రగత్వాజగన్నాథం। ప్రసన్నంభక్తవత్సలం। అస్తౌషీత్పరయాభ
క్త్యా। మహాపురుషమవ్యయం॥

౯. తతఃప్రసన్నోభగవాన్। బ్రహ్మపుత్రేణ సంస్తుతః। స్వవక్త్రోలంబి
నీం మాలాం। దదౌతస్మైకృపానిధిః॥

౧౦. లబ్ధ్వామాలాందివ్యగంధాం। నారదోభక్తవత్సలాత్। ప్రహర్ష
మతులం లేభే। పర్వణీవమహార్ణవః॥

౧౧. ననర్తవాదయన్ వీణాం। మహతీంస్వరశోభితాం॥ దృష్ట్వాభక్తిం
నారదస్య। జహర్షజగతాంపతిః॥

౧౨. జ్ఞాత్వాప్రసన్నందేవేశం। హర్షనిర్భరమానసః। మహాప్రసా
దమాహాత్మ్యం। పప్రచ్ఛవినయాన్వితః॥

(నారద ఉవాచ.)

౧౩. దేవదేవేశమేబ్రూహి। త్వత్ప్రసాదస్యవైభవం। భవత్ప్రసాదమా

హాత్మ్యం। భవాన్ వేత్తినచాపరః॥— — — — — — —

(సూత ఉవాచ.)

౧౪. నారదస్యవచశ్శ్రుత్వా। ప్రహృష్యన్ కరుణానిధిః। రహస్యంకథయామాస। స్వనివేదిత వైభవం॥ — — — — — —

(శ్రీభగవానువాచ.)

౧౫. బహూనిసంతిక్షేత్రాణి। పుణ్యానిమమనారద। ముక్తిదానిన్నృణాంవిద్ధి। దేహంమేపురుషోత్తమం॥ — — — — — — —

౧౬. క్షేత్రోత్తమేస్మిన్భూతాని। స్థావరాణిచరాణిచ। తానిసర్వాణిపుణ్యాని। మద్రూపాణ్యేవనారద॥— — — — — — —

౧౭. పురుషోత్తమయాత్రాయాం। యస్యచిత్తంప్రవర్తతే। తస్యముక్తింప్రదాస్యామి। కిముతాగచ్ఛతస్స్వయం॥ — — — —

౧౮. బ్రహ్మజ్ఞానేన ముచ్యంతే। యోగినోవీతకల్మషాః। అత్రసర్వేపిముచ్యంతే। మత్ప్రసాదనిషేవణాత్॥ ... ...

౧౯. మత్ప్రసాదంతుయోశ్నాతి। యస్తుభక్త్యాప్రయచ్ఛతి। తావుభౌపుణ్యకర్మాణౌ। విముక్తేర్దాయభాగినౌ॥ ... ...

౨౦. రథ్యాంతరేగృహేవాపి। ప్రదత్తంయేనకేనవా॥ మత్ప్రసాదంతుయోశ్నాతి। తస్యముక్తిందదామ్యహం॥ ... ...

౨౧. రథ్యాంతరేవాపతితంమత్ప్రసాదం। శ్రీతంచదత్తంశ్వపచేనవాపి। యోశ్నాతిసద్యఃప్రయతఃప్రసాదం। అహమస్మైదదామిముక్తిం॥ ...

౨౨. దేశఃకాలశ్చపాత్రంచ। పునాతిపురుషంక్వచిత్॥ దేశఃకాలశ్చపాత్రంచ। మత్ప్రసాదనివిష్టకే॥ ... ...

౨౩. శ్వపాకేనాపిసందత్తం। మత్ప్రసాదంసుపావనం। అశ్నీయాత్ప్రియతో [illegible] ... ...

౨౪. యత్రపాచయతేలక్ష్మీ। రక్షిత్వాహంయజ్ఞభుక్స్వయం। భోక్తవ్యం

మునిభిస్తైస్త్రైః స్తాత్రకార్యావిచారణా॥... ... ...

౨౫. వాంఛంతిసకలాదేవా। మత్ప్రసాదంసుపావనం। యాచంతేభిక్షురూపేణ। కింపునర్మానుషాః॥ ... ..

౨౬. తపస్వినోనిరాహారా। వ్రతినశ్చాగ్నిహోత్రిణః శుద్ధ్యంతిమత్ప్రసాదేన। కృపాదత్తేననారద॥ ... ...

౨౭. యథాసువర్ణేరత్నేచ। స్పర్శదోషోనవిద్యతే। తథైవమమనైవేద్యే। స్పర్శదోషోనవిద్యతే॥

౨౮. క్షేత్రేస్మిన్మత్ప్రసాదంయో। నాశ్నాతిస్పర్శశంకయా। అపిమద్భక్తియుక్తోవా। క్రిమిభుక్సభవేన్మనే॥

౨౯. శ్వపాకోపహృతంవాపి। మత్ప్రసాదంతుయస్త్యజేత్। తస్యముక్తిఫలంహంతి। హ్యాశమేవనసంశయః॥

౩౦. యోశ్నాతిప్రయతోనిత్యం। మత్ప్రసాదంసుపావనం। సోశ్నాతిసర్వజాతానాం। మయాసహావిపశ్చితా॥

౩౧. మన్నివేదితభోక్తారో। మన్నామజపశాలినః। మమసాధర్మ్యమాపన్నా। నచ్యవంతేకదాచన॥

౩౨. మన్నివేదితభోక్తారం। యోదూషయతిమానవః। సపచనారకీలోకే। సోపిక్రతుసహస్రవాన్॥

౩౩. యథాశుష్కంపర్యుషితం। నీతంవాదూరదేశతః। చండాలవాటికాయాంవా। మత్ప్రసాదంసుపావనం॥

౩౪. మత్ప్రసాదంయథాదేవాః। పీయూషంలోకపావనం। యస్సేవతే ప్రతిదినం। తస్యముక్తికరేస్థితా॥

౩౫. అనువిర్యాన్యస్యవాచాపి। జాతిమాత్రత్యథమోపివా। యోమత్ప్రసాదంసేవేత। సమేభక్తోమోభవేత్॥

౩౬. మత్ప్రసాదస్సేవాచ। మన్నివేదితభోజనం। దహాత్యాజన్మజంపా

వం। తూలరాశిషు పావకః॥

౩౭. న స్పృష్టదోషోఽస్తి। న శూద్రస్పర్శనం తథా। న ప్రతిగ్రహదోషో
స్తి। మహాప్రసాదే సుపావనే॥

౩౮. అస్నాతోఽప్యథవాస్నాతో। మహాప్రసాదం సుపావనం। ప్రాప్తమా
త్రేణభోక్తవ్యం। స బాహ్యాభ్యంతరశ్శుచిః॥

౩౯. చండాలైర్యథాసంస్పృష్టం। గంగావారి న దుష్యతి। తథైవ తు మహానై
వేద్యం। స్పృష్టం కేనాపి నారద॥

౪౦. మహాప్రసాదేన యో విప్రో। హవ్యకవ్యాదికం చరేత్। దేవానాం చ
పితౄణాం చ। తదానంత్యాయ కల్పతే॥

౪౧. పితౄణాం మహాప్రసాదేన। పిండనిర్వాపణం చరేత్। అమాయాం
వామృతాహే వా। తదక్షయఫలం భవేత్॥

౪౨. మహాప్రసాదాదృతేఽన్నేన। పితృశ్రాద్ధం కరోతి యః। స చండాలో భ
వేద్విప్రో। భోక్తా చ నరకం వ్రజేత్॥

క్షేత్రపవాయంనియమ ఇతిగ్రాహ్యం॥

౪౩. యో మహాప్రసాదం నాశ్నాతి। శూద్రస్పృష్టమితి ద్విజః। స నికృష్టోఽభ
వేత్సద్యః। చండాలాదధమో భవేత్॥

౪౪. ఉపవాసదినే వాపి। మహాప్రసాదం సుపావనం। అయాచితాహృతం
భోజ్యం। మనశ్నన్పతితో భవేత్॥

౪౫. చాంద్రాయణసహస్రాణి। పరాకాణ్యయుతానిచ। మహాప్రసాద
స్యసేవాయాః। కలాం నార్హంతి షోడశీం॥

౪౬. బ్రాహ్మణక్షత్రవిట్ఛూద్రైః। మహాప్రసాదాన్నభోజనే। పఙ్క్తిదోషో
నకర్తవ్యో। మద్భక్తైస్తు విశేషతః॥

౪౭. చండాలవాటికాయాం వా। మహాప్రసాదం సుపావనం। యాచ్యం
భోజ్యం ప్రతిగ్రాహ్యం। మద్భక్తైర్బ్రాహ్మణైర్మునే॥

౪౮ యావత్కరే మత్ప్రసాదం। వర్తతే యస్యకస్యచిత్ । తావచ్చతుర్భుజో జ్ఞేయ। స్సతుభక్తైర్ద్విజైర్మునే॥— — — — — —

౪౯ దేహేయస్యాపిదమనం। మదీయంవర్తతేమునే। ప్రదక్షిణంప్రకుర్వీత। తస్యదేహేవసామ్యహం॥— — — — — — —

౫౦ శరీరంయస్యకస్యాపి। దమనామోదవాసితం। సగంధర్వస్ససర్వజ్ఞస్సజీవన్ముక్త ఉచ్యతే॥— — — —

౫౧ యోవై స్వమూర్ధ్నాదమనందధాతి। సముక్తిసామ్రాజ్యపదేకిరీటవాన్॥ యోశ్నాతిభక్త్యాస్వహమత్ప్రసాదం। బ్రహ్మామృతం విష్ణుపదేపిచాశ్నుతే॥— — — — —

౫౨ మమాన్నంనిందయేద్యస్తు। మమనిందాంకరోతిసః। మద్దర్శనేనయత్పుణ్యం। తత్సర్వంనిష్ఫలంభవేత్ ॥— — —

౫౩ శుధ్యంతి సర్వపాపాని। మత్ప్రసాదనిషేవణాత్ । ప్రసాదలంఘనేపాపం। నశుధ్యతికదాచన॥— — — —

౫౪ మన్నామకీర్తనంవాపి। మత్ప్రసాదంతథోదరే। దమనంయస్యవైమూర్ధ్ని। సహిముక్తోనసంశయః॥— — — —

౫౫ తస్మాత్సర్వప్రయత్నేన। మత్ప్రసాదంసుపావనం॥భోజ్యంద్విజైస్తుమద్భక్తై। ర్మత్సాయుజ్యఫలేప్సుభిః॥— — —

౫౬ ఇతితేసుమహ్యామాఖ్యాతం। మత్ప్రసాదస్యవైభవం। యస్యశ్రవణమాత్రేణ। పాతక్యపివిశుధ్యతి॥— — — —

౫౭ త్వయాగోప్యంనవక్తవ్యం। వికల్పోపహతాత్మనే। శుద్ధాయభక్తియుక్తాయ। వక్తవ్యంమత్పరాయచ॥ — — —

(సూతఉవాచ.)

౫౮ ఇత్యుక్త్వాభగవాంస్తస్మై। స్వప్రసాదంసుమంగళం। దదౌవినయయన

మాశ్రియ। కృపయాపరయాముసే॥ — — —

౫౯ లబ్ధ్వాప్రసాదంసముని। జీవన్ముక్తోబభూవహ। ఉవాసనుచిరంకా లం। గాయంప్తస్యయశోబలం॥ — — — —

(సూత ఉవాచ.)

౬౦ ఏతత్సర్వంసమాఖ్యాతం। తుభ్యంశుశ్రూషవేముహా। మయాపికా రదాదేవ। విశాలాయాంశ్రితంముసే॥ (విశాలా- ఉజ్జయినీ)

౬౧ మార్కండేయేవటేకృష్ణే। రోహిణ్యాంచమహోదధౌ। ఇంద్ర ద్యుమ్నప్రదేస్నాత్వా। పునర్జన్మనవిద్యతే॥— — —

౬౨ ద్వాదేవాత్రీణితీర్థాని। పంచతీర్థమితిస్మృతం। సేవనం పంచతీర్థ స్య। పతితానాంచపావనం॥ — — —

౬౩ జగన్నాథముఖందృష్ట్వా। దేశాంతరగతోపివా। సాయుజ్యంసమ వాప్నోతి। దేహంతేయోగిదుర్లభం॥ — — —

౬౪ స్తనపీఠేత్రవిమలా। దేవీస్యాదధిదేవతా। క్షేత్రపాలోనృసింహస్స్యా। జ్జగన్నాథశ్శివస్స్వయం॥ — — —

౬౫ నీలాచలనివాసాయ। నిత్యాయపరమాత్మనే। సుభద్రాప్రాణనా థాయ। జగన్నాథాయమంగళం॥— — — — — —

ఇతి శ్రీబ్రహ్మాండపురాణే। విష్ణురహస్యక్షేత్రమాహాత్మ్యే। మహాప్రసాదవైభవంనామచత్వారింశ (౪౦) దుత్తర ద్విశతతమోధ్యాయః॥— — — — — —

అని యిట్లందు జెప్పబడియున్నది॥

—(ఇది గాక ,)—

పైనివ్రాసిన శ్లోకముల ప్రకారము నారద మహాముని శ్రీజగన్నా థముఖవచనంబుల వలన తదీయప్రసాదమహిమను సమగ్రముగా నెఱింగి యనంతరమందు నిజాభిప్రాయసూచకంబుగా నొకగ్రంథము, ముక్తిచింతామణియను పేర రచియించెను దానిలో శ్రీవేదవ్యాసాది మహర్షిప్రణీ

త బహుపురాణేతిహాసాది ప్రమాణంబులుదాహరించియుండెను. అవి యె య్యవియన్నను. — — — —

౧. బ్రహ్మపురాణము, ౨. కాశీఖండము, ౩. గరుడపురాణము, ౪. పద్మపురాణము, ౫. విష్ణురహస్యము, ౬. స్కాందము, ౭. బృహద్విష్ణుపురాణము, ౮. వాయుపురాణము, ౯. తత్త్వయామళము, ౧౦. శివపురాణము, ౧౧. విష్ణుపురాణము, ౧౨. కూర్మపురాణము, ౧౩. విష్ణుధర్మము, ౧౪. బ్రహ్మాండపురాణము, ౧౫. బ్రహ్మయామళము, ౧౬. పురుషోత్తమక్షేత్రమాహాత్మ్యము, ౧౭. భవిష్యత్పురాణము, ౧౮. ఆంగిరస పురాణము, ౧౯. బృహద్యామళము, ౨౦. ఆగ్నేయపురాణము, ౨౧. నృసింహపురాణము, ౨౨. లఘుభాగవతము. ... ...

వీనిలో ప్రధానముగా క్షేత్రమహిమ విశేషించిచెప్పబడియున్నది. ౧—పద్మపురాణములో. (శ్లో) యస్మాదన్నపతిర్దేవో జగన్నాథో జనార్దనః। అన్నపూర్ణా సుభద్రాస్యా। త్తావినానాన్నముత్భవేత్ ॥ అని శివకేశవులకు- అన్నపూర్ణా సుభద్రలకు- భేదములేదనే చెప్పబడెనది. ......

—(మఱియునందే.)—

కింక్లిశ్యంతి జనాదేవి। సంసారవ్యాధిపీడితాః। నియతంముక్తిమేష్యంతి। జగన్నాథాన్న భక్షణాత్ ॥ ౧॥ అవిముక్తే మృతానాంతు। యథాముక్తిర్ధ్రువామతా ॥ నియతంముక్తిభాజస్తే। జగన్నాథాన్నభక్షకాః॥

౨॥ అని యిట్లు చెప్పబడినది. ... ...

౨—వరాహపురాణము. ౩.—రుద్రయామళము. ౪.—బ్రహ్మరహస్యము. ౫—స్కాందము. (ఇందు) వ్యాసాగస్త్యశాండిల్య సూక్తులు ప్రసాదమహిమను గురించి పెక్కుగానున్నవి. ... ...

౬—విష్ణుగహస్యము. ఇందలి- (౨౪౮) అధ్యాయముపైని వ్రాయబడియే యున్నది గదా—అది (౧౫)వ యధ్యాయమందని చింతామణిలో నున్నది.

యిదే భేదముగాని శ్లోకములవియేమైయున్నవి. ... ...

౭—భగవదింద్రద్యుమ్న సంవాదము. ౮—బ్రహ్మపురాణము. ౯—బ్రహ్మాండపురాణము. ఇందు- జ్యేష్ఠాభిషేకాది ప్రశంస విశేషించి కలదు-

—(మఱియు.)—

(శ్లో) డోలాయమానంగోవిందం। మఞ్చస్థం మధుసూదనం। రథస్థంవామనంద్రృష్ట్వా। పునర్జన్మనవిద్యతే॥ శయనోత్థాపనేకృష్ణం। యేపశ్యంతి మనీషిణః॥ హలాయుధం సుభద్రాఞ్చ। హరేస్థానంవ్రజంతితే॥

అని యిట్లు తత్తదుత్సవములయందుగాని, ప్రతిదిన ప్రతిసమయములయందు గాని, దర్శనము చేసినవారికి గలుగు ఫలములు విశేషించి చెప్పబడి యున్నవి... ... ...

—(ఇది గాక.)—

దివాచదర్శనంపుణ్యం। రాత్రౌదశగుణంభవేత్॥ విష్ణుసాయుజ్యమాప్నోతి। ద్రృష్ట్వా దేవంయథాతథా॥ నాతఃపరతరంకిఞ్చి। త్పుంసాంకర్తవ్యమస్తివై నీలాచలం సకృద్గత్వా। జగన్నాథావలోకనాత్॥ ...

అని యిట్లు దర్శనమహిమ విశేషించి చెప్పబడియున్నది. — —

౧౦—విష్ణుయామిళము. ౧౧—బ్రహ్మపురాణములో వ్యాసవాక్యము.

(శ్లో) క్షేత్రరాజస్తవక్షేత్రం। తీర్థరాజోమహోదధిః। వృక్షరాజోవటస్సోయం। దేవరాజోభవాన్ప్రభో। నమస్తేవాసుదేవాయ। నమస్సంకర్షణాయచ। ప్రద్యుమ్నాయనమస్తుభ్యం। మాంసముద్ధరసంస్రృతేః। నీలాచలశిరోరత్నం। నిత్యముక్తనిషేవితం। సుభద్రారామసహితం। త్వాం ప్రపద్యేకృపానిధిం। ధన్యోస్మికృతకృత్యోస్మి। త్వత్పాదాంభోజసేవనాత్ తీర్థయాత్రాపిసఫలా। దేవదేవనమోస్తుతే॥

అని యిట్టివిశేషములున్నవి. — — —

౧౨—బ్రహ్మరహస్యమునందు బ్రహ్మవాక్యము.

(శ్లో) అహోక్షేత్రస్యమాహాత్మ్య। మవాఙ్మనసగోచరం। కోవావర్ణయింతుశక్తో। వర్షాణామయుతైరపి॥ పుణ్యాయంతేచపాపాని। మృత్యుర్నైవద్యోత్తమాంగతే॥ మోక్షాయతేచసంసారః। పురుషోత్తమవాసినామ్ ॥౨॥

జపోజల్పఃపదవ్రజ్యా। ప్రదక్షిణపరిక్రమః॥ శయ్యాప్రణామఃపానం చ। భక్షణంయజ్ఞఉచ్యతే ॥౩॥— — — —

నిద్రాసమాధిస్త్రీస్సంగః।పరమానందనిర్వృతిః॥ సర్వకర్మాణిధర్మ్యాణి। క్షేత్రేశ్రీపురుషోత్తమే ॥౪॥ — — —

అహోభాగ్యమహోభాగ్యం। పురుషోత్తమవాసినాం। నాస్తికృత్యం పరంతేషాం: సాంనిధ్యాజ్జగదీశితుః ॥౫॥ — —

అనియిట్లు క్షేత్రవాసులమహిమ చెప్పబడియున్నది.

౧౩— బృహన్నారసింహపురాణములో (శ్లో) నారదసూక్తి॥కింవక్ష్మితస్యమాహాత్మ్యం। క్షేత్రస్యనృపనందన। యన్నామకీర్తనాదేవ। లీయంతేసకలాంహసః॥౧॥ — — — —

నస్థాననియమస్తత్ర। క్షేత్రే శ్రీపురుషోత్తమే॥ యత్రకుత్రాపిసూం న్యక్త్వా। మొకేదిత్వారుషాధగాః ॥౨॥ — — — —

సాలోక్యమేవయాంత్యేతే। నాత్రకార్యావిచారణా॥ తస్మాత్త్వమపిరాజేంద్ర। గచ్ఛశ్రీపురుషోత్తమమ్।౩॥— — — —

అని యింద్రద్యుమ్నునిగురించి యుపదేశింపబడినట్లున్నది.

౧౪—బృహద్యామళములో (శ్లో) పురుషోత్తమసంజ్ఞంయ। త్క్షేత్రేష్వేకమనుత్తమం॥ మాహాత్మ్యంతస్యవక్ష్యామి। తన్నిబోధద్విజోత్తమ॥౧॥

దారవీంతనుమాస్థాయ। శుద్ధంబ్రహ్మసనాతనం। చతుర్ణామపివర్ణానా। మన్యేషాంహీనజన్మనాం॥౨॥ — — — —

సేవనాదేవదేవస్య। చతుర్వర్గప్రదోధ్రువం॥ అస్మిన్ క్షేత్రోత్తమేమ్య

త్వా। సర్వేషైసంత కామినః॥3॥ అనియున్నది. —

౧౫— ముక్తిచింతామణిలో వివరను (శ్లో) అదృష్ట్వాపిజగన్నాథమగత్వా పురుషోత్తమం॥ ముక్తిచింతామణిందృష్ట్వా। ముక్తిమాప్నోతి మానవః ॥౧॥ ఉద్యన్నీరదనీలసుందరతనుం। పూర్ణేందుబింబాననం। రాజీవోత్పలపత్ర నేత్రయుగళం। కారుణ్యవారాంనిధిం॥ భక్తానాంసకలార్తి నాశనకరం। చింతార్థిచింతామణిం। వందేశ్రీపురుషోత్తమం ప్రతిదినం। లక్ష్మీనివాసాలయం॥౨ ముక్తిచింతామణి స్తోత్రము। నారదేనకృతంశుభం। సుభక్తిరామక్త్యైభ్యః ప్రీత్యర్థం ముక్తిసంస్మరాం॥ శృణ్వంతియేచసతతం। పఠంతివనరోత్తమాః॥ పుత్రపౌత్రసమృద్ధ్యాని। ముక్తింయాంతిన సంశయః। ఇతి ముక్తిచింతామణిస్సంపూర్ణా॥ — — — — — — — — —

అనియిట్లు నారదసూక్తులున్నవి— — — — — —

—(కాబట్టి)—

శ్రీజగన్నాథప్రసాదముగాని, శ్రీగంగాజలముగాని, యెప్పుడెవ్వరొసంగిన సంశయింపక భక్తిపూర్వకముగా స్వీకరింపవలయునన్నది యీ గ్రంథమునకు సారాంశమైయున్నది. ఇదిగాక-- ఒకప్పుడొక యమకింకరుడొసంగిన శ్రీజగన్నాథప్రసాదమును ప్రత్యాఖ్యానపూర్వకముగా స్వీకరించి భక్షింపుచు శ్రీజగన్నాథ ప్రసాదగంగాజలము లెవ్వరెప్పుడొసంగినను స్వీకరించుటకు సంశయించువారి జన్మమందే సంశయింపవలయునని పెద్దలందురని మాగురువులైన శ్రీమత్తైపదేంద్ర స్వాములవారాచరించిన శిష్టాచారమునుబట్టి మాకేసంశయమును లేనేలేదు. — —

భగవంతునియొక్క మత్స్యకూర్మాది దశావతారములలో- తొమ్మిదవదియైన బుద్ధావతారమె యీ శ్రీజగన్నాథస్వామి వారగుచుండగా-తత్ప్రసాదాది మహిమ లిట్టివనిపట్టి వర్ణింప నేలా. — — —

—(ఇది యిట్లుండగనిండు)—

స్కాంద పురాణములో (౮౪) అధ్యాయముల పరిమితిగలదియు- శ్రీసాంబమూర్తి వలన వినిస్కందుడు తనకు జెప్పెనని జైమిని మహాముని మహర్షులకు జెప్పినదియు- నైన శ్రీపురుషోత్తమ క్షేత్రమాహాత్మ్యము నేడు సంస్కృతగ్రంథములోని సారాంశమెల్లన్నను. — — —

శ్రీ జగదీశ్వరుండైన పురుషోత్తముడు- స్వనామఖ్యాతంబను స్వశరీరభూతంబునగు శ్రీపురుషోత్తమ క్షేత్రంబున నిత్యసన్నిహితుండై దారు రూపంబున భక్తులకు భుక్తిముక్తులిచ్చుటకు నెలకొనియె.— — —

ఈ క్షేత్రము దశయోజన విస్తీర్ణమై- తీర్థరాజమైన సముద్రమువలన సికతావ్యాప్తమై- మధ్యస్థిత నీలాచలోపరివిరాజమానంబై యావిర్భవించె. — — — — — —

ఆది వరాహమూర్తిచే సముద్రమువలన నుద్ధరింపబడి సమీకరింపబడిన పుడమింబొడగాంచి కాంచన గర్భుండారత్నగర్భయందు- మున్దటివలె సరస్తీర్థ క్షేత్రాదికంబులంబాదుకొల్పి- తానిట్లు ప్రతిదిన సృష్టికారని పీడితుండగుచు- తనచే సృజింపబడిన జీవులు తాపత్రయాభిభూతులై యుంచున్నందున వారెట్లు తరింతురోయని యుల్లు మిగులవగచి- ముక్తినిదానంబైన పరమేశ్వరుని బలుతెఱంగుల బ్రార్థింపగా నద్దేవుండు ప్రసన్నుండై దివ్యరూపంబునంబొడసూపి- యోపి ఆమహా- మునాభక్తింయుక్తుండవై నీవొనరించిన వాస్తవంబైన యీస్తవంబున కెంతయు సంతసించితి- నీసంకల్పంబెఱింగితి- కర్మబద్ధులైన జీవులకనాద్యవిద్య యితర భేద్యంబుగాదు- అదిబ్రహ్మవిద్యాపనోద్యంబు- గావున నేనొకయుపాయంబు జెప్పెద వినుము.— — — — —

మహానదికి దక్షిణంబును- మహోదధి కుత్తరంబునగు ప్రదేశంబు సర్వతీర్థ ఫలప్రదంబు గావున నందున్నవారు పావనులై తరింపగలరు.—

ఏకామ్రవనంబు మొదలు దక్షిణ సముద్ర తీరంబు వఱకు నానుగడుగునకు క్రమంబున శ్రేష్ఠతమంబై యున్నయది. — — —

అందు నీ మొదలగు దేవతలకైనను దుర్లభంబై నావలాయవలన భూగతంబై ప్రకాశింపుచున్న నీలాద్రియందు- నిస్పంగుండనై ప్రళయంబునందు సైతము సశరీరుండనై నేను నెలకొనియుందు. — —

శంఖచక్రాది చిహ్నాంతంబై యిప్పుడు నీచేతజూడుబడుచున్న యీ రూపంబే నీలాద్రియందున్నది. నీవు ముందు చూడగలవు.— — —

ఆ నీలాచలంబు నడుమ- న్యగ్రోధాకారంబైన కల్పవృక్షంబును దానిమూలతలంబున బడమర గా రోహిణీకుండంబును గలవు. — —

ఆ తీరంగతుండనగు నన్ను గన్నులార గనుగొన్నవారును. రోహిణీకుండ స్నానులును ఆట్లాతురై మత్సాయుజ్యంబు నొందగలరు. కాబట్టి నీవిప్పుడచ్చటికి బొమ్ము- దాని మహిమ నీకు సైతము ఆశ్చర్యకరంబుగా గలదు. నీయందు బ్రసన్నుండనై యీ రహస్యంబెఱింగించితినని యిట్లానతిచ్చి యచ్చతుర్భుజుండంతర్హితుండగుడు. రచ్చవడియచ్చతురాస్యుండచ్యుతనిర్దిష్టంబైన యానిర్దిష్టస్థలంబునకుం బోయి తదీయమహిమలకును పూర్ణోత్కృష్టాపూర్వమూర్తి దర్శనంబునకును మహోత్సాహంబు నొందికృతార్థుండయ్యెనని యిట్లుబహూదారణపూర్వకంబుగా బ్రశంసించుటయే కాక.— — — — —

(౧౯) అధ్యాయము.

౧ సుభద్రాచారువదనా। పరాబ్జాభయధారిణీ। లక్ష్మీః పాతుదుర్భాభూవేయం। సర్వచైతన్యరూపిణీ — — — —

౨ ఇయంకృష్ణావతారేపి। రోహిణీ గర్భసంభవా ॥ బలభద్రాకృతిర్జాతా। బలరూపస్యకీర్తనాత్ ॥ — — — —

౩ తృణంనసహతే సాహి। మోక్షంలీలావతారిణం। నభేదస్త్వాత్రికోవిప్రాః। కృష్ణస్యచబలస్యచ॥ — — — — — —

౪ ఏకగర్భప్రసూతత్వా। ద్వ్యైపహారోథలౌకికః। భగినిబలదేవస్యైషాపౌరాణికీకథా॥— — — — —

౫ పుంరూపే స్త్రీస్వరూపేణ। లక్ష్మీస్సర్వత్రతిష్ఠతి॥ పుమ్నాస్నా భగ
వాన్విష్ణుః స్త్రీనామ్నా కమలాలయా॥— — — —

౬ దేవతిర్యఙ్మనుష్యాద్యౌ। నతయోర్విద్యతేపరం॥ కోహ్యన్యః పుండరీకా
క్షాద్ధ్రువనానిచతుర్దశ॥ — — —

౭ ధాతధ్యేద్యః ఫణాగ్రేణ। సోనంతోబలసంజ్ఞకః॥ తస్యశక్తిస్వరూపే
ణ। భగినీశ్రీః ప్రకీర్తితా॥ — — — —

౮ సుదర్శనంతుయచ్చక్రం సదావిష్ణోః ప్రకీర్తితం॥ శాఖాగ్రస్తంభమ
ధ్యస్థం। తన్నాభిపంతుపురీయకం॥ — —

౯ ఏవంతు మూర్తయస్తేన చతస్రో వై ప్రకాశితాః॥ సర్వాస్తత్ భగవద్రూ
పే। చతుర్ధాదివ్యరూపిణీ॥ — — —

అని ఇట్లు సుభద్రా బలభద్ర సుదర్శన జగన్నాయకమూర్తులయొ
క్క యధార్థస్వరూపము నిరూపింపబడినది.— — —

ఇంతియ కాక మఱియొన్ని క్షేత్రమహిమానుసారంబున ప్రాగుక్త మూర్తు
లింద్రద్యుమ్న నిర్మాపితంబులే యనుటయు నెుదలైన విశేషములు తత్తదా
వరణ దేవతలు ఇంద్రద్యుమ్న మార్కండేయ సంవరమహిమలు తత్త
ద్విధాన పురస్సరముగా జెప్పబడియున్నవి.— — —

—*(శ్రీజగన్నాథావతారకథ.)*—

శ్రీకృష్ణావతార కాలమందు- శ్రీకృష్ణుని దివ్యసుందర విగ్రహమును
జూచి సుభద్ర తన మనసులోనే మోహించి యుండుట సర్వజ్ఞుండైన శ్రీ
కృష్ణుండెఱింగి ప్రార్థితులియుగంబున నాదియందు సుభద్రా బలభద్రులతో
గూడి యీశ్వరకౌటిల్యము బుద్ధరూపంబున నవతరించి, పాండ్య (పంచా)
లనెడు కలియుగస్థులతో స్నానంబు సల్పు నా నీవే బూజింపబడు
చుండుట యింద్రద్యుమ్న మహారాజు స్వప్నప్రబోధంబున నెఱింగి
సపరివారంబుగా క్రమంబున కోటిదనబి- తపోయ పామరజన సంమ

దర్శనంబున సంస్థానంబు నొందిన భగవంతుని ప్రార్థింపుచున్న యింద్ర ద్యుమ్న మహారాజునకు స్వప్న దర్శనంబిచ్చి - యిరవైయేండ్లు దూరములో దక్షిణముగానున్న సముద్రములోనుండి కొంతప్రదినములలో రాగల దారువులను మూలకములుగా నిర్మాణంపించి ప్రతిష్ఠించి పూజింపుమనియు నిర్దేశించెను. మహాప్రసాదభక్షకులై మద్దర్శనంబు సేయువారై భక్తి గలిగి యున్న యేనరులున్నైనను గరింపవచ్చెననియు నానతిచ్చినట్లైని [illegible] దినంబులలో భగవదాజ్ఞ ప్రకారంబున సమాకారంబులగు దారువులు పారావారంబులోనుండి [illegible] గా, రాగాన్వితుండై [illegible] సంతోషించియుం [illegible] సుందరంబుగా [illegible], ప్రచ్ఛన్న వేషధారియగు విశ్వకర్మతో సదరు దారువులు [illegible], [illegible] ప్రకారంబున గుడిగోపురములు మూసి బీగముద్రవేసియుండెను, [illegible] దినంబులైన పిమ్మట, రాజుమాత, మూర్తుల సిద్ధాతనోక [illegible] దలంచి, దాని [illegible] వినుబడక, [illegible] రంబు [illegible] పగా, [illegible] సముద్రంద్రద్యుమ్నుండును [illegible] జాలక, [illegible] రంబున [illegible] బువులు [illegible] నే విశ్వకర్మ [illegible] — మూర్తులను [illegible] టకాదేవి [illegible] గనేగి [illegible] సమ్మతింప [illegible] నప్పుడుదృష్టాన [illegible] యాత్రా [illegible] రంబున [illegible] ను [illegible] రాం [illegible] (సంగా, [illegible] క్షేత్రములుగా జరుగుచుండెను [illegible] డునే భగవద్భక్తులకు సంభవించియున్నది [illegible] యెందర

పౌత్రుని తప్పిమాలి యిట్లానతిచ్చుటకు గటకటంబడి యింద్రద్యుమ్నుండు భూలోకంబునకు వచ్చి యిచ్చటుద్భుజుని యెదుటనుచెప్పి స్వైరంబుగానే డప్పుడుం బ్రార్థింపుచున్న యప్పార్థివునిపైన పార్థసారథి సుప్రసన్నుండై, గతంబునకు వెతఁజెందకుము. సందియంబులేక వత్సావత్సలుం డనై ప్రతివత్సరంబున రథోత్సవ వ్యాజంబున భక్తసమాజంబుతో, నీపేరంబ్రసిద్ధిజెందిన మందిరంబునకు విచ్చేసి. యిచ్చటబదుదినంబు లుండి, దినదినంబునకు సంవత్సరదర్శనాధిక ఫలంబొసంగుటయే కాక, నాకు సంప్రీతిగామున్న నీవు గోదానంబులు సేయునప్పుడా గోవుల డెక్కల నొక్కల వలనఁబొడమి, యీపుడమిలో నిమ్నతరోదరంబై పన్నెకెక్కిన యింద్రద్యుమ్నసరోవరంబున, స్నానపాన దాన ధర్మాములొనరించిన జనులకు సకలాభీష్టప్రదమౌండనయ్యెద, మఱియును, పరమభక్తుండవగు నీవిహపరలోక సుఖానుభవానంతరంబున మత్సాయుజ్యంబు నొసంగెదనని యజ్జగదీశ్వరుండజ్జగతీపతిం బుజ్జగించెననియు, నల్లనెసకలంబును జరుగుచున్నదనియు క్షేత్రమహాత్మ్యంబెఱింగిన పెద్దలవలన, తద్దయువినియుంటిమి. —

—(రథయాత్రాది ప్రశంస.)—

ప్రత్యాషాఢ శుక్ల ద్వితీయాదినంబున శ్రీజగన్నాధరథోత్సవారంభమగును, ప్రతిసంవత్సరంబును రథసన్నాహాది కార్యంబులకు [illegible] వినియోగమగుచుండునట, కావుననే రథము బహు విశాలముగాను, బహూన్నతముగాను, బహుసుందరముగాను, ప్రకాశింపుచుండునట, రథయాత్రానంతరమందు రథము విడగొట్టి, శ్రీస్వామివారి వంటక్రింద పనియోగపడుచుండునట. — — — —

ఈ రథయాత్రకు దక్షిణాదివారికన్న నుత్తరాదివారు సంఖ్యాతీతముగా వచ్చుచుందురు. ఉత్తరాదివారికిగల భక్తియు నిరతిశయశక్తియు, లోకోత్తరంబులు, వారివలననే పండాలు విశేష ధనికులైరనవచ్చును.

తొలిసారె 33 యేళ్ల క్రిందట వరాతలిదండ్రులతో శ్రీకాశీయాత్ర కు బోవునప్పుడు త్రోవలో మేదనీ పురంబైన మేదినీ పురంబు దాటిన పైని బాటలోను కొండచట్టీలలోను, దిగ్వందన ప్రదక్షిణపూర్వకంబుగానొక మహాభక్తుండును, కేవల సూర్యనమస్కార పూర్వకంబుగానొక మహా భక్తుండును శ్రీజగన్నాథస్వామివారికి తోఁవ కొనసాగుచేయు సాష్టాంగన మనంబులే గమనంబులుగావచ్చుచు, జతుర్థయామపరార్థంబున నొకచ ట్టీలో నివసించి భుజించి నిద్రించి మఱల బాలసహ్నన పూర్వకంబుగా బూర్వోక్తప్రకారంబున బూర్వ నిర్ముక్తస్థలంబు మునుకొని సాష్టాంగన మస్కారంబులొనరింపుచుంబోవుచు, నద్యాది ప్రతిబంధకస్థలంబులలో దాఁడుటైచి కొలది యెన్నినిలువులుండునోయన్ని సాష్టాంగ నమస్కార ములదేరీతిగా నొనర్చుచు వచ్చుచుండుట కన్నులారగని యుంటిమి, ఈ క్షేత్రందఱువచ్చుచు ంబోవుచుందురొకదా.— — —

మఱికొందఱు, శ్రీజగన్నాథ క్షేత్రమున మత్తరముగాననతికూరం బుగా నస్యూరిలో, తమతమ పండాలకు భేటీ (ప్రథమసమావేశము) సమయంబున, బిట్టువిలువగల పట్టుబట్టలుగాని, బనారసుబట్టలుగాని, సా లువలు (రాంకవములు) గాని, భూషణసహితంబుగానొసంగి, యాపం డాలగుండా, యాత్రగావించుకొని, వందలు వేలువారికిచ్చుటయే కాక, శ్రీస్వామివారికి, తమభక్తికొలందియు, శక్తికొలందియు, శాశ్వతభో గములుగాని, తత్కాలభోగములుగాని, చేయింపుచుందురు. — —

వేయేలారథయాత్రలో భక్తిపారవశ్యముచేత, కేవలమోక్షేచ్ఛ గలిగి ప్రచ్ఛన్నముగా రథచక్రములక్రింద కోరిపడి, ముక్తులగుదురట, కా బట్టి తరతాహారములైన వితరణభక్తి సాహసంబులొత్తరుల వేయనవ చ్చును.— — — — — —

ఈ దేవాలయవ్యవహారముగా, పండాలు బహుకుటుంబములవారు

జీవింపుచున్నారు. — — — —

ఇచ్చట అర్ధకాలంతలేసి మొదలు బారెడేసి వఱకు శ్రీజగన్నాథపటము లమ్ముచుందురు. నున్నపైన తుంగచాపలు- మంచి బెత్తపుగలు పాత్రసామాగ్రి, వగైరాలున్ను దొరకును.— — — —

రుం భోగము చేయించినవారికి (౧౬) పుంజీలరసగోరాయుండలు స్వామి ప్రసాదమని పండాలిచ్చుచుందురు. వలయువారు మాతికొన్నిగోనె ౧౦౦కి కాలణా, అరయణా. చొప్పున వేతనమిచ్చినచో కొండఱుతందరగా నేయెండిన మఱ్ఱియాకులను, పొన్నాకులను, పాదిగి, అనటివారతో పాత్రములుగా గట్టి యిచ్చుచుందురు.— — — —

శీతల ప్రసాదభక్షణ వాంఛ్ఛగలవారు, కోవెలలో నిలవచేసినట్టి ప్రసాదముకొని తెచ్చుకొనిగాని, బసలోనున్న యన్నప్రసాదములో మార్కండేయ సరస్సులోని జలము నింపిన ౧౹ ౨ జాములలోనే పులిసియుండును గావున దానినిగాని. భక్షించి. అట్టివాంఛదీర్చికొందురు. — —

ఇట్టి యీపురుషోత్తమక్షేత్రములో శ్రీజగన్నాథస్వామివారిని సేవించుటకు వచ్చిపోవుచుండువారిని యాత్రికులుచూచినతోడనే జే జగన్నాథస్వామికి జే, శ్రీబలభద్రస్వామికి జే, శ్రీసుభద్రామాయికి జే) అని సంఘాతముగా వారును మీరును చెప్పుచున్నట్లుగా స్మరింపుచుండుట శ్రవణానందముగా వినంబడుచునుండును. — — —

ఇచ్చట సముద్రస్నానము సేయుటకు తిధివారనియమము లేదు.

సముద్రము మరమైలులో నుండియున్నను- తదీయతరంగ ఘోషమేమోకాని గ్రామములోనికి లేశమును వినంబడదు- అది శ్రీస్వామివారి శాసనమని పండాలు చెప్పినారు. అయియుండవచ్చును. — —

ఇచ్చట నిత్యమును నియతముగా (౧) గరిసెడు బియ్యపు తోగిన శాఖపదార్ధములతో వండ శ్రీస్వామివారి కారగింపు సేయుచుందురనియు-

నదిగాక- తన్మహోత్సవదినములలో దినము ౧కి (౮) గరిసెలు బియ్యమునకు పైగానే వినియోగమగుచుండుననియు. వింటిమి. — — —

వంటనిమిత్తమూపాసనాగ్నియే నిత్యముపచరింతురట- వంటపండాలు బహునియమముగా నుండుటయేకాక. పచనారంభము మొదలుభోగాంతమువరకు వస్త్రఖండములతో ముఖనాసికాపిధానము గావించికొనియే యుంచుదురు — — — — —

వంటకుండలు జూడిదిగున్మడిపండు వాటముగానుండును. ప్రాముఖ్యగాజులప్రాయ్యివాటముగా, గొప్పదై బహురంధ్రములలో సదరు కుండలుంచి వండుదురు. అన్నియు నొకమారే పచనమగును. పదను చూచికొని గజములతో ప్రతిహాండీని పొడిచినతోడనే గంజివారిపోవును. అందుకునిదర్శనముగా ప్రతిహాండీకి సందుండును. — — —

ఇంకొకటి చిత్రము చూడుడు. మంచిరుచిగలవిగా పరీక్షించియిచ్చిన బియ్యమైనను వండియారగింపు చేసినపైని రుచితప్పియుండును కారణమేమని పండాలనడుగగా. శ్రీస్వామివారు తత్సారము నారగింతురని చెప్పుదురు. భక్ష్యపదార్థములలో రసగోరా ప్రసాదము మాత్రము మంచి రుచిగల్గియుండును. — — — —

చక్కెర పంచదారతోనే కాని చీనా పంచదారతో రసగోరాలు చేయరు. అట్టు టపవర్తకులు చేసినను, అవి శ్రీస్వామివారి కారగింపు చేయరు గనుక, ప్రసాదమని దేశమునకుకొని తెచ్చువారలు తెల్లని రసగోరా యుండలను తేరు. అవి గుడివెలుపటనే కాని గుడిలో లేనే లేవు.— —

ఈ ప్రాంతములయందు కంబీరాకే కాని మనదేశపుతమలపాకులు దొరకవు. పోకఖంబు చెక్క లేనందున ఇచ్చటివారలు పోకఖంబు చెక్కలను సన్నముగా కత్తరించి కంబీరాకుతో తాంబూల చర్వణముచేయుచుందురు. ఇప్పుడు మసాలా, ఘుమఘుమపాలా, మిఠా. అనుమానించికములుగా

ధనియాలు, లవంగాలు, పొగాకు, వగైరాలు, వేదిచేసినగుండ తాంబూలముతో వాడుకసేయుదురు — — — —

౧ మసాలాగుండ కొంచెపు వస్తువులతో చేసినది. — —

౧ ఘుమ్మాసాలాగుండ పెక్కువస్తువులతో చేసినది. — —

౧ మిఠాయమునది, పొగాకు కలిపినది.— — —

ఇందెవ్వరికెద్ది యిష్టమో వారదికొనుచుందురు. వక్కలు, ఆకులు, మన్నపుగాయ. కత్తెర. వగైరాలుంచుకొనదగిన (బటువాలు) సంచులు పెక్కు పొరలు గలుగునట్లు ముఖమల్ వగైరాలతో కుట్టియున్నుచుందురు.

ఈ దేశస్థులందఱును విశేషించి పండాలును. సన్నపు కులసి పేరులు, మారెడు ఘ్రాసల పేరులు. కంఠమునందు ధరించియేయుందురు. అవి మథురాది స్థలములలోనివే తరుచు. — — —

శ్రీ జగన్నాథస్వామివారిని కన్నులార గనుంగొని సేవించి- —

—(* శ్రీ జగన్నాథ ధ్యానశ్లోకము. *)—

నీలాద్రౌశంఖమధ్యే। శతదళకమలె। రత్నసింహాసనస్థం। సర్వాలంకారయుక్తం। నవఘనరుచిరం। సంయుతంచాగ్రజేన॥ భద్రాయావామభాగేరథచరణయుతం। బ్రహ్మరుద్రేంద్రవంద్యం। వేదానాంసారమీశం। స్వజనపరివృతం బ్రహ్మదారుస్మరామి॥ —

అని యీప్రాచీన శ్లోకము నుచ్చరించుచు నమస్కరించి అధిక చైత్రబ ౩ శు॥ రాత్రిబైలుదేరి- పైనివ్రాసిన ధ్యాన శ్లోకమునే మాటిమాటికిం బఠించుచు- నంతతో తృప్తిదీరక. (౯) తొమ్మిది తెలుంగులుగా దానిం దెలిగించుటయే కాక- శ్రీభువనేశ్వర, శ్రీజగన్నాయక మహిమలందలంచి తత్తుల్యభక్తిసూచకముగా నొక సీసపద్యము రచియించితి గావున నవియు నదియు నీ క్రిందవ్రాయబడుచున్నవి యెట్లనగా. — — —

—)* ధ్యానశ్లోకమునకు తెలుగు పద్యములు ౯ (*—

యాత్రాచరిత్ర.

(సీ) నీలాద్రిశంఖాంతరాళ కుశేశయ భద్రాసనస్థతుభ్యం నమోస్తు॥ నిజదత్తభాగ్యానానీతసుభద్రాబలభద్ర సంభద్రతుభ్యం నమోస్తు॥ హారకిరీటకేయూరాద్యశేష భూషాలంకృతాంగతుభ్యం నమోస్తు॥ ఋగ్యజుస్సామత్రయీసారభూతనీలాంబుదాకారతుభ్యం నమోస్తు॥ గీ॥ భక్తజనయుక్తనిలయ తుభ్యం నమోస్తు॥ బ్రహ్మరుద్రేంద్రవంద్య తుభ్యం నమోస్తు॥ బ్రహ్మదారుస్వరూపతుభ్యం నమోస్తు॥ నతదయాభావ- శ్రీజగన్నాథదేవ॥ ౧॥ — — — —

—* ౨ ప్రకారాంతరము. *—

౨ మహాస్రగ్ధరావృత్తము॥ తలంతున్ నీలాచలాగ్రస్థలనలినకనద్రత్నసింహాసనస్థున్। జలదాళిశ్యామలాంగున్- సకలమణివిభూషా విశేషాభిరామున్॥ బలభిన్ముఖ్యానురాధ్యున్ బహునిగమనుత బ్రహ్మదారుస్వరూపున్॥ బలభద్రశ్రీసుభద్రాపరివృతు ముదమొప్పన్- జగన్నాథనిన్నున్॥ ౨॥

—* ౩ ప్రకారాంతరము. *—

౩ మ॥ జయనీలాద్రిశిరః కుశేశయసముంచద్రత్నసింహాసనా। శ్రీయ భద్రాబలభద్రసంయుత- ఘనశ్యామాఖిలాలంక్రియా। జయదీప్తాంగ- సుదర్శనాన్విత- త్రయీసారాయితబ్రహ్మదారుమయతాకార- యజాది వంద్య- యని పేర్కొందున్ జగన్నాయకా॥ ౩. — —

—* ౪ ప్రకారాంతరము. *—

౪ మ॥ తతనీలాచల శేఖరామ్యశతపత్రస్వర్ణసింహాసనా। శ్రీసుభద్రాబలభద్రసంయుత త్రయీసారాయిత బ్రహ్మదా। రుఘనమూర్తీ సువర్ణవిభూషితశరీరున్- నీలమేఘప్రభా। స్తుతులం- జక్రిన్- వినాశనసన్నుతిలతున్, నిన్నున్ జగన్నాయకా॥ ౪. — — —

—* ౫ ప్రకారాంతరము. *—

౫ చ॥ అలరెడిమెట్టపై శతదళాబ్జము, సింగపుగద్దెదానిపై బలుడును సుభద్రతోడవల ప్రకటమున జక్కగనిల్వనల్లవే। బ్బాలుందనుగొల్వనెల్ల,

తొడవుల్ బెడఁగారఁగ- వేదసారమై। వలమురిదాల్చి పొల్పు- పరవ
స్తువుఁగొల్చెద- బ్రహ్మదారువుల్॥ ౫. — — —

—*) ౬ ప్రకారాంతరము. (*—

౬ గీ॥ నీలగిరిశంఖవర్ణ్యస్థపీఠజాగ్ర। రత్నసింహాసనమున నగ్రజసుభద్ర। ల
మరి- శ్రుతిసారమై- నల్లనై సుగాత్ర। మై వెలయు- బ్రహ్మదారువు నా
త్మఁదలఁతు॥ ౬. — — — —

—(* ౭ ప్రకారాంతరము. —(*

౭ గీ॥ నీలశైలశిఖరినీ రేజరత్నసిం। హాసనమునబలుఁడు నబలప్రబల। శ్రు
తిరహస్యమనుచు సురలెన్నన ల్లనై। యలరు బ్రహ్మదారు నాత్మఁదలతు॥

—(* ౮ ప్రకారాంతరము. *)—

౮ క॥ నిగమార్థమనుచు వేల్పులు। పొగడఁగ- నీలగిరిశిఖరపుష్కరమణి
పీ। ఠగతంబై- సహజులతోఁ। దగినలుపము మీరు బ్రహ్మదారువుఁదలఁ
తున్॥ ౮. — — — — —

—*) ౯ ప్రకారాంతరము. (*—

౯ క॥ నిగమురసమనఁగసురలె। న్నఁగనీలనగాగ్రశోభనవినతమణీ। మృగ
రాజపీఠి సానుజ। మగుచు నెగడు బ్రహ్మదారువాత్మఁదలంతున్॥ ౯.—

శివకేశవస్తోత్ర సీసము.

స్థాణుస్వరూపుఁడై తనరుచుండు నొకండు దారుస్వరూపుఁడై తనరునొకఁ
డు॥ నాగాభరణవహానాగారకాఁడొకండు పురుషోక్తగుణక్షేత్రనరతుఁడొ
కఁడు। శ్వేతాచలనివాసజాతాదరుఁడొకండు నీలాచలనివాసలోలుఁడొ
కఁడు॥ పశుపాతమ్మాంశకృత లీలాధికుఁడొకండు- లచ్చితాన్నభోగలాలసుఁడొ
కండు॥ గీ॥ శేషభూషణుఁడొకఁడు- శేషశయనుఁ డొకఁడనంగ- ననం
గభంగోదయములా। నఖిలభువనేశ్వరుని- జగన్నాయకుని-భ। జింతుఁజిం
తితపురుషార్థసిద్ధి కెపుడు॥ — — — —

౧— మంగళం భగవాన్ విష్ణుః మంగళం మధుసూదనః॥ మంగళం పుండరీకాక్షో। మంగళం గరుడధ్వజః ॥౧॥ — — — —

౨— నీలాచలనివాసాయ। నిత్యాయ పరమాత్మనే॥ సుభద్రాప్రాణనాథాయ। జగన్నాథాయ మంగళం ॥౨॥ — — — —

అనియిట్లు పార్థసారథిం బ్రార్థించుచు కృతార్థులమైతిమి. — —

మార్చి తే ౩౧ది తెల్లవారువఱకు పిప్పలిచట్టితోటలో చెన్నుదరిని బసచేసి యభ్యవహారాదులోనర్చి సాయంకాలమువఱకు నివసించినారము- యీ పిప్పలిచట్టి దీర్ఘనగమైన బస్తిగ్రామము పోలీసుఠా చేరీయున్నది అన్నిపదార్థములు లేకాక- పట్టుబట్టలు, పొత్తిపంచలు, చిత్రముగాకట్టిన చలిటోపీలువగైరాలు వలసినన్ని తగినవెలకు దొరకును.

ఏప్రేల్ తే ౧ది యుదయమునకు కురుదాచట్టిలోబస ఇది బస్తిగ్రామము కాదుగాని అన్నివస్తువులుదొరకును- తహాస్సీలుదారు వగైరా ఠా చేరీలును- ఒక జమ్ఖానా (నెరసాల) యునుగలవు శ్రీజగన్నాథపురపు రాజావారి దివానుకట్టించిన శ్రీరాధావల్లభ మందిరమున్నది

౨ తేదీ యుదయమునకు టాంగితోటలోబస ఇది జలవసతిగానున్నది- యిచ్చటివాగుపలో- దున్నలు కోతులువగైరా జంతువులున్నవి—

౩ తేదీ యుదయమునకు బడుకోరుచట్టితోటలోబస- ఊరు తోటకునై ఋహారమునకు పైగానున్నది—

౪ తేదీ యుదయమునకు రంభసత్రములోబస- యీసత్రము బరంపురపు కోమటికట్టించెనట— బ్రాహ్మణులను భోజనముగాని, సీదాలుగాని, దొరకును ఊరు సాధారణముగానున్నది- వస్తువులన్నియు వలసినన్ని దొర

కును. జలవసతిగానున్నది— శ్రీ జగన్నాథమునకు పోయివచ్చువారు పడవలెక్కి దిగుటకు తగిన రేవైయున్నది— ఇచ్చట సముద్రపు చెలక దాటి శ్రీ జగన్నాథము చేరుటకు ౨౹౩ దినములగును. బళ్లలో వెళ్లువారికి రంభ దాటిన (౩) కోసులలో నొక కొండఘాటీ కట్టడనగును. బండి ౧కి ౧|౨ పైసలు పుచ్చుకొని కూలివాండ్రు ఘాటీ దాటింతురు.— — —

౫ తేదీ ఛత్రపురపు సత్రములో బస. ఇది సాధారణ బస్తీ గ్రామము. అన్నివస్తువులు గలవు. ఇచ్చట కలక్టరు, పోలీసు సూపరెంటెండెంటు వగైరాల ఖచేరీలున్నవి— — — — —

౬ తేదీ గు॥ ఉదయములోగానే బరంపురముతో జేరియున్న బాపురములో బస. ఇది బస్తీపట్టణము. ఇచ్చట సంగము పటాలమున్నది. జడ్జికోర్టు అసిస్టాంటు ఖచేరీ గలవు— — —

బరంపురము గంజాం జిల్లాలో చేరిన బస్తీయైయున్నది. ఇందు పట్టుబట్టలు పోట్టిపంచలు విశేషించి కలవు— — — —

ఈ జిల్లాలో (౧౮) జమీందారీలున్నవి. వీనినే అత్తార జమీన్‌దారీలని యందురు. యీ పదునెనిమిది జమీన్‌దారీల పేళ్లతో నొక పద్యము శ్రీవారి సెలవుప్రకారము నాచే రచియింపబడి యీ క్రింద వ్రాయబడినది. యెట్లన్నను— — — — —

(సీ) సెరుగడా, బొడగడా, జరడా, బుడారసింగియు, సురంగియు, బిరిడియును, పెద్దఖిమిడియు, మఱి చిన్నఖిమిడి, జలంత్ర, టెకలియు, ధారాకోట, కల్లికోట, శెల్లా యనంగను పర్లాఖిమిడి, నాగ- మంధస్యా యనంగ హలుబస్యా యనంగ౹ బదియాలు. చీకటి, పాలూరు, ననివోడు నీరంటితో బదునెనిమిదగుచు॥ దేజరిల్లుచున్న యీ జమీందారీలు౹ చ

క్రవర్ణీసు శాసనమున ఖ్యాతిగలిగి వెలయు గంజాముజిల్లాకు లోనివనుచు నిట్లు లోకులందురు॥— — — — —

గంజామునకీవల ఋషికుల్యానదిగలదు- దానికీవలనే శాలివాహన శకము— — — —

---

౬ తేదీ శు॥ ఉదయమునకు కంబిరియనుమారిలోబస- ఇచ్చట సాధువులు ప్రతిష్ఠించిన శ్రీజగన్నాథస్వామివారి సుందరము సత్రమునకెదురుగా నున్నది— తగుపాటిరిష్టమున్నది నిత్యాయు (౧౫) మంది జనులకే కాక- వచ్చినందటి సాధువులకు సదుపాయమనంతభోగము జరుగుచుండును పాలునకి రు 3 వేలు రాబడిగలయినాళ్లు శ్రీస్వామివారికున్నవట- యీగ్రామము జలంత్రజమీందారిలో చేరియున్నది జలంత్ర శ్రీవిజయనగరపు మహారాజావారికి వేలములో రాబడినది— — — —

మనుపటిప్రకారమే సత్రములో బ్రాహ్మణులకు రెండుప్రొద్దులయందు భోజనముదొరకును- ఇచ్చట టెంకాయలు సులభక్రయమున కమ్ముచుందురు— — — — — — — — — — —

ఊరికి పడమరపార్శ్వమందే మంచికోనేరున్నది దీనిలో పూర్వము మొసళ్లు విశేషించియుండెగాని యిటీవల వలలువేసి పట్టుకొని వానినింబరిహరించినందున జనులకపాయములేక సమపాయముగానే యున్నదని వింటిమి— ... ... — — .. ..

---

౭ తేదీ శ॥ ఉదయమునకు కాశీబుగ్గలోబస- ఇందు స్టేషను- పోస్టాఫీసు- తగుపాటి దుకాణములు- ఒకదేవాలయము- గలవు- లంకజీడి (ముంతమామిడి) పళ్లును- ఆజాతిపలుకులు(పప్పు) కొంచెపు వెలకు విస్తరించి దొరకినవి— — — — — — — — — — ...

---

౯ తేది- ఆ॥ నొపడా నాటి యుదయము ౭॥ లా గంటలలో దండుగోపాలపురములోబస- ఊరు సాధారణముగానున్నది- మేముదిగినబసకెమటనే మధుర జలభరితమైన కోనేరున్నందున బహుసమపాయమై సుఖించినారము —— —— —— —— ——

౧౦ తేది. సో॥ వంశధారానదిలో- కొందఱము ప్రాతస్స్నాన సంధ్యావందనాది కార్యములొనర్చికొని శ్రీబొబ్బిలి దేశములో జేరిన సరిబుజ్జిరియను నూరికి పడమరగా మైలుదూరములోనున్న బంగళాలో సపరివారముగా శ్రీవారును- పైగానున్నవారిలో కొందఱును బసచేసి భోజనానంతరమందే (3) గంటలలో బైలుదేరి- రాత్రి కొంతవఱకు- పాలకొండలో- ఆహారోపాలు తీర్చుకొని.—యేప్రిల్ ౧౧ తేది మం॥ఉదయమున శ్రీసీతారామపురములో సురక్షితముగా ప్రవేశించినారము.——

సరిబుజ్జిరి బంగళాకు పడమటి చేర్పున శ్రీకాకుళమునుండి కేమిడెకొకరోడ్డున్నది- వంశధార చెంతనున్న శ్రీముఖలింగేశ్వర స్వామివారు మహా ప్రసిద్ధ ప్రభువులనియు- క్షేత్రములో నొకటి సహస్రవగా కోటిలింగములున్నవనియు- వినుటయే కాని- దూరదర్శనము తప్ప సన్నిధిదర్శనము ప్రాప్తించినది కాదు.—— —— —— —— ——

శ్రీవారి సెలవు ప్రకారము కొందఱు శ్రీకూర్మనాథాది దర్శనార్థమై వెడలిరి. —— —— —— —— ——

శ్రీ కూర్మక్షేత్ర ప్రశంస.

క్షీరసముద్ర మథనానంతరమందు- మందరాద్రినిడించి - జగదుద్ధరణార్థమై తన పేరుగా సముద్రతీరమందు శ్రీకూర్మరూపమైన విష్ణుమూర్తియొక శివలింగమును ప్రతిష్ఠించి పూజించెననియు- నిటీవల శ్రీరా

మానుజా వాక్యాలవాక [illegible] కలయందువలె నే సంవిధానము చేసి- సోమ సూగ్రమయిగుండా పోయి [illegible] గుడిలోపలికిపోయి శంఖచక్రాది లాంఛనములు [illegible] రామేశ్వర లింగమును [illegible] అలంకరించి- మరునాడెయుంగనిట్టు తత్రాస్యులు ను తామును గుడితలుపుల [illegible] తెరిచి చూచువఱకు విష్ణులాంఛనము లుండుట చూడగా- విష్ణు [illegible] [illegible]ంచి తొంటి శివార్చకులకు సమాశ్రయ ణములు చేసి, [illegible] వ్యతిరుపతిని జేసినది మొదలు శ్రీకూర్మేశ్వర నామమునకు బదులుగా శ్రీకూర్మనాయకి నామము శ్రీస్వామి వారికి సంభవించెనని వింటిమి.— — — —

ఇచ్చట కూర్మకుండికయని యొక పుష్కరిణి గలదు.

కాశిలో చక్రతీర్థమువంటిదని నమ్మి యీప్రాంతములోని పెక్కండ్రు జనులు గంగలో [illegible] యుండలో నస్థిప్రక్షేపణంబుగావింపుచుందురు. ఊరు గొప్పది. [illegible] వారి యిలాకాలో చేరియున్నది. వైష్ణవులు, సానులు, విశేషించి [illegible], తాలూకా అమీను కచేరీయున్నది. రు ౧౨౦౦౦ ల రాబడిగలదు. ఈ శ్రీకాకుళమునకు తూర్పుగా (౪) కోసుల దూరములో సముద్రతీరమున [illegible]న్నది.— — —

—*(ఈ క్షేత్రమును గురించి కథాంతరము.)*—

పూర్వకాలమందు శ్వేతకేతుడను మహారాజు యొక్క భార్య సభక్తికముగా [illegible] యొకనాడొక గోవ్రతదీక్షలో నుండగా- శ్వేతకేతు [illegible] పడితుండై యారాత్రి తన భార్య కడకే తెంచు తలంపునపుట్టుండై యుండగా- తద్భార్యకు వ్రతభంగము కాకుండునట్లాదంపతులనడుమ నొకమహాజలప్రవాహముదయించెనట-దానిని జూచి భూజాని- విస్మితుండై శ్వేతగిరిపై [illegible] పోయి యుంచున్న పెద్దలనడుగగా- వారు- నీభార్యకు వ్రతభంగము రాకుండుటకై సర్వేశ్వరుండేయీవిధంబున మహాజలప్రవాహంబు కల్పించినాడని తెలిపిరట. ఆమాట

విని యా మేటి నిర్వైరపాటునంబాటిల్లిన తనయుల్లంబున "స్త్రీలేయీశ్వరునిస్వాధీనునిగా జేసికొనుచుండగా- పురుషులకది కష్టమా,- యనితలంచి నిశ్చలతపశ్చరణ నిశ్చితాంతరంగుండై యచ్చటికి కురంగటనున్న కళింగపట్టణమందు వేంచేసియున్న శ్రీకర్ప్పూరేశ్వరుని సంన్నిధిలో గొంతకాలంబును. దానికి సమీపంబుననున్న సింగుపురంబున వేంచేసియున్న మధుకేశ్వరుని సన్నిధిలో గొంతకాలంబును. దానికిసమీపమందున్న ఉప్పలియను నూరిలో స్వయంవ్యక్తముగా వేంచేసియున్న సుందరేశ్వరుని సంనిధిలో కొంతకాలంబును దానికి సమీపమందున్న యీ శ్రీకూర్మక్షేత్రములో వేంచేసియున్న పాతాళసిద్ధేశ్వరుని సన్నిధిలో కొంతకాలంబును, దానికి సమీపంబుననున్న సముద్రతీరమందు వేంచేసియున్న రామలింగేశ్వరుని సన్నిధియందు గొంతకాలంబును, దినదినప్రవర్ధమాన శ్రద్ధాబుద్ధియై ఘోరతపస్సేయగా- జగదీశ్వరుడు ప్రత్యక్షమై శ్వేతకేతునకుతదభీష్టవరంబులొసంగి- ఈ పంచస్థలంబులలో బ్రపంచమునంగల పంచజనులెవ్వరు సముంచితభక్తిచే. స్వయంవ్యక్తముగా వేంచేసియున్ననన్ను సేవించెదరో వారికి హపరసుఖంబుల ఖండంబుగా నొసంగెదనని ప్రసంగవశంబున నానతిచ్చెనట.— — — —.

ఇట్లు శ్వేతకేతుడు తపస్సుచేసిన పుణ్యస్థలంబుగావున నాటబట్టి దీనికి శ్వేతగిరియను పేరు గలిగెనని వింటిమి. — — —

ఇట్టి శ్వేతాచలమందున్న యీ కూర్మక్షేత్రము పూర్వమందు శివక్షేత్రమైయైనందుకు గుఱుతుగా—కోవెలయావరణములోనే వాయవ్యభాగమందు శ్రీదుర్గాదేవియొక్క మందిరంబును, వేరొకట చక్కని అనగా గ్రామపశ్చిమ దిశయందు- కాలభైరవుని మందిరంబును గలిగియున్నవి. వీరిని బ్రాహ్మణులే పూజించుచుందురు. .. ..

ఇటీవల శ్రీరామానుజాచార్యులవారి కాలమునాడు ప్రతిష్ఠింపబడి

న మూర్తులు... ... ...

౧ శ్రీగోవిందరాజులు, శ్రీదేవి, భూదేవి. ... ...

౨ శ్రీకోదండరామస్వామివారు. సీతాదేవి- లక్ష్మణస్వామి. ...

౩ [illegible]యణస్వామి, శ్రీదేవి, భూదేవి. .. ..

వీరంద[illegible] విధిగానే పూజింపబడుచుండిరి. సముద్ర తీరమందే యున్న శ్రీ ప[illegible]లయములో సముద్ర ఘోషము వినంబడదు. అని యీచొప్పున పెద్దలవలన వింటిమి. ... ...

—* ౫౭ హర్షవల్లి క్షేత్రప్రశంస. *—

శ్రీకూర్మ క్షేత్రమునకు (౩) కోసులలో పడమరగా హర్షవల్లి (అరసవిల్లి) యను క్షేత్రముగలదు.— దానిలో శ్రీగాయత్రీమంత్రాధిదేవత[illegible]న శ్రీ సూర్యనారాయణ స్వామివారు ప్రత్యక్షదైవతమై ప్రకాశింపుచున్నారు. ... ...

పూర్వము భారతయుద్ధకాలమందు తీర్థయాత్రావశంబున శ్రీబలరామస్వామివారు, లాంగలీ తరంగిణికి కురంగటబరంగుచున్న శ్రీకాకుళమునందు శ్రీకోటీశ్వరలింగప్రతిష్ఠ సేయుచున్నప్పుడు తద్దర్శనార్థమై సపరివారముగానింద్రుడా సమయంబుననిమంత్రితుండై వచ్చి-తద్దేశస్థులకుగలభక్తిశ్రద్ధావినయాభివృద్ధులకాత్మశ్రద్ధవుండై మెచ్చివారికాయురారోగ్యైశ్వర్యకైవల్యంబులు గలుగుటకును స్వాభీష్టసిద్ధి యగుటకును. త్రయీమూర్తియు- కర్మసాక్షియు- త్రిమూర్త్యాత్మకుండును. భక్తరక్షణపరాయణుండునగు శ్రీసూర్యనారాయణుని ప్రతిష్ఠించినచో త్రిమూర్తిప్రతిష్ఠాది ఫలసిద్ధియగునని తలంచి యీసూర్యనారాయణమూర్తినింద్రుడు ప్రతిష్ఠించెనని బలరామక్షేత్ర మహాత్మ్యగ్రంధములోనున్నది. ... ...

పద్మద్వయాభయ వరదహస్తములు గలిగి మూర్తి బహుసుందరముగాను,సుప్రసన్నముగాను, ప్రత్యక్ష ఫలప్రదంబుగాను, ప్రకాశింపుచున్న

ప్రతిభానువాసరంబునందును పుట్టికోలందిగాను- రథసప్తమికి X రిసెలకోలందిగాను- శర్కరాదిమిశ్రితమైన తప్తక్షీరము (అమృతమండి) శ్రీస్వామి వారికారగింపు చేసి భక్తులకు వలసినంత ప్రావనిచ్చుచుందురు.

నిత్యపూజయు, సకలోత్సవంబులును, నియత కాలములలో యథావిధిగాను, సభక్తికంబుగాను, జరిగింపబడుచున్నవి. — —

శ్రీ సూర్యనారాయణస్వామివారి కోవెలతో సరిగానొక శివాలయంబుగలదు పూజారాగములనుకూలముగానే జరుగుచున్నవి. —

గ్రామమొకింత విశాలమై సాధారణముగానున్నది. ఇందొకపుష్కరిణి గలదు- తదంబుస్నాన మాయురారోగ్యములనిచ్చునని చెప్పుదురు.

(శ్రీకాకుళప్రశంస.)

అరసవిల్లికి శ్రీకాకుళము పడమరగా సుమారు రెండుమైళ్ళదూరములోనున్నది. ఇది లాంగలీనదీ తీరమందున్నందున దక్షిణోత్తరములకు రెండు మైళ్ళవఱకు దీర్ఘముగాను- పార్శ్వద్వయ మునందు మైలువఱకు వెడల్పుగలదిగాను. ఇంచుమించుగా విశాఖపట్టణము వంటిదిగాను- కనంబడుచున్నది — — — — —

ఇది మొగలై గవర్నమెంటువారి తరఫున పల్లపుకూరు సబాబుగానుండిన షేర్మహమ్మద్ఖానుగారికి పూర్వము రాజధానియైనందున నాటి మసీదొకటి యీనాటికి నిందున్నది. — — — — —

ఇటీవల గవర్నమెంటువారికాదేశము దఖలుపడినపైని చాలాకాలను సదరమీనుకోర్టుండుచువచ్చినది. అప్పుడధికారము చెలాయించిన గ్లాసుదొరగారి మేడలిప్పటికినున్నవి. ఒక పాదరుగుడియుంగలదు. — —

కొంచెపుకాలముక్రిందట సదరు ఖచేరీ గంజాము జిల్లాలో చేర్చినందున నిప్పుడు మునసబు ఖచేరీవగైరాకొన్నిఖచేరీలున్నవి. ధనవంతులైనవర్త

కులు పెక్కండ్రుగలరు- మంచి యంగళ్ళున్నవి. ఇచ్చటి లాంగలీనదిని కట్టి వంతెనపైని రోడ్డుపోసినందున ప్రజలకు బహుసహాయముగానున్నది. ఇందు ౧౩ దేవాలయములున్నవి. అందొకదానిలో శ్రీకోటీశ్వరస్వామి వారిని శ్రీ బలరామస్వామివారు ప్రతిష్ఠించిరందురు. —— ——

—*(దీని గాథ యెట్లన్నను.)*—

కురుపాండవ యుద్ధకాలమందు శ్రీకృష్ణుడు పాండవపక్షపాతియై యుండుటయును- తనప్రియశిష్యుండైన దుర్యోధనుండును సన్నిహితబంధువైన ధర్మజనయుండును యుద్ధసాహాయ్యమును గురించి తన్ను గోరుటయుంజూచి- శ్రీకృష్ణసంకల్పమెఱింగినవాడుగావున, తదుభయపక్షంబుల వారికిని సహాయుడుగా నేరక- శ్రీ బలరామస్వామి తీర్థయాత్రామిషగా బైలుదేరివచ్చుటలో దండకారణ్యప్రాంతమందు కొండలనడుమనడచుచున్నప్పుడు పిపాస యుదయించి నీరు లేకుండుటకు మిగుల వగచి- స్వార్థముగాను- పరార్థముగాను మేలు సేయందలంచి- గంగాతరంగిణీసంతరంగంబున స్మరించుచు- తన లాంగలముతో నచ్చటచ్చట భేదించుచురాగా- పెక్కుజలధారలుదయించి- "వేగవతి, స్వర్ణముఖి, లాంగలిని, వంశధార, నామాంతరము- ఝంఝావతి" యను నిట్టి నామములు గలనదులై ప్రవహించుచుండుట గనుంగొని- సంతసించి- వానిలో స్నానపానాదులే నదిలో జేసెనో దానికి లాంగలీనదియనియు- హైరిణీయనియు, పేళ్ళుబెట్టి మనుష్యులు పోరాని వింధ్యారణ్యము దాటినవటుకును తత్తీరమార్గంబున నేవచ్చి- జనసంచారయోగ్యమైన ప్రయాగవాటి (పాయకపాడు) అను చోట జలదుద్ధరణార్థమై!!. —— —— ——

౧ సిద్ధేశ్వరుడనెడు పేరుగానొక శివలింగంబు ప్రధానంబుగా నైదులింగములును. —— —— —— ——

౨ శ్రీనగరరాజధానికి వాయువ్యముగా రుద్రప్రయాగలో అలకనందా

భాగీరథీ నదులువలెనే- పార్వతీపురంమున కుత్తరంబుగా ౪। ౫ మైళ్ళలో నున్న గుంపయనునూరికి తూర్పుగా సదరు లాంగలీనది నద్యంతరముతో గలసినచోట- సోమేశ్వరనామక శివలింగంబును.— — —

౩ సాలూరిమోరనుండి ప్రవహింపుచు వచ్చిన వేగవతియు- సీతానగరంబునొద్ద బసి ప్రవహింపుచువచ్చిన స్వర్ణముఖి యను నామాంతరముగల గోస్తనీనదియును వసుధారాఖ్య గంగానది సరస్వతీనదులు బదరీనారాయణంబునకుత్తరంబుగానున్న కేశప్రయాగస్థలముందువలె బొబ్బిలికిప్రాగీశానభాగమందున్న పటువర్ధనంబను నూరిచేరువను సంగమించి సంగమాగ్రహారంబునకు- ప్రాగ్భాగమందు- ప్రయాగలో గంగా యమునల తెఱంగున లాంగలీ తరంగిణితో సంగమించినచోట సంగమేశ్వర నామక శివలింగంబును. — — — —

౪ ప్రకృతమైన లాంగలీనదీ తీరంబున గంగాతీరంబున శ్రీకాశివలె ప్రకాశింపుచున్న యీ శ్రీకాకుళంబునందు. కోటీశ్వర నామక శివలింగబునను.

౫ గంగానదివలె లాంగలీనది సముద్రునితో నేకీభవించిన తీరమందున్న కళ్ళేపల్లియను చోట మణినాగేశ్వరనామక శివలింగంబును.— —

ప్రతిష్ఠించి- యేతత్పంచలింగ ప్రతిష్ఠానంతరమందు లాంగలధరుండు లాంగలీనదిని విడువలేక తత్పశ్చిమతీరమందు (అనగా) ప్రకృతము గుజరాతీపేటయున్నచోట లక్ష్మ్యేశ్వరనామక లింగమును- రాజరాజేశ్వరీ నామక జగదంబా సహితముగా బ్రతిష్ఠించి కొంతకాలము తపోనిష్ఠచే నుండనిశ్చయించుకొని యుండగా, దుర్యోధనైకావశిష్టంబుగా కురుబలంబంతయు నశించుటకు మూలకారణంబైన తనయందు కోపించి బలరాముడు, రాకుండెనని దివ్యదృష్టిచే నెఱింగి శ్రీకృష్ణుండు నూపాంతరంబున రుక్మిణీ సత్యభామా సమేతుండై యిచ్చటికి వచ్చి తగినయుక్తులచే నిజంబెఱింగించి ప్రార్థించి ప్రసన్నుండైన యన్నతో మఱల దుర్యోధన గదాయుద్ధ సమయంబునకు కురుక్షేత్రంబులో బ్రవేశించెనని

యు- తానిచ్చటనుండి బైలుదేరునప్పుడు తాత్కాలికాత్రయ్యభక్తులచేప్రార్థింపబడి రుక్మిణీసత్యభామా సమేతుండైన శ్రీకృష్ణుండు నిజమూర్తులు శిలామూర్తులుగా గనంబడునట్లిచ్చట ప్రతిష్ఠనొంది నిర్గమనకాలంబున భక్తులంగాంచి (శ్లో) కర్మోపాస్తిజ్ఞానకాండైః క్రమాద్యోప్యద్యతేమహః। తత్త్రైపదమితిఖ్యాతం తత్రస్యార్థేహితద్ధితః॥ ఇత్యాకారక నిరుక్తినిష్పన్న త్రైపదనామక స్వకీయచరరూపంబున ముందునేనిందులకువచ్చి జీర్ణోద్ధారంబుగావించి కొంతకాలమిందు నివసించి కర్మోపాస్తిజ్ఞానోపదేశంబున నందఱిందరింపజేయగలవాడ నిందుసందియంబులేదు కొందఱంబందవలువదని భవిష్యద్వృత్తాంబు సూచించెననియు మాతండ్రిగారైన బ్రహ్మశ్రీ కామశాస్త్రిలవారు తెలిగించిన బలరామక్షేత్ర మహాత్మ్యములోను వ్రాయంబట్టి విమర్శింపగా.— — — —

కలియుగంబున సుమారు (౪౫౦౦) సంవత్సరంబులు గతించిన పిమ్మట నదరు మూర్తులు భక్తాపరాధంబున నంతరించియుండగా శ్రీకృష్ణుడు స్వప్రతిజ్ఞాప్రకారంము (శ్లో) విష్ణోర్లింగం ద్విధాప్రోక్తంచరంచాచరమేవచ। చరంసన్యాసినాంరూపమచరం ప్రతిమాదికమ్॥ అన్నట్లు శ్రీమత్త్రైపదేంద్రయతీంద్రనామక చరరూపంబున సాక్షాత్కరించి హాయాతునగరంబనెడు నామాంతరముగల గుజరాతీపేటలో ప్రాఙ్ముఖంబుగా నొక దేవాలయంబుగట్టించి (శ్లో) తత్త్వమస్యాదిలక్ష్యత్వాల్లక్ష్మీశ్వర ఇతిస్మృతః॥ అన్నట్లులక్ష్మీశ్వరస్వామివారి లింగమును గర్భాలయమందును- రాజరాజేశ్వరిని తద్వామపార్శ్వస్థితశాఖాలయమందును- రుక్మిణీసత్యభామాసమేత శ్రీకృష్ణుని- దక్షిణపార్శ్వస్థితశాఖాలయమందును- జీర్ణోద్ధారరూపపునః ప్రతిష్ఠగావించి యింతకునొకటే సన్నిధియేర్పఱచి సన్నిధియావరణభిత్తికలయందు గణపతికుమారసింహంబులనమ్మవారి వైపునను- కాలభైరవహనుమద్గరుత్మంతులను కృష్ణునివైపునను యథా

హారంబుగాను- యథాశాస్త్రంబుగాను- సర్వమతసమ్మతంబుగాను- ప్రతిష్ఠించి- మఱియు- గుడికి దక్షిణపార్శ్వభిత్తిక నారసి వెలపటనున్న చిన్నశాఖామందిరంబున దక్షిణామూర్తి విగ్రహంబును- ప్రాకార నైరృతి కోణమందు బురుజువలెనున్న చిన్నయాలయంబున క్షేత్రపాలకుండుగా కామపాలకుని (బలరామస్వామిని) సైతము ప్రతిష్ఠించి- తగినవసతి చేర్పరచి- ధర్మశాస్త్రమంత్ర శాస్త్రసాష్టశతోపనిషదాది విద్యలను- తత్తద్భాష్యంబులతో నుపదేశించి పెక్కండ్ర ప్రసరింపజేసినట్లేర్పడుచున్నది.

ఈయాత్రాచరిత్రమును రచియించిన ముండపాక సార్వతీశ్వరశాస్త్రి యను పేరుగలనాకు- పూర్వోక్తవిద్యలుపదేశించిన మహానుభావులే యీ త్రైపదేంద్ర స్వాముల వారగావున- పవిత్రంబగు తదీయ చరిత్రంబింతవింతగా వ్రాయుటకు గారణంబయ్యె — — —

వీరి యావచ్చరిత్రంబును వినగోరువారు శ్రీమత్త్రైపదేంద్రసుచరిత్రయనుపేరనేక ప్రాసము [illegible] (౬౩౬) చరణములు గలదిగాను- నే నొనరించిన మాలికోత్పలమాలిక ముద్రింపబడబోవుచున్నదిగావున దానింజూచి సంతసించెదరని నమ్ముచుంటిని.— — —

(రాజాము సంగతి)

శ్రీకాకుళమునకు- పడమరగా (౨౧) మైళ్ళదూరములో రాజాము నామముగు బస్తీగ్రామముగలదు. బొబ్బిలి కోటలో యుద్ధము చేసినవారును- శ్రీరంగారాయనింగారి తమ్ములునగు శ్రీవెంగళరావు బహదరువారి సంరక్షణలోనున్న శ్రీ వేంకటరంగారావు బహదరువారికిది కొంతకాలము రాజధానియై యుండెను... — — —

అప్పటి మంటికోట యిటీవల శిథిలమైనందున దానియావరణమధ్యమందు మనసుబుకోట కట్టబడియున్నది... — —

ఇదిగాక శ్రీబొబ్బిలి సంస్థానమువారి ఖచేరిని॥ మఱియొకవిశాలమైన పెంకుటిల్లుకట్టబడియున్నది. ఇప్పుడు రాజా మొక తాణాగా నేర్పఱుపబడియున్నది. గనుక సదరిల్లు ఆమీనుఖజేరీగా నిర్ణయింపబడియున్నది.

మఱియు సదరు రాజాములో శ్రీదేశాధిపతుల తా॥ గల్లాకొట్లు సత్రసమీపమందున్నవి- వానిలో సర్వకాలము వేలకొలంది గరిసెలు ధాన్యము సంగ్రహింపబడియుంచుందురు. — — —

ఇచ్చటనేకాదు- సంకిలితాణాలోను- బొబ్బిలికోటలోను సైతము పెక్కువేలగరిసెలగల్లా- కొట్లలో- నిలవగానుంచుచునేయుందురు.— —

(౩) సంవత్సరములవఱకు దర్బారీ ఖర్చులకు సరిపడునంతగల్లా నిల్వచేసియుంచి మిగిలినది తత్తత్కాలములో విక్రయమునకు పురోస్తు చేయబడుచుండును.— — — — —

ఈ సంస్థానమువారికింత గల్లాయుండబట్టిగదా, గడచిన (౧౮౭౭) సంవత్సరపు క్షామములో వారిపోష్యవర్గమునకు పౌరులకు- స్వదేశస్థులకు- తుదకుపై దేశస్థులకును-ఉచితముగా నిచ్చుటవలనను- చవకగా పురోస్తు చేయుంచుటవలనను-తహాతహ లేక లోకుల నేకులుసుఖించుట సంభవించినది.

కాబట్టి దేశాధిపతులు నగదు గల్లాలు విశేషించి నిల్వజేయుంచుట తప్పరాదు.— — — — — —

రాజాములో- కొన్నిసముపాయములు తక్కువడుట చేతనే యిచ్చటి సత్రము శ్రీసీతారామపురములో నిల్పియుంచబడినది. — —

రాజాములో చిరకాలమునుండి యొక విష్ణ్వాలయము, శివాలయము- గలవు. భోగరాగములు జరిగింపుచుండిరి.— — —

ఈ రాజాంతాణావల్ల- సాలు ౧కి (రు ౧,౦౦,౦౦౦) లక్షరూపాయీలు దేశాధిపతులకు దాఖలగుచున్నవి. — — —

ఉత్తరభాగము.

సీతారామపురము శ్రీ బొబ్బిలి సంస్థానాధిపతులు తాలూకావ్యవహారము విస్తరించుటకు దయచేసినప్పుడు నివసింపదగిన నగరుగలదైయున్నది. ఈనగరిలో కొన్ని బవంతులుగలవు. మధురజలసంభరితములైన రెండు కోనేలున్నవి. — — — — —

శ్రీ సీతారామస్వామి వారి మందిరంబును- దానికిరుప్రక్కలనున్న తదర్చక వైష్ణవాది గృహంబులును. ఉద్యోగస్థులు వగైరాలు నివసించుటకు కట్టించిన రెండుబారకాసులును- వాహ్యమేళములు- సానిమేళములు వగైరా కోవెలముంగాకా నౌకరీదారులయొక్కయు బ్రాహ్మణులయొక్కయు- గృహంబులును· విశేషించి కలవు.— — — —

శ్రీస్వామి వారి తిరువీధులకు తగినరోడ్డుగా రిమధ్యమందు ఏర్పరచబడియున్నది.— — — — — —

తల్లిగారైన వెంకమ్మగారి ప్రోత్సాహంబున శ్రీ సీతారామస్వామి వారిని సపరివారముగా ప్రతిష్ఠించి- తత్పుత్రులును- శ్రీ బొబ్బిలి సంస్థానములో దివాన్ ఉద్యోగము చేసిన వారైనగు రాజా యినుగంటి పెద్దసీతారామయ్యగారు తగుమాత్రముగా శ్రీ స్వామివారికి భోగరాగము లేర్పరించి గతించినపైని- తత్పుత్రులు కొంతకాలము తండ్రిగారివలెనే భోగరాగంబులు జరుపుచు తుదకు మహారాజరాజశ్రీ రాజా శ్వేతాచలపతిరంగారావు బహదరు మహారాజావారి యధీనము చేయగా వారు- శ్రీ బొబ్బిలిలో- తాము ప్రతిష్ఠించిన శ్రీ వేణుగోపాలస్వామివారికెట్లట్ల సకలభోగములు సకలోత్సవములు తుల్యముగా జరిగించుటయే కాక నవరత్నఖచితరహో కేయూర కిరీటాంగద కిరీటాభరణాంగుళీయ కాద్యాభరణంబులు శ్రీస్వామివారికిని స్త్రీలు ధరింపదగిన సకలాభరణంబులమ్మవారికిని సమర్పించి- దానిలో హేమమయములైన గజహంసాశ్వములగాం పల్లకి శేషాదివాహనంబులు సైతము సమర్పించి యుండిరి .. ..

ఇచ్చటనియతముగా జరిగింపబడుచున్న భోగోత్సవాది వివరణము బొబ్బిలిలో వేంచేసియున్న శ్రీవేణుగోపాల స్వామివారి చరిత్రములో వ్రాయబడుచున్నది. గనుక దానిజూచినచో విశదముగా దెలియబడునని యిచ్చట విశేషించి వ్రాయనైతిమి. — — —

ఇచ్చటికి ప్రాగాగ్నేయముగా నొకశివాలయంబును గలదు-సుందరముగానున్నది. అనుకూలముగా భోగరాగములు జరుగుచున్నవి. —

శ్రీ సీతారామస్వామివారిని సేవించునప్పుడు- బృందావనాయోధ్యలనుండి నిత్యారాధనార్థమై మత్కృతంబుగా దెప్పించిన శ్రీరాధాకృష్ణ- శ్రీసీతారామ సువర్ణపాదలాంఛనములలో శ్రీ సీతారామసువర్ణపాదలాంఛనములను సదరుస్వామివారిపాదంబులపై చేర్చి స్పర్శరూపసంస్కారంబు గలుగజేయించి సహస్రనామపూజాపూర్వకంబుగా విశేషోత్సవంబు చేయించి యిచ్చట ప్రవేశించినది మొదలు బయలుదేరువఱకుపరివారంబునకు నన్నపానాదులకును వేర్వేరుగపిండులు చేయించి భోజనానంతరమందు మమ్మును మఱికొంత పరివారంబును ముందుగావయనమై గొబ్బున బొబ్బిలికేగునట్లు నియమించి- శ్రీవారు, తే౧౨ది- రాత్రి భోజనానంతమందు చతురంతయానారూఢులై.— — —

ఏప్రేల్ ౧౩ తేదికి సరియైన సర్వధారిసం॥ నిజచైత్ర శు ౩ గురువారమునాటి యుదయకాలమునకుబొబ్బిలికి పశ్చిమనైరృతిగానుమారు మైలుదూరములోనున్న రాజమోహనార్ భాగులోని రాజమహలులో ప్రవేశించి- మఱి ౧౩ గంటలలో సెలవు ప్రకారము సీతారామపురమునుండితమసన్నిధికేవచ్చియున్నపరివారముతో- సవారీసత్రానుగామచామరాదివైభవపూర్వకముగా శ్రీబొబ్బిలి మహారాజధానిలోనున్ననగరికి దయచేసినారు.

నిజచైత్రశు ౭ సో॥ పర్యంతము సదరు రాజమహలులోనే శ్రీభగవత్పాదసువర్ణలాంఛనముల కర్చనలొనర్చుచున్నట్లేర్పఱిచి- సోమవారము

సాయం శ్రీవేణుగోపాలస్వామివారి శఠకోపముతో పల్లకీవద్దరా దేవలాంఛన ములను చతురంగబలంబును సాలంకారంబుగాను సోత్సవంబుగాను- స దస్య ప్రజనములనను బంపించి- స్వస్తివాచన పూర్వకంబుగా బహూ త్సవంబులతో శ్రీ వేణుగోపాలస్వామివారి సన్నిధికి తోడ్తెచ్చున్నయుమిం చి- తత్సమయంబునను సముత్సాహంబుగా శ్రీవారు శ్రీస్వామివారిదర్శనం బునకువచ్చి ప్రదక్షిణపూర్వకంబుగా సన్నిధిలో ప్రవేశించి సీతారామమం దిరంబులో శ్రీ సీతారామస్వామివారి సన్నిధిలో శ్రీ సీతారామ సువర్ణ పాదలాంఛనంబులను వెలసె శ్రీ గాథాకృష్ణ సువర్ణపాదలాంఛనములను శ్రీ వేణుగోపాలస్వామివారి సన్నిధిలో పాదపుష్పదరూప సమర్పణం బు గలిగించి- శ్రీస్వామివారికి సహస్రనామ పూజాపూర్వక విశేష రాధనంబుగాయించి సుముహూర్త సమయంబునకు శ్రీపాదస్పర్శణ పా దలాంఛనములున్నయవి నాలుగుపాలులలో సహోదరజనసందర్శనంబులైనగం గ వత్సరంబుతో లంకాశాస్త్ర పురస్సరంబుగా కొండయుకేసి- మాలల హస్తనామ పూజస్స్యయముగా జరిగింది వైష్ణవులచేత వక్కాణసంతర్పణ రామలారగింపు చేయించి- తీర్థప్రసాద స్వీకారంబుగావించి తరువాత భుజించితి. — — — — —

ఆనాడు- కోవెలలోను, కోటలోను, పేటలోను, జరిగించబడిన ఉత్సవము నేత్రోత్సవంబయ్యె — — —

నాడు మొదలు నిత్యారాధన జరుగునట్లేర్పాటు చేయబడెను ప్రాతః కాలమునందు సహస్రనామపూజాపూర్వకంబుగా షడ్రాన్నదిన వే దపారాయణము చేయుచున్నట్లు నాలుగురు వైష్ణవులను- పూజానియమిం బుగా ఏర్పాటుచేయుచున్నట్లు గాయత్రీ జపికవైష్ణవులను నియమించి తిరువారాధనంబునను తామును వచ్చి నిత్యమును నివేదనకే రాజన సాంప్రదా యముగా సమర్పించుచు- తీర్థప్రసాదస్వీకారానంతరమునందు భోజనంబు

గావింపుచుండిరి. శ్రీరామజయంతి- శ్రీకృష్ణజయంతి- నవరాత్రములు మొదలైన విశేషదినంబులలో మహోత్సవ పూర్వకముగా విశేషారాధనంబులు జరిగింపబడుచున్నది. — — — —

శ్రీ బొబ్బిలి సంస్థానాధిపతులు.

౧. శ్రీ ధర్మారావు బహదరువారు. — —
వీరే బొబ్బిలికోట కట్టించినవారు. — —
౨. శ్రీ వేంకటారావు బహదరువారు.— —
ఉరపు అనపోతానాయడుగారు.— — —
౩. శ్రీ రాయడప్పరావు బహదరువారు.— —
౪. శ్రీ వేంకటారావుబహదరువారు. — —
౫. శ్రీ రాయడప్పరావు బహదరువారు. — —
ఉరపు సర్వజ్ఞసింగమనాయడుగారు. — —
౬. శ్రీ లింగపరంగారావు బహదరువారు. — —
రంగారావను ఖితాబు పోటుగ్రామములు సంపాదించినవారు వీరే. — — — — —
౭. శ్రీ వెంగళరంగారావు బహదరువారు.— — —
౮. శ్రీ రంగపతిరంగారావు బహదరువారు. — —
౯. శ్రీ రాయడప్పరంగారావు బహదరువారు. —
౧౦. శ్రీ గోపాల కృష్ణరంగారావు బహదరువారు. — —
వీరే బొబ్బిలికోటలో యుద్ధము చేసినవారు. — —
౧౧. శ్రీ వేంకటరంగారావు బహదరువారు. — — —
వీరే తిరుగా స్వదేశమును సంపాదించినవారు. —
౧౨. శ్రీ రాయడప్పరంగారావు బహదరువారు. — —
వీరే దేవాలయము కట్టించినవారు.... ... ...

౧౩. శ్రీ శ్వేతాచలపతి రంగారావు బహదరు వారు. ...
వీరే శ్రీ వేణుగోపాలస్వామి వారిని ప్రతిష్ఠించినవారు. —
౧౪. శ్రీ సీతారామకృష్ణరాయడప్పరంగారావు బహదరు వారు.
౧౫. శ్రీ వేంకటశ్వేతాచలపతి రంగారావు బహదరు మహారాజావారు.— వీరే వర్తమానమందు ప్రభుత్వమును వహించి భూప్రదక్షిణ యాత్ర గావించిన వారును- కుల బిరుదముగా, రాజా బిరుదమును, సంపాదించినవారునై యున్నారు.

వీరిలో (౧) నంబరుగల శ్రీ సర్వారావు బహదరు వారు శ్రీ వేంకటగిరి సంస్థానాధిపతుల వంశములోనివారై యుండి యీ దేశమువచ్చి యీ రాజ్యమును సంపాదించిరి. ... ... — —

వారివారి చరిత్రలు మత్కృత వంశావళిలో విశేషించి ప్రకటింపబడియున్నవి. గనుక యిందులో వ్రాయలేదు. —

మా శ్రీ వారికి ప్రపితామహులైన (౧౨) నంబరుగల శ్రీ రాయడప్పరంగారావు బహదరు మహారాజా వారు కట్టించిన యిందలిసుందరమైన మందిరములో- తత్పుత్రులును- మా శ్రీ వారికి పితామహులునగు- (౧౩) నంబరుగల శ్రీ శ్వేతాచలపతి రంగారావు బహదరు మహారాజావారు శ్రీ రుక్మిణీసత్యభామా సమేతముగా శ్రీ వేణుగోపాల స్వామివారిని- అళ్వారిని- తాము రామానుజ మతస్థులుగావున- స్వమతప్రకారము పన్నిద్దరాళ్వారులు మొదలైనవారిని, గరుడాళ్వారిని, యథావిధిగా శాలివాహన శకవర్షంబులు (౧౭౫౮) గతించినపైని గడచిన మన్మథ సం॥ మాఘశు ౫మి మొదలు పాంచరాత్రరీత్యా పంచరాత్ర దీక్షాపూర్వకముగా మాఘశు ౧౦మి నాడు పదిగడియల ప్రొద్దెక్కిన తరువాత సుముహూర్తమందు శ్రీస్వామివారిని సింహాసనమందు వేంచేయజేసి- మాఘశు ౧౧శి నాడు కళ్యాణము శు౧౨శి మొదలుగా నవ్యయనోత్సవము జరి

గించి — శ్రీరంగమునుండి, శ్రీసింగభట్టరు వారిని పిలిపించి వారిచేత ప్రథమ తీర్థపరిగ్రహంబు చేయుంచి- తత్ప్రభృతి- జీవితాంతము వఱకు దినదిన ప్రవర్ధమానముగా. — — — —

నిత్యోత్సవ, పక్షోత్సవ, మాసోత్సవ, సంవత్సరోత్సవాద్యుత్సవముల ను క్రిందవివరించిన రీతిగా జేయుంపుచు ప్రతిదినము శ్రీ స్వామివారి సేవ లోనే సగము కాలము గడుపుచువచ్చిరి. — — —

౧. నిత్యోత్సవములో- — — — —

శేరార బియ్యపు పాదము- రాజభోగము. — — —

౪ బియ్యము- బాలభోగము. — — —

౧౬ రాత్రి భోగము — — — —

---

౧౦౪ నూటనాలుగు శేర్లు (పుట్టియేమున్ను) తగినరస వర్గము లతో భోగములు జరుగుచున్నవి. — — — —

సీతారామపురములో శ్రీసీతారామస్వామివారి సన్నిధిలో సదరు ప్రకారమే జరుగుచుండును. — — — —

౨ చైత్రశు ౬।౭ లలో బ్రహ్మోత్సవము.— సీతారామపురములో చైత్రశు ౯ మికి శ్రీరామజయంత్యుత్సవంబునగును. — —

౩ వైశాఖమంతయు- వసంతోత్సవము- — — —

౪ జ్యేష్ఠశు ౩ మొదలు శు ౧౫మి వఱకు- సహస్రకలశస్నపనోత్సవము

౫ ఆషాఢ శు ౧ మొదలు- శు ౧౫మి వఱకు- వినోదోత్సవము. —

౬ శ్రావణములో- శ్రీకృష్ణజయంత్యుత్సవము.— — —

౭ భాద్రపద శు ౧౧ మొదలు పదిదినములు పవిత్రోత్సవము. —

౮ ఆశ్వయుజములో నవరాత్ర్యుత్సవము.— — —

౯ కార్తికములో సముద్ర స్నానోత్సవము — —

౧౦ మార్గశీర్షములోను పౌషమాసములోను. ధనుర్మాసోత్సవము- దమనచోరోత్సవము. — —

౧౧ మాఘశు ౧౧ శికి కళ్యాణోత్సవము— —

౧౨ ఫాల్గుణమాసములో కామదహనోత్సవము— — —

౧౩ ప్రతిపక్షైకాదశికి పురవిహారోత్సవము (తిరువీధులు) — —

౧౪ శ్రవణము రోహిణి శు ౧౧శి బ ౧౧శి శ్రీరాజావారి జన్మనక్షత్రము వచ్చుచున్నప్పుడు తప్పక- మృత్సంగ్రహణోత్సవము— —

ఈ చొప్పున నియతముగాను- తత్తత్సమయములయందా గంతుకముగాను మహోత్సవములు, విశేషభోగములు, జరిగింపుచువచ్చిరి. ఇప్పటికినదేరీతిగా జరుగుచున్నవి- సీతారామపురములో జ్యేష్ఠమాసములో కళ్యాణోత్సవము- ఇదే భేదముగాని తక్కినవి తుల్యములు — — —

(దేవస్థానజనులు.)

ధర్మకర్తలు—హస్తకులు—అధ్యాపకులు—ఉపనిషత్పారాయణకర్తలు— వేదపారాయణకర్తలు — — —

(౧ ఋగ్వేదము, ౧ కృష్ణయజుస్సు, ౧ శుక్లయజుస్సు, ౧ సామవేదము)

భాగవతపారాయణకర్తలు—విష్ణుపురాణపారాయణకర్తలు. భగవద్గీతా పారాయణకర్తలు— అర్చకులు—పరిచారకులు— తళిహాకైంకర్యపరులు. (వంటవారు)— — — —

చోపుదార్లు— వైణికులు— వైద్యులు— పురోహితులు సన్నిధిలో పంచాంగశ్రవణమునకు — కీర్తనభాగవతులు— గుమాస్తాలు—హవాల్దార్లు—ఖరోడా నియామకులు—సంనిధి దివటీవైష్ణవులు. —

వీరందఱును బ్రాహ్మణులు వైష్ణవులునై యున్నారు. — —

ధవళశంఖములవాండ్రు— వీరకాహళములవాండ్రు— బజంత్రీవాండ్రు—వాసికట్టలవాండ్రు—తిరుచిన్నములవాండ్రు—సిఫాయీలు. తోటమాలీలు— సానిమేళమువాండ్రు— ఉద్దార్లు — దివటీ చాకలివాండ్రు—సమ్మరివాండ్రు—కలరు. ... ...

సీతారామపురములోనుంగూడ నదరు ప్రకారమే నకలవినియో
గములు జరుగుచుండును- గాని యింకొక విశేషముగలదు. —

శ్రీమదాంధ్రరామాయణములో శ్రీరాములవారు బహుక్రతువులు గావించి
నట్లుండుటవలన సీతారామపురపు శ్రీసీతారామస్వామివారి చేతను రా
మాయణ జనుత ప్రకారముగా పిష్టపశుక్రతువు చేయించి యేటేట యిష్టియు
నిత్యాగ్నిహోత్రములు నియతకాలములయందు శ్రౌతస్మార్తములుగా జే
యించుచున్నారు గావున నిప్పటికిన్నీ నే జరుగుచున్నది — (ఇదిగాక)

బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకుపయోగంబుగా బొబ్బిలిలో నొక సత్రమున్నది ఇం
దు బైరాగులు వగైరాలకు సదావృత్తులు (సీదాలు) నైరమిచ్చుచుందురు —

రాజ్యములలో నెన్నదగినపాటి లేదనునట్టి కన్యాదానసత్రము సీతా
రామపురంబులో జేస్పురి బొబ్బిలిలో వారు శ్రీవారు స్థాపన చేర్పరించి
యుండిరి- యీసత్రములో అంధపంగు లాంగులు అగతికులు, మొద
లైనవారలకు (సీదాలు) రెండుపూటలయందు సమృద్ధిగాను పక్వశాకా
దులు గాను- అన్నము పెట్టుచుండుటయే కాక- అప్పుడప్పుడు పిండివంటలును
కాలోచితఫలంబులును తత్సమయోచితంబుగా నేటేట వస్త్రంబులును నిచ్చు
చుండిరి— ... ...

ఈ వైపులను రకోనేర్లను- మండపప్రాదోబయానోంశివాలయంబునగు శ్రీ
శీఘ్రారోగ్యప్రదంబని ప్రసిద్ధికెక్కి దినదినవర్ధమానమగుచున్న యొక
ఆయుర్వైద్యశాలగలదు—

ఋగ్వేదము శుక్లయజుర్వేదము- కృష్ణయజుర్వేదము- సామవేదము-
వేదాంతశాస్త్రము ధర్మశాస్త్రము- రాజనీతిశాస్త్రము- తర్కశాస్త్రము
వ్యాకరణశాస్త్రము జ్యోతిశ్శాస్త్రము వైద్యశాస్త్రము సంగీతశాస్త్రము-
భరతశాస్త్రము- సాహిత్యము కవిత్వము శిల్పము మొదలైన యనేక
విద్యలెఱింగినవారు పెక్కండ్రు సంస్థానమే యాధారముగా నిందుగ

లరు గాని ప్రకృతోపయోగంబుగా నింగ్లీషు విద్య విశేషించి లేకుండెనని తలంచి మాశ్రీవారు (౬) క్లాసుల వఱకు జెప్పనగిన యుపాధ్యాయుల ను జేర్చి స్వనామాంకితంబుగా నొక హైస్కూలు స్థాపించిరి.

ఈ వీటికి నానాటి కభివృద్ధి కలుగుచు నేయున్నది. ఇందు ప్రతినెలం గ్రామము సంతసాగుచుండును. ... ...

బొబ్బిలికి పశ్చిమ నైరృతి భాగమందు నైంలుకూరములో రాజమోహన భాగ నెమి నబిన పటంబున గాజనహాలను నొక పవిత్ర పాలిసాదంబును, ఒక బనంతియు, ఒక పేర్గ్రంబును, ఒక కోట్టాకూర్చియు. దీనికి పూర్వభాగంబున రోడ్డు చెంత నొక కోనేటను, పశ్చిమ భాగంబున గుఱ్ఱపు పందె ముఖ్యమైన రోడ్డును, తదాగ్నేయంబున నరనైలులో జీమ్‌ఖానా. న తోటలో గుఱ్ఱపు సవారికిగా నొక రోడ్డును దాని చెంగట నొక బంగళాయును పురపశ్చిమభాగస్థిత చూతవనంబున నొక రాదారి బంగళాయును- నటియు నర్ద్రిపూర్ణ్వషంబులనేకము గా- కోటలోను- పేటలోను నటికొన్న నూతులును- మాశ్రీవారే కట్టించిరి.— — —

జూబిలీయున్న మిక్కిలి శేషముగా జేయుంచి శ్రీరాణీవారి పేరుగా నొకనూతి కట్టుకట్టించిరి. ఆకాలమందు వారొక యుపన్యాసము సేయుటయే కాక, నా చేతనొక దండకము చేయించిరి. అది యీయాత్రా చరిత్ర వివరను వ్రాయబడినది- చూడుడు. .. ..

(శ్లో) ధనానికర్మణాటం। దానమేవప్రశస్యతే॥

ఉభయందదిప్పత్తంన్యా। దనన్రుతిపఠపరః॥

అని ధర్మఖండములో (౧౧) అధ్యాయములో (౧౪) శ్లోకము ప్రకారము పేరు పెట్టు- దానధర్మంబు నొనరించుచుండుట యెట్లనిన- తెలుగు తెలంగాణ కొలదాపటియుండిన వేదశాస్త్ర రానాపనిలు సావలయములో పూర్తిగా చేయింపుచుండిరి.... ... ..

ప్రతిగణపతి నవరాత్రములకు శ్రీగణపత్యుత్సవము సక్రమముగా జేయించు చున్నారు. .. ..

శ్రీవేంకటగిరిలో యాత్రాశాస్త్రీయముగా గొప్ప వెండి గరుడవాహనము చేయించి తెప్పించి శ్రీవేణుగోపాలస్వామివారికి వీరే సమర్పించిరి గావున ప్రతివైశాఖమాసపు కళ్యాణోత్సవము నియమముగా నుత్సవాన్నిపరేడ దినములు సప్తమైన సప్తాహోత్సవములు గాను గరుడసేవామహోత్సవము నేత్రోత్సవముగా జరిగించుచున్నారు. .. ...

విశేషధనము వినియోగపఱచి శ్రీవేంకటగిరికి నౌబత్తునాట్యమేళగాం డ్రనుపంపించి వాద్యవిద్య నేర్పించినందున, యిప్పటికన్న చమత్కారము గాను శ్రావ్యముగాను నౌబతువద్దరా వాద్యములు హృద్యములై యుంచు న్నవి.—ఇదిగాక శ్రీవేంకటగిరినుండి నటకులను, నట్టువాండ్రను, డోలు, నాగసరము మొదలైన వాద్యమేళపు వాండ్రను, బొబ్బిలికి పిలిపించి చాలకాలమిచ్చట గణికలకు జటకోలాటము, దర్బారు నాచురంగు, వీధియాట, మొదలైన వింతవింత యాటపాటలు, రసాభినయము, తదనుకూలవాద్యము మేళము వాండ్రకును నేర్పించినందున లోంటికన్నన సోహరముగా నుత్సవములు జరుగుచుండుటంబట్టి తత్తదుత్సవకాలములలోనత్యుత్సుకులై పెక్కండ్రు మేళాగూడుచుందురు. ... ...

వీరి యుక్తప్రవర్తనను సంతసించి గవర్నమెంటువారు వంశపారంపర్యపు బిరుదముగా రాజాటైటిలు ౧౮౯౦ సంవత్సరములో వీరికిచ్చినారు. ...

ఇట్టిమహారాజశిరోమణి శాస్త్రజ్ఞుల చేత నేకదా యేతాదృశ దుర్లభతర భూప్రదక్షిణయాత్రార్థాపసుకృతమస్మాదృశులకతిసులభముగా సంభవించినది. .. ..

ఏతాదృశసుకృతస్ఫూర్తిప్రదుడగు నస్మత్ప్రభుండితోధికధర్మాత్ముండై- ఆచంద్రార్కముగా వంశాభివృద్ధినొంది దినదినప్రవర్ధమాన సంపత్స

మృద్ధియు సకలాభీష్టసిద్ధియు- శాశ్వతప్రసిద్ధియు-గలిగి- వర్ధిల్లునట్లు కటాక్షింపుమని- భక్తవత్సలుండైన భగవంతుని బ్రార్థించుచున్నాడను-


---

ఈ యాత్రాచరిత్ర టీకగానుండునట్లు నేనొనర్చిన శ్రీ బాలశశాంక మౌళిశతకము దీనితోనే ముద్రింపబడియున్నది- అది నిత్యపారాయణంబు నకుపచరించును గావున వలయువారు సంపాదించి చదివి సంతసింతురని నమ్మియుంటి.

కం॥ మంగళముఖిలేశ్వరునకు।
మంగళముతదీయభక్తి మహనీయులకున్॥
మంగళమురంగరాట్ప్రభు।
పుంగవునకు, వారికి, దీని బొడగను ప్రజకున్॥

శ్రీజగదీశ్వరార్పణమస్తు-
శ్రీరస్తుశ్రీ

—**********—
—* సమాప్తము. *—
—************—



BOBBILI SAMASTHANAM. SRI RUNGARAYA VILASA Press, Printed by K. Padmanabha Patnayak. (1893.)